# ఆధునిక ఐరోపా చరిత్ర (1815-1964)

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0463

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
1995

CM-0463
31-3-97

# కోర్సుటీము

రచయితల బృందం

సంపాదకుడు
శ్రీ ఎ.వి. కోటిరెడ్డి

రచయితలు:
శ్రీ ఐ. వెంకటస్వామి
డా|| వి. రామకృష్ణారెడ్డి
డా|| కె. లలిత
శ్రీ కె.వి.యస్. ...
శ్రీ యమ్. నరసింహారావ్

సహాయ సంపాదకుడు
ఆచార్య కె. సుబ్రమణ్యం

ముఖచిత్రం:
చంద్ర

B.R.A.O.U. LIBRARY
Acc. No. CM 0463
Date 31.3.97
Call No 900

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాదు
హైదరాబాదు

తృతీయ ప్రచురణ 1987
చతుర్థ ప్రచురణ 1988
పరిష్కృత (revised) ప్రచురణ **1995**

కాపీరైటు © 1984 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించుకోదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం. పాఠ్యప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు: డైరెక్టర్ (అకడెమిక్) డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
**జుబ్లీహిల్స్, రోడ్‌నెంబర్ : 46 హైదరాబాద్.**

ముద్రణ : సౌభాగ్య గ్రాఫిక్స్, బేగంపేట, హైదరాబాదు 16

ఫోన్ : 314753

BRAOU

# పరిచయం

గత ఐదు శతాబ్దాల ఐరోపా చరిత్రను పఠించుట ద్వారానే ఆధునిక ప్రపంచ చరిత్రను అర్థం చేసికొని, విలువను గ్రహించటానికి వీలవుతుంది. ప్రపంచ రాజకీయ, ఆర్థిక సంఘటనలనే కాకుండా, ఆసియా, ఆఫ్రికా మరియు అమెరికా యొక్క మత, సాంస్కృతిక రీతులను కూడా ఐరోపా చరిత్ర ప్రభావితం చేసింది. సాంస్కృతిక పునరుజ్జీవనం, భౌగోళిక పరిశోధనలు, మత సంస్కరణోద్యమం, జాతీయ రాజ్యాల ఆవిర్భావం, ఐరోపాలో ఆధునిక యుగాన్ని ప్రారంభిస్తే, ఫ్రెంచి విప్లవం నుండి జరిగిన సంఘటనలు మొత్తం మానవజాతి పైనే ప్రభావం వేయసాగినాయి. 18వ శతాబ్ది విప్లవ ఫ్రాన్స్‌లో మొగ్గలు తొడిగిన ఆధునిక భావనలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు జాతీయభావం, 19, 20 శతాబ్దాలలో, ఐరోపాలోనే కాకుండా, ఆసియా, ఆఫ్రికా, అమెరికాలో కూడా రాజకీయ, సామాజిక విప్లవాలకు సంకేతపదాలైనాయి.

విప్లవానంతరం, వియన్నా కాంగ్రెస్‌చేత ఏర్పాటుచేయబడిన పరిష్కారం, 1930, 1948 ఉదారవాద, ప్రజాస్వామ్య విప్లవాలు, మరియు అధ్యక్ష, చక్రవర్తి హోదాలలో మూడవ నెపోలియన్ అనుసరించిన ఆంతరంగిక, వైదేశిక విధానాల పతనంతో, ఈ సంపుటి మొదలవుతూంది. ప్రసిద్ధిగాంచిన ఇటలీ, జర్మనీల జాతీయ ఏకీకరణలు, పెట్టుబడిదారీ, సామ్యవాద విధానాల ఆవిర్భావంతో కూడుకొన్న, కీలకమైన, ప్రపంచ వ్యాప్త ప్రాధాన్యత నొందిన పారిశ్రామిక విప్లవం, అంతర్జాతీయ ఉద్రిక్తత, పోటీలో పరిణమించి, బిస్మార్క్ దౌత్యనీతి యొక్క నాయకత్వం క్రింద తల ఎత్తిన అగ్రరాజ్యాల వలసవాద మరియు సామ్రాజ్యవాద వాంఛలు, తర్వాత చర్చించబడిన పరిణామాలు, రెండు ప్రపంచయుద్ధాలు సంభవించిన తీరు. వీటిననుసరించి రష్యా, ఇటలీ, జర్మనీ మరియు జపాన్‌లలో జరిగిన మౌలికమైన మార్పులు, నానాజాతి సమితి మరియు ఐక్యరాజ్యసమితి స్థాపనద్వారా శాంతి ఏర్పాటుకు జరిగిన ప్రయత్నాలు, చివరగా 1945–1964 మధ్య ఐరోపా ఖండంలో జరిగిన పరిణామాలు ఈ పుస్తకంలో వివరంగా పరిశీలించబడినాయి. అంటే, క్లుప్తంగా, 1815లో జరిగిన వియన్నా కాంగ్రెస్ సమావేశం మొదలుకొని, 1964 వరకు గల ఐరోపా చరిత్రంతా, ఈ పుస్తకంలో సమీక్షించబడింది.

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళిక అనుగుణంగా, ఈ పుస్తకం తయారుచేశారు. ఇది బి.ఏ. మూడవ సంవత్సరం విద్యార్థుల కొరకు తయారైంది. పాఠ్యప్రణాళిక కొన్ని ఖండాలుగా, ఖండాలు భాగాలుగా విభజించబడింది. పుస్తకంలోని భాగాలన్నింటినీ, అనుభవం వున్న అధ్యాపకులు రాశారు. దూరంగా వుండి చదివే సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థులను దృష్టిలో వుంచుకొని పాఠ్యరచన జరిగింది. విద్యార్థులు తమ అవగాహనను పరీక్షించుకోవడానికి వీలుగా, ప్రతి పాఠంలో 'మీ అవగాహనను పరీక్షించుకోండి' అనే శీర్షిక క్రింద కొన్ని ప్రశ్నలు వున్నాయి. ఆ ప్రశ్నలకు పుస్తకంలోనే విద్యార్థులు జవాబులు రాయాలి. ఆ ప్రశ్నలకు జవాబులు పాఠం చివర వున్నాయి. ప్రతి భాగంలోని ముఖ్య అంశాలు, 'సంగ్రహంగా' అనే శీర్షిక క్రింద వున్నాయి. పాఠంలోని ముఖ్య అంశాలు గుర్తుంచుకోవడానికి ఆ శీర్షిక ఉపయోగపడుతుంది. ప్రతి పాఠం చివర, పరీక్ష నమూనా ప్రశ్నలు, చదవదగిన పుస్తకాల పట్టిక కూడా వున్నాయి.

పుస్తకం చివర విశ్వవిద్యాలయ, అభ్యాసాలు (Assignments) పరీక్ష నమూనా ప్రశ్న పత్రం కూడా ప్రచురించాము. అభ్యాసాలకు విద్యార్థులు, సూచించిన విధంగా జవాబులు రాయాలి.

నూతన పద్ధతిలో, విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగపడాలి అనే ఉద్దేశంతో తయారుచేసిన ఈ పుస్తకం, విద్యార్థులందరికీ ఉపయోగపడుతుందని, దీని సహాయంతో విద్యార్థులు పాఠ్య విషయాలను సులభంగా అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాం.

BRAOU

# విషయసూచిక


| | | |
|---|---|---|
| ఖండిక—1 | : పరిచయం | 7 |
| భాగం—1 | : ఫ్రెంచివిప్లవం — నెపోలియన్. | 9 |
| ఖండం—2 | : ఫ్రెంచి విప్లవం తర్వాత ఐరోపా 1830, 1848 విప్లవాలు. | 25 |
| భాగం—2 | : వియన్నా కాంగ్రెస్, ఐరోపారాజ్య కూటమి పవిత్ర కూటమి. | 27 |
| భాగం—3 | : 1830, 1848 విప్లవాలు. | 39 |
| భాగం—4 | : మూడవ నెపోలియన్—రెండవ రిపబ్లిక్—దేశీయ, విదేశీయ విధానాలు. | 46 |
| ఖండం—3 | : ఇటలీ జర్మనీలలో జాతీయత. | 55 |
| భాగం—5 | : ఇటలీ ఏకీకరణ. | 57 |
| భాగం—6 | : జర్మనీ ఏకీకరణ. | 68 |
| భాగం—7 | : జర్మన్ సామ్రాజ్య ఆంతరంగిక వైదేశిక విధానాలు (1871–1914). | 78 |
| ఖండం—4 | : పారిశ్రామిక విప్లవం. | 93 |
| భాగం—8 | : పారిశ్రామిక విప్లవం — కారణాలు — ఫలితాలు. | 95 |
| ఖండం—5 | : ప్రాచ్య సమస్య. | 111 |
| భాగం—9 | : సమీప ప్రాచ్యంలో పరిణామాలు, 1850 – 1878. | 113 |
| ఖండం—6 | : బెర్లిన్ కాంగ్రెస్ అనంతర పరిణామాలు, 1878–1913. | 125 |
| భాగం—10 | : ద్విరాజ్యమైత్రి, త్రిరాజ్యమైత్రి. | 127 |
| భాగం—11 | : బాల్కన్ యుద్ధాలు. | 138 |
| ఖండం—7 | : సామ్రాజ్యవాదం. | 149 |
| భాగం—12 | : సామ్రాజ్యవాద పోటీలు, ఆఫ్రికా కొరకు పెనుగులాట. | 151 |
| భాగం—13 | : ఆసియాపై సామ్రాజ్యవాద ప్రభావం. | 163 |
| భాగం—14 | : రష్యాలో పరిణామాలు, 1856–1914. | 175 |
| ఖండం—8 | : 1914 – 1945 మధ్య ఐరోపా. | 187 |
| భాగం—15 | : మొదటి ప్రపంచయుద్ధ కారణాలు, ఫలితాలు. | 189 |
| భాగం—16 | : బోల్షివిక్ విప్లవం, దాని ప్రాముఖ్యత | 203 |
| భాగం—17 | : వర్సైల్స్ సంధి — ఒక నిర్ధారణ. | 215 |
| భాగం—18 | : నానాజాతిసమితి — లక్ష్యాలు — విజయాలు — వైఫల్యాలు. | 226 |
| భాగం—19 | : ఫ్రాన్స్ — భద్రతాన్వేషణ. | 235 |
| భాగం—20 | : జర్మనీలో నాజీజం — అడాల్ఫ్ హిట్లర్. | 243 |
| భాగం—21 | : ఇటలీలో ఫాసిజం యొక్క ఆవిర్భావం — బెనిటో ముసోలిని. | 252 |
| భాగం—22 | : రెండవ ప్రపంచయుద్ధానికి దారితీసిన సంఘటనలు, దాని ఫలితాలు. | 260 |
| భాగం—23 | : స్టాలిన్ శకం. | 275 |
| ఖండం—9 | : 1945 – 1964 మధ్య ఐరోపా | 285 |
| భాగం—24 | : ఐక్యరాజ్యసమితి. | 287 |
| భాగం—25 | : 1945 – 1964 మధ్య ఐరోపా. | 295 |


BRAOU

BRAOU

# ఖండం - I పరిచయం

ఈ పరిచయ ఖండంలో ఫ్రెంచి విప్లవం, నెపోలియన్ గురించి ఒక పాఠం వుంది. ఫ్రెంచి విప్లవం, నెపోలియన్ కాలంలో జరిగిన చరిత్ర తెలుసుకోకుండా, 1815 తర్వాత ఐరోపాచరిత్ర అవగాహన చేసుకోవడం వీలుకాదు. అందువల్లనే ఈ భాగం చేర్చడం జరిగింది.

BRAOU

BRAOU

# భాగం: 1 ఫ్రెంచివిప్లవము, నెపోలియన్

## విషయసూచిక


1.0 లక్ష్యాలు

1.1 పరిచయం

1.2 ఫ్రెంచివిప్లవం

1.2.1 ప్రాధాన్యత

1.2.2 కారణాలు

1.2.2.1 బోర్బన్ల నిరంకుశత్వం

1.2.2.2. ప్రాచీన పాలనా పరిస్థితులు

1.2.2.3 తత్త్వవేత్తల బోధనలు

1.2.2.3.1 మాంటెస్క్యూ

1.2.2.3.2 వోల్టేర్

1.2.2.3.3 రూసో

1.2.2.2.4 ఆర్థిక సంక్షోభం

1.2.2.2.5 అమెరికన్ విప్లవ ప్రభావం

1.2.2.2.6 ఎస్టేట్ జనరల్ సమావేశ పరచడం

1.2.3. 0 విప్లవం జరిగిన తీరు

1.2.3. 1 బాస్టిల్ పతనం

1.2.3. 2 భూస్వామ్య విధానం రద్దు

1.2.3. 3 మానవహక్కుల ప్రకటన

1.2.3. 4 పారిస్ స్త్రీల ఆకలియాత్ర

1.2.3. 5 రాజ్యాంగాన్ని సిద్ధం చేయుట

1.2.3. 6 చర్చిని జాతీయం చేయుట

1.2.3. 7 రాజు వెర్సైన్‌కు పారిపోవుట

1.2.3. 8 రాజకీయ క్లబ్బులు వృద్ధిచెందుట

1.2.3. 9 విప్లవయుద్ధాలు

1.2.3.10 సెప్టెంబర్ హత్యలు

1.2.3.11 రాచరికం రద్దు — లూయా XVI ను ఉరిదీయుట

1.2.3.12 భీతావహ పరిపాలన

1.2.3.13 కన్వెన్షన్ చేసిన సంస్కరణలు

1.2.3.13.1 మతము

1.2.3.13.2 నూతన రాజ్యాంగం

1.2.4.0 ఫ్రెంచి విప్లవ ఫలితాలు

1.2.4.1 రాజకీయ ఫలితాలు

1.2.4.1.2 జాతీయతాభివృద్ధి

1.2.4.2 ఆర్థిక ఫలితాలు

1.2.4.3 చర్చి ప్రభుత్వానికి లోబడుట


BRAOU

1.2.4.4 మానవుల దృక్పథంలో మార్పు కలిగించెను.

1.3.0 నెపోలియన్ బోనాపార్టీ.

1.3.1 జీవిత సంగ్రహం

1.3.2 తిరుగుబాటు

1.3.3 నెపోలియన్ సంస్కరణలు

1.3.3.1 1799 నాటి రాజ్యాంగం

1.3.3.2 (లిజియన్ ఆఫ్ హానర్) ఉన్నత ప్రభుత్వవర్గం ఏర్పాటు

1.3.3.3 విద్య

1.3.3.4 నెపోలియన్ (కోడ్) చట్టము

1.3.3.5 కంకార్డ్—1801 (చర్చితో జరిగిన సంధి)

1.3.4 నెపోలియన్ చక్రవర్తిగా 1804

1.3.5 నెపోలియన్ విజయాలు

1.3.6 భూఖండ విధానం

1.3.7 నెపోలియన్ క్షీణదశ

1.3.7.1 జాతీయతా భావాల వ్యాప్తి

1.3.7.2 రష్యాపై దాడి 1812

1.3.7.3 లెప్జిగ్ యుద్ధం 1813

1.3.7.4 వాటర్లూ యుద్ధం 1815

1.3.8 ముగింపు

1.4.0 సంగ్రహంగా

1.5.0 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

1.6 పరీక్షా నమూనా ప్రశ్నలు

1.7 ఉపయుక్త గ్రంథాలు.

## 1.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన మీరు.

1. ఫ్రెంచి విప్లవ ప్రాధాన్యతను, కారణాలను, విప్లవం జరిగిన తీరు మరియు ఫలితాలను విశ్లేషించ గలగాలి.
2. నెపోలియన్ జీవితచరిత్ర సంగ్రహాన్ని, అతని అధికారాభివృద్ధిని, విజయాలను, సంస్కరణలను పతనానికి గల కారణాలను వివరించగలగాలి.

## 1.1 పరిచయం

ఈ కోర్సుకు సంబంధించిన పాఠ్యప్రణాళిక 1815 నుండి మొదలైనప్పటికీ, ఫ్రెంచి విప్లవము, నెపోలియన్‌కు సంబంధించిన పాఠాలను, 1815 నుండి ఆరంభమయ్యే చారిత్రక విషయాలను పరిణామాలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, భూమికగా ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో చేర్చడం జరిగింది.



BRAOU

## 1.2.1 ఫ్రెంచి విప్లవం ప్రాధాన్యత

1789లో జరిగిన ఫ్రెంచి విప్లవం ప్రపంచ చరిత్ర యందలి విప్లవాల్లో ఒకటి. ఇది ఐరోపాలో సుదూర పరిణామాలను కలిగించింది. విలియం డోయల్ అనె రచయిత "ఫ్రెంచి విప్లవము" అనే గ్రంథంలో, ఆధునిక విప్లవాల్లో ఇది మొదటిదిగా గొప్ప మహత్తు గలదిగా పేర్కొన్నారు. ఈ విప్లవం తర్వాత ఐరోపాలో ప్రపంచంలో పూర్వమున్నది ఏది పూర్వము వలె మిగులలేదు. మన మందరము దాని ప్రభావానికి వారసులుగా నిలిచిపోయాము.

## 1.2.2 కారణాలు

ఫ్రెంచి విప్లవం జరగడానికి అనేక కారణాలు తోడ్పడ్డాయి.
ఈ దిగువనుదాహరించినవి కొన్ని ముఖ్యమైనవి.

### 1.2.2.1 బోర్బన్ల నిరంకుశత్వం

ఫ్రెంచివిప్లవం పధ్నాలుగవ లూయీ (1643—1715) పరిపాలనా కాలంలోనే ప్రేళ్ళూనటం జరిగింది. XIV లూయీ పూర్తిస్థాయి గల నిరంకుశుడు. అతడు "నేనే రాజ్యాన్ని" అనే మాట, అతని నిరంకుశ తత్వాన్ని తెలియచేస్తుంది. అతని కాలంలో, ఫ్రాంస్ అనేక యుద్ధాల్లో విజయాల్ని సాధించడమే గాక, వైభవోపేతమైన రాజదర్బార్‌తో కళకళలాడుతూ, ఐరోపాలో ప్రముఖ రాజ్యంలో ఏర్పడినప్పటికి, లూయి XIV నిర్వహించిన యుద్ధాలకు అతడు నిర్మించిన రాజభవనాలకు విపరీతంగా డబ్బు ఖర్చుచేయడం వల్ల ప్రభుత్వానికి తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజలకు స్వేచ్ఛలోపించడం వల్ల వారి స్థితి రాజకీయ బానిసలుగా దిగజారింది. పదిహేనవ లూయి (1715—1774) కాలంలో కూడా, నిరంకుశత్వం కొనసాగింది. దీని ఫలితంగా ప్రజల్లో రాజకీయంగా అసంతృప్తి ఏర్పడింది.

పదిహేడవ లూయి (1774—1793) వరకు రాజకీయ అసంతృప్తి తారాపథం చేరుకొంది. రాచరికం దైవదత్తమని, ప్రజాసమ్మతితో పరిపాలించడం కాదనే వారి నమ్మకం, ప్రజల జీవితాలను మరింత దయనీయ స్థితికి దిగజార్చింది. ఫ్రెంచి ప్రభుత్వపాలన అస్తవ్యస్తమైనదే గాక అనర్హులు, చేతగానివారి నియంత్రణకు లోనైంది. ప్రజలు తమ కష్టాలను, బాధలను ప్రభుత్వానికి తెలుపుకొనుటకు ఎలాంటి సాధనము లేకుండేది. 'ఎస్టేట్స్ జనరల్' అని పిలువబడే ఫ్రెంచి పార్లమెంట్ సమావేశాలు 175 సంవత్సరాల నుండి జరుగలేదు. ఏ వ్యక్తినైనా సరే, కారణం లేకుండానే విచారణ జరుపకుండా నిర్బంధించడం, జైలులో త్రోయడం జరిగేది. ఈలాంటి నిరంకుశ చర్యలు, విప్లవానికి దారితీశాయి.

### 1.2.2.2 ప్రాచీన సామ్రాజ్యం నాటి పరిస్థితులు

ఫ్రాంస్‌లో విప్లవం కన్నా పూర్వం నాటి కాలాన్ని ప్రాచీన సామ్రాజ్యం అన్నారు. అసమానత, అరాచకం, ప్రజలను పీడించటం వంటి ప్రాచీన సామ్రాజ్యం కాలం నాటి పరిస్థితులు విప్లవాన్ని తెచ్చాయి. అనాటి ఫ్రెంచి సమాజం 3 వర్గాలుగా విభజించి యుండేది. వీరు ప్రభు వర్గం, మతాధిపతులు, సామాన్యప్రజలు. మొదటి

BRAOU

రెండు వర్గాలు ప్రత్యేకమైన హక్కులు కలిగియుండేవారు. వారికి ఏలాటి పన్నులు చెల్లించాల్సిన అవసరముండేది కాదు. వారికి అన్ని చెల్లింపులపై మినహాయింపు లభించేది. మూడవ వర్గం అధిక నిరాశానిస్పృహలకు లోనై యుండేవారు. వారు అధికమైన పన్నులు చెల్లించాల్సి యుండేది. వారి స్థితి అందుకు ఏమాత్రం అనుకూలం లేనప్పటికి పన్నులు మాత్రం చెల్లించడం తప్పేది కాదు.

ప్రత్యేక హక్కులు, మినహాయింపులు, సౌలభ్యాలు, సౌకర్యాలు, మొదటి రెండువర్గాలకు చెందియుండటం, అధికమైన పన్నుల భారం, బానిసత్వం సకల కష్టాలు, మూడవ వర్గానికి చెందినవై యుండేవి. ఈ పరిస్థితులు ప్రాచీన రాజ్యానికి ముఖ్యలక్షణాలు. ఇవి తీవ్రస్థాయికి చేరుకొని ఫ్రాన్స్‌లో విప్లవానికి దోహదం చేశాయి.

## 1.2.2.3 తత్వవేత్తల బోధనలు

ఫ్రెంచి తత్వవేత్తలైన, మాంటెస్క్యూ, వోల్టేర్, రూసో బోధనలు, విప్లవానికి కావలిసిన రంగాన్ని సిద్ధం చేశాయి.

1.2.2.3.1 మాంటెస్క్యూ (1689–1755) విప్లవాన్ని బోధించలేదు. కాని, నిరంకుశత్వాన్ని విమర్శించాడు. అతని ప్రఖ్యాతి చెందిన రచన "ది స్పిరిట్ ఆఫ్ లాస్" అను గ్రంథంలో ప్రభుత్వశాఖలైన మూడు విభాగాలను, అనగా శాసన సంబంధిత వ్యవస్థ, కార్యనిర్వహణ వర్గం, న్యాయశాఖలను, పరస్పరం స్వతంత్రంగా వ్యవహరించేటట్లు చేస్తే స్వేచ్ఛను కల్గించడం జరుగుతుందని రాశాడు. మాంటెస్క్యూ తన పౌరులకు వ్యక్తి స్వేచ్ఛను కలిగించే ఇంగ్లండ్ ప్రభుత్వాన్ని ఎంతగానో ప్రశంసించాడు.

వోల్టేర్ (1694–1778) మాంటెస్క్యూ తర్వాత వారి సమకాలీనుడు మరియు 18వ శతాబ్దికి చెందిన గొప్పమేధావి అతడు ప్రాజ్ఞ నిరంకుశ రాచరికాన్ని ఉత్తమమైన ప్రభుత్వంగా భావించినప్పటికి, ఫ్రాన్స్ దేశమందలి నిరంకుశ సర్వాధికార, రాచరికపు చర్యలను తీవ్రంగా వ్యతిరేకించాడు. ఫ్రాన్స్ దేశమందలి నిరంకుశ రాచరికంపై అతడు సాహితీ సాధనంతో పవిత్ర యుద్ధాన్ని కొనసాగించాడు. అతడు తన శక్తివంతమైన వ్యంగ్యరచనలకు రాచరికాన్ని చర్చిని లక్ష్యాలుగా చేశాడు.

రూసో (1712–1778) మాంటెస్క్యూ, వోల్టేర్లు వ్యక్తి స్వేచ్ఛకొరకు సంస్కరణలు కావాలని ఆకాంక్షించాడు. కాని రూసో మొత్తం సమాజాన్ని పునర్వ్యవస్థీకరించాలని వాదించాడు. అతడు సమాజమందలి లోపాలను కొన్ని సవరణలతో కొనసాగించడం వల్ల వ్యక్తిస్వేచ్ఛకై నలసిన స్వాతంత్ర్యము లభించజాలదని విశ్వసించాడు. రూసో పంథా, వోల్టేర్‌తో విభిన్నంగా ఉండేది. సి.డి.యం. కేటల్బి రాశినట్లు, వోల్టేర్ వదలిన స్థానం నుండి రూసో తన గమనాన్ని ప్రారంభించాడని, రూసో తన వాదనకు హేతువాదన అను అశ్వాలను పూన్చితే, వోల్టేర్ Emotion ఆవేశాలనే వ్యాఘ్రాలను వదలాడని వివరించాడు.

18వ శతాబ్దమందలి అతని ప్రముఖ రాజకీయ రచన "సామాజిక ఒడంబడిక" Social Contract ప్రజలను చాలా ప్రభావితం చేసింది. ఈ రచన "మానవుడు జన్మతో స్వతంత్రుడే ఐనా, ప్రతిచోట శృంఖలాబద్ధుడవే" తొలి వాక్యంతో ఆరంభమౌతుంది. ఇతని రాజకీయ రచనల సారాంశం మానవులు తమ సామాజిక హక్కుల సాధనకై తిరుగుబాటు చేయాలని ప్రోత్సహించాయి. డైడిరోట్ లాంటి ఇతర సామాన్య రచయితలు కూడా ఫ్రెంచి ప్రజలను ప్రభావితులుగా చేశారు. డైడిరోచ్ ఆర్ట్స్ సైన్స్ ఎన్‌సైక్లోపిడియా (విజ్ఞాన సర్వస్వమును) కూర్పుచేశాడు. ఆ కాలం నాటి "విజ్ఞానసర్వస్వాల" కూర్పులలో అధికమైనవి, ప్రభుత్వాన్ని, చర్చిని విమర్శించేవిగా ఉండేవి. 'Physrocrats' అనే రచయితలు వారిలో సుప్రసిద్ధులైన వారు క్వెస్నీ, టర్గాట్‌లు, ఆనాటి ఫ్రెంచి ఆర్థిక పరిస్థితులను విమర్శిస్తు, ఆర్థిక సంస్కరణలకై వాదించారు. మేధావిత్రయమైన మాంటెస్క్యూ, వోల్టేర్, రూసోలతో బాటు తదితర సామాన్యరచయితల, భావాలు కూడా ఫ్రెంచి విప్లవానికి విత్తనాలుగా పనిచేశాయి.



BRAOU

ఈ రచయితల భావాలు నేరుగా విప్లవాన్ని కలిగించ లేదు. ప్రభుత్వం చేసే తప్పులు, దాని నిరంకుశ చర్యలు, సమాజంలో గల అసమానత అధిక సంఖ్యాకులను పీడించే ప్రభుత్వ విధానాలు నేరుగా విప్లవానికి దారితీశాయి. కాని ఈ రచయితల బోధనలు, ఆనాటి ప్రభుత్వ నిరంకుశత్వ స్వభావాన్ని సమాజంలో గల లోపాలను తమ రచనల దృష్టిలో కేంద్రీకరించి వాటికి వ్యతిరేకంగా ప్రజల ఉద్రేకాలను రెచ్చగొట్టడం, ద్వారా అప్రత్యక్షంగా విప్లవానికి రంగం సిద్ధం చేశాయి.

### 1.2.2.4 ఆర్థిక కారణాలు

XIV వ లూయీ పరిపాలన కాలంలో ఫ్రెంచి ప్రభుత్వం ఎదుర్కొన్న విప్లవానికి ఒక ముఖ్యకారణం XIV వ లూయి కాలంలో జరిగిన అనేక యుద్ధాలు వైభవోపేతమైన దర్బార్ నిర్వహణకయ్యే అత్యధిక వ్యయం వల్ల, పదిహేనవ లూయి కాలం నాటి అధికమైన రుణాలవల్ల, అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో ఫ్రాన్స్ పాల్గొనడం వల్ల, అనేక ప్రభుత్వ రంగాల్లో విపరీతంగా దుబారా ఖర్చులు వ్యర్థమైన వ్యయాల వల్ల ఫ్రాన్స్ ఆర్థికంగా దాదాపు దివాళ తీసే స్థితికి చేరుకొంది. ఈ దుబారా వ్యయాల వల్ల ప్రభుత్వం లోటు, విప్లవానికి పూర్వం సాలీనా 125 మిలియన్ల లివర్స్ (ఫ్రెంచి నాణాలు) కాగా 1876 నాటికి జాతీయ రుణభారం 3 బిలియన్ల లివర్స్‌కు పెరిగిపోయింది. 16వ లూయి, ఈ పరిస్థితిని చక్కబెట్టడానికై, ఆర్థిక సంస్కరణలను ప్రతిపాదించిన, వారిని తన ఆర్థిక మంత్రులుగా నియమించాడు. టర్గాట్, నెక్కర్, మరియు కాలెగ్నెలను ఒకరి తర్వాత మరొకరిని సంక్షుభిత ఆర్థిక స్థితిని చక్కబెట్టడానికై నియోగించాడు. కాని ఈ దుస్థితి సాధారణ చర్యల ద్వారా చక్కబడేటట్లుగా లేకుండేది. ఆర్థిక సంక్షోభ తీవ్రత వల్ల ప్రభుత్వాన్ని కూడా నిర్వహించే స్థితిలో లేనందువల్ల 16 వ లూయి 1789లో ఎస్టేట్స్ జనరల్ (పార్లమెంట్) సమావేశపరచాడు. తనకు కావలసిన ఆర్థిక వనరులను ఇది సమకూర్చగలదని భావించాడు. కాని 175 సంవత్సరాల తర్వాత సమావేశమైన ఎస్టేట్స్ జనరల్, ఇతని కోరికకు భిన్నంగా వ్యవహరించి, విప్లవ మార్గం వైపు అడుగువేసింది. పారిస్ నగరంలో జనాభా అభివృద్ధి, 1788 నాటికి ఆకాశాన్నంటిన వస్తువుల ధరలు కూడా విప్లవానికి దోహదం కలిగించాయి. 1730—1789ల మధ్య కాలంలో ధరలు 60 శాతం అధికమైతే, వేతనాలు 22 శాతం మాత్రమే పెరిగాయి. దీని ఫలితంగా ఏర్పడ్డ దారిద్ర్యం విప్లవానికి మార్గాన్ని కల్పించింది. 1788లో సంభవించిన క్షామం, 1789 నాటి విపరీతమైన శీతాకాలం సామాన్యప్రజల జీవితాన్ని దుర్భరం చేశాయి. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పారిస్ తదితర పట్టణాలకు వెల్లువ లాగా వలస వెళ్ళారు. అందుచేత తీవ్ర అసంతృప్తి దుర్భర దారిద్ర్య పీడితులైన ప్రజలు పారిస్‌లో అధిక సంఖ్యలో ఉండుటం వల్ల పారిస్ వాసులే విప్లవంలో ప్రముఖ పాత్రని నిర్వహించారు.

### 1.2.2.5 అమెరికా విప్లవ ప్రభావం

అమెరికా స్వాతంత్ర్య యుద్ధం (1776—83) వరకు జరిగింది దీన్ని అమెరికా విప్లవమని కూడా అన్నారు. ఈ విప్లవం ఫ్రెంచి ప్రజలను తమ దేశమందలి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటుకై ప్రోత్సహించింది. ఫ్రాన్స్, అమెరికా వలసలకు, బ్రిటిష్ వారి సామ్రాజ్య తత్త్వానికి వ్యతిరేకంగా, ఆర్థికంగా, నైతికంగా తోడ్పడింది. బ్రిటిష్ వారితో జరిగిన సప్తవర్ష సంగ్రామం (1756—83)లో ఫ్రెంచి వారు తమ వలస ప్రాంతాలను ఇండియాలో, కెనడాలో పోగొట్టుకొన్నారు. దీనికి ప్రతీకార చర్యగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో ఫ్రాన్స్ అమెరికా విప్లవ వాదులకు ఈ సహాయాన్ని అందించింది. లెఫియాట్ తదితరులు ఫ్రెంచి వాలంటీర్లుగా అమెరికా స్వాతంత్ర్యయుద్ధంలో పాల్గొన్నారు. వారు అమెరికా నుండి తిరిగి వచ్చిన తర్వాత ఫ్రెంచి ప్రజల్లో విప్లవ భావాలను ఉత్తేజ పరిచి బోర్బన్ నిరంకుశత్వాన్ని కూలద్రోయాలని ఉద్బోధించారు.

ఈ విధంగా 1789 వరకు విప్లవారంభానికి కావలసిన సంబారలన్నీ సిద్ధమైనాయి. డెన్నిస్ రిచర్డ్స్ అతి సుందరమైన శైలిలో ఈ విషయాన్ని వర్ణించారు. గొప్ప ప్రేలుడుకవసరమైన సామగ్రి సమకూరడం జరిగింది.



BRAOU

జీతాలను, పోపుకు బదులు, ప్రభుత్వం నుండి పొందాలనే నియమాలు చేశారు. చర్చి ఆస్తులను ప్రభుత్వ ఆస్తులుగా ప్రకటించారు. ఈ చర్యలన్నీ మతాధిపతుల్లో రెండు వర్గాలను సృష్టించాయి. పోపును సమర్థించే వర్గం వారు ఈ రాజ్యాంగాన్ని అంగీకరించలేదు. చాలా కాలం వరకు ఫ్రెంచి జాతీయతా వాదులు మరియు పోప్ మధ్య తీవ్ర సంఘర్షణలు జరిగాయి.

### 1.2.3.7 రాజు వర్లీన్స్‌కు పారిపోవుట

తన అధికారాలన్నీ పోగొట్టుకొన్న 16వ లూయి ఆస్ట్రియాకు పారిపోవాలని నిశ్చయించుకొన్నాడు. అతడు విదేశీ సాయంతో విదేశాల్లో ఉంటూ విప్లవ కారులతో పోరాడాలనుకున్నాడు. అందుచేత 16వ లూయి, రాణి అంతువానితెతో కలసి మారు వేషాలతో 20 జూన్, 1791 నాటి రాత్రి, ఫ్రాన్స్ నుండి తప్పించుకు పోవటానికి, రాజప్రాసాదాన్ని వదలి వెళ్ళారు. కాని ఫ్రాన్స్ సరిహద్దు సమీపమందలి వెర్నేన్ వద్ద వారిని పోల్చుకోవడం వల్ల నిర్బంధించి అవమానిస్తూ పారిస్ నగరానికి తిరిగి తెచ్చారు. 16 వ లూయి ఫ్రాన్స్ వదిలి పారిపోవటానికి చేసిన ప్రయత్నానికి ఫలితంగా ఫ్రాన్స్‌లో రిపబ్లిక్ పార్టీ అవతరించింది. అంతవరకు తీవ్రతరమైన విప్లవవాదులెవ్వరూ కూడా రాచరికాన్ని రద్దు చేయాలని భావించలేదు. కాని రాజు పారిపోవటానికి చేసిన ప్రయత్నం వల్ల, కొందరు విప్లవ వాదులు రిపబ్లికన్ వాదులుగా విడిపోయినారు.

### 1.2.3.8 రాజకీయ క్లబ్బుల అవతరణ

1791 విప్లవ కాలంలో క్లబ్బుల అవతరణ జరిగింది. వీటిలో జాకోబిన్ క్లబ్ చాలా ప్రభావవంతమైంది. దాని కేంద్రం పారిస్ నగరంలో స్థాపించబడి, దాని శాఖలు దేశమందలి వివిధ ప్రాంతాల్లో ఏర్పడ్డాయి. దాని ప్రముఖ నాయకుడు 'రాబిస్పియర్'. అతడు ప్రజాస్వామ్యవాది. గణతంత్ర రాజ్యాన్ని వ్యతిరేకించినవాడు. మరో క్లబ్ కార్డిలియర్. ఇది జాకోబిన్ క్లబ్బు కన్నా విప్లవభావాలు ఎక్కువగా గలది. దాని ప్రభావం పారిస్ నగరానికి మాత్రమే పరిమితమై యుండేది. దానికి ముఖ్యనాయకుడు డాన్టన్. ఇతడు న్యాయవాది, గొప్పవక్త. మూడవ క్లబ్ సభ్యులను జిరాండిస్టులనే వారు. దీనికి ఈ పేరు కలగడానికి కారణం, ఇందలి ప్రధాన నాయకులు ముఖ్యంగా, విర్జినాడ్, ఇస్నార్డ్, బూజీచ్, ఫ్రాన్స్ దక్షిణ పశ్చిమ ప్రాంతమైన జిరాండి నుండి, వచ్చినవారు. అందుచేత ఈ క్లబ్ సభ్యులను జిరాండిస్టులనేవారు. జిరాండిస్టులు అత్యంతావేశ ఉద్రేకాలు గలవారు. వీరి నాయకురాలు మదాంరోలాండ్ .

### 1.2.3.9 విప్లవయుద్ధాలు

విప్లవ మధ్యకాలంలో ఫ్రాన్స్‌కు ఆస్ట్రియా, ప్రష్యా వంటి దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చింది. ఆస్ట్రియా చక్రవర్తి రెండవ ప్రాంసిస్, మేరి అంతువానితేకు సోదరుడు. అతడు తన బావమరిది 16వ లూయికి సంభవించిన విపత్తు వలన తీవ్రమైన పరితాపం పొందినాడు. ఆస్ట్రియాకు పారిపోయిన ప్రభువర్గం వారు కూడా ఇతన్ని ఫ్రెంచి విప్లవానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకొమ్మని ప్రోత్సహించారు. ఆస్ట్రియా ప్రష్యాలు విప్లవాన్ని వ్యతిరేకించడంతో ఫ్రెంచి విప్లవకారులు 16వ లూయిని, ఆదేశాలకు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రకటించమని బలవంతపెట్టారు. ఏప్రిల్ 20, 1752లో ప్రారంభమైన ఈ యుద్ధం (23) సంవత్సరాలు అనగా 1815లో వాటర్లూ యుద్ధంలో నెపోలియన్ ఓటమివరకు కొనసాగింది. ఈ యుద్ధం విప్లవంపై అనేక ప్రభావాలను కలిగించింది. దీనివల్ల విప్లవం అనేక మలుపులు తిరిగింది. దీని ప్రభావంచే 16వ లూయిని ఉరితీశారు. ఫ్రాన్స్‌లో రిపబ్లిక్ రాజ్యం ఏర్పడింది. చరిత్రలో కనివిని ఎరుగని రీతిని ''భయంకర పరిపాలన'' సాగింది. మొదట్లో ఈ యుద్ధం ఫ్రాన్స్‌కు వ్యతిరేక ఫలితాలను ఇచ్చింది. శత్రుసైన్యాలు వర్డెన్‌ను ఆక్రమించి, ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరానికి ప్రమాదం కల్పించే స్థితిని కల్పించారు. యుద్ధంలో అపజయాలన్నీ 16వ లూయి కుట్రవల్ల కలిగాయనే కారణంగా పారిస్ మూకలు విజృంభించాయి. అనేక భీభత్స కార్యకలాపలకు తలపడ్డాయి. 16వ లూయి నివసించే రాజప్రాసాదంపై దాడిచేశారు. ప్రాణరక్షణకై 16వ లూయి, జాతీయ అసెంబ్లీ

భవనంలో తలదాచుకొన్నారు. ఆ తర్వాత పరిణామాలు తీవ్రమైన విధంగా మలుపు తిరిగాయి. రాచరికాన్ని తొలగించారు. 1791 రాజ్యాంగం వల్ల ఏర్పడిన జాతీయ అసెంబ్లీ తన పూర్తికాలమైన (2) సంవత్సరాలలో కేవలం సగం కాలం మాత్రమే ఉండి, తాజాగా ఎన్నికలు నిర్వహించాలని ఆజ్ఞాపించింది. ఈ ఎన్నికలు సార్వత్రిక వోటింగ్‌హక్కును కలిగించాయి. ప్రజలందరి చేత ఎన్నుకోబడిన, జాతీయ కన్వెన్షన్ దేశానికి నూతన రాజ్యాంగాన్ని ఏర్పాటుచేసే రాజ్యాంగ సభగా ఏర్పడాలని ఆదేశించారు.

### 1.2.3.10 సెప్టెంబర్ హత్యలు

విప్లవ వ్యతిరేకులు తమపై దాడిచేసిన విదేశీయుల సహాయంతో, విప్లవానికి వ్యతిరేకంగా విజయాన్ని పొందగలరనే భయంతో, విప్లవకారులు పారిస్ నగరంలో, విప్లవాన్ని వ్యతిరేకించేవారని అనుమానించిన, వారి నందరిని, సుమారు ఒక వేయిమంది స్త్రీపురుషులను నిర్దాక్షిణ్యంగా హత్యచేశారు. ఈ హత్యలు సెప్టెంబర్ 2 మరియు సెప్టెంబర్ 6, 1792 లో జరుగుట వల్ల వీటిని సెప్టెంబర్ హత్యలని పిలవడం జరిగింది. మారాట్ నాయకత్వంలోని పారిస్ కమ్యూన్‌చే ఈ హత్యలు చేయబడ్డాయి. ఇవి హింసా రక్తపాతం గొలుసు పరిణామాలకు దారితీశాయి. ఫలితంగా ఫ్రెంచి విప్లవం అపకీర్తిపాలైంది.

### 1.2.3.11 రాచరికం రద్దు – లూయి XVI ను ఉరిదీయుట

జాతీయ కన్వెన్షన్, సెప్టెంబర్ 20, 1792 నాడు సమావేశమైన వెంటనే ఫ్రాన్స్‌లో రాచరికాన్ని రద్దుచేయటానికి పూనుకొనెను. సెప్టెంబర్ 21, 1792 నాడు, కన్వెన్షన్ సర్వసమ్మతితో రాచరికాన్ని రద్దుచేస్తు తీర్మానించెను. ఈ విధంగా ఫ్రాన్స్‌లో మొదటి రిపబ్లిక్ ఏర్పడెను. తర్వాత కన్వెన్షన్ లూయి XVI ను దోషిగా నిర్ణయించి ఉరితీయడానికై నిర్ణయించెను. ఈ అంశంపై జిరొండిస్టులు, జాకోబిన్‌ల మధ్య [illegible] ఏర్పడెను. జిరాండుస్టులు రాజుకు ఇంత కఠినశిక్ష ఇవ్వరాదని వాదించిరి. చివరకు అధిక సంఖ్యాకులు రాజును ఉరితీయ్యాలనే నిర్ణయించారు. ఫలితంగా లూయి XVI ను జనవరి 21, 1793 ఆదివారం రోజున ఉరితీశారు.

### 1.2.3.12 భీతావహ పరిపాలన (1793–94)

విప్లవానికి ఏర్పడిన అంతరంగిక, బాహ్య విద్రోహశక్తులను అణచటానికి జాతీయ కన్వెన్షన్ "ప్రజాభద్రతాసమితి" అను పేరిట ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీంతోబాటు "ప్రజారక్షణ కమిటి" విప్లవ న్యాయస్థానం అను కమిటీలు కూడా ఏర్పడ్డాయి. ప్రజాభద్రతా సమితి 12 మంది సభ్యులు గలదిగా, ముఖ్యకార్య నిర్వహణాధికారాలన్నిచేబట్టి సర్వాధికారాలు,గల శక్తివంతమైన పరిపాలనా వ్యవస్థగా రూపొందెను. దేశాన్ని విప్లవాన్ని స్వదేశీ, విదేశీ శక్తులనుండి రక్షించే విధులను నిర్వహించు సర్వాధికారాలను పొందెను. జాతికి వ్యతిరేకంగా వ్యవహరించే అన్ని శక్తులను జాతిద్రోహ, విప్లవ వ్యతిరేకులను తక్షణం శిక్షించే అధికారాన్ని విప్లవన్యాయస్థానానికి అప్పగించిరి. జాతీయ కన్వెన్షన్ ఏర్పాటుచేసిన ఈ మూడు కమిటీలతో "జాతీయభద్రతా సమితి" సర్వాధికారాలు గలదిగా మిగతా రెండు కమిటీలు దాని ఆధ్వర్యంలో పనిచేసేవిగా, రూపొందించడం జరిగింది. రాబిస్పియర్ జాతీయభద్రతా సమితిలో ముఖ్యమైన సభ్యుడుగా వ్యవహరించెను. అతని నాయకత్వంలో ఈ సమితి 1793–1794 వరకు, దేశంలో భీతావహ పరిపాలన సాగించెను. ఈ కాలంలో సుమారు 5 లక్షల మంది జైళ్ళపాలైనారు. దాదాపు 25 వేల మందిని ఉరితీశారు. జాతీయభద్రతా సమితి నిర్ణయాలననుసరించి గిలోటిన్ ద్వారా చంపబడిన వారిలో రాణి మేరి అంతునానెతో, మదాం రొలాండ్, స్వేచ్ఛను ఆరాధించిన జాకోబిన్ క్లబ్ వ్యతిరేకులు వేలాదిమంది జిరాండిస్టులు రాబిన్‌స్పియర్ నాయకత్వంలోని వారు, విప్లవ వ్యతిరేకులుగా అనుమానించబడ్డవారు, అతి దారుణంగా గిలోటిన్‌కు ఆహుతి అయ్యారు. మదాం రోలాండ్, ఉరికంబానికి చేరేటప్పుడు "ఓ విప్లవమా! నీ పేరిట ఎన్నినేరాలు!" అన్న వాక్యం విప్లవం వల్ల సామాన్యప్రజల భావాలను విప్లవం పేరిట అతివాదులు జరిపిన దారుణ హింసలను

అభివర్ణిస్తుంది. దేశంలో ఈలాటి భీతావహ చర్యలు జరుగుతుండగా దేశ సరిహద్దులపై, ఫ్రెంచిసైనికులు, కార్నట్ నాయకత్వంలో ఐరోపా రాజ్యాల సంకీర్ణ సైనికదాడులను త్రిప్పికొట్టాయి. సరిహద్దుల వద్ద సాధించిన విజయగర్వంతో ప్రజాభద్రతా సమితి అంతరంగిక, భీతావహ కృత్యాలను నిర్దాక్షిణ్యంగా కొనసాగించింది. భీతావహ పాలనలో తీవ్ర అతివాదాన్ని హింసావిధానాన్ని కాకుండా కొంత మెత్తదనాన్ని సూచించిన డాంటన్, అతని అనుచరులను, రాబిస్పియర్ గిలొటిన్ ద్వారా చంపించెను. చివరకు జూలై 1794లో జాతీయ కన్వెన్షన్ ఇన్ని దారుణ హత్యలకు కారకుడైన రాబస్పియర్‌ని, పదవీభ్రష్టుని చేసి, గిలొటిన్‌కు ఆహుతి చేసెను.

## 1.2.3.13 కన్వెన్షన్ చేసిన సంస్కరణలు

విదేశీ శత్రువులు, అంతరంగిక విద్రోహుల నెదుర్కొవడమే గాక, జాతీయ కన్వెన్షన్ అనేక దీర్ఘకాలిక విలువలు గల సంస్కరణలను ప్రవేశపెట్టెను. కొలతలు, తూకాలను ప్రామాణికంగా ఏర్పాటుచేసి, మెట్రిక్ పద్ధతిని (దశాంశపద్ధతి) ప్రవేశపెట్టెను. దీనిని అనేక దేశాల వారు కూడా అవలంబించారు. జాతీయవిద్య, జాతీయ కళానికేతనం (National Art Gallary) జాతీయ గ్రంథాలయం జాతీయ లిఖిత ప్రాచీన ప్రతులు భాండాగారాన్ని (National Archives) స్థాపించారు. అన్నిరకాల బిరుదులు గౌరవహోదాలు రద్దుచేశారు. ప్రతిఒక్కరు పరస్పరం "పౌరుడా" "పౌరురాలా" అని పరస్పరం సంబోధించుకొనేవారు. సెప్టెంబర్ 22, 1792 నుండి ఒక నూతన "కాలెండర్" పంచాంగం, ఫ్రెంచి రిపబ్లిక్ స్థాపించిన తేదీతో ఆరంభమయ్యేటట్లు రూపొందించారు.

### 1.2.3.13.1 మతము

జాతీయ కన్వెన్షన్ మొదట్లో మతాన్ని ప్రభుత్వాధీనంలో ఉంచాలని ప్రయత్నించింది. కాని రాబిస్పియర్, మరణం తర్వాత కన్వెన్షన్, మతము వ్యక్తిగతమైన వ్యవహారమని, అందుచేత ప్రభుత్వం మతవిధానంలో జోక్యం కలిగించుకోగూడదని భావించింది. అప్పటి నుండి అన్ని మతాల పట్ల సహనం, ప్రభుత్వమత విధానంగా రూపొందింది.

### 1.2.3.13.2 నూతన రాజ్యాంగం

1795లో జాతీయ కన్వెన్షన్ ఫ్రాన్స్ దేశానికి ఒక నూతన రాజ్యాంగాన్ని రూపొందించింది. దీన్ని మూడవ సంవత్సరపు రాజ్యాంగమన్నారు. ఫ్రాన్స్‌లో రిపబ్లిక్ ఏర్పడిన 3వ సంవత్సరం 1795 కావున దీనికీపేరు పెట్టారు. ఈ రాజ్యాంగంలో సార్వత్రిక వయోజన ఓటు హక్కును రద్దుచేసి, ఆస్తి ఆధారంగా ఓటు హక్కును కలిగించారు. శాసనాలు, చట్టాలు చేయటానికై ద్విసభా శాసనసభ Bicamerel Legislature ను ఏర్పాటుచేశారు. వానిలో ఒకదానిని, కౌన్సిల్ ఆఫ్ ఎల్డర్స్ అని పిలిచారు. అందులో 250 మంది సభ్యులను 40 సంవత్సరాలకు పైబడ్డవారినే ఎంపిక చేయడం జరిగేది. ఇతర సభను 500 మంది సభ అని పిలిచేవారు. కార్యనిర్వహణాధికారాలను విధులను నిర్వహించటానికి 'డైరెక్టరీ' అనే వ్యవస్థను రూపొందించారు. ఇందులో 40 సంవత్సరాలకు పైబడిన వయస్సుగల (5) సభ్యులుండేవారు. మొదటి 5 గురు సభ్యులు, కార్నాట్, లిబొర్నియర్, లార్స్ వెల్లియర్, లావుకా, రాబెల్ మరియు బారాన్‌లు.

ఈ నూతన రాజ్యాంగాన్ని పారిస్ ప్రజలు తప్ప దేశప్రజలందరు బలపరిచారు. పారిస్ ప్రజలు మాత్రం, ఇది రాజరికాన్ని సమర్థించే ధనవంతుల కుట్రదారుల చేత ఏర్పరిచిన రాజ్యాంగమని దాన్ని తీవ్రంగా హింసాయుతంగా ప్రతిఘటించారు. బారాన్ నెపోలియన్ బోనాపార్టీ అను యువసేనాని సహాయంతో పారిస్ ప్రతిఘటన నుండి,కన్వెన్షన్‌కు రక్షణ కల్పించాడు.

1795—1799 వరకు డైరెక్టరి పాలనా కాలంలో, దేశంలో శాంతిభద్రతలు కరువయ్యాయి. డైరెక్టరీ సభ్యులు అసమర్థులు కావడం వల్ల దోపిడీలు, చట్టవిరుద్ధ చర్యలు, అరాచకం వల్ల గందరగోళ పరిస్థితి తీవ్రతరమైంది.



BRAOU

ప్రభుత్వ ఆర్థిక స్థితి, క్లిష్టదశకు చేరుకుంది. ఈ పరిస్థితులన్నీ నియంతృత్వం ఏర్పడటానికి అనుకూలంగా ఉండటం వీటిని ఆధారం చేసుకొని 1799, డైరెక్టరిని తొలగించి, నెపోలియన్ అధికారానికి వచ్చాడు. ఈ విధంగా 1799 వరకు కాలచక్రభ్రమణం, బోర్బన్ నిరంకుశత్వం నుండి, నెపోలియన్ నిరంకుశత్వం వరకు ఒక వలయాన్ని పూర్తిచేసింది. నెపోలియన్ విజృంభణ పర్వాన్ని ముందు చదవబోయేపుటల్లో రూపొందించడం జరిగింది.

## II. మీ అవగాహనను పరీక్షించుకోండి

1. జూలై 14, 1789వ తేది ప్రాధాన్యత ఎట్టిది?
2. పారిస్ స్త్రీల ఆకలియాత్ర వెర్సైల్స్ నగరానికి, ఎప్పుడు జరిగింది?
3. రాజు ఫ్రాన్స్ నుండి, తప్పించుకు పోవటానికి చేసిన ప్రయత్నాల ఫలితాలెవ్వి?
4. జిరాండిస్టులు, జాకోబిన్‌లు ఎవరు?
5. భీతావహపాలన గురించి క్లుప్తంగా వ్రాయుము?

## 1.2.4 ఫ్రెంచి విప్లవ ఫలితాలు

ఫ్రెంచి విప్లవం, జీవితమందలి అన్ని రంగాల్లో మార్పుతెచ్చింది. ఇది ప్రపంచచరిత్రలో ఒక నూతన శకారంభాన్ని సూచించింది. విలియండోయల్ రాశినట్లు ఫ్రెంచి విప్లవ ఛాయలు మొత్తం 19వ శతాబ్దం పై వ్యాపించి, దాని నధిగమించి సుదూరానికి కూడా అలుముకున్నాయి.

### 1.2.4.1 రాజకీయ ఫలితాలు

రాజకీయ రంగాల్లో ఫ్రెంచి విప్లవము, అనేక ఐరోపా రాజ్యాల్లో నిరంకుశ రాచరికాన్ని అంతం చేసింది. ఆరంభంలోనే ఫ్రాన్స్‌లో బూర్బన్ నిరంకుశత్వం అంతరించి (రిపబ్లిక్) ఏర్పడింది. విప్లవకాలపు చివరిదశ పరిణామాల్లో , ప్రజాస్వామ్యం ఏర్పడకపోయినప్పటికీ, మానవుని హక్కుల ప్రకటన, దేశానికి కావలసిన రాజ్యాంగాన్ని రూపొందించటం, మరియు స్వేచ్ఛకు ప్రాముఖ్యత కల్పించటం, వంటి అంశాల ద్వారా ఫ్రాన్స్‌లో ప్రజాస్వామ్యానికి బీజాలు నాటడం జరిగింది. ఫ్రెంచి విప్లవం నిరంకుశ రాచరికం పై వేసిన వేటు వల్ల ప్రభావితులైన ఇతర పొరుగురాజ్యాల ప్రజలు, తమ నిరంకుశ రాజ్యాలపై అనేక తిరుగుబాట్లులేవదీశారు. ప్రజలే సార్వభౌమాధికారం గల వారనీ ప్రజాభిప్రాయం, రాజాభిప్రాయ స్థానాన్ని ఆక్రమించడంతో ప్రజాస్వామ్య భావాలు బలపడ్డాయి.

### 1.2.4.1.2 జాతీయతాభివృద్ధి

"జాతీయత" ఫ్రెంచి విప్లవమనే అగ్నిపర్వతం జ్వాలల నుండి ఉత్పన్నమైందనే భావన గలదు. ఫ్రెంచి ప్రజలు, ఆస్ట్రియా, ప్రష్యా, తదితర దేశాలతో ఉత్తేజిత భావపూరితులై విప్లవకాలంలో యుద్ధాలు చేసిన తీరు, వారిలో దేశభక్తి భావనలనుద్దీపింపజేసింది. ఫ్రెంచి విప్లవశక్తి ప్రభావం వల్ల జాతీయతా పరిజ్ఞానం వృద్ధి చెందింది. దేశభక్తి జాతీయతా భావన, ప్రజలు స్పందించిన తీరు ప్రపంచానికే ఒరవడి కలిగించింది.

### 1.2.4.1.3 ఆర్థిక ఫలితాలు

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనునవి ఫ్రెంచి విప్లవానికి ప్రధాన ఆశయాలు. స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం విప్లవ కాలంలో సాధ్యపడనప్పటికీ, సమానత్వం మాత్రం సాధించడం జరిగింది. భూస్వామ్య విధానం అంతం కావడం, బిరుదులు రద్దుకావడం, న్యాయస్థానాల్లో అందరికి సమానావకాశాలు కల్పించడం, చట్టం ముందు అందరు సమానులనే భావన, దేశ ప్రజల్లో సమానత్వం సాధించింది. ప్రభువర్గం మరియు చర్చి ఆస్తులను



BRAOU

ప్రభుత్వం స్వాధీన పరుచుకొనుట వలన ఆర్థిక సమానత్వానికి మార్గం సుగమమైంది. బానిసత్వాన్ని రద్దుచేయుట వల్ల, మానవతా భావం పట్ల గౌరవం పెరిగింది. మానవతా వాదం, స్థాయిగణనీయంగా అభివృద్ధి చెందింది. 'సమానత్వం' సంపూర్ణంగా సాధించబడ లేదు. స్త్రీలు, పురుషులు మధ్య సమానత్వం ఏర్పడలేదు. ఓటుహక్కు ఆస్తిగల వారికే పరిమితం కావడం వల్ల ఫ్రెంచి విప్లవం సాధించిన సమానత్వం, సంపూర్ణంగా గాక పరిమిత పరిధిలోనే సాధించడం జరిగింది.

### 1.2.4.3 చర్చి ప్రభుత్వానికి లోబడుట

ఫ్రెంచి విప్లవ కాలంలో చర్చి, మరియు ప్రభుత్వం మధ్య తీవ్రమైన విభేదాలు పొడసూపుటతో అవి ఘర్షణ మార్గంలో పడివాయి. కాని చివరకు, పరస్పరం తమకందుబాటులో లేని పరిధులలో జోక్యం చేసుకోవటం వల్ల గలిగే దుష్ఫలితాల్ని గ్రహించాయి. అందువల్ల వారి మధ్య ఏర్పడిన ఘర్షణ అంతరించింది. దీని ఫలితంగా మత సహనం ఒక నూతన శకంగా అవతరించింది.

### 1.2.4.4 మానవుల దృక్పథంలో మార్పు

ఫ్రెంచి విప్లవం మానవుల దృక్పథంలో మార్పుతెచ్చింది. హేతువాదం ప్రాముఖ్యత పెరిగింది. మూఢ విశ్వాసాలు, నమ్మకాలు క్రమంగా క్షీణించి వాటి స్థానాన్ని హేతువాదం, శాస్త్రీయదృక్పథం ఆక్రమించింది. ఈ విధంగా ఫ్రెంచి విప్లవ పరిణామాలు కొన్ని తాత్కాలికమైతే మరికొన్ని శాశ్వతమైనవిగా నిలిచిపోయాయి. శాశ్వతపరిణామాల్లో, సమానత్వం, సక్రమమైన పన్నుల విధింపు, భూస్వామ్యం రద్దు, పరిపాలనా సంస్కరణలు, విద్యాభివృద్ధి చర్చిరాజ్యానికి లోబడుట మరియు వీటన్నిటికన్నా మధ్యతరగతి వారికి, ప్రభుత్వ వ్యవహారాల్లో అధిక భాగస్వామ్యం కలిగించడం చాలా ముఖ్యమైనవి.

---

## III. మీ అవగాహనను పరీక్షించుకోండి

1. జాతీయతాభివృద్ధికి ఫ్రెంచి విప్లవం ఏ విధంగా తోడ్పడింది.
2. విప్లవం యొక్క రెండు ఆర్థిక ఫలితాలను తెలుపుము.

---

## 1.3. నెపోలియన్ బోనాపార్టీ (1769–1815)

---

### 1.3.1 జీవిత సంగ్రహం

ఫ్రాన్స్‌లో డైరెక్టరీ ప్రభుత్వం ప్రజల ఆశయాలని సాధించలేని క్లిష్టతరుణంలో నెపోలియన్ అధికారానికి వచ్చాడు. ఇతడు విప్లవ సంజాతుడు. విప్లవ వినాశకుడుగా కూడా ఆధునిక కాలపు, అలెగ్జాండర్, జూలియస్ సీజర్‌గా కీర్తి పొందెను. అతడు కార్సికా ద్వీపమందలి అజీషియో యందు జన్మించెను. అతని తండ్రి చార్లెస్ బోనాపార్టీ న్యాయవాది. అతని తల్లిలాటి చిరిషియా రామోలినో, అసాధారణమైన మనోనిశ్చయప్రతిభ గల యువతి నెపోలియన్, బ్రెనీ, పారిస్, సైనిక పాఠశాలల్లో విద్యాభ్యాసం ముగించుకొని, సైనికాధికారిగా చేరిపోయెను.ఆ రోజుల్లో సైనికోద్యోగానికి చాలా గౌరవముండేది. 16 సంవత్సరాల వయస్సులో ఫిరంగిదళానికి సెకండ్ లెఫ్ట్‌నెంట్ గా పనిచేస్తున్న నెపోలియన్ 1793లో ఫ్రాన్స్ మధ్యధరా సముద్రమందలి నౌకాస్థావరమైన టులాన్‌ను బ్రిటిష్ వారి నుండి, పునరాక్రమించి వెలుగులోకి వచ్చెను. 1795లో బారాస్ కోరికపై ఫ్రెంచి కన్వెన్షన్‌ను పారిస్ మూకల దాడి నుండి రక్షించి తన సైనిక పాటవాన్ని వెల్లడిచేసి, కన్వెన్షన్ మెప్పు పొందెను. ఆ తర్వాత ఇటలీ యందలి ఆస్ట్రియా సైన్యాలను ఎదిరించుటకై నియోగించిన ఫ్రెంచి సైన్యానికి సేనానాయకుడుగా నియమించబడెను. ఈ నియామకానికి రెండు రోజుల పూర్వం, నెపోలియన్ వయస్సులో తనకన్నా ఆరు సంవత్సరాల పెద్దదైన, జోసెఫైన్ బెహార్ని అను వితంతువును పెండ్లిచేసుకొనెను. ఇటలీలో



BRAOU

అతడు సాధించిన సంచలనాత్మకమైన విజయాలు యావత్ ఫ్రెంచి ప్రజల మెప్పును పొందేటట్లు చేసెను. 1796 నుండి, 1797 వరకు ఇటలీలో ఇతడు సాధించిన ఘన విజయాలను "అతడు వచ్చెను... చూచెను... జయించెను" అను సామెతగా చెప్పుకొందురు.

## 1.3.2 బ్రూమెర్ తిరుగుబాటు (నవంబర్ 10, 1979)

నెపోలియన్ సైనిక తిరుగుబాటు నిర్వహించి అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు. సైనికశక్తి ద్వారా అధికారాన్ని వశపరచుకోవడాన్ని Coup 'D' ETAT అంటారు. ఇది ఫ్రెంచిపదము. ఫ్రాన్స్‌లో అప్రతిష్ఠ పాలైన 'డైరెక్టరీ' ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి నెపోలియన్, అబెసైస్ అను డైరెక్టర్, మరికొందరు కలసి కుట్రపన్నారు. నవంబర్ 10, 1799 రోజున నెపోలియన్ బోనాపార్టీ తన సైన్యంతో సెంట్‌క్లాడ్ ప్రాసాదానికి చేరుకున్నాడు. ఇది పారిస్‌కు చాలా మైళ్ళు దూరంగా ఉండేది. ఆ రోజు సెంట్‌క్లాడ్‌లో, కౌన్సిల్ ఆఫ్ ఎల్డర్స్ మరియు కౌన్సిల్ ఆఫ్ 500 వారి సమావేశం జరుగుతుండేది. నెపోలియన్ తన సైన్యంతో అచటికి చేరుకొని 4 గురు సైనికులను వెంటబెట్టుకొని సమావేశం జరిగే చోటుకు వెళ్ళి, అసందర్భమైన ఉపన్యాసం ప్రారంభించాడు. అప్పుడు అచటి సభ్యులు ఇతని ప్రసంగానికి వ్యతిరేకంగా కేకలు వేస్తూ, అతణ్ణి బలవంతంగా సమావేశస్థలం నుండి బయటకు త్రోశారు. ఆ సమావేశంలో 500 సభ్యుల సభకు అధ్యక్షత వహించే లూసియన్ బోనాపార్టీ అతి చాకచక్యంతో వ్యవహరించి, వెలుపల మోహరించియున్న సైనికులను, సమావేశపు హాల్లో ప్రవేశించి గందరగోళాన్ని సృష్టిస్తున్న దుండగులను తరిమివేయాలని కోరినాడు. వెంటనే సైనికులు సమావేశం హాల్‌లో ప్రవేశించారు. సైనికులను చూడగానే 500 కౌన్సిల్ సభ్యులు, కౌన్సిల్ ఆఫ్ ఎల్డర్స్ సభ్యులు, కిటికీలు నుండి దూకి పారిపోయారు. వెనువెంటనే నెపోలియన్ ఇతర కుట్రదారుల సానుభూతి పరులైన శాసనసభ్యులు సమావేశమై "డైరెక్టరీ"ని రద్దుచేశారు. దాని స్థానంలో ప్రభుత్వ నిర్వహణకై అబెసైస్. డ్యూకోస్, నెపోలియన్‌లతో కూడిన "కన్సలేట్" అను వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఈ విధంగా నెపోలియన్ పాలనా అధికారాలను హస్తగతం చేసుకున్నాడు. నెపోలియన్ నిర్వహించిన సైనిక ఈ తిరుగుబాటుకు ప్రజల సమర్థన లభించింది. అప్రతిష్టపాలైన "డైరెక్టరీ" పాలనకు ఎలాంటి ప్రజా సానుభూతి లభించలేదు.

## 1.3.3 నెపోలియన్ సంస్కరణలు

**1.3.3.1** 1799 రాజ్యాంగం, విప్లవం తర్వాత వరుస క్రమంలో నాల్గవది, పూర్తిగా నెపోలియన్ చేత సృష్టించబడింది. ఇది చూపరులకు ప్రజాస్వామికంగా ఉండేటట్లు రూపొందించారు. నిజమైన అధికారం మొదట కౌన్సిల్ నెపోలియన్ చేతుల్లో (ముగ్గురు కన్సల్స్ ఉండేవారు) ఉండింది. 1799 నుండి నెపోలియన్ సర్వాధికారాలతో నియంతగా పరిపాలించాడు. మొదటి కన్సల్‌గా పరిపాలన సాగించిన నెపోలియన్ విప్లవానికి పూర్వం వలె ప్రభుత్వాధికారాన్ని కేంద్రీకృతం చేశాడు. దేశమందలి వివిధ డిపార్ట్‌మెంట్‌ల (పరిపాలనా విభాగాల్లో)పై "ప్రిఫెక్ట్" అను ఉద్యోగులను నియమించాడు. వాటి అంతర్భాగాలైన ప్రతి అరాండైజ్‌మెంట్‌పై "సబ్‌ప్రిఫెక్ట్" అను ఉద్యోగులను, కమ్యూన్లలో "మేయర్" అను నియమించాడు. పౌరులకు పరిపాలన, స్థానిక వ్యవహారాలలో పాల్గొనే అవకాశం, లేకుండాపోయింది. ప్రిఫెక్ట్, సబ్‌ప్రిఫెక్ట్ మరియు మేయర్లను కేంద్ర ప్రభుత్వం నియమించేది. వారు ఆ ప్రభుత్వానికే ఏజెంట్‌లుగా వ్యవహరించేవారు.

నెపోలియన్ 1799—1804 వరకు కన్సల్‌గా పరిపాలన సాగించిన కాలం మరుపురానిది. ఈ కాలంలో అనేక దీర్ఘకాలిక ఫలితాలనిచ్చే సంస్కరణలను రూపొందించడం జరిగింది. మొట్టమొదటి చర్యగా, దేశంలో, అరాచకాన్ని అణచివేసి, శాంతిభద్రతలు స్థాపించాడు. అవసరమైనచోట సైన్యాన్ని వినియోగించి శాంతిభద్రతలు నెలకొల్పాడు. ప్రభుత్వాధికారాన్ని పునరుద్ధరించి, పన్నుల విధానాన్ని సంస్కరించి, జాతీయాదాయాన్ని అభివృద్ధి పరచాడు. (ఫ్రాన్స్ జాతీయ బ్యాంకు) "ది బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్" (ఇప్పటికి కూడా ఉంది)ను స్థాపించి వ్యాపార వాణిజ్యాలను మెరుగుపరిచాడు

Dr. BRAOU
LIBRARY
Acc. No: CM-0463
Class No: 900
చరిత్ర

B R A O U

## 1.3.3.2 లిజియన్ ఆఫ్ ఆనర్ (1802)

దేశ ప్రగతికై గణనీయమైన సేవలనందించిన వారిని గౌరవించుటకై, నెపోలియన్ లిజియన్ ఆఫ్ ఆనర్‌ను ఏర్పాటుచేశాడు. ఈ చర్య ప్రజాస్వామ్యానికి, సమానత్వ సిద్ధాంతానికి వ్యతిరేకమైందని కొందరు విమర్శించారు. అయినప్పటికి నెపోలియన్ దాన్ని కొనసాగించాడు. నెపోలియన్ దాన్ని ఉత్తమమైందని, ప్రతిభకు గుర్తింపు లభింపజేసే ఉదాత్తమైనదిగా సమర్థించాడు. లిజియన్ ఆఫ్ ఆనర్ చాలావరకు ప్రతిభావంతులైన సైనికాధికారులకే ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ పౌరపాలన, స్థానికపాలన, కళారంగాల్లో ప్రతిభ చూపిన వారు కూడా దీన్ని పొందడానికి అర్హత కలిగియుండేవారు.

## 1.3.3.3 విద్యావిధానం

నెపోలియన్ విద్యావిషయాలపై కూడా ఆసక్తి గలవాడు. దేశమందలి వివిధ పాఠశాలలన్నింటిని ఒక జాతీయవిద్యా మండలిని ఏర్పాటుచేసి, దాని అధీనంలో ఉంచారు. ఫ్రెంచి విశ్వవిద్యాలయం (University of France) స్థాపించడమైంది. 'లైసి' అను పేరిట వినూత్న విద్యాసంస్థల ఏర్పాటు జరిగింది. వీటిలో ఉన్నత విద్యా బోధన చివరి రెండు సంవత్సరాలు, కళాశాల స్థాయి బోధనయందలి మొదటిరెండు సంవత్సరాల బోధనను ఏర్పాటుచేశాడు. అనేక వృత్తివిద్యా బోధన సంస్థలను ఏర్పాటుచేశాడు. అయినప్పటికి నెపోలియన్‌కు స్త్రీల విద్యకు ప్రాధాన్యత ఇవ్వలేదు.

## 1.3.3.4 నెపోలియన్ కోడ్

నెపోలియన్ కోడ్ చాలా ముఖ్యమైంది. ఇది నెపోలియన్ సంస్కరణలలో శాశ్వతస్థానాన్ని పొందింది. నెపోలియన్ స్వయంగా సెంట్‌హెలీనా వద్ద తాను ఖైదీగా కాలంగడిపే టప్పుడు, చెప్పిన మాటల్లో తాను పోరాడి విజయం సాధించిన (40) యుద్ధాలకన్నా తాను చేసిన నెపోలియన్ కోడ్ సుస్థిరంగా ఉండగలదని చెప్పాడు. ఫ్రాన్స్ దేశమందలి వివిధ చట్టాలను, క్రమబద్ధం చేసి, క్రోడీకరించిన చట్టమిది. పౌరుల సమానత్వ సిద్ధాంతాలు ఈ చట్టంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. నెపోలియన్ కోడ్ అనేక ఐరోపా దేశాలకు దక్షిణ అమెరికాకు మార్గదర్శకత్వం వహించింది.

## 1.3.3.5 ది కంకార్డట్

1801లో పోపు మరియు నెపోలియన్‌ల మధ్య జరిగిన మత విషయాలపై జరిగిన ఒడంబడికను, ''కంకార్డట్'' అన్నారు. ఈ ఒడంబడిక నెపోలియన్ రాజనీతి చతురతకు విజయచిహ్నంగా పేర్కొనవచ్చు. ఇది రోమన్ కాథలిక్‌లను సంతోషపరిచింది. విప్లకాలంలో ఏర్పడ్డ మత సంబంధమైన వివాదాన్ని పరిష్కరించింది. రోమన్ కాథలిక్ మతం దేశమందలి అధిక సంఖ్యాకుల మతంగా గుర్తింపు పొందింది. పోప్ ప్రభుత్వం చేత బిషప్పుల నియామకాల్ని ఆమోదించాడు. ప్రభుత్వం నియమించినప్పటికి వారికి మతాధికార ప్రాప్తిని పోప్ మాత్రమే ఇవ్వాలి. విప్లవకాలంలో చర్చి ఆస్తులను ప్రభుత్వం ఆక్రమించడాన్ని పోప్ ఆమోదించాడు. ఇది చర్చి భూముల ఆక్రమించిన రైతులను కూడా సంతృప్తి పరిచింది.

## 1.3.4 నెపోలియన్ చక్రవర్తిగా ప్రకటన – 1804

1802 లో నెపోలియన్ 10 సంవత్సరాల వరకు కన్సల్‌గా నియమితుడయ్యెను. ఆ తర్వాత జీవితాంతం వరకు కన్సల్‌గా నియుక్తుడయ్యెను. ఆ తర్వాతి చర్య అతడు చక్రవర్తి కావడం. 1804 సెనెట్ ఒక నూతన రాజ్యాంగాన్ని ఆమోదించెను. ఈ రాజ్యాంగం ప్రకారం, నెపోలియన్ చక్రవర్తి అయ్యెను. ఫ్రెంచి ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా అత్యధిక మెజారిటీతో దీన్ని ఆమోదించిరి. మహా వైభవంగా జరిగిన పట్టాభిషేక మహోత్సవంలో, నెపోలియన్ చక్రవర్తిగా మూర్ధాభిషిక్తుడయ్యెను. నెపోలియన్ మాటల్లో దీన్ని వర్ణించినప్పుడు, ఫ్రెంచి కిరీటం భూమిపై పడియుండగా చూచిన నేను నా ఖడ్గంతో దాన్ని పైకితీశాను అను మాటలు అతడు చక్రవర్తిగా పట్టాభిషిక్తుడైన విధానాన్ని సూచిస్తుంది.

BRAOU

## I. మీ అవగాహనను పరీక్షించుకోండి

1. నెపోలియన్ బోనాపార్టీ ఏ విధంగా అధికారానికి వచ్చెను.
2. "లీజియన్ ఆఫ్ ఆనర్" అనగానేమి?
3. నెపోలియన్ చక్రవర్తిగా ఎప్పుడు పట్టాభిషిక్తుడయ్యెను.

### 1.3.5 నెపోలియన్ విజయాలు

రాజకీయాధికారాన్ని స్థాపించుటకే పూర్వమే, నెపోలియన్ సేనానాయకుడిగా, అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. 1796–97లో ఇటలీ దండయాత్రలు నిర్వహించి, తన అపూర్వ ప్రతిభద్వారా, ఆస్ట్రియా సార్డినియాలకు చెందిన గొప్పసైన్యాలను ఓడించాడు. చారిత్రాత్మకమైన కాంపోఫర్మియా 1791 సంధి, అతని అమోఘ రాజకీయ చతురతకు నిదర్శనమని చెప్పవచ్చు. 1798లో ఈజిప్ట్ దండయాత్ర బ్రిటన్‌కు వ్యతిరేకంగా నిర్వహించాడు. కాని బ్రిటిష్ నౌకాదళాన్ని ఫ్రెంచి సైనిక శక్తి ఓడించలేకపోయింది. నెపోలియన్ తెలివిగా తిరుగుముఖం పట్టి పారిస్ నగరానికి చేరుకొన్నాడు. ఈజిప్ట్ దండయాత్రలో విజయాన్ని సాధించలేకపోయినా, యుద్ధ రంగం నుంచి వచ్చే వార్తలు అతనికి అనుకూలంగా ఉండటం వల్ల నెపోలియన్ సైనిక ప్రతిష్ట దిగజారిలేదు. 1800లో మొదటి కన్సల్‌గా నెపోలియన్ ఆస్ట్రియా సైన్యాలను, మారింగో హోహెన్ లిండన్ యుద్ధాల్లో ఓడించాడు. ఈ విజయాల ఫలితంగా ఉత్తర ఇటలీలో అధిక ప్రాంతం ఫ్రాన్స్ ఆధిపత్యంలోకి వచ్చింది. 1802లో సన్నాహానికి కావలసిన సైనిక సమయాన్ని పొందటానికి నెపోలియన్ బ్రిటన్‌తో అమియన్స్ సంధి చేసుకున్నారు. 1803లో ఫ్రెంచి సైనిక శక్తి విపరీతంగా పెరగడంతో, భయపడిన బ్రిటన్, ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా మూడవ సంకీర్ణమండలిని ఏర్పాటు చేసింది. ఇందులో బ్రిటన్, ఆస్ట్రియా, రష్యాలు చేరాయి. నెపోలియన్ ఆస్ట్రియా సైన్యాలను 'ఉల్మ్' వద్ద ఓడించి, ఆగ్నేయ జర్మనీలో గొప్ప విజయాన్ని సాధించారు. కాని రెండు రోజుల తర్వాత (అక్టోబర్ 21, 1805)లో స్పెయిన్ ఆగ్నేయ సముద్రతీరంలో బ్రిటిష్ నౌకాదళాధిపతి నెల్సన్‌పై నెపోలియన్, విజయం సాధించినప్పటికీ, యుద్ధాంతానికి పూర్వమే మరణించాడు. ఈ విజయం బ్రిటిష్‌వారిని, భూ యుద్ధపు ఓటమి నుండి, భూయుద్ధంలో అజేయుడైన నెపోలియన్ బారినుండి రక్షించింది. ఆ తర్వాత నెపోలియన్ ఆస్టర్లిట్స్ యుద్ధంలో (డిసెంబర్ 2, 1805), ఆస్ట్రియా, రష్యా సంయుక్త సైన్యాలను ఓడించాడు. 1806, ప్రష్యా సైన్యం, జీనా, ఆస్టడాట్ యుద్ధాల్లో పూర్తిగా ఓడిపోయింది. 1807లో నెపోలియన్, ఫ్రీడ్‌లాండ్ యుద్ధంలో రష్యా సైన్యాలను కూడా ఓడించాడు. రష్యన్లు 1807 టిల్సిట్ (Tilsit) సంధి చేసుకున్నారు. ఈ సంధి ద్వారా నెపోలియన్, మధ్య, పశ్చిమ ఐరోపాలలో చేసిన రాజకీయ మార్పులు నూతన రాజ్యాల ఏర్పాట్లన్నింటిని, రష్యా అంగీకరించింది. మరియు నెపోలియన్‌తో బ్రిటన్‌కు వ్యతిరేకంగా పోరాడటానికి కూడా అంగీకరించింది. 1806–1808 మధ్య కాలం వరకు నెపోలియన్ ఐరోపా రాజకీయ పటాన్ని తిరిగి గీశాడు. నెపోలియన్ మొత్తం, ఐరోపాను బ్రిటిష్ దీవులు, బాల్కన్ ద్వీపకల్పం తప్ప, మిగతా ప్రాంతానికి ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని శాసించగలిగాడు.

ఇంతటి విశాలమైన ఐరోపా ప్రాంతంపై ఏ విజేత కూడా, అధికారాన్ని స్థాపించలేకపోయాడు. నెపోలియన్ గొప్పసేనా నాయకుడు. మరియు అసాధారణ ప్రతిభగల విజేత. అతని సైనిక ప్రత్యర్థి విల్లింగ్టన్ అన్నట్లు యుద్ధరంగంలో నెపోలియన్ స్వయంగాని కలిస్తే 40 వేల మంది సైనికుల అంతర్యం కలిగేదని చెప్పాడు.

### 1.3.6 భూఖండ విధానం

ఇంగ్లండ్‌ను ఓడించడానికి నెపోలియన్, ఒక వ్యూహాన్ని ప్రవేశపెట్టాడు. దాన్నే భూఖండ విధానమంటారు. అది ఆర్థికపరంగా సాగించిన యుద్ధం 'ఐరోపా వర్తకుల జాతి' యగు బ్రిటన్‌ను ఆర్థికంగా గొంతునొక్కడానికై నిర్దేశించిన ఆర్థిక దిగ్బంధం. 1806లో బెర్లిన్ ఆజ్ఞలద్వారా భూఖండ విధానం ఆరంభమైంది. నెపోలియన్

BRAOU

అధికార ప్రభావానికి లోబడ్డ, ఐరోపా రాజ్యాలన్నింటిని, బ్రిటన్‌తో వర్తక సంబంధాలు పెట్టుకోగూడదను, విశేషాజ్ఞలను జారి చేశాడు. దీనికి ప్రతిచర్యగా బ్రిటన్ ఆర్డర్స్–ఇన్–కౌన్సిల్‌ను జారిచేసింది. వీటిద్వారా ఇంగ్లండ్‌తో వ్యాపారం చేయకుంటే, ఇతర ఏ ఐరోపా దేశాలతో కూడా వ్యాపారం చేయనివ్వమని, హెచ్చరించింది. భూఖండ విధానాన్ని అమలు జరుపటానికి నెపోలియన్ ఇటలీ, స్పేన్, ఆస్ట్రియా, రష్యాలతో యుద్ధాలు చేయాల్సి వచ్చింది. భూఖండ విధానం నెపోలియన్‌ను అనేక యుద్ధాల్లో ముంచెత్తడం వల్ల అతని పతనానికి అది ఒక ముఖ్య కారణమైంది. భూఖండ విధానం ఇంగ్లండ్‌కు కొంతబాధ కలిగించినప్పటికీ, సముద్రాలపై అప్రతిహత ప్రభావం గల ఇంగ్లండ్ దానిని అధిగమించి, నెపోలియన్ వ్యూహాన్ని విజయవంతంగా ఎదుర్కొగలిగారు. ఇంగ్లండ్‌లో తయారైన అనేక వస్తువులపై ఐరోపా రాజ్యాలవారు అధికంగా ఆధారపడియుండటం వల్ల కూడా, భూఖండ విధానం విఫలమైంది.

## 1.3.7 నెపోలియన్ క్షీణత — పతనం

నెపోలియన్ పతనానికొక ముఖ్యకారణం. అతడు జయించిన రాజ్యాల్లో జాతీయత విజృంభణం, స్వేచ్ఛావాదం, దేశభక్తి అను రెండు మహత్తర ఆశయాలు నెపోలియన్, ఔన్నత్యానికి తోడ్పడ్డాయి. ఈ రెండు శక్తులే అతని పతనానికి దోహదం చేశాయి. మొదట్లో ఐరోపా ప్రజలు అతణ్ణి స్వేచ్ఛావాదానికి ప్రతినిధిగా భావించారు. ఫ్రెంచి విప్లవ ఫలితంగా ఏర్పడ్డ స్వేచ్ఛా సమానత్వాలు అతని ప్రతిష్టను ఇనుమడింపచేశాయి. కాని తర్వాత అతడు ఈ స్వేచ్ఛా సమానత్వాలకు వ్యతిరేకంగా పనిచేయడం వల్ల అతని పతనం ఆరంభమైంది. నెపోలియన్‌కు జాతీయతా శక్తుల ప్రతిఘటన స్పేన్ నుండి ఆరంభమైంది. స్పెయిన్‌లో ఈ ప్రతిఘటన, నెపోలియన్ తన సోదరుడైన జోసెఫ్‌ను అక్కడ రాజుగా చేయడంతో మొదలైంది. దేశభక్తులైన స్పానిష్ ప్రజలు జోసెఫ్‌ను మాడ్రిడ్ స్పేన్ రాజధాని నుండి తరిమి వేశారు.జాతీయతచే ప్రజ్వలితమైన తిరుగుబాటును ఎదుర్కొవటంలో నెపోలియన్ సైన్యాలు విఫలమయ్యాయి. స్పెయిన్ ద్వీపకల్పి యుద్ధం ఫ్రాన్స్, స్పెయిన్‌ల మధ్య జరిగింది. ఈ యుద్ధంలో నెపోలియన్ ఏలాంటి విజయాన్ని సాధించలేకపోయాడు. ఫ్రాన్స్ స్పెయిన్ల మధ్య జరిగిన ద్వీపకల్ప యుద్ధం ఫ్రాన్స్ సైనిక ప్రతిష్టను కృంగదీసింది. ఇది నెపోలియన్ పతనానికి నాంది పలికింది. నెపోలియన్ వైఫల్యాలను ఆధారంగా చేసుకొని, ఇంగ్లండ్, ఆర్థర్ వెల్స్లి అను సేనానాయకుణ్ణి నెపోలియన్‌ను ఎదిరించడానికై పంపింది. ఈ యుద్ధంలో నెపోలియన్ తీవ్రమైన ఓటమి పొందాడు. నెపోలియన్ స్పానిష్ వ్రణము తన వినాశనానికి హేతువని చెప్పడం అతిశయోక్తి కాదు. 1809లో స్పానిష్ యుద్ధం జరుగుతున్నప్పుడు, ఆస్ట్రియా, ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రకటించింది. ఈ యుద్ధంలో ఆస్ట్రియా తిరిగి ఓడిపోయింది. ఇది ఆస్ట్రియా, ఫ్రాన్స్‌తో జరిపిన యుద్ధాల్లో నాల్గోవది, కాని నెపోలియన్ చేసి జయించిన యుద్ధాల్లో ఇది చివరి యుద్ధం ఈ యుద్ధం ఫలితంగా, ఆస్ట్రియా రాకుమారి మెరితాయిస్‌ను నెపోలియన్ వివాహం చేసుకొన్నాడు.

## 1.3.7.2 రష్యా దండయాత్ర (1812)

నెపోలియన్ పతనానికి మరోముఖ్య కారణం, 1812లో అతడు నిర్వహించిన రష్యా దండయాత్ర. భూఖండ విధానం వల్ల విసిగిపోయిన రష్యా చక్రవర్తి జార్ అలెగ్జాండర్, రష్యా రేవుల్లో బ్రిటిష్ వర్తకాన్ని అనుమతించాడు. ఇది నెపోలియన్‌కు కోపకారణమైంది. అతడు రష్యాను జయించి తనకు లోబడేటట్లు చేయాలనుకున్నాడు. 6 లక్షల సైనికులు గల ఒక బృహత్తర సైన్యాన్ని రష్యాపై దాడి చేయటానికి సమకూర్చుకొన్నాడు. ఫ్రెంచి సైన్యాలు రష్యాలో పురోగమిస్తుండడంతో రష్యన్లు, ఆ ప్రాంతమందలి అన్ని వనరులను నాశనం చేస్తూ తిరోగమనం సాగించారు. (దీన్నే (Scorched earth policy) అందురు) శత్రువులకు ఏ మాత్రం వాసయోగ్యం కాకుండా చేసే ఈ విధానం వల్ల నెపోలియన్ అనేక కష్టనష్టాలకు గురయ్యాడు. చివరకు రష్యా రాజధాని మాస్కో నగరం, నెపోలియన్ వశమైంది. ఐనప్పటికి జార్ చక్రవర్తి సంధి కంగీకరించలేదు. రష్యన్లు తిరోగమిస్తు పాలు చేసిన మాస్కో నగరంలో వసించలేక నెపోలియన్ తిరుగుముఖం పట్టాడు. వెనుదిరిగి వస్తున్న వేలాది మంది ఫ్రెంచి సైనికులు తీవ్రమైన, రష్యా చలిని భరించలేక దారిలో మరణించారు. అసంఖ్యాక జననష్టం, విపరీతమైన కష్టాలతోనే నెపోలియన్ పారిస్ చేరుకున్నాడు. 6 లక్షల బృహత్తర సైన్యంలో కొన్ని వేలమంది మాత్రమే సజీవంగా తిరిగి రాగలిగారు.

### 1.3.7.3 లిప్జిగ్ యుద్ధం (1813)

నెపోలియన్ అపజయాలను ఆధారంగా చేసుకొని, ఆస్ట్రియా ప్రష్యా, రష్యాలు, సంయుక్తంగా ఏకమై ఫ్రాంస్‌కు వ్యతిరేకంగా యుద్ధ ప్రకటన చేశారు. మధ్య జర్మనీయందలి లిప్జిగ్ వద్ద జరిగిన యుద్ధంలో నెపోలియన్ సైన్యాలను పూర్తిగా ఓడిపోయాయి. లిప్జిగ్ యుద్ధం జాతుల వారి మైత్రికి విజయ సూచకంగా నిలిచింది. అందువల్లనే దీన్ని "సంయుక్త రాజ్యాలయుద్ధం" ది బ్యాటిల్ ఆఫ్‌నేషన్స్ అందురు. ఈ యద్ధంలో పాల్గొన్న సైనికులు జాతీయతచే స్పందన చెందినవారు కావటం ఒక విశేషం. లిప్జిగ్ విజేతల సంయుక్త సైన్యాలు ఫ్రాంస్‌లోకి చొచ్చుకొని పోయి 1814లో పారిస్ నగరాన్ని ఆక్రమించాయి. నెపోలియన్ బందిగా చిక్కాడు. అతణ్ణి ఇటలీ తీరప్రాంతపు ఎల్బా దీవికి తరలించారు.

### వాటర్లూ యద్ధం — 1815

మిత్రరాజ్యాలవారు నెపోలియన్ పూర్తిగా ఓడిపోయి ఎల్బాకు చేర్చబడిన తర్వాత ఐరోపా రాజకీయ విభాగాలను సవరించటానికై చర్చలు జరుపుతున్న తరుణంలో నెపోలియన్ మార్చి 1న తేది 1815లో ఎల్బానుండి తప్పించుకుని పారిస్‌కు తిరిగివచ్చాడు. దారిగుండా కానిస్ నుండి పారిస్ వరకు ఫ్రెంచి ప్రజలు అతనికి బ్రహ్మాండమైన స్వాగతం పలికారు. ఫ్రెంచి సైన్యం కూడా నెపోలియన్‌తో చేరిపోయింది. ఈ విధంగా నెపోలియన్ తిరిగి ఫ్రాంస్‌కు చక్రవర్తి అయినాడు. మిత్రరాజ్యాలు ప్రకటించిన చక్రవర్తి (XVII) న లూయి ఫ్రాంస్‌ను వదిలిపారిపోయాడు. కాని ఈసారి 100 రోజుల వరకు మాత్రమే చక్రవర్తిగా ఉండగలిగాడు. అతని పారిస్ తిరుగు ప్రయాణం, చక్రవర్తిగా నిలిచిన కాలం అతిస్వల్పమే ఐనా ఇది చరిత్రలో ఒక విశేషఘట్టంగా తలంచడం జరిగింది. వాటర్లూ యుద్ధం తర్వాత సెంట్ హెలీనా వద్ద బందీగా తన చివరి రోజులు గడిపిన నెపోలియన్‌ను అతని జీవితంలో ఆనందదాయకమైన కాలమేది అని ప్రశించగా, కానిస్ నుండి, పారిస్ వరకు తాను చేసిన తిరుగు ప్రయాణమేనని జవాబిచ్చాడు.

నెపోలియన్ ఏల్బా నుండి తప్పించుకొని పారిస్‌కు తిరిగి రావటం చక్రవర్తిగా తిరిగి అధికారం చేపట్టిన వార్త వినగానే మిత్రరాజ్యాల వారు భయభ్రాంతులైనారు. వెంటనే నెపోలియన్‌ను ఓడించి బందీగా పట్టుకోవాలని నిశ్చయించారు. మిత్ర రాజ్యాల సైన్యాలకు నెపోలియన్ సైన్యాలకు భీకర సంగ్రామం జరిగింది. ఈ యుద్ధంలో నెపోలియన్ సంపూర్ణంగా ఓడిపోయినాడు. ఇది జూన్ 18, 1815లో జరిగింది. నెపోలియన్‌ను ఓడించడంలో ప్రష్యా సేనాధిపతి బ్లూషెర్, ఇంగ్లీష్ సేనాధిపతి వెల్లింగ్టన్ ప్రముఖ పాత్ర నిర్వహించారు. 1815 వాటర్లూ యుద్ధంలో పూర్తిగా ఓడిపోయిన నెపోలియన్ దక్షిణ అట్లాంటిస్‌లోని సెంట్ హెలీనాదీవికి ఖైదీగా పంపించారు. నెపోలియన్ ఇచట 6 సంవత్సరాలు బందీగా కాలం గడిపి మే 5, 1821లో (క్యాన్సర్) పుట్టు కురుపు వ్యాధికి గుర్తె మరణించాడు.

బందీగా వున్న కాలంలో అతడు రాసిన జ్ఞాపికలు అతని జీవితాన్ని గురించి, అతడు సాధించిన విజయాలను గురించి తెలిపే విలువైన ఆధారలని చెప్పవచ్చు.

### 1.3.8 ముగింపు

నెపోలియన్ విప్లవంతో గల తన సంబంధాన్ని గూర్చి రెండు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశాడు. ఒకసారి తానే విప్లవాన్ననీ మరోసారి తానే విప్లవాన్ని నాశనం చేశానని చెప్పుకొన్నాడు. ఇవి పరస్పర వైరుధ్యాన్ని సూచిస్తాయి. ఈ రెండు ప్రకటనల్లో కూడా కొంత సత్యం లేకపోలేదు. కొన్ని సందర్భాల్లో అతడు విప్లవాన్ని ప్రతిబింబిస్తే, మరకొన్ని సందర్భాల్లో ముఖ్యంగా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం వంటి విషయాల్లో అతడు విప్లవ భావాన్ని సంపూర్ణంగా నాశనం చేశాడు.

నేపోలియన్ ఘనతకు చిహ్నంగా నిలిచిపోయినవి అతడు సాధించిన సైనిక విజయాలు, అతడు ప్రవేశపెట్టిన సంస్కరణలు— చారిత్రికుల్లో కూడా ఈ సందర్భంలో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు ఇతడు విప్లవాన్ని కొనసాగించిన వానిగా పేర్కొంటే, మరికొందరితడు విప్లవాన్ని నాశనం చేశాడన్నారు. కొందరు ఇతణ్ణి ప్రాజ్ఞ

నిరంకుశల్లో చివరి చక్రవర్తిగా భావిస్తే, మరి కొందరు ఇతణ్ణి ఆధునిక యుగానికి చెందిన మొదటి నిరంకుశునిగా భావించారు. కాని అందరు చారిత్రికులు మాత్రం నెపోలియన్ చరిత్రకందిన వారిలో ఒక గొప్ప నాయకుడని నిర్ద్వంద్వంగా అంగీకరించారు. ఫ్రాన్స్, ఐరోపాతో బాటు యావత్ప్రపంచం ఇతనిచే ప్రభావితమైంది. ఫ్రాన్స్ దేశానికి ఇతడు విప్లవం వల్ల లభించిన సామాజిక ప్రయోజనాలతో బాటు సుస్థిరమైన వ్యవస్థలందిస్తే, ఐరోపాకు, ఇతడు తన విజయాల ద్వారా, స్వేచ్ఛ, దేశభక్తిని కలిగించాడు. ప్రపంచానికితడు, ఒక అసాధారణ ప్రజ్ఞా, విన్వితుడై సామ్రాజ్యవిస్తరణ కాంక్షతో బాటు, అశేష ప్రాంతాన్ని తన ఆక్రమణ తేవాలనే కోరిక గల వ్యక్తి ఎంత ప్రమాదం కలిగాస్తాడో, ఇతని ఉదాహరణ సుస్పష్టం చేస్తుంది.

## V మీ అవగాహన తెలుసుకోండి

1. నెపోలియన్ సాధించిన దిగ్విజయాల ప్రాధాన్యతను వివరించుము.
2. భూఖండ విధానముయొక్క లక్ష్యమేమి?
3. నెపోలియన్ పతనానికి తోడ్పడి మూడుముఖ్యమైన కారణాలను తెలుపుము.

## 1.4 సంగ్రహంగా

1. ఫ్రెంచి విప్లవము 1789 చారిత్రిక విప్లవాల్లో చాలా ముఖ్యమైంది.
2. ఈ విప్లవానికి, బొర్బన్ల నిరంకుశ పాలన, ప్రాచీన సామ్రాజ్యం నాటి పరిస్థితులు, తత్త్వవేత్తల బోధనల వంటి కారణాలు అనేకాలు గలవు.
3. విప్లవం జరుగుతున్న కాలంలో, ఫ్రాన్స్ గణతంత్ర రాజ్యంగా అవతరించడం, XVI వ లూయిని ఉరి తీయడం, నూతన రాజ్యాంగం అమల్లోకి రావడం జరిగింది. విప్లవ కాలంలో ఫ్రాన్స్ విదేశాలైన, ఆస్ట్రియా, ప్రష్యా మొదలగు రాజ్యాలతో యుద్ధం చేయాల్సిన వచ్చింది. విపరీతమైన రక్తపాతం, హింసాకాండ తాండవించింది.
4. జీవితమందలి అన్ని రంగాల్లో, ఫ్రెంచి విప్లవం, సుదూరమైన మార్పులు కలిగించింది. రాజకీయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులేగాక, చర్చిని ప్రభుత్వాధీనంలోకి తెచ్చింది. బానిస వ్యవస్థ, భూస్వామ్య విధానం రద్దయిపోయింది. ఈ విప్లవం ఇతర ఐరోపా దేశాలను కూడా ప్రభావితం చేసింది.
5. 1799లో సామాన్య పౌరుడైన నెపోలియన్, సైనిక తిరుగుబాటు జరిపి అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు. తర్వాత 1804లో అతడు చక్రవర్తి అయ్యాడు.
6. నెపోలియన్ సంస్కరణలు ముఖ్యంగా పరిపాలనా సంస్కరణలు న్యాయసంస్కరణలు 'కాడ్ నెపోలియన్' అతని విజయాలకన్నా ముఖ్యమైనవి.
7. అతని విజయాల వల్ల ఇంగ్లండ్ తప్ప మొత్తం ఐరోపా అతని అధీనంలోకి వచ్చింది.
8. నెపోలియన్ విజయాలు అతని సంస్కరణలు ప్రపంచ చరిత్రలో అతనికి గొప్ప స్థానాన్ని కల్పించాయి.
9. కొన్ని సందర్భాల్లో నెపోలియన్ విప్లవోద్భవుడైతే మరికొన్ని సందర్భాల్లో అతడు విప్లవ వినాశకుడయ్యాడు.

## 1.5 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

I 1. బూర్బన్ల నిరంకుశ పాలన, నియంతృత్వంతో కూడిన అసమర్థమైన ప్రభుత్వం, ప్రజలకు రాజకీయ స్వేచ్ఛ లేకుండుట, మరియు 175 సంవత్సరాల దాక ఎస్టేట్స్ జనరల్ సమావేశపరచకుండుట ఫ్రెంచి



BRAOU

విప్లవానికి కొన్ని ముఖ్య కారణాలు.

2. ఫ్రెంచి తత్త్వవేత్తలైన, మాంటెస్క్యూ, వాల్టేర్, రూసో మరియు ఎన్‌సైక్లోపీడియా రచయిత డైడోరట్ భౌతిక తత్త్వవాదులైన క్వెస్నే, టర్గాట్‌వంటి వారల బోధనలు, ఫ్రెంచి విప్లవానికి దోహదం చేశాయి. వారి రచనలు ఆనాటి నిరంకుశ విధానాలపై, నాటి సాంఘిక ఆర్థిక దుస్థితులపై తమ భావాలను కేంద్రీకరించడం వల్ల, ప్రజల్లో వీటికి వ్యతిరేకంగా ఉద్రేకం విజృంభించింది. ఈ విధంగా వారి రచనలు విప్లవానికి కారణమయ్యాయి.

3. అమెరికా స్వాతంత్ర్యయుద్ధం, ప్రభుత్వమెదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం, ఎస్టేట్స్ జనరల్‌ను సమావేశపరచడం విప్లవానికి తక్షణ కారణాలైనాయి.

II 1. జూలై 14, 1789 ప్రాధాన్యత ఏమనగా ఆరోజు ఫ్రెంచి ప్రజలు, నియంతృత్వానికి చిహ్నంగా నిలిచిన బాస్టిలీ కోటను ఆక్రమించారు. ఆ రోజును ఫ్రెంచి విప్లవానికి ఆరంభదినం అంటారు. అప్పటి నుండి, జూలై 14 ఫ్రాన్స్‌లో జాతీయం దినంగా పరిగణించడం జరుగుతుంది.

2. అక్టోబర్ 5, 1789 రోజున పారిస్ స్త్రీలు వర్సైల్స్ కు ఆకలియాత్ర జరిపారు.

3. రాజు ఫ్రాన్స్‌నుండి తప్పించుకుని పోవడానికి చేసిన విఫలయత్నం, రాజకుటుంబానికి ఎంతో అవమానాన్ని కల్గించింది. మరియు ఫ్రాన్స్‌లో రిపబ్లిక్ పార్టి ఏర్పడుటకు దోహదం చేసింది.

4. జిరొండిస్టులు ఒక రాజకీయ పక్షం వారు— వారిలో అధిక సంఖ్యాకులు జిరొండి ప్రాంతపు వారు కావటం వల్ల వారు ఆ పేరతో పిలువబడ్డారు. మదాంరొలెండ్ వారి నాయకురాలు జాకొబిన్లు మరొక రాజకీయ పక్షానికి చెందినవారు వారి పార్టి శాఖలు దేశమంతా వ్యాపించి యుండేవి. వారి నాయకుడు రాబిస్పియర్.

5. 1793—1794 మధ్య కాలంలో ప్రజా భద్రతా కమిటి రాబిస్పియర్ నాయకత్వంలో విప్లవాన్ని రక్షించడం, అనే నెపంతో వేలాది మంది ప్రజలను జైళ్ళలో వేయడం, ఉరితీయడం వంటి హింసాపూరిత చర్యలను కొనసాగించారు. ఎంతో మంది అమాయక ప్రజలు ఈ హింసాకాండకు బలైపోయారు. దేశమంతటా భీతావహ వాతావరణం నెలకొన్నది. దీనినే భీతావహపాలన కాలం అందురు.

III 1. విప్లవం జరిగే కాలంలో, ఆస్ట్రియా, ప్రష్యా దేశాలు ఫ్రాన్స్‌పై యుద్ధం ప్రకటించాయి. విప్లవానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధాలను ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా జరిగే యుద్ధాలుగా భావించారు. దేశాన్ని విప్లవాన్ని రక్షించుకోవడం, కొరకు ఫ్రెంచి ప్రజలు, సమీకృతులై రక్షణ శక్తిగా రూపొందారు. ఈ విధంగా ఫ్రెంచి విప్లవం ఆదేశ ప్రజల్లో జాతీయతాభావాన్ని మేల్కొల్పింది.

2. ఫ్రెంచి విప్లవం కొన్ని ముఖ్యమైన ఆర్థిక ఫలితాలను సాధించింది. వాటిలో ముఖ్యమైంది, భూస్వామ్య విధానం రద్దు చేయడం, ఆగష్టు 4, 1789 రోజున సమావేశమైన జాతీయ అసెంబ్లి ఈ నిర్ణయం తీసుకొన్నది. అప్పటినుంచి ప్రజలకు భూస్వాములకు చెల్లించాల్సిన కప్పములు, ఇతర పన్నుల భార తప్పింది. మరొక ముఖ్య ఆర్థిక ఫలితం చర్చి ఆస్తిని రైతులు ఆక్రమించుకొవడం. దీనివల్ల భూమిలేని పేద ప్రజలకు భూమి లభించింది.

IV 1. నెపోలియన్ బొనాపార్టి 1799లో సైనిక తిరుగుబాటు నిర్వహించడం ద్వారా అధికారానికి వచ్చాడు.

2. లిజియన్ ఆఫ్ ఆనర్, అనగా ప్రతిభావంతులైన ఫ్రెంచి సేనాధిపతులకు, పౌరోద్యోగులకు, రాజు ఇచ్చే ప్రత్యేక బిరుదాలు. దీన్ని నెపోలియన్ ప్రారంభించాడు.

3. నెపోలియన్ 1804లో చక్రవర్తిగా పట్టాభిషిక్తుడైనాడు.

V 1. నెపోలియన్ విజయాలవల్ల ఐరోపా రాజకీయ పటం రూపురేఖలు మారాయి. ఇంగ్లండ్ తప్ప దాదాపు ఐరోపా మొత్తం అతని ఆధీనంలోకి వచ్చింది. అతని విజయాలు పరోక్షంగా, జర్మనీ, ఇటలీల ఏకీకరణకు తోడ్పడ్డాయి. మరియు ఐరోపా దేశాలలో జాతీయతా చైతన్యాన్ని ఉద్దీపింపచేశాయి.




1. European resistance to the French Revolution and Napoleon

Maps




Europe at the height of Napoleon's power

2. భూఖండ విధానం యొక్క లక్ష్యం, ఆర్థిక దిగ్బంధన విధించడం దానిద్వారా నెపోలియన్ ఇంగ్లండ్‌ను లొంగదీయదలచాడు.

3. నెపోలియన్ పతనానికి అనేక కారణాలు తోడ్పడ్డాయి. అందులో ముఖ్యమైన కారణలేవియనగా!

1. నెపోలియన్ జయించిన ప్రాంతాల ప్రజల్లో జాతీయతా భావన ప్రజ్వరిల్లడం.
2. ద్వీపకల్ప యుద్ధం (స్పెయిన్‌తో)
3. 1812 రష్యాపై చేసినదాడి.

## 1.6 పరీక్ష — నమూనా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు *30 పంక్తుల్లో జవాబులు రాయండి.*

1. ఫ్రెంచి విప్లవానికి గల కారణాలను విపులీకరించండి.
2. ఫ్రెంచి విప్లవ ఫలితాల ప్రాధాన్యతను వర్ణించుము.
3. నెపోలియన్ సంస్కరణలను వివరించుము. ఫ్రాన్స్‌పై వాటి ప్రభావమేవిధంగా ఉండింది.
4. నెపోలియన్ బొనాపార్టి, పతనానికి గల కారణాలను చర్చించుము.

II *ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తుల్లో జవాబులు రాయండి.*

1. తత్త్వవేత్తల భోదనలు ఫ్రెంచి విప్లవాన్ని ఎలా కల్గించాయి.
2. జాతీయ అసెంబ్లీ చేసిన పనిని అంచనా వేయుము.
3. లఘుటీక రాయండి.

1. కొడ్ నెపోలియన్
2. కాంకర్డ్
3. భూఖండ విధానం (కాంటినెంటల్ సిస్టం)

## 1.7 ఉపయుక్త గ్రంధాలు


1. *Bhattacharya Arun* — *Modern Europe*
2. *Doyle, William* — *The Oxford History of the French Revolution*
3. *Fisher, H A L* — *Napolean, New Cambridge, Modern History*
4. *Grant A.J* — *The Story of Europe during the last five centuries*
5. *Harrison, John B.Ecg.* — *A short History of Western Civilization Vol II since 1600 Sixth Edition*
6. *Hayes, C.J.H.* — *Modern Europe upto 1870*
7. *Hazen, C.D* — *Modern Europe uptp 1945*
8. *Kettelby, C.D.M* — *A History of Modern Times Oxford University Press, Delhi.*
9. *Rao, B.V.* — *History of Europe (1450-1815) Sterling Publication*
10. *Richards Denis* — *An Illustrated History of Modern Europe 1789-1984*


— కె. సుబ్రమణ్యం.
అనువాదం: కిష్టయ్య.



BRAOU

# ఖండం-II ఫ్రెంచి విప్లవం తర్వాత ఐరోపా, 1830,1848 విప్లవాలు

1815–1848 మధ్య కాలంనాటి ఐరోపా చరిత్ర తెలియజేసే 3 భాగాలు ఈ రెండవ ఖండంలో వున్నాయి. ఇందులోని రెండవ భాగం వియన్నా కాంగ్రెస్, ఐరోపా రాజ్యకూటమి (Concurt of Europe) పవిత్రకూటమి. (Holy Alliance) ను గురించి. 3వ భాగం 1830, 1848 విప్లవాలను గురించి తెలియజేస్తుంది. ఈ ఖండంలోని చివరి భాగం (4వ భాగం) ఫ్రాన్స్‌లోని రెండవ రిపబ్లిక్, నెపోలియన్ ఆంతరంగిక, విదేశీ విధానాలను వివరిస్తుంది.

BRAOU

# భాగం—2: వియన్నా కాంగ్రెస్ ఐరోపా రాజ్యబద్ధ కూటమి—పవిత్రమైత్రి

విషయక్రమం


2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 నెపోలియన్ సామ్రాజ్య విస్తృతి

2.3 ఐరోపా పునర్వ్యవస్థీకరణ అవశ్యకత

2.4 మెటర్నిక్ కీలకపాత్ర

2.5 కాంగ్రెస్‌కు హాజరైన దేశాలు

2.6 తొలుతనే ఎదురైన పోలెండ్ వివాదం

2.7 సమావేశ నిర్ణయ సూత్రాలు

2.8 పరిష్కార అంశాలు

2.9 ఒప్పందం విమర్శ

2.10 ఒప్పందంలో మెచ్చుకోదగ్గ విషయాలు

2.11 ఐరోపా రాజ్యాల కూటమి

2.11.1 ఏలా-షెపల్ సమావేశం 1818

2.11.2 ట్రోపావ్ సమావేశం 1820

2.11.3 లేబాక్ సమావేశం 1821

2.11.4 వెరోనా సమావేశం 1822

2.11.5 ఐరోపా రాజ్య కూటమి వైఫల్యం

2.12 మెటర్నిక్ విధానం

2.13 కారల్స్‌బాడ్ ప్రకటనలు

2.14 కొత్త ఏర్పాటు

2.14.1 స్పెయిన్

2.14.2 రష్యా

2.14.3 ఇంగ్లండ్ – ఫ్రాంస్

2.15 ఇంగ్లాండ్ చేసిన వెరోనా ప్రకటన, 1822

2.16 స్పానిష్ అమెరికా తిరుగుబాటు – దాని విజయం

2.16.1 మన్రో సిద్ధాంతం

2.17 పవిత్ర కూటమి

2.18 సంగ్రహంగా

2.19 మీ అవగాహన పరీక్షించుకోండి జవాబులు

2.20 పరీక్ష నమూనా ప్రశ్నలు

2.21 ఉపయుక్త గ్రంథాలు


## 2.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకో గలగాలి.

1. వియన్నా కాంగ్రెస్ సమావేశానికి దారితీసిన పరిస్థితులు



BRAOU

2. దాని నిర్వహణలో మెటర్నిక్ పాత్ర
3. వియన్నా సంధి యందలి ముఖ్యాంశాలు
4. ఐరోపా రాజ్యబద్ధ కూటమి – మరియు పవిత్రమైత్రి

## 2.1 పరిచయం

1815లో నెపోలియన్ ఓటమితో పతనమైన అతని సామ్రాజ్య భాగ పునర్నిర్మాణం కొరకు వియన్నా కాంగ్రెస్ అవసరమైంది. ప్రపంచ చరిత్రలో ఈ కాంగ్రెస్ సమావేశం, ఒక ముఖ్య సంఘటనగా పేర్కొనవచ్చు. వియన్నా కాంగ్రెస్ నిర్ణయాలు అనేక సందర్భాల్లో అసంపూర్తిగా ఉన్నా; నెపోలియన్ ఓటమి వలన చిన్నాభిన్నమైన ఐరోపా సామ్రాజ్యానికి, రాజకీయ వివరణలను సమకూర్చే పరిమిత లక్ష్యాన్ని సాధించింది. వియన్నా సంధి సూత్రాలను, సిద్ధాంతాలను ఇతర వివరాలను ఈ పాఠంలో చర్చించారు. వియన్నా కాంగ్రెస్‌వల్ల ఐరోపా రాజ్యబద్ధ కూటమి ఏర్పడింది. దీనిని అంతర్జాతీయ సంబంధాల్లో తొలి ప్రయోగంగా పేర్కొనవచ్చు. అంతర్జాతీయ సంబంధాల్లో సాగిన మరో ప్రయోగం పవిత్రమైత్రి. వీటిని గూర్చి వివరాలు ఈ పాఠంలో ఇవ్వబడ్డాయి.

## 2.2 నెపోలియన్ సామ్రాజ్య విస్తృతి

నెపోలియన్ గొప్ప సైనిక అధిపుడేకాక, అపూర్వమైన విజేత, సామ్రాజ్య కర్తకూడా. విజయ పరంపరల ద్వారా అతడు సువిశాల సామ్రాజ్యాన్ని ఏర్పరచాడు. క్రీ.శ. 1804లో ఆ సామ్రాజ్య చక్రవర్తి అయ్యాడు. ఐరోపా అగ్రరాజ్యాలైన ఆస్ట్రియా, ప్రష్యా, రష్యాలు, క్రీ.శ. 1804 1807ల మధ్య, అతని చేతిలో ఘోర పరాజయాన్ని పొందాయి. అగ్రరాజ్యాలలో ఒక్క ఇంగ్లాండే అపజయాన్నెరుగదు. ఎన్నో చిన్న రాజ్యాలు అతని వశమైనాయి. క్రీ.శ. 1807 నాటికి, ఐరోపాలో అతని అధికారం పరాకాష్టనందుకొంది. నెపోలియన్ ఫ్రెంచి చక్రవర్తిగా, ఇటలీ రాజుగా కొనియాడబడ్డాడు. తన రక్త బంధువులను ఎన్నో ఐరోపా రాజ్యాల గద్దెల నెక్కించాడు. ఒక్క మాటలో చెప్పాలంటే, అతడు ఐరోపాఖండ రాజకీయ పటాన్ని అస్తవ్యస్తం చేసాడు.

ఐరోపా రాజకీయ పటాన్ని అస్తవ్యస్తంగావించిన నెపోలియన్, ఈ క్రింది కారణాల వలన తన సామ్రాజ్యాన్ని విచ్ఛిన్నానికి గురిచేసాడు:

1. అతని భూఖండ విధాన వైఫల్యం
2. దారుణంగా పరిణమించిన అతని రష్యా దండయాత్ర
3. ఐరోపా రాజ్యకూటాల ఏర్పాటు; మరియు
4. నూతన ఐరోపా ఆవిర్భావం—ప్రత్యేకించి స్పెయిన్ మరియు ప్రష్యా.

నెపోలియన్ ఆనాటి ఐరోపాలో, రెండు బలీయమైన శక్తులను ఎదుర్కొనవలసి వచ్చింది. మొదటిది, సనాతనుల శక్తి, ప్రభువులంతా ఈ వర్గపు వారే. రెండవది, ఉదారవాద ప్రభావితులైన ఐరోపా ప్రజలు. లీప్‌జిగ్ (1813), వాటర్లూ (1815) మహా యుద్ధాలు, అతని మహా సైనిక శక్తిని వమ్ముచేసాయి. దాంతో, అతని రాజకీయ అధికారం పేకమేడవలె కూలి పోయింది.

## 2.3 ఐరోపా పునర్వ్యవస్థీకరణ ఆవశ్యకత

 నెపోలియన్ అధికార విచ్ఛిత్తి, ఐరోపా రాజకీయ పట పునః వ్యవస్థీకరణ ఆవశ్యకతను కలుగజేసింది.

BRAOU

నెపోలియన్ యొక్క అవధులులేని ఆశ, అతని విజయ పరంపరలు ఐరోపా రాజకీయ పటాన్ని అస్తవ్యస్తం చేసాయని చదివాం. నెపోలియన్‌ను ఘోరంగా పరాజితుని చేసిన ఐరోపా విజేత రాజ్యాలు, వియన్నాలో సమావేశమైనాయి. వాటి లక్ష్యం, ఐరోపా ఖండ రాజకీయ పటాన్ని నెపోలియన్ పూర్వపు పరిస్థితికి సవరించడమే. ఈ సమావేశం క్రీ.శ. 1815లో ఆస్ట్రియా ముఖ్య పట్టణమైన వియన్నాలో సమావేశమై, వియన్నా కాంగ్రెస్‌గా చరిత్రలో ప్రసిద్ధమైంది.

## 2.4 మెటర్‌నిక్ కీలక పాత్ర

వియన్నా కాంగ్రెస్‌లో జిత్తులమారి మెటర్‌నిక్ కీలక పాత్ర వహించాడు. వియన్నా నగరాన్ని సమావేశానికి ఎంపిక చేయటం, అతని ప్రాబల్యం వల్లనే జరిగింది. నెపోలియన్ అంతిమ పరాజయానికి, ఆస్ట్రియా, ఐరోపా రాజ్యాల సమిష్టి కూటాలను ఏర్పరచి, తద్వారా తానెంతో వస్తపోయింది. దానికి గుర్తింపుగానే, వియన్నా నగరం సమావేశానికి ఎన్నుకోబడింది.

## 2.5 కాంగ్రెస్‌కు హాజరైన దేశాలు

రష్యా చక్రవర్తి అలెగ్జాండర్, ప్రష్యా రాజు మూడవ విలియం ఫ్రెడరిక్, ఇంగ్లాండ్ ప్రతినిధులు లార్డ్‌కాసల్రీ, డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌టన్, ఆస్ట్రియా చక్రవర్తి ఫ్రాన్సిస్ అతని ప్రధానమంత్రి మెటర్‌నిక్, సమావేశ సభ్యులలో ప్రముఖులు. తన చాకచక్యంతో, బెదిరింపులతో, ఓడిన ఫ్రాన్సుకు సమావేశాలలో అగ్రరాజ్యాలతో పాటు స్థానం కల్పించాడు టాలిరాండ్. ఈ ఐదు అగ్రరాజ్యాలే అన్ని ముఖ్య నిర్ణయాలు చేసాయి. వీరంతా నిస్సందేహంగా కాకలుతీరిన రాజకీయ దురంధరులే. కాని వారంత యూరపులోని అగ్రరాజ్యాల పటిష్టత కొరకు పాకులాడారు. ఫ్రాన్సును అదుపులో పెట్టి, అగ్రరాజ్యాల మధ్య తుల్యప్రాబల్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమనుకొన్నారు.

## 2.6 తొలుతనే ఎదురైన పోలెండ్ వివాదం

ఈ సమావేశ ఆరంభంలోనే, పోలెండ్ సమస్యపై అగ్రరాజ్యాల మధ్య వివాదం తలెత్తింది. ఉదారవాదిగా చెలామణి కావాలనుకునే రష్యా చక్రవర్తి మొదటి అలెగ్జాండర్, పోలెండ్‌ను ఒక జాతీయ రాజ్యంగా తిరిగి ఏర్పరచి, దాన్ని రష్యా అదుపులో ఉంచనెంచి, ఆస్ట్రియా, రష్యాల అధీనంలోని పోలెండ్ భూభాగాలను ఆక్రమించుకొన్నాడు ప్రతిఫలంగా, ఆస్ట్రియాకు ఇటలీలోని కొంతభూభాగాన్ని, ప్రష్యాకు సాక్సనీని వాగ్దానం చేసాడు. ప్రష్యా రష్యాలు ఈ ప్రతిపాదనలను సమర్థించినా, ఆస్ట్రియా, ఇంగ్లాండ్‌లు వ్యతిరేకించాయి. పై పరిస్థితి, అగ్రరాజ్యాల మధ్య యుద్ధ ప్రమాదాన్ని లేపింది. అయితే' టాలిరాండ్ యొక్క తెలివైన మధ్యవర్తిత్వం, రాజీని కుదిర్చింది. ఈ రాజీద్వారా, రష్యాకు పోలెండ్‌లోని అధికభాగాన్ని కట్టబెట్టటం జరిగింది. దీంతో పోలెండ్ వివాదం సమసిపోయింది.

## 2.7 సమావేశ నిర్ణయాల సూత్రాలు

వియన్నా శాంతి పరిష్కారానికి, నాలుగు సూత్రాలు ప్రతిపాదించటం జరిగింది. మెటర్‌నిక్ మొదటి

BRAOU

సూత్రాన్ని ప్రతిపాదించాడు. దీని ప్రకారం, నెపోలియన్ రాజ్యానికి ముందు పూర్వమున్న రాజ్యవ్యవస్థను వీలైనంతవరకు పునఃస్థాపించటం, ఐరోపా రాజ్యాల పునఃస్థాపన, వాటి మధ్య తుల్య ప్రాబల్యాన్ని కొనసాగించాలి. మూడవ సూత్రాన్ని టాలీరాండ్ ప్రతిపాదించాడు. ఫ్రెంచి రాజ్య విచ్ఛిన్నాన్ని కోరే అగ్రరాజ్యాలు, ఐరోపా రాజ్యవ్యవస్థ పునర్నిర్మాణంతో యుక్తాయుక్తాలు పాటించాలి. నెపోలియన్ పతనానికి పాటు పడ్డ రాజ్యాలకు కొంత ప్రతిఫలం ముట్టచెప్పడం అనేది నాల్గవ సూత్రం. పై నాల్గు సూత్రాల ప్రాతిపదికగా, వియన్నా శాంతి పరిష్కారం రూపొందింపబడింది.

---

## I. మీ అవగాహన పరీక్షించుకొండి

---

1. వియన్నా కాంగ్రెస్ సమావేశంలో రష్యాకు ప్రతినిధ్యం వహించిన వారెవరు?
2. వియన్నా సంధి నిర్ణయాలు ఏ ముఖ్యసిద్ధాంతాలపై ఆధారపడి ఉన్నాయి?

---

## 2.8 పరిష్కార అంశాలు

---

ఈ శాంతి పరిష్కారం ప్రకారం:

1. ఫ్రాన్స్, స్పెయిన్, రెండు సిసిలీ రాజ్యాలలో బూర్బన్ రాజులు, హాలెండ్‌లో ఆరంజ్ వంశం, సార్డీనియా, పీడ్‌మాంట్‌లలో సవాయ్ వంశం, మధ్య ఇటలీలో పోప్ పునఃప్రతిష్ఠింపబడ్డారు.

2. ఫ్రాన్స్ ఉత్తర భాగంలో, బలమైన రాజ్యాన్ని రూపొందించడానికి ఆస్ట్రియా అధీనంలోని బెల్జియమ్‌ను నెదర్‌లాండ్స్‌ను, హాలెండ్‌తో కలపడం జరిగింది. పై విధంగా, సంయుక్త నెదర్‌లాండ్స్ అనేది ఏర్పరచబడింది.

3. ఆస్ట్రియాకు ప్రతిఫలంగా, ఇటలీలో అధికృత ఇవ్వబడింది. వెనిస్, మిలాన్‌లు ఆస్ట్రియాకు ఇవ్వబడ్డాయి. మధ్య ఇటలీలోని టస్కనీ, పార్మా, మొదీనాలు, హాప్స్‌బర్గ్ వంశానికి దత్తం చేయబడ్డాయి.

4. రష్యా, ఫిన్‌లాండ్‌ను, ప్రష్యా పోమరేనియాను, స్వీడన్ నుండి గ్రహించాయి. దీనికి ప్రతిఫలంగా, నార్వేరాజ్యం డెన్మార్క్ నుండి వేరు చేయబడి, స్వీడన్‌కు ఇచ్చి వేయడం జరిగింది. ఈ విధంగా, నెపోలియన్‌కు సహాయం చేసిన డెన్మార్క్ శిక్షింపబడింది.

5. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, స్పెయిన్ రాజ్యాల వర్తక స్థావరాలను డచ్ వలసలైన సింహళం, దక్షిణ ఆఫ్రికాలను పొందింది.

6. ఈ పరిష్కారం ప్రకారం, ప్రష్యా అధిక లాభాన్ని పొందింది. నెపోలియన్ ఆక్రమించుకున్న భూభాగాలను తిరిగి పొందడమేకాక, స్వీడిష్ పోమరేనియా, దాదాపు సాక్సనీ రాజ్యంలో సగభాగం, వెస్ట్‌ఫేలియా యావత్తూ, రైన్‌లాండ్‌లో అధిక భాగం ప్రష్యాకు సంక్రమించాయి. ప్రష్యాను, ఫ్రాన్స్‌కు విరుద్ధంగా ఒక బలమైన రాజ్యంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో పై భూభాగాలను, ప్రష్యా కివ్వడం జరిగింది. కాని, అనతికాలంలోనే, ప్రష్యా ఒక పటిష్టమైన పారిశ్రామిక రాజ్యంగా మారి, ఐరోపా రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించింది.

7. పవిత్ర రోమన్ సామ్రాజ్యాన్ని యథాతథంగా పునఃస్థాపించడం సబబు కాదని భావించి, ఆస్ట్రియా, ప్రష్యా ఉద్దేశాలకు రాజీగా, సామ్రాజ్యం స్థానే, 38 రాజ్యాలతో ఒక జర్మన్ సమాఖ్య ఏర్పరుచబడింది. ఆస్ట్రియా ఈ సమాఖ్యకు అధ్యక్షత వహించగలదు. ఈ సమాఖ్యలో సభ్యులు అంతరంగిక విషయాలలో సర్వ స్వతంత్రులు.

 పై రాజకీయ పరిష్కారమేకాక ఈ కాంగ్రెస్ కొన్ని సంస్కరణలు చేసింది బానిస వ్యాపారాన్ని రద్దుచేయడం

అభిలషణీయమని ప్రకటించింది. అంతర్జాతీయ సూత్రాలలో కొన్ని మార్పులు చేయడం కూడా జరిగింది.

## 2.9 ఒప్పందం విమర్శ

ఈ పరిష్కారం ఎన్నో విమర్శలకు గురైంది. అసలు నిజంగా, ఇది ఒక కాంగ్రెస్ కాదనేది మొదటి విమర్శ. ఎందుకంటే, అన్ని ముఖ్య నిర్ణయాలు అగ్రరాజ్యాల రహస్య సమాలోచనలతో నిర్ణయించబడ్డవే. చిన్న రాజ్యాల ఆమోదం, అగ్రరాజ్యాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లభించగలదని భావించబడింది. నిజంగా ఇలాంటి భావం ఆమోద యోగ్యంకాదు: అభిలషణీయంకాదు కూడా. ఈ పరిష్కారానికి ప్రాతిపదికగా ఎంచ బడ్డ సూత్రాలు పరస్పర విరుద్ధాలై, పొత్తు కుదరకుండా ఉన్నాయి. ఆనాడు రోజురోజుకూ బలపడుతున్న జాతీయతా భావాన్ని, ఈ పరిష్కారం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఫిషర్ మహాశయుడు సుడివినట్టు, ఈ సూత్రాలు అసంబద్ధపు ప్రేలాపనలుగా వ్యక్తమౌతాయి. భూభాగాల సర్దుబాటు ఏర్పాటు, యుద్ధ విజేత రాజ్యాలకు విజయం ద్వారా లభ్యమయ్యే కానుకల పంపిణీ పన్నాగంగా తోస్తుంది. ఫిన్‌లాండ్, నార్వే, బెల్జియం దేశాలను, పెద్ద రాజ్యాలు ఖాతరు చేయలేదు. ఈ పరిష్కారం లోపభూయిష్టమైన సనాతన భావాలకు అనుగుణంగా ఉండి, ఉదారవాదుల ఆశయాలను పూర్తిగా నమ్ము చేసింది. బెల్జియం, హాలెండ్‌ల అసహజ ఐక్యత, బెల్జియం యొక్క మత, జాతీయ ఆశయాలకు తిలోదకాలిచ్చింది. పోలెండ్ ఆశయాలు కూడా, గుర్తింపునకు నోచుకోలేదు. బూర్బన్‌లను తిరిగి స్పెయిన్, నేపిల్స్‌లలో గద్దెనెక్కించడం, ఉదారవాదులకు ఆశనిపాతమైంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ పరిష్కారం దృక్పథంలో కూడి, విలువెల్ల సనాతన గుణశీలాన్ని సంతరించుకుంది.

## 2.10 ఒప్పందంలో మెచ్చుకోదగ్గ విషయాలు

ఏది ఏమైనా, ఈ పరిష్కారంలో ఎన్నో మెచ్చుకోదగ్గ అంశాలున్నాయి. ఒక విధంగా, చరిత్రలో దీనిని ఒక మైలురాయిగా భావించాలి. ఐరోపా ఖండానికి శాంతిని ప్రసాదించే ప్రయత్నంగా, దీన్ని అభివర్ణించవచ్చు. వియన్నా శాంతి చర్చల్లో పాల్గొన్న ప్రముఖులు, సనాతన ప్రభుత్వాల ప్రతినిధులే. ఉదార భావాలు వారికి గిట్టని మాటకూడా నిజమే. కాని, ఒక విషయం మాత్రం వాస్తవం. వీరంతా సనాతన ప్రభుత్వాలలో ఉండే చెడుకంటే, మంచికే ప్రాతినిధ్యం వహించారనే చెప్పాలి. వీరు భావోద్రేకానికి లోనుగాక, చాలా మేరకు యధార్థ వాదాన్నే నమ్మారు. ఫ్రాన్స్ విషయంలో అనుసరించిన ఔదార్యవైఖరి, ఆ దేశానికి కొలది కాలంలోనే ఋణ విముక్తి గావించి, ఐరోపా ఖండంలో దాదాపు ఒక శతాబ్ది కాలం (1815 1914), పెద్ద యుద్ధం జరగకుండా చేసింది. అంతే కాకుండా, ఐరోపాలో నెపోలియన్ సైనిక సాహస చర్యలు పునరావృతం కాకుండా చేసింది. ప్రష్యా, సార్డీనియాలను పటిష్ట పరచడంతో ఆ దేశాలలో, జాతీయతా భావం నెలకొని, బలపడి, జర్మనీ ఇటలీ ఏకీకరణలకు తోడ్పడ్డాయి.

వియన్నా కాంగ్రెస్ అంతర్జాతీయ సమావేశాల ఏర్పాటులో ఒక వినూత్న ప్రయోగమని చెప్పాలి. దీనిని సమావేశాల ద్వారా, చర్చల ద్వారా, శాంతియుతంగా రాజకీయ సమస్యల పరిష్కారానికి అనువైన మార్గంగా గుర్తించవచ్చు. కొన్ని క్లిష్ట సమస్యల పరిష్కారం, చాలా కాలం శాంతి పరిరక్షణ, ఈ కాంగ్రెస్ సాధించిన విజయాలుగా పేర్కొనవచ్చు.

BRAOU


EUROPE
in 1815
SCOTLAND
IRELAND
ENGLAND
London
KINGDOM
OF THE
NETHERLANDS
DENMARK
NORWAY
SWEDEN
Baltic Sea
RUSSIAN
EMPIRE
Moscow
POLAND
Atlantic
Ocean
Paris
FRANCE
GERMAN
CONFEDERATION
Prague
Vienna
Buda Pest
AUSTRIAN
EMPIRE
GALICIA
KINGDOM
OF
HUNGARY
MOLDAVIA
WALLACHIA
BESSARABIA
Black
Sea
Constantinople
BOSNIA
SERBIA
BULGARIA
OTTOMAN
EMPIRE
GREECE
Athens
Adriatic Sea
SWITZ.
Milan
Rome
CORSICA
KINGDOM
OF THE
TWO SICILIES
SPAIN
Madrid
PORTUGAL
Lisbon
Mediterranean
Sea

ఐరోపా రాజ్యాల కూటమి

వియన్నా కాంగ్రెస్ నిర్ణయాల అమలుకు, పర్యవేక్షణకు ఏర్పాటైందే, ఐరోపా రాజ్యాల బద్ధ కూటమి మొట్టమొదటి, ఈ కూటమి ఏర్పాటును సూచించిన వ్యక్తి, ఆస్ట్రియా ప్రధాన మంత్రి, కానిట్జ్. 19వ శతాబ్దంలో సమావేశాల దౌత్యమనే ఒక నూతన ప్రయోగంగా దీనిని పేర్కొనవచ్చు.

నవంబర్ 1815లో ఇంగ్లాండ్, ఆస్ట్రియా, ప్రష్యా, రష్యాలు కలిసి, చతుర్థ రాజ్యకూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమి కాలమే, సమావేశాల శకంగా పిలువబడింది. ఈ కూటమి, ఈ క్రింది నాల్గు సమావేశాలను జరిపింది:

1. ఏలాషేపెల్ వద్ద, 1818
2. ట్రాపా వద్ద, 1820
3. లైబాక్ వద్ద, 1821 మరియు
4. వెరోనావద్ద, 1822

వీటి పని తీరును క్రింద వివరించడం జరిగింది.

## 2.11.1 ఎలా – షేపెల్ కాంగ్రెస్ 1878

క్రీ.శ 1818లో ఐరోపా రాజ్యాల బద్ధకూటమి, మొదటి సమావేశాన్ని ఎలా—షేపెల్‌లో జరిపింది. మెటర్‌నిక్ దానిని, చక్కని చిన్న కాంగ్రెస్‌గా అభివర్ణించాడు. యుద్ధ నష్టపరిహారం పూర్తిగా చెల్లించడంతో, నాలుగు రాజ్యాల మైత్రి ఐదు రాజ్యాల మైత్రిగా మార్పు చెందింది. పై సమావేశం సాధించిన విజయాలు దిగువ వివరించబడినాయి.

1. నార్వే, డెన్మార్కులకు సంబంధించి, స్వీడన్ రాజు వియన్నా పరిష్కారాన్ని ఖాతరు చేయకపోవటాన్ని 'సంజాయిషీ' కోరడం.
2. మొనాకో పరిపాలకుని, తన పరిపాలనను మెరుగు పర్చమని ఆదేశించడం.
3. బేడన్ సంస్థానం (Duchy) విషయంలో తలెత్తిన వారసత్వ వివాదాన్ని పరిష్కరించడం.

ఏది ఏమైనా, మొదటి నుండి ఈ రాజ్యాల మధ్య తీవ్ర భేదాభిప్రాయాలు కొనసాగాయి. ఉదాహరణకు, లాటిన్ అమెరికాలో విముక్తి పొందిన స్పెయిన్ వలసలను తిరిగి స్పెయిన్ అధీనంలో చేయడాన్ని, ఇంగ్లాండు వ్యతిరేకించింది. అంటే, ఇంగ్లాండు ఐరోపా రాజ్యాల జోక్యాన్ని, ఒక అంతర్జాతీయ విధానంగా వ్యతిరేకించిందన్న మాట.

## 2.11.2 ట్రాపా సమావేశం 1820

స్పెయిన్, పోర్చుగల్, నేపిల్స్‌లలో సంభవించిన విప్లవాలు, ఆదేశపు రాజుల మెడలు వంచి ఉదారవాద రాజ్యాంగాలను పొందిన సందర్భంగా పై సమావేశం జరిగింది. అగ్రరాజ్యాలు ఈ పరిణామాలను నిరశించాయి. అయితే, విప్లవాలవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనే విషయంలో, ఏకాభిప్రాయం కుదరలేదు. ఒకదేశం మరొక దేశపు ఆంతరంగిక విషయాలలో, జోక్యం చేసుకోవడానికి సమర్థించే, ట్రాపా ఒప్పందం (ప్రొటోకోల్)ను నిర్ధారించడమైనది కాని ఇంగ్లాండు దానిని సమ్మతించక, ఐరోపా ఖండ అగ్రరాజ్యాలు, ఐరోపా ఖండ పోలీస్ వ్యవస్థగా వ్యవహరించడానికి, తాను వ్యతిరేకినని స్పష్టం చేసింది.

BRAOU

### 2.11.3 లైబాక్ సమావేశం 1821

ఈ సమావేశం, ఆస్ట్రియా తన సైన్యాలను పంపి, నేపిల్స్ విప్లవాన్ని అణచటాన్ని అనుమతించింది. దీంతో ఆస్ట్రియా, నేపిల్స్ మరియు పీడ్‌మాంట్ల విప్లవాలను అణచగలిగింది.

### 2.11.4 వెరోనా సమావేశం 1822

గ్రీకుల స్వాతంత్ర్యం యుద్ధం, స్పెయిన్ విప్లవం, యీ సమావేశంలో చర్చకొచ్చాయి. ఆస్ట్రియా, ఇంగ్లాండ్, టర్కీ ఆంతరంగిక విషయాలలో రష్యా జోక్యాన్ని వ్యతిరేకించాయి. ఫ్రాన్స్, స్పెయిన్ విషయంలో కలుగచేసుకోవటాన్ని, రష్యా, ప్రష్యా, ఆస్ట్రియాలు బలపర్చాయి. ఈ వాదంలో ఏకీభవించని ఇంగ్లాండ్, సమావేశం నుండి ఉపసంహరించుకుంది. ఇంగ్లాండ్ ఉపసంహరణ, సమావేశాలకాన్ని అంతమొందించింది.

### 2.11.5 ఐరోపారాజ్య కూటమి

అగ్రరాజ్యాల మధ్య నెలకొన్న ఈర్ష్య, ఐరోపా రాజ్యాల బద్ధకూటమిని, వైఫల్యానికి గురి చేసింది. ఇది ప్రజాస్వామ్యాన్ని, జాతీయతా భావాన్ని, ఉదారవాదాన్ని అణచివేస్తూ, విశృంఖల అధికారాన్ని పదిలపరచే ఒక యంత్రాంగంగా దిగజారిపోయింది. ఐనా, ఈ బద్ధకూటమి రాజకీయ, దౌత్య నూతన ప్రాతిపదికగా, నాయకుల మధ్య వ్యక్తిగత సమావేశాలకు చక్కని అవకాశం కల్పించిందనడం, ఎంతైనా సబబు.

## 2.12 మెటర్‌నిక్ విధానం

మెటర్‌నిక్ క్రీ.శ. 1773లో, జర్మనీలో ఒక ప్రభు కుటుంబంలో జన్మించాడు. స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి, చిన్న వయస్సులోనే ఆస్ట్రియా దౌత్యశాఖలో చేరాడు. రష్యా, జర్మనీ, ఫ్రాన్సులలో రాయబారిగా ఉండి, సమకాలీన ఐరోపా రాజకీయ వ్యవహారాలను బాగా పసికట్టాడు. 36 సంవత్సరాల ప్రాయంలోనే, ఆస్ట్రియా ప్రధాన మంత్రై, ఆ పదవిని 40 సంవత్సరాల దీర్ఘకాలం నిర్వహించాడు. క్రీ.శ. 1818—1848 సంవత్సరాల మధ్య, అతడు ఐరోపా ఖండ విషయాలపై ఎంతో అజమాయిషీ వహించి, ఐరోపా ఖండ ప్రధాన మంత్రిగా పిలవబడ్డాడు.

మెటర్‌నిక్ అన్ని విప్లవ భావాలకు,. విప్లవాలకు బద్ధ వ్యతిరేకి. ఇతడు ఫ్రెంచి విప్లవాన్ని ఒక రుగ్మతగా, అగ్ని పర్వతంగా అభివర్ణించాడు. నెపోలియన్ పతనానికి మూలకారకుడైనాడు. వియన్నా కాంగ్రెస్ సమావేశాలకు అధ్యక్షుడైనాడు. ఇతడు కరుడుగట్టిన అభివృద్ధి నిరోధకుడు, ప్రజాస్వామ్య, ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వాలు అంటే అతనికి మంట. అందుకే, అతడు మార్పు సహించని, సనాతనుడైనాడు. ఐరోపా ప్రజలు కాంక్షించేది శాంతిని, స్వేచ్ఛగాదని బాహాటంగా ప్రకటించాడు. ఐరోపా దేశాలలోని నిరంకుశ ప్రభుత్వాలకు కారకుడైనాడు. అతని అధ్వర్యంలో, ఆస్ట్రియా సనాతన కేంద్రంగా వెలుగొందింది. ఉదారవాదం ఎక్కడ తలెత్తినా, దానిని క్రూర సైనిక శక్తితో అణచివేయటానికి అతడు వెనుకాడలేదు.

BRAOU

## 2.13 కార్ల్స్‌బాడ్ ప్రకటనలు, 1819

క్రీ.శ. 1819 సంవత్సరంలో జారీచేయబడ్డ కార్ల్స్‌బాడ్ ప్రకటనలు, మెటర్‌నిక్ యొక్క కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక విధానాలకు చక్కని నిదర్శనాలు. వార్తా పత్రికలపై కఠిన నిబంధనలను విధించాడు. విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ పరమైనాయి. విశ్వ విద్యాలయాలలో విద్యాబోధనపై గట్టి నిఘా ఉంచబడింది. ఆచార్యులు, విద్యార్థులు ఏవైనా ప్రమాదకరమైన ఉదారభావాలను వ్యక్తంచేస్తే, దేశం నుండి బహిష్కరింపబడేవారు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వ అనుమతితోనే ఏర్పాటు కావాలి. ప్రజలు విదేశాలకు వెళ్ళడం నిషేధించబడింది. నేరస్తులను ఏరిపారవేసే చర్యలు తీసికోబడ్డాయి. ఉదారవాద వ్యాప్తిపై పోలీస్‌శాఖ యొక్క గట్టి నిఘా ఉంచబడింది. అనుమానితులు ఖైదుశిక్షకు, దేశ బహిష్కరణకు గురయ్యేవారు. ఈ కార్ల్స్‌బాడ్ ప్రకటనలు తు.చ. తప్పకుండా అమలు జరుపబడ్డాయి.

## 2.14 కొత్త ఏర్పాటు

### 2.14.1 స్పెయిన్

వియన్నా పరిష్కార ఫలితంగా స్పెయిన్ రాజుగా చేయబడ్డ బూర్బన్ ఫెర్డి, నాండ్, మునుపటి రాజ్యాంగాన్ని రద్దుగావించి, అణచివేత చర్యలకు పాల్పడ్డాడు. కాని స్పెయిన్‌లోని ఉదారవాదులు రాజు ఆటకట్టించి, రాజ్యాంగబద్ధుని చేశారు. అయితే, ఈ ఏర్పాటు ఎంతో కాలం నిలవలేదు. మెటర్‌నిక్ ప్రోద్బలంతో ఫ్రెంచిసేనలు స్పెయిన్ ఉదారవాదులను అణచి, తిరిగి ఫెర్డినాండ్ యొక్క నిరంకుశ అధికారాన్ని పునరుద్ధరించాయి. పొరుగు దేశమైన పోర్చుగల్‌లో కూడా ఉదారవాదులు అణచివేయబడ్డారు.

### 2.14.2 రష్యా

రష్యా చక్రవర్తి, మొదటి అలెగ్జాండర్ తొలుత ఉదారవాదిగా కన్పించినా అనతి కాలంలోనే మెటర్‌నిక్ ప్రభావానికి లోనైనాడు పెట్రోగ్రాడ్‌లో జరిగిన సామ్రాజ్య రక్షణ దళాల తిరుగుబాటు, అలెగ్జాండర్ విధాన మార్పుకు కారణమైంది. ట్రూపో సమావేశంలో మెటర్‌నిక్ విధానానికి తాను బద్ధుడైనట్లు అలెగ్జాండర్ బాహాటంగా ప్రకటించాడు. ఆయన మాటలలో చెప్పాలంటే — ''ఓ మెటర్‌నిక్, మనమిద్దర మొకటే. ఐరోపాఖండ పరిస్థితులను చక్కగా అంచనా వేశావు. నేను పోగొట్టుకొన్న కాలాన్ని గురించి చింతిస్తున్నాను. ఇకపైన ఎలాంటి జాప్యం కలుగరాదు. నాకై, నాకేమి నిర్దుష్ట భావాలు కాని, ప్రణాళికగాని లేవు. మీరు కోరినట్లుగా చేయడానికి నేను సంసిద్ధుడను''. అభివృద్ధి నిరోధక విధానాలలో ఇతడు మెటర్‌నిక్‌ను మించిపోయాడు. ఇతని వారసుడు మొదటి నికోలస్, ఉదారవాదానికి బద్ధశత్రువు.

### 2.14.3 ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు

ఇంగ్లాండ్, ఫ్రాన్సులలో పరిస్థితి పై దేశాలకంటే ఏమంత భిన్నంగా లేదు. ఆ దేశాలలోని అప్పటి ప్రభుత్వాలు సనాతన వాదాన్నే సమర్థించాయి. ఇంగ్లాండ్‌లోని టోరి ప్రభుత్వం విప్లవ భావాలకు వ్యతిరేకి. అతివాదులు

అణచివేత చట్టాలకు గురయ్యారు. ఫ్రాన్సులో అధికారానికి వచ్చిన పద్దెనిమిదో లూయీ కొంతమేరకు సనాతన, ఉదారవాదాల మధ్య తాటస్థ్యం వహించాడు. ఉదారవాదులు దారుణంగా వధింపబడ్డారు. భయకంపితులైన ఉదారవాదులు, ఎన్నికలలో పోటీ చేయడానికి వెరచారు. దీనితో, ప్రతినిధుల సభ సనాతనుల వశమైంది. క్రీ.శ. 1820లో రాజు మేనల్లుడు ఒక ఉదారవాదిచేత హత్య చేయబడటంతో, ఉదారవాదులు తీవ్రంగా అణచివేయబడ్డారు. క్రీ.శ. 1824లో సనాతనుడైన పదో ఛార్లెస్ రాజు కావటంతో, ఫ్రాన్సు పూర్తిగా మెటర్‌నిక్ విధానాన్ని అమలు పరచింది. ఈ విధంగా ఐరోపా ప్రముఖ రాజ్యాలైన స్పెయిన్, రష్యా, ఇంగ్లాండ్, ఫ్రాన్సులు 1815 1830 సంవత్సరాల మధ్య, మెటర్‌నిక్ విధానాన్ని అనుసరించి, ఉదారవాదాన్ని, విప్లవ సిద్ధాంతాలను పూర్తిగా అణచివేశారు. ఐరోపా తిరిగి సనాతన వ్యవస్థ పిడికిళ్ళలో బిగింపబడింది. దీనికి మెటర్‌నిక్ తిరుగులేని నాయకుడు.

## 2.15 ఇంగ్లాండ్ చేసిన వెరోనా ప్రకటన — 1822

ఈ పాఠంలో ఇంతకు ముందే గ్రీకుల స్వాతంత్ర్యయుద్ధ విషయంలో స్పెయిన్ తిరుగుబాటు వణచే విషయంలో, బద్ధకూటమిలో చీలిక ఏర్పడిందని తెలిసికొన్నాం. క్రీ.శ. 1822లో వెరోనా సమావేశంలో ఇంగ్లాండ్ ఒక సిద్ధాంత ప్రకటనచేస్తూ, తాను విప్లవాలకు మిత్రురాలు కానప్పటికీ, రాజ్యాల స్వయంపాలనా నిర్ణయాలను ఆ రాజ్యాలకే వదిలివేయాలని, ఆ రాజ్యాల విషయాలలో ఇతరులు జోక్యం చేసుకోరాదని, ఉద్ఘాటించింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఈ విధానం తనకనుకూలమని భావించి, మద్దతులను తెలిపింది. దీంతో, బద్ధకూటమి బలహీనపడింది. ఇంగ్లాండ్, వెరోనా ప్రకటన తదుపరి, ఈ కూటమి నుండి వైదొలగింది. ఇంగ్లాండ్ ఉపసంహరించుకోవటంతో, కాంగ్రెస్ సమావేశాల శకం అంతరించింది.

## 2.16 స్పానిష్ అమెరికా తిరుగుబాటు — దాని విజయం

క్రీ.శ. 1808—20 సంవత్సరాల మధ్య లాటిన్ అమెరికా విమోచన ఉద్యమం చెలరేగింది. స్పెయిన్ వలసలు తిరుగుబాటు చేశాయి. ఈ తిరుగుబాటుకు, ఇంగ్లాండ్ తన వర్తక ప్రయోజనాల దృష్ట్యా, మద్దతునిచ్చింది. ఇందుమూలంగా, ఇంగ్లాండ్ బద్ధకూటమి జోక్యాన్ని ఐరోపా ఖండంలో నిరోధించలేకపోయినా, వలస రాజ్యాలలో ప్రతిఘటించింది. క్రీ.శ. 1820 నాటికి, ఈ వలసలు స్వతంత్రమైనాయి.

### 2.16.1 మన్రో సిద్ధాంతం

అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు మన్రో, తన ప్రముఖ ప్రకటన (మన్రో సిద్ధాంతం) ద్వారా 1823లో, అమెరికా ఖండంలో ఐరోపా రాజ్యాల జోక్యం సహించబోమని హెచ్చరించాడు. అందువలన, పై తిరుగుబాట్లను అణచివేయాలనుకున్న మెటర్‌నిక్ ఉద్దేశ్యం వమ్మయింది. మెక్సికో, కొలంబియా, అర్జంటైనా, చిలీ వలసలు స్వతంత్రమైనాయి. ఇదే విధంగా, పోర్చుగీస్ వలసైన బ్రెజిల్ తిరుగుబాటు చేసి, క్రీ.శ. 1822లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది.

తూర్పు ఐరోపాలోని ఆటోమన్ సామ్రాజ్యాధికారానికి కూడ, ముప్పు వాటిల్లింది. క్రీ.శ. 1805లో కారా జార్జి నాయకత్వంలో సెర్బియా తిరుగుబాటు చేసి, బెల్ గ్రేడ్‌లోని ముస్లిం గవర్నర్‌ను పారద్రోలింది దీంతో, సెర్బియా స్వతంత్ర రాజ్యమైంది. ఐతే, ఈ తిరుగుబాటుల్లో అన్నింటి కంటే, గ్రీకుల తిరుగుబాటు ఐరోపా

BRAOU

దృష్టిని విశేషంగా ఆకట్టుకొంది. ఐరోపా దేశాల సానుభూతి, రష్యా మద్దతు, గ్రీస్‌ను క్రీ.శ. 1830 నాటికి స్వతంత్రం చేశాయి.

## 2.17 పవిత్ర కూటమి

ఈ పవిత్ర కూటమి కర్త, రష్యా చక్రవర్తి మొదటి అలెగ్జాండర్. ఇతడు పలు విధాలుగా వర్ణింపబడ్డాడు. ఇతడు కొంత ఉదారవాదాన్ని సమర్థించాడనే చెప్పొచ్చు. ఈ పవిత్ర కూటమి, తూర్పు ఐరోపా రాజ్యాలు తమ రాజ్యాల మధ్య, తమ ప్రజల మధ్య, క్రైస్తవ సూత్రాలు ఆచరణకు చేసిన ప్రయత్నమనుకోవచ్చు. కొందరు దీనిని, ఐరోపా క్రైస్తవ రాజ్యాలు కలిసి రావడంగా అభివర్ణించారు కాని, దురదృష్టవశాత్తు, ఇది పుట్టబోవు బిడ్డలాంటిదైంది. ఎందుచేతనంటే, రష్యా చక్రవర్తి అలెగ్జాండర్ దీనికి ఎలాంటి యంత్రాంగాన్ని సూచించలేదు గనుక. అందుకని, దీనిని పేరు గొప్ప, ఊరు దిబ్బగా మరియు శుష్క వాదంగా ఈసడించడం జరిగింది. అంతేగాకుండా, అభివృద్ధి విరోధక ప్రతీకగా, ఉదారవాద వ్యతిరేక రాకుమారుల కూటమిగా కూడ ఎంచబడింది. ఐరోపా రాజ్యాల బద్ధకూటాన్ని, పవిత్ర కూటాన్ని ఉదార వాదులు, సనాతనుల ఉదార భావాభివృద్ధిని అరికట్టే భయంకర కుట్రగా భావించారు.

## II మీ అవగాహన పరిక్షించుకొండి

1. వియన్నా సంధి ముసాయిదాలో విర్లక్ష్యం చేసిన బలీయమైన అంశమేది?
2. ఐరోపా రాజ్యబద్ధ కూటమి నిర్వహించిన మొదటి మరియు చివరి కాంగ్రెస్ సమావేశాలెవ్వి?
3. మన్రో సిద్ధాంతమందలి ముఖ్య సూత్రాలెవ్వి?
4. పవిత్రమైత్రి ఏర్పాటును ఎవరు సూచించారు?

BRAOU

## 2.18 సంగ్రహంగా

1. వియన్నా ఒప్పందం నాలుగు సూత్రాలపై ఆధారపడింది. అవి:
   i) నెపోలియన్ రాజ్యానికి రాకపూర్వం, ఐరోపాలో వున్న రాజ్య వ్యవస్థను పునరుద్ధరించడం (Restoration)
   ii) ఐరోపా రాజ్యాల మధ్య తుల్యప్రాబల్యం (balance of power) నెలకొల్పడం.
   iii) పూర్వం సక్రమంగా వున్న రాజ్యాల పునరుద్ధరణ Legitinacy)
   iv) నెపోలియన్ పతనానికి తోడ్పడిన రాజ్యాలకు ప్రతిఫలం ముట్టచెప్పడం (Compensation) ఐరోపా రాజ్యకూటమి.
2. అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి జరిపిన ఒక విశిష్ట ప్రయోగం.
3. క్రైస్తవ దేశాల మధ్య సమస్యల పరిష్కారానికి, రష్యా రాజు మొదటి జార్ అలెగ్జాండర్, పవిత్ర కూటమిని ప్రతిపాదించాడు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి ప్రస్తుత సిద్ధాంతాలను అనుసరించాలని అతను సూచించాడు.
4. లాటిన్ అమెరికా రాజ్యాలలో విదేశాల జోక్యం వుండకూడదు, వలస రాజ్యాల స్థాపన వుండకూడదు, అన్న రెండు సూత్రాలు మన్రో సిద్ధాంతంలోని ముఖ్య సిద్ధాంతాలు.

## 2.19 మీ అవగాహన పరీక్షించుకొండి. జవాబులు

I 1. జార్జ్ అలెగ్జాండర్ వియన్నా కాంగ్రెస్ సమావేశంలో రష్యాకు ప్రాతినిధ్యం వహించాడు.

2. యధాపూర్వస్థితి (పునరుద్ధరణ), ప్రాభల్యతుల్యత, న్యాయత్వము (ధర్మనిర్ణయము), నష్టపరిహారము అను ముఖ్య సిద్ధాంతాలపై వియన్నా కాంగ్రెస్ నిర్ణయాలు ప్రతిపాదించబడ్డాయి.

II 1. వియన్నా నిర్ణయాలు తీసుకొనేటప్పుడు "జాతీయత" వంటి బలవత్తరమైన శక్తిని విస్మరించారు.

2. ఐరోపా రాజ్యబద్ధ కూటమి మొదటి కాంగ్రెస్ ఏలాషెపెల్, మరియు చివరి వెరోనా కాంగ్రెస్.

3. వలస రాజ్య విస్తరణ వ్యతిరేకత — ఇతర రాజ్యాల వ్యవహారాల్లో జోక్యం కలిగించుకొనక యుండుట.

4. జార్ అలెగ్జాండర్ I.

## 2.20 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. *ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.*

1. వియన్నా కాంగ్రెస్ నిర్ణయాల గుణదోషాలను చర్చింపుము.
2. నెపోలియన్ ఓటమి తర్వాత ఐరోపాలో రాజ్య వ్యవహారాల్లో మెటర్నిక్ నిర్వహించిన పాత్రను అంచనా వేయుము.
3. ఐరోపా రాజ్య బద్ధ కూటమి సాధించిన విజయాలను విఫలతలను సమీక్షించుము.

II. *ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.*

1. వియన్నాకాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యరాజ్యాలను పేర్కొనుము? కాంగ్రెస్ ముఖ్యలక్ష్యాలెవ్వి?
2. మన్రో సిద్ధాంతం యొక్క ప్రాముఖ్యతను గూర్చి వ్రాయుము.
3. "పవిత్రమైత్రి"ని గూర్చి సంక్షిప్తముగా వివరించుము.

BRAOU

## 2.21 ఉపయుక్త గ్రంథాలు


1. *Graant A.J* : *The Story of Europe During last Five Centuries*
2. *Grant and Temperley* : *Europe in the 19th and 20th Centuries*
3. *Hayes, L.J.H* : *Modern Europe up to 1870*
4. *Hazen O.D* : *Europe since 1815*
5. *Kettelby C.D.M* : *History of Europe*


— ఎల్. వెంకటస్వామి.

# భాగం 3: 1830, 1848 విప్లవాలు

విషయక్రమం

3. 0 లక్ష్యాలు

3. 1 పరిచయం

3. 2 ఫ్రాన్స్‌లో జూలై విప్లవం

3. 3 విప్లవవ్యాప్తి

3. 3.1 బెల్జియం — నెదర్లాండ్స్

3. 3.2 పోర్చుగల్

3. 3.3 స్పెయిన్

3. 4 తిరుగుబాటు అణచివేత

3. 5 1830—1848 మధ్య ఉదారవాదం

3. 6 ఫ్రాన్స్‌లో 1848 విప్లవం

3. 7 ఇతర దేశాలలో విప్లవాలు

3. 7.1 ఆస్ట్రియా

3. 7.2 హంగేరి

3. 7.3 బోహిమియా

3. 7.4 ఇటలీ

3. 7.5 ప్రష్యా

3. 8 విప్లవాల ప్రభావం

3. 9 సంగ్రహంగా

3.10 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు

3.11 పరీక్షా నమూనా ప్రశ్నలు

3.12 ఉపయుక్త గ్రంథాలు

BRAOU

## 3.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలిగాలి.

1. 1830 మరియు 1848 విప్లవాలకు దారితీసిన పరిస్థితులు
2. విప్లవాల స్వభావం
3. విప్లవాల ఫలితాలు వాటి ప్రాధాన్యత

## 3.1 పరిచయం

ఐరోపా చరిత్రలో 1830 మరియు 1848 మధ్య కాలము చాలా ముఖ్యమైంది. ఇది రెండు ముఖ్య విప్లవాలు సంభవించిన కాలము—మొదటి విప్లవం జూలై నెల 1830లో ఫ్రాన్స్ దేశమున, రెండోది ఫిబ్రవరి 1848లో కూడా ఫ్రాన్స్ దేశమున జరిగింది. ఈ రెండు విప్లవాలు ఐరోపా అభివృద్ధి నిరోధక పాలనను

అంతమొందించుటకై ప్రయత్నాలు చేశాయి. ఆ విప్లవాలు ఇతర ఐరోపా దేశాలలో కూడా తమ ప్రభావాన్ని ప్రసరించుట వల్ల ఆచటి నియంతృత్వరాజరికాలకు వ్యతిరేకంగా అనేక పేరొందిన విప్లవాలు జరిగాయి.

## 3.2 ఫ్రాన్స్‌లో జూలై విప్లవం

పదో చార్లెస్ క్రీ.శ 1824లో ఫ్రాన్స్ రాజైనాడు. ఇతడు పూర్తి సనాతన వాది. ఉదారవాదులను అణచే ప్రయత్నంలో, మధ్య తరగతి ప్రజలు ఇతనికి శత్రువులైనారు. విప్లవకాలంలో దేశం వదలి వెళ్ళిన ప్రభువులకు, ఒక బిలియన్ ఫ్రాంకుల నష్టపరిహారం చెల్లించాలనే ఈయన నిర్ణయాన్ని, ఫ్రెంచి ప్రజలు నిరసించారు. ప్రతినిధుల సభ కూడా దీనిని తిరస్కరించింది. అతడు క్రీ.శ. 1830లో ఈ సభను రద్దుచేసి, ఎన్నికలు జరిపించాడు కాని, కొత్తగా ఏర్పడ్డ ప్రతినిధుల సభ రాజు యొక్క ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించింది. కోపోద్రిక్తుడైన పదో ఛార్లెస్, ప్రతినిధుల సభను రద్దు చేస్తూ, పత్రికా స్వాతంత్ర్యాన్ని అణచివేస్తూ, ఓటింగు హక్కును కొంతమందికే పరిమితం చేస్తూ, విపరీత శాసనాలను జారీ చేసాడు. అదే రోజున, రెచ్చిపోయిన పారిస్ ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసారు. వారిని అణచటానికి పంపిన జాతీయ దళాలు, వారితో చేతులు కలపడంతో నగరం వారి వశమైంది. పదో చార్లెస్, రాజ్యత్యాగాన్ని తెసి (Abdication) చేసి, ఇంగ్లాండ్ పారిపోయాడు. దీన్నే 1830 జూలై విప్లవం అంటారు.

ఫ్రాన్స్‌లో నూతన ప్రభుత్వ స్థాపనకై ఎన్నో తర్జనభర్జనలు జరిగాయి. థియర్స్, గిజీట్, టాలీరాండ్ మొదలగు నాయకులు, న్యూ ఆర్లియన్స్ డ్యూక్, ఉదారవాది అయిన లూయీ ఫిలిప్‌ను నూతన రాజుగా అంగీకరించారు. లూయీ ఫిలిప్ పెక్కు ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టాడు. ఈ ఉదారవాద తిరుగుబాట్ల విజయం, ఐరోపాలో మెటర్నిక్ విధానాన్ని నమ్మిన రాజ్యాన్ని సంక్షోభానికి గురి చేసింది. ఫ్రాన్స్‌లో బూర్బన్‌ల రాజరికం అంతమై, ఆర్లియనిస్టుల రాజవంశం రాజ్యానికొచ్చింది.

BRAOU

### 3.3.1 బెల్జియం నెదర్లాండ్స్

వియన్నా సమావేశం కాథలిక్ బెల్జియంను ప్రొటస్టంట్ హాలెండ్‌తో సంలీనం చేసింది. ఇది అతకని ఏర్పాటే. ఈ రెండు ప్రాంతాల మధ్య ఎన్నో వైరుధ్యాలున్నాయి. అందుకే, వాటి మధ్య వైషమ్యం ఏర్పడింది. ఫ్రాన్స్‌లో విజయవంతమైన జూలై తిరుగుబాటు, బెల్జియన్‌లను ఉసికొల్పింది. బ్రుస్సెల్స్ నగర ప్రజలు డచ్ ప్రభుత్వంపై సాయుధ తిరుగుబాటు చేసి, క్రీ.శ. 1830లో బెల్జియంను స్వతంత్రం రాజ్యాంగా ప్రకటించుకున్నారు. వ్యాపారవృద్ధిని కాంక్షించి ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లోని లూయీ ఫిలిప్ యొక్క ఉదారవాద ప్రభుత్వం, స్వతంత్ర బెల్జియంను గుర్తించాయి. ఇటలీ, జర్మనీ సమస్యలతో సతమతమౌతున్న మెటర్‌నిక్, పోలెండ్ తిరుగుబాటు అణచివేయుటలో నిమగ్నమైన రష్యా చక్రవర్తి, మొదటి నికోలస్, ఫ్రాన్స్‌చే బెదిరింపబడ్డ ప్రష్యా, ఎలాంటి జోక్యం చేసికోక పోవడంతో, ఈ జాతీయ తిరుగుబాటు కూడా విజయవంతమైంది.

### 3.3.2 పోర్చుగల్

ఫ్రాన్స్, బెల్జియం జాతీయ తిరుగుబాట్లు, పోర్చుగల్‌ను కూడా ప్రభావితం చేశాయి. సనాతనవాదైన పోర్చుగల్ రాజు 'మైకేల్' అతని అనుయాయులు తిరుగుబాటుకు వెరచి, దమననీతికి పాల్పడ్డారు. క్రీ.శ. 1831లో రాజు సోదరుడైన 'పెడ్రో' బ్రిటిష్ వారి సహాయంతో, ఉదారవాదుల నాయకుడైన మైకేల్ స్థానంలో, తన కుమార్తె రెండో మేరియాను పోర్చుగల్ రాణిగా చేయాలని సంకల్పించారు. ఇది అంతర్యుద్ధానికి దారితీసింది. రెండు సంవత్సరాలు సాగిన ఈ యుద్ధంలో, మైకేల్ ఓడిపోయాడు. రెండో మేరియా రాజ్యానికి వచ్చి, ప్రజాస్వామ్య రాజ్యాంగంతో సహా, పెక్కు సంస్కరణలు చేసింది.

### 3.3.3 స్పెయిన్

స్పెయిన్ ప్రజలపై బలవంతంగా రుద్దబడిన ఏడవ ఫెర్డినాండ్ రాజు, క్రీ.శ. 1823 నుండి 1833 వరకు నిరంకుశ అధికారాన్ని చలాయించాడు. అతని మరణానంతరం, వారసత్వపు తగాదా మొదలైంది. నిరంకుశుడైన అతని సోదరుడు ఛార్లెస్‌కు విరుద్ధంగా, అతని కుమార్తె రెండో ఇసబెల్లా, ఉదారవాదుల సాయంతో రాజ్యానికి వచ్చింది. ఇసబెల్లా పసిపిల్ల అయినందున, ఆమె తల్లి క్రిస్టియానా, పాలన సాగించింది. క్రిస్టియాన క్రీ.శ 1834లో స్పెయిన్ ప్రజలకు ఉదారవాద రాజ్యాంగాన్ని ప్రకటించింది.

## 3.4 తిరుగుబాట్ల అణచివేత

పై విధంగా, పెక్కు పశ్చిమ ఐరోపా రాజ్యాలలో ఉదారవాద తిరుగుబాట్లు విజయం పొంది, మెటర్‌నిక్ విధానాన్ని దెబ్బతీసాయి. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లలో పెక్కు ఉదారవాద సంస్కరణలు చేయబడ్డాయి. అయినా, సనాతనవాదం తూర్పు ఐరోపా దేశాలలో ఇంకా పటిష్టంగానే వుంది. ఆస్ట్రియా, ప్రష్యా, రష్యాలు మెటర్‌నిక్ విధానాన్ని మన్నిస్తూ, మద్దతునిస్తూనే వున్నాయి. క్రీ.శ. 1830లో జర్మనీలో, ఇటలీలో జరిగిన తిరుగుబాట్లు దారుణంగా అణచబడ్డాయి. ప్రష్యా, రష్యాలు మరీ నిరంకుశ రాజ్యాలయ్యాయి. పోలెండ్, రష్యా కబంధహస్తాల మధ్య గిజగిజలాడింది. క్రీ.శ. 1830 తిరుగుబాట్లలో ఉదారవాదులు కొంత మేరకు విజయం పొందినా, మెటర్‌నిక్ విధానం మాత్రం పూర్తిగా విఫలత చెందలేదనే చెప్పాలి.

## 3.5 1830–1848 మధ్య ఉదారవాదం

క్రీ.శ. 1833 నాటికి, ఐరోపా రాజ్యాల బద్ధకూటమిలో రష్యా, ప్రష్యా, ఆస్ట్రియాలు ప్రముఖ పాత్ర వహించి, అది త్రైరాజ్య కూటమిగా మారింది. మెటర్‌నిక్ ఎత్తుగడలను వమ్ముచేసింది. పై కూటమి రాజ్యాల నిరంకుశత్వాన్ని ఎదిరించి, ఉదారవాదం మధ్య ఐరోపాలో ప్రబలింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు, నగరవాసులు, వృత్తి పనివారు, వ్యాపారస్తులు ఉదారవాద అవశ్యకతను ప్రచారం చేశారు. క్రీ.శ. 1847 నాటికి, ఉదారవాదానికి మధ్య ఐరోపాలో బలమైన అనుకూల వాతావరణం ఏర్పడింది. క్రీ.శ. 1848లో ఫ్రాన్స్‌లో ప్రారంభమైన ఈ ఉదారవాద ప్రవాహం మధ్య ఐరోపా రాజ్యాలన్నింటిని ముంచి వేసింది.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. 1830 విప్లవానికి తక్షణ కారణమేది?
2. ఐరోపాలో 1830 మరియు 1848 మధ్య జరిగిన విప్లవాలను ప్రభావితం చేసిన ముఖ్యమైన శక్తులేవి?

## 3.6 ఫ్రాన్స్‌లో 1848 విప్లవం

ప్రజల రాజుగా మన్నింపబడ్డ లూయీ ఫిలిప్ పాలనా కాలంలో, మధ్య తరగతి బాగా బలపడి, అధిక్యతను సంతరించుకుంది. అయితే, లూయీ ఫిలిప్ యొక్క ప్రజలను ఆకట్టుకునే చర్యలన్నీ, ఆయన కాథలిక్ ప్రధానమంత్రి, గిజాట్ అనుసరించిన అభివృద్ధి నిరోధక విధానాలవల్ల వ్యర్ధమైనాయి. ప్రతినిధుల సభ మరియు

పత్రికల స్వాతంత్ర్యాలు హరింపబడ్డాయి. ఎన్నో అర్థరహితమైన రెచ్చగొట్టే చర్యలు, అభివృద్ధి నిరోధక, నిరంకుశ రాజరికంగా ఆయన ప్రభుత్వాన్ని మార్చాయి. ప్రజాస్వామ్య విధానాలను కాంక్షించే ఉదారవాదులు, పారిస్ నగరంలో సమావేశాలు జరిపారు. వారు క్రీ.శ. 1847 ఫిబ్రవరి నెల 22న ఒక మహావిందు సన్నాహాలు చేసారు. లూయా ఫిలప్ దానిని నిషేధించాడు. ఈ చర్య పరిస్థితిని విషమింప చేసింది. కోపోద్రిక్తులైన శ్రామికులు, విద్యార్థులు నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సమావేశమై, సంస్కరణల కొరకు నినాదాలు చేసారు. జాతీయగీతాన్ని ఆలాపించి, పురవీధులలో ఆనందోత్సాహాల మధ్య భోగిమంటలు వేశారు. వీరిని చెదరగొట్టటానికి పంపిన జాతీయ రక్షక దళాలు ఆందోళనదారులతో కుమ్మక్కైనాయి.

వారంతా మిన్నుముట్టేటట్లు 'గిజాట్ నశించాలి' అనే నినాదలు చేశారు. దిక్కుతోచని రాజు, గిజాట్‌ను రాజీనామా చేయమన్నాడు. కాని గిజాట్ ఇంటిని కాపలాకాస్తున్న రక్షక దళాలు ఆందోళన కారులపై కాల్పులు జరపగా, 23 మంది చనిపోయారు. 30 మంది గాయపడ్డారు. దీంతో మరీ రెచ్చిపోయిన ఆందోళనకారులు వీధులలో ప్రతిబంధాలు నిర్మించి, "పదో ఛార్లెస్ వలెనే లూయా ఫిలిఫ్ కూడా, మమ్ములను హతమారుస్తున్నాడు. ఈయనను కూడా పదో ఛార్లెస్‌తో చేరేటట్లు చేస్తాం" అనే నినాదాలతో ఊరేగారు. ఎందుకు కొరగానివాడై, లూయా ఫిలిప్ 'స్మిత్' అనే మారుపేరుతో రాజ్యాన్ని తన మనుమనికి వదలి ఇంగ్లాండ్ పారిపోయాడు.

ఈ పరిణామంతో ఫ్రాన్స్, 'లమార్టిన్' నాయకత్వంలో రిపబ్లిక్‌గా ప్రకటించబడింది. దీంతో ఫ్రాన్స్‌లో విప్లవం పూర్తి విజయాన్ని సాధించుకుంది. మరోసారి ఫ్రాన్స్ రిపబ్లిక్‌గా అవతరించింది.

## 3.7 ఇతర దేశాలలో తిరుగుబాట్లు

"ఫ్రాన్స్‌కు జలుబు చేస్తే, ఐరోపా తుమ్మిందన్న" మాటలో ఎంతో సత్యముంది. ఫ్రాన్స్‌లో మొదలైన ఈ విప్లవం, మిగతా ఐరోపా రాజ్యాలకు శరవేగంతో ప్రాకింది. ఈ విప్లవం ఆస్ట్రియా, హంగేరి, బొహిమియాల రాజకీయ భవితవ్యాన్ని తారుమారు చేసింది.

BRAOU

### 3.7.1 ఆస్ట్రియా

క్రీ.శ. 1848 మార్చిలో వియన్నా నగరం, విద్యార్థుల, శ్రామికుల అలజడులకు గురైంది. వారంతా రాజభవనం ముందు, మెటర్నిక్ నివాసం ముందు గుమిగూడారు. కాపలాకాస్తున్న రక్షకదళాలు, ఆందోళనకారులను సమర్థించాయి. దాంతో మెటర్నిక్ నివాసం వారి దాడికి గురై, ధ్వంసం చేయబడింది. విషమించిన పరిస్థితిని ఆకళింపు చేసికొన్న మెటర్నిక్ తన పదవికి రాజీనామా చేసి, భార్యాసమేతంగా ఇంగ్లాండ్‌కు పారిపోయాడు. నూతన రాజ్యాంగం ఆస్ట్రియా చక్రవర్తి విజ్ఞతతో, ఉదారవాదులతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసాడు. సేద్య బానిసత్వం ప్రకటించబడింది. ప్రజల సాంఘిక, మత రాజకీయ హక్కులు గుర్తింపబడ్డాయి. సేద్య బానిసత్వం రద్దయింది.

### 3.7.2 హంగేరి

మెటర్నిక్ పరారి, హంగేరిలో, 'కొస్యూత్' నాయకత్వంలో తిరుగుబాటుకు దారితీసింది. తిరుగుబాటు చేసిన హంగేరి ప్రజలు ఎన్నో సంస్కరణలను సాధించారు. మంత్రులు శాసనసభలకు బాధ్యులైదారు. పత్రికా స్వాతంత్ర్యం ప్రకటించబడింది. జాతీయ రక్షకదళం ఏర్పాటయింది. భూస్వామ్య వ్యవస్థ, సేద్య బానిసత్వం, ప్రభువర్గ స్వాధికారాలు (Aristocratic Privileges) రద్దుగావించబడ్డాయి. సూక్ష్మంగా చెప్పాలంటే హంగేరి తన జాతీయ పతాకంతో, ఆస్ట్రియాలోనే ఉంటూ, స్వతంత్ర రాజ్యంగా వెలసింది.

### 3.7.3 బొహీమియా

బొహిమియాలో కూడా తిరుగుబాట్లు చెలరేగాయి. ముఖ్య నగరమైన 'ప్రేగ్' తిరుగుబాట్లకు కేంద్రమైంది. ఉదారవాదులు ప్రత్యేక శాసనసభను, మంత్రి వర్గాన్ని సైనిక దళాన్ని ఏర్పరచుకున్నారు. ఆస్ట్రియా చక్రవర్తి ఈ ఏర్పాట్లన్నింటిని ఆమోదించాడు.

### 3.7.4 ఇటలీ

మెటర్‌నిక్ పతనం, పరారీ, ఇటలీలోని మిలాన్, వెనిస్, పార్మ, మొదీనాలలో తిరుగుబాట్లను లేవదీశాయి. రెండు సిసిలీల రాజ్యాలలో ప్రథమంగా ఈ తిరుగుబాట్లు ప్రారంభమైనాయి. రాజు ఫెర్టినాండ్ గత్యంతరం లేక, ఉదార రాజ్యాంగాన్ని ప్రకటించాడు. అయితే, సార్డీనియా రాజు ఛార్లెస్ ఆల్బర్ట్, ప్రజాస్వామ్య, రాజ్యాంగ బద్ధ రాజరికాన్ని ప్రవేశపెట్టాడు.

### 3.7.5 ప్రష్యా

మార్చి 1848లో బెర్లిన్ నగరంలో తిరుగుబాట్లు జరిగాయి. ఆశ్చర్యచకితుడై ఆందోళనకు గురైన ప్రష్యా రాజు, ఫాల్గవ విలియం ఫ్రెడరిక్, ప్రష్యన్ పార్లమెంట్‌ను, సమావేశ పరుస్తానని హామీ ఇచ్చాడు. కాని, దురదృష్టవశాతు, బెర్లిన్ నగర వీధులలో సైనిక దళాల మధ్య, మూకల మధ్య సంఘర్షణలు జరిగాయి. కొన్ని వందల మంది ప్రాణాలను కోల్పోయారు. విజ్ఞుడైన రాజు మంత్రివర్గాన్ని నియమించి, రాజ్యాంగా నిర్మాణ సభను సమావేశ పరిచాడు. ఈ రాజ్యాంగ నిర్మాణ సభ, ఉదారవాద, ప్రజాప్రాతినిధ్యం గల రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఏర్పాటు, జర్మనీలోని మిగతా రాజ్యాలను కూడా ప్రభావితం చేసింది. పై పరిస్థితులలో, జర్మనీ పలు ప్రాంతాలనుండి ప్రతినిధులు గల ఫ్రాంక్ ఫర్టు పార్లమెంట్, ఐక్య జర్మనీకి రాజ్యాంగ ముసాయిదాను తయారు చేయడానికి, 1848లో సమావేశమైంది. దీంతో, జర్మనీపై ఆస్ట్రియా ఆధిక్యత కూలిపోయింది.

ఉదారవాద ఉద్యమ అలలు హాలెండ్, డెన్మార్క్‌లను కూడా ముంచెత్తాయి. ఈ దేశాలలో సంభవించిన తిరుగుబాట్లు, ఆయా రాజులను ప్రజాస్వామ్య రాజ్యాంగాలను ప్రకటించేటట్లు చేసాయి.

B R A O U

---

## 3.8 విప్లవాల ప్రభావం

---

క్రీ.శ. 1830లో పశ్చిమ ఐరోపాలోను, క్రీ.శ. 1848లో మధ్య ఐరోపాలోను, సంభవించిన పెక్కు ఉదారవాద తిరుగుబాట్లు విజయవంతమై, నిరంకుశ ప్రభుత్వ వ్యవస్థనే కాక, మెటర్‌నిక్ విధానాలపై కూడా, దెబ్బతీశాయి. అయితే, ఈ ఉదారవాదం చాలా వరకు నగర వాసులకు, మధ్య తరగతి ప్రజలకే పరిమితమైంది. సాంప్రదాయబద్ధమైన, గ్రామీణ ప్రజలు, దీనికి అంతగా ప్రభావితులు కాలేదు. భూస్వాములు, మతాధికారులు ఉదారవాదాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. నగరవాసులైన మధ్య తరగతి ప్రజలకు, కార్మికులకు మధ్య వైషమ్యాలేర్పడ్డాయి. కొందరు స్వేచ్ఛను అభిలషిస్తే, మరికొందరు భద్రతే ముఖ్యమని భావించి, వాదించారు.

ఈ వర్గవైషమ్యాలు, ఉదరావాద ఉద్యమాన్ని క్రమంగా బలహీనపరచాయి. క్రీ.శ. 1848 జూన్‌లో, బొహీమియాలో ఈ ఉద్యమాన్ని అణచివేసి, సైనిక పాలన విధింపబడింది. ఇటలీలో ఒక్క సార్డీనియా మినహా, తక్కిన అన్ని రాజ్యాలలోనూ ఉదారవాదులు అణచివేయబడ్డారు. నిరంకుశ ప్రభుత్వాలు తిరిగి స్థాపించబడ్డాయి. ఆస్ట్రియా, ప్రష్యా, రష్యాలలో చరిత్ర పునరావృతమై, సైనిక బలంతో తిరిగి రాజ్యాలను పొందారు. అంతే కాకుండా, వీరు విప్లవ కాలంలో ప్రకటించిన ఉదార రాజ్యాంగాలను, సంస్కరణలను

రద్దుగావించారు. ఉదార వాదులు, జర్మనీ రాజ్యాలను రిపబ్లిక్‌లుగా ప్రకటించాలని చివరి ప్రయత్నం గావించారు. కాని ఆ ప్రయత్నం విఫలం కావడంతో, తిరిగి అంతట విప్లవ పూర్వపు రాజకీయ వ్యవస్థ నెలకొన్నది. ఉదారవాదం మరుగున పడిపోయింది.

ఏది ఏమైనా, ఉదారవాదం, తత్ప్రేరితమైన తిరుగుబాట్లు విఫలత చెందినా, రాజకీయ, సాంఘిక, వ్యవస్థలపై ఉదారవాద ప్రభావం, కొంతమేరకు ఉందనే చెప్పాలి. ఉదాహరణకు, రైతులు భూస్వాములు నుండి పొందిన స్వేచ్ఛ, పదిలంగా కొనసాగింది. కొన్ని దేశాలలో విప్లవకాలంలో ఏర్పడ్డ ప్రజా ప్రతినిధుల సభలు, బాధ్యతాయుతమైన మంత్రి వర్గాలు, ఎన్నికలు, కొనసాగింపబడ్డాయి. ఉదారవాదం మరుగున పడ్డా, మాసిపోని మాట చారిత్రిక సత్యం. అంతే గాకుండా క్రీ.శ. 1860 నాటికి, ఉదారవాదుల సంఖ్య బలం, పలుకుబడి పెరిగాయి.

## II. మీ అవగాహన పరిక్షించుకొండి.

1. ఫ్రాన్స్‌లో రెండవ గణతంత్ర రాజ్యం (Second Republic) ఏ సంవత్సరంలో ఏర్పడింది.
2. 1830 మరియు 1848 విప్లవాలు దేనిని అధికంగా ప్రభావితం చేశాయి.

## 3.9 సంగ్రహంగా

1. జూలై 1830 విప్లవం ఫ్రాన్స్ దేశంలో బూర్బన్ వంశపాలన స్థానంలో ఓర్లిన్ వంశాన్ని ప్రతిష్ఠించింది. లూయిస్ ఫిలిఫ్ ఫ్రాన్స్ దేశానికి రాజయ్యాడు.
2. 1830 ఫ్రాన్స్ విప్లవం వరవగా అనేక నిరంకుశ రాజ్యాలైన, ఆస్ట్రియా, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాల్లో నిరంకుశత్వానికి వ్యతిరేక విప్లవాలను సృష్టించింది.
3. ఫిబ్రవరి 1848 విప్లవ ఫలితంగా ఫ్రాన్స్‌లో తిరిగి గణతంత్ర రాజ్యమేర్పడింది.
4. ఫిబ్రవరి 1848 విప్లవం వరవగా ఆస్ట్రియా, హంగేరీ, బొహిమియా, ఇటలీ, జర్మనీలలో విప్లవాలను సృష్టించింది.
5. 1830 మరియు 1848 విప్లవాలు, స్వేచ్ఛావాదం, ప్రజాస్వామ్యం జాతీయతావాదాలను ఐరోపాలో బలీయమైన శక్తులుగా రూపొందించింది.

## 3.10 మీ అవగాహన పరిక్షించుకొండి — జవాబులు

1. 1830లో ప్రజల స్వేచ్ఛను అణచివేయటానికి జారీ చేసిన రాజాజ్ఞలు, 1830 విప్లవానికి తక్షణ కారణమని చెప్పవచ్చు.
2. ఐరోపాలో స్వేచ్ఛా, ప్రజాస్వామ్యం, మరియు జాతీయతా భావాలు 1830 మరియు 1848 విప్లవాలను బాగా ప్రభావితం చేశాయి.
3. 1830 మరియు 1848 విప్లవాలు మధ్య తరగతి ప్రజలను అధికంగా ప్రభావితం చేశాయి.

## 3.11 పరీక్ష — నమూనా ప్రశ్నలు

**I** *ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.*

1. 1830 విప్లవానికి గల కారణాలను, ఫలితాలను, ప్రాముఖ్యతను వివరించుము.
2. 1848 విప్లవానికి గల కారణాలను, ఫలితాలను ప్రాముఖ్యతను చర్చింపుము.

**II** *ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.*

1. 1830 మరియు 1848 విప్లవాలపై లఘుటీక వ్రాయుము.
2. 1830 మరియు 1848 విప్లవాల ఫలితములెవ్వి

## 3.12 ఉపయుక్త గ్రంథాలు


1. *Grant A.J. Centuries* : *The Story of Europe During last Five centuries*
2. *Grant and Temperley* : *Europe in the 19th 20th centuries*
3. *Hayes J.H.* : *Modern Europe up to 1870*
4. *Hazen C.D.* : *Europe Since 1815*
5. *Kettelby C.D.M.* : *History of Europe*


— వి. వెంకటస్వామి.

BRAOU

# భాగం 4 మూడవ నెపోలియన్ – రెండవ గణతంత్ర రాజ్యం అంతరంగిక విదేశీ విధానాలు

విషయక్రమం


4.0 లక్ష్యాలు
4.1 పరిచయం
4.2 రెండవ రిపబ్లిక్ ఏర్పాటు, 1848
4.3 మూడవ నెపోలియన్, 1803—1873
4.3.1 తొలిజీవితం
4.3.2 అధ్యక్షుడిగా నెపోలియన్, జాతీయ శాసనసభలో సంఘర్షణ, దాని రద్దు
4.3.3 1852 నాటి నూతన రాజ్యాంగం
4.3.4 చక్రవర్తిగా మూడవ నెపోలియన్
4.3.5 అంతరంగిక విధానం
4.3.6 విదేశీ విధానం
4.3.6.1 వలస రాజ్యాలస్థాపన
4.3.6.2 రష్యాతో సంబంధాలు
4.3.6.3 ఇటలీతో సంబంధాలు
4.3.6.4 రుమేనియాతో సంబంధాలు
4.3.6.5 పోలెండ్‌తో సంబంధాలు
4.3.7 మూడవ నెపోలియన్ పతన ప్రారంభం
4.3.7.1 మెక్సికో దుస్సాహసం
4.3.7.2 జర్మనీలో జోక్యం
4.3.8 మూడవ నెపోలియన్ — అంచనా
4.4 సంగ్రహంగా
4.5 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు
4.6 పరీక్షా — నమూనా ప్రశ్నలు
4.7 ఉపయుక్త గ్రంథాలు


## 4.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1. 1848లో ఫ్రాంస్‌లో రెండవ గణతంత్ర రాజ్యమేర్పడానికి దారి తీసిన పరిస్థితులు
2. లూయీ నెపోలియన్ అధికారాన్ని చేపట్టి చక్రవర్తి పదవికి ఎదగడానికి దోహదం కల్పించిన (పరిస్థితులు) స్థితిగతులు
3. మూడవ నెపోలియన్, అంతరంగిక మరియు విదేశీ విధానాలు.



BRAOU

## 4.1 పరిచయం

ఈ పాఠ్యభాగంలో, 1848లో ఫ్రాన్స్ రెండవ గణతంత్ర రాజ్యమేర్పడటాన్ని, లూయి నెపోలియన్ అధికారాన్ని హస్తగతం చేసుకొని, మొదట అధ్యక్షుడుగా ఆ తర్వాత చక్రవర్తిగా పదవులను చేపట్టడాన్ని గూర్చి చర్చించడమైంది. దీంతో బాటు లూయి నెపోలియన్ ఆంతరంగిక, విదేశీ విధానాలను కూడా ఈ పాఠంలో చర్చించారు.

## 4.2 రెండవ రిపబ్లిక్ ఏర్పాటు — 1848

క్రీ.శ. 1848 ఫిబ్రవరిలో సంభవించిన విప్లవం, లూయీ ఫిలిప్‌ను రాజ్యభ్రష్టుణ్ణి చేసింది. ఫ్రాన్స్‌లో రెండో రిపబ్లిక్ ఏర్పడింది. రిపబ్లికనులు, సామ్యవాదులు కలిసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ తాత్కాలిక ప్రభుత్వానికి కాథలిక్ నాయకుడు లామార్టైన్ అధ్యక్షుడయ్యాడు. లూయీ బ్లాంక్, సామ్యవాదుల నాయకుడు. అతని ప్రభావంలో, తాత్కాలిక ప్రభుత్వం పెక్కు విప్లవాత్మక సంస్కరణలను చేసింది. సార్వత్రిక ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం, జాతీయ సైన్యంలో అన్ని వర్గాలకు ప్రవేశార్హత కలిగించడమే కాక, జాతీయ కార్ఖానాలు ఏర్పాటు చేయబడ్డాయి. కాని, ఆనాటి ఉపద్రవ పరిస్థితులలో కార్ఖానాలు అనుకున్న రీతిలో పనిచేయలేదు. ప్రభుత్వమే కార్మికులకు వేతనాలివ్వవలసి వచ్చింది. సామ్యవాదులు మొదటి మూడు మాసాలు ప్రభుత్వాన్ని నడిపారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడ్డ నూతన శాసనసభలో పెక్కు మంది మితవాదులు. జాతీయ కార్ఖానాలు విఫలమై, దుబారాకు దారి తీశాయని, కార్మికులకు వేతనాల చెల్లింపు నిలుపు చేయబడింది. దీనిని నిరసించిన సామ్యవాదులు, పారిస్ నగరంలో తిరుగుబాటు చేసారు. తాత్కాలిక నిరంకుశాధికారాలు పొందిన 'కావిగ్నాక్' అనే సేనాని ఈ తిరుగుబాటును అణచివేసాడు. దీంతో సామ్యవాద శక్తులు సన్నగిల్లి, సమసిపోయాయి. లూయి బ్లాంక్ ఇంగ్లాండ్‌కు పారిపోగా, మరొక సామ్యవాద నాయకుడు 'ప్రౌధన్' ఖైదు చేయబడ్డాడు. సామ్యవాదులు బెడద తొలగిపోయింది. ప్రశాంత పరిస్థితులలో సామ్యవాదులు ప్రభావంతో, నూతన రిపబ్లిక్ రాజ్యాంగం రూపొందింపబడింది.

ఈ నూతన రాజ్యాంగం మేరకు, 710 మంది సభ్యులు గల ఏక శాసనసభ, సార్వత్రిక ఓటింగ్ ద్వారా ఎన్నుకోబడుతుంది. దేశాధ్యక్షుడు వయోజనులైన పురుషులందరిచే నాలుగు సంవత్సరాల కొకసారి ఎన్నుకోబడతాడు. ఇతడు రెండోసారి ఎన్నికకు అనర్హుడు. అధ్యక్షుడు కార్యనిర్వహణాధికారి. మంత్రి మండలిని ఇతడే ఎంపిక చేస్తాడు. కాని, శాసనసభ నిర్ణయాలను రద్దుచేసే అధికారం ఇతనికి లేదు.

## 4.3 మూడవ నెపోలియన్: క్రీ.శ. 1808 నుండి 1873 వరకు

నూతన రాజ్యాంగం ప్రకారం రెండో రిపబ్లిక్ మొదటి అధ్యక్షుడిగా 'లూయీ' నెపోలియన్ ఎన్నికైనాడు. ఇతడు మొదటి నెపోలియన్ సోదరుని కుమారుడు. అందుకే అత్యధిక మెజారిటీతో ఎన్నికైనాడు. అప్పటి నుండి ఇతడు దాదాపు రెండు దశాబ్దాల కాలం, ఫ్రాన్స్, ఐరోపా రాజకీయ చరిత్రలో ప్రముఖ పాత్ర వహించాడు.

### 4.3.1 తొలిజీవితం

ఇతడు మొదటి నెపోలియన్ యొక్క రక్తబంధువని ఇంతకు ముందే తెలిసికున్నాం. ఈతని తండ్రి హాలెండ్

రాజుగా వుండేవాడు. ఇతడు పారిస్ నగరంలో క్రీ.శ. 1808లో జన్మించాడు. వాటర్‌లూ యుద్ధానంతరం పదేండ్ల ప్రాయంలో, తన తల్లితో సహా స్విట్జర్లాండులో తలదాచుకున్నాడు. 1830 విప్లవ కాలంలో ఫ్రాన్స్‌కు తిరిగి రావాలని వ్యర్థ ప్రయత్నం చేసాడు. ఇటలీలోని రహస్య సంఘం 'కార్బోనరీ'లో చేరి, క్రీ.శ. 1831లో జరిగిన పోప్‌పై దాడిలో పాల్గొని, పట్టుబడి, జైలుపాలయ్యాడు. తన తల్లిజోక్యం వలన జైలు నుండి విడుదలైనాడు. 'నెపోలియన్ భావాలు', 'దారిద్ర్య నిర్మూలన' అనే రెండు గ్రంథాలను రచించాడు. మొదటి గ్రంథంలో మొదటి నెపోలియన్ కాలాన్ని సుందరంగా చిత్రించాడు. రెండో దానిలో తన రాజకీయ సిద్ధాంతాలను వెల్లడించాడు. ఆకర్షణరహితుడైన లూయీ ఫిలిప్ పాలనలో, ప్రజలలో నెపోలియన్‌ను ఒక యుగ పురుషుడుగా నిలబెట్టాడు. ఈ ప్రజాభిప్రాయాన్ని ఆసరాగా తీసుకొని, లూయీ నెపోలియన్ రెండుసార్లు రాజ్యాధికారాన్ని పొందటానికి ప్రయత్నించి, విఫలుడైనాడు. ఫ్రెంచి ప్రభుత్వంచే జైలు పాలు చేయబడి, చాకచాక్యంతో, మారువేషంలో జైలు నుండి తప్పించుకొని పారిపోయి, ఇంగ్లాండ్ చేరాడు.

ఈయనకు 1848 ఫిబ్రవరిలో సంభవించిన విప్లవానంతరం పరిస్థితులు అనుకూలించి అత్యధిక మెజారిటీతో రెండో రిపబ్లిక్ అధ్యక్షుడైనట్లు ఇంతకు ముందే మనం తెలిసికున్నాం. ఇతనిని ఫ్రెంచి ప్రజలు మొదటి నెపోలియన్ వారసునిగా మన్నించారు.

### 4.3.2 అధ్యక్షులుగా లూయీ నెపోలియన్ — జాతీయశాసనసభతో సంఘర్షణ, దాని రద్దు

లూయీ నెపోలియన్ క్రీ.శ. 1848 నుండి 1852 వరకు అధ్యక్షుడుగా కొనసాగాడు. ఈ కాలంలో తన వ్యక్తిగత పలుకుబడిని, అధికారాన్ని పెంపొందించుకోవడానికి ప్రయత్నించాడు. అదివాదుల మితవాదుల మధ్య, సనాతన— ఉదారవాదుల మధ్య, తటస్థ వైఖరి నవలంబించాడు. కార్మికులను పొగిడి, వారికెన్నో సౌకర్యాలు కలిగించి, వారి నాకట్టుకున్నాడు. పోప్ సహాయానికై ఫ్రెంచి సైన్యాన్ని రోమ్ నగరం పంపి, కాథలిక్కుల మద్దతు పొందగలిగాడు. మతాచార్యులు ఇంతకు ముందు పోగొట్టుకున్న కొన్ని ప్రత్యేక హక్కులను వారికి తిరిగి కలుగజేసాడు. అయితే ఈ చర్యలు, ఉదారవాదులకు అనంగీకారమైనాయి. ఇందు మూలంగా అధ్యక్షుడు వారి అభిమానాన్ని పొందలేక పోయాడు.

క్రీ.శ. 1848లో ఎన్నికైన శాసనసభ, మితవాదుల ఆధిక్యతలో కార్మికుల ఓటింగ్ హక్కును పరిమితం చేయుటానికై, శాసనం చేసింది. ఈ శాసనం ద్వారా, ఒకే చోట మూడు సంవత్సరాలు నివాసం లేని, పన్నులు చెల్లించని వారికి ఓటు హక్కు రద్దు చేయబడింది. దీంతో 30 లక్షల మంది కార్మికులు తమ ఓటు హక్కును కోల్పోయారు. అనేక నగరాలలో ఈ శాసనాన్ని నిరసిస్తూ, ప్రదర్శనలు జరిగాయి. ప్రజల ప్రతినిధిగా లూయీ నెపోలియన్ ఈ శాసనాన్ని వ్యతిరేకించాడు. దానివల్ల ఒక ఏడాది పాటు అనిశ్చిత రాజకీయ పరిస్థితి ఏర్పడింది. ఈ శాసనాన్ని ఉపసంహరించుకోవలసిందని, లూయీ నెపోలియన్ హెచ్చరించాడు. శాసనసభ లెక్కచేయక తిరస్కరించడంతో, క్రీ.శ. 1851లో లూయీ నెపోలియన్ శాసనసభను రద్దు చేసి, తాత్కాలిక నియంతృత్వాన్ని ప్రకటించాడు. సార్వత్రిక ఓటింగ్ హక్కును పునరుద్ధరించాడు. సైనికదళాల సహాయంతో, రహస్య బలగంతో వ్యతిరేకులను ఏరిపార వేయడం జరిగింది. జనవాక్య సేకరణ ద్వారా, ఈ చర్యలన్నింటికి ప్రజామద్దతును పొందాడు. అట్టి పరిస్థితులలో ఫ్రెంచి ప్రజలు నూతన రాజ్యాంగాన్ని రూపొందించే అధికారాన్ని లూయీ నెపోలియన్‌కు ఇచ్చారు.

### 4.3.3 1852 నాటి నూతన రాజ్యాంగం

క్రీ.శ. 1852 జనవరిలో నూతన రాజ్యాంగం ప్రకటించబడింది. అధ్యక్షుని పదవీకాలం 10 సంవత్సరాలకు పొడిగింపబడింది. శాసనసభ ప్రజలందరిచేత ఎన్నుకోబడుతుంది. అధ్యక్షుడే రెండు సభలను, శాసనాలను రూపొందించడానికి ప్రతిపాదించడానికి, పర్యవేక్షించడానికి నియమిస్తాడు. ఈ విధంగా శాసనసభ, అధ్యక్షుని అదుపులోనికి వచ్చింది. మంత్రులు అధ్యక్షునికే బాధ్యులు. నాణేలపైన తన ప్రతిమను ముద్రింపజేసాడు.

సైన్యానికి తగిన స్థానాన్ని కల్పించాడు. జాతీయ భవనాలు సైన్యానికి అప్పజెప్పబడ్డాయి. నూతన అధ్యక్షుడుగా దేశమంతా పర్యటించి, తీయని కబుర్లు చెప్పి, అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుని వారిచేత ఎన్నుకోబడి డిసెంబర్ 2వ తేదీ, క్రీ.శ. 1852లో మూడవ నెపోలియన్ బిరుదుతో, ఫ్రాన్స్ చక్రవర్తి అయ్యాడు. కొద్ది మార్పులతో 1852 రాజ్యాంగం కొనసాగించబడింది.

## 4.3.4 చక్రవర్తిగా మూడవ నెపోలియన్

ఈయన క్రీ.శ. 1854 నుండి 1870 వరకు, ఫ్రాన్స్ చక్రవర్తిగా పరిపాలించాడు. తన రెండో నెపోలియన్ సామ్రాజ్యాన్ని, ఫ్రెంచి విప్లవపు అంతిమ విజయంగా వర్ణించి, అటు ఫ్రాన్స్‌ను, ఇటు ఐరోపాను గూడా ప్రభావితం చేసాడు.

## 4.3.5 అంతరంగిక విధానం

తెలివితో, ఆలోచనతో, ఫ్రాన్స్‌లోని వివిధ వర్గాల, ప్రజల మద్దతును, సానుభూతిని పొందగలిగాడు. చాకచక్యంతో వివిధ భావాలు, విరుద్ధ రాజకీయాల మధ్య సామరస్యాన్ని సాధించి, మెలకువతో పాలన సాగించాడు. అరాచకాన్ని అరికట్టి, సాంఘిక భద్రతను చేకూర్చాడు. ఒక వైపున పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టి, శాసనసభను అదుపులో పెట్టి, తన వ్యతిరేకులను నిర్బంధించి, సారద్రోలి, నిరంకుశాధికారాన్ని నెరపుతూనే రెండో వైపున నామమాత్రపు ఓటింగ్ హక్కును ప్రజలకు కలిగిస్తూ, తీవ్రవాదులకు, సనాతన వాదులకు తృప్తికలిగే విధంగా వ్యవహరించాడు.

తన రాజ్యం ప్రజాభీష్టంపైన కొనసాగుతుందనే భ్రమ ప్రజలకు కలిగించే వాడు. ఈతని రాజదర్పం, ప్రాసాదపు వైభవం, సనాతనులను ఆకట్టుకున్నాయి. వారు ఈ చర్యలను హర్షించారు గూడా.

కార్మికుల చక్రవర్తిగా పిలవబడడం, మూడవ నెపోలియన్ కెంతో ఇష్టం. పారిశ్రామిక కార్మికుల కొరకు ఎన్నో సదుపాయాలు కల్పించాడు. వారి సంస్థలకు ఉదారంగా ధన సహాయం చేసాడు. తక్కువ ధరలకు కార్మికులకు తినుబండారాలు లభింపజేసాడు. కార్మికులకు సెలవు దినాలు ప్రకటించి, వారి సమ్మె హక్కును గుర్తించాడు. ప్రమాదాల నుండి, ఆకస్మిక మరణాల నుండి భద్రతకై, భీమా పథకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఉమ్మడి కార్మిక సంఘాలు ఏర్పర్చబడి, అవే సామూహిక కొనుగోలు, అమ్మకాలు నిర్వర్తించేటట్లు చేసాడు. రైతుల క్షేమానికై రవాణా సౌకర్యాలు, మార్కెట్లను అభివృద్ధి చేసి, వ్యవసాయోత్పత్తులను ప్రోత్సహించాడు. ద్రాక్ష పంటసాగు ప్రోత్సహించబడింది. వ్యవసాయ సంస్థలను పెంచాడు. మేలుజాతి గుర్రాలను పెంచడం ప్రోత్సహించబడింది. చిత్తడి నేలలను పూడ్పించి, వ్యవసాయ యోగ్య భూపరిమితిని పెంచాడు. ప్రైవేట్ ఆస్తి హక్కును గుర్తించి కాథలిక్ మతాన్ని సమర్థించి, రైతుల ఆదరాభిమానాలను పొందజూచాడు.

మూడవ నెపోలియన్ ఉదార ఆర్థిక విధానాన్ని అనుసరించి, వ్యాపారస్తుల మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను కాపాడాడు. ప్రైవేట్ వ్యాపారాన్ని ప్రోత్సహించి, దేశంలో పారిశ్రామికీకరణ గావించాడు. రవాణా సౌకర్యాలు మెరుగుపరచబడ్డాయి. దేశపు నాలుగు భాగాలను కలుపుతూ, రైల్వేలైన్లు వేయబడ్డాయి. పారిశ్రామిక సంస్థలు స్థాపించబడ్డాయి. యంత్రాలను ప్రవేశపెట్టి, ఉత్పత్తిని అధికం చేశాడు. బ్యాంకులను స్థాపించి, వర్తక, వాణిజ్యాలను పెంపొందించాడు. ఎగుమతి, దిగుమతి సుంకాలు తగ్గించబడ్డాయి. పారిశ్రామికాభివృద్ధి గావించి, నిరుద్యోగ నివారణకై పెక్కు చర్యలు తీసికొన్నాడు.

పారిస్ నగరాన్ని పునర్నిర్మించి, సుందర కట్టడాలతో దానిని మహానగరంగా తీర్చిదిద్దాడు. క్రీ.శ. 1855లో పారిస్‌లో ఒక గొప్ప అంతర్జాతీయ ప్రదర్శనను ఏర్పరచి, ప్రజల మెప్పును పొందాడు. కాథలిక్ మతాన్ని సమర్థించి, వారి మద్దతును పొందాడు. మతాచార్యుల ప్రభావాన్ని విశ్వవిద్యాలయాలపైన, పాఠశాలపైన పెంచి, వారినాకట్టుకున్నాడు. మూడవ నెపోలియన్ సతీమణి, కాథలిక్ చర్చికి ఎన్నో దాన ధర్మాలు గావించింది. సై

BRAOU

చర్యలన్నీ, ఫ్రాన్స్‌లోని వివిధ భావాల, వర్గాల మధ్య, సాంఘిక, రాజకీయ సమైక్యతలు సాధించాయి. ఇవన్నీ మూడవ నెపోలియన్ రాజకీయ విజ్ఞతకు, యధార్థ దృక్పథానికి నిదర్శనలు.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. రెండవ గణతంత్ర రాజ్యకాలపు తొలిదశ నాటి సామ్యవాద నాయకులెవరు?
2. నెపోలియన్ అంతరంగిక విధానము, తొలిదశలో విజయవంతమగుటకు గల రెండు కారణాలను పేర్కొనుము?

### 4.3.6 విదేశీ విధానం

మూడవ నెపోలియన్ స్వతహోగా శాంతి ప్రియుడు. యుద్ధమన్నా, రక్తపాతమన్నా, అతనికి ఏవగింపు. అయితే పరిస్థితుల ప్రభావం వల్ల, తన అధికార పటిష్టతకో, పేరు, ప్రతిష్టల పెంపుకో, పెక్కు ఐరోపా యుద్ధాలలో పాల్గొన్నాడు. దేశం అంతరంగిక సంక్షోభానికి గురైనప్పుడు దాని నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి, ఏదో ఒక విదేశ దండయాత్రకు గాని, సాహసానికిగాని పూనుకొనేవాడు.

### 4.3.6.1 వలస రాజ్యాలస్థాపన

మూడవ నెపోలియన్ ఖండాంతర వలస రాజ్యస్థాపనకై ప్రయత్నించాడు. పశ్చిమ ఇండియా దీవులలో, లాటిన్ అమెరికాలో, సెనగాల్‌లో, ఇండియాలో నున్న ఫ్రెంచి వ్యాపార కేంద్రాల పరిపాలనను క్రమబద్ధం చేసాడు. అల్జీరీయా ఫ్రెంచి ఆక్రమణ క్రిందకొచ్చింది. తరువాత కాలంలో, అల్జీరియా సుసంపన్నమైంది. చైనాపై కెళ్ళిన ఇంగ్లాండ్‌కు సహాయపడి, చాల్కావైనా రేవులను ఐరోపా వర్తకానికి తెరిపించాడు. పసిఫిక్‌లోని ద్వీపాలను వశపరచుకోవడానికి, నావికాబలాన్ని పంపాడు. ఇండో–చైనాలో ఫ్రెంచి ఆధిక్యతకు పునాదులు వేసాడు. కంబోడియాను, ఫ్రెంచి రక్షిత ప్రాంతంగా చేసాడు. మెక్సికో విషయంలో జోక్యం చేసికొన్నాడు. పైవిధంగా, మూడో నెపోలియన్ ఫ్రెంచి వలస రాజ్యాన్ని తిరిగి స్థాపించాడు.

### 4.3.6.2 రష్యాతో సంబంధాలు

మూడో నెపోలియన్, రష్యా చక్రవర్తి మొదటి నికోలస్ మధ్య, సత్సంబంధాలు లేవు. నికోలస్ చక్రవర్తి మూడవ నెపోలియన్‌ను, క్షుద్రునిగా భావించాడు. అందుకే అతనికి, ఇతడు చక్రవర్తి బిరుదం వహించేది ఇష్టం లేదు. ఫ్రెంచి ఉదారవాదులు, రష్యాను నిరంకుశ రాజ్యంగా ఈసడించారు. రష్యా మత అసహనం, వాణిజ్యాల ప్రతిబంధకాలంటే, ఫ్రెంచి వారికి ఏవగింపు. ఈ రెండు రాజ్యాల మధ్య సుహృద్భావం సున్యం.

ఇలాంటి పరిస్థితులలో, పాలస్తీనాలోని కాథలిక్‌లు, గ్రీక్ సనాతనుల మధ్య కొన్ని వివాదాలు రేగాయి. రష్యా చక్రవర్తి, టర్కీ సామ్రాజ్యంలోని గ్రీక్ సనాతనుల మతాన్ని రక్షించే తన హక్కును గుర్తించమని కోరాడు. ఇందుకు మూడవ నెపోలియన్ రష్యా దురహంకారాన్ని ప్రతిఘటించమని సుల్తాన్‌ను కోరుతూ, అవసరమయితే తాను సహాయ పడగలనన్నాడు. ఈ తన చర్యకు, ఫ్రెంచి ఉదారవాదులే ఐరోపాలోని ఉదారవాదుల్కింతా మద్దతు ఇస్తారని భావించాడు.

కాని, రష్యా, టర్కీపై యుద్ధాన్ని ప్రకటించింది. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు, టర్కీకి మద్దతునిచ్చాయి. ఈ యుద్ధాన్నే 'క్రిమియా' యుద్ధమంటారు. సార్డీనియా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ పక్షం వహించింది. అయితే, ఆస్ట్రియా మాత్రం తాటస్థ్యం వహించింది. ఈ యుద్ధంలో రష్యా ఓడి, పారిస్ సంధికి (1856) అంగీకరించవలసి వచ్చింది. మూడవ నెపోలియన్ ఈ పారిస్ సమావేశానికి అధ్యక్షత వహించాడు. ఇది నెపోలియన్ అహంభావాన్ని సంతృప్తిపరచగా, ఫ్రెంచి ప్రజలు అతని విధానాన్ని హర్షించారు.



BRAOU

### 4.3.6.3 ఇటలీతో సంబంధాలు

మూడవ నెపోలియన్‌ను ఉదార జాతీయవాదిగా భ్రమసిన పెక్కు పీడిత జాతులు, ఆయన సహాయాన్ని కోరడం జరిగింది. సార్డినియా ప్రధాన మంత్రి 'కౌంట్ కపూర్' ఇటలీ ప్రాంతాలను, ఆస్ట్రియా నుండి విముక్తి గావించమని, సహాయమర్థించారు. మూడవ నెపోలియన్ ఫ్రెంచి ఉదారవాదులను మెప్పించనెంచి, సార్డీనియా నుండి భూభాగాన్ని పొందగోరి, సార్డీనియా కోరికను మన్నించదలచాడు. కాని, ఫ్రెంచి కాథలిక్కుల విమర్శకు వెరచి ఒకవేళ ఇటలీ మధ్యధరా ప్రాంతంలో ఫ్రాన్స్‌తో పోటీ పడుతుందని భావించి, తన నిర్ణయాన్ని జాప్యం చేసాడు. అయితే, ఇంతలో సంభవించిన రెండు సంఘటనలు— ఒకటి ఒక ఇటలీ జాతీయవాది 1858లో తనపై చేసిన హత్యా ప్రయత్నం, రెండోది, అనుకోకుండా కపూర్‌తో 'ప్లాంబియర్స్'వద్ద సంధి చేసికోవడం, అతనిని ఆస్ట్రియా నెదరించి సార్డీనియాకు సహాయపడే నిర్ణయాన్ని గైకొనజేసాయి. మూడవ నెపోలియన్‌కు 'సవాయ్' ప్రతిఫలంగా, అతని సహాయానికి వాగ్దానం చేయబడింది. ఫ్రాన్స్ సహాయంతో సార్డీనియా ఆస్ట్రియాను 'లంబార్డీ' నుండి పారద్రోల గలిగింది. అయితే, ఉన్నట్టుండి, మూడో నెపోలియన్, సార్డీనియాతో మాటమాత్రమైనా సంప్రదించకుండా, ఆస్ట్రియాతో సంధి చేసికొన్నాడు. ఇతని ఈ చర్య, ఫ్రెంచి ఉదారవాదుల, ఇటలీ దేశ భక్తుల ఈసడింపుకు గురయింది.

ఏది ఏమైనా క్రీ.శ. 1860 నాటికి 'సవాయ్', 'నైస్'లు, ఫ్రాన్స్‌కివ్వబడి, ఫ్రాన్స్ లంబార్డి, పార్మా, మొదీనా, టస్కనీలను, సార్డినియా పీడ్‌మౌంట్ రాజ్యంలో సంలీనానికి అంగీకరించింది.

### 4.3.6.4 రుమేనియాతో సంబంధాలు

ఆటోమన్ రాజ్యంలోని మాల్డావియా, వలాషియా రాష్ట్రాలలో నివసిస్తున్న రుమేనియా ప్రజల, జాతీయతా భావాన్ని, తిరుగుబాటును మూడవ నెపోలియన్ సమర్థించాడు. ఈ రెండు ప్రాంతాలు తమ పార్లమెంటులను, రాకుమారులను ఎన్నుకునే అధికారాన్ని, అగ్రరాజ్యాల చేత అంగీకరింపజేసాడు. ఈ రెండు రాష్ట్రాలు, రుమేనియా రాజ్యంగా రూపొందడాన్ని బలపర్చి రుమేనియా ఏకీకరణకు సాయపడ్డాడు.

### 4.3.6.5 పోలెండ్‌తో సంబంధాలు

పోలిష్ ప్రజలు రష్యాపై తిరుగుబాటు చేసి, మూడవ నెపోలియన్ సహాయాన్ని అర్థించారు. ఫ్రెంచి ఉదారవాదులు, కాథలిక్కులు, తమ చక్రవర్తిని, పోలిష్ ప్రజలకు సహాయ సహకారాలు అందించమని కోరారు. కాని, ఆస్ట్రియా, ప్రష్యాలు, రష్యాకు సహాయంగా నిలిస్తే, ఫ్రెంచి వారి పరిస్థితి ఆత్మహత్యా సదృశంగా వుంటుందని భావించి, వెరచిన మూడవ నెపోలియన్ మిన్నకుండినాడు. దీంతో, రష్యా, పోలిష్ తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణచివేసింది. ఫ్రెంచి కాథలిక్కులు, ఉదారవాదులు మూడవ నెపోలియన్‌ను దుయ్యబట్టి, నిరసించారు.

### 4.3.7 మూడవ నెపోలియన్ పతన ప్రారంభం

క్రీ.శ. 1867 నుండి మూడవ నెపోలియన్ రాజకీయ ప్రాబల్యం దిగజారిపోయింది. అతని విధానాలతో విసుగెత్తిన ప్రజలు, చక్రవర్తి ఆంతరంగిక విషయాలపై విసుర్లు విసిరారు. పరిస్థితిని పసికట్టిన మూడవ నెపోలియన్, నానాటికి దిగజారిపోతున్నా పరిస్థితి నుండి తనను తాను కాపాడుకునేందుకు, ఎన్నో ప్రయత్నాలు చేసాడు. కాని, అవన్నీ విఫలమయినాయి. ఇలాంటి పరిస్థితులలో, ప్రజల దృష్టిని మరల్చడానికి, అధికారాన్ని నిలుపుకోవడానికి, మెక్సికో రాజ్యంలో దుస్సాహసానికి తలపెట్టాడు.

### 4.3.7.1 మెక్సికో దుస్సాహసం

క్రీ.శ. 1823లో మెక్సికో స్వతంత్ర రాజ్యమైనా, అది స్థిరమైన ప్రభుత్వానికి నోచుకోలేదు. ఈ రాజ్యంలో పేదలైన స్థానిక రైతుల మధ్య, భూస్వాములైన స్పానిష్, అమెరికన్‌ల మధ్య విభేధాలేర్పడి, అంతర్యుద్ధానికి

దారితీసాయి. పోరాడుతున్న పేద రైతుల నాయకుడు, తీవ్రవాది అయిన 'బెనిటో జౌరెజ్' అధ్యక్షుడై, ఎన్నో విప్లవాత్మక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. విదేశీ ఋణాల చెల్లింపులను మాఫీ చేసాడు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు అంతర్యుద్ధంలో మునిగి వుండడం గమనించి, 30 వేల సైన్యముతో మెక్సికోను ఆక్రమించాడు. ఆస్ట్రియా చక్రవర్తి సోదరుడైన 'మాక్సి మిలియన్'ను మెక్సికోకు రాజుగా చేసాడు. అతనికి అండగా కొంత సైన్యాన్ని గూడా అక్కడ వుంచాడు. తన పరిపాలన అంతటిలో, దీనిని తెలివైన వ్యూహంగా తలపోసాడు.

అయితే మెక్సికో ప్రజలు విదేశీ పాలనను నిరసించారు. ఇంతలో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో, అంతర్యుద్ధం ముగిసింది. మన్రో సిద్ధాంతాన్ననుసరించి, ఫ్రాన్స్‌ను మెక్సికో నుండి వైదొలగమని, అమెరికా సంయుక్త రాష్ట్రాలు కోరింది. పరిస్థితిని గమనించిన మూడవ నెపోలియన్, ఫ్రెంచి సైన్యాన్ని మెక్సికో నుండి ఉపసంహరిస్తూ, పదవి నుండి వైదొలగమని మాక్సిమిలిన్‌ను కోరాడు. దానికి అంగీకరించని మాక్సిమిలియన్, పోరటానికి దిగాడు. కానీ క్రీ.శ. 1857 నాటికి పరిస్థితి విషమించి, అతడు లొంగిపోయాడు. తర్వాత అతడు కాల్చి చంపబడ్డాడు. మెక్సికో స్వతంత్రమైంది. ఈ దుస్సాహస వైఫల్యంతో, మూడవ నెపోలియన్ పరిస్థితి మరీ అధ్వాన్నమైంది.

### 4.3.7.2 జర్మనీలో జోక్యం

జర్మనీలో 'బిస్మార్క్' ఆధ్వర్యంలో ప్రష్యా ప్రముఖ రాజ్యమైంది. ప్రష్యా ఆస్ట్రియాను ఓడించి, ఉత్తర జర్మన్ సమాఖ్యను ఏర్పరచింది. మూడవ నెపోలియన్ ప్రష్యా, ఆస్ట్రియాల మధ్య యుద్ధంలో తాటస్థ్యం వహించినా, అతనికి ఒరిగిందేమీ లేదు. తన దేశంలో పరిస్థితి నానాటికి చేయి జారిపోసాగింది. అన్ని వర్గాల వారు అసంతృప్తులై, చక్రవర్తిని విమర్శించసాగారు. ఈ పరిస్థితులలో, ఫ్రెంచి ప్రజలలో ఐక్యత సాధించాలంటే ప్రష్యాతో యుద్ధం తప్ప గత్యంతరం లేదని, మూడో నెపోలియన్ తలపోసాడు. దీనికి తగ్గట్టు, ఫ్రెంచి ఉదారవాదులు ప్రష్యాను సనాతన రాజ్యంగా గర్హిస్తే, ఫ్రెంచి కాథలిక్కులు ప్రష్యాను ప్రొటస్టంట్ రాజ్యంగా అసహ్యించుకున్నారు. అంతేగాకుండా, ప్రష్యా జర్మనీ రాజ్యాలన్నింటిని ఏకం చేసి బలపడటం, తమకు ప్రమాదకరమని భావించినా ఫ్రెంచి ప్రజలంతా ప్రష్యాపై యుద్ధాన్ని అభిలషించారు. కాని, ప్రష్యా సైనిక బలమెరిగిన మూడవ నెపోలియన్‌కు ధైర్యం చాలలేదు. అతను శాంతిప్రియుడని ఇంతకుముందే చెప్పబడింది. అయితే, ఫ్రెంచి ప్రజలందరినీ ఏకం చేసే మార్గమిదొక్కటేనని గ్రహించాడు.

బిస్మార్క్, జర్మనీ ఏకీకరణకు ఏనాడైనా ఫ్రెంచి అవరోధం తప్పదని భావించి, ఫ్రాన్స్‌తో యుద్ధాన్ని కాంక్షించాడు. ఇలాంటి పరిస్థితులలో స్పెయిన్‌లోని సంఘటనలు ఫ్రాన్స్, ప్రష్యాల మధ్య యుద్ధానికి తోడ్పడ్డాయి. స్పెయిన్ ప్రజలు తమ రాణి రెండో 'ఇసబెల్లా'పై తిరుగుబాటు చేసి, హోహెంజోల్లెరన్ వంశస్థుడైన 'లియోపాల్డ్'ను తమ రాజుగా ఎన్నుకున్నారు. ఫ్రాన్స్ దీనికి అభ్యంతరం తెలిపింది. లియోపాల్డ్ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నాడు. అయినా, మూడవ నెపోలియన్, భవిష్యత్తులో కూడా, ప్రష్యా రాజు, తన వంశస్థుని స్పెయిన్ దేశపు రాజుగా చేయనని వాగ్దానం రాబట్టవలసిందిగా, తన రాయబారిని ఆదేశించాడు.

ప్రష్యా రాజు, ఫ్రెంచి రాయబారి మధ్య 'ఎమ్స్' అనే చోట జరిగిన సమావేశ విషయాలను, బిస్మార్క్ మసిపూసి మారేడు కాయచేసి, అటు ఫ్రెంచి, ఇటు ప్రష్యా ప్రజలకు ఆగ్రహావేశాలు కలిగేటట్టు చేశాడు.

క్రోధోద్రిక్తులైన ఫ్రెంచి ప్రజలు, తమ చక్రవర్తి, ప్రష్యా రాజుపై యుద్ధం ప్రకటింపజేసారు. అయితే, ఫ్రాన్స్‌కున్నది కేవలం ఆవేశం మాత్రమే. యుద్ధంలో విజయం పొందటానికి ఆవేశం మాత్రమే చాలదు. ఫ్రాన్స్‌లో యుద్ధానికి తగినంత సాయుధ బలం సమకూర్చబడలేదు. కాని, ప్రష్యా మాత్రం యుద్ధానికి

BRAOU

సర్వనాశనమైంది. ప్రష్యా, ఫ్రాన్స్‌ను చాలా చోట్ల సునాయాసంగా ఓడించింది. క్రీ.శ 1870 ఆగస్ట్ నాటికి, ఫ్రాన్స్‌కి పరిస్థితి విషమించి, మూడవ నెపోలియనే యుద్ధ రంగానికి వెళ్ళవలసి వచ్చింది. తాత్కాలికంగా ఫ్రెంచి సైన్యాల ఉపసంహరణ, నెపోలియన్ సామ్రాజ్య పతనానికి దారి తీయగలదని రాణి హెచ్చరించింది. యుద్ధం కొనసాగించక తప్పలేదు.

మూడవ నెపోలియన్ 'సెడాన్' వద్ద 1870 సెప్టెంబర్ 1,2 తేదీలలో జరిగిన యుద్ధంలో, ఘోరంగా ఓడింపబడి, 80వేల సైన్యంతో లొంగిపోయాడు. ఈ ఘోర పరాజయంతో, ఫ్రాన్స్‌లో మూడవ నెపోలియన్ ఏర్పరచిన రెండో సామ్రాజ్యం కూలిపోయింది. 'లియాన్ గాంబెట్టా' నాయకత్వంలో రిపబ్లికన్‌లు, రాజరికాన్ని రద్దు చేసి, మూడవ రిపబ్లిక్‌ను ఏర్పరచారు. రాణి తన కుమారునితో ఇంగ్లాండ్‌కు పారిపోయింది.

### 4.3.8 మూడవ నెపోలియన్ అంచనా

ఫ్రాన్స్ ఘోర పరాజయానికి, మూడవ నెపోలియన్ నిందింపబడ్డాడు. దానిలో కొంత సత్యం లేకపోలేదు. ఫ్రాన్స్‌లో అన్ని వర్గాలవారిని ఆకట్టుకొని, అధికారంలో కొనసాగాలనే అతని ప్రయత్నాలన్నీ తాత్కాలిక విజయంగానే పరిణమించాయి. ఇతనికి సమర్ధత కన్నా, ఆశ ఎక్కువ. అందుకే తన విధానాలన్నింటిని తన ఔన్నత్యానికే వినియోగించాడు. కాని, ఫ్రాన్స్ ఇతని కాలంలో అభివృద్ధి సాధించిన మాట వాస్తవం.

ఈతని విదేశాంగ విధానం గూడ ఒక పద్ధతిలో నడవలేదు. ఇతడు ఆశయాల పుట్టగా, కుట్రదారుడుగా కూడా ప్రవర్తించాడు. ప్రపంచ శాంతిని కాంక్షించి, ప్రముఖ సమస్యలు, వివాదాలు, ఐరోపా అగ్రరాజ్యాల మహాసభ ద్వారా పరిష్కరింపబడాలని కలలుగన్నాడు.

ఏ నిశ్చితాభిప్రాయాలు లేని ఈతని విధానం, క్రమంగా అన్ని వర్గాలకు దూరమై, ప్రజాసరసతని, మద్దతును కోల్పోయి విఫలమైంది. సరైన లక్ష్యంగాని, స్థిరత్వం గాని లేని ఈతని వైదేశిక విధానం కూడా, ఇతని సామ్రాజ్యాన్ని కూలదోసింది. జర్మన్ నిర్బంధం నుండి విడుదల చేయబడ్డ మూడవ నెపోలియన్, క్రీ.శ. 1873లో మరణించాడు. విక్టర్ హ్యూగో అనే ప్రసిద్ధ రచయిత, మూడవ నెపోలియన్‌ను 'క్షుద్ర' నెపోలియన్‌గా వర్ణించాడు.

---

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

---

1. మూడవ నెపోలియన్ విదేశీ విధాన సందలి ముఖ్య లక్ష్యాలెవ్వి?
2. 1866 తర్వాత మూడవ నెపోలియన్ రాజకీయ ప్రాభవం ఎందుకు క్షీణించింది.

---

## 4.4 సంగ్రహంగా*

---

1. ఫ్రాన్స్‌లో రెండవ గణరాజ్యం (Republic) 1848లో ఏర్పడింది.
2. మూడవ నెపోలియన్ 1848లో ఫ్రాన్స్‌కు అధ్యక్షుడయినాడు. అతను 1852లో ఆదేశానికి చక్రవర్తి అయి, 1879 వరకు పరిపాలించినాడు.
3. ఫ్రాన్స్‌లోని అన్ని వర్గాల ప్రజలు మెప్పును పొందడమే, నెపోలియన్ ఆంతరంగిక విధానాల లక్షణం.
4. తన అధికారాన్ని నిలదొక్కుకోవడానికి, తన రాజ్యానికి ప్రతిభ సంపాదించడానికి, మూడవ నెపోలియన్, సాహసవంతమైన విదేశీ విధానాన్ని పాటించాడు.

నెపోలియన్ శాంతికాముడైనప్పటికి అతడు చురుకైన విదేశీవిధానాన్ని ఈ క్రింది లక్ష్యాలను సాధించాలనే దృష్టితో, పాటించాడు.

a) ఫ్రాన్స్‌లో తన స్థానాన్ని బలపరుచుకోవడం.

b) ఫ్రాన్స్ దేశానికి ప్రాభవాన్ని కల్పించడం.

c) ఫ్రెంచి ప్రజల దృష్టిని, అంతర్గత కష్టాలనుండి మరల్చడం.

2. నెపోలియన్ అంతరంగిక విధానం ఆశించిన సత్ఫలితాలని ఇవ్వలేదు. అందుచేత ప్రజలు నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. ఇదికాక 1866లో మెక్సికో దుస్సాహస దుర్ఘటన అతని ప్రతిష్టను కృంగదీసింది.

## 4.5 మీ అవగాహన పరిక్షించుకొండి — జవాబులు

1. లూయీ బ్లెంక్ — ప్రౌధాన్

2. మూడవ నెపోలియన్ అంతరంగిక విధానాలు మొదట్లో విజయవంతమైనావి. ఎందుకనగా:

i) అతడు దేశమందలి ప్రజలల్లో అన్ని వర్గాలవారిని సంతోష పెట్టడానికై ప్రయత్నించినట్లు నటించాడు.

ii) దేశంలో శాంతి భద్రతలను పునరుద్ధరించగలిగాడు.

## 4.6 పరిక్ష — నమూనా ప్రశ్నలు

I ఈ క్రింది ప్రశ్నలకు *30* పంక్తులలో జవాబులు రాయండి.

1. మూడవ నెపోలియన్ అంతరంగిక విధానాలను విమర్శనాత్మకంగా వివరించుము

2. మూడవ నెపోలియన్ విదేశీ విధానాలను విమర్శనాత్మకంగా విశ్లేషించుము.

3. మూడవ నెపోలియన్ విజయాలను వైఫల్యాలను అంచనా వేయుము.

II ఈ క్రింది ప్రశ్నలకు *15*-పంక్తులలో జవాబులు రాయండి.

1. 1848లో ఫ్రాన్స్ దేశమున జరిగిన సామ్యవాద పరిపాలనా ప్రయోగాలను గూర్తి వివరించుము.

2. 1852 రాజ్యాంగ మందలి ముఖ్యాంశాలను వ్రాయండి.

3. మెక్సికో దుస్సాహస సంఘటనను వివరించండి.

## 4.7 ఉపయుక్త గ్రంధాలు


1. *Grant A.J. Centuries* : *The Story of Europe During last Five centuries*

2. *Grant and Temperley* : *Europe in the 19th 20th centuries*

3. *Hayes J.H.* : *Modern Europe up to 1870*

4. *Hazen C.D.* : *Europe Since 1815*

5. *Kettelby C.D.M.* : *History of Europe*


— వి. వెంకటస్వామి.



BRAOU

# ఖండం-III ఇటలీ, జర్మనీలలో జాతీయత

ఈ ఖండంలో, ఇటలీ ఏకీకరణ ఉద్యమం గురించి ఒక భాగం, జర్మనీ ఏకీకరణ ఉద్యమం గురించి ఇంకొక భాగం ఉన్నాయి. ఈ ఖండంలోని చివరి భాగం (భాగం 7) 1871 నుండి 1914 వరకు జర్మన్ సామ్రాజ్య అంతరంగిక, విదేశీ విధానాలకు సంబంధించింది.

BRAOU

# భాగం 5: ఇటలీ ఏకీకరణ

## విషయక్రమం


5. 0 లక్ష్యాలు

5. 1 పరిచయం

5. 2 19వ శతాబ్దంలో ఉదారవాద శక్తులు — ఇటలీలో వాటి విజయాలు

5. 3 ఏకీకరణకు పూర్వం ఇటలీలో రాజకీయ విభాగాలు

5. 4 ఏకీకరణకై తొలి ఉద్యమాలు

5. 5 ఏకీకరణశక్తులు

5. 5.1 రిపబ్లికనులు

5. 5.1.1 జోసఫ్ మాజినీ, 1805, 1872

5. 5.1.1.1 యంగ్ ఇటలీ

5. 5.2 గారిబాల్డి 1807, 1882

5. 5.3 జియోబార్టీ వర్గం లేక పోప్‌పార్టీ

5. 5.4 సార్డీనియా రాజపక్ష వర్గం

5. 5.4.1 రెండవ విక్టర్ ఎమాన్యుల్

5. 5.4.2 కౌంట్ కవూర్, 1810—1861

5. 6.0 ఏకీకరణలో ఘట్టాలు

5. 6.1 ప్రథమఘట్టం — లొంబార్డీ

5. 6.2 ద్వితీయ ఘట్టం

5. 6.3 తృతీయ ఘట్టం

5. 6.4 చతుర్థ, చివరి ఘట్టం

5. 6.4.1 వెనీషియా, 1866

5. 6.4.2 రోమ్

5. 7 ఏకీకరణ ప్రాముఖ్యత

5. 8 సంగ్రహంగా

5. 9 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

5.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

5.11 ఉపయుక్త గ్రంథాలు


## 5.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలిగాలి.

1. ఏకీకరణకు పూర్వం నాటి ఇటలీ పరిస్థితులు.
2. మాజిని, గారిబాల్డి, కవూర్‌లు, ఇటలీ ఏకీకరణలో నిర్వహించిన పాత్ర.

## 5.1 పరిచయం

19వ శతాబ్దిలో, ఐరోపాలో జరిగిన ముఖ్య సంఘటనలలో ఇటలీ ఏకీకరణ చాలా ముఖ్యమైంది.



BRAOU

జాతీయతాభావం బలపడటం, ఇటలీ ఏకీకరణలో ముఖ్యమైన శక్తిగా తోడ్పడింది. ఇటలీ ఏకీకరణ మాజిని, కవూర్, గారిబాల్డి అను ముగ్గురు గొప్ప ఇటాలియన్ దేశభక్తుల కృషివల్ల (ఆవిర్భవించింది) జరిగింది. ఈ పాఠంలో ఇటలీ ఏకీకరణ సందర్భంలో జరిగిన ప్రగతి పరిణామాలను తెలపడం జరిగింది.

## 5.2 – 19వ శతాబ్దంలో ఉదారవాదశక్తులు – ఇటలీలో వాటి విజయాలు

మెటర్నిక్ ఇటలీని ఐరోపాఖండంలో కేవలం ఒక భూభాగంగా వ్యాఖ్యానించాడు. అయితే క్రీ.శ. 1870 నాటికి, ఇటలీ సమైక్య దేశంగా వెలసిల్లింది. ఇటలీ దేశభక్తుల ప్రయత్నాలు పరదేశాల సహాయ సహకారాలు, పరిస్థితుల ప్రభావం, ఈ పరిణామానికి దారితీసాయి.

ఉదార, జాతీయతా వాదాలు 19వ శతాబ్దపు ఐరోపాను బహుళంగా ప్రభావితం గావించాయి. ఇవి విప్లవ ఉద్యమాలకు కారణమయ్యాయి. అయితే ఈ ఉదారవాద ఉద్యమాలు ఏ విధంగా 1830 మరియు 1848 విప్లవాల కాలంలో అణచివేయబడ్డాయో, ఇంతకు ముందు పాఠంలో చదివారు. ఉదారవాద ఉద్యమాలు అణచివేయబడ్డా, ఉదారవాదం ఆనాటి మేధావులను, మధ్య తరగతి ప్రజలను విశేషంగా ప్రభావితం గావించి, వారు జాతీయ రాజ్యాల, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామిక దేశాల ఆవిర్భావానికి, కృషి సల్పేటట్లు చేసింది.

పారిశ్రామిక విప్లవం సమాజంలో ఎన్నో మార్పులను తెచ్చింది. ప్రజల జీవన ప్రమాణం మెరుగడంతో, వారి జీవన సరళిలో గూడ మార్పు సంభవించింది. ఈ మార్పులు జాతీయతావాదాన్ని, ఉదారవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగబద్ధ ప్రభుత్వాలను కోరి, వాటికి కొండంత బలాన్ని చేకూర్చాయి.

మధ్య ఐరోపా దేశాలన్నింటిలోను, ఇటలీలో ఉదారవాద ప్రభావం ప్రబలంగా వుంది. క్రీ.శ. 1748 విప్లవాలలో ఎదురైన వైఫల్యాన్ని అధిగమించి, ఉదారవాద జాతీయ రాజ్యాన్ని, ఇటలీ ఉదారవాదులు క్రీ.శ. 1870 నాటికి స్థాపించుకున్నారు. ఇదే ఇటలీ ఏకీకరణగా ఆధునిక ఐరోపా చరిత్రలో ప్రసిద్ధమైంది.

BRAOU

## 5.3 ఏకీకరణకు పూర్వం ఇటలీలో రాజకీయ విభాగాలు

ఇటలీ ఐరోపా ఖండంలోని భౌగోళిక భాగమైన, అది ఎన్నడూ సమైక్యమైన ఏకరాజ్యం కాదు. అందువల్లనే, ఆధునిక ఐరోపా చరిత్రలోనే, ఇటలీపై ఆధిపత్యానికి స్పెయిన్, ఫ్రాన్స్, ఆస్ట్రియా మొదలైన అగ్రరాజ్యాలు ప్రయత్నాలు చేస్తూనే వుండేవి. కాని ఫ్రెంచి విప్లవ ఫలితంగా, నెపోలియన్ దండయాత్రల మూలంగా, ఇటలీలోని పలు రాజ్యాలలో జాతీయభావం మొగ్గ తొడిగింది. నెపోలియన్‌ను ఇటలీని ఆదుకున్న వానిగా అభిమానించారు. అయితే, వియన్నా సమావేశం, ఇటలీలో ప్రస్ఫుటమౌతున్న జాతీయ భావాన్ని నిర్లక్ష్యం చేసి, ఇటలీని అనేక రాజకీయ విభాగాలుగా విభజించింది.

ఏకీకరణకు ముందు ఇటలీ స్థూలంగా ఈవిధంగా విభజింపబడివుంది.

1. ఉత్తర ఇటలీలో లంబార్డీ, వెనీషియాలు ముఖ్య రాజ్యాలు. ఇవి ఆస్ట్రియా పాలనలో వుండేవి. సనాతన ఆస్ట్రియా, ఈ రాజ్యాలను తన ప్రతినిధులచే ప్రత్యక్షంగా పాలించేది.
2. మధ్య ఇటలీలో టస్కనీ, పార్మా, మోడీనా అనే మూడు చిన్న రాజ్యాలు కలవు. ఇవి ఆస్ట్రియా రాజవంశానికి సంబంధించిన వారిచే పాలింపబడేవి. ఈ రాజ్యాలపైకూడా, ఆస్ట్రియాకు పరోక్షాధికారం కలదు. ఈ ప్రభుత్వాలు కూడా సనాతన నిరంకుశ రాజరికాన్ని అమలుపరచాయి.

3. దక్షిణ ఇటలీలో రెండు సిసిలీల రాజ్యాన్ని, బూర్బన్ రాజైన రెండో ఫెర్డినాండ్ పాలిస్తూండేవాడు. ఇతడు సనాతనవాది, నిరంకుశుడు, క్రూరుడు. తనను వ్యతిరేకించిన వేలమంది ఉదారవాదులను నిర్బంధించాడు. ఉదారవాద నిలయాలయిన పెక్కు నగరాలను ధ్వంసం చేయడం వల్ల, యాయనకు 'కింగ్ బాంబా' అనే మారు పేరు వచ్చింది.

4. మధ్య ఇటలీలో 'రోమాగ్నా, అంబ్రియా, సెయింట్ పీటర్స్ పేట్రమనీ'లు పోప్ ఆధిపత్యంలో వున్నాయి. ఈతని పాలన కూడా సనాతనం, అభివృద్ధి నిరోధకమయింది.

5. ఇటలీకి వాయువ్యాన సవాయ్, పీడ్‌మాంట్, సార్డీనియా, జినోవా రాజ్యాలు, ఒక చిన్న జాతీయ రాజ్యంగా ఏర్పడి వున్నాయి. ఉదారవాదానికి ఎడారిమయంగా కన్పించిన ఇటలీలో, ఈ రాజ్యం ఒయాసిస్సువంటిది. ఇటలీలోని ఉదారవాదులు, దేశభక్తులంతా తన దేశ ఏకీకరణకు, ఈ రాజ్య నాయకత్వాన్ని ఆభిలషించారు.

## 5.4 ఏకీకరణకై తొలి ఉద్యమాలు

ఇటలీలోని వివిధ ప్రాంతాలలోనున్న ఉదారవాదులంతా, సమైక్య ఇటలీ ఏర్పాటును వాంఛించారు. కాని, ఇటలీపై ఆధిపత్యం గల ఆస్ట్రియా, మెటర్నిక్ ఆధ్వర్యంలో ఇటలీ, ఐరోపా ఖండంలో కూడా సనాతన వాదానికి, నిరంకుశత్వానికి కేంద్రమైంది. ఇటలీ సమైక్యతను వ్యతిరేకించింది. దురదృష్టమేమంటే, ఇటలీలోని వివిధ రాజ్యాధిపతులు, పోప్, ఐక్య ఇటలీలో తన అధికారాలు ఎక్కడ తగ్గుతాయనే భయంతో, ఏకీకరణను వ్యతిరేకించారు. వీరంతా తమ రాజ్యాలలో పత్రికా, వాక్ స్వాతంత్ర్యాలను అరికట్టి, సమావేశాలను నిషేధించే, నిరంకుశత్వాన్ని ప్రజలపై రుద్దారు.

దీంతో, జాతీయవాదులు, ఉదారవాదులు పెక్కు రహస్య సంఘాలను ఏర్పరచుకున్నారు. 'కార్బోనరీ' అనే రహస్య విప్లవ సంఘం ముఖ్యమైంది. ఇటలీలోని అన్ని ప్రాంతాలకు దీని శాఖలు విస్తరించాయి. ఈ సంఘం నిర్దిష్ట కార్యక్రమాన్ని, విప్లవ పతాకాన్ని ఏర్పరుచుకుంది. క్రీ.శ. 1820లోనే ఈ సంఘం ఆధ్వర్యాన, ఉదారవాదులు సనాతన ప్రభుత్వాలపై తిరుగుబాట్లు లేవనెత్తారు. కాని, అవి విఫలమయ్యాయి. క్రీ.శ. 1830 విప్లవాలలో గూడా వీరు పాల్గొన్నారు.

ఇలాంటి రహస్య సంఘాలే కాక, 'రిసార్జిమెంట్' అనే ఒక సాహిత్య, సాంస్కృతిక ఉద్యమం గూడా ప్రారంభమైంది. కవులు, రచయితలు, నాటక కర్తలు ఈ ఉద్యమం ద్వారా జాతీయతాభావాన్ని ప్రేరేపించారు.

B R A O U

## 5.5 ఏకీకరణ శక్తులు

ఇటలీ సమైక్యతను వాంఛించే వారిని మూడు వర్గాలుగా పేర్కొనవచ్చును. వారు 1. రిపబ్లికన్, 2. జియోబర్టీ వర్గం, 3. సార్డీనియా రాజపక్ష వర్గం.

### 5.5.1 రిపబ్లికన్‌లు

#### 5.5.1.1 జోసెఫ్ మాజినీ (1805–1872)

రిపబ్లికన్‌ల నాయకుడు 'జోసెఫ్ మాజిని'. ఇటలీని సమైక్య రిపబ్లిక్‌గా రూపొందించాలనేది, ఇతని ఆశయం. ఇతడు జినోవాకు చెందిన ఒక విశ్వవిద్యాలయం ఆచార్యుని కుమారుడు. బాల్యం నుండి ఇటలీ జాతీయ

ఉద్యమ ప్రభావానికి లోనైనాడు. ఐరోపా ఖండ అత్యంత మేధావులైన 'డాంటే, షేక్‌స్పియర్, బైరన్, హ్యూగో' మొదలయిన వారి రచనలను కూలంకుషంగా చదివి, ప్రభావితుడైనాడు. యువకుడుగానే తన దేశపైన్యాన్ని చూచి, వగచాడు. విచార సూచకంగా ఎన్నడూ నల్లటి బట్టలనే ధరించేవాడు. సాహిత్యమంటే అతనికి ఎనలేని అభిమానం. ఐనా, దేశ సమైక్యత కొరకు పోరాడటానికి సాహిత్యాభిమానాన్ని గూడా త్యజించాడు. దీనినే ఆయన తన మొదటి త్యాగమన్నాడు.

కార్బోనరీ విప్లవ పంథా ఇతనిని బాగా ఆకట్టుకున్నది. దీంతో, అత్యంత సన్నిహిత సంబంధమున్నందుకు నిర్బంధింపబడి, జైలుపాలయ్యాడు.

### 5.5.1.1.1 యంగ్ ఇటలీ

'యంగ్ ఇటలీ' అనే కొత్త సంఘాన్ని స్థాపించాడు. జాతీయవాదులందరికీ ఇది కేంద్రమైంది. సంవత్సరాల లోపుగల విద్యావంతులు, 50 వేల మంది ఈ సంఘ సభ్యులైనారు. దీని లక్ష్యం, "దేవు ప్రజలు". ఇటలీ యువత ఇటలీని సమైక్య పరచగలరని గట్టిగా నమ్మాడు. జోసేఫ మాజినీ. ఇటలీ ప్ర పౌరసత్వంగాని, ఒక దేశాన్ని గాని, పతాకాన్ని గాని నోచుకోలేదని వారికెరుక చేసాడు. "దేవుడు, ఇటలీ, ప్రజలు' అనేవి యంగ్ ఇటలీ సంఘపు వినాదాలు. విద్య, సాహిత్యం, ప్రచారం, తిరుగుబాట్ల ద్వారా సమైక్య ఇటలీ ఏర్పడుతుందని వారు భావించారు. సమైక్య ఇటలీ సాధనకు, ప్రాణత్యాగానికైనా ప్రజలను సంసిద్ధులను చేయడమే ఈ ఉద్యమ ఉద్దేశ్యం.

ఇటలీ విముక్తిని మాజినీ ఒక మతంగా భావించాడు. ఈ లక్ష్యానికి తనను తాను అంకితం చేసికొని, ఏ త్యాగానికైనా, చివరకు ఆత్మార్పణకైనా సంసిద్ధుడైనాడు. ఇతడు భయమెరుగని నేత. ఆస్ట్రియాను వీలయినంత త్వరగా, విదేశీల సహాయం లేకుండానే ఇటలీ నుండి తరిమి వేయాలనేది, ఇతని గట్టి నమ్మకం. 20 లక్షల ఇటాలియన్‌లలో తమ్ము తాము విముక్తి గావించుకొనుటకు కొరవడినది అధికారం కాదని, దృఢ నిశ్చయమేనని మనసారా నమ్మాడు.

ఇటలీని విముక్తి గావించి, ఏకీకరణ గావించుట సాధ్యమైన ఆశయమేనని, అసాధ్యమైన కలగాదని, ఇలాంటి భావాన్ని ఇటాలియన్లలో చొప్పించి, ఇటలీకి ఎనలేని సేవ చేశాడు. సమైక్య, ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఇటలీ ఏర్పడవలెననేదే, అతని జీవిత ధ్యేయం. అతడు తరచు తిరుగుబాట్లను లేవదీస్తూ ఉండటం వలన, చాలా కాలం ప్రవాస జీవితాన్నే గడపవలసి వచ్చింది. ఇటలీ ప్రజలు సాంప్రదాయ బద్ధమైన రాజరికాన్ని మన్నించారు. అందుకే, ఇటాలియన్లు ఈయన రిపబ్లిక్ భావాలను సమర్ధించలేదు. మధ్య తరగతి ప్రజలు రిపబ్లిక్‌ల విప్లవ ధోరణులను నిరసించారు. అందువలననే, రిపబ్లికన్‌లు తన లక్ష్యసాధనలో విఫలులయ్యారు. ఏది ఏమైనా, జోసెఫ్ మాజినీ ఇటాలియన్ ఏకీకరణ ఉద్యమ ప్రవక్తగా కొనియాడబడ్డాడు.

### 5.5.2 గారిబాల్డీ (1807–1882)

జోసెఫ్ గారిబాల్డీ క్రీ.శ. 1807లో నీస్ అనే చోట జన్మించాడు. ఇతడు మాజినీ శిష్యుడే. తొలుత సార్డీనియా నౌకాదళంలో పనిచేసేవాడు. మాజినీ ప్రభావానికి విశేషంగాలోనై, యంగ్ ఇటలీచే ఆకర్షితు డైనాడు. ఋషులు దేవుని నమ్మినట్లు, ఇతడు ఇటలీని నమ్మాడు. నిరాడంబరుడుగా, పచ్చిలుడుగా, మహామర్యాద మనిషిగా అందరి ఆత్మీయతను గౌరవ ప్రపత్తులను చూరగొన్నాడు. తన జీవిత కాలాన్ని ఐక్య ఇటలీ స్థాపనకు వినియోగించాడు. ఇతడు మహాసాహసవంతుడు. క్రీ.శ. 1834లో జనోవాలో తిరుగుబాటు చేసి, యుద్ధ నౌకను, ఆయుధాగారాన్ని వశం చేసికోవాలని ప్రయత్నించాడు. మరణ శిక్ష విధించబడి, తప్పించుకొని దక్షిణ అమెరికాకు పారిపోయాడు. అక్కడ తిరుగాడుతూ, స్వైర విహారం చేసాడు. యుద్ధాలలో పాల్గొని, యుద్ధ భూమంటే ఆహ్లాదకర విషయంగా, కఠిన శిబిర జీవితమంటే హాబీగా గడిపేవాడు. ఇక్కడే అతడు గెరిల్లా యుద్ధ వ్యూహాన్ని అలవరచుకున్నాడు. తర్వాత ఇది అతనికెంతో ఉపయోగ పడింది. ప్రవాసంలోనే ఒక చిన్న

స్వచ్ఛంద సైన్యాన్ని ఏర్పాటు చేసాడు. పధ్నాల్గు సంవత్సరాలు అచ్చటి విప్లవ యుద్ధాలలో పాల్గొన్నాడు. క్రీ.శ. 1848లో 'రెడ్‌షర్ట్స్' అనే మూడు వేల స్వచ్ఛంద సైన్యంతో సార్డీనియా ప్రవేశించి, ఆస్ట్రియాకు విరుద్ధంగా. పోప్‌పైన పోరాడాడు. కాని, పరాజితుడై, న్యూయార్క్‌కు పారిపోయి, అక్కడ చిన్న వ్యాపారం మొదలు పెట్టి, కొంత ధనాన్ని ఆర్జించాడు. క్రీ.శ. 1854లో స్వదేశానికి తిరిగి వచ్చి, ఏకీకరణ కృషికి ఎంతో సాహసోపేతంగా ఎనలేని నిస్వార్థ సేవ చేసాడు.

### 5.5.3 జియోబర్టీ వర్గం, లేక పోప్ పార్టీ

జియోబర్టీ, పీడ్ మౌంట్‌కు చెందిన మతాచార్యుడు. ఇతడు ఇటలీ సమైక్యతను బలపర్చాడు. కాని, ఇతనికి రిపబ్లికన్ భావాలు పరిపడవు. ఇటలీలోని రాజ్యాలన్నీ ఒక ఉదార సమాఖ్యగా, పోప్ ఆధిపత్యంలో ఏర్పాడాలని ప్రతిపాదించాడు. దీనికి ధనికులు, కాథలిక్ మతాచార్యులు మద్దతును తెలిపారు. మొదట్లో పోప్ 'పయస్' కూడా దీనిని సమర్థించాడు. ఈ పథకం యొక్క విజయమంతా పోప్‌పై ఆధారపడి వుంది. కాని, సనాతనుడైన పోప్ ఆస్ట్రియా జోక్యాన్ని అర్థించి, తన అధికారాన్ని సుస్థిరం చేసికోవడానికి సన్నాగం పన్నగా, ఈ వర్గం వారు ఇటలీ ప్రజా బాహుళ్యంలో పరపతి, పలుకుబడిని కోల్పోయారు.

### 5.5.4 సార్డీనియా రాజపక్ష వర్గం

పై రెండు వర్గాలు ప్రజా బహుళ్యంలో తమ పలుకుబడిని కోల్పోగా, ఇటలీలోని అధిక సంఖ్యాకులు, తన దేశ సమైక్యతకు, సార్డీనియా రాజవంశ నాయకత్వాన్ని బలపరచారు. పరాధీనమైన ఇటలీ అంతటా, ఇదొక్కటే సిసలైన దేశీయ రాజ్యం. పీడ్‌మాండ్‌తో కలిసివున్న సార్డీనియా ప్రాంతం, భాగ్యవంతమైంది. ఇచ్చట ధనికులు, మధ్య తరగతి ప్రజలు, జాతీయ భావాన్ని, ఉదార దృక్పథాన్ని వెలిబుచ్చారు. దీనికి తగినట్లు, ఈ రాజ్యపు రాజు, సవాయ్ వంశస్థుడైన 'చార్లెస్ అల్ బర్ట్' ఉదార, ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టి, జాతీయ, ఉదారవాద శక్తుల మద్దతును పొందాడు. క్రీ.శ. 1848లో ఆస్ట్రియాతో యుద్ధానికి తలపడి, ఇటలీ విముక్తికి ప్రయత్నించి, విఫలుడై రాజ్య విరమణ చేసాడు. అతని కుమారుడు రెండో విక్టర్ ఎమాన్యువల్ రాజయ్యాడు.

#### 5.5.4.1 రెండవ విక్టర్ ఎమాన్యువల్

నూతన రాజైన రెండో విక్టర్ ఎమాన్యువల్ ఉదారుడు. ఇటలీలోని మిగతా రాజ్యాలు క్రీ.శ. 1848లో ప్రవేశపెట్టిన రాజ్యాంగాలను రద్దు చేయగా, ఈ రాజు తన తండ్రి ప్రవేశ పెట్టిన ఉదార రాజ్యాంగాన్ని కొనసాగించాడు. ప్రజలు ఇతనిని ధర్మప్రభువుగా కొనియాడారు. తెలివైన, సాధింప వీలుకల విధానాలను చేపట్టి, అందిరినీ ఆకట్టుకున్నాడు.

#### 5.5.4.2 కౌంట్ కవూర్ (1810–1861)

కవూర్ ఇటలీ ఏకీకరణ ఉద్యమంలో అత్యంత ప్రధానమైన పాత్ర వహించాడు. రాజైన రెండో విక్టర్ ఎమాన్యువల్‌కు, కుడి భుజంగా, కొండంత బలాన్ని చేకూర్చి, సార్డీనియా రాజ్యాన్ని తీర్చిదిద్దాడు.

ఇతడు క్రీ.శ. 1810లో పీడ్‌మాంట్‌లోని ఒక ప్రభు కుటుంబంలో జన్మించాడు. యువకుడుగా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. ఇంగ్లీష్ రచయితల రచనలచేత ప్రభావితుడై, ఉదారవాద వైఖరిని అలవరచుకున్నాడు. బాగా ప్రగతిని సాధించిన పాశ్చాత్య వ్యావసాయిక, పారిశ్రామిక విధానాలంటే, ఎంతో ఉత్సాహం కనబరచాడు. పాశ్చాత్య ప్రజాస్వామ్య వ్యవస్థ చేత బాగా ఆకర్షితుడైనాడు. అందువలననే, పీడ్‌మాంట్ రాజ్యాన్నే కాకుండా, ఇటలీనంతటినీ పాశ్చాత్యీకరణ గావించాలన్నదే, తన జీవితధ్యేయంగా ఎంచాడు. ఫ్రాన్స్, ఇంగ్లాండ్ దేశాలలో వలెనే రైల్వేలు, కార్ఖానాలు, బ్యాంకులు, వ్యాపారసంస్థలు, ఇటలీ సత్వర, సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే తిరుగులేని మార్గాలని గట్టిగా నమ్మాడు.

BRAOU

క్రీ.శ. 1850లో పీడ్‌మాంట్ రాజ్య, వ్యవసాయ, వ్యాపారమంత్రిగా నియమించబడ్డాడు. ఫ్రాన్స్, ఇంగ్లాండ్, బెల్జియం దేశాలతో వర్తక ఒప్పందాలు చేసికొని, పశ్చిమ ఐరోపా స్వేచ్ఛా వ్యాపార దేశాలతో పీడ్‌మాంట్ రాజ్యానికి వర్తక వనరులను విస్తృతపరచాడు.

అప్పటి అవసరాలకు కావలసిన మూలధనాన్ని సమకూర్చి, పీడ్‌మాంట్ రాజ్య ఆర్థిక పరిస్థితిని పటిష్టపరచాడు. నిర్మాణ కార్యక్రమాలను చేపట్టి, రహదారులను ఓడరేవులను మెరుగుపరిచాడు. మెరుగుబడ్డ రహదారులు, వర్తక వాణిజ్యాలను విస్తృతపరచి, పీడ్‌మాంట్ రాజ్య ఆర్థిక బలాన్ని పెంపొందించాడు.

సైన్యంలో యువ ఇంజనీర్‌గా వున్నప్పుడే, సాంకేతిక దృక్పథాన్ని అలవరచుకున్నాడు. పీడ్‌మాంట్ సైనిక, నౌకాదళాలలో ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టాడు. క్రిమియా యుద్ధం తర్వాత క్రీ.శ. 1856లో ఆర్థిక పురోభివృద్ధి పథకాలను రూపొందించి, ఎగుమతి, దిగుమతులపై సుంకాలను తగ్గించి, పన్నుల భారాన్ని అన్ని వర్గాల ప్రజలపై వీలయినంత మేరకు సమానంగా పడేటట్లు చూసాడు.

రాజకీయ విషయాలలో ఉదారవాదై, బ్రిటీష్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని మన్నించాడు. "రిసార్జిమెంటో" పత్రిక సంపాదకునిగా, సార్డీనియా ఆధ్వర్యంలో ఇటలీ ఏకీకరణ కావాలని కాంక్షించాడు. రాజ్యాంగబద్ధమైన రాచరికాన్ని మన్నించి, సార్డీనియా రాజ్యమంత్రిగా ప్రధానమంత్రిగా ఇటలీకి ఎనలేని సేవచేశాడు. ఇతడు మనసా, వాచా ప్రజాస్వామ్యవాదై, తనను తాను స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల సుతునిగా పిలుచుకున్నాడు. పార్లమెంటరీ సమావేశాలు తనకెంతో ఇష్టమని, అవే తనకు బలాన్ని కల్గిస్తాయని భావించేవాడు.

ఇతనిలో మాజినీలో లేని యథార్థవాదం గమనార్హం. అందుకే, ఇటలీ ఏకీకరణ విదేశీ సహాయంతోనే సాధ్యమౌతుందని నమ్మాడు. సూక్ష్మంగా చెప్పాలంటే, తను, తనువు చాలించేనాటికి (క్రీ.శ 1861) దౌత్యంద్వారా,"యుద్ధాలద్వారా పీడ్‌మాంట్ రాజ్యకేంద్రంగా వెనీషియా, రోమ్ మినహా, ఒక నూతన ఇటలీ రాజ్యాన్ని ఏర్పరచగలిగాడు.

ఆనాటి ఇటలీలోని రాజ్యాలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అరికట్టి, అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలను తమ ప్రజలపై రుద్దుతున్న పరిస్థితులలో, ఇటలీలోని దేశభక్తి పూరితమైన, ఉదారవాద, జాతీయతాశక్తులనన్నింటినీ కూడగట్టి సార్డీనియా పతాకం క్రింద ఇటలీ ఏకీకరణ ఉద్యమానికి ఆయత్తులను చేసి, అఖండ కీర్తి నార్జించుకున్నాడు. అందుకే క్రీ.శ 19వ శతాబ్దంలో జాతీయ రాజ్యాల ఆవిర్భావానికి కారకులైన ప్రముఖులైన కర్తలలో ఒకడుగా కీర్తించబడ్డాడు.

BRAOU

## I. మీ అవగాహన పరీక్షించుకొండి

1. ఇటలీ ఏకీకరణకు పూర్వం, ఆ దేశానికిచెందిన అధికప్రాంతాలపై ఆధిపత్యం గలిగినదేశం ఏది?
2. ఇటలీ ఏకీకరణ, స్వాతంత్ర్యానికై కృషి చేసిన ప్రముఖులెవరు?

## 5.6 ఏకీకరణలో ఘట్టాలు

ఇటలీ ఏకీకరణ నాలుగు దశలలో సాధించబడింది.

### 5.6.1 ప్రథమ ఘట్టం — లంబార్డీ

సార్డీనియా రాజ్యం ఇటలీ ఏకీకరణకు సారథ్యం వహించింది. కానీ, అది 50 లక్షల జనాభాగల ఒక చిన్న

రాజ్యం. ఈ రాజ్య బలం పరిమితం గాన, విదేశీ సహాయం లేనిదే బలమైన ఆస్ట్రియాను ఓడించి, ఇటలీనుండి వైదొలగేటట్లు చేయటం దుర్లభమని భావించాడు కపూర్. అందుచేతనే, తన దౌత్యనీతితో విదేశీ సహాయాన్ని సంపాదించడానికై కృషి చేసాడు.

క్రీ.శ. 1854లో రష్యా, ఆటోమన్ రాజ్యాలమధ్య, క్రిమియా యుద్ధం ప్రారంభమైంది. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు ఆటోమన్ రాజ్యాన్ని బలపరచాయి. యుద్ధంతో ఎట్టి సంబంధం లేకపోయినా, సార్డీనియా ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లవైపు చేరింది. ఆస్ట్రియా, రష్యాను బలపరచగలదని, కపూర్ ఆశించాడు. అందువలన, ''సెబాస్టపూల్'' బురదనుండి ఆధునిక ఇటలీ ఆవిర్భవించగలదని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రియా యుద్ధంలో చేరక పోవటం, కపూర్‌కు ఆశాభంగమైంది. కాని, ఈ యుద్ధం కపూర్‌కు ఫ్రెంచి చక్రవర్తి మూడో నెపోలియన్‌తో మైత్రిని నెరపడానికి, ఉపకరించింది. క్రీ.శ. 1856లో కపూర్ పారిస్ సందర్శించి, శాంతి చర్చలలో పాల్గొని, సార్డీనియా రాజ్య రాజకీయ ప్రాబల్యాన్ని ప్రాముఖ్యాన్ని పెంచాడు. ఇది అతని దౌత్య ప్రతిభకు చక్కని నిదర్శనం.

క్రీ.శ. 1858లో కపూర్ మూడో నెపోలియన్‌తో ప్లాంబియర్స్ సంధి చేసుకున్నట్లు, వెనుకటి పాఠంలో తెలిసికున్నారు. ఆధైర్యంతోనే కపూర్ ఆస్ట్రియాను యుద్ధానికి కవ్వించాడు. ఆస్ట్రియా యుద్ధం ప్రకటించగా, ఫ్రెంచి – సార్డీనియా సైన్యాలు లంబార్డీ ప్రవేశించి, ఆస్ట్రియా సైన్యాలను 'మాజంటా, సెల్ ఫెరినో' యుద్ధాలలో ఓడించాయి. ఈ విజయాలతో, లంబార్డీపై ఆస్ట్రియా ఆధిపత్యం అంతరించి, లంబార్డి సార్డీనియా వశమైంది.

ఈ విజయాలు ఇటలీ పలు ప్రాంతాలలో జాతీయతాభావాన్ని రెచ్చగొట్టాయి. పోప్ అధికారంలోని ప్రజలు తమను విముక్తులను గావించమని కోరారు. ఈ పరిణామానికి వెరచిన మూడవ నెపోలియన్, సమైక్య ఇటలీ ఫ్రెంచి రాజ్యకాంక్షకు అడ్డుపడగలదని భావించి కపూర్‌తో మాటమాత్రమైనా చెప్పకుండానే, ఆస్ట్రియాతో 'విల్లాఫ్రాంకా' సంధి చేసికొని, సార్డీనియాకు తానిచ్చిన వాగ్దానం పూర్తిగా నెరవేరకముందే, యుద్ధాన్ని విరమించాడు. నెపోలియన్ చర్యను ద్రోహంగా భావించి, నిరాశచెంది, తన రాజుతో ఒక ఘాటైన సమావేశనంతరం, కపూర్ తన పదవికి రాజీనామా చేశాడు. అయితే, ఈ ప్రథమ ఘట్టం సార్డీనియా రాజ్యానికి లంబార్డీని వశం చేసింది. దాని ఫలితంగా, ఆ రాజ్య విస్తీర్ణము, జనాభా రెండింతలైంది.

## 5.6.2 ద్వితీయ ఘట్టం

లంబార్డీ ఆక్రమణ, మధ్య ఇటలీ రాజ్యాలలో దేశభక్తిని, జాతీయతాభావాన్ని ప్రేరేపించి, ఏకీకరణకు పురికొల్పింది. ఆస్ట్రియా లంబార్డీలో పరాజయం పొందడంతో, టస్కనీ, పార్మా, మొదీనా రాజ్యాలకు, చాలా కాలంగా అందుతున్న విదేశీ సహాయము ఆగిపోయింది. ఈ మూడు రాజ్యాలలో విప్లవ ప్రభుత్వాలేర్పడ్డాయి. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా, సార్డీనియాతో సంలీనం చెందడానికి అభ్యర్థనలు పంపబడ్డాయి. ముఖ్యంగా 'ఫ్లారెన్స్' పుర వీధులలో జనం, ఆనందోత్సాహాలతో సమావేశాలు జరిపి, ''యుద్ధం, స్వతంత్రం, రెండో విక్టర్ ఏమాన్యువల్'' కావాలని, నినాదాలు చేసారు. ఇదే సమయములో, పోప్ ఏలుబడిలోని ''బోలగ్నా, రోమాగ్నా''లలో తిరుగుబాట్లు జరిగాయి. వారు కూడా సార్డీనియాతో సంలీనాన్ని వాంఛించారు. ఈ ప్రాంతాలన్నింటిని రెండో విక్టర్ ఏమాన్యువల్ పేరతో పాలించడానికి, ప్రతినిధులు పంపబడ్డారు. ఈ మార్పులకు మొదట, మూడో నెపోలియన్ విముఖుడైన, దేశ శ్రేయస్సు కోసం తిరిగి తన పదవిని చేపట్టిన కపూర్, చాకచక్యంతో నెపోలియన్‌చే అంగీకరింపజేసాడు. సవాయ్, నీస్‌లు ఫ్రాన్స్‌కు ఇవ్వబడ్డాయి. ఇప్పుడు ఫ్రాన్స్ సమ్మతితో టస్కనీ, పార్మా, మొదీనాలు, రోమాగ్నా కూడా సార్డీనియాతో చేరిపోయాయి.

## 5.6.3 తృతీయ ఘట్టం

దక్షిణ ఇటలీలోని రెండు సిసిలీల రాజ్యము, సార్డీనియాతో సంలీనం చెందుట ఈ ఘట్టంలో సంభవించింది.

మొదటి రెండు ఘట్టాలు కపూర్ నాయకత్వములో సాగగా, తృతీయ ఘట్టానికి గారిబాల్డీ నాయకత్వం వహించాడు.

రెండు సిసిలీల రాజ్య ప్రజలు ఫెర్డినాండ్ నిరంకుశ పాలనలో నలిగిపోయారు. క్రీ.శ. 1859లో ఇతని కుమారుడు, రెండో ఫ్రాన్సిస్ రాజైనాడు. ఇతని పరిపాలనా పద్ధతి గూడా మార్పు చెందలేదు. ఈ పరిస్థితులలో ఇక్కడి ప్రజలు, ఉత్తర, మధ్య ఇటలీలో సంభవించిన మార్పులచే ప్రోత్సహింపబడి, క్రీ.శ. 1860లో తిరుగుబాటు చేశారు. అయితే, ఇక్కడ ప్రజలలో అధిక సంఖ్యాకులు చదువులేని, నిరక్షరాస్యులు. అందుకని, ఇక్కడి పరిస్థితిని జాగ్రత్తగా గమనించి, ఉద్యమాన్ని తెలివిగా నడపవలసి వచ్చింది. ఎన్నో రహస్య సంఘాలు గూడా బయలుదేరాయి. ఒక వర్గము వారు ఐక్య ఇటలీ అంటే, అభిమానం చూపారు. కాని, ప్రజలంతా సంలీనానికి సుముఖులుగా వున్నారో, లేదో చెప్పటం కూడా కష్టం. ఒక బలీయమైన వర్గము, స్వయం పరిపాలనను సమర్థించింది, వీటినన్నింటిని ఆకళింపు చేసుకున్న రాజు, రెండో ఫ్రాన్సిస్ కొన్ని సంస్కరణలు చేసి, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కూడా చేయటానికి సిద్ధపడ్డాడు.

అయితే, రెండో ఫ్రాన్సిస్ ఎత్తుగడ పారేలోగానే, గారిబాల్డీ జినోవాలో తన 'రెడ్‌షర్ట్సు' స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించి, తిరుగుబాటుకు సహాయం చేయడానికై, సిసిలీ ద్వీపానికి బయలుదేరాడు సార్డీనియా, సిసిలీల మధ్య శాంతి నెలకొన్నందున, అంతర్జాతీయ సాంప్రదాయాన్ననుసరించి, గారిబాల్డి సైన్యాన్ని తన రేవు పట్టణమైన జినోవా గుండా, ఇంకో దేశంపై యుద్ధానికి వెళ్ళడం సార్డీనియా అనుమతించగూడదు. అయితే కపూర్ గారిబాల్డీ సైన్యాన్ని నిర్బంధించగలనని పైకి ప్రకటించి, రహస్యముగా తరలివెళ్ళమని గారిబాల్డిని ప్రోత్సహించాడు.

గారిబాల్డీ యొక్క అత్యంత ధైర్య సాహసాలు బాగా పనిచేశాయి. క్రీ.శ. 1860 మే నెలలో సునాయాసంగా సిసిలీలో ప్రవేశించి, అక్కడి నుండి 'పాలెర్‌మొ' పైబడి నగరం వెలుపల మంచి విజయాన్ని పొంది, తరుపరి పట్టణాన్ని వశపరచుకున్నాడు. తిరుగుబాటుదార్లు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు. కొలది కాలంలోనే, సిసిలీ ద్వీపము ఇతన వశమైంది. నేపిల్స్‌లోని జాతీయవాదులు గారిబాల్డి సహాయం అర్థించారు. గారిబాల్డి ఏ ప్రతిఘటన లేకుండానే, సెప్టెంబర్‌లోనే నేపిల్స్‌ను ఆక్రమించాడు. రాజు రెండో ఫ్రాన్సిస్ ''గెయిటా'' కోటలో తలదాచుకున్నాడు. గారిబాల్డి విజయం అమోఘం. అతడు నేపిల్స్ ప్రజలకు ఆరాధ్య దైవమైనాడు. అతనిని మరో క్రైస్తని స్తుతించారు.

B RAOU

గారిబాల్డీ రిపబ్లిక్ భావాలు కలవాడు. కనుక గారిబాల్డీ ఆధీనంలో రెండు సిసిలీలు రిపబ్లిక్‌గా రూపొందితే, ఇటలీ ఐక్యతకు అవరోధం ఏర్పడగలదని కపూర్ అభిప్రాయపడ్డారు. కాని, ఇంతలో పోప్‌పై తిరుగుబాటు దార్లు లేవడంతో, సార్డీనియా సైన్యం తిరుగుబాటు దారులకు మద్దతుగా పోప్ ఆధీన ప్రాంతాలలో ప్రవేశించి, పోప్ సైన్యాన్ని ఓడించింది. సార్డీనియా సైన్యం అక్కడి నుండి నేపిల్స్ వరకు చొచ్చుకొనిపోయి, రెండో ఫ్రాన్సిస్‌ను ఖైదు చేసి, రోమ్ నగరం మినహా, పోప్ ఆధీన ప్రాంతాలను, పోప్ మొరను పెడ చెవిని బెట్టి, సార్డీనియాతో సంలీనం చేయడం జరిగింది. నేపిల్స్ చేరిన కపూర్, గారిబాల్డీతో కలిసి, ప్రజల హర్షధ్వానాల మధ్య ఊరేగాడు. గారిబాల్డి రిపబ్లికన్ అయినా, అంతకు మించి, మొక్కవోని దేశభక్తుడు. కనుకనే, తను జయించిన రెండు సిసిలీల రాజ్యాన్ని సార్డీనియాతో సంలీనం చేయడానికి అంగీకరించాడు.

నేపిల్స్, సిసిలీల, పోప్ నుండి పొందిన ప్రాంతాలలోని ప్రజలు, తమ ప్రాంతాలను రెండో విక్టర్ ఎమాన్యువల్ యొక్క రాజ్యాంగ బద్ధమైన రాచరికపు సార్డీనియా రాజ్యంతో సంలీనం గావించుటకు, అత్యధిక సంఖ్యలో ఆమోదాన్ని తెలిపారు. క్రీ.శ. 1861లో సార్డీనియా పార్లమెంట్ ఇటలీ పార్లమెంట్‌గా, ''ట్యూరిన్'లో సమావేశమైంది. రెండో ఎమాన్యువల్ ఇటలీ రాజుగా బిరుదును స్వీకరించాడు. ''వెనీషియా, రోమ్'' మినహా, ఇటలీ అంతా ఏకమైంది. ఈ సమైక్య ఇటలీలో ఉదార ప్రభుత్వం ఏర్పడింది. దీనికి నిర్విరామ కృషి సల్పిన కపూర్, సమైక్యత సాధింపబడ్డ కొద్ది రోజులకే కన్ను మూసాడు. ఇతడు సమైక్య ఇటలీ నిర్మాతగా పేర్కొనబడ్డాడు.

### 5.6.4 చతుర్థ, తుది ఘట్టం

ఈ ఘట్టంలో వెనీషియా, రోమ్‌లు గూడా సమైక్య ఇటలీలో చేర్చబడి, ఇటలీ రాజ్యం సంపూర్ణతను సాధించింది.

#### 5.6.4.1 వెనిషియా — 1866

వెనీషియాను ఆస్ట్రియా నుండి పొందాలనే, క్రీ.శ. 1866లో ఇటలీ ప్రష్యాతో చేరింది. క్రీ.శ. 1866లో జరిగిన ఆస్ట్రియా — ప్రష్యా యుద్ధంలో, ఆస్ట్రియా ''సదోవా'' వద్ద ఘోర పరాజయం పొంది, వెనీషియాను, బిస్మార్క్ ఆదేశానుసారం, ఇటలీకి యివ్వడం జరిగింది.

#### 5.6.4.2 రోమ్

ఇటలీ ఏకీకరణ క్రీ.శ. 1870లో జరిగిన ఫ్రాన్స్— ప్రష్యా యుద్ధంతో పూర్తయింది. మూడవ నెపోలియన్ క్రీ.శ. 1849 నుండి పోప్‌కు అండగా వున్న ఫ్రెంచి సైన్యాలను రోమ్ నుండి ఈ యుద్ధ కారణంగా ఉపసంహరించడంతో, రెండో విక్టర్ ఎమాన్యువల్ బిస్మార్క్ అనుమతితో, తన 60 వేల సైన్యంతో రోమ్ పట్టణాన్ని వశపరచుకున్నాడు. దాంతో, తరతరాలుగా పోప్ నిలయమైన రోమ్ నగరం, క్రీ.శ. 1871లో ఇటలీ జాతీయ రాజధానిగా వెలసింది. ఈ పరిణామంతో, మాజినీ మహాశయుడు కన్న కలలు నిజమయ్యాయి.

మాజినీ నైతిక బలం, కవూర్ దౌత్యం, గారిబాల్డీ వీరత్వం, ఎమాన్యువల్ మంచితనం, ఇటలీని సమైక్య పరచాయి. ఇటలీ ఏకీకరణ అనే మహాశక్తి, మాజినీ ఆత్మకవూర్ మేధస్సు, గారిబాల్డి దేహం అని అనటంలో ఎంతైనా ఔచిత్యముంది.

## 5.7 ఏకీకరణ ప్రాముఖ్యం

జాతీయ వాదానికి, ఉదారవాదానికి ఇటలీ ఏకీకరణ ఘన విజయమనాలి. ఇది మెటర్‌నిక్ అభివృద్ధి నిరోధక, సనాతన విధానాలకు చావుదెబ్బ, ఐక్య ఇటలీ ఐరోపా రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించింది.

''విగత జాతిగా కన్పించిన ఇటలీ, నూతన చైతన్యంతో పునరుత్తేజమై, గతమనే శృంఖలాలను తెంచుకొని, బంగారు భవిష్యత్తుకు సోపానాలు నిర్మించుకుందని'' లార్డ్ పామర స్టన్ శ్లాఘించాడు.

BRAOU

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1. ఏ యుద్ధాలు ఇటలీ ఏకీకరణకు తోడ్పడ్డాయి?
2. స్వాతంత్ర్యం పొందిన ఐక్య ఇటలీకి ఏ నగరం రాజధానిగా ఏర్పడింది.

## 5.8 సంగ్రహంగా

1. 19వ శతాబ్దం పూర్వం ఇటలీ భౌగోళికంగా మాత్రమే వుండింది. అంటే అప్పటికీ ఇటలీ రాజకీయ ఐక్యతగానీ స్వాతంత్ర్యంకానీ లేవు.
2. మాజినీ, కవూర్, గారిబాల్డీ, ఐక్య స్వతంత్ర ఇటలీ ముఖ్య నిర్మాతలు.
3. క్రిమియాయుద్ధం, ఆస్ట్రియా—ప్రష్యా యుద్ధం, ఫ్రాన్స్—ప్రష్యా యుద్ధం, ఇటలీ ఐక్యతకు తోడ్పడ్డాయి.

## 5.9 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

I 1. ఆస్ట్రియా
2. మాజిని — కవూర్, గారిబాల్డి

II 1. క్రిమియన్ యుద్ధం, ఆస్ట్రియా—ప్రష్యా యుద్ధం, ఫ్రెంచి—ప్రష్యా యుద్ధం.
2. రోమ్‌నగరం

## 5.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

*I ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తుల్లో జవాబులు రాయండి.*

1. మొదటి విలియం యొక్క గుణగణాలు, లక్ష్యాలు, వాటి సాధనకు అతడు ఏ విధంగా ప్రారంభించింది, తెలుపండి.
2. బిస్మార్క్ యొక్క జీవిత విశేషాలను విధాన, లక్ష్య ప్రకటనలను విశ్లేషించుము.
3. జర్మనీఏకీకరణ ప్రయత్నంలో బిస్మార్క్ చేసినయుద్ధాలను, వాటిఫలితాలను సంక్షిప్తంగా వర్ణించుము.
4. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ యొక్క దౌత్యనీతి (diplomacy) ఎట్లు ప్రస్ఫుటమైనదో పరిశీలించుము.

*II ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తుల్లో జవాబులు రాయండి.*

1. క్రీ.శ. 16,17 శతాబ్దాలనాటి జర్మనీ రాజకీయ పరిస్థితిని తెలుపుము.
2. 19వ శతాబ్ది మొదటి అర్ధభాగంతో జర్మనీలో సంభవించిన రాజకీయ మార్పులను సూచించుము.
3. డెన్మార్క్‌తో ప్రష్యా — ఆస్ట్రియాలు జరిపిన యుద్ధకారణాలు, ఫలితాలను పేర్కొనుము.
4. ఆస్ట్రియా — ప్రష్యా యుద్ధకారణాలు, ఫలితాలను సంక్షిప్తంగా వివరించుము.
5. ఫ్రాన్స్ — ప్రష్యా యుద్ధకారణాలు, ఫలితాలను క్లుప్తంగా వర్ణించుము.

BRAOU

## 5.11 ఉపయుక్త గ్రంథాలు


1. ఏ.వి. కోట్టిరెడ్డి : ఆధునిక ఐరోపా చరిత్ర
2. తెలుగు అకాడమి ప్రచురణ : ఆధునిక ఐరోపా చరిత్ర
3. తెలుగు అకాడమి ప్రచురణ : ఆధునిక ఐరోపా చరిత్ర
4. *C.J.H. Hayes : Modern Europe to 1870*
5. *C.D. Hazen : Europe Since 1815*
6. *Grant and Temperely : Europe in the 19th 20th Centuries*


— వి. వెంకటస్వామి.




THE UNIFICATION
OF ITALY

BRAOU

# భాగం: 6 – జర్మనీ ఏకీకరణ

విషయక్రమము

6. 0 లక్ష్యాలు
6. 1 పరిచయం
6. 2 16,17 శతాబ్దాలనాటి జర్మనీ
6. 3 ఆధునిక ప్రష్యా ఆధిక్యత
6. 3.1 మొదటి విలియం, 1861—88
6. 3.1.1 పార్లమెంటులో ఘర్షణ
6. 3.2 ఆటోవాన్ బిస్మార్క్, 1815—1891
6. 4 ఏకీకరణ యుద్ధాలు
6. 4.1 డెన్మార్క్‌తో యుద్ధం
6. 4.2 ఆస్ట్రియా – ప్రష్యా యుద్ధం, 1866
6. 4.3 ఫ్రాన్స్ – ప్రష్యా యుద్ధం 1870
6. 5 ఏకీకరణ సంపూర్తి
6. 6 ఏకీకరణ ప్రాముఖ్యం
6. 7 సంగ్రహంగా
6. 8 మీ అవగాహనను పరీక్షించుకోండి – జవాబులు
6. 9 పరీక్ష నమూనా ప్రశ్నలు
6.10 ఉపయుక్త గ్రంథాలు

## 6.0 లక్ష్యాలు

ఈ పాఠం చదివడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

1. 16, 17 శతాబ్దాల నాటి జర్మనీ పరిస్థితులను విశ్లేషించ గలగాలి.
2. జర్మనీ ఏకీకరణ స్వాతంత్ర్యసాధనకై తోడ్పడిన ముఖ్యాంశాలు.
3. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ నిర్వహించిన పాత్ర.

## 6.1 పరిచయం

19వ శతాబ్దం నాటి ముఖ్య రాజకీయ పరిణామాల్లో జర్మనీ ఏకీకరణ ఒకటి. శతాబ్దారంభంలో అనేక చిన్నచిన్న స్వతంత్ర రాజ్యాలుగా విభజించబడిన జర్మనీ, ప్రష్యా నాయకత్వంలో సమైక్య రాజ్యంగా రూపొందింది. ప్రష్యా ఛాన్సెలర్ బిస్మార్క్, జర్మనీ ఐక్యతా ఉద్యమంలో ప్రధానపాత్ర నిర్వహించాడు. ఈ విధంగా ఏర్పడిన ఐక్యజర్మనీ, రాజకీయంగా శక్తివంతమైన దేశంగా ఏర్పడి రెండవ ప్రపంచయుద్ధం వరకు ఐరోపా రాజకీయాల్లో కీలక పాత్రను నిర్వహించింది.

## 6.2 16, 17 శతాబ్దాలనాటి జర్మనీ

క్రీ.శ. 19వ శతాబ్ది ప్రారంభంలో ఇటలీ కేవలం ఐరోపాలో ఒక భూభాగంగా చులకన చేయబడితే, జర్మనీ

దేవునిచే శపించబడిన అస్తవ్యస్తమైన రాజకీయ విభాగంగా అనుకోవడం జరిగింది.

ఇంగ్లాండ్, ఫ్రాన్స్, స్పెయిన్‌ల వలె, జర్మనీ ఎన్నడూ ఒక జాతీయ రాజ్యము గాదు. దీనిలో పెద్దవి, చిన్నవి, మరీ చిన్నవి అయిన దాదాపు 350 రాజ్యాలు వుండేవి. ఈ విధంగా ఇది, తక్కిన ఐరోపా రాజ్యాల రాజకీయ విభాగాల కన్న భిన్నంగా వుండేది. అందుకే దానిని 'జర్మనీ' అనే దానికంటే ''జర్మనీయులు'' అనటం సబబు. ఈ రాజ్యాలన్నీ పవిత్ర రోమన్ సామ్రాజ్య అధీనంలో వుండేవి. మత సంస్కరణోద్యమ ఫలితంగా, పవిత్ర రోమన్ సామ్రాజ్యం క్షీణించి, ప్రష్యా, జర్మనీ రాజ్యాలలో బలీయ రాజ్యంగా రూపొందింది.

కాని ప్రష్యా, ఆస్ట్రియా పోటిని, వైరాన్ని ఎదుర్కొనక తప్పలేదు. ఆస్ట్రియా హాప్స్‌బర్గులు, పవిత్ర రోమన్ సామ్రాజ్య చక్రవర్తులు కూడా, హోహన్ జోలర్న్ రాజవంశం ప్రష్యాను పాలించేది. బెర్లిన్ పట్టణం కేంద్రంగా, బ్రాండన్‌బర్గుగా పిలవబడిన ప్రాంతము, ఈ ప్రష్యా రాజ్యానికి నాంది. ఫ్రెడరిక్ విలియమ్స్ (The Great Elector) హోహన్ జోలర్న్ వంశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశాడు. ఈతని కుమారుడైన రెండో ఫ్రెడరిక్ విలియం కాలంలో, ప్రష్యా రాజ్యం సుసంపన్నమైంది. ఇతని కుమారుడు, సుప్రసిద్ధుడైన ఫ్రెడరిక్ (The Great) మహాశయుని కాలంలో, ప్రష్యా, జర్మనీలో ప్రముఖరాజ్యంగా పరిణమించింది.

## 6.3 ఆధునిక ప్రష్యా ఆధిక్యత

నెపోలియన్ ఐరోపా ఖండంలో విజయఢంకా మ్రోగించే కాలంలో, జర్మనీలోని పెక్కు రాజ్యాలను జయించి, చిన్న సంస్థానాలను వీటితో సంలీనం చేసి, 37 రాజ్యాలతో జర్మనీని పునర్‌వ్యవస్థీకరించాడు. దీంతో, ఆస్ట్రియా అధిపత్యం అంతమైంది. నెపోలియన్ ఈ రాజ్యాలలో ఎన్నో ప్రజాహిత సంస్కరణలు ప్రవేశపెట్టి, ఒకే విధమైన పాలనా వ్యవస్థను గూడ ఏర్పాటుచేసాడు. మొట్టమొదటిసారి, ఈ చర్యలన్నీ జర్మనీలో మునుపెన్నడూ లేని జాతీయతాభావాన్ని అంకురింపచేసాయి. ఆధునిక జర్మనీ అవతరణకు, నెపోలియన్‌ను మూలపురుషుడుగా పేర్కొనవచ్చు.

కాని నెపోలియన్ సామ్రాజ్యం విచ్ఛిన్నమైన పిదప ఏర్పాటైన వియన్నా కాంగ్రెస్, ఆస్ట్రియా ఆధ్వర్యంలో జర్మన్ సమాఖ్యను ఏర్పరచింది. కరుడుగట్టిన అభివృద్ధి నిరోధకుడైన ఆస్ట్రియా ప్రధాని మెటర్నిక్, తన కారల్స్‌బాడ్ శాసనాల ద్వారా, జాతీయ, ఉదారవాద, విప్లవశక్తుల నోరునొక్కాడు.

ఐనా, క్రీ.శ. 1818లో ప్రష్యా నాయకత్వంలో, వివిధ జర్మన్ రాజ్యాల మధ్య, జోల్వెరిన్ (Zolleverein) అనే సుంకాల సంస్థను ఏర్పరచింది. స్వేచ్ఛావర్తక వ్యాపారాల ద్వారా, ఆర్థిక సహకారం పెంపొంది, ఈ రాజ్యాలలో ప్రష్యా ప్రతిష్ఠ పెరిగింది. ప్రష్యా ప్రతిష్ఠ, ఆస్ట్రియా అధిపత్యానికి గొడ్డలిపెట్టు. ఆస్ట్రియా క్రమంగా అధిక్యతను కోల్పోతూ వచ్చింది.

క్రీ.శ. 1830లో జర్మనీలో కూడ పెక్కు జాతీయ తిరుగుబాట్లు జరిగాయి. కాని, అవి విఫలమయ్యాయి. క్రీ.శ. 1848లో ఐరోపాలో సంభవించిన ఉదారవాద విప్లవాలు జర్మనీని గూడ ప్రభావితం చేసాయి. ప్రష్యారాజు నాలుగవ ఫ్రెడరిక్ విలియం, జాతీయ పార్లమెంట్‌ను ఫ్రాంక్‌ఫర్ట్‌లో సమావేశపరచాడు. ఈ పార్లమెంట్‌ను జర్మనీకి రాజ్యాంగాన్ని రూపొందించమని కోరాడు. జర్మనీకి ఆధిపత్యం వహించమని ఈ పార్లమెంట్ నాలుగవ ఫ్రెడరిక్ విలియంను కోరింది. కాని, ఆస్ట్రియా ప్రష్యాను ఓడించి, ఈ ప్రయత్నాలన్నిటినీ వమ్ముచేసింది. నిరాశచెందిన ఉదారవాదులు, ఇటలీ ఏకీకరణ విజయాన్ని శ్రద్ధాసక్తులతో గమనించారు. ఇంతలో క్రీ.శ. 1859లో, ఆస్ట్రియా సార్డీనియా చేతిలో ఓడింపబడి, బలహీనపడింది. దీనితో జర్మనీ ఏకీకరణ ప్రష్యా నాయకత్వంలోనే సాధ్యమని, ఆస్ట్రియాను జర్మన్ సమాఖ్యనుండి గెంటివేయడం అనివార్యమని, అలాంటిది తప్పక సంభవించాలని, జర్మనీ ప్రజలు విశ్వసించారు.

BRAOU

ఆస్ట్రియా క్రమంగా బలహీనపడి, జర్మనీలో ప్రష్యా ఆధిపత్యానికి తావు కల్పించింది. జర్మనీలోని ఉదారవాదులు, సనాతనులు, దేశభక్తులు అందరూ మనసారా జర్మనీ ఏకీకరణను వాంఛించారు. క్రీ.శ. 1861లో ప్రష్యారాజైన మొదటి విలియం ఏకీకరణకు కావలసిన నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకున్నాడు.

## 6.3.1 మొదటి విలియం 1861–1888

మొదటి విలియం సమర్థుడైన, పరిస్థితులకు తగిన ప్రష్యారాజు. ప్రష్యాకు గొప్ప భవిష్యత్తుందని, జర్మనీకి నాయకత్వం వహించగల స్థోమతుందని ప్రగాఢంగా నమ్మాడు. మతంపట్ల గౌరవం, విధినిర్వహణలో మొక్కవోని ధృఢవిశ్వాసం కలిగి, రాజరికం దైవాంశ సంభూతమని నమ్మాడు. ఇతడు సనాతనవాది. హోహెన్‌జోలర్న్ వంశంపేరు ప్రతిష్ఠలను ఇనుమడింప సంకల్పించి, సైనిక ఆధిక్యత ద్వారానే అది సాధ్యమౌతుందని నమ్మి, ప్రష్యాను తిరుగులేని సైనికశక్తిగా నిర్మించ నడుముకట్టాడు. మానవనైజాన్ని ఎరిగి, వివిధ ఉన్నత పదవులకు తగిన, సమర్థులైన వారిని ఎంపికచేశాడు. జర్మనీని పొందగోరే వారు దానిని జయించి తీరాలి. అది మాటలతో అయ్యే పనికాదని బాహాటంగా చెప్పాడు. ప్రష్యా సైన్యాన్ని సర్వసమర్థవంతంగా రూపొందింపదలచి, రూన్ అనే విశిష్ట వ్యక్తిని యుద్ధమంత్రిగా, వాన్‌మాల్టిక్ అనే యోధుని సైన్యాధిపతిగా నియమించి, ప్రష్యాలో నిర్బంధ సైనిక విధానాన్ని అమలు జరిపాడు.

### 6.3.1.1 పార్లమెంటుతో ఘర్షణ

మొదటి విలియం ప్రష్యా సైనికశక్తిని పెంచాలని ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదనను క్రీ.శ. 1861 ప్రష్యా పార్లమెంట్ (లాండ్‌టాగ్) ఒక సంవత్సరానికి అంగీకరించింది. కాని, క్రీ.శ. 1862లో రాజుపై ఒత్తిడితెచ్చి సంస్కరణలను పొందాలని భావించి, సైనిక పెంపు ప్రతిపాదనను తిరస్కరించింది. రాజు తను కోరినవిధంగా సైనిక పెంపు జరగాలని పట్టుబట్టాడు. కాని, లాండ్‌టాగ్‌లో సంఖ్యాబలమున్న ఉదారులు, సంస్కరణలు కావాలని పట్టుబట్టారు. దాంతో, ముందుకు కొనసాగని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులలో, లాండ్‌టాగ్ రద్దుచేయబడి, ఎన్నికలు నిర్వహించగా, నూతనంగా ఏర్పాటయిన లాండ్‌టాగ్‌లో ఉదారవాదులే అధిక సంఖ్యాకులైనారు. వీరంతా ఇంగ్లాండ్, ఇటలీలలో వలెనే, రాజ్యాంగబద్ధమైన రాజరికం ఏర్పడాలని పట్టుబట్టారు. దాంతో, రెండు వర్గాలు బలాబలాలు ప్రదర్శింప సిద్ధమైనారు. ఈ పరిస్థితి, ప్రష్యాను రాజకీయ సంక్షోభానికి గురిచేసింది. ఏమిచేయాలో రాజుకు పాలుపోలేదు. ఈ విషమ పరిస్థితిని ఎదుర్కొటానికి, రూన్ సలహాపై బిస్మార్క్‌ను క్రీ.శ. 1872లో మంత్రిగా నియమించాడు. చీకాకుకు గురైన తన రాజుకు "అవసరమైతే, నేను రాజుతోగూడ నాశనానికి సంసిద్ధుడనే. కాని, రాజు పార్లమెంట్ మధ్య సాగుతున్న బలాబలాల పోటీలో, రాజును ఒంటరివానిగా ఎన్నడూ చేయను" అని బిస్మార్క్ అభయహస్తమిచ్చాడు.

## 6.3.2 ఆటోవాన్ బిస్మార్క్ (1815–1898)

బిస్మార్క్ ఆధునిక ఐరోపా చరిత్రలో అందరినీ ఆకట్టుకొని,ప్రముఖపాత్ర నిర్వహించిన ధీరుడు. ఇతడు బెర్లిన్ సమీపంలోని ఒక గ్రామంలో ఏప్రిల్ మొదటి తేదీ, క్రీ.శ. 1815లో ప్రభు కుటుంబంలో జన్మించాడు. ఇతడు తండ్రి దేవాదారుఢ్యాన్ని, తల్లి సునిశిత మేధాసంపత్తిని వారసత్వంగా పొందాడు. ఇతని పూర్వీకులు భూస్వాములుగా, ఉన్నతోద్యోగులుగా ప్రముఖపాత్ర నిర్వహించారు. బెర్లిన్, గొటింజెన్ విశ్వవిద్యాలయాలలో విద్యనభ్యసించాడు. ప్రభుత్వోద్యోగంలో క్రమశిక్షణా రాహిత్యంవల్ల బర్తరఫ్ చేయబడ్డాడు. క్రీ.శ. 1847లో ఒక భూస్వామి కుమార్తెను వివాహమాడి, ఆమె ప్రభావంలో కరుడుగట్టిన సనాతనవాదిగా తయారయ్యాడు.

దౌత్య జీవితానికి తర్ఫీదు పొంది, ఫ్రాన్స్, ఇంగ్లాండ్‌లలో విస్తృతంగా పర్యటించాడు. క్రీ.శ. 1845లో పొమరేనియా రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనాడు. క్రీ.శ. 1847లో సామ్రాజ్య శాసనసభ ప్రతినిధి అయ్యాడు.

BRAOU

క్రీ.శ. 1849లో ప్రష్యా దిగువసభకు ఎన్నికైనాడు. క్రీ.శ. 1851లో ప్రష్యా రాయబారిగా నియమింపబడి, ఆ పదవిలో ఎనిమిది సంవత్సరాలు జర్మన్ సమాఖ్యలో ప్రష్యా ప్రతినిధిగా పనిచేస్తూ, ఆస్ట్రియాపై విముఖత పెంచుకున్నాడు. ఇదే కాలంలో జర్మనీలోని చిన్న రాజ్యాలతో మైత్రి నెరపి, వాటితో ఆర్థిక సంబంధాలను పటిష్టపరిచాడు. దీంతో, జర్మన్ రాజ్యాల్లో ప్రష్యా ప్రతిష్ఠ బలపడింది.

క్రీ.శ. 1859లో రష్యాకు ప్రష్యా రాయబారిగా వెళ్ళి, అక్కడ ఆ పదవిలో మూడేండ్లు కొనసాగాడు. ఈ మూడేండ్లలో, రష్యా మద్దతును పొందడమే గాక, రష్యా చక్రవర్తి మన్ననలకు పాత్రుడయ్యాడు. క్రీ.శ. 1862లో ఫ్రాన్స్‌లో కొద్దికాలమే ప్రష్యా రాయబారిగానున్నా, మూడవ నెపోలియన్ బలహీనతను బాగా పసిగట్టాడు.

క్రీ. 1862లో రూన్ సలహాపై, ప్రష్యా రాజు బిస్మార్క్‌ను మంత్రిగా నియమించాడు. ఇది రాజుకు ప్రష్యా శాసనసభ నుండి సవాలు ఎదురైన క్లిష్ట సమయం. మొదట్లో బిస్మార్క్‌ను రాజు సరిగా అంచనా వేయలేదు. అందుకే ఇతనిని అభివృద్ధి నిరోధకుడని, నెపోలియన్ ఆరాధకుడని అనడం జరిగింది. అయితే, యీ బిస్మార్క్ అనితర సాధ్యమైన జర్మనీ ఏకీకరణ కర్త అయ్యాడు. మంత్రిగా శాసనసభతో సామరస్య విధానాన్ని అమలు జరుపచూసాడు. కాని, ఇది విఫలం కావడంతో, తన విధాన ప్రకటన చేసాడు. "వర్తమానంలో బృహత్తర సమస్యలు, ఉపన్యాసాల వల్ల గాని, పార్లమెంట్ తీర్మానాలవల్ల గాని, పరిష్కరింపబడ జాలవు. కఠిన దండనీతే (Policy of Blood and Iron) తరుణోపాయమని ఉద్ఘాటించాడు.

ఉదారవాదులు వ్యతిరేకించినా, విమర్శించినా, దుయ్యబట్టినాఖాతరు చేయక, పార్లమెంట్ ప్రమేయం లేకుండా, బడ్జెట్ ప్రవేశ పెట్టకుండా, రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా, పన్నులు విధించి, వసూలు చేసి, నియంతృత్వపు పోకడలతో, సైనికాభివృద్ధిని సాధించాడు. ఈ విధంగా నాలుగేండ్లు ఎదురులేకుండా తన విధానాలను అమలుచేసాడు. పసలేని విధానాలతో పనులు సాధింపశక్యంగాదని, లక్ష్యసాధనే ముఖ్యమని గట్టిగా నమ్మాడు. ప్రష్యాలో ఉదారవాదులు వాక్శూరులే కాని, కార్యశూరులు కారని, శౌంప్రదాయ ప్రష్యా విప్లవానికి విరుద్ధమని, జర్మనీ ఐక్యత ప్రజలంతా మనసారా వాంఛిస్తున్నారని, అందుకై ఏ పద్ధతులు అనుసరించినా, ప్రజలు అభ్యంతరం చెప్పరనీ, ప్రజాభిప్రాయాన్ని బిస్మార్క్ సరిగ్గా అంచనా వేసాడు. సమైక్య జర్మనీ సాధనకు సైనిక బలమే గాక, జర్మనీలో ఆస్ట్రియా ఆధిక్యతను అంతమొందించాలని, అందుకు తగు ప్రయత్నాలు కొనసాగించాడు బిస్మార్క్. ఈ లక్ష్యసాధనలో అతడు మూడు యుద్ధాలు చేయవలసి వచ్చింది.

## I. మీ అవగాహనను పరీక్షించుకోండి

1. జొల్లవెరెన్ సాధించిన ముఖ్యఫలితమేది?
2. జర్మనీ ఐక్యతకు ప్రధానంగా అవరోధం కల్పించేది ఏ దేశమని బిస్మార్క్ భావించాడు.

## 6.4 ఏకీకరణ యుద్ధాలు

### 6.4.1 డెన్మార్క్‌తో యుద్ధం, 1864

ప్రష్యా, ఆస్ట్రియాను ఓడించ గలదనే నమ్మకం బిస్మార్క్‌కు కలిగింది. కాని, ఆస్ట్రియాను యుద్ధానికి 'కవ్వించాలంటే, ఏదో ఒక కారణం వుండాలి. ఆ కారణం కొరకే ఆస్ట్రియాతో కలిసి, డెన్మార్క్‌తో బిస్మార్క్ యుద్ధం చేయవలసి వచ్చింది.

BRAOU

దీనికి, బిస్మార్క్ షెల్స్‌విగ్ (Schelswig) హోల్‌స్టీన్ (Holstein) సమస్యను చక్కగా వినియోగించుకున్నాడు. ఇవి రెండూ డెన్మార్క్ అధీనంలో వున్నాయి. అయినా, వీటిలోని ప్రజలు అధిక సంఖ్యాకులు జర్మన్‌లు. క్రీ.శ. 1848 లోనే ఈ ప్రాంతాలు ఎవరికి చెందాలనే అంశంపై, డెన్మార్క్, జర్మనీల మధ్య వివాదమేర్పడింది. డెన్మార్క్ రాజైన ఏడో ఫ్రెడరిక్, షెల్స్‌విగ్‌ను తన రాజ్యంలో కలుపుకోజూచాడు. షెల్స్‌విగ్ ఇందుకు విరుద్ధంగా తిరుగుబాటు చేసింది. ప్రష్యా దీనిని సమర్థించింది. ప్రష్యా సమర్థింపును ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు వ్యతిరేకించాయి. ఈ దేశాలు, ఇది వియన్నా కాంగ్రెస్ ఏర్పాటుకు భంగమని వాదించాయి. దీంతో క్రీ.శ. 1852 సంవత్సరపు లండన్ సంధి ప్రకారం, రాజీ మార్గంగా ఈ రెండు ప్రాంతాలను డెన్మార్క్‌తో సంలీనం చేయకూడదని అంగీకరించబడింది. కాని, క్రీ.శ. 1863లో ఈ అంగీకారాన్ని త్రోసిపుచ్చి, డేనిష్ ప్రజల కోరికపై నూతన రాజు తొమ్మిదో క్రిష్టియన్, ఈ ప్రాంతాలను డెన్మార్క్‌తో కలిపివేశాడు. జర్మన్ జాతి ప్రజలు యీ చర్యను గర్హించారు. నూతన ప్రష్యా సైన్య శక్తిని, పాటవాన్ని పరీక్షించడానికి ఇది ఒక అదనుగా ఎంచిన బిస్మార్క్, ఆస్ట్రియాతో కలిసి డెన్మార్క్ రాజును బెదిరించాడు. కాని, డెన్మార్క్ రాజు ఈ బెదిరింపులను నిర్లక్ష్యం చేసాడు. ఆస్ట్రియా, ప్రష్యాలు క్రీ.శ. 1864లో అక్టోబర్‌లో డెన్మార్క్‌ను ఓడించి, వియన్నా సంధి ద్వారా డెన్మార్క్ ఈ ప్రాంతాలను వదులుకునేటట్టు చేసాయి. ఈ సంస్థానాల పంపకంలో ఆస్ట్రియాతో తానాసించిన విధంగా యుద్ధం తప్పదని, బిస్మార్క్ భావించాడు. కాని, యుద్ధానికి సిద్ధంగా లేని ఆస్ట్రియా, గాస్టీన్ (Gastein) తాత్కాలిక ఒప్పందాన్ని ప్రష్యాతో కుదుర్చుకుంది. దీని ప్రకారం, షెల్స్‌విగ్ ప్రష్యా పాలనలోను, హోల్‌స్టీన్ ఆస్ట్రియా అధీనంలోను తాత్కాలికంగా వుంటాయి. ఈ సమస్యను భవిష్యత్తులో డయట్‌కు నివేదించరాదు. ఈ ఏర్పాటు బిస్మార్క్ దౌత్య విధానానికి విజయమని చెప్పొచ్చు.

## 6.4.2. ఆస్ట్రియా – ప్రష్యా యుద్ధం 1866

BRAOU

ఆస్ట్రియా యుద్ధానికి దిగటానికి ముందు, దానిని బిస్మార్క్ ఐరోపాలో ఏకాకిని చేసాడు. ఆస్ట్రియా వర్తక వ్యాపారాలపై విధించిన నిర్బంధాలు ఇంగ్లాండ్‌కు సమ్మతంగా లేవు. ప్రష్యా యొక్క స్వేచ్ఛా వ్యాపార పద్ధతి, ఇంగ్లాండ్‌కు అనుకూలమైంది. అందువలననే, ఇంగ్లాండ్‌లో ప్రజాభిప్రాయం ప్రష్యాకు అనుకూలంగా వుంది. కనుక, ప్రష్యాకు ఇంగ్లాండ్ నుండి ఎట్టి బెడద లేదు. రష్యా ఆస్ట్రియా తనకు క్రిమియా యుద్ధంలో సాయపడలేదని గుర్రుగా వుంది. అంతే గాకుండా, పోలెండ్‌లో తిరుగుబాటును అణచడానికి రష్యాకు సహాయపడగలనని, బిస్మార్క్ రష్యాను ఆకట్టుకున్నాడు. ఇక ఫ్రాన్స్ ఆస్ట్రియా కన్నా, ప్రష్యానే ఎక్కువగా ద్వేషించినా, రైన్ ప్రాంతంలో సమైక్య జర్మనీ ఏర్పడడం, ఫ్రాన్స్‌కు ఇష్టంలేకున్నా, బిస్మార్క్ పిరికివాడైన మూడవ నెపోలియన్ నుండి ఎలాంటి ప్రమాదాన్ని శంకించలేదు. ఎందుకైనా మంచిదని, మూడవ నెపోలియన్‌కు, జర్మనీలో జోక్యం చేసికోకపోతే కొంత ప్రతిఫలం ముట్టచెప్ప గలనని, ఆశ కల్పించాడు. ఆస్ట్రియా అధీనంలోని వెనీషియాను ఆశించిన ఇటలీ, ప్రష్యా పక్షాన చేరింది.

ఈ విధంగా ఒంటరైన ఆస్ట్రియాపై యుద్ధం ప్రకటించడానికి, బిస్మార్క్ సన్నాగం పన్నాడు. ఆస్ట్రియా పాలనకు విరుద్ధంగా హోల్‌స్టీన్‌లో కుతంత్రాలు పన్ని, అలజడులను లేవదీసాడు. దానిని నిరసించిన ఆస్ట్రియా, ఫ్రాంక్‌ఫర్ట్‌లోని జర్మనీ సమాఖ్య పార్లమెంటుకు ఫిర్యాదుచేసింది. ఈ ఫిర్యాదు కారణంగా ఆస్ట్రియా గాస్టీన్ ఒప్పందాన్ని ఉల్లంఘించిందనే నెపంతో, ప్రష్యా సైన్యాలు హోల్‌స్టీన్‌ను ఆక్రమించుకున్నాయి. అంతే గాకుండా, జర్మన్ సమాఖ్యలో ఆస్ట్రియా సభ్యత్వాన్ని రద్దుచేస్తూ, ఒక క్రొత్త సమాఖ్య ప్రణాళికను ప్రష్యా ప్రతిపాదనను తిరస్కరించమని, హోల్‌స్టీన్ ప్రష్యా జోక్యాన్ని నిరోధించడానికై, జర్మన్ రాజ్యాలు తమ సైన్యాలను సమీకరించాలని డయట్ ఆదేశించాలని, ఆస్ట్రియా డయట్‌ను కోరింది. ప్రష్యా ఆధ్వర్యంలో ఏర్పడే సమైక్య జర్మనీలో తమ అధికారాలు క్షీణించగలవని భావించిన జర్మన్ రాజ్యాలు, ఆస్ట్రియా ప్రతిపాదనను సమర్థించాయి. ఈ సమర్థన, ఆస్ట్రియా మరికొన్ని జర్మన్ రాజ్యాలు ప్రష్యాపై తలపెట్టిన సంయుక్త

దండయాత్రగా, బిస్మార్క్ ప్రపంచానికి చాటాడు. స్వీయ రక్షణకై యుద్ధం చేయక ప్రష్యా తప్పదన్నట్లు, ప్రపంచాన్ని భ్రమింపచేసాడు.

అంతా బిస్మార్క్ పథకం ప్రకారమే జరిగింది. ప్రష్యా, ఇటలీలు ఒకవైపు, ఆస్ట్రియా, చిన్న జర్మన్ రాజ్యాలు మరోవైపు, క్రీ.శ 1866లో యుద్ధానికి తలపడ్డాయి. దీనినే ఏడు వారాల యుద్ధమని కూడా అంటారు. సైనిక పాటవానికి పేరు గాంచిన ప్రష్యా సైన్యం, ఆస్ట్రియాను క్రీ.శ. 1866 జూలై మూడవ తేదీన ''సడోవా'' వద్ద (Sadowa) యుద్ధంలో ఓడించింది. ఓడిన ఆస్ట్రియా సంధికై వేడింది ప్రేగ్ సంధిప్రకారం, ఆస్ట్రియా, ప్రష్యాకు హోల్‌స్టీన్‌ను, ఇటలీకి వెనీషియాను దత్తం చేసింది. 2) జర్మన్ సమాఖ్య రద్దుకు, ప్రష్యా నాయకత్వంలో ఉత్తర జర్మన్ సమాఖ్య ఏర్పాటుకు అంగీకరించింది. 3) ఈ సమాఖ్యలో ఆస్ట్రియాకు సభ్యత్వముండదు.

ఇదే అదనని బిస్మార్క్, చిన్నజర్మన్ రాజ్యాలలో పెక్కింటిని, షెల్స్‌విగ్, హోల్‌స్టీన్‌లను, హనోవర్ రాజ్యాన్ని, నస్సౌ, హెస్సెకాసెల్ సంస్థానాలను, ఫ్రాంక్‌ఫర్ట్ నగరాన్ని, ప్రష్యాలో సంలీనం చేసాడు. ఈ ప్రాంతాల చేరికతో, ప్రష్యా రాజ్యం 50 లక్షల క్రొత్త జనాభాను, 27 వేల చదరపు మైళ్ళ భూభాగాన్ని సంపాదించింది. క్రీ.శ. 1867 నాటికి, మెయిన్ నది ఉత్తరాన వున్న ఇంకో 20 రాజ్యాలతో, ఉత్తర జర్మన్ సమాఖ్య ఏర్పడింది. ప్రష్యా రాజు ఈ సమాఖ్య అధ్యక్షుడు. అధ్యక్షుడు ఈ సమాఖ్య విదేశీ వ్యవహారాలను నిర్వహిస్తాడు. ఆస్ట్రియాను పూర్తిగా ఓడించిన ప్రష్యా, జర్మనీ సమైక్యతను చాలావరకు సాధించింది.

కాని, దక్షిణ జర్మనీలోని బవేరియా, వర్టెంబర్గ్, బేడన్, హెస్సె రాజ్యాలు స్వతంత్రంగా వుండిపోయాయి. తమ ఉనికి, ప్రాముఖ్యత తగ్గుతుందనే భయంతో ఈ రాజ్యాలు, ప్రష్యాతో చేర ఇష్టపడలేదు. బిస్మార్క్ తెలివిగా వీటిపట్ల స్నేహధోరణి అవలంబించి, రక్షణ సంధులు చేసికొన్నాడు. ఇతడు ఉదారవాదులతో గూడ మైత్రినెరపి, పెక్కు ఉదారవాద సంస్కరణలను తలపెట్టాడు. ఈ ఉదారవాదులు కూడ బిస్మార్క్ విధానాన్ని సమర్థించారు. ఈ చర్యలు బిస్మార్క్ రాజనీతిజ్ఞకు చక్కని నిదర్శనాలు.

## 6.4.3 ఫ్రాన్స్ – ప్రష్యా యుద్ధం 1870

ఆస్ట్రియా పరాజయంతో, ప్రష్యా ఆధ్వర్యంలో జర్మనీ ఏకీకరణను నిరోధించగల రాజ్యం, ఫ్రాన్స్ మాత్రమేనని బిస్మార్క్ అభిప్రాయపడ్డాడు. క్రీ.శ. 1867–70 సంవత్సరాల మధ్య, దక్షిణ జర్మన్ రాజ్యాలకు ఆర్థిక సైనిక సహాయాలను అందచేసి, బిస్మార్క్ వాటిని ప్రష్యాకు అనుకూలంగా మార్చాడు. ఈ పరిస్థితిని గమనించిన మూడవ నెపోలియన్ దక్షిణ జర్మన్ రాజ్యాలను, ఉత్తర జర్మన్ సమాఖ్యతో సంలీనం చేయవద్దని హెచ్చరించాడు.

ఫ్రాన్స్‌తో యుద్ధం తప్పదని, అది ఆనాటి చరిత్ర గమనంలో ఇమిడివుందని, బిస్మార్క్ నమ్మాడు. కనుక ఫ్రాన్స్‌తో యుద్ధాన్ని వాంఛించాడు. ప్రష్యా, ఫ్రాన్స్‌తో యుద్ధానికి తలపడితే, ప్రష్యా సైనిక శక్తి ఫ్రాన్స్‌ను ఓడించగలదని, ఇందుమూలంగా దక్షిణ జర్మనీ రాజ్యాలలో జాతీయతా భావాన్ని, దేశభక్తిని ప్రేరేపించగలరని, అలాంటి పరిస్థితి ఆ రాజ్యాలను ప్రష్యాతో సంలీనం చేసి, జర్మనీ ఏకీకరణ చేయటానికి అనువుగా వుంటుందని బిస్మార్క్ సరిగ్గా ఊహించాడు. ఫ్రాన్స్‌లో కూడ జనాభిప్రాయం ప్రష్యాపై యుద్ధానికి సుముఖంగా వుంది. ఈ విషయం వాల్గో పాఠంలో వివరించడం జరిగింది.

బిస్మార్క్ తన తెలివితేటలచే ఫ్రాన్స్‌ను ఐరోపాలో ఏకాకిని చేసాడు. ఇటలీకి, రష్యాకు ఫ్రాన్స్ అంటే శత్రుభావముందని వాల్గో పాఠంలో వివరించబడింది. ఆశలు చూపి, ఆస్ట్రియాను ఆకట్టుకున్నాడు బిస్మార్క్.

స్పెయిన్‌లోని రాజకీయ పరిణామాలు, ప్రష్యా–ఫ్రాన్స్‌ల మధ్య యుద్ధానికి కావలసిన పరిస్థితి కలుగజేసినాయి.

స్పెయిన్ ప్రజలు తమ రాణి రెండో ఇసబెల్లాపై తిరగబడి, హోహెన్ జోలర్న్ వంశస్థుడైన ''లియోపోల్డ్''ను రాజుగా ఆహ్వానించారు. మొదట అతడు నిరాకరించినా, రెండోసారి బిస్మార్క్ సలహామేరకు స్పెయిన్ అభ్యర్ధనను అంగీకరించాడు. ప్రష్యా ప్రాబల్యం మరీ పెరుగుతుందని భావించిన ఫ్రాన్స్, దీనికి తీవ్ర అభ్యంతరం తెలిపింది. లియోపోల్డ్ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నాడు. కాని, దీంతో తృప్తిపడని మూడవ నెపోలియన్, భవిష్యత్తులో కూడ హోహెన్‌జోలర్న్ వంశస్థులెవ్వరూ స్పెయిన్ రాజ్యపాలనను స్వీకరించరాదనే వాగ్దానాన్ని ప్రష్యన్ రాజు నుండి రాబట్టమని, ఫ్రెంచి రాయబారిని ఆదేశించాడు. ఫ్రెంచి రాయబారి ''ఎమ్స్'' అనేచోట, ప్రష్యా రాజుతో సమావేశమయ్యాడు. కాని, ఈ సమావేశంలో ఏ నిర్ణయం తీసికోబడలేదు.

ఈ విషయం తెలుసుకున్న బిస్మార్క్, ప్రష్యా సైన్యాధిపతులతో సంప్రదించి, ఫ్రాన్స్‌కు తమ రాయబారి ప్రష్యారాజుచే అవమానింపబడ్డాడన్న అర్థం వచ్చేటట్లు, ఎమ్స్ టెలిగ్రాం పంపాడు. ఫ్రెంచి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న ఫ్రెంచి ప్రజలు కోపోద్రిక్తులై, తమ చక్రవర్తి మూడవ నెపోలియన్‌ను, ప్రష్యాపై యుద్ధం ప్రకటింపచేసారు. బిస్మార్క్ తెలివిగా పన్నిన పన్నాగమనే వలలో మూడవ నెపోలియన్ పడ్డాడు. ఫ్రాన్సే యుద్ధానికి దిగిందని ఐరోపాఖండాన్ని బిస్మార్క్ బుకాయింప వీలు కలిగింది.

క్రీ.శ. 1870 జూలైలో ఫ్రాన్స్—ప్రష్యాల మధ్య యుద్ధం మొదలైంది. ఉత్తర జర్మన్ సమాఖ్యలే గాక, దక్షిణ జర్మనీలోని నాల్గు రాజ్యాలు కూడ ప్రష్యాకు అండగా నిలిచాయి. ప్రష్యా సైనిక ధాటికి ఆగలేక, ఫ్రాన్స్ ఎన్నో యుద్ధాలలో ఓడిపోయింది. అయితే అతిముఖ్యమైన సెడాన్ (Sedan) యుద్ధంలో, ఫ్రాన్స్ ఘోర పరాజయం పొందగా, మూడవ నెపోలియన్ ప్రష్యా సైన్యాలకు లొంగిపోయాడు. ఈ యుద్ధాన్ని గురించి, నాల్గో పాఠంలో గూడ వివరించడం జరిగింది.

ఫ్రాన్స్‌లో మూడో రిపబ్లిక్ ఏర్పాటైంది. ఈ నూతన ప్రభుత్వం యుద్ధాన్ని కొనసాగించింది. బిస్మార్క్, ప్రష్యాసేనలు పారిస్ నగరాన్ని వశపరచుకోవాలని పట్టుబట్టాడు. ఫ్రెంచివారు ప్రతిఘటించడంతో, పారిస్ నగర ముట్టడి ప్రారంభమైంది. బిస్మార్క్ 'ఆల్‌సేస్—లొరైన్' ప్రాంతాలను కోరాడు. కాని, ఒక అంగుళం ఫ్రెంచి భూమైనా, ఫ్రెంచి కోటలోని ఒక చిన్నరాయైనా ప్రష్యాకు లభించదని ఫ్రాన్స్ మొరాయించడంతో, యుద్ధం క్రీ.శ. 1871 వరకు కొనసాగింది. ఏమైనా చివరకు, ఫ్రాన్స్ ప్రష్యాచే ఓడింపబడి, పారిస్ నగరం లొంగిపోయింది. ఓడిన ఫ్రాన్స్, ప్రష్యాతో ఫ్రాంక్‌ఫర్టు సంధికి అంగీకరించింది. ఈ సంధిప్రకారం, ఫ్రాన్స్ ఆల్‌సాస్ భూభాగాన్నంతటినీ, లొరైన్ తూర్పు ప్రాంతాన్ని జర్మనీకి యిచ్చివేసింది, ఇంతేగాక, ఒక పెద్దమొత్తాన్ని యుద్ధ నష్టపరిహారంగా చెల్లించవలసి వచ్చింది. ఈ మొత్తం చెల్లింపబడేవరకు, జర్మన్ సైన్యాలు ఫ్రాన్స్ ఉత్తరభాగాన్ని ఆక్రమించుకుంటాయి.

BRAOU

## 6.5 ఏకీకరణ సంపూర్తి

ఫ్రాన్స్ పరాజయంతో, సమైక్య జర్మనీ బిస్మార్క్ వేసిన ప్రణాళిక ప్రకారం రూపుదాల్చింది. యుద్ధకాలంలో ప్రష్యాకు అండగా నిలిచిన దక్షిణ జర్మన్ రాజ్యాలతో, బిస్మార్క్ సంధిన ఒడంబడికలు చేసికొన్నాడు. దీంతో, ప్రష్యా ఆధ్వర్యంలోని ఉత్తర జర్మన్ సమాఖ్య మహాసామ్రాజ్యంగాను, ప్రష్యా రాజు చక్రవర్తిగాను రూపొందారు. ఏ ఫ్రాన్స్ రెండు శతాబ్దాల క్రితం జర్మనీని ఓడించి, విభజించి, అవమానపరిచిందో, ఆ ఫ్రాన్స్‌లోని వర్సే రాజప్రసాదంలోని పేరుగాంచిన అద్దాల భవనంలో, జర్మన్ సామ్రాజ్య ప్రారంభోత్సవం జరగడ, అమోఘమైన చారిత్రక సంఘటన గదా! ఈ విధంగా బిస్మార్క్ నాయకత్వంలో, ప్రష్యా ఆధ్వర్యంలో జర్మనీ ఏకీకరణ

 సాధించుకుంది.

## 6.6 ఏకీకరణ ప్రాముఖ్యం

జర్మనీ ఏకీకరణతో ప్రష్యా సైనికపాటవం ప్రస్ఫుటమైంది. జర్మనీ రాజ్యాలలో ఆస్ట్రియా బలహీనత విదితమై, ప్రష్యా ఆధిక్యత వెల్లడైంది. కొన్ని దశాబ్దాలుగా విభజింపబడి, దోచుకోబడి, విదేశీ జోక్యానికిలోనై, ఆర్థికంగా, రాజకీయంగా నలిగిపోయిన జర్మన్ జాతి, ఐక్యమై, సజీవమై, పటిష్టమై, ఐరోపా రాజ్యాలన్నింటిలోను అగ్రరాజ్యంగా రూపొందింది. ఈ సమైక్య జర్మన్ రాజ్యం, కొద్దికాలంలోనే ప్రపంచ రాజ్యాలన్నింటిని భయవిభ్రాంతులను గావించింది.

## II. మీ అవగాహనను పరీక్షించుకోండి

1. ఆస్ట్రియా -- ప్రష్యా యుద్ధం తర్వాత జరిగిన సంధి ఏది?
2. బిస్మార్క్, ఫ్రాన్స్ – ప్రష్యాల మధ్య యుద్ధం జరగాలని ఎందుకై ఆకాంక్షించాడు? దానికై ఏ ప్రయత్నాలు చేశాడు?

## 6.7 సంగ్రహంగా

1. 19వ శతాబ్దానికి పూర్వం జర్మనీ చిన్నచిన్న స్వతంత్ర రాజ్యాలుగా విభజింపబడి యుండేది. 16,17 శతాబ్దాల్లో జర్మనీ రాజ్యాల యందు ఆస్ట్రియా ఆధిపత్యం అధికంగా ఉండేది.
2. జర్మనీ ఏకీకరణ, చిన్నచిన్న జర్మన్ రాజ్యాలు ప్రష్యాతో విలీనం కావడంతో ఆరంభమైంది.
3. మొదటి విలియం, రెండవ విలియం చక్రవర్తుల వద్ద చాన్సలర్‌గా పనిచేసిన బిస్మార్క్ జర్మనీ ఏకీకరణకు ప్రధాన శిల్పిగా చెప్పవచ్చు.
4. మూడు యుద్ధాలు

(i) 1864లో డెన్మార్క్‌తో యుద్ధం

(ii) 1866 ఆస్ట్రియా — ప్రష్యా యుద్ధం

(iii) 1870 ప్రష్యా — ఫ్రాన్స్ యుద్ధం. ఈ యుద్ధం వలన జర్మనీ ఏకీకరణ జరిగింది.

## 6.8 మీ అవగాహనను పరీక్షించుకోండి — జవాబులు

I 1. "జోల్వెరెన్" జర్మన్ రాజ్యాలను సమైక్య పరిచింది.

2. ఆస్ట్రియా.

II 1. ప్రాగ్ సంధి.

2. ఫ్రాన్స్ నుండి, అల్సాస్, లొరెన్ ప్రాంతాలను పొందాలని, ప్రష్యా గౌరవ ప్రతిష్ఠలను శక్తిసామర్థ్యాలను ఇనుమడింప జేయాలని, ఫ్రాన్స్‌తో యుద్ధాన్ని కాంక్షించాడు. అందుకు తగినట్లు వ్యవహరించాడు.

B R A O U
Dr. BRAOU LIBRARY
Acc. No: CM 0463
Class No: 900 చరిత్ర

## 6.9 పరీక్షా నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. మొదటి విలియం యొక్క గుణగణాలు, లక్ష్యాలు, వాటి సాధనకు అతడు ఏ విధంగా ప్రారంభించింది తెలుపండి.
2. బిస్మార్క్ యొక్క జీవిత విశేషాలను విధాన, లక్ష్య ప్రకటనలను విశ్లేషించుము.
3. జర్మనీ ఏకీకరణ ప్రయత్నంలో బిస్మార్క్ చేసినయుద్ధాలు, వాటి ఫలితాలను సంక్షిప్తంగా వర్ణించుము.
4. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ యొక్క దౌత్యనీతి (diplomacy) ఎట్లు ప్రస్తుటమైందో పరిశీలించుము.

II దిగువ ప్రశ్నలకు 10 పంక్తులలో జవాబులు వ్రాయండి.

1. క్రీ.శ. 16,17 శతాబ్దాలనాటి జర్మనీ రాజకీయ పరిస్థితిని తెలుపుము.
2. 19వ శతాబ్ది మొదటిఅర్ధభాగంలో జర్మనీలో సంభవించిన రాజకీయమార్పులను సూచించుము.
3. డెన్మార్క్‌తో ప్రష్యా – ఆస్ట్రియాలు జరిపిన యుద్ధకారణాలు, ఫలితాలను పేర్కొనుము.
4. ఆస్ట్రియా – ప్రష్యా యుద్ధ కారణాలు, ఫలితాలను సంక్షిప్తంగా వివరించుము.
5. ఫ్రాన్స్ – ప్రష్యా యుద్ధకారణాలు, ఫలితాలను క్లుప్తంగా వర్ణించుము.

## 6.10 ఉపయుక్త గ్రంథాలు


1. *Great & Temperley* : *Europe in the nineteenth and twentieth centuries*
2. *Hazen, C.D.* : *Modern Europe*
3. *Hayes, C.J.H.* : *Modern Europe up to 1870*
4. *Ceonard W.Lowic & Robert Woefson* : *Years of Nationalism*
5. *Taylor, A.J.O.* : *European History 1815-1890*; *Bismarc: The man and the States-man.*


— వి.వెంకటస్వామి.

B R A O U




THE UNIFICATION OF GERMANY

# భాగం: 7 – జర్మనీ సామ్రాజ్యపు అంతరంగిక విదేశీ విధానాలు 1871 – 1914

విషయక్రమము

7. 0 లక్ష్యాలు
7. 1 పరిచయం
7. 2 జర్మనీ ప్రష్యా సామ్రాజ్య ఆధిపత్యంలో
7. 3 మొదటి విలియం
7. 4 ఛాన్స్‌లర్‌గా బిస్మార్క్ 1871–90
7. 4.1 అంతరంగిక విధానాలు
7. 4.1.1 న్యాయవ్యవస్థ
7. 4.1.2 సైనిక సంస్కరణలు
7. 4.1.3 రాజకీయ పక్షాలు
7. 4.1.4 చర్చితో తగాదా (కుల్‌కూర్ కాంఫ్)
7. 4.1.5 సామ్యవాదులతో సంఘర్షణ
7. 4.1.6 ఆర్థిక విధానాలు
7. 4.1.6.1 ప్రభుత్వ సామ్యవాదం
7. 4.1.6.2 జాతీయ ఆర్థిక విధానం
7. 4.1.6.3 సుంకాల విధానం
7. 5.0 విదేశీ విధానం
7. 5.1 సామ్రాజ్యవాదం
7. 5.2 ముగ్గురు చక్రవర్తుల సమితి
7. 5.3 ఆస్ట్రో – జర్మన్ మైత్రి
7. 5.4 త్రిరాజ్య కూటమి
7. 5.5 బిస్మార్క్ – ఇంగ్లాండ్
7. 5.6 విమర్శ
7. 6.0 బిస్మార్క్ బర్తరఫ్
7. 7.0 బిస్మార్క్ – సమీక్ష
7. 8 రెండో విలియం 1888–1918
7. 8.1 ప్రకటనలు
7. 9.0 బిస్మార్క్ తర్వాత ఛాన్స్‌లర్స్
7. 9.1 కాప్రివి, 1890–94
7. 9.2 హోహన్ లోహ్, 1891–1900
7. 9.3 బర్లో
7. 9.4 బెథ్ మాన్ – హోల్‌వెగ్
7.10 పారిశ్రామిక ప్రగతి
7.11 సామ్యవాద ప్రజాస్వామ్య పార్టీ
7.12 సంగ్రహంగా

7.13 మీ అవగాహన పరీక్షించుకోండి
7.14 పరీక్షా నమూనా ప్రశ్నలు
7.15 ఉపయుక్త గ్రంథాలు

## 7.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

1. బిస్మార్క్ అంతరంగిక విదేశీ విధానాలను విమర్శనాత్మకంగా విశ్లేషించుట.
2. జర్మనీలో బిస్మార్క్ పాత్రను విమర్శనాత్మకంగా పరిశీలించాలి.
3. 1871, 1914 మధ్య జర్మనీ సామ్రాజ్యపు ప్రగతికి తోడ్పడిన అంశాలను విశ్లేషించుట.

## 7.1 పరిచయం

1871 మరియు 1914 మధ్య జర్మనీలో అనేక ముఖ్యమైన, రాజకీయ సైనిక, ఆర్థిక మార్పులు జరిగాయి. బిస్మార్క్ అంతరంగికు విదేశీ విధానాలు 1871 నుండి 1898 అతని అంతరంగిక సంపూర్ణాధికారం జర్మనీదేశాన్ని బలపరచడమే గాక, ఐరోపాలో దాన్ని శక్తివంతమైన దేశంగా రూపొందించింది. ఈ విధంగా ఏర్పడిన జర్మనీ సామ్రాజ్యం, బిస్మార్క్ విధానాలు నుండి ఉత్పన్నమై, ఐరోపా రాజకీయాలపై ఆధిపత్యం సాగించింది.

BRAOU

## 7.2 ప్రష్యా ఆధిపత్యంలో జర్మన్ సామ్రాజ్యం

జర్మనీ ఏకీకరణ క్రీ.శ. 19వ శతాబ్దపు అతి ముఖ్య రాజకీయ పరిణామాలలో ఒకటి. జర్మన్ సామ్రాజ్యస్థాపన, అంతర్జాతీయ రాజకీయాలలో ఒక నూతన శకానికి నాంది పలికింది.

ఈ జర్మన్ సామ్రాజ్య భవితవ్యాన్ని రెండు దశాబ్దాలకాలం, మొదటి విలియం చక్రవర్తి, ఆయన ప్రధానమంత్రి బిస్మార్క్, విశేషంగా ప్రభావితం చేసారు. ఈ నూతన సామ్రాజ్యం 25 దేశాల సమాఖ్య. ప్రష్యా వీటన్నిటిలో అతి పెద్దది, విశేషాధికారాలు గలది కూడ. నూతన రాజ్యాంగం ప్రకారం హోహెన్‌జోలర్న్ రాజవంశస్థుడైన ప్రష్యారాజు జర్మన్ సామ్రాజ్యానికి చక్రవర్తి. ప్రధానమంత్రి చక్రవర్తికే బాధ్యుడు. అతనిని నియమించే అధికారం గాని, తొలగించే శక్తిగాని ఆయన ఒక్కనికే కలదు. చక్రవర్తి ఆదేశానుసారం, ప్రధానమంత్రి సామ్రాజ్య విధానాలు నిర్వర్తించేవాడు. మిగతా మంత్రులందరూ ప్రధానమంత్రికి లోబడి, విధులను నిర్వర్తించవలసిందే. ప్రష్యా సైనికపద్ధతే, సామ్రాజ్య పద్ధతిగా కొనసాగుతుంది. అధికారాలన్నీ చక్రవర్తి చేతిలో కేంద్రీకృతమైనందున, శాసన సభకున్న పరిమితాధికారాలతో చక్రవర్తిని అదుపులో పెట్టుట, అసాధ్యమైంది. యుద్ధ ప్రకటన, శాంతి ఒప్పందాలను చక్రవర్తే చేసేవాడు. సైనిక దళాలు అతని అధీనంలో వుండేవి. అవి అతనికే లొంగివుండాలి. సామ్రాజ్యంలోని సమాఖ్య రాజ్యాల పరిపాలకులకు సైన్యంపై ఎలాంటి అజమాయిషీ లేదు. ఈ విధంగా చక్రవర్తి సర్వాధికారైనాడు.

చక్రవర్తి సామ్రాజ్యానికి సర్వాధికారైనా, మిగతా రాజ్యాల పాలకుల అధికారాలు గూడ వారి ప్రాంతాలలో కొనసాగాయి. ఈ రాజ్యాల ప్రభుత్వాలు తమ పరిధిలోని ప్రాంతాలలో విద్య, ప్రజారోగ్యం మొదలైన విషయాలలో స్వతంత్రంగా వ్యవహరించేవి.

సామ్రాజ్య శాసనాధికారం 'రీష్‌స్టాగ్' (Reichstag) 'బుండేస్రాత్' (Bundesrat) అనే రెండు సభలకు చెందుతుంది. 'రీష్‌స్టాగ్' సభ్యత్వం జనాభాపైనా, 'బుండేస్రాత్' సభ్యత్వం వివిధ జర్మన్ రాష్ట్రాలపైన ఆధారపడి వుంటుంది. "రీష్‌స్టాగ్" కంటే ఇది ముఖ్యమైనది. దీని అనుమతిలేనిదే, సామ్రాజ్యానికి సంబంధించిన చట్టాలు చేయబడవు. దీనిలో ప్రష్యాకు ప్రాతినిధ్యం హెచ్చు. సభ్యులలో చాలమంది ప్రష్యా నుండి తీసికోబడిన వారే. అందుకే, ప్రష్యా పలుకుబడి హెచ్చుగా వుండేది. పదాతి, నౌకదళాలకు సంబంధించిన ఏ ప్రతిపాదనైనా, ప్రష్యా 'వీటో' చేయవచ్చు సామ్రాజ్య రాజ్యాంగానికి ప్రతిపాదింపబడే ఏ సవరణనైనను, ప్రష్యా తిరస్కరించవచ్చు.

'రీష్‌స్టాగ్'కు పరిమితాధికారాలు మాత్రమే కలవు. కొత్తపన్నులు వేయటానికి దీని అనుమతి అవసరం. అమలులో వున్న పన్నులను కొనసాగించటానికి దీని అనుమతి అవసరం లేదు. అయితే, క్రొత్త శాసనాలు రూపొందింపబడటంతో, ఈ రెండు సభలకు సమాన ప్రాముఖ్యం కలదు. ఈ సామ్రాజ్యం కొనసాగినంత కాలం (క్రీ.శ. 1870–1914) సామ్రాజ్య విషయంలో ఇద్దరు వ్యక్తులు విశేషాధికారాలను చెలాయించారు. ఒకరు, సామ్రాజ్య ప్రధానమంత్రి బిస్మార్క్ (క్రీ.శ. 1870–1890), మరొకరు, రెండో విలియం చక్రవర్తి (క్రీ.శ. 1888–1918).

## 7.3 మొదటి విలియమ్స్ బిస్మార్క్

క్రీ.శ. 1871 నుండి దాదాపు 20 సంవత్సరాల కాలం మొదటి విలియం చక్రవర్తిగా బిస్మార్క్ ప్రధానమంత్రిగా, జర్మన్ సామ్రాజ్య చరిత్రను ప్రభావితం చేశారు.

ఈ 20 సంవత్సరాల కాలంలో ఇటు జర్మనీ ఆంతరంగిక విషయాలలోనే గాక, అటు ఐరోపా రాజకీయాలలో గూడ, బిస్మార్క్ అత్యంత ప్రధాన భూమికను వహించాడు. తొలుత, బిస్మార్క్‌కు జర్మనీ సామ్రాజ్యాన్ని పటిష్టం చేయడంలో ఉభయ శాసనసభల మద్దతు చాలమేరకు లభించిందనే చెప్పాలి.

## 7.4 చాన్స్‌లర్‌గా బిస్మార్క్ 1871–1890

### 7.4.1 అంతరంగిక విధానాలు — న్యాయవ్యవస్థ

జర్మన్ సామ్రాజ్యంలో 25 రాజ్యాలున్నాయని తెలుసుకున్నారు. ఈ రాజ్యాల ప్రజలలో ఎన్నో జాతి, భాష, సాంప్రదాయ విభేదాలు కలవు. ఈ సామ్రాజ్యం సమైక్యం కావడానికి కొంతకాలం పట్టింది. ముఖ్యంగా ఒక్కొక్క రాజ్యంలో ఒక్కోరకమైన న్యాయసూత్రాలు అమలులో వుండేవి. బిస్మార్క్ ఏకరూప న్యాయసూత్రాలు, నాణేల పద్ధతి, సైనిక, తపాలా పద్ధతులు ఏర్పాటుచేయడం, జర్మన్ సమైక్యతకు దోహదం చేసింది. క్రీ.శ. 1873లో ఏర్పాటు చేయబడ్డ రైల్వేబ్యూరో, వివిధ రాష్ట్రాలలోని రేల్వేలను కలిపి, సమైక్యతను పెంపొందించింది. క్రీ.శ. 1875వ సంవత్సరపు బ్యాంకింగ్ చట్టం, బ్యాంకింగ్ విధానాన్ని సంస్కరించి, కేంద్రీకృతం గావించింది. 'రీష్' అనే సామ్రాజ్యపు బ్యాంక్ (Imperial Bank), కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను అమలు జరిపి, ఆర్థిక పరిస్థితిని పర్యవేక్షించి, చక్కబరిచింది. ఈ వివిధ చర్యలు, సామ్రాజ్య పటిష్టతకు, ప్రతిష్టకు ఎంతగానో దోహదం చేశాయి.

### 7.4.1.2 సైనిక సంస్కరణలు

ఐరోపాలో జర్మనీ అగ్రశ్రేణి సైనికరాజ్యం. ప్రముఖ రాజ్యాలైన ఆస్ట్రియా, ఫ్రాన్స్‌లను వివిధ యుద్ధాలలో



BRAOU

ఓడించి, జర్మనీ సైన్యం తిరుగులేని మేటిగా పేరుపొందింది. బిస్మార్క్, సైన్యాన్ని, జర్మన్ సామ్రాజ్య ఏర్పాటుకు మహా చాకచక్యంతో వినియోగించి, హోహెన్‌జోలర్న్ రాజ్యవంశానికి జర్మన్ సామ్రాజ్యపు పట్టాన్ని కట్టాడు. ఈ సైన్యాన్ని బిస్మార్క్, సామ్రాజ్య పటిష్టతకు, జర్మనీ అంతర్జాతీయ ఆధిక్యతకు అత్యంత అవసరమని భావించి, తీర్చిదిద్దాడు. నిర్బంధ సైనిక సేవను ప్రవేశపెట్టాడు. శాంతిసమయంలోనే జర్మన్ సైనిక బలాన్ని 40 వేల వరకు పెంచాడు. సైనిక జీవనం గౌరవప్రదం, ఆరాధ్యం కూడ అయింది. పరిపాలనా వ్యవహారాలలో గూడ, సైనిక విషయాలకు ప్రాధాన్యత వుండేది. జర్మనీ పారిశ్రామికీకరణ, సైనికశక్తిని ఉపయోగాన్ని ఇనుమడింపజేసింది. క్రీ.శ. 1914 నాటికి, జర్మనీ ఐరోపాలో సాటిలేని మేటి సైనిక రాజ్యమైంది.

## 7.4.1.3 రాజకీయ పక్షాలు

బిస్మార్క్ జాతీయ లిబరల్ పార్టీ, స్వేచ్ఛాసనాతన వర్గాల మద్దతును పొందినా, ప్రగతిశీలుర వ్యతిరేకతను ఎదుర్కొనక తప్పలేదు. ఈ ప్రగతిశీలురు క్రీ.శ. 1871 సంవత్సరపు జర్మన్ రాజ్యాంగంతో సంతృప్తిచెందక, దానిని తీవ్రంగా సవరించాలని కోరారు. బిస్మార్క్ నిరంకుశ వైఖరిని, కఠిన చర్యలను వారు దుయ్యబట్టారు. శాసనసభలలో దీర్ఘోపన్యాసాలు చేసి, బిస్మార్క్‌కు చికాకు కలిగించేవారు. వీరికితోడు, కారల్‌మార్క్స్ అనుయాయులైన సామ్యవాదులు బిస్మార్క్ విధానాలను వ్యతిరేకించారు. హనోవర్ ప్రాంతపు ప్రతినిధులు గూడ, బిస్మార్క్ విధానాలు వ్యతిరేకించారు. షెల్స్‌విగ్ నుండి వచ్చిన ప్రతినిధులు, ఉత్తర ష్క్లెస్‌విగ్‌ను డెన్మార్క్‌కు తిరిగి అప్పగించమని కోరారు. బిస్మార్క్ యొక్క పోలిష్ వ్యతిరేక విధానాలను, పశ్చిమ ప్రష్యా, పోసెన్ ప్రతినిధులు నిరశించారు. ఆల్‌సాస్—లొరైన్ ప్రాంతపు 15 మంది ప్రతినిధులకు, బిస్మార్క్‌కు, తరచు వాదోపవాదాలు జరుగుతూ వుండేవి. మొత్తంమీద, బిస్మార్క్ యొక్క కేంద్రీకృత పాలన వివిధ రాజకీయ పక్షాల నిరసనకు, విమర్శకు, వ్యతిరేకతకు గురైంది.

## 7.4.1.4 చర్చితో తగాదా (కుల్ తూర్‌కాంఫ్)

ప్రొటెస్టెంట్ ప్రష్యా ఆధ్వర్యంలో ఏర్పడ్డ జర్మన్ సామ్రాజ్యాన్ని కాథలిక్కులు మన్నించక, వ్యతిరేకించారు. వారి కార్యకలాపాలకు అంతరాయం కలిగిందని, వారి పలుకుబడికి భంగం వాటిల్లిందని భావించిన కాథలిక్కులు, 'సెంటర్' అనే రాజకీయపార్టీని ఏర్పరచుకున్నారు. వీరు 'రీష్‌స్టాగ్'లో చాలసీట్లు సంపాదించుకున్నారు. వీరెప్పుడూ సామ్రాజ్య వ్యతిరేకులని భావించి, బిస్మార్క్ వీరిని ద్వేషించాడు.

అయితే క్రీ.శ. 1870లో ఈ కాథలిక్కులలో చీలిక ఏర్పడింది. పోప్ అమోఘత్వ ప్రకటనను జారీచేసాడు. కాథలిక్కులందరూ దీనికి విధేయులు కమ్మని పోప్ కోరాడు. కాని, మేధావి వర్గానికి చెందిన విద్యాలయాల ఆచార్యులు, ఉపాధ్యాయులు, పోప్ ప్రకటనను తిరస్కరించి, ప్రాచీన కాథలిక్ వర్గంగా ఏర్పడ్డారు. ఈ వర్గం వారిని పోప్ ఎన్నో ఆంక్షలకు గురిచేసాడు. వారు చర్చినుండి బహిష్కరింపబడ్డారు. చర్చి సమావేశాలకు, ఉపన్యాసాలు వినుటకు ప్రార్థనలు జరుపుటకు అనర్హులైనారు. ఈ వర్గమంతా పోప్‌చే వేధింపబడి, ప్రభుత్వ రక్షణను కోరారు.

వీరి అభ్యర్థన బిస్మార్క్‌కు కాథలిక్ చర్చిపై విరుచుక పడటానికి మంచి అవకాశాన్ని కలిగించింది. దీంతో చర్చి సామ్రాజ్యం మధ్య తగాదా మొదలైంది. దీనినే "కుల్‌తూర్ కాంఫ్" లేక "నాగరికతా రక్షణకోసం యుద్ధం" అని పిలుస్తారు. బిస్మార్క్ జెస్యూట్లను దేశ బహిష్కారం చేశాడు. విద్య, వివాహం, మతాచార్యుల ప్రాభవం నుండి విముక్తం చెయ్యబడ్డాయి. పోప్ స్థానమైన వాటికన్ నుండి జర్మన్ రాయబారిని ఉపసంహరించాడు. దీనికి వ్యతిరేకతను తెలిపిన మతాచార్యులను శిక్షించాడు.

క్రీ.శ. 1873, 74, 75 మే నెలలో, కాథలిక్‌లకు వ్యతిరేకంగా, 'మే చట్టాలను' రూపొందించాడు. ఈ చట్టాలు

BRAOU

కాథలిక్‌ల మత, విద్యావిషయాలపై, ఎన్నో ఆంక్షలు విధించి వారిపై ప్రభుత్వ ఆధిపత్యాన్ని పెంచాయి. అన్ని మత వర్గాలను రద్దుచేయడం కూడ జరిగింది. కాని, పోప్ యివన్నీ చెల్లవని ప్రకటించాడు. కాథలిక్‌ల అర్చకులు వీటిని ఖాతరు చేయలేదు. అయితే, బిస్మార్క్ వీరి పౌరసత్వపు హక్కులను రద్దుచేసి, ఖైదుచేసి, దేశబహిష్కరణ గావించి, ఎన్నో విధాలుగా బాధించాడు. ఈ కఠిన చర్యల వలన, ఒకే సంవత్సరంలో 6 మంది బిషప్పులు జైలుపాలు కాగా, 1300ల చిన్న చర్చీలలో కాథలిక్ పూజా కార్యక్రమం నిలిపివేయబడింది.

కాని, జర్మన్ కాథలిక్‌లు ఊహించని ఐక్యతతో, పట్టువదలక, గట్టిగా బిస్మార్క్‌తో పోరాడారు. కాథలిక్‌లపై ప్రభుత్వ ప్రతీకార చర్యలను ఆపించమని, వారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అప్పుడే, బిస్మార్క్ బాగా బలాన్ని పుంజుకుంటున్న సామ్యవాదులతో పోరాడవలసి వచ్చింది. ఈ పోరాటంలో అతనికి, కాథలిక్‌ల 'సెంటర్' పార్టీ మద్దతు అవసరమైంది. అంతేగాకుండా, నూతన పోప్ అయిన పదమూడో లియో, సామరస్య ధోరణిని వ్యక్తం చేశాడు. దీంతో, బిస్మార్క్ పోప్‌తో అంగీకారాన్ని కుదుర్చుకొని, వాటికన్‌కు జర్మన్ రాయబారిని పంపాడు. క్రీ.శ. 1876 నాటికి, 'మే చట్టాలను' ఉపసంహరించాడు. జెస్యూట్లు మినహా, తక్కిన వర్గాలవారు తిరిగి జర్మనీకి రావడానికి అవకాశం కల్పించబడింది. వీటన్నిటితో, బిస్మార్క్ చర్చి మధ్య తగాదా ముగిసింది. అయితే, తన'కుల్‌కూర్ కాంఫ్'వైఫల్యం పొందిందని, బిస్మార్క్ అంగీకరించక తప్పలేదు.

### 7.4.1.5 సామ్యవాదులతో సంఘర్షణ

ఇదే కాలంలో సామ్యవాద ఉద్యమం జర్మనీలో ఉద్భవించి, శ్రామికులను విశేషంగా ఆకర్షించింది. సామ్యవాదులు క్రీ.శ. 1874 నాటికే "రీష్‌స్టాగ్" లో నాల్గు సీట్లు సంపాదించుకోగలిగారు. క్రీ.శ. 1875లో సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఏర్పాటైంది. క్రీ.శ. 1877 నాటికి సామ్యవాదులు శాసనసభలో తమ బలాన్ని 12 కు పెంచుకోగలిగారు. సామ్యవాదమంటే గిట్టని బిస్మార్క్, సామ్యవాదసూత్రాలు, దేశ, కుటుంబ, నాగరికతా శత్రువులని భావించాడు. అందుకే వారిని అణచివేయ సంకల్పించారు. క్రీ.శ. 1878లో చక్రవర్తి మొదటి విలియంపై జరిగిన హత్యాప్రయత్నానికి సామ్యవాదులు బాధ్యులని భావించి, వారిపై విరుచుకుపడ్డాడు.

క్రొత్తగా ఏర్పాటైన శాసనసభలో బిస్మార్క్ మద్దతుదారుల సంఖ్య పెరిగింది. వీరి మద్దతుతో సామ్యవాద పుస్తకాలను, కరపత్రాలను, వార్తాపత్రికలను నిషేధిస్తూ, ఉత్తర్వులు జారీచేసాడు. పోలీసులకు, సామ్యవాదుల సమావేశాలను ఛిన్నాభిన్నం గావించడానికి, వారి ప్రచురణలను అణచివేయడానికి, విస్తృత అధికారాలు ఇవ్వబడ్డాయి. సామ్యవాద నేరస్తులు, సామాన్య న్యాయస్థానాలలో గాక, ప్రత్యేక న్యాయస్థానాలలో విచారించబడి శిక్షింపబడే ఏర్పాటును గావించాడు. సామ్యవాదులపై ఈ చట్టాలు, మొదట నాల్గు సంవత్సరాలకే జారీ చేయబడ్డా, వాటిని తిరిగి ప్రవేశపెట్టడం జరిగింది కూడ. విచిత్రమేమంటే, క్రీ.శ. 1890లో బిస్మార్క్ బర్తరఫ్ అయ్యేనాటికి, ఈ సామ్యవాద వ్యతిరేక చట్టాలన్నీ అమలులో వుండటమే. కాని, ఈ అణచివేత చర్యలు వారి సంఖ్యాబలాన్ని పెంచాయి. ప్రజలు వారిని అమర వీరులుగా భావించడంతో, వారి ప్రజాబలం పెరిగింది. దీంతో ప్రతి ఎన్నికలో వారి సభ్యుల సంఖ్య "రీష్‌స్టాగ్"లో పెరిగిపోతూనే వుండేది.

### 7.4.1.6 ఆర్థిక విధానాలు

### 7.4.1.6.1 ప్రభుత్వ సామ్యవాదం

సామ్యవాదుల ప్రభావాన్ని అరికట్టడానికి, బిస్మార్క్ రెండు విధానాలను అనుసరించాడు మొదటిది, అణచివేత చర్యలు. ఇంతకుముందే, అవి వివరించబడ్డాయి గదా. పోతే, రెండోది, ప్రభుత్వ సామ్యవాదం. ప్రభుత్వ పరంగా సామ్యవాద సంస్కరణలను ప్రవేశపెట్టిన ఐరోపా రాజకీయవేత్త, బిస్మార్క్. ప్రజాస్వామ్యవ్యవస్థ లోపించినా, మిగతా ఐరోపా రాజ్యాలకన్నా జర్మనీలోనే, పెక్కు ప్రగతిశీల సంస్కరణలు జరిగాయి. "ప్రష్యాలో విప్లవాత్మక మార్పులు ప్రజలచే కాక, రాజులచే సాధింపబడతా"యని బిస్మార్క్ వ్యాఖ్యానించాడు. సాంఘిక బీమాపద్ధతి,

BRAOU

వయోవృద్ధులకు పింఛన్, జాతీయ విద్యావిధానం ప్రవేశపెట్టబడ్డాయి. కార్మికుల మద్దతుకై, బిస్మార్క్ ఎన్నో సామ్యవాద సంస్కరణలు గూడ చేశాడు. వారి సాంఘిక భద్రతకై, పెక్కు ప్రణాళికలు ప్రవేశపెట్టబడ్డాయి. బిస్మార్క్ సంస్కరణలకు ఉదారవాదులే ఆశ్చర్యపోయారు. ఈ ప్రభుత్వ సామ్యవాద విధానాలన్నీ జర్మనీని ప్రపంచ దేశాలలో పారిశ్రామిక రంగంలో ఎంతో ప్రగతిని సాధించడానికి ఉపకరించాయని చెప్పాలి.

### 7.4.1.6.2 జాతీయ ఆర్థిక విధానం

సనాతనుల, సెంటర్ పార్టీల మద్దతుతో బిస్మార్క్, జర్మనీలో ఉదార ఆర్థిక విధానం స్థానే, జాతీయ ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టాడు. అయితే, ఈ మార్పు ఆనాటి జర్మన్ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో వస్తున్న మార్పుల వలనే అని భావించాలి. ఒక రకంగా, ఇది దేశంలో పెల్లుబుకుతున్న సామ్యవాద శక్తులకు ప్రజలిచ్చిన జవాబుగా కూడ పరిగణించాలి. ఈ మార్పును ఆనాటి జర్మన్ జాతిలో పెరుగుతున్న రాజకీయ జాతీయతా భావానికి చిహ్నంగా గూడ గుర్తించవచ్చు. దీనికి, స్వేచ్ఛా వ్యాపారాన్ని మన్నించే సనాతనుల, సెంటర్ పార్టీల మద్దతు కూడ కలదు.

బిస్మార్క్ దేశంలో వస్తున్న మార్పును గమనించి, మూడు విధానాలను ప్రవేశపెట్టాడు. ఒకటి, జర్మనీని రక్షక విధానానికి (Tarrif Protection) కేంద్రం, నాయకురాలిని చేయడం. రెండోది, బృహత్తర వలస విధానం ద్వారా, కేవలం ఐరోపా దేశంగా వున్న జర్మనీని ప్రపంచ దేశంగా పరిణామం చెందించడం. ఇక మూడోది, పైకి, పెట్టుబడిదారి వర్గానికి, శ్రామిక వర్గానికి మధ్యవున్న సంబంధాలతో ప్రమేయం లేదని, జర్మనీ కనబరిచినా, నిజానికి జర్మని ఐరోపా దేశాలలో ప్రభుత్వ జోక్య విధానానికి మార్గదర్శకురాలనే భావించాలి.

BRAOU

### 7.4.1.6.2 సుంకాల విధానం

క్రీ.శ. 19వ శతాబ్దంలో స్వేచ్ఛా వ్యాపారాన్ని విడనాడి, రక్షక విధానాన్ని అనుసరించిన ఐరోపా రాజకీయ వేత్తలలో , బిస్మార్క్ ప్రథముడు. ఈ లక్ష్య సాధనకే, ఉదార జాతీయవాదులతో తెగతెంపులు చేసికొని, సెంటర్ పార్టీలో చేరాడు. జర్మనీలో ఉత్పత్తి అయ్యే సరుకుల రక్షణ నిమిత్తం, క్రీ.శ. 1879లో విదేశీ దిగుమతులపై హెచ్చు సుంకాలను విధిస్తూ, ఒక శాసనం చేయబడింది. సుంకాల హెచ్చింపు విధానం పారిశ్రామిక రంగానికి లాభదాయకంగా వుందని, వ్యవసాయక ఉత్పత్తిదారులు నిందించగా, వారిని సమాధాన పర్చటానికి, పొగాకు చక్కెరలపై హెచ్చు సుంకాలు విధించడం జరిగింది. ఈ రక్షక విధానం, శైశవ దశలో వున్న జర్మన్ పారిశ్రామిక రంగాన్ని, అప్పటికే పారిశ్రామికంగా బాగా ప్రగతిని సాధించిన ఇంగ్లాండ్ లాంటి దేశాల పోటీ నుండి సంరక్షించడానికే నిర్దేశించబడింది. అంతేగాకుండా, జర్మనీకి ఈ విధానం వలన హెచ్చు ఆదాయపు పన్ను లభించింది. విదేశీ దిగుమతులపై వేసే సుంకాల ద్వారా జాతీయ ప్రభుత్వ ఆదాయం పెరిగి, సమాఖ్య రాజ్యాల నుండి పన్నుల ద్వారా ధనాన్ని రాబట్టవలసిన అవసరం లేకుండా పోయింది. ఈ సుంకాల విధానం ప్రభుత్వాన్ని పటిష్ట పరచి, జర్మన్ సామ్రాజ్యాన్ని సంఘటిత పరిచింది.

---

## I. మీ అవగాహనను పరీక్షించుకోండి

---

1. సామ్యవాదుల ప్రభావాన్ని తగ్గించుటకు బిస్మార్క్ అవలంబించిన చర్య క్లుప్తంగా తెలుపుము.
2. జర్మనీ శక్తివంతమైన సైనికరాజ్యంగా ఏర్పడడానికి తోడ్పడిన రెండు ముఖ్యాంశాలను తెలుపుము.

## 7.5 విదేశీ విధానం

క్రీ.శ. 1870లో ఫ్రాన్-ప్రష్యా యుద్ధంలో ఫ్రాన్స్ ఓడిపోయి, అల్సాస్ లొరైన్‌లను పోగొట్టుకొని, జర్మనీ చేతిలో భంగపడింది. జర్మనీ ఐరోపాలో ప్రముఖ రాజ్యమైంది ఏనాటికైనా ఫ్రాన్స్ తలపడి, తిరిగి ప్రతీకార యుద్ధం చేయగలదని బిస్మార్క్ తలంచినాడు. ఫ్రాన్స్‌కు మిత్రులు లేకుండా చేయడమే అతని వైదేశిక విధాన ప్రముఖ లక్ష్యం. దీన్ని సాధించడానికే, ఆస్ట్రియా, రష్యా, ఇంగ్లాండ్, ఇటలీ రాజ్యాలతో మైత్రిని నెరపాడు. అతని మాటలలోనే చెప్పాలంటే, "క్రీ.శ. 1870 నుండి జర్మన్ సామ్రాజ్యపు వైదేశిక విధానం. జర్మనీ వ్యతిరేకుల కూటాల ఏర్పాటును భంగపరుస్తూ, శాంతిని పరిరక్షించడమే. దీనికి రష్యా, కీలక కేంద్రం" అని వివరించాడు.

ఐనా, ఫ్రాన్స్‌తో మైత్రితో మెలగి, బెర్లిన్-పారిస్‌ల మధ్య వీలయినంత వరకు, మిత్రత్వాన్నే పెంపొందించాలని ప్రయత్నించాడు. ఫ్రాన్స్ కోల్పోయిన అల్సాస్-లొరైన్ ప్రాంతానికి నష్టపరిహారంగా, "ట్యూనిష్", "మొరాకో"లను ఆక్రమించుకోమని, ఫ్రాన్స్‌ను ఉత్సాహపరచాడు. కాని, ఫ్రాన్స్ ఇలాంటి వాటితో తృప్తిచెందదని బిస్మార్క్‌కు పూర్తిగా ఎరుకే.

### 7.5.1 సామ్రాజ్యవాదం

తొలుదొల్త, బిస్మార్క్ వలస రాజ్య విధానానికి, నౌక విభాగపు పెంపుకు వ్యతిరేకి. ఇంగ్లాండ్‌తో పోటీ పడటం గాని, ఘర్షణ పడటం గాని, అతని అభిమతం కాదు గనుక. ఇంగ్లాండ్‌తో, జర్మనీలు, పీటి, భూ ఏలుకలుగా వున్నంత కాలం, వాటి రెంటి మధ్య యుద్ధం అసంభవమని అతడు తలపోసాడు. అందుకే అతడు క్రీ.శ. 1817లో ఫ్రాన్స్ తన వలసలలో ఏదో ఒక దానిని ఆల్సాస్-లొరైన్‌కి బదులుగా అంగీకరించమనగా అతడు దానికి సమ్మతించలేదు. అతని మాటలలోనే చెప్పాలంటే "నా ఆఫ్రికా పటం ఐరోపాలోనే వుంది. ఇక్కడ రష్యా ఇక్కడ ఫ్రాన్స్ ఉన్నాయి. వీటి రెంటి మధ్య మేమున్నాము. అదే నా ఆఫ్రికా పటం" అని అన్నాడు.

కాని, కొన్ని కారణాల వలన, ఒత్తిడుల వలన, పరిస్థితుల ప్రభావం వలన, తన విధానాన్ని మార్చుకోక తప్పలేదు. అవి:

1. హాంబర్గ్ వర్తకులు, తదితరులు, మిగులు సరకులు కొనుగోలు, మరియు ముడి పదార్థాల లభ్యకేంద్రాలు కావాలని కోరడం.
2. క్రైస్తవమత బోధకులు, క్రైస్తవమత వ్యాప్తికి నూతన ప్రాంతాలను కాంక్షించడం.
3. దేశభక్తులు తన దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప జేయాలని వాంఛించడం మరియు.
4. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు తరలి వెళ్ళుతున్న జర్మనీ దేశ మిగులు జనాభాకు నివాస మేర్పరచుట.

జర్మన్ వలసల స్థాపనలో వ్యాపారస్థులు, మత బోధకులు మార్గదర్శకులైనారు. హాంబర్గుకు చెందిన వాణిజ్య కంపెనీలు కొన్ని సదుపాయాలు పొంది, నైరుతి ఆఫ్రికా, టోగోలాండ్. కామరూన్, తూర్పు ఆఫ్రికా, మార్షల్ ద్వీపాలు న్యూగినియాలో కొంత భాగం, బిస్మార్క్ ద్వీప సముదాయంలో వర్తక సంఘాలను ఏర్పాటుచేశారు. క్రీ.శ. 1884-85ల నాటికి, ఈ ప్రాంతాలపై జర్మనీ రక్షిత ప్రభుత్వాలు ఏర్పాటు చేయబడ్డాయి. క్రీ.శ. 1890లో తన పదవీ విరమణ చేసే నాటికి, సామ్రాజ్య వలసలుగా మార్చాడు బిస్మార్క్, వీటిని జర్మన్ అధికారులు పాలించగా, జర్మన్ దళాలు వీటి రక్షణ బాధ్యతను వహించాయి.

BRAOU

### 7.5.2 ముగ్గురు చక్రవర్తుల సమితి

క్రీ.శ. 1872 ఆస్ట్రియా, రష్యా, చక్రవర్తులతో కలిసి, బిస్మార్క్ ముగ్గురు చక్రవర్తుల సమితిని ఏర్పాటు చేశాడు. దీనిని కూటమి అనుటకంటే, ఈ మూడు రాజ్యాల మధ్య నెలకొన్న సత్సంబంధాలు తెలిపే అంగీకారమనవచ్చు. ఆస్ట్రియా, ''సెడోవా'' యుద్ధంలో పొందిన ఘోర పరాజయాన్ని మరిపించాలని బిస్మార్క్ చేసిన ప్రయత్నంగా గూడ చెప్పవచ్చు. ఏదేమైనా, ఈ సమితి ఏర్పాటు బిస్మార్క్ సాధించిన విజయంగా పేర్కొనవచ్చు. కాని, దీనిని కొనసాగించడం, ఏర్పాటు చేసినంత సులువుగాదని విదితమైంది. క్రీ.శ. 1875 లోనే రష్యా, జర్మనీ ఒక వేళ ఫ్రాన్స్‌పై దాడి జరిపితే, అలాంటి పరిస్థితులలో జర్మనీకి తన మద్దతు వుండబోదని రష్యా స్పష్టం చేసింది. దీంతో, బిస్మార్క్ ఆస్ట్రియాతో మైత్రిని కాంక్షించాడు.

### 7.5.3 ఆస్ట్రో – జర్మన్ మైత్రి

క్రీ.శ. 1878 బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత రష్యా, జర్మనీల మధ్య సంబంధాలు బెడిసికొట్టడంతో, ముగ్గురు చక్రవర్తుల సమితి పూర్తిగా విచ్ఛిన్నమైంది. బెర్లిన్ కాంగ్రెస్‌ను, రష్యా తనపైన జరిగిన కుట్రగా భావించింది. పరిస్థితి విషమించిందని పసిగట్టిన బిస్మార్క్ క్రీ.శ. 1879లో ఆస్ట్రియాతో మైత్రి చేసికున్నాడు. ఈ రహస్యమైత్రి, రష్యాకు వ్యతిరేకంగా నిర్దేశించబడింది. ఈ మైత్రి, ప్రపంచయుద్ధం ప్రజ్వరిల్లేటంత వరకు గూడ, కొనసాగింపబడింది.

బిస్మార్క్ ఎల్లప్పుడూ ఒకే పంథాలో నడిచే వ్యక్తిగాదు. కనుకనే, క్రీ.శ. 1881లో ముగ్గురు చక్రవర్తుల సమితిని పునరుద్ధరించాడు. కాని, దీనికి క్రీ.శ. 1872లో ఏర్పాటైన దానికీ, ఏ మాత్రం సంబంధం లేదు. ఆస్ట్రియా, రష్యాలు దీనిని కేవలం వైదేశిక విధానంలో ఒక మలుపుగా భావించగా, బిస్మార్క్ సనాతన వాదానికి విజయమని తలచాడు. మూడు రాజ్యాలలో ఏదయినా నాల్గో రాజ్యంతో యుద్ధానికి తలపడితే, ఈ మూడు రాజ్యాలు తటస్థంగా వుండాలన్నదే, దీని ఆంతర్యం. రష్యాకు, బహుశా బిస్మార్క్‌కు కూడ, ఇదొక విజయమేమో.

ఒక రకంగా ఇది. మునుపటి పవిత్ర కూటమి లాంటిది. బాల్కన్‌లలో ఆస్ట్రియా రష్యాల మధ్య సంఘర్షణ నివారించడమే, దీని లక్ష్యం. అయితే, ఎట్టి వివాదం లేనంత కాలమే, ఇది పనిచేసింది. క్రీ.శ. 1881–1885 సంవత్సరాల మధ్య'ది, ఐరోపాకు కొంత మేరకు యుద్ధాల నుండి పూరట కలిగించిందనే చెప్పాలి. ఏమైనా, బల్గేరియా క్లిష్ట సమస్య తలెత్తినప్పుడు, ఆస్ట్రియా, రష్యాల మధ్య ఏర్పడ్డ వివాదాల ఫలితంగా, ఈ సమితి భగ్నమైంది. ఆ పరిస్థితులలో బిస్మార్క్, ''బల్గేరియాలో నేను రష్యావాడిని'' అని ప్రకటించాడు.
క్రీ.శ. 1887లో బిస్మార్క్ రష్యాతో ''పునర్ భద్రతా సంధి'' (Re-insurance Treaty) అనే రహస్య అంగీకారాన్ని చేసికొన్నాడు. ఈ సంధిప్రకారం, రష్యా, ఫ్రాన్స్‌కు ఎట్టి సహాయం చేయకూడదు. ఇందుకు ప్రతిఫలంగా, జర్మనీ, ఆస్ట్రియాకు విరుద్ధంగా బాల్కన్ రాజ్యాలలో రష్యాను సమర్ధించగలదు. ఈ సంధి ఆస్ట్రియా, రష్యాల మధ్య యుద్ధాన్ని నివారించడమే కాక, ఫ్రాన్స్ రష్యాల మధ్య కూటమి ఏర్పాటును గూడ అరికట్టింది.

### 7.5.4 త్రిరాజ్య కూటమి (Triple Alliance), 1882

బిస్మార్క్ క్రీ.శ. 1882 లోనే జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీలతో, త్రిరాజ్య కూటమిని ఏర్పాటుచేశాడు. ఇది కూడ రహస్య సంధియే. దీని ఏర్పాటును సమర్ధించడానికి ఇటలీ పెద్ద రాజ్యమని బిస్మార్క్ భ్రమింపచేసాడు. క్రీ.శ. 1881లో ఫ్రాన్స్, ట్యూనిస్‌ను తన రక్షిత ప్రాంతంగా ప్రకటించడంతో ఇటలీ ఆస్ట్రో–జర్మన్ మైత్రిలో చేరింది. ఇటలీపై ఫ్రాన్స్ దురాక్రమణ జరిపితే, ఆస్ట్రియా, జర్మనీ ఇటలీకి సహాయపడాలి. ఫ్రాన్స్ జర్మనీపై దాడిచేస్తే, ఇటలీ జర్మనీకి సహాయపడాలి. ఈ సంధితో, ఇటలీ ఫ్రాన్స్‌తో చేరకుండా చేయగలిగాడు బిస్మార్క్.

BRAOU

ఈ సంధి 5 సంవత్సరాలు కొనసాగింది. క్రీ.శ. 1887లో దీనిలో కొన్ని మార్పులు చేయబడ్డాయి. ఇది క్రీ.శ. 1914 వరకు, ఇటలీ ప్రత్యర్థి వర్గంలో చేరిపోయినా కొనసాగింది. ఈ సంధి లక్ష్యం, ఐరోపాలో శాంతిని పరిరక్షించడమే.

### 7.5.5 బిస్మార్క్ — ఇంగ్లాండ్

ఇంగ్లాండ్‌తో బిస్మార్క్ మైత్రితోనే మెలిగాడు. ఎలాగైనా ఇంగ్లాండ్‌తో సఖ్యతగా వుండటమే, తన విధాన ప్రధానసూత్రంగా భావించాడు. ఇంగ్లాండ్, జర్మనీలను నీటి, భూమిఎలుకలుగా వర్ణిస్తూ, ఈ రెంటిమధ్య యుద్ధానికి తావులేదన్నాడు. తన కుమారుడైన హెర్‌బర్ట్‌ను ఇంగ్లాండ్‌కు జర్మన్ రాయబారిగా పంపి, రెండుమార్లు ఇంగ్లాండ్‌తో సంధికి ప్రయత్నించాడు. కాని, ఇంగ్లాండ్ ఈ ప్రయత్నాన్ని పట్టించుకోలేదు. ఇంగ్లాండ్‌తో వైరం రాకూడదనే, బిస్మార్క్ జర్మనీ నౌకాదళం పెంపును, వలస ఏర్పాటును ప్రోత్సహించలేదు.

క్రీ.శ. 1878లో జరిగిన బెర్లిన్ కాంగ్రెస్‌కు బిస్మార్క్ అధ్యక్షత వహించి, నమ్మకస్తుడైన మధ్యవర్తిగా పేర్కొనబడ్డాడు. ఈ కాంగ్రెస్ వివరాలను ఎనిమిదోపాఠంలో విపులం చేయడం జరిగింది.

### 7.5.6 విమర్శ

బిస్మార్క్ యొక్క వైదేశిక విధానం, ఐరోపాను ఒక సాయుధ శిబిరంగా మార్చింది. ఇతడు తన చాకచక్యంతో, అపార అవగాహనతో, ఐరోపా దేశాల మధ్య సంబంధాలను దాదాపు 20 సంవత్సరాలు ఆదేశించగలిగినా, చివరకు అది ఎన్నో అవాంఛనీయ పరిణామాలకు దారితీసింది. అతడు కొంతకాలమే, "సలుపును తెలుపుగాను, తెలుపును నలుపుగాను" చిత్రించగలిగాడని, అది ఎల్లప్పుడూ సాధ్యపడలేదని విమర్శించడం కూడ కద్దు. బిస్మార్క్ యొక్క వైదేశిక విధానం, గజిబిజిగా తోస్తుంది. అందుకే, బిస్మార్క్ లాంటి మాంత్రికుడే, ఒకేసారి ఐదో బంతులను గాలిలో ఎగురవేసి, వాటిని సమర్థవంతంగా నిర్వహించగలడని వ్యాఖ్యానించడం జరిగింది. ఈతని సమితుల ఏర్పాటు, విరుద్ధ సమితుల, సైనిక శిబిరాలకు దారితీసిందని విమర్శించడం జరిగింది. ఐరోపా దేశాలలో అర్థరహితమైన యుద్ధ సామగ్రి సమకూర్చుకోవడానికి, పోటాపోటీలు జరిగాయి. ఈ పోటీలు ఐరోపాఖండాన్ని రెండు సాయుధ యుద్ధకూటాలుగా విభజించాయి. ఆ రకంగా బిస్మార్క్ మొదటి ప్రపంచ యుద్ధానికి కారకుడైనాడు.

## 7.6 బిస్మార్క్ బర్తరఫ్

B R A O U

బిస్మార్క్ యొక్క అధికారం జర్మనీలో క్రీ.శ. 1871 నుండి 1888 వరకు ఎదురులేకుండా సాగింది. ఆ కాలంలో జర్మనీ చక్రవర్తిగా ఉన్న మొదటి విలియంతో, అతని కెంతో సఖ్యత వుండేది. అయితే, క్రీ.శ. 1888లో రెండో విలియం, జర్మన్ చక్రవర్తి గావడంతో, బిస్మార్క్ రాజకీయ అధికారం సన్నగిల్లింది. నూతన చక్రవర్తి బిస్మార్క్ నుండి ఆదేశాలు స్వీకరించ నిరాకరించి, తన స్వంత విధానాలను ప్రవేశపెట్టాడు. బిస్మార్క్ తన కుమారుడైన హెర్‌బర్‌ను తన వారసునిగా చేయ ప్రయత్నించగా, దానిని, అటు ప్రజలు, ఇటు చక్రవర్తి నిరసించారు.

క్రీ.శ. 1888–89 సంవత్సరాల మధ్య బిస్మార్క్ బెర్లిన్‌లో లేనందున, అక్కడి ప్రముఖ వ్యక్తులతో, మంత్రులతో, విధాన నిర్ణేతలతో సంబంధాలు లేక, తనపై వచ్చే విమర్శను సమర్థించుకొనే అవకాశం కోల్పోయాడు. నానాటికి ఈతని విధానాలు తీవ్ర విమర్శకు గురై మార్పును వాంఛించడం జరిగింది. బిస్మార్క్, నూతన చక్రవర్తి మధ్య సంబంధాలు చెడ్డాయి. బిస్మార్క్, చక్రవర్తి సెయింట్ పీటర్స్‌బర్గ్,

వియన్నా, లండన్, ఏథెన్స్, కాన్‌స్టాంట్‌నోపుల్‌లను సందర్శించడం నిరసించాడు. దీంతో, చక్రవర్తికి ఆగ్రహం కలిగింది.

అంతేకాకుండా బిస్మార్క్ తన సుదీర్ఘ, ఎదురులేని అధికార నిర్వహణలో ఎంతో మందిని శత్రువులుగా చేసికోవలసి వచ్చింది. జర్మనీలోని వివిధ వర్గాల వారు ఏదో ఒక విషయంలో, ఇతనితో తలపడ్డవారే. విచిత్రమేమంటే, సైనిక దళాధిపతులు కూడ, ఇతనిపై కుట్ర జరిపారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఇతని ప్రత్యర్థులంతా, ఇతనికి, చక్రవర్తికి వచ్చిన విభేదాలను గోరంతను కొండంతలుగా చేసి, సంతోషించారు. యువ చక్రవర్తి రాజ్యంలో తనమాటే చెలామణి గావాలని బాహాటంగా వ్యక్తపరిచారు. "ఈ రాజ్యానికి అధిపతి ఒక్కడే. అతడిని నేనే. నా ప్రక్కన మరొకరిని నేను సహించను" అని, చక్రవర్తి నిష్కర్షగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

బిస్మార్క్‌పై పలుమార్లు వత్తిడి తేబడింది. చివరకు తన రాజీనామాను చక్రవర్తికి క్రీ.శ. 1890 మార్చిలో సమర్పించాడు. పేరుగాంచిన ప్రధానమంత్రి రాజీనామాను, అంగీకరించుటకు చింతిస్తున్నానంటూ, బిస్మార్క్‌ను పదవీ బాధ్యతల నుండి తప్పించాడు. చక్రవర్తి, బిస్మార్క్ అమోఘ సేవలను కొనియాడుతూ, అతనిని లాయన్‌బర్గ్ డ్యూక్‌గా, సైన్యంలో ఫీల్డ్ మార్షల్ హోదాతో సత్కరించాడు. బిస్మార్క్ 83 సంవత్సరాల పండు జీవిగా క్రీ.శ. 1898లో పరమపదించాడు.

## 7.7 బిస్మార్క్ — సమీక్ష

BRAOU

బిస్మార్క్ మంచి పోతపోసిన విగ్రహంలా, సైనిక లక్షణాలు ఉట్టిపడేటట్లు ఉండేవాడు. చురుకైన మేధస్సుతో, చూపరులను ఆకట్టుకొనే వ్యక్తిత్వంతో, లోతుగా ఆలోచించి, తిరుగులేని నిర్ణయాలు చేయటంలో, అతనికి అతనే సాటి.

జర్మన్ రాజకీయ చరిత్రలో కాకలు తీరిన మేటిగా ప్రసిద్ధి కెక్కాడు. క్రీ.శ. 19వ శతాబ్దంలో, ఐరోపా ఖండ అంతర్జాతీయ విషయాలలో అత్యంత ప్రముఖపాత్ర వహించాడు. పౌరుష ప్రష్యాజాతి ఇతనిలో మూర్తీభవించిందనే చెప్పాలి. గృహ జీవితంలో భార్యాబిడ్డలకు అత్యంత అప్తుడై, వారిపై ప్రేమానురాగాలను ఒలికించాడు.

బిస్మార్క్ సాటిలేని దేశభక్తుడు. అతని ఏకైక లక్ష్యం, ప్రష్యా అధ్వర్యంలో జర్మనీని సమైక్య పరచడం. యథార్థ, తార్కిక వాదాలు ఇతనిలో సమపాళ్ళలో మేళవించుకున్నాయి. ఐరోపా ఖండాన్ని శాసించి, జర్మనీని ఐరోపా ఖండంలో అగ్రరాజ్యంగా రూపొందించాలనేది, అతని జీవిత పరమార్థం, ధ్యేయంకూడా. బిస్మార్క్ జర్మన్ చరిత్రలో మహాయోధుడుగా, ఆధునిక ప్రపంచ అగ్రశ్రేణి రాజకీయ దురంధరుడుగా పేరు మోసాడు. ఇతడు మూర్తీభవించిన సవిమంత్రుడు.

క్రీ.శ. 19వ శతాబ్దపు దౌత్య చరిత్రలో, అత్యంత ప్రతిభావంతమైన పాత్రను నిర్వహించాడు. ఒక్క కవూర్‌ని మినహాయిస్తే, దౌత్యంలో ఇతనికి దీటురాగల నాయకుడు, ఆనాడు మరొకడు లేడు. క్రీ.శ. 19వ శతాబ్దపు ఉత్తరార్థాన్ని బిస్మార్క్ యుగంగా కూడా వ్యవహరించడం కద్దు. ప్రష్యాకు సామ్రాజ్యాన్ని ప్రసాదించాడు. ఇతని ప్రభావం వల్ల, వియన్నా, పారిస్ నగరాల స్థానే బెర్లిన్, ఐరోపా రాజకీయ ప్రముఖ పట్నంగా పరిణామం పొందింది. జర్మన్ సామ్రాజ్యకర్త, ఆధునిక యుగపు అమోఘశక్తిగా పేరుగాంచాడు.

## 7.8 రెండో విలియం – క్రీ.శ. (1888 – 1918)

రెండో విలియం క్రీ.శ. 1888 జర్మన్ చక్రవర్తయ్యాడు. బిస్మార్క్ చేత క్రీ.శ. 1890లో రాజీనామా చేయించి, రెండో విలియం జర్మనీలో సర్వాధికారాలు చేపట్టాడు. చక్రవర్తి అయ్యే నాటికి, అతడు 20 సంవత్సరాల యువకుడు. ఇతడు అపార శక్తిమంతుడుగా, అవధులు లేని ఆశాపరుడుగా పేరు గాంచాడు. జర్మనీని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా రూపొందించాలని దృఢ సంకల్పుడై, "ప్రపంచ అధిపత్యమో, లేక పతనమో" తన విధానమని చాటాడు. ఇతనిలో ఒకవైపు నిర్విరామ కృషి, పవిత్రత, దేశభక్తి మరొకవైపు పొగడ్త, క్రూరత్వం, తొందరపాటు, విచిత్రంగా మేళవించుకున్నాయి.

### 7.8.1 ప్రకటనలు

జూన్ 1888లో రెండో విలియం, సైన్యాన్ని, నౌకాదళాన్ని, ప్రజలను వుద్దేశిస్తూ ప్రకటనలు గావించాడు. సైన్యాన్ని ఉద్దేశించిన ప్రకటనలో, దేవుడే తనను సైన్యాధిపతిగా నియమించాడని పేర్కొన్నాడు. ఆయన మాటలలోనే చెప్పాలంటే, "మనం ఒకరి కొకరం సన్నిహితులం" అని అన్నాడు. నౌకాదళానికి చేసిన ప్రకటనలో, తాను దాని విస్తృతిని ఆకాంక్షిస్తానన్నాడు. ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రకటనలో, శాంతిని పరిరక్షించాలని తాను దృఢ నిశ్చయంతో ఉన్నానన్నాడు. జర్మనీ, క్రొత్త సైనికఖ్యాతిని గాని, నూతన విజయాలను గాని కోరడం లేదని, ప్రజలకు హామీ ఇచ్చాడు.

## 7.9 బిస్మార్క్ తర్వాత చాన్స్‌లర్లు

BRAOU

క్రి.శ. 1890లో బిస్మార్క్‌ను పదవి నుండి తొలగించిన తర్వాత, అన్ని విషయాలలో రెండో విలియం, ప్రధానమంత్రి పనులను గూడా నిర్వహించాడు. ఐనా, ఈయన సామ్రాజ్య కాలపు నలుగురు ప్రధానమంత్రులను గురించి తెలుసుకుందాం.

### 7.9.1 కాప్రివి (1890 – 94)

బిస్మార్క్ సలహా మేరకు ప్రధానమంత్రిగా నియమింపబడ్డ కాప్రివి, క్రీ.శ. 1866 మరియు 1870–71 యుద్ధాలలో ప్రశంసనీయమైన పాత్ర వహించిన ప్రష్యా సైనికోద్యోగి. రాజకీయ అనుభవం లేదని తానే అంగీకరించాడు. కాని, చక్రవర్తి తానే అన్ని విషయాలకు బాధ్యత వహిస్తానని, అతనికి భరోసా ఇచ్చాడు. అంతే గాకుండా, చక్రవర్తి ఇతనిని బిస్మార్క్ తర్వాత అత్యంత ప్రముఖ జర్మనీ వాసి అని, తనకెంతో విశ్వాస పాత్రుడని పేర్కొన్నాడు. కాప్రివి ప్రభువుల, భూస్వామ్య వర్గానికి చెందినందున, ఈ వర్గం వారు ఇతనిని ఖాతరు చేయలేదు. అందుకే, దేశంలో వ్యాపార వర్గంవైపు, విదేశాలలో ఇంగ్లాండ్ వైపు, మొగ్గు చూపాడు. జర్మన్ సుంకాల విధానాన్ని ఉభయ తారకంగా ఇంగ్లాండ్‌తో ఏర్పరచుకున్నాడు. తన పదవీ కాలంలో ఇంగ్లాండ్‌తో సంధి చేసికొని, 'జాంజిబార్'ను ఇంగ్లాండ్‌కిచ్చి హెలిగోలాండ్‌ను జర్మనీకి సంక్రమింపచేశాడు. జర్మన్ సనాతనులు ఈతనిని మన్నించక పోవడంతో, వారి అభీష్టాన్ని మన్నించి, చక్రవర్తి కాప్రివిని క్రీ.శ. 1894లో బర్తరఫ్ చేశాడు.

### 7.9.2 హోహన్‌లోహ్ (1894 – 1900)

హోహన్‌లోహ్ ప్రధానమంత్రి అయ్యేనాటికి 75 సంవత్సరాల వృద్ధుడు. ఇతడు దక్షిణ జర్మనీ ప్రాంతపు ప్రభు వంశీయుడు. యువకుడుగా ఎంతో ప్రశంసాపూరితమైన సేవలు చేసాడు. కాని, 75 సంవత్సరాల ప్రాయంలో, ఈయన ప్రధానిగా కేవలం అలంకార ప్రాయమైన పాత్ర వహించాడు. విధాన నిర్ణయాలు, వాటి అమలు,

జర్మన్ చక్రవర్తి ఆయన విదేశాంగ కార్యదర్శి 'బులో'లే నిర్వర్తించారు. ఈ కాలంలో జర్మనీ సామ్రాజ్య విస్తరణకు, విదేశాలలో జర్మనీ వర్తక, వాణిజ్యాల పెంపుకు, ప్రాధాన్యం ఇవ్వబడింది. క్రీ.శ. 1895లో, 'జర్మన్ సామ్రాజ్యం, ప్రపంచ సామ్రాజ్య'మైందని చక్రవర్తే ప్రకటించాడు. క్రీ.శ. 1897లో ఇద్దరు జర్మన్ క్రైస్తవ మత బోధకులు చైనాలో చంపబడ్డారు. దీనిని అదనుగా తీసికొని, జర్మన్ సైన్యాలు చైనాలో ప్రవేశించి, జర్మన్ బ్యాంకర్లకు వ్యాపారస్తులకు ఎన్నో ఆర్థిక, ప్రత్యేక సదుపాయాలను పొంది, 200 చ.మైళ్ళ చైనా భూభాగాన్ని, 90 సంవత్సరాల కౌలుకు తీసికోవడం జరిగింది. క్రీ.శ. 1899లో స్పెయిన్ నుండి జర్మనీ 'కరోలిన్' దీవులను కొనుగోలు చేసింది. 1899–1900 సంవత్సరాల మధ్య ఇంగ్లాండ్, అమెరికా సంయుక్త రాష్ట్రాలతో అంగీకారాన్ని కుదుర్చుకొన్ని, 'సమోవా'ను పొందింది. జర్మన్ చక్రవర్తి, టర్కీ సుల్తాన్‌కు కాన్‌స్టాంటినోపిల్‌లో మహా ఆడంబరాల మధ్య కలిసికొని, తద్వారా జర్మన్ బ్యాంకర్లకు 'బాస్‌ఫరస్' నుండి 'బాగ్దాద్' వరకు రైలు మార్గాన్ని నిర్మించడానికి, ప్రత్యేక సదుపాయాలతో అవకాశాన్ని కలుగజేసాడు. టర్కీ సైన్యం జర్మనీ సైనికోద్యోగులచే తర్ఫీదు ఇప్పించబడి, తీర్చిదిద్దబడింది. టర్కీ యుద్ధ పరికరాలను, జర్మనీ నుండి కొనుగోలు చేసింది. క్రీ.శ. 1900 సంవత్సరంలో చైనాలో సంభవించిన 'బాక్సింగ్' తిరుగుబాటులో పాల్గొన్నది. బ్రెజిల్ జర్మన్ స్థావరాలు ఏర్పాటైనాయి. దక్షిణ ఆఫ్రికాలో జర్మన్ పెట్టుబడులు పెరిగి, వ్యాపారాభివృద్ధికి దోహదం చేసాయి.

ఈ కాలంలో జర్మనీ అనేక చర్యల ద్వారా తన నౌకాదళాన్ని, ఇంగ్లండ్, నౌకాదళ స్థాయికి పెంచింది. జర్మనీ భవితవ్యం సముద్రాధిపత్యంతో ముడిపడి వుందని, బాహాటంగా జర్మన్ చక్రవర్తి ప్రకటించాడు. చక్రవర్తి ఉత్సాహం, జర్మన్ నౌకాదళ సమితి ప్రకారం, అన్నిటి కంటే నౌకాదళాధిపతైన ఆడ్మిరల్ 'వాన్‌టర్ పిట్జ్' అమోఘశక్తి సామర్థ్యాలు, జర్మన్ నౌకాదళాన్ని మహాశక్తిగా రూపొందించాయి. క్రీ.శ. 1916 వరకు టిర్‌పిట్ జర్మన్ నౌకాదళాన్ని తన ప్రతిభతో ఆయత్తం చేస్తూనే వున్నాడు.

## 7.9.3 బర్లో (1900 – 1909)

బులో విలక్షణ వ్యక్తిత్వం గల ప్రష్యా ప్రభు వంశీయుడు. ప్రష్యన్ అభివృద్ధి నిరోధకులను అతి చాకచాక్యంతో, మెలకువతో, తన విధానాలకు అడ్డు రాకుండా చేయగలిగాడు. ఇతడు సామ్రాజ్య ప్రభుత్వానికి, సనాతనులకు సత్సంబంధాలను కలుగజేసాడు. పారిశ్రామిక జాతీయ ఉదారవాదులు వ్యవసాయ సనాతనుల మధ్య అవగాహన పెంచి, ఈ ఇరువర్గాల వారు శాసన సభలో కలిసి వ్యవహరించేటట్లు, చేయగలిగాడు. పోలిష్ జాతి వారిపై ఇతడు తీసుకున్న కఠిన చర్యలు, జర్మన్ జాతీయ వాదులకు ఆహ్లాదాన్ని కలిగించాయి

ఈయన వైదేశిక విధానం చాలా మేరకు, సామ్రాజ్య వాదాన్ని సమర్థించే వ్యాపార ప్రముఖుల చేత ప్రభావితం చేయబడింది. ఈ విధానమంతా జర్మనీ ఆర్థిక విస్తరణ, ఆధీన ప్రాంత పెంపుదలకే ప్రాధాన్యతనిచ్చింది. ఇతని కాలంలోనే ఇంగ్లాండ్, జర్మనీతో అంగీకారం కుదుర్చుకోవాలని ప్రయత్నించి, విఫలమైంది. అందుకే, ఇంగ్లాండ్ ఫ్రాన్స్‌తో మైత్రి (Entente Cordiale) చేసుకుంది. జర్మనీ, మొరాకో, బోస్నియా వివాదాలలో జోక్యం చేసుకుంది. జర్మన్ సరుకులు ప్రపంచ నలుమూలల్లో చొప్పించబడ్డాయి. దీంతో, జర్మనీ ప్రపంచ విధానాన్ని అనుసరించినట్లయింది.

కాని, బులో యొక్క సామ్రాజ్యవాద విధానాలు, విపరీత విమర్శకు లోనైనాయి. ఈతని పన్నుల విధానం, దేశభక్తులైన సనాతనుల సవాలుకు గురైంది. సామ్రాజ్యంలోని సైన్యాధిక్యతను సమర్థించే వర్గానికి, ప్రథమ రాకుమారుడు నాయకుడై బులో, రాజీనామా చేసేటట్లు చేసాడు. "ప్రధానమంత్రి విధానాలు, శక్తివంతంగా లేవనే" అభియోగం బులోపై మోపబడింది.

## 7.9.4 బెథ్‌మాన్ — హోల్‌వెగ్

బెథ్‌మాన్ హోల్‌వెగ్, బులో తర్వాత ప్రధానమంత్రి అయ్యాడు. ఇతడు ప్రష్యాలో సంపన్న ప్రభువర్గం వాడు. 

BRAOU

ప్రష్యా అధికార వర్గంలో ఎంతో పేరు, ప్రతిష్టలు కలవాడు. బులో యొక్క ఆంతరంగిక, వైదేశిక విధానాలను కొనసాగించాడు. ఇతడు సంకీర్ణ ప్రభుత్వ మద్దతుతో తన విధానాలను అమలు పర్చాడు. ఇతడు ప్రధానమంత్రిగా వున్నప్పుడే, బలీయమైన, శక్తివంతమైన సమైక్య జర్మనీ, మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నది.

## 7.10 జర్మనీ పారిశ్రామిక ప్రగతి

రెండో విలియం కాలంలో జర్మనీ సత్వర పారిశ్రామికాభివృద్ధి సాధించింది. వర్తక, వాణిజ్యాలలో, ఉత్పత్తి పరిశ్రమలో పాల్గొన్న జర్మన్‌ల సంఖ్య, 20 మిలియన్‌ల నుండి 35 మిలియన్‌లకు పెరగింది. ఇనుము ఉత్పత్తి, 5 మిలియన్‌ల నుండి 15కు, బొగ్గు 70 మిలియన్‌ల నుండి 200 టన్నుల వరకు పెరిగింది. ప్రపంచ నౌకాదళంలో, జర్మనీ స్థాయి 6 శాతం నుండి 11 శాతానికి పెరిగింది. జర్మనీ ఎగుమతులు, సాలీనా 800 మిలియన్‌ల నుండి 2,500 మిలియన్‌ల వరకు పెరిగాయి. జర్మనీ జనాభా గూడ బాగా పెరిగింది.

## 7.11 సామ్యవాద ప్రజాస్వామ్య పార్టీ

జర్మనీలోని ఐదు రాజకీయ పార్టీలతో, సామ్యవాద ప్రజాస్వామ్య పార్టీ బాగా బలాన్ని పుంజుకుంది. క్రీ.శ. 1912 సంవత్సరపు ఎన్నికల్లో వీరు అత్యధిక ఓట్లు సంపాదించారు. కాని, వీరి పెంపుదల, విప్లవ సూచకంగా పరిణమించలేదు. ఇందుకు కారణం, వీరిలో చాలమంది, శ్రామికవర్గాన్ని ప్రభుత్వం గుర్తిస్తే చాలనుకునే వారే. వీరిలో అతివాదులు గూడ, ఈ పార్టీని సామ్రాజ్యపు యంత్రాంగాన్ని సంస్కరించి, జర్మనీలో నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పే సాధనగానే భావించారు అందుకేనేమో, ఈ పార్టీలోని చాలమంది నాయకులు, సభ్యులు, సంస్కరణలనే అభిలషించారు గాని, విప్లవానికి సంసిద్ధులు కాలేదు.

BRAOU

## II. మీ అవగాహన పరిక్షించుకొండి

1. బిస్మార్క్ విదేశీ విధానపు ముఖ్యలక్ష్యాలేవ్వి
2. 20వ శతాబ్దపు తొలిదశలో, జర్మనీయందు ఏ రాజకీయ పార్టీ శక్తివంతమైన పార్టీగా ఉద్భవించెను.

II బిస్మార్క్ విదేశీ విధానం ముఖ్యలక్ష్యాలు ఏవనగా.

1. ఐరోపాలో జర్మనీని సర్వోన్నత రాజకీయ శక్తిగా రూపొందించుట.
2. ఐరోపాలో యధాతథస్థితిని కొనసాగించుట.
3. ఫ్రాన్స్‌ను ఒంటరిగా చేయుట.
4. సోషల్ డెమోక్రాట్స్ – సామ్యవాద ప్రజాస్వామ్యవాదులు.

## 7.12 సంగ్రహంగా

1. జర్మని చక్రవర్తులైన మొదటి విలియం (1871—88) మరియు రెండో విలియం (1888—1918), మరియు వారి చాన్సెలర్ బిస్మార్క్, జర్మనీ సామ్రాజ్యపు నిర్మాతలు.

2. బిస్మార్క్ అనేక అంతరంగిక సంస్కరణలు ప్రవేశపెట్టి, జర్మనీ ప్రభుత్వాన్ని దాని ఆర్థికస్థితిని అభివృద్ధి పరచెను.

3. బిస్మార్క్ యొక్క సామ్రాజ్యవాద విదేశీ విధానపు ముఖ్యలక్ష్యం, జర్మనీని ఐరోపాలో శక్తివంతమైన దేశంగా రూపొందించడం—1872లో అతడు "త్రిసామ్రాట్ కూటమి" (Drei Kerier Bond) ఏర్పాటు చేసెను. 1882లో అతడు, ఇటలీ, ఆస్ట్రియాలతో కలిసి అంతర్జాతీయ రంగంలో తన లక్ష్య సాధనలకై త్రిరాజ్య మైత్రి కూటమిని ఏర్పరిచెను.

## 7.13 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు

I 1. బిస్మార్క్ అణచివేత చర్యలను అవలంభించెను. మరియు (State Socialism) రాజరిక సామ్యవాద విధానాన్ని ప్రవేశపెట్టి జర్మనీలో సామ్యవాదుల ప్రభావాన్ని అరికట్టెను.

2. సైనిక ఆధునీకరణ, శక్తివంతమైన వ్యవస్థీకరణ, చక్కటి క్రమశిక్షణ ఏర్పాటుచేసి. నిర్బంధ సైనిక సేవా పద్ధతిని విస్తరించి, జర్మనీ దేశాన్ని బలమైన సైనికశక్తిగా రూపొందించెను.

## 7.14 పరీక్ష — నమూనా ప్రశ్నలు.

I ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తుల్లో జవాబులు రాయండి.

1. బిస్మార్క్ అంతరంగిక విధానాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
2. బిస్మార్క్ విదేశీ విధానాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
3. జర్మనీ చాన్సలర్‌గా బిస్మార్క్‌ను వ్యక్తిత్వాన్ని విమర్శనాత్మకంగా అంచనావేయండి.

II ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తుల్లోజవాబులు రాయండి.

1. బిస్మార్క్ ఆర్థిక విధానాలను విమర్శనాత్మకంగా పరిశీలించుము.
2. బిస్మార్క్ తన రాజకీయ ప్రత్యర్థుల సవాళ్ళను ఏ విధంగా ఎదుర్కొనెనో, విశదీకరించండి.
3. "త్రిసామ్రాట్ కూటమి" , "త్రిరాజ్యమైత్రి" కూటముల ప్రాధాన్యతను చర్చించండి.
4. బిస్మార్క్ ఇంగ్లండ్ పట్ల అవలంభించిన విధానాన్ని విశ్లేషించండి.

BRAOU

## 7.15 ఉపయుక్త గ్రంథాలు


1. వి.వి. కోటిరెడ్డి : బి.ఏ ఆధునిక ఐరోపా చరిత్ర
2. తెలుగు అకాడమి ప్రచురణ : ఆధునిక ఐరోపా చరిత్ర
3. తెలుగు అకాడమి ప్రచురణ : ఆధునిక ప్రపంచ చరిత్ర.
4. *Grant and temperly* : *Europe in the 19th and 20th Centuries*
5. *C.J.H. Hayes* : *Europe upto 1870*
6. *C.J.H. Hayes* : *Contemporary Europe Since 1870*
7. *C.D. Hazen* : *Europe upto 1815*
8. *A.J.P. Taylor* : *Bismark, the Man and the Statesman*




— వి. వెంకటస్వామి.

BRAOU

# ఖండం-IV పారిశ్రామిక విప్లవం

ఈ ఖండంలో వున్న భాగం పారిశ్రామిక విప్లవం గురించి. విప్లవానికి కారకాలు, విప్లవ స్వభావం, ఫలితాలు, ప్రాముఖ్యత, ఈ భాగంలో వివరించడం జరిగింది.

BRAOU

# భాగం: 8 – పారిశ్రామిక విప్లవం

## విషయక్రమము


8.0 లక్ష్యాలు

8.1 పరిచయం

8.2 పారిశ్రామిక విప్లవం – వివరణ

8.2.1 పరిణామమే కాని విప్లవం కాదు.

8.3 ఇంగ్లాండులో ప్రారంభం

8.3.1 ఇంగ్లాండులో అనుకూల పరిస్థితులు

8.3.1.1 పెట్టుబడి

8.3.1.2 కార్మికులు

8.3.1.3 రవాణా

8.3.1.4 వైజ్ఞానిక వాతావరణం

8.4 మార్పుతెచ్చిన యంత్రాలు

8.4.1 ఆవిరి యంత్రం

8.4.2 పత్తి, వస్త్రపరిశ్రమ అభివృద్ధికి తోడ్పడిన యంత్రాలు

8.4.3 బొగ్గు, ఇనుము, ఉక్కు పరిశ్రమలు

8.4.4 రవాణా సౌకర్యాలు

8.5 విప్లవ వ్యాప్తి

8.5.1 వ్యవసాయిక అభివృద్ధి

8.5.2 1870 తర్వాత పారిశ్రామిక విస్తృతి

8.5.3 విద్యుచ్ఛక్తి

8.5.3.1 గృహప్రయోజనాలకు విద్యుత్ వాడకం

8.5.4 వ్యక్తిగత సౌకర్య సాధనాలు

8.5.5 పెట్రోలియం, రబ్బర్

8.6 విప్లవ ఫలితాలు

8.6.1 ఆర్థిక రంగం

8.6.1.1 భారీ వ్యాపారం

8.6.1.2 సంపద పెంపు

8.6.2 సామాజిక ఫలితాలు

8.6.2.1 జనాభా పెరుగుట

8.6.2.2 కార్మిక సమస్యలు

8.6.3 రాజకీయ పరిణామాలు

8.6.3.1 ఆర్థిక ఉదారవాదం, ఉదార రాజకీయ ఆర్థికవ్యవస్థ, స్వేచ్ఛా వ్యాపారం

8.6.3.2 ఆర్థిక జాతీయతత్వం

8.6.3.3 ఖండాంతర్గత సుంకం

8.6.3.4 పారిశ్రామికీకరణ, ప్రజాస్వామ్యం

8.6.3.5 ప్రభుత్వ బాధ్యతలు పెరుగుట


BRAOU

8.6.3.6 సామ్యవాద భావాల వ్యాప్తి

8.6.3.6.1 కారల్ మార్క్స్: కమ్యూనిస్ట్ ప్రణాళిక

8. 7 సంగ్రహంగా

8. 8 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

8. 9 పరీక్ష నమూనా ప్రశ్నలు

8.10 ఉపయుక్త గ్రంథాలు

## 8.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకో గలగాలి.

1. పారిశ్రామిక విప్లవానికి గల కారణాలను విశ్లేషించడం.
2. పారిశ్రామిక విప్లవ ఫలితాలను విశ్లేషించుట.
3. పారిశ్రామిక విప్లవ స్వభావాన్ని దాని ప్రాధాన్యతను అంచనావేయడం.

## 8.1 పరిచయం

18వ శతాబ్దపు చివరి దశలో ఆర్థిక రంగంలో జరిగిన మహత్తరమైన మార్పును సూచించేదిగా పారిశ్రామిక విప్లవం పేర్కొనబడింది. అది వస్తూ ఉత్పత్తి, ప్రయాణసాధనాలు, రవాణా సౌకర్యాలలో విప్లవాత్మకమైన మార్పును తెచ్చింది. పారిశ్రామిక విప్లవం ఆర్థిక రంగంలోనే గాక, సాంఘిక వ్యవస్థా నిర్మాణం ప్రభుత్వ నిర్వహణతో బాటు మానవ జీవితమందలి వివిధ రంగాలపై సుదీర్ఘ ఫలితాలను కలిగించింది.

## 8.2 పారిశ్రామిక విప్లవం — వివరణ

కొంత కాలవ్యవధిలో ఒక క్రమంలో సంఘటనలు జరగటం, ఆ క్రమం తప్పకుండా పునరుక్తం కావడాన్ని విప్లవం అంటారు. విప్లవం అంటే గొప్ప మార్పు అని గూడ అర్థం. మన దృక్పథంలో, సామాజిక అలవాట్లలో, పరిస్థితులలో వచ్చే సంపూర్ణమైన మార్పును, ప్రభుత్వ వ్యవహారంలోనూ, రూపంలోను వచ్చే ప్రముఖమైన మార్పునూ, విప్లవం అని అనవచ్చును. మనం మొదట చెప్పుకొన్న అర్థంలో ప్రభుత్వ రూపాల విషయంలో మధ్య యుగాంతంలో అంటే, క్రీ.శ. 1450 ప్రాంతంలో వాడటం కన్పిస్తుంది. కాని, తరవాతి కాలంలో పాత వ్యవస్థ 'సంపూర్ణ పరిణామం' పొంది, కొత్త వ్యవస్థ స్థాపించబడటానికి ముఖ్యంగా ఒక దేశ ప్రభుత్వంలో అటువంటి మార్పు రావటానికి సంకేతంగా విప్లవం అన్న పదాన్ని వాడారు. 1688లో ఇంగ్లాండ్‌లో వచ్చిన రక్తపాత రహిత విప్లవాన్ని, అమెరికన్ విప్లవాన్నీ, 1789లో వచ్చిన ఫ్రెంచి విప్లవాన్నీ, రాజకీయ రంగంలో వచ్చిన ప్రధానమైన మార్పులకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

అదే విధంగా మానవజాతికి ఆవశ్యకమైన కొన్ని వస్తువుల ఉత్పత్తి విధానంలో 18, 19 శతాబ్దంలో బ్రిటన్‌లో పూర్తి మార్పువచ్చింది. మానవ, పశు శ్రమల ద్వారా వస్తువులను ఉత్పత్తి చేసే విధానాన్ని, మొదట యంత్రాల ద్వారా, తర్వాత భారీ యంత్రాల ద్వారా ఉత్పత్తి చేసే విధానం తొలగించి వేసింది. భారీ ఎత్తున ఉత్పత్తిని సాగించే యంత్రగాలు, కొలువుల స్థాపనకు ఇది దారితీసింది. ఈ మార్పులు అనేక ఇతర రంగాలలో మార్పులకు కారణభూతాలయ్యాయి. ఇంగ్లాండ్‌లో వచ్చిన, ఈ సంపూర్ణ పరిణామంతో కూడిన ఐరోపా చరిత్రలోని ఈ అధ్యాయాన్ని 'పారిశ్రామిక విప్లవం' అన్నారు.

BRAOU

ఫ్రెంచి సామ్యవాది బ్లాంక్ 1837లో "పారిశ్రామిక విప్లవం" అన్న మాటను మొట్టమొదటిసారి ఉపయోగించాడు. ప్రసిద్ధాంగ్ల చరిత్రకారుడు ఆర్నాల్డ్ టాయన్‌బీ, పారిశ్రామిక విప్లవం మీద తాను వ్రాసిన ప్రసిద్ధ గ్రంథంలో ఈ మాటకు అధిక ప్రచారాన్ని తెచ్చాడు. ఆ తర్వాత, ఐరోపా చరిత్ర పుటలలోని ఈ పరిణామాన్ని వర్ణించే సమయంలో చరిత్రకారులు ఈ మాటను సర్వసాధారణంగా, విస్తృతంగా ఉపయోగించారు.

## 8.2.1 'పరిణామమే' కాని 'విప్లవం' కాదు

కాని, చరిత్రలో హేస్ భేదాభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్‌లోని పారిశ్రామికీకరణ అధ్యాయాన్ని పరిణామం (evolution) అని పిలవడం, ఉచితంగా వుంటుందన్నాడు. ఆయన అభిప్రాయంలో ప్రధానమైన, ఆకస్మికమైన తిరుగుబాటు "విప్లవం" 17వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో వచ్చిన రక్తపాతరహిత విప్లవం, 18వ శతాబ్దంలో వచ్చిన అమెరికన్, ఫ్రెంచి విప్లవాల వంటి రాజకీయ విప్లవాలలో లాగా, దాని ఫలితాలు వెంటనే కనిపిస్తాయి. పారిశ్రామిక విప్లవం అంత హఠాత్తుగా వచ్చింది కాదు; ప్రభావం కూడ వెంటనే అనుభవానికి రాలేదు. రాజకీయ విప్లవంలో వలె ఇక్కడ పరిణామ ప్రక్రియ ఒక ప్రత్యేక సంవత్సరానికి గాని, శతాబ్దానికి గాని పరిమితం కాదు. పారిశ్రామికీకరణ ప్రారంభం 15వ శతాబ్దంలోనే జరిగిందనీ, అది యింకా కొనసాగుతూనే వుందనీ ఆయన వాదించాడు. దాదాపు 5 శతాబ్దాల పర్యంతం విస్తరించిన అభివృద్ధి లేక పరిణామం, విప్లవం కాజాలదంటాడు. పారిశ్రామిక విప్లవం అన్న మాటను వాడదల్చుకుంటే, దాన్ని 1830—1870 మధ్య కాలంలో ఇంగ్లాండ్‌కూ, 1870 తర్వాతనే ఐరోపా ఖండానికి, అన్వయించాలంటాడాయన. ఇంగ్లండ్ తన ప్రధానమైన వ్యవసాయిక, వ్యాపారరంగాల నుండి యంత్ర పరిశ్రమల లోనికి దృష్టి సారించిన కాలమదే.

హేస్ అభిప్రాయం సమర్థనీయమే. వివిధ వస్తువుల ఉత్పత్తి ప్రక్రియలో వచ్చిన మార్పు రాజకీయ విప్లవాలవలె ఆకస్మికమైనది కాదని, ఒక ప్రత్యేక సంవత్సరానికి, కాల పరిమితికి లోనైంది గానీ కాదు. ఉదాహరణకు, మహావిప్లవం (Glorious Revolution) 1688లోను, ఫ్రెంచి విప్లవం 1789లోను వచ్చాయి. నూతన ఆవిష్కరణల కాలం క్రీ.శ. 1700 ప్రాంతం అయినా, అది 18, 19 శతాబ్దాల పర్యంతం వ్యాపించింది. అంతే కాదు, ఇంకా కొనసాగుతూంది.

BRAOU

## 8.3 ఇంగ్లాండ్‌లో ప్రారంభం

ఉత్పత్తి పద్ధతుల్లో మార్పుకు స్థావరం కావటంలోను, ఆ మార్పు ఫలితాలను అనుభవించటంలోను, ఐరోపా దేశాలలో ఇంగ్లాండ్ మార్గదర్శకమైంది. 'ప్రపంచ కర్మాగారం'గా పరిగణించబడిందది. లాభదాయకమైన యంత్రాగారాల స్థాపనకు దారితీసిన అనుకూల పరిస్థితులు, అవసరమైన రంగం ఇంగ్లాండ్‌లో సిద్ధంగా వుండటమే అందుకు కారణం. ఇతర దేశాలలో యీ మార్పు తరువాత వచ్చింది.

### 8.3.1 ఇంగ్లాండ్ అనుకూల పరిస్థితులు

ప్రత్తి పరిశ్రమకు తగిన వాతావరణం ఇంగ్లాండ్‌లో వుంది. జల శక్తికి కొరతలేదు. ముడి పదార్థాలకు కొరత లేదు ఇనుము, బొగ్గు కావలసినంత వున్నాయి. అవీ, ప్రక్క ప్రక్కనే దొరుకుతున్నాయి. ఫ్రాన్స్, జర్మనీ వంటి ఇతర ఐరోపా దేశాలకంటే ఇంగ్లాండ్‌లోని బొగ్గు గనులు పెద్దవీ, ప్రధాన రేవుపట్టణాలకు సమీపంలో వున్నవీ కావటం చేత, వీటి ద్వారా రవాణాకు ఎక్కువ వీలు కలిగింది. "ఇనుము, బొగ్గు, వస్త్రాల ఆధారంగా, ప్రపంచం అంతా అనుకరించిన ఒక కొత్త నాగరికతను బ్రిటన్ సృజించింది" ఫిషర్ ప్రశంసించాడు.

#### 8.3.1.1 పెట్టుబడి

కావలసినంత సంపద వుండటం వల్ల, పెట్టుబడిని సమకూర్చటం ఇంగ్లాండ్‌లో ఒక సమస్య కాలేదు. ఈ

సంపదకూ అనేక కారణాలున్నాయి. 17వ శతాబ్దం నుండి ఇతర దేశాలలో వర్తక వ్యాపారాలకు బ్రిటన్ ప్రసిద్ధమే. ఈ వర్తకం వల్ల పెద్దఎత్తున లాభాలు సంపాదించింది. వర్తక వాణిజ్యాల నుండే కాక, పెట్టుబడిదారీ పద్ధతి వ్యవసాయం వలన కూడా మంచి లాభాలు సంపాదించింది. దేశాన్ని సుసంపన్న చేయటంలో సాంప్రదాయానికి కట్టుబడని వాళ్ళ పాత్రకూడ, ఎంతో వుందంటాడు ఫిషర్. వీళ్ళు శ్రమను పవిత్రంగాను, ధన సంపాదనను భగవంతునికి అంగీకారయోగ్యమయిన తమ సేవలకు గుర్తుగాను భావించారు.

సరైన మార్గంలో పెట్టుబడిగా ఉపయోగించకపోతే, కేవలం సంపద వుండటం వల్ల ప్రయోజనం లేదు. పెట్టుబడిని వినియోగించడాన్ని వేగవంతం చేయటంలో, బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పాత్రను తక్కువగా అంచనా వేయరాదు. లండన్ మనీ మార్కెట్, జాయంట్ స్టాక్ బ్యాంకులు, జాయింట్ స్టాక్ కార్పొరేషన్ల పుట్టుక, నిధుల వినియోగాన్ని సాధారణమూ, సులభమూ చేసాయి. ఋణాల నివ్వటంలో బ్యాంకులవలంభించిన పటిష్టమైన విధానం. నిధుల వినియోగ యంత్రాంగాన్ని (Mechanism of finance) ప్రభావ వంతం చేసిందన్నాడు ఫిషర్. ఆవిరి యంత్రం, స్పిన్నింగ్ జెన్నీలను వినియోగించటం వల్ల కలిగిన ఆర్థిక ఫలితాలను ఇంగ్లాండ్ అధికంగా అనుభవించడానికి వీలు కలిగింది.

### 8.3.1.2 కార్మికులు

భారీ ఎత్తున ఉత్పత్తి చేయడానికి కొత్తగా స్థాపించిన యంత్రాగారాలలో, పరిశ్రమలలో పనిచేయటానికి బహుళ సంఖ్యలో అవసరమయిన కార్మికులు కూడ, విభిన్న ఆధారాల నుండి లభించారు. ఒక వైపున బ్రిటిష్ జనాభా పెరుగుతున్నది. పంటల మార్పిడి వంటి మేలైన వ్యవసాయ పద్ధతులు, పాత, లాభదాయకంగాని వ్యవసాయ పద్ధతుల స్థానంలో వచ్చాయి. ఇది ఆహార పెరుగుదలకూ, జనాభా పెరుగుదలకూ కారణమైంది. 18వ శతాబ్దంలో ఐరోపానుండి వలస వచ్చిన కార్మికులు, దీనికి మరింత తోడ్పడ్డారు. పాత వ్యవసాయ పద్ధతులు క్రమక్రమంగా నశించడం వల్ల, వ్యవసాయ కార్మికులు కొత్తగా ఏర్పడ్డ పరిశ్రమలలోనికి రావడానికి వీలు కలిగింది.

### 8.3.1.3 రవాణా

18వ శతాబ్దంలో సముద్ర వ్యాపారానికి తగిన సాధన సామగ్రి ఇంగ్లాండ్‌కు సమృద్ధిగా వుంది. ఎన్నో రేవులున్నాయి. రోడ్లు, కాలవల నిర్మాణం వల్ల దేశంలో కూడ, రవాణా సౌకర్యాలు ఆధునికీకరణ చెంది, అభివృద్ధి పొందాయి.

### 8.3.1.4 వైజ్ఞానిక వాతావరణం

ఉత్పత్తి ప్రక్రియలో వినియోగించదగిన కొత్త యంత్రాలను కనుగొని, దేశంలోని ఆర్థిక జీవనాన్ని మార్చివేసిన ప్రతిభావంతులైన స్కాటిష్, ఇంగ్లీష్ శాస్త్రవేత్తలను కలిగి వుండటం, బ్రిటన్ సౌభాగ్యం.

## 8.4 మార్పు తెచ్చిన యంత్రాలు

పారిశ్రామిక విప్లవానికి ఆధారం, ఆవిరిశక్తిని యంత్రాలకు, ఆపైన మొదటగా వస్త్రోత్పత్తికి, తర్వాత రవాణాకు వుపయోగించడమేనని డేవిడ్ థాంప్సన్ అన్నాడు.

### 8.4.1 ఆవిరి యంత్రం

18వ శతాబ్ది ప్రారంభంలో న్యూకామెన్ అనే మెకానిక్, ఇంగ్లాండ్‌లోని గనుల నుండి నీరు తోడటానికి ఆవిరియంత్రాన్ని కనుగొన్నాడు. దానిలో వున్న అనేక లోపాల కారణంగా, విస్తృతంగా ఉపయోగించడానికి వీలు



B R A O U

లేకపోయింది. మరీ లోతు ఎక్కువగా ఉన్నచోట్ల, ఇది నిరుపయోగం. ఇందులో ఉష్ణశక్తి ఎక్కువగా వృథా అయ్యేది. గ్రీనాక్ ఇంజనీర్ అయిన జేమ్స్‌వాట్ (1736 1819), ఒక ప్రత్యేక కండెన్సర్‌ను తయారు చేయటం (1769) ద్వారా, ఆవిరియంత్రంలోని లోపాలను తొలగించడంలో కృతకృత్యుడయ్యాడు. వాట్ అభివృద్ధి చేసిన ఆవిరియంత్రం "ఆవిరియుగం" అనే నూతన యుగారంభానికి కారణమైంది. గ్రేట్‌బ్రిటన్‌లోని పరిశ్రమలను విప్లవాత్మకంగా మార్చడంలో ప్రధానపాత్ర వహించింది. ఆవిరియంత్రాన్ని కనుగొన్న వాడిగా వాట్‌నే గుర్తించటం జరిగింది. జలచక్రం (water wheel) కదలికను అనుకరించి, రోటరీ మోషన్‌ను కనిపెట్టటంలో, 1781లో ఆవిరియంత్రం ప్రతి కర్మాగారాలలో ప్రవేశించింది.

ఆవిరియంత్రం ఉత్పత్తిలోను, దేశ, విదేశాలలో ఉపయోగానికై యంత్రాలను అందించడంలోను, బౌల్టన్ ప్రయత్నాన్ని గుర్తించాలి. ఈయన వాటితో కలిసి, ఎన్నో యంత్రాలను తయారుచేశాడు. ఇంగ్లాండ్‌లోని ప్రాథమిక పరిశ్రమల్లో, 1789 నాటికి అత్యంత ప్రభావవంతమైన అంగంగా ఆవిరియంత్రం స్థిరపడింది.

నూతనంగా రూపొందిన ఆవిరియంత్రం, ఇంగ్లాండ్‌లో వస్త్రోత్పత్తిలో అద్భుతమైన మార్పును తెచ్చింది. అంతకుముందు వస్త్రోత్పత్తి ప్రధానంగా చేతి పనిమీద ఆధారపడి వుండేది. ఉత్పత్తి అల్ప పరిమాణంలో జరిగేది. వస్త్రోత్పత్తి దుకాణానికో, ఇంటికో పరిమితమై వుండేది. ఉత్పత్తిదారుడు కొందరు పనివారిని ఉపయోగించుతూ, తను స్వయంగా పనిలో పాల్గొనేవాడు.

### 8.4.2 బొగ్గు, ఇనుము, ఉక్కు పరిశ్రమలు

మానవ, పశు శక్తులకు బదులుగా, వీలైన చోట్లంతా ఉత్పత్తి సాధనంగా యంత్రం రావడంలో, ఉత్పాదన శక్తి విపరీతంగా పెరిగింది. యంత్రాల ఉపయోగం సర్వసాధారణమైంది. కాని, అవి భారీ యంత్రాలు కావడంతో, వాటిని మానవశక్తితో గాని, పశు శక్తితో గాని నడపడం కష్టం. వాయు, జలశక్తులు కూడ పరిమితమైనవే. పైగా, పూర్తిగా ఆధార పడదగినవి కావు. ఈ యంత్రాలను నడపడానికి ఒక కొత్త చాలక (చోదక) శక్తి అవసరమైంది. జేమ్స్‌వాట్ మెరుగు పర్చిన ఆవిరి యంత్రం, నూతన చోదక శక్తిగా మానవాళికి తోడ్పడింది.

ఆవిరి యంత్రమూ, ఇతర యంత్రాల వాడకం, ఇనుము, బొగ్గుల అవసరాన్ని సృష్టించింది. యంత్రాల తయారీకి ఇనుమూ, ఆవిరి యంత్రాన్ని నడపటానికి కావలసిన ఆవిరికోసం బొగ్గు, అవసరమయినాయి.

ఏ దేశంలో నయినా పరిశ్రమల అభివృద్ధికి ఇనుము, ఉక్కు అత్యంత ప్రధానమైనవి. 18వ శతాబ్దానికి ముందు ముడి ఇనుమును కరిగించి ఇనుప వస్తువులు తయారు చేయటానికి, వంట చెరుకు నుపయోగించేవారు. రాక్షసి బొగ్గు (చార్‌కోల్)ను తయారు చేయటానికి తగినంత కట్టె లభించక పోవడంతో, రాతిబొగ్గు నుపయోగించటం మొదలెట్టారు. 16వ శతాబ్దం నుండి ఇంగ్లాండ్‌లో బొగ్గు త్రవ్వకం పెరిగింది. 18వ శతాబ్దం ప్రథమార్ధంలో బొగ్గును కోక్‌గా మార్చే ప్రయత్నలోను, ముడి ఇనుమును కరిగించి శుద్ధం చేయడంలోను, బలమైన గాలి పేలుళ్ళ ద్వారా, డార్బీలు సఫలులయ్యారు. డార్బీ (Darby) కోక్ బ్లాస్ట్ ప్రక్రియ ఉత్తరార్ధంలో తగ్గిపోతున్న ఇనుము ఉత్పత్తిని పెంచాయి. పునరుద్ధరించాయి. జేమ్స్‌వాట్ యొక్క స్టీమ్ హేమర్, హంట్స్‌మన్ యొక్క స్టీల్ ప్రాసెస్ (1740), జాన్‌స్మీటన్ యొక్క గాలింపు (1760), 1783లో హెన్రీకార్ట్, పీటర్ ఓనియన్స్‌ల "రెవర్బరేటరీఫర్‌నెస్," "పుడ్డింగ్", "రోలింగ్ మిల్లులు". నికోల్సన్ యొక్క 'హాట్‌బ్లాస్ట్' (1828) మొదలయినవి, 19వ శతాబ్దపు తొలిదశలో ఇనుము ఉత్పత్తి బహుళంగా వేగంగా సాగటానికై తోడ్పడిన కొన్ని కొత్త ఆవిష్కరణలు. 1815లో హంఫ్రీ డెవీన్ కనుక్కొన్న 'సేఫ్టీ లాంప్' గనుల నుండి బొగ్గు ఉత్పత్తి అధికమవటానికి దోహదమయింది.

BRAOU

## 8.4.3 ప్రత్తి, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడిన యంత్రాలు

వస్త్రోత్పత్తిలో రెండు ప్రధాన ప్రక్రియలున్నాయి. ఒకటి, ముడిసరుకు, ప్రత్తి, ఉన్ని, పట్టు నుండి దారం తీయటం; రెండు. దారాన్ని వస్త్రంగా నేయటం. దారం తీయటం బట్టలు నేయటం అన్నది ప్రాచీన కాలం నుండి తెలిసిన కళయే. పాత పద్ధతి ప్రకారం, ఒక వ్యక్తి ఒక్కసారిగా రాట్నం ద్వారా ఒకే దారాన్ని వడక గలిగేవాడు. దారం వడకటం, నేయటంలోనే అనేక కొత్త విషయాలను కనుగొనటం జరిగింది. తత్ఫలితంగా ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ దారాలను తీయటం సాధ్యమయింది.

1733లో బరీకి చెందిన కే 'ఫ్లయింగ్ షటిల్''ను కనుగొన్నాడు. దీనివల్ల దారం ప్రమాణం పెరిగింది. నేతపని వాడికి రెట్టింపు పని సాధ్యమయింది. జేమ్స్ హార్‌గ్రీవ్స్. 1754లో ''స్పిన్నింగ్ జిన్నీ''ని కనుగొన్నాడు. దీనితో ఒక్కసారిగా 8 లేక 10 దారాలు తీయవచ్చు. ఆ విధంగా అది 8 లేక 10 మంది పనిని చేయగలుగుతుంది.

1769 రిచర్డ్ ఆర్క్‌రైట్ గట్టి దారాన్ని తీయగలిగే ''స్పిన్నింగ్ ఫ్రేం'' లేక ''వాటర్ ఫ్రేం''ను కనుగొన్నాడు. చేయి, కాళ్ళు ఉపయోగించనవసరం లేకుండా, ఇది జలశక్తి మీదే నడుస్తుంది. ఇవి భారీ యంత్రాలు కావడంతో, వీటికోసం ప్రత్యేకంగా నిర్మించిన భవనాలు లేక కర్మాగారాలలో వీటిని ఏర్పరచవలసి వచ్చింది. అందుకే ''ఆర్క్ రైట్, ఇంగ్లీష్ పత్తి పరిశ్రమ స్థాపకుడు, కర్మాగార వ్యవస్థకు పితామహుడు'' అని ఫిషర్ వర్ణించాడు.

తరవాతి పరిశోధనలు ఒకేసారి రెండు వందల వరకూ దారాలను తీయగలిగే యంత్రాలను కనుగొనటానికి దారితీసాయి.

స్పిన్నింగ్ జెన్నీ, వాటర్ ఫ్రేంలను సమన్వయించి, శామ్యూల్ క్రాంప్టన్ 1779లో 'స్పిన్నింగ్ మ్యూల్'ను కనుగొన్నాడు. డాక్టర్ ఎడ్మండ్ కార్ట్‌రైట్ అనే మతాధికారి జలశక్తితో, స్వయంచాలితమైన మగ్గాన్ని కనుగొన్నాడు. ఇది వందమంది పనిని చేస్తుంది. నేత వేగాన్ని పెంచింది. కార్ట్‌రైట్ మర మగ్గం (1785), ప్రత్తి పరిశ్రమలో వచ్చిన విప్లవాన్ని పూర్తిచేసింది.

బట్టల తయారీలో అన్నిరకాల ప్రక్రియల అభివృద్ధికి కారణమయిన అనేక విషయాలను, ఆ తర్వాత కనుగొన్నారు. తత్ఫలితంగా వంద, రెండువందల మంది పనిని కేవలం ఒక యంత్రం చేయగలిగింది.

## 8.4.4 రవాణా సౌకర్యాలు

పారిశ్రామికీకరణం, అధిక వస్త్రోత్పత్తి వలన ముడిసరుకునకు, వస్తు విక్రయ వ్యాపార కేంద్రాలకు డిమాండ్ పెరిగింది. ఈ రెండు కారణాలు, తిరిగి రవాణా సౌకర్యాలను మెరుగుపర్చాల్సిన అవసరాన్ని సృష్టించాయి. హేస్ మాటల్లో చెప్పాలంటే, 1830–1870ల మధ్య రవాణా రంగంలో సాధించిన విస్మయాత్మకమైన అభివృద్ధి విప్లవాత్మకమైంది. 1830 వరకూ రవాణా సాధనాలలో పెద్ద మార్పుగానీ, అభివృద్ధి గాని సాధించిందేమీ లేదు. ప్రజలు నడిచో, గుర్రపుస్వారీ చేస్తూనో, దూర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు. ప్రయాణ సాధనాలకు ఆవిరి యంత్రాన్ని ఉపయోగించడం, ఇంగ్లాండ్‌లో రవాణా సమస్య పరిష్కారానికి దోహదమయింది 1815లో, ఇంగ్లాండ్‌లో స్టాక్‌టన్ నుండి డార్లింగ్‌టన్ వరకు, ఆవిరియంత్ర సహాయంతో మొదటి రైలు నడిచింది.రాబర్ట్ స్టీఫెన్‌సన్ ఆవిష్కరణలు, ఈ ప్రయాణ సాధన ప్రక్రియను పరాకాష్టకు తీసుకువచ్చాయి. ఆయన తయారుచేసిన 'రాకెట్' నలభై మైళ్ళ దూరాన్ని గంటవ్యవధిలో సాధించింది. స్టీఫెన్‌సన్ సాధించిన విజయం, రైలు మార్గాల సాధనాల విస్తరణకు దారితీసింది. ఫిషర్ మాటల్లో ఆయన సాధించిన విజయం, మానవజాతి సంతరించుకున్న అధిక చలనశక్తి, అధిక సంపద ఆ పైన బహుళమైన అలజడులకు కారణభూతమయ్యే కొత్త యుగానికి నాంది పలికింది. 1870 కల్లా రైలు మార్గాల అభివృద్ధిబాగా



B R A O U

సాగింది. ఇంగ్లాండ్‌లోని, స్కాట్ లాండ్‌లోని అన్ని ముఖ్య నగరాలకు లండన్ నుండి రైలు మార్గాలు వేయబడ్డాయి; రైళ్ళను కూడా బాగా మెరుగుపర్చారు. రసాయన, లోహ, యంత్ర, సాంకేతిక శాస్త్రాల అభివృద్ధి, ఆ పైన విద్యుచ్ఛక్తి వనరుల అభివృద్ధితో పాటుగా, ప్రయాణ సాధనాల అభివృద్ధి కూడ నిరంతరం సాగింది.

నౌకాయాన రంగంలో కూడ విజయం లభించింది. ఆవిరి యంత్రంతో నడిచే నౌకలు బహుళంగా నిర్మింపబడ్డాయి. సోనుపోను, నౌకల పరిమాణం, వేగం కూడ పెరిగింది.

## 8.5 విప్లవ వ్యాప్తి

ఇంగ్లాండ్‌లో 18వ శతాబ్దంలో మొదలైన పారిశ్రామిక "పారిశ్రామిక విప్లవం" అప్పటి నుండి అభివృద్ధిని సంతరించుకుంటూనే సాగిపోయింది. ఇంగ్లాండ్ తన శత్రువైన ఫ్రాన్స్‌తో దీర్ఘకాలం యుద్ధం కొనసాగించిందంటే, ఆ దెబ్బను తట్టుకోవటానికి కావల్సిన బలం ఇంగ్లాండ్‌కు, పారిశ్రామిక విప్లవాభివృద్ధి కారణంగా ఒనగూడిన అపార సంపదే కారణం.

ఇంగ్లాండ్‌లో 1830 కల్లా అభివృద్ధి పొందిన పరిశ్రమలు ఎంతో వేగవంతంగా విస్తృతపరచబడినాయి. బ్రిటిష్ వారి సరకులు ఎగుమతులు అధికమయ్యాయి. ఇనుము పరిశ్రమల్లో సాధించిన అభివృద్ధి గుర్తింప గలిగేటంత వేగంగా సాగింది. క్రమక్రమంగా మిగతా దేశాల్లో కూడ ఈ మార్పులు ప్రవేశపెట్టబడినాయి. 18వ శతాబ్దపు ఉత్తరార్థంలో ఫ్రాన్స్, బెల్జియం, నెదర్‌లాండ్స్ లాంటి ఐరోపాఖండ దేశాల్లో, కొత్తగా ఆవిష్కరింపబడిన ఆర్క్‌రైట్ 'వాటర్ ఫ్రేమ్స్' లాంటి యంత్రాలు ప్రవేశపెట్టబడినాయి.

### 8.5.1 వ్యవసాయాభివృద్ధి

అయితే, వ్యవసాయ రంగంలో సాధించిన అభివృద్ధి ఒకే పద్ధతిలో, నిలకడగా సాగలేదు. ఇంతకు ముందే మనం గమనించినట్లుగా, 18వ శతాబ్దపు కొత్త సాంకేతికత, ఎన్‌క్లోజర్ ఉద్యమం భారీ పరిశ్రమగా లాభాలను గడించి పెట్టే వ్యాపారంగా, పాత వ్యవసాయ రంగాన్ని మార్చివేసింది. అయితే, 1815 తర్వాత, వ్యవసాయిక లాభాలు గమనించేటంతగా తగ్గిపోయాయి. కానీ, మళ్ళీ 1840—70ల మధ్య బ్రిటన్ వ్యవసాయ రంగం లాభాలను పుంజుకొంది. వ్యవసాయరంగంలో యంత్రాలనుపయోగించడం వల్ల కూలీ రేటు బాగా పడిపోయింది. ఎరువుల గూర్చి లీబిగ్ పరిశోధనలు వ్యవసాయాభివృద్ధికి దోహదం చేశాయి. రసాయనిక, యాంత్రిక వ్యవసాయం అభివృద్ధి కాగానే, ఇంగ్లాండ్‌లో పంటలధికమయ్యాయి; కూలీ రేట్లు బాగా పడిపోయాయి. 1870 దాకా, వ్యవసాయ రంగంలో అధిక లాభాలు వచ్చాయి. ఆ తరువాత మాంద్యం ఏర్పడింది.

### 8.5.2 1870 తరువాత పారిశ్రామిక విస్తృతి

హేవ్ మాటల్లో, గ్రేట్‌బ్రిటన్ 1830 నుండి 1870 వరకూ గల నలభై సంవత్సరాలు మాత్రమే నిజమైన పారిశ్రామిక విప్లవాన్ని చవిచూసింది. 1870 నుండి 1910 వరకూ గల తరవాతి నలభయి సంవత్సరాల్లో, యంత్ర సహాయంతో కూడిన పరిశ్రమలు అధికోత్పత్తిని సాధించిపెట్టాయి.

### 8.5.3 విద్యుచ్ఛక్తి

1870 నుండి విద్యుచ్ఛక్తి ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నది. దాన్ని వివిధ రకాలుగా వాడటం మొదలెట్టారు. రకరకాలైన విద్యుత్పరికరాలు తయారయినాయి. అయితే విద్యుత్ వినియోగంలో పెంపు, ఏ ఒక్క దేశానికీ పరిమితం కాలేదు. ఒకేసారి, బ్రిటన్, అమెరికా, ఇంకా ఐరోపా ఖండంలోని మిగతా దేశాలలోను ప్రాచుర్యం పొందింది.

విద్యుత్ డైనమోల, మోటర్లను రానురాను మెరుగుపర్చారు. బహుళ సంఖ్యలో అవి ఉత్పత్తయ్యాయి. క్రమానుగతంగా విద్యుత్తును వెలుగు ఇచ్చేందుకు కూడ ఉపయోగించ మొదలిడివారు. థామస్ ఎడిసన్ విద్యుద్దీపాన్ని కనుగొనటం (1878), అలెగ్జాండర్ గ్రాహమ్‌బెల్ టెలిఫోన్‌ను కనుక్కోవటం (1876), మానవాళికి వరంగా పరిణమించాయి. త్వరలో విద్యుచ్చోదక రైలుబండ్లు, ట్రాములు అవతరించాయి. 1895లో ఇటలీ దేశస్థుడైన మార్కోనీ నిస్తంత్రీ టెలిగ్రఫీని కనుక్కొన్నాడు. 1898 కల్లా ఇంగ్లీష్ ఛానెల్ కటూ ఇటూ, నిస్తంత్రీ వార్తా ప్రసారణ మొదలయింది; 1901 కల్లా అట్లాంటిక్‌ను తరించటం సాగించింది.

## 8.5.3.1 గృహ ప్రయోజనాలకు విద్యుత్ వాడకం

20వ శతాబ్దం నుండి, విద్యుత్తును గృహావసరాలకు, ప్రయోజనాలకు, వాడటం, సాగించారు. దీపాలకు, టెలిఫోన్లకు, ఇండ్లు ఊడ్చే వాక్యూమ్ క్లీనర్లకూ, కుట్టు మిషన్లకు వాషింగ్ మిషన్లకూ విద్యుత్తు వాడకం అధికమయింది.

## 8.5.4 వ్యక్తిగత సౌకర్య సాధనాలు

విద్యుత్ పరికరాల పరిశ్రమలతో పాటు, ఇండ్లలో దుకాణాల్లో, కార్యాలయాల్లో ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక యాంత్రిక సాధనాల తయారీ మొదలయింది. రకరకాల కొలిముల (Furnaces) తో, కృత్రిమ వెచ్చదనం సమకూర్చటం జరిగింది. రిఫ్రిజిరేటర్లు తయారయినాయి. ఐస్ తయారుచేయటానికి, డబ్బాల్లో, కుండల్లో ఆహారపదార్థాలను విలువ వుంచడానికి, కొన్ని రసాయనిక పదార్థాల వాడకం ఉపయోగం లోకి వచ్చింది. రిఫ్రిజిరేటరును, విద్యుత్తును వాడటం, సాంకేతిక నిపుణులు (Engineers) నేర్చుకున్నారు. గృహ ఆర్థిక వ్యవస్థలో కుట్టుమిషన్ పెద్దమార్పును తీసుకువచ్చింది. వాణిజ్యపరంగా ఈ కుట్టుమిషన్‌ను ఎక్కువగా వాడకంలోనికి తీసుకువచ్చిన ఘనత, అమెరికా దేశస్థుడైన ఐజక్ సింగర్‌కు దక్కింది. 1889లో విద్యుత్కలిగా కుట్టుమిషన్‌కు పేటెంట్ తయారయింది.

కార్యాలయార్థిక వ్యవస్థలో మార్పు తీసుకువచ్చిన ప్రత్యేక సాధనం, టైప్‌రైటర్. 1874లో న్యూయార్క్‌లో, రెమింగ్టన్ అండ్ సన్స్ టైప్‌మిషన్లను వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయటం మొదలెట్టారు.

సైకిల్ ఆవిష్కరణ, వ్యక్తుల శీఘ్ర చలనానికి దోహదకారి అయింది. 1890 నాటికల్లా అమెరికా, ఐరోపాఖండాల్లో, ఇది విరివిగా వాడకంలోనికి వచ్చింది. 1870 నుండి 1910 వరకూ వచ్చిన ముఖ్య ఆవిష్కరణలు ఆవిరి శక్తితో నడిచే టర్బయిన్లు, ఇంటర్నల్ కంబశ్చన్ మెషీన్లను మోటార్ కార్లకు, నౌకలకు, విమానాలకు ఉపయోగించారు. అది పెట్రోలియం, రబ్బర్, సిమెంట్ పరిశ్రమలకు నవిని కల్పించంది. మెల్లగా 19వ శతాబ్దాంతానికల్లా, 'గాసోలిన్ ఇంజన్' వాట్ తయారుచేసిన ఆవిరియంత్రంతో పోటీపడసాగింది. ఆ విధంగా, రవాణా సౌకర్యాలలో, ఆపైన మిగతా పరిశ్రమలు చైతన్యాన్ని సంతరించుకోవటంలో, విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చింది.

## 8.5.5 పెట్రోలియం, రబ్బర్

ఇంటర్నల్ కంబశ్చన్ యంత్రావిష్కరణ దాన్ని మోటారుకార్లు, నౌకలు, విమానాల్లో ఉపయోగించటం వలన, పెట్రోలియం పరిశ్రమాభివృద్ధికి దోహదమయింది. మోటారు కారు వాడకం, రబ్బర్ పరిశ్రమాభివృద్ధికి దోహదకారి అయింది.

1839లో ఛార్లెస్ గుడ్ ఇయర్, రబ్బర్‌ను శక్తివంతమైన దాన్నిగా, ఎలాస్టిక్‌గా చేయటానికి వల్కనైజింగ్ కనుక్కోవటంతో, ఆయన రబ్బర్ పరిశ్రమకు స్థాపకుడయ్యాడు. 1850లో స్కాటిష్ పారిశ్రామిక రసాయన



BRAOU

శాస్త్రజ్ఞుడైన జేమ్స్‌యంగ్, ముడిచమురు (Crude Oil) నుండి, ల్యూబ్రికేటింగ్ ఆయిల్, కిరోసిన్, వాస్త్రాలను వెలికితీసే పద్ధతిని కనుగొన్నాడు.

ఈ ఆవిష్కరణా కార్యక్రమం ఏ ఒక్క కాలానికో, యంత్రానికో, పరిశ్రమకో పరిమితమై లేదు; నిరంతరం సాగింది.

## 8.6 విప్లవ ఫలితాలు

పారిశ్రామిక విప్లవం ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, తాత్త్వికరంగాల్లో ఊహించని ఫలితాలను, మార్పులను తీసుకువచ్చింది.

### 8.6.1 ఆర్థిక రంగం

రెండు ఆర్థిక దృక్కోణాలయిన యంత్రాగార వ్యవస్థ, పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థలు, ఒక దానితో ఒకటి ముడిపడినాయి. ఉత్పత్తి ప్రక్రియలో యంత్ర ప్రయోగం, గృహపరిశ్రమల ఉత్పత్తి ప్రక్రియలను పూర్తిగా మార్చివేసింది. యంత్రాగార వ్యవస్థను పాదుకొల్పింది. కొత్తయంత్రాలు భారీయైనవి, ఇంట్లోనో, దుకాణంలోనో నెలకొల్పటానికి క్లిష్టమైనవి; ఆ పైన రైతులో, కార్మికులో, కొనుక్కోవటానికి తలకుమించిన అధిక ధరలు కలిగినవి. అందువల్ల ధనవంతులో, వారి సహాయంతో ముందుకొచ్చిన ప్రమోటర్లో, యంత్రాలను ,కొనుక్కోసాగారు, యజమానులయినారు. ఈ యంత్రాలను ప్రత్యేక భవనాల్లో, యంత్రాగారాల్లో, ఫ్యాక్టరీల్లో స్థాపించి, నడపటం మొదలెట్టారు. భారీ పరిశ్రమలకు పెద్ద పెద్ద పెట్టుబడులు కావల్సి వచ్చాయి. అలా, అది కొత్తరకమైన పెట్టుబడిదారీ వ్యవస్థకు పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థకు దారితీసింది. అందువల్ల, పారిశ్రామిక పెట్టుబడిదారి వ్యవస్థ లేకుండా యంత్రాగార వ్యవస్థ లేదు; యంత్రాగార వ్యవస్థ లేనప్పుడు పారిశ్రామిక పెట్టుబడి వ్యవస్థకు అర్థం లేదు. పారిశ్రామిక పెట్టుబడిదారులు రెండురకాలు: మొదటి రకం: పై మధ్య తరగతి వాళ్ళు లేక భూస్వాములు. వాళ్ళప్పటికే వ్యాపార, పెట్టుబడిదారీ వ్యవస్థల వల్ల ధనవంతులయ్యారు. రెండవరకం: వ్యక్తిగత సామర్థ్యం వల్ల పైకొచ్చిన ప్రయోజకులు. అంతుకముందు ఊరూ పేరూ లేకుండా వుండి, క్రింది తరగతిలో నుంచి పైకొచ్చిన వారు వీరు. ప్రారంభదశలో ఈ పారిశ్రామిక పెట్టుబడిదారులు తమ వాణిజ్య సంస్థలతో సూటియైన, దగ్గరి సంబంధం కలిగివున్నారు.

యంత్రచోదిత ఉత్పత్తి చాలమంది పనివారలను కార్మికులుగా మార్చివేసింది. ఇంగ్లాండ్‌లో వస్తూత్పత్తి ఎన్నడూ కాంచనంత అధికమైంది. ఇంగ్లాండ్‌ను 'ప్రపంచ కర్మాగారం'గా భావించడం జరిగింది.

#### 8.6.1.1 భారీ వ్యాపారం

కాలగతిలో యంత్రాగార వ్యవస్థ క్లిష్టతరమై, భారీ వ్యాపారానికి దారితీసింది. పెద్దపెద్ద పారిశ్రామిక వ్యవస్థలు రైలుమార్గాల వంటి జాయింట్ స్టాక్ కంపెనీలు, కార్పొరేషన్లు తలెత్తటానికి వీలు కల్పించాయి. వాటిని నిర్వహించటానికి వ్యక్తిగత పెట్టుబడిదారులకు, భాగస్వామ్య పద్ధతికి, తలకుమించిన పని అయింది. అందువల్ల, భారీ పరిశ్రమల యాజమాన్యం, వ్యక్తిగత పెట్టుబడిదారులు, భాగస్వామ్య వ్యవస్థ చేతుల నుండి జాయింట్ స్టాక్ కంపెనీలకు, కార్పొరేషన్లకూ మారింది. ఇవి వేతనంపై పనిచేసే ఉద్యోగస్తుల చేత, తమ పని చేయించుకోవటం మొదలెట్టాయి. ఉద్యోగస్తులు పారిశ్రామిక సంస్థలను నిర్వహించటం, పర్యవేక్షించటం, వ్యాపార లావాదేవీలు కొనసాగించటంతో, వారి ప్రాముఖ్యత పెరిగింది. అలా తమకు లాభాలను కూర్చిపెట్టే వ్యాపార సంస్థలతో, సూటియైన సంబంధాన్ని పారిశ్రామిక పెట్టుబడిదారులు కోల్పోయారు.

BRAOU

#### 8.6.1.2 సంపద పెంపు

యంత్ర ప్రయోగం, కొత్త యంత్రాగార వ్యవస్థ ఉత్పత్తిని అధికంగా సాధించటంతో పాటు, దాని ద్వారా పెట్టుబడిని కూడ బాగా పెంచాయి. 19వ శతాబ్దంలో బ్రిటన్ సంపద బాగా పెరిగింది. 1870లో కల్లా పెట్టుబడి 35 బిలియన్ల నుండి 70 బిలియన్ డాలర్లవరకూ ద్విగుణీకృతమైంది. 1870 తరువాత, కొత్త పరిశ్రమలు తలెత్తటం, పాత పరిశ్రమల అధిక విస్తరణ, శీఘ్ర వాణిజ్య విస్తరణ మొదలైన కారణాలు, పెట్టుబడి పెట్టటానికి బాగా అవకాశాన్ని కల్పించాయి. ఈ అవకాశం పారిశ్రామిక పెట్టుబడిదారులు, వారిలో కొందరు, ఇంతకుముందనుకొన్నట్లుగా, వ్యక్తిగత సామర్థ్యంతో పైకొచ్చిన ప్రయోజకులు తలెత్తటానికి వీలు కల్పించింది. వాళ్ళలో మేధావులూ, నీతి, అవినీతిని పాటించని వ్యక్తులూ, వీరు అంతకుముందు ఆర్థికంగా, సామాజికంగా ఎవరికి తెలియకపోయినప్పటికీ వెలుగులోకి వచ్చారు. వాళ్ళలో కొంతమంది మంచి ''ప్రపంచ పారిశ్రామిక నాయకులు''గా ప్రసిద్ధి కెక్కారు.

### 8.6.2 సామాజిక ఫలితాలు

పారిశ్రామిక వాదం పెంపు, సామాజిక రూపాన్ని చాలావరకు మార్చివేసింది. అంతకుముందే వున్న సాంఘిక వర్గాలకు, భూస్వాములకు, రైతులు, వ్యాపారులు వనివారలు మరికొన్ని కొత్తవర్గాలు జోడయ్యాయి. వారు పారిశ్రామిక పెట్టుబడిదారులు కార్మికులు.

#### 8.6.2.1 జనాభా పెరుగుట

యంత్ర చోదిత పరిశ్రమలు, భారీ ఉత్పత్తి, వ్యవసాయం నుండి పరిశ్రమలవైపు దృష్టిమార్చి, పరిశ్రమల ప్రాముఖ్యతను పెలకొల్పాయి. దానివల్ల, గ్రామప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు బహుళంగా జనం తరలివెళ్ళటం జరిగింది. జనాభా పెరుగుదల పట్టణ నగర పెరుగుదలకు కారణభూతమైంది. బ్రిటన్‌లో లండన్ పెద్దగా విస్తరించింది. పాత నగరాలయిన బ్రిస్టల్, గ్లాస్‌గోల పరిణామం కూడ పెరిగింది. చిన్న పల్లెలయిన లివర్‌పూల్, లీడ్స్, షఫీల్డ్, మాంచెస్టర్ లేక బర్మింగ్‌హామ్ నగరాలయినాయి.

పారిశ్రామిక విప్లవం లేక పరిణామం, చాల సుఖాలను, సౌఖ్యాలను, విలాస వంతమయిన జీవితాన్ని, మానవాళికి అందుబాటులోకి తీసుకువచ్చింది.

### 8.6.3 రాజకీయ పరిణామాలు, ఆర్థిక ఉదారవాదం, ఉదార రాజకీయ ఆర్థికవ్యవస్థ, స్వేచ్ఛావ్యాపారం

పారిశ్రామికీకరణ కొత్త సాంఘిక వర్గాలు తలెత్తడానికి కారణమయిందని, ఇంతకుముందే అనుకున్నాం. పారిశ్రామిక పెట్టుబడిదారులు చాలమంది మధ్యతరగతి వారో, లేక తమ సామర్థ్యంతో పైకొచ్చిన ప్రయోజకులో. భూస్వాములైన పెట్టుబడిదారులు, సంప్రదాయవాదులూ, మార్పుకు అంత తేలికగా అంగీకరించని వారూ అయితే, మధ్య తరగతి జనం, డేవిడ్ థాంప్సన్ మాటల్లో ''మార్పును తీసుకువచ్చిన ప్రముఖులు'', ''కొత్త పారిశ్రామిక నాయకులు'', రాజకీయంగా ఉదారవాదులవటం వల్ల, ఆర్థిక ఉదారవాదానికి వత్తాసునిచ్చారు. ఆడమ్‌స్మిత్ వ్రాసిన ''రాజ్యాల సంపద'' (Wealth of Nations) లో పేర్కొన్న స్వేచ్ఛా విధాన (Laissez-faire) సిద్ధాంతం వల్ల ప్రభావంతులైన చాలామంది బ్రిటిష్ ఆర్థిక శాస్త్రవేత్తలు, ఆర్థిక ఉదారవాదాన్ని ప్రవచించారు. ఆర్థిక ఉదారవాదం చక్కగా క్రోడీకరింపబడిన సిద్ధాంతమై కూర్చుంది. రాజకీయ ఉదారవాదం వలె, ఇది కూడ వ్యక్తికి ప్రాధాన్యత నిచ్చింది. ఆర్థిక జీవితానికి చోదక శక్తి వ్యక్తి స్వార్థమేనని, ఆర్థిక ఉదారవాదం వాదించింది. వాణిజ్యంపై, వస్తు తయారీపై సంప్రదాయ ప్రభుత్వం విధించే నిబంధనలను ఆర్థిక ఉదారవాదులు గర్హించారు. స్వేచ్ఛా వాణిజ్య వ్యాపారాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ప్రభుత్వ ఎగుమతి దిగుమతులపై సుంకం విధించటం, వ్యాపారాలకు ఆర్థికంగా రాయితీల నివ్వటంలను

B R A O U

విమర్శిస్తూ, వ్యక్తుల మధ్య స్వేచ్ఛా పూరితమైన ఒప్పందాలను సమర్థించారు. వారు ప్రభుత్వ జోక్యాన్ని, నిబంధనలను గర్హించారు. పారిశ్రామిక పెట్టుబడిదారుల ఆర్థిక ఉదారవాదాన్ని పూర్తిగా అంగీకరించటంతో, బ్రిటన్, ఆర్థిక ఉదారవాదానికి పట్టుకొమ్మ అయింది. 1860 కల్లా బ్రిటన్, అంతకు ముందు ఏ దేశమూ చేయనట్లుగా స్వేచ్ఛా వ్యాపారాన్ని అనుసరించింది.

### 8.6.3.2 ఆర్థిక జాతీయతత్వం

అయితే 1870 తరువాత, ఆర్థిక ఉదారవాదం, ఆర్థిక జాతీయతా తత్వానికి దారితీసింది. దీనికి ప్రముఖంగా ఇటలీ, జర్మనీ లాంటి జాతీయ దేశాలు తలెత్తటమే ప్రముఖ కారణం. గాఢమైన జాతీయ, ప్రాతిస్పర్ధ్యం ఐరోపా ఖండమంతా పాకిపోయాయి. ప్రభుత్వ స్వేచ్ఛా వ్యాపార విధానాలు పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో వుంచుకోలేదు. భారీ యంత్ర చోదిత పరిశ్రమలు గ్రేట్‌బ్రిటన్‌కే పరిమితమైనంత వరకూ, అంటే 1870 వరకూ, ఇతర దేశాలు తమ ముడిసరుకును, ఇంగ్లాండ్‌లో తయారయిన వస్తువులతో స్వేచ్ఛగా, అందరికీ లాభదాయకంగా మార్పిడి చేసుకున్నాయి. కాని, 1870 తరువాత, యంత్రచోదిత పరిశ్రమలు ఇతర దేశాలకూ విస్తరించాయి. అందువల్ల, స్వేచ్ఛా వ్యాపార వాదం వారికి నచ్చలేదు. ఐరోపా ఖండంలో పారిశ్రామికీకరణ, దేశ దేశానికి భిన్నమైన పద్ధతిలో జరిగింది. అయితే, ఇంగ్లాండ్‌లో పారిశ్రామికీకరణ మిగతా దేశాల కంటే అధికమవటంతో, బ్రిటన్ 1870 తరువాత కూడ అంటే 1914 వరకూ స్వేచ్ఛా వ్యాపార భావాన్ని ప్రచారం చేస్తూనే వుంది.

### 8.6.3.3 ఖండాంతర్గత సుంకం

కాని, ఐరోపా ఖండంలో మిగతా దేశాల పరిస్థితి వేరుగా వుంది. ఆ దేశాల్లో పారిశ్రామికీకరణ ఇంకా శైశవదశలోనే వున్నది. పైగా ఒకే పద్ధతిలో జరగలేదు. ఒక దేశంలో ఎక్కువైతే, మరో దేశంలో తక్కువైంది. అందువల్ల బాగా అభివృద్ధి పొందిన విదేశీ పరిశ్రమల తాకిడి నుండి, తమ బాల్యావస్థలో గల పరిశ్రమలకు సుంక పరిరక్షణ (tariff protcation) ను కోరారు. ఆ విధంగా, ఆర్థిక ఉదారవాదం నుండి ఆర్థిక జాతీయతా తత్వం వేపు గాలి వీచసాగింది. గాఢమైన జాతీయ భావాల వాతావరణంలో ఆసక్తులైన రైతులు, వస్తువుల తయారీదార్లు, సుంకపు గోడలను పరిరక్షణార్థమై నిర్మించుకొన్నారు.

ఆర్థిక జాతీయతా తత్వానికి, లేక నూతన వాణిజ్య వాదానికి పూర్తి మద్దతునిచ్చింది జర్మనీ. ఫ్రాన్స్, అమెరికా, రష్యా లాంటి మిగతా దేశాలు కూడ త్వరలో ఆ విధానాన్ననుసరించాయి. మూడు దశాబ్దాల్లో, అంటే 1880 నుండి 1910 లోగా, ఆ దేశాలు నూతన వాణిజ్య చట్టాన్ని చేసుకున్నాయి. ఆ విధంగా, స్వేచ్ఛా విధాన (Laissez-faire) సిద్ధాంతం 1830 నుండి 1870 వరకు ఐరోపాలో పారిశ్రామికాభివృద్ధి ననుసరించిన ఆదర్శం 1870 నుండి 1910 కల్లా నూతన వాణిజ్యవాదానికి తలవొగ్గింది. పరిశ్రమలను, వ్యవసాయాన్నీ, వాణిజ్యాన్నీ, కార్మికులను 'దేశ హితాలు'గా (National Interest) ప్రభుత్వాలు పరిగణించటంతో, పక్కకు తొలగిపోయింది.

### 8.6.3.4 పారిశ్రామికీకరణ — ప్రజాస్వామ్యం

ఆర్థిక జాతీయతావాద ప్రాదుర్భావం, ప్రాచ్య, మధ్య ఐరోపా దేశాలలో తల ఎత్తిన రాజకీయ ప్రజాస్వామ్యం ఒకేసారి కాలూనాయి. 1830—1850ల మధ్య ఉదారవాదం, మధ్యతరగతి ప్రజల ఉద్యమంగా సాగింది. కొంత మంది ఉదారవాదులు రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సమర్థించారు. ఐతే, అది ఆస్తి, చదువు, ఉద్యోగం లాంటి నిబంధనలు లేకుండా, ప్రజాభిప్రాయాన్ని తెలిపే హక్కుగానే వుండిపోయింది. ఆ కాలంలో ఉదారవాదం శాసనసభాయుత ప్రభుత్వాన్ని సాధించ గలిగింది కాని, ఆ ప్రభుత్వం ఉన్నత మధ్య తరగతుల వారిదే ప్రాచ్య, మధ్య ఐరోపా దేశాల్లో 1867—1885 సంవత్సరాల మధ్య సార్వజనీన ఓటు హక్కు ప్రాతిపదికగా, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. ఇది ముఖ్యంగా కార్మిక నాయకుల ఆలజడివల్ల జరిగింది.



BRAOU

రాజకీయ ప్రజాస్వామ్యం రాగానే, ప్రజలందరికీ విద్యా బోధనావశ్యకతను నొక్కిచెప్పింది. ఉదారవాదులు కూడ, ఉచిత విద్య, అందరికీ విద్య అన్న భావాలను సమర్థించారు.

### 8.6.3.5 ప్రభుత్వ బాధ్యతల పెరుగుట

ఫలితంగా, ప్రభుత్వ శాఖలకు ప్రారంభోత్సవం జరిగింది. క్రమంగా ప్రభుత్వ బాధ్యతలు, కార్యకలాపాలు కూడ పెరిగాయి. ఉచిత సదుపాయాలు (charity) ప్రజారోగ్యం లాంటి విషయాలు ప్రభుత్వాధీనంలోకి వచ్చాయి. ప్రభుత్వ పోలీస్ శక్తుల విజృంభణ వల్ల వ్యక్తుల ఆస్తిహక్కుపై పిడికిలి బిగిసింది. ఫలితంగా ప్రజల ఆరోగ్యం, సంక్షేమం దెబ్బతిన్నాయి. అంటురోగ నివారణార్థం, మురికి, చెత్తా, చెదారం తొలగించటానికి ఆరోగ్యకరమైన పరిశుభ్ర వాతావరణ పరిరక్షణార్థం, దుకాణాలు, కర్మాగారాలు, స్వంత యిండ్లు వెలుగునివ్వటానికీ, గాలి బాగా ఆడేందుకై సాధనాల కొరకు చాల చట్టాలు వచ్చాయి. ప్రజా వైద్యశాలలు, శానిటోరియంలు, కారాగారాలు, సంస్కరణ కారాగారాలు స్థాపించటం. ప్రభుత్వం వారి పని అయింది.

### 8.6.2.2 కార్మిక సమస్యలు

పారిశ్రామికీకరణ తనతోపాటు కొన్ని సమస్యల్ని కూడ తెచ్చి పెట్టింది. కొత్త వ్యవస్థలో కార్మికులు వేతనాన్ని సంపాదించటానికి తమ నివాస స్థానాలను వదలాల్సి వచ్చింది. భారీ పరిశ్రమలను నడపటానికి అధిక సంఖ్యలో కార్మికులు కావల్సి వచ్చారు. గాలి, వెలుతురూ బాగా ఆడని కర్మాగారాల్లో పనిచేయటానికి మనుషులు అధిక సంఖ్యలో జమగూడారు. వారి ఆరోగ్యానికి ప్రమాదంగా పరిణమించే పరిస్థితులకు లోనయ్యారు. ఇంట్లో కూర్చొని వస్తూత్పత్తి చేస్తూ స్వతంత్ర జీవనాన్ని సాగించే పనివాడు, కొత్త పరిశ్రమల్లో వేతనాలకై పనిచేసే కార్మికుడయ్యాడు. యంత్రాలతో వస్తూత్పత్తి సాగటం వల్ల, గృహ పరిశ్రమలో వస్తూత్పత్తి కారుడైన నిపుణ కార్మికునికి భారీ పరిశ్రమల్లో చోటు లేకపోయింది. వారిని గూర్చి అడిగేవారే లేరు. సమాజంలో వారి స్థానం పడిపోయింది. యంత్రాలను నడపటానికి నిపుణత లేని పనివారు చాలు. అందువల్ల అది స్త్రీ బాల కార్మికులకు అవకాశాన్ని కల్పించింది. స్త్రీలు, పిల్లలూ వేతనం గడించే కార్మికులుగా అవతరించటంతో, కార్మిక విపణిలో పూర్తి మార్పు సంభవించింది. తక్కువ జీవితానికి పనిచేయ సిద్ధపడి, యంత్రాలు నడపటానికి ముందుకు వచ్చిన వీరు, పురుషులకు ప్రతిస్పర్ధులుగా తయారయినారు. రెండు —వర్గాలు వేతనదారులు, పెట్టుబడిదారులు, ఉత్పత్తి రంగంలో అడుగు పెట్టారు. కర్మాగారాల్లో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో అక్కడ జమగూడటం తటస్థించింది. ఇది తమ రక్షణకూ, తమ సామూహిక వ్యక్తిగత ప్రయోజనాల సాధనకై, వాళ్ళొక సంఘంగా రూపొందటానికి దారి తీసింది.

డేవిడ్ థామ్సన్ మాటల్లో, ఆర్థిక జీవితం అంతకు ముందెరుగని ఒకానొక క్రూరత్వం, అమానుష భావం, కర్మసిద్ధాంతం వైపు లాక్కెళ్లింది.

### 8.6.3.6 సామ్యవాద భావాల వ్యాప్తి

ఐరోపాఖండంలో పారిశ్రామిక విప్లవ కారణంగా వచ్చిన కార్మిక వర్గాలు దయనీయ పరిస్థితులను ప్రతిఘటిస్తూ అనేక సామ్యవాద ఉద్యమాలు తలెత్తాయి. సామ్యవాద భావాలు రూసో సిద్ధాంతాల నుండి, ఫ్రెంచి విప్లవం నుండి ప్రభవించాయి. సామ్యవాదులు సోదర భావాన్ని కాంక్షించారు. ఐతే వారి భావాలను, కారల్‌మార్క్స్ ప్రతిపాదించిన ప్రత్యేక తరహాసామ్యవాద భావం, తెరమరుగున పడేటట్లు చేసింది.

#### 8.6.3.6.1 కారల్‌మార్క్స్ కమ్యూనిస్ట్ ప్రణాళిక

కారల్‌మార్క్స్ రేనిష్ ప్రష్యావాసి. ఒక యూదు న్యాయవాది కొడుకు. ఆయన తన భావాలను రకరకాల ఆధారాల నుండి సమకూర్చుకొన్నాడు. "యంగర్ హెగేలియన్ల" ప్రభావంతో, ఉదారవాద ప్రజాస్వామ్య వాద రాజకీయ భావాల పట్ల సానుభూతిని పెంచుకొన్నాడు. పారిస్ నగరంలో ఆయనకు అర్థశాస్త్రం పట్ల

BRAOU

ప్రగాఢమైన ఆసక్తి కలిగింది. నూతన యంత్రాగార వ్యవస్థను గూర్చి, పారిశ్రామిక కార్మికుల గూర్చి, స్వయంగా పరిశీలనలు జరిపాడు. రకరకాల సామ్యవాదులతో చర్చలు, సమావేశాలూ జరిపాడు. అందులో ఆయన ఫ్రెడరిక్ ఏంజెల్స్‌ను కలుసుకోవటం ప్రముఖమైనది. ఏంజెల్స్ ధనవంతుడయిన ఒక నూలు వర్తకుని కుమారుడు. మాంచెస్టర్‌లో ఒక కర్మాగార శాఖకు అధిపతిగా వచ్చిన ఏంజెల్స్ హృదయం, కార్మికుల దీనస్థితిని చూసి గాయపడింది. ఆయన మౌలిక సామ్యవాది (radical socialist) గా మారిపోయాడు.

1848లో మార్క్స్, ఏంజిల్స్ ఇద్దరూ కలసి, ఒక కరపత్రాన్ని ప్రచురించారు. దీని పేరే "కమ్యూనిస్ట్ ప్రణాళిక". 1848లో ఎవరి దృష్టి దీనిమీద పడలేదు. కార్మికులు కూడ పట్టించుకోలేదు. ఏంజెల్స్‌తో కలసి మార్క్స్, ప్రణాళికా సిద్ధాంతాలను బలపర్చటానికి తన సర్వశక్తి యుక్తులను వినియోగించాడు. ఆయన తన తాత్త్విక ఆలోచన, ప్రణాళికలకు మద్దతుగా, కార్మికులను సంఘటిత పర్చటం సాగించాడు.

పారిశ్రామిక పెట్టుబడిదారులు కార్మికులను ఎలా దోచారో నిరూపించటానికై, చాలా సంవత్సరాలు అర్థశాస్త్ర అధ్యయనంలో గడిపాడు. దాని ఫలితమే ఆయన ఉద్గ్రంథం. "పెట్టుబడి" (Das Capital) 1867లో ఆయనే స్వయంగా, తన మొదటి సంపుటాన్ని వెలువరించాడు. మిగతా సంపుటాలు మార్క్స్ మరణానంతరం, ఏంజెల్స్ ప్రచురించాడు. అయితే, 1917 వరకూ అంటే, రష్యాలో బోల్షివిక్ విప్లవం వరకూ, మార్క్స్ భావాలు ఎలాంటి విప్లవాత్మక ఫలితాలనూ సాధించలేదు.

## II మీ అవగాహన పరీక్షించుకోండి

1. పారిశ్రామిక విప్లవము వలన కలిగిన రెండు ముఖ్యమైన ఆర్థిక ఫలితాలను పేర్కొనండి.
2. పారిశ్రామిక విప్లవము వలన ఐరోపా సాంఘిక వ్యవస్థపై కలిగిన రెండు ముఖ్యఫలితాలను వివరించండి.

## 8.7 సంగ్రహంగా

1. పారిశ్రామిక విప్లవం, 18, 19వ శతాబ్దాల్లో, వస్తూత్పత్తి రవాణా సౌకర్యాలు, వార్తా సందేశాలల్లో, సంభవించిన మహత్తరమైన మార్పులను ప్రగతిని సూచిస్తుంది.
2. పారిశ్రామిక విప్లవం ఇంగ్లండ్ దేశంలో ఆరంభమైంది. ఇందుకు కావలసిన, శీతోష్ణస్థితి, ఖనిజ సంపద, పెట్టుబడి, శ్రామికులు లభ్యంకావడం, అధిక పరిమాణంలో వస్తూత్పత్తి అవశ్యకత మొదలగు అంశాలు తోడ్పడ్డాయి.
3. అనేక నూతన పరిశోధనలు జరిగి క్రొత్త సాధనాలు కనిపెట్టడం కూడా ఈ విప్లవానికి కారణమైనాయి. కొన్ని ముఖ్యమైన యంత్రసాధనాలు.

(a) ఆవిరియంత్రం (1769 – జేమ్స్‌వాట్)
(b) Flying Shuttle "తురి" అను సాధనం (1733 – జాన్ కే)
(c) Water Frame వాటర్ ఫ్రేం (1769 – రిచర్డ్ ఆర్క్‌రైట్)
(d) స్పిన్నింగ్ మ్యూల్ (1779 – సామ్యూల్ క్రాంప్టన్)
(e) పవర్‌లూమ్ (1785 – ఎడ్వర్డ్ కార్ట్‌రైట్)
(a) లోకోమోటివ్ (ఆధునిక ఇంజన్లు) (1825 – జార్జి స్టెపిన్సన్)

4. పారిశ్రామిక విప్లవం అనేక ఆర్థిక సాంఘిక, రాజకీయ సుదీర్ఘ ఫలితాలనుకల్గించింది. కొన్ని ముఖ్యఫలితాలు.

(a) యాంత్రిక వస్తూత్పత్తి ఆరంభమైంది. ఫ్యాక్టరి పద్ధతి అమలులోకి వచ్చింది.

(b) పెట్టుబడిదారి విధానం ఆవిర్భవించింది.

(c) సంపద పెరిగింది. వస్తు సమృద్ధి ఏర్పడింది.

(d) జనాభా పెరిగింది. పట్టణ జీవితం ఆరంభమైంది.

(e) శ్రామికుల జీవన పరిస్థితులు దైన్యస్థితికి చేరుకొన్నాయి. పెట్టుబడిదార్లు శ్రామికులను పీడించడం జరిగింది.

(f) ప్రభుత్వ నిర్వహణ కార్యకలాపాలు పెరిగాయి.

(g) సామ్యవాద భావాలు అభివృద్ధి చెందాయి.

## 8.8 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

1. (a) అది ఒకేసారి ఏర్పడలేదు. మరియు ఒకే కాలానికి పరిమితం కాలేదు.
   (b) దాని ఫలితాలు వెంటనే సంభవించలేదు.
2. (a) ఫ్లయింగ్ షట్టల్ (తురి)
   (b) పవర్‌లూమ్ (ఆవిరియంత్రం)

II 1 (a) వస్తూత్పత్తి యాంత్రికంగా జరిగింది. "ఫ్యాక్టరిపద్ధతి" ఆరంభమైంది.
   (b) పెట్టుబడిదారి విధానం ఆవిర్భవించింది.
2. (a) నూతన వర్గాలు పారిశ్రామిక పెట్టుబడిదారులు.
   పారిశ్రామిక పెత్తందారి వర్గాలు ఏర్పడ్డాయి.
   (b) గ్రామీణ ప్రాంతాల నిర్మానుష్యమై పోయినాయి.
   పట్టణాలు అభివృద్ధి చెందాయి.

B R A O U

## 8.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలకు *30* పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్‌లో ప్రారంభమగుటకు దోహదమైన పరిస్థితులెవ్వి?
2. మానవజాతి సుఖసౌఖ్యాలను పెంచటానికి తోడ్పడిన 19వ శతాబ్దపు ఆవిష్కరణలను (inventions) కొన్నింటిని తెలుపండి.
3. ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల మధ్య దూరాన్ని తగ్గించడానికి, మానవజాతిని దగ్గరకు తీసురావటానికి తోడ్పడిన కొన్ని ఆవిష్కరణలను (inventions) తెలుపండి.
4. ఆర్థిక రంగంలో పారిశ్రామిక విప్లవ ఫలితాలను విశ్లేషించుము.
5. పారిశ్రామిక విప్లవ దోషాలెవ్వి? వీటిని తొలగించే పోరాటంలో సామ్యవాద ఉద్యమాల ప్రధాన ప్రయత్నాలను కొన్నింటిని పేర్కొనండి.

II దిగువ ప్రశ్నలకు ఒక్కొక్కదానికి *15* పంక్తులలో జవాబు వ్రాయండి.

1. 'దీన్ని విప్లవం అనటం కంటే పరిణామం అనటం' ఉచితం పారిశ్రామిక విప్లవ విషయంలోని ఈ హేస్ దృక్పథంతో నీవు ఏకీభవిస్తావా?

2. ప్రత్తి, వస్త్ర పరిశ్రమల రంగంలో 18వ శతాబ్దంలో వచ్చిన నూతన ఆవిష్కరణలు, వాటి ప్రభావాలను వివరించుము.

3. పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఉత్పన్నమైన ఆర్థిక ఉదారవాదం, ఉదార రాజకీయ ఆర్థిక వ్యవస్థ మరియు స్వేచ్ఛా వ్యాపార భావాల గురించి వ్రాయుము.

4. సుంక పరిరక్షణ (tariff protection), ఆర్థిక ఉదారవాదం నుండి ఆర్థిక జాతీయ తత్వానికెట్లు దారితీసిందో వివరించుము.

5. పారిశ్రామిక విప్లవ కారణంగా బయలుదేరిన కార్మిక సమస్యలను వర్ణించుము.

6. కారల్‌మార్క్స్ జీవిత విశేషాలు మరియు ఆయన "కమ్యూనిస్టు ప్రణాళిక" గురించి తెలుపండి.

## 8.10 ఉపయుక్త గ్రంథాలు


1. *Fisher, H.A.L.* : *A History of Europe*
2. *Great, A.J.* : *The Story of Europe during the last Five centuries*
3. *Harrison, John B & others* : *A short History of western civilization Vol II since 1600*
4. *Hays : C.J.H* : *Contemporary Europe since 1870*
5. *Hazen C.D.* : *Modern Europe upto 1945*
6. *Snellgrone C.D.* : *The Modern world since 1870*
7. *Thompson, David* : *Europe since Napolean*


— కె. లలిత.

BRAOU

# ఖండం-V ప్రాచ్యసమస్య

ఈ ఖండంలో ప్రాచ్యసమస్యను గురించి ఒక భాగం వుంది. ప్రాచ్యసమస్య అర్థం, దాని ప్రాముఖ్యత, 1878 వరకు ఆ సమస్యకు సంబంధించిన విషయాలు ఈ భాగంలో తెలియచేశారు.

BRAOU

# భాగం 9 ప్రాచ్య సమస్య — ఆరంభం నుండి 1878వరకు పరిణామాలు

విషయక్రమం


9. 0 లక్ష్యాలు

9. 1 పరిచయం

9. 2 ప్రాచ్య సమస్య అంటే

9. 3 ఆటోమన్ టర్కీ సామ్రాజ్య విస్తరణ, విచ్ఛిన్నం, దానికి సంబంధించిన సమస్యలు

9. 4 ఐరోపా రాజ్యాల ఆసక్తి

- 9. 4.1 రష్యా
- 9. 4.2 ఆస్ట్రియా
- 9. 4.3 ఇంగ్లాండ్
- 9. 4.4 ఫ్రాన్స్
- 9. 4.5 ఇటలీ, జర్మనీ

9. 5 సామ్రాజ్యంలో తిరుగుబాట్లు

- 9. 5.1 సెర్బియా
- 9. 5.2 గ్రీకులు

9. 6 టర్కీ — ఈజిప్ట్ యుద్ధం, 1832, 41

- 9. 6.1 లండన్ సంధి

9. 7 క్రిమియా యుద్ధం, 1854—56

9. 7.1 కారణాలు

- 9. 7.1.1 బాల్కన్ రాజ్యాల్లో రాజకీయ అశాంతి
- 9. 7.1.2 బ్రిటన్, రష్యాల మధ్య శత్రుత్వం
- 9. 7.1.3 మతసమస్య

9. 7.2 యుద్ధక్రమం

9. 7.3 పారిస్‌సంధి

- 9. 7.3.1 సంధి షరతులు
- 9. 7.3.2 సంధి ఫలితాలు
- 9. 7.3.3 విమర్శ

9. 8 రష్యా — టర్కీ యుద్ధం, 1877

- 9. 8.1 బల్గేరియన్ దురంతాలు

9. 9.0 బెర్లిన్ కాంగ్రెస్, 1878

9. 9.1 బెర్లిన్ సంధి అంశాలు

9. 9.2 విమర్శ

9.10 సంగ్రహంగా

9.11 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

9.12 పరీక్ష నమూనా ప్రశ్నలు

9.13 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 9.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1. ప్రాచ్య సమస్యగా అర్థాన్ని విపులీకరించాలి.
2. ప్రాచ్య సమస్యపై వివిధ ఐరోపా రాజ్యాలు శ్రద్ధ చూపుటకు గల కారణాలను విశ్లేషించాలి.
3. బ్రిటన్ సామ్రాజ్యమందలి సెర్బియన్, గ్రీకుల తిరుగుబాటుకు గల కారణాలను విశ్లేషించగలగాలి.
4. క్రిమియా యుద్ధం — మరియు రష్యా — టర్కీల యుద్ధాలకు గల కారణాలను విశ్లేషించాలి.

## 9.1 పరిచయం

ఐరోపాలో టర్కీ "వ్యాధి గ్రస్తుడైన వ్యక్తి"గా భావించడంతో బయలు దేరిన సమస్యలను ప్రాచ్య సమస్య అన్నారు. ఐరోపా యందలి ప్రముఖ రాజ్యాలైన రష్యా, ఆస్ట్రియా, ఇంగ్లండ్, ఫ్రాన్స్ దేశాలు, టర్కీ సామ్రాజ్య సమస్యలో చేరడం వల్ల 'క్రిమియా' యుద్ధం రష్యా—టర్కీ యుద్ధాలు జరిగాయి. ప్రాచ్య సమస్యతో ముడిపడ్డ అనేక సమస్యలు మొదటి ప్రపంచయుద్ధానికి దారి తీశాయి.

## 9.2 ప్రాచ్య సమస్య అంటే

ప్రపంచ తూర్పు ప్రాంతాలను ఐరోపా చరిత్రకారులు దూరప్రాచ్యం, మధ్య ప్రాచ్యం, సమీప ప్రాచ్యం అని మూడు భాగాలుగా విభజించారు. ఈ పాఠంలో మనం ప్రాచ్య సమస్య అంటున్నది, సమీప ప్రాచ్యం లేక బాల్కన్ ద్వీపకల్ప, టర్కీలతో కూడిన ప్రాంత సమస్య. బాల్కన్ ద్వీపకల్పం, ఐరోపా ఆగ్నేయ ప్రాంతం. దీనికి ఉత్తరాన డాన్యూబ్ నది, దక్షిణాన ఏజియన్ సముద్రం, తూర్పున నల్ల సముద్రం, పడమట ఏడ్రియాటిక్ సముద్రం సరిహద్దులు. ప్రాచ్య సమస్యనే బాల్కన్ సమస్య అని కూడా అంటారు. ప్రాచీన కాలంలో గ్రీక్, సెర్బియన్, బల్గేరియన్, ఆల్బేనియన్ జాతులు అక్కడే ఉద్భవించాయి. ఈ ప్రాంతంలోని అధిక సంఖ్యాక ప్రజలు క్రైస్తవులు. వీరు క్రూరమైన టర్కీ పరిపాలనలో క్రుంగారు. అయితే, 18వ శతాబ్దం నాటికి ఆటోమన్ సామ్రాజ్యం క్షీణించడం ప్రారంభమైంది.

ప్రాచ్య సమస్య అన్న మాటను టర్కిష్ సామ్రాజ్య క్షీణతకు, దాని క్రింద వున్న బాల్కన్ ద్వీపకల్పంలోని క్రైస్తవ జాతులు స్వాతంత్ర్యకాంక్ష సమస్యల సమూహానికి వాడుతున్నారు. 'మారుతూ వున్న, తొంగని, ఒకదానితో ఒకటి అల్లుకొని చిక్కుబడిపోయిన వ్యతిరేక ప్రయోజనాల, శత్రు ప్రజల, విరుద్ధ మత విశ్వాసాల సమస్య'గా లార్డ్ మోర్లే దీన్ని అభివర్ణించాడు. ప్రాచ్య సమస్య 4 ప్రధాన సమస్యల చుట్టూఅల్లుకొని ఉంది. అవి: 1. ఐరోపాలో టర్కీ సామ్రాజ్య క్షీణత, 2. బాల్కన్ ప్రజల జాతీయవాద ఆశలు. 3. టర్కీ ఆస్తుల విషయంలో ఐరోపీయ శక్తుల వివాదాలు. 4. ఐరోపీయ శక్తుల పరస్పర వ్యతిరేక ప్రయోజనాలు. 'ఐరోపా నుండి క్రమక్రమంగా టర్కీ సామ్రాజ్య అంతర్ధానం వల్ల ఏర్పడిన ఖాళీ పూరణ'గా మిల్లర్ ప్రాచ్య సమస్యను నిర్వచించాడు.

BRAOU

## 9.3 ఆటోమన్ టర్కీ సామ్రాజ్య విస్తరణ విచ్ఛిన్నం దానికి సంబంధించిన సమస్యలు

తుర్కులు మధ్య ఆసియా జన్మస్థానంగా గలిగిన ఆదివాసులు. అక్కడి నుండి మధ్య యుగాలలో స్థిరవాసులుగా మెసపటోమియా, సిరయా, ఈజిప్ట్, ముఖ్యంగా ఆసియా మైనర్‌లకు వలసపోయారు. వారు ఏ ప్రజల మధ్య స్థిరపడ్డారో, వారి మతాన్ని, అంటే ముస్లిం మతాన్ని అవలంభించారు. ఆసియా మైనర్‌లోకి క్రీ.శ. 1300 ప్రాంతంలో చొచ్చుకొని వచ్చిన ఒక టర్కిష్ తెగకు ఉస్మాన్ లేక ఒథ్మాన్ నాయకుడు. తుర్కులకు 'అమీర్' (రాజ) అనే బిరుదాన్ని ధరించాడు. ఒథ్మాన్‌కు, అతని వంశీయులకు లోబడి ఉండిన తుర్కులను అప్పటి నుండి ఆటోమన్ తుర్కులని పిలిచేవారు. ఒథ్మాన్, అతని వెనువెంటనే వచ్చిన వారసులు. గొప్ప యోధులు. వారు ఇతర టర్కీ తెగలను జయించి శక్తివంతమైన సైనిక రాజ్యాన్ని నిర్మించారు. విస్తరిస్తూ ఉన్న ఆటోమన్ తుర్కుల ఈ రాజ్యం, ఇస్లాం ప్రయోజనాలను కాపాడుతూ, సమీప ప్రాచ్యంపై ఆధిపత్యం కోసం క్రైస్తవులతో పోరాటాన్ని తిరగదోడింది.

14వ శతాబ్దానికి ఆటోమన్ తుర్కులు ఆసియా మైనర్ మొత్తాన్నీ, కాన్‌స్టాంటి నోపిల్, మరికొన్ని ప్రాంతాలు తప్ప, మిగతా ఆగ్నేయ ఐరోపాలోని బల్గేరియా, యుగోస్లావియా, గ్రీస్‌లను ఆక్రమించుకొన్నారు. ఆటోమన్ సుల్తాన్ లందరిలోను గొప్పవాడూ, సమర్థుడూ అయిన సుల్తాన్ 2వ మహమ్మద్ నాయకత్వంలో, ఆటోమన్ తుర్కులు క్రీ.శ. 1453లో కాన్‌స్టాంటినోపిల్‌ను పట్టుకొన్నారు. తూర్పున మిగిలి ఉన్న బైజాంటైన్ రోమన్ సామ్రాజ్యానికి తుదిదెబ్బ అయింది. ఈ విధంగా ఐరోపా తూర్పు సరిహద్దు పట్టణం, ఆసియా వాసులకు తన ద్వారాలను తెరిచింది. తుర్కులు ఐరోపాలో గణనీయమైన భాగాలను ఆక్రమించుకొన్నారు. సుల్తాన్ రెండవ సులేమాన్ (1520—1566) 'ది మాగ్నిఫిసెంట్' పాలనలో సామ్రాజ్యం, వియన్నా దాకా వ్యాపించింది. బాల్కన్ ద్వీపకల్పం మొత్తాన్ని, బెల్గ్రేడ్, హంగరీలను తుర్కులు పాలించారు. 16,17 శతాబ్దాలలో తుర్కులు, తమ అధికార పరాకాష్టలో బాల్కన్లు, ఆసియా మైనర్, సిరియా, మెసపటోమియా, అరేబియా, ఈజిప్ట్, ఆఫ్రికా ఉత్తర తీరం మొత్తాన్ని పరిపాలించారు.

అయితే, 17వ శతాబ్దాంతానికి విశాల ఆటోమన్ సామ్రాజ్యం క్షీణించడం ప్రారంభమైంది. క్రీ.శ. 1699లో హంగరీని ఆస్ట్రియాకు కోల్పోయింది. 18వ శతాబ్దంలో ఈ తిరోగమనం మరింత వేగంగా కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం దూరప్రాంతాల గవర్నర్లను అదుపులో ఉంచలేనంత బలహీనపడింది. వాస్తవానికి ఆఫ్రికా ఉత్తరతీర రాష్ట్రాలు కొన్ని, నామమాత్రంగా మాత్రమే సుల్తాన్ అధికారంలో వున్నాయి. 1815 నాటికి ఆస్ట్రియా, రష్యాలు, క్రిమియా చుట్టుపట్ల ప్రాంతాలను ఆక్రమించాయి. 19వ శతాబ్దం నాటికి ఆస్ట్రియా, రష్యాలు, క్రిమియా చుట్టుపట్ల ప్రాంతాలను ఆక్రమించాయి. 19వ శతాబ్దం నాటికి టర్కీని ఐరోపా యొక్క జబ్బుమనిషిగా, భావించడం జరిగింది. అంతవరకూ బాల్కన్లకు సంబంధించిన సెర్బియన్, గ్రీక్, బల్గేరియన్, రుమేనియా మొదలయిన క్రైస్తవ తెగలు, సుల్తాన్ తిరుగులేని దమనపాలన క్రింద ఉన్నాయి. గవర్నర్లు, సైనికాధికారులందరూ ముస్లిములే. అప్పుడప్పుడూ తలెత్తే సంఘర్షణలూ, క్రైస్తవులు మూకుమ్మడి హత్యలూ, బాల్కన్లలో టర్కిష్ పాలనకు ప్రతీకలు, కాని, క్రమేణా తగ్గుతున్న తుర్కుల సైనికశక్తి, ఫ్రెంచి విప్లవ ప్రభావంతో వృద్ధి చెందిన జాతీయ వాద చైతన్యమూ, తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించడంలో పాలిత ప్రజలకు ప్రోత్సాహమిచ్చాయి.

## 9.4 ఐరోపా రాజ్యాల ఆసక్తి

టర్కీ అధికారం క్షీణిస్తున్న తరుణంలో, బాల్కన్లలోని క్రైస్తవ రాజ్యాలు టర్కీ పాలనను కూలగొట్టే



BRAOU

ప్రయత్నాలు చేశాయి. కాని, టర్కీ తన అనారోగ్యం నుండి కోలుకొని, క్రైస్తవులను క్రూరంగా అణచివేసింది. ఇది యూరపులోని సోదర క్రైస్తవులలో క్రోధాన్ని రేపింది. ఐరోపాలోని ప్రధానశక్తులు జోక్యం చేసుకొన్నాయి. ఇందుకే ఒకే మతానికి చెందిన వారమనే సానుభూతి, స్వార్థతతో కూడిన సామ్రాజ్య కాంక్ష, కారణమయ్యాయి. బాల్కన్లను ప్రపంచ రాజనీతి, యుద్ధానికి రంగంగా మార్చాయి. ఇది సమస్యను మరింత సంక్లిష్టం చేసింది.

### 9.4.1 రష్యా

రష్యా బాల్కన్లలో జోక్యం కలుగ చేసుకోవడానికి, రెండు కారణాలున్నాయి. బాల్కన్ రాజ్యాల ప్రజలూ, రష్యా, ప్రజలూ, ఆర్థడాక్స్ కాథలిక్ మతానికి, స్లావ్ జాతికి చెందిన వారు. రష్యా టర్కీ దుష్పరిపాలన నుండి బాల్కన్లను కాపాడే హక్కును, బాల్కన్ల రక్షకుడిగా స్వీకరించింది. పైగా, మధ్యధరా సముద్రం ద్వారా ఇతర ఐరోపా దేశాలకు మార్గాన్ని సంపాదించాలంటే, రష్యాకు బాల్కన్లలో స్థానం కావాలి. పీటర్ మహారాజు (1689—1725) పాలనలో బాల్టిక్ సముద్రం మీద అధికారాన్ని సంపాదించడంలో రష్యా సఫలమైంది. కాథరిన్ మహారాణి (1720—1796) పాలనలో టర్కీని ఓడించి, కుషుక్, కైనార్జీ ఒడంబడిక చేసుకొనేటట్లు చేసింది. దీనివల్ల రష్యాకు నల్ల సముద్రం మీద అధికారం లభించింది. ఇప్పుడు మధ్యధరా సముద్రానికి మార్గం సంపాదించడానికి, జలసంధుల మీద అధికారం సంపాదించే ఉద్దేశం పెట్టుకొన్నది. అందుకే బాల్కన్ సమస్యలో రష్యా తరుచుగా జోక్యం చేసుకోవడం జరిగింది.

### 9.4.2 ఆస్ట్రియా

బాల్కన్ ప్రాంతంలో ఆస్ట్రియాకున్న ప్రయోజనాలు రష్యా మరి ఇతర దేశాలకంటే ముఖ్యమైనవి. ఆస్ట్రియా చుట్టూ విభిన్న దేశాలున్నాయి. సముద్రతీరం చాలా తక్కువ. మంచితీరం లేవిలోపం, మంచి నౌకాబలం లేకపోవడానికి హేతువైంది. ఆస్ట్రియా సామ్రాజ్యం ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలను సముద్రం ద్వారా నెలకొల్పుకోవాలంటే, సముద్రానికి ఏకైక మార్గం డాన్యూబ్ నదిమీద రష్యా అధికారం, ఆస్ట్రియా ప్రయోజనాలకు హానికరం. పైగా బాల్కన్లలో రష్యా ప్రోత్సహిస్తున్న 'స్లావ్‌లంతా ఒక్కటే' అన్న భావం, ఆస్ట్రియాలోని వంశపారంపర్య సామ్రాజ్యానికి ముప్పుకలిగించవచ్చు. అందుకే, బాల్కన్లలో రష్యా ప్రభావాన్ని నిలుపు చేయడంలో ఆస్ట్రియాకు ఆసక్తి.

B R A O U

### 9.4.3 ఇంగ్లాండ్

బాల్కన్, టర్కీలకు సంబంధించిన రష్యా లక్ష్యాల విషయంలో, బ్రిటన్‌కు అనుమానాలున్నాయి. తూర్పున బ్రిటిష్ వ్యాపార ప్రయోజనాలకు, రష్యాను తీవ్రమైన అడ్డంకుగా బ్రిటన్ భావించింది. టర్కీ మీద రష్యా అధికారం, తూర్పు వలసరాజ్యాలలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని బలహీన పరుస్తుంది. అందుకే, సూయజ్ కాలువ త్రవ్వకం జరిగింది. ఈ ప్రాంతంలో ఇంగ్లాండ్, రష్యాల మధ్య ఏర్పడ్డ స్పర్థ, చాలా ముఖ్యమైన స్థాయికి చేరుకొంది. 19వ శతాబ్దమంతా రష్యాకు వ్యతిరేకంగా, ఇంగ్లాండ్ టర్కీని బలపరిచింది. ఇంగ్లాండ్ బాల్కన్ ప్రాంతంలో రష్యా పురోగతిని ఆపడానికిగాను, ఆటోమన్ సామ్రాజ్యం ఐక్యతనే కోరింది. అధికార సమతూకాన్ని కొనసాగించడానికి, టర్కీని బలంగా ఉంచడమే ఇంగ్లాండ్ విధానం.

### 9.4.4 ఫ్రాన్స్

వాణిజ్య, మతకారణాల మూలంగా, ఫ్రాన్స్ కూడా ప్రాచ్య సమస్యలో తలదూర్చింది. తూర్పులో తన స్వంత వాణిజ్య సంబంధాలను కాపాడుకోదలచింది. మధ్యధరా సముద్ర, ప్రాంతంలో తన నౌకా, వాణిజ్య స్థితికి ప్రమాదం వాటిల్లనంత వరకూ, రాజకీయంగా ఫ్రాన్స్ ఎల్లప్పుడూ దూరంగానే ఉంటూ వచ్చింది.

### 9.4.5 ఇటలీ, జర్మనీ

ఇటలీ, జర్మనీలు ఏకీకరణ తర్వాత, అందిన లాభాలను సంపాదించుకొనే ఉద్దేశంతో బాల్కన్ సమస్యలో తలదూర్చాయి. బిస్మార్క్ బాల్కన్ సమస్య నుండి తనను తాను దూరంగా ఉంచుకొన్నప్పటికి, 1878 బెర్లిన్ కాంగ్రెస్‌లో మధ్యవర్తిగా వ్యవహరించి, ఆస్ట్రియా స్నేహాన్ని సంపాదించడానికి రష్యాను విమర్శించాడు. ఈ సంఘటన తర్వాత జర్మనీ, టర్కీకి దగ్గరయింది.

---

### మీ అవగాహన పరీక్షించుకొండి

---

1. ప్రాచ్య సమస్య అర్థాన్ని క్లుప్తంగా తెలపండి.
2. బాల్కన్‌లో రష్యా జోక్యం చేసుకోవటానికి ముఖ్య రాజకీయ ఉద్దేశమేమి.
3. టర్కీ సమస్యపై ఇంగ్లండ్ ఎట్టి వైఖరి గలిగియుండేది.

---

## 9.5 సామ్రాజ్యంలో తిరుగుబాటు

---

### 9.5.1 సెర్బియా

టర్కీకి వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎత్తిన వాళ్ళలో ప్రథములు, సెర్బియన్లు. వ్యావసాయిక కుటుంబంలో జన్మించిన కారాజార్జ్ నాయకత్వంలో, 1804లో వీరి పోరాటం ప్రారంభమైంది. 1812 వరకు ఈ ఉద్యమాన్ని రష్యా సమర్థించింది. 1812లో నెపోలియన్ దాడి వల్ల జార్జ్ టర్కీతో శాంతి సంధి చేసుకొన్నాడు. కొద్దికాలం తుర్కులు సెర్బియాను తిరిగి సంపాదించుకొన్నప్పటికీ, మిలోష్ ఒబ్రెనోవిచ్ నాయకత్వంలో తిరుగుబాటు మళ్ళీ తలెత్తింది. 1820లో సుల్తాన్ ఒబ్రెనోవిచ్‌ను, 'సెర్బియన్ల', రాజుగా గుర్తించాడు. రష్యా సమర్థనతో అతడు, సెర్బియా స్వాతంత్ర్యం కోసం వత్తిడి కొనసాగించాడు. 1830 కల్లా ఆటోమన్ సామ్రాజ్యంతో సెర్బియాకున్న సంబంధం నామమాత్రంగానే ఉండేది. అప్పటి నుండి సెర్బియా మీద ఒబ్రెనోవిచ్ కుటుంబానికి వారసత్వ హక్కుగా రాజరికం సంక్రమించింది.

### 9.5.2 గ్రీకులు

టర్కీ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా, సెర్బియన్ల తర్వాత గ్రీక్‌లు తిరుగుబాటు జరిపారు. 1821లో గ్రీకులు అలెగ్జాండర్ ఇప్సిలాంటి రాకుమారుని నాయకత్వంలో తిరుగుబాటును లేవదీశారు. మొదటి ఆరు సంవత్సరాలు వీరు తుర్కులుగా వ్యతిరేకంగా, ఒంటరిగా పోరాడారు. యుద్ధంలో రెండు పక్షాలూ అనేక ఘోర కృత్యాల నాచరించాయి. తుర్కుల సుల్తాన్, ఈజిప్ట్ పాషా అయిన మహమ్మద్ అలీ సహాయాన్నర్థించాడు. ఆయన తన కుమారుడు ఇబ్రహిం నాయకత్వంలో పెద్ద సైన్యాన్ని, నౌకాదళాన్ని తిరుగుబాటును అణచడానికై పంపించాడు. అతడు త్రోవలో అన్నివైపులా ధ్వంసం చేస్తూ, మారణకాండ సాగిస్తూ, మోరియా ద్వారా ముందుకు సాగాడు. ఇబ్రహిం చేసిన ఘోరకృత్యాలు, ఐరోపాలోని క్రైస్తవ దేశాలకు బాధను కలిగించాయి. తుర్కులకు వ్యతిరేకంగా ఐరోపా అంతటా ఉదార మనస్కులు ఎదురు తిరిగారు. రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు కలిసి, టర్కీకి వ్యతిరేకంగా చర్య తీసుకోవడానికి ముందుకొచ్చాయి. 1827లో లండన్ ఒడంబడిక ద్వారా మూడు రాజ్యాలు శాంతియుతమైన నౌకా దిగ్బంధంతో, గ్రీస్‌కు స్వతంత్ర ప్రతిపత్తినిచ్చేటట్లుగా సుల్తాన్‌ను ఒప్పించడానికి నిర్ణయం తీసుకొన్నాయి. ఈ లండన్ ఒడంబడికే, గ్రీక్ స్వాతంత్ర్యానికి నిజమైన పునాది.

BRAOU

సుల్తాన్, గ్రీస్‌కు స్వతంత్రప్రతిపత్తిని ఇవ్వ నిరాకరించాడు. అందువల్ల మూడు ఐరోపీయ దేశాలూ, తమ నౌకాదళాలను టర్కిష్ జలాలకు పంపించాయి. 1827లో జరిగిన నవారినో యుద్ధంలో టర్కీ, ఈజిప్ట్‌ల నౌకాదళం నాశనమైంది. యుద్ధం తర్వాత బ్రిటన్ ప్రాచ్య వ్యవహారాలనుండి తప్పుకొన్నది. 1828 నాటికి రష్యా ఒక్కటే టర్కీతో యుద్ధం చేస్తున్నది. రష్యా సైన్యం కాన్‌స్టాంటినోపిల్ వైపు సాగింది, సుల్తాన్ లొంగిపోయాడు. 14వ సెప్టెంబర్, 1829న ఏడ్రియానోపిల్ ఒడంబడికపై సంతకం చేశాడు. ఈ ఒడంబడిక ఫలితంగా, టర్కీ సామ్రాజ్యచ్ఛాయలో స్వయంపాలిత రాజ్యంగా గ్రీస్ గుర్తింపబడింది. మోల్డావియా, వల్లాషియా రాష్ట్రాలకు స్వతంత్రప్రతిపత్తి లభించింది. అవి రష్యా రక్షణలోకి వెళ్ళాయి. అయితే, గ్రీకులు ఈ పరిష్కారానికి వ్యతిరేకంగా నిరసనను తెలిపారు. 1830 నుండి లండన్‌లో ఫ్రాన్స్, బ్రిటన్, రష్యాల మధ్య, ఇంగ్లాండ్ లిబరల్ విదేశాంగ మంత్రియైన పామర్ స్టన్ ఆధ్వర్యంలో సమావేశాలు వరుసగా జరిగాయి. చివరకు, 1832 లండన్ సమావేశ ఫలితంగా, మూడు రాజ్యాలూ గ్రీస్‌ను పూర్తిస్వతంత్ర దేశంగా గుర్తించాయి. బవేరియన్ రాకుమారుడైన ఓటో, మొట్టమొదటి గ్రీక్ రాజుగా 1833లో రాజ్యాంగబద్ధమైన రాజరికం ఏర్పడింది. ఆగ్నేయ ఐరోపాలో ఒక నూతన క్రైస్తవ రాజ్యం జన్మించింది.

ఏడ్రియానోపిల్ ఒప్పందం, ఆటోమన్ సామ్రాజ్యం విడిపోవడానికి నాంది అయింది. రష్యాకు ఇది గొప్ప రాజకీయ విజయం. గ్రీక్‌లు తమ స్వాతంత్ర్యం రష్యాజోక్య ఫలితమనే భావించారు. మోల్డావియా, వల్లాషియాలు కూడా అట్లాగే భావించాయి. దీనితో, బాల్కన్ ద్వీపకల్పంలో రష్యా ప్రతిష్ఠ, ప్రభావం పెరిగాయి. ఐరోపా రాజకీయ రంగంమీద గ్రీక్ జాతీయ వాద ప్రభావం గణనీయమైంది. గ్రీక్ స్వాతంత్ర్యం మెటర్నిక్ ప్రతిపాదించిన యథాతథ వ్యవస్థకూ, ఐరోపా ఐక్యతకూ గొడ్డలిపెట్టు అయింది. సమీప ప్రాచ్యంలో ఈ దేశాల సమాన ప్రయోజనాల్ని, ఇది వెల్లడిస్తుంది. టర్కీ సామ్రాజ్యం నుండి కొన్ని క్రైస్తవ రాజ్యాల ఉద్భవావకాశాన్ని కూడా, ఇది సూచిస్తుంది. ఆస్ట్రియా సామ్రాజ్యాన్ని అధఃపతనం చేసిన నూతన జాతీయవాద చైతన్యానికి, గ్రీస్ స్ఫూర్తిని కలిగించింది.

## 9.6 టర్కీ – ఈజిప్ట్ యుద్ధం (1832 – 1841)

గ్రీక్ స్వాతంత్ర్యం, సుల్తాన్ బలహీనతను నిరూపించింది. ఇది సామంతుల కోర్కెలకు పదును పెట్టింది. ఈజిప్ట్ గవర్నర్ మహ్మద్‌అలీ కూడా సుల్తాన్ మీద తిరుగుబాటు చేశాడు. గ్రీక్ యుద్ధంలో తను సుల్తాన్‌కు చేసిన సహాయానికి ప్రతిఫలంగా లభించిన క్రీట్, అతనికి తృప్తిని కలిగించలేదు. సుల్తాన్ నుండి సిరియాను, ఈజిప్ట్ స్వాతంత్ర్యాన్ని కోరాడు. సుల్తాన్ ఈ కోరికను తిరస్కరించాడు. ఇది టర్కీ, ఈజిప్ట్‌ల మధ్య యుద్ధానికి హేతువయింది. 1832లో మహ్మద్ అలీ కుమారుడు ఇబ్రహీం, సిరియాను ఆక్రమించుకొని, కాన్‌స్టాంటినోపిల్‌కే ప్రమాదమయ్యాడు. టర్కీ సుల్తాన్ పెద్ద రాజ్యాల సహాయం కోరాడు. ఒక రష్యా మాత్రమే సుల్తాన్‌కు అవసరమైన సహాయాన్ని వాగ్దానం చేసింది. గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్‌ల జోక్యంవల్ల, 1833 నాటికి ఈజిప్ట్ యుద్ధం ముగిసించింది. అయినా, 1833లో రష్యా టర్కీతో ఉన్కియార్ స్కెలెస్సిసంధి చేసుకొంది. టర్కీకి ఎల్లప్పుడు ఆపద కలిగినా ఆదుకుంటానని రష్యా వాగ్దానం చేసింది. డార్డనెల్స్ జలసంధిని రష్యా యుద్ధ నౌకలకు మాత్రమే తెరచి వుంచడానికి, టర్కీ కూడా వాగ్దానం చేసింది. ఈ సంధి, రష్యాకు దౌత్యపరంగా ఒక ఘన విజయం.

### 9.6.1 లండన్ సంధి

రష్యా – టర్కీ సంధిగాని, ఈ ప్రాంతంలో రష్యా ప్రభావం గాని, గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్‌లకు నచ్చలేదు. ఈ ఒడంబడిక రద్దయ్యే తరుణం కోసం వేచి ఉన్నారు. అదే సమయంలో సుల్తాన్, అతని ఈజిప్ట్ గవర్నర్,

B R A O U

మహ్మద్‌అలీ, తుదిపోరాటం కోసం సన్నద్ధమౌతున్నారు. అసలు యుద్ధం జూన్ 1839లో ప్రారంభమైంది. రష్యా పలుకుబడిని తగ్గించడం కోసం, పెద్ద రాజ్యాలైన ఇంగ్లాండ్ ఫ్రాన్స్, ఆస్ట్రియాలు, మహ్మద్ ఆలీని సమర్థించాయి. ఫిబ్రవరి 1841 నాటికి, లండన్ సంధి రూపంలో యుద్ధం ముగిసింది. ఈ సంధి ప్రకారం, మహ్మద్‌లీని ఈజిప్ట్‌కు అనువంశికంగా పాషాగా గుర్తించడం జరిగింది. సిరియా స్వాతంత్ర్యాన్ని కూడా గుర్తించడం జరిగింది. దీనితో ఉన్కియార్ స్కెలెస్సి సంధి సూత్రాలు పూర్తిగా తెగిపోయాయి. పెద్ద రాజ్యాలు, డార్డెనెల్స్‌లోకి ఎవరి యుద్ధనౌకలూ ప్రవేశించరాదని నిర్ణయించాయి. రష్యా నష్టపోయింది. టర్కీ రక్షింపబడింది. ఇంగ్లాండ్ లాభాన్ని పొందింది. ఈ సంధి ఇంగ్లాండ్‌కు గొప్ప విజయం. ఇంగ్లాండ్ ప్రతిష్ట ఇనుమడించింది.

## 9.7 క్రిమియా యుద్ధం (1854–1856)

1841 లండన్ సంధి తర్వాత పదేళ్ళపాటు, టర్కీ సామ్రాజ్యం శాంతియుతంగా కొనసాగింది. క్రిమియా యుద్ధం ప్రారంభం కావడంతో ప్రాచ్య సమస్య మళ్ళీ తలెత్తింది. వాటర్లూ తర్వాత ఐరోపాలో ఇదే తొలి పెద్ద యుద్ధం. ఆసక్తికరమైన విషయమేమంటే, ఈ యుద్ధం తుర్కులకు, బాల్కన్లకు మధ్య గాక, బాల్కన్లలో విరుద్ధ ప్రయోజనాలున్న ఐరోపా రాజ్యాల మధ్య జరిగింది.

### 9.7.1 కారణాలు

ఇతర యుద్ధాల మాదిరిగానే క్రిమియా యుద్ధానికి కూడా అనేక విభిన్న కారణాలున్నాయి. అందులో a) బాల్కన్లలో రాజకీయ ఆందోళనలు b) బ్రిటన్, రష్యాల మధ్య శత్రుత్వం c) మత సమస్యలు క్రిమియా యుద్ధానికి ముఖ్య కారణాలని చెప్పవచ్చు.

#### 9.7.1.1 బాల్కన్ల్ రాజ్యాలల్లో అశాంతి

గ్రీక్ స్వాతంత్ర్యం పోరాటం రుమేనియన్లు, బల్గేరియన్లు, ఆర్బేనియన్లు మొదలయిన బాల్కన్ ప్రజల స్వాతంత్ర్యకాంక్షకు ప్రేరణ నిచ్చింది. టర్కీ బలహీన మవుతున్న కొద్దీ, దాని ప్రభుత్వం అసమర్థ, లంచగొండిగా ఉండటం, సామంత రాజ్యాలు తమను గూర్చి మరింతగా ఆలోచించుకొనేటట్లు చేసింది. ఐరోపాలోని పెద్ద రాజ్యాల స్వార్థపూరిత సామ్రాజ్యవాద ధోరణులు, బాల్కన్లలో ఆందోళన మరింత తీవ్రమయ్యేటట్లు చేసాయి.

#### 9.7.1.2 బ్రిటన్, రష్యాల మధ్య శతృత్వం

పీటర్ మహారాజు కాలం నుండే కాన్‌స్టాంటినోపిల్ మీద రష్యా తన కన్నేసి ఉంది. గ్రీక్ యుద్ధం నుండి బాల్కన్లలో, రష్యా పలుకుబడి పెరుగుతూ వచ్చింది. బాల్కన్లలో పరిస్థితిని విషమింప చేయుదానికి, రష్యా ఎల్లప్పుడూ సన్నద్ధమే. జార్ 1వ నికొలస్ టర్కీని గూర్చి మాట్లాడుతూ, ఇది "ఐరోపా యొక్క జబ్బు మనిషి" అనీ, మరణానికి సిద్ధంగా ఉందనీ, టర్కీ సామ్రాజ్యానికి రష్యాయే సహజమైన వారసురాలనీ అన్నాడు. సమీప ప్రాచ్యంలో రష్యా ఎత్తుగడలు తూర్పున తన వాణిజ్య ప్రయోజనాలకు ప్రమాదకరంగా ఇంగ్లాండ్ భావించింది. అందుకే, టర్కీ సామ్రాజ్య భౌగోళిక భద్రత మీద ఇంగ్లాండ్‌కు ఆసక్తి, అది, రష్యా ఎత్తుగడలను ప్రాచ్యంలో అణచివేస్తుంది. ఈ విధంగా రష్యా, గ్రేట్‌బ్రిటన్‌ల విరుద్ధ స్వార్థ ప్రయోజనాలు, క్రిమియా యుద్ధానికి మరో కారణమయ్యాయి.

#### 9.7.1.3 మత సమస్య

క్రిమియా యుద్ధ ప్రారంభానికి తొలి కారణం, మత సమస్య. 1854లో టర్కీ సామ్రాజ్యంలో పుణ్యస్థలాల



BRAOU

విషయంలో లాటిన్ మత గురువులకూ, గ్రీక్ మత గురువులకూ మధ్య, చిన్న వివాదం తలెత్తింది. ఆ పుణ్యస్థలాలు, జెరూసలెం, బెత్లెహేం, బెత్లెహేంలోని దేశీయుల చర్చిని ఇరుపక్షాల వారూ ఉపయోగించేవారు. గ్రీక్ మత గురువులు ప్రధాన ద్వారం తాళం చెవినీ, రోమన్ గురువులు ప్రక్క ద్వారం తాళం చెవినీ కలిగి వుండేవారు. సమాన హక్కు కోసం, రోమన్ కాథలిక్కులు ప్రధాన ద్వారానికి కూడా తాళం చెవిని కోరారు. కాథలిక్ పార్టీ సమర్థనను సంపాదించడం ద్వారా, రాజ్యంలో తన స్థానాన్ని బలపరచుకోదలచుకొన్న 3వ నెపోలియన్ చక్రవర్తి, రోమన్ కాథలిక్కుల పక్షం వహించాడు. రష్యా గ్రీక్ మత గురువుల పక్షాన, సుల్తాన్ మీద వత్తిడిని తెచ్చింది. బ్రిటన్, ఫ్రాన్స్‌ను బలపరిచింది. ఆటోమన్ సామ్రాజ్యంలో గ్రీక్ క్రైస్తవుల హక్కుల పరిరక్షకుడుగా రష్యా కోర్కెను, సుల్తాన్ తిరస్కరించాడు. ఇరు పక్షాలూ యుద్ధానికి సిద్ధమయ్యాయి. ఈ యుద్ధంలో ఇంగ్లాండ్ ఫ్రాన్స్‌లు, రష్యాకు వ్యతిరేకంగా టర్కీని సమర్థించాయి. రష్యా ఆస్ట్రియా సహాయాన్ని ఆశించింది. కాని ఆ దేశం తటస్థంగానే ఉండింది.

## 9.7.2 యుద్ధ క్రమం

వాస్తవానికి యుద్ధం జూలై 1854లో మొదలయింది. ఇది ప్రధానంగా క్రిమియాలోనే జరిగింది. ఆల్మా, బాలక్లావా, ఇంకెర్‌మన్, మొదలైన రంగాలలో వరుసగా రష్యా ఓడిపోయింది. తుర్కులు వల్లాషియా, మోల్డావియాల నుండి, రష్యన్లను వెడలగొట్టారు. సెబస్టోపోల్ ముట్టడి క్రిమియా యుద్ధంలో ప్రధానాంశం. ప్రసిద్ధమైన లైట్‌బ్రిగేడ్ సంఘటన ఇక్కడే జరిగింది. ఈ సంఘటన మీద ఆంగ్ల కవి టెన్నిసన్, ఒక కవితను రచించాడు. మిత్ర దేశాలు సెప్టెంబర్ 9, 1855న, సెబస్టోపోల్‌ను పట్టుకోవడంతో క్రిమియా యుద్ధం ముగిసింది. 1వ నికొలస్ తర్వాత కొత్తగా జార్ అయిన 2వ అలెగ్జాండర్, 1856లో సంధిని కోరాడు. తత్ఫలితంగా 1856, మార్చి 30వ తేదీన, పారిస్ ఒడంబడిక మీద సంతకాలు జరిగాయి.

## 9.7.3 పారిస్ సంధి

### 9.7.3.1 షరతులు

1) వల్లాషియా, మోల్డావియాల రక్షణ బాధ్యతను రష్యా కోల్పోయింది. అవి, సుల్తాన్ ఆధీనంలో రెండు ప్రత్యేక ప్రతిపత్తి గల రాజ్యాలుగా ఏర్పడ్డాయి. కాని, తరువాత ఈ రెండు రాజ్యాలు కలిసి, రుమేనియా అన్న పేర ఒకే స్వతంత్ర రాజ్యంగా ఏర్పడ్డాయి.
2) నల్లసముద్రం తటస్థమయింది. దాని రేవులు అన్ని దేశాలకూ, కేవలం వాణిజ్య నౌకలకు మాత్రమే తెరచి వుంటాయి.
3) డాన్యూబ్ నది అంతర్జాతీయం చేయబడింది.
4) రష్యాకు క్రిమియాను తిరిగి ఇవ్వడం జరిగిది.
5) ఆటోమన్ సామ్రాజ్య భౌగోళిక ఐక్యతకు, ఐరోపాలోని ప్రధాన రాజ్యాలన్నీ కలిసి గ్యారంటీ ఇచ్చాయి. టర్కీ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగ చేసుకొనకుండా ఉండడానికి అంగీకరించాయి.
6) తన పాలనలోని క్రైస్తవులను మానవతా దృష్టిలో చూడడానికి, ఉదార సంస్కరణలను ప్రవేశపెట్టడానికి, సుల్తాన్ అంగీకరించాడు.

### 9.7.3.2 సంధి ఫలితాలు

1) సమీప ప్రాచ్యంలో రష్యా ప్రయోజనాలను అడ్డుకోవడం జరిగింది.
2) భౌగోళిక విచ్ఛిన్నం నుండి టర్కీ తాత్కాలికంగా రక్షింపబడింది.
3) సమీప ప్రాచ్యంలో బ్రిటిష్ ప్రయోజనాలు కాపాడబడ్డాయి.
4) ప్రజల మనస్సులను చూరగొనడానికి జార్ 2వ అలెగ్జాండర్ దేశంలో అనేక సంస్కరణలు చేయవలసి వచ్చింది.



BRAOU

5) రష్యా — ఆస్ట్రియాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. రష్యా — ప్రష్యాలకు స్నేహసంబంధా లేర్పడ్డాయి.

### 9.7.3.3 విమర్శ

పారిస్ ఒడంబడిక అంశాలు అసమగ్రంగానూ, అసంతృప్తికరంగానూ, బూజువయ్యాయి. సంధి టర్కీకి మళ్ళీ జన్మనిచ్చినా దాని విచ్ఛిన్నత ఆపలేక పోయింది. సెర్బియా, మాంటె నీగ్రోలు వాస్తవానికి స్వతంత్రమయినట్లే. వల్లాషియా, మోల్దావియాల విభజన చాలా తాత్కాలికమయింది. 1870లో, సంధి సూత్రాలలోని నల్ల సముద్రానికి సంబంధించిన అంశాలకు బద్ధంగా ఉండడానికి రష్యా నిరాకరించింది. సుల్తాన్ బాల్కన్లలో మంచి ప్రభుత్వాన్నెప్పుడూ ప్రవేశపెట్టలేదు. ఈ విధంగా ప్రాచ్య సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కోవడంలో పారిస్ శాంతి ఒడంబడిక విఫలమయింది.

---

## 9.8 రష్యా — టర్కీ యుద్ధం (1877)

---

1856 పారిస్ సంధి ప్రాచ్య సమస్యను పరిష్కరించలేకపోయింది. 1875లో బాల్కన్ సమస్య మళ్ళీ వెలుగులోకి వచ్చింది. రష్యా, టర్కీల మధ్య యుద్ధానికి దారి తీసింది. ఈ యుద్ధ కారణాలను ఈ విధంగా పేర్కొనవచ్చు.

పారిస్ సంధిని అనేకసార్లు అతిక్రమించడం జరిగింది. మోల్దావియా, వల్లాషియాల విలీనీకరణ జరిగి, 1859లో రుమేనియా అన్న పేరుతో స్వతంత్ర దేశం ఏర్పడింది. రష్యా టర్కీ మీద ప్రతీకారం తీర్చుకొనే అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉంది. టర్కీ సామ్రాజ్యం లోని బాల్కన్లలో చెల్లాచెదురుగా ఉన్న స్లావ్ జాతీయులందరినీ ఒకే పాలన క్రిందికి తెచ్చే 'స్లావ్‌లంతా ఒక్కటే' ఉద్యమం లేచింది. ఈ స్లావ్ జాతీయ వాదాన్ని రష్యా సమర్థించింది. బాల్కన్ వ్యవహారాలలో రష్యా మళ్ళీ తల దూర్చడం ప్రారంభించింది.

### 9.8.1 బల్గేరియన్ దురంతాలు

టర్కీ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా 1857లో బోస్నియా, హెర్జ్ గోవినాలో తిరుగుబాట్లు చెలరేగాయి. సెర్బియా, మాంటినీగ్రో ప్రజలు వీరికి సహాయం చేశారు. ఉద్యమం విస్తరించింది. ప్రధాన ఐరోపీయ రాజ్యాలు జోక్యం చేసుకొని బాల్కన్లకు మత స్వేచ్ఛనూ, ఉదార సంస్కరణలనూ ప్రవేశ పెట్టవలసిందిగా సుల్తాన్‌ను కోరారు. సుల్తాన్ వీరి సూచనలను అంగీకరించాడు కాని, వాటి అమలు విషయంలో పట్టించుకోలేదు. అంతలోనే బల్గేరియాలో ఒక గొప్ప తిరుగుబాటు జరిగింది. సుల్తాన్ దీన్ని అతిక్రూరంగా అణచివేశాడు. వేలాది ప్రజలను హత్య చేయడమూ, గ్రామాలనూ, పట్టణాలనూ ధ్వంసం చేయడమూ జరిగింది. ఈ బల్గేరియన్ దురంతాలు క్రైస్తవ ప్రపంచం మొత్తాన్ని దిగ్భ్రాంతం చేశాయి. తుర్కులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం వ్యక్తమయింది. 'మాట్లాడ్డదగని తుర్కును', అతని చెంబూ తప్పేలాతో కూడా ఐరోపా నుండి బహిష్కరించాలన్నాడు. ఆంగ్ల రాజకీయవేత్త గ్లాడ్‌స్టన్, ప్రధానమంత్రి డిజ్రేలి మాత్రం, ఇంగ్లాండ్ టర్కీకి వ్యతిరేకంగా చర్య తీసుకోకుండా ఆపాడు. ఐరోపాలోని ప్రజాభిప్రాయం అనుకూలంగా ఉండడంతో, రష్యాకు ప్రోత్సాహాన్ని కలిగించింది. బాల్కన్ల పిలుపునందుకుంది. ఏప్రియల్ 24, 1877లో టర్కీ మీద్ద యుద్ధాన్ని ప్రకటించింది. ఈ విధంగా రష్యా— టర్కీ యుద్ధం ఆరంభమైంది. ఈ యుద్ధం చాలా కొద్ది కాలం మాత్రమే జరిగింది. రష్యా సైన్యాలు తుర్కులను ఓడించి, కాన్‌స్టాంటినోపిల్ ఆక్రమణకు సన్నద్ధమయ్యాయి. సుల్తాన్ ఓటమినంగీకరించి మార్చి 3, 1878న శాన్‌స్టెఫానో సంధి మీద సంతకం చేసింది.

BRAOU

### 9.8.2 శాన్‌స్టెఫానో సంధి

1. సెర్బియా, మాంటినీగ్రో, రుమేనియాలను పెరిగిన పరిహద్దులతో పూర్తి స్వతంత్ర దేశాలుగా సుల్తాన్ గుర్తించాడు.
2. సుల్తాన్ పాలన క్రింద, రష్యా పర్యవేక్షణలో స్వతంత్ర ప్రతిపత్తితో బల్గేరియా పెద్ద రాజ్యంగా ఏర్పడింది.
3. బోస్నియా, హెర్జ్‌గోవినాలకు మంచి ప్రభుత్వాన్ని సుల్తాన్ వాగ్దానం చేశాడు.
4. బతూమ్, కార్స్, బెస్సరేబియాలను రష్యా సంపాదించింది. తత్ఫలితంగా, బాల్కన్లలో రష్యా పలుకుబడి విపరీతంగా పెరిగింది.

## 9.9 బెర్లిన్ కాంగ్రెస్

శాన్‌స్టెఫానోసంధి బాల్కన్లలో రష్యా పలుకుబడిని ఇనుమడింపచేసింది. ఈ ఒడంబడికతో ఐరోపాలో టర్కీ సామ్రాజ్యం పూర్తిగా అంతర్ధానమయిందని చెప్పవచ్చు. సమీప ప్రాచ్యం పెరిగిన రష్యా విస్తరణ, ఇంగ్లాండ్‌కు గొప్ప ప్రమాదంగా తయారయింది. అందుకే శాన్‌స్టెఫానో ఒడంబడికను ఐరోపా నాయకుల సాధారణ సమావేశం ముందు పెట్టాలని ఇంగ్లాండ్ ప్రకటించింది. ఐరోపా అంతర్జాతీయ న్యాయం ప్రకారం, ప్రాచ్య సమస్య ఒక దేశం వల్ల పరిష్కారం కారాదు.అది ఐరోపా రాజ్యాలన్నిటీ మీదా ప్రభావం కలిగి వుంది. కాబట్టి, అంతా కలిసే పరిష్కరించాలని ఇంగ్లాండ్ వాదించింది. టర్కీ భూభాగంలో కొంత తాము కూడా సంపాదించే ఉద్దేశంతో, ఆస్ట్రియా ఇంగ్లాండ్‌ను సమర్థించింది. రష్యా ఈ ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించింది. అందువల్ల రష్యాతో యుద్ధానికి సన్నాహం ప్రారంభమైంది. యుద్ధం తప్పనిసరి అన్న నమ్మకం కలగగానే, ఇంగ్లాండ్— ఆస్ట్రియా ప్రతిపాదనను రష్యా అంగీకరించింది. ''నిజాయితీ పరుడైన మధ్యవర్తి'' పాత్ర నిర్వహించడానికి ముందుకు వచ్చిన బిస్మార్క్ అధ్యక్షతన, బెర్లిన్ కాంగ్రెస్ సమావేశమయింది. ఆయా రాజ్యాల ప్రతినిధులు 1878 జూలై 13న సంతకాలు చేసిన బెర్లిన్ సంధిని, బెర్లిన్ కాంగ్రెస్ తయారు చేసింది.

### 9.9.1 బెర్లిన్ సంధి — అంశాలు

1. రుమేనియా, సెర్బియా, మాంటినీగ్రోల స్వాతంత్ర్యాన్ని అధికారికంగా ఐరోపా ప్రధాన రాజ్యాలు గుర్తించాయి.
2. విశాలమైన బల్గేరియా, తూర్పు రుమేనియా, బల్గేరియా అని రెండు భాగాలుగా విభాజ్యమయింది. తూర్పు రుమేనియా, స్వతంత్ర ప్రతిపత్తితో, ఒక క్రైస్తవ ప్రభుత్వం క్రింద, టర్కీ పాలనలోనే ఉంటుంది. టర్కీ నామమాత్రపు అధికారం క్రింద స్వతంత్ర ప్రతిపత్తితో బల్గేరియా ఏర్పడింది. మాసిడోనియాను టర్కీ ప్రత్యక్ష పాలనకు ఇచ్చారు.
3. నామమాత్రంగా టర్కీ పాలన క్రింద ఉన్న బోస్నియా, హెర్జ్‌గోవినాలను ఆక్రమించి, పాలించే హక్కును ఆస్ట్రియాకు ఇచ్చారు.
4. ఇంగ్లాండ్‌కు సైప్రస్ మీద అధికారం లభించింది.
5. బెస్సరేబియా, కార్స్‌లు రష్యా క్రిందే ఉంటాయి.
6. క్రీట్, మాసిడోనియా, ఆల్బేనియాలలో సంస్కరణలు ప్రవేశపెట్టడానికి సుల్తాన్ వాగ్దానం చేశాడు.

B R A O U

## 9.9.2 విమర్శ

శాన్‌స్టెఫానో సంధిని బెర్లిన్ కాంగ్రెస్ తారుమారు చేసింది. 'ప్రతిష్ఠతో కూడిన శాంతిగా ఈ సంధిని ఇంగ్లాండ్ ప్రధానమంత్రి డిజ్రేలీ అభివర్ణించినా, ప్రాచ్య సమస్యకిది తుది పరిష్కారం కాదు. బల్గేరియాను రెండుగా విభజించడం, బోస్నియా, హెర్జ్‌గోవినాల మీద ఆస్ట్రియాకు అధికారమివ్వడం, జాతీయవాద సూత్రాన్ని పూర్తిగా విస్మరించడమే అయింది. టర్కీ సామ్రాజ్యం విడగొట్టబడి పూర్తిగా పతనమయింది. టర్కీ సామ్రాజ్యాన్ని కాపాడడానికి బదులు ఇంగ్లాండ్, ఆస్ట్రియాలు తామే సామ్రాజ్యంలోని పెద్ద భూభాగాలను సంపాదించాయి. స్లావ్ రాష్ట్రాలయిన బోస్నియా, హెర్జ్‌గోవినాలను ఆస్ట్రియాకివ్వడం, సెర్బియాకు కోపాన్ని కలిగించింది. బెస్సరేబియాను రష్యా సంపాదించడం, రుమేనియాకు బాధను కలిగించింది. బల్గేరియా విభజన స్వల్పకాలమే నిలబడింది. ఈ ఒడంబడిక తర్వాత కూడా మాసిడోనియాలోని బహు సంఖ్యాక క్రైస్తవులు టర్కీ నిరంకుశ పాలనలోనే ఉండవలసి వచ్చింది.

ఐరోపా చరిత్రలో బెర్లిన్ కాంగ్రెస్ ఒక మైలురాయి. 1914 ప్రపంచ యుద్ధానికి ఈ బెర్లిన్ కాంగ్రెస్‌లోనే బీజాలు పడ్డాయి. సుల్తాన్‌ను సమర్థించడానికి బదులు, కూలిపోతున్న ఆటోమన్ సామ్రాజ్య భూభాగాలను సంపాదించడానికి బ్రిటన్ తొందరపడింది. బాల్కన్లలో రష్యా ఆశలడుగంటడంతో, ఆసియా వైపు దృష్టిని మళ్ళించింది. రష్యా—ఇంగ్లాండ్ స్పర్ధ, ఐరోపానుండి ఆసియాకు మారింది. బాల్కన్లలో టర్కీకి, బాల్కన్ రాజ్యాలకు మధ్య, మాసిడోనియా స్పర్ధ కారణం అయింది. ఈ స్పర్ధ 1912, 1913 బాల్కన్ యుద్ధాలకు కారణమయింది. సెర్బియా — ఆస్ట్రియాల మధ్య, రష్యా — జర్మనీల మధ్య వైరాన్ని, ఈ ఒడంబడిక పూర్తి చేసింది. ఇది ఐరోపాను రెండు శత్రు వర్గాలుగా విభాగించింది. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం నాటికి, త్రిరాజ్య కూటమి (Triple Aliance), త్రిరాజ్య మైత్రి (Triple entente) ఏర్పడ్డాయి.

### మీ అవగాహన పరీక్షించుకోండి

1. గ్రీక్ స్వాతంత్ర్యానికి దారి తీసిన రెండు సంధులను పేర్కొనుము.
2. ............... మరియు ............... కలిసి రుమేనియాగా ఏర్పడింది.
3. శాన్‌స్టెఫానో సంధి ............... యుద్ధం తర్వాత ఆమోదింపబడింది.

## 9.10 సంగ్రహంగా

1. ప్రాచ్య సమస్య అనగా టర్కీ సామ్రాజ్య విచ్ఛిత ఫలితంగా ఏర్పడ్డ సమస్యలు అని అర్థం.
2. టర్కీ సామ్రాజ్యం వ్యవహారాల్లో రష్యా, ఆస్ట్రియా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీలు జోక్యం చేసుకోవడం వల్ల, సమస్యలు మరింత జటిలమైనాయి.
3. సెర్బియన్, గ్రీకులు తిరుగుబాటు చేయుటం వల్ల, టర్కీ సామ్రాజ్య పతనం మరింత త్వరితంగా జరిగింది.
4. క్రిమియా యుద్ధం, టర్కీ, ఈజిప్ట్‌ల మధ్య యుద్ధం, రష్యా, టర్కీల మధ్య యుద్ధాలు ప్రాచ్య సమస్య ఫలితాలుగా పేర్కొనవచ్చు.

## 9.11 మీ అవగాహనను పరీక్షించుకోండి.

I 1. టర్కీ సామ్రాజ్య విచ్ఛిన్నత వల్ల ఏర్పడిన సమస్యను 'ప్రాచ్య సమస్య' అందురు.

BRAOU

2. మధ్యధరా సముద్రం ద్వారా ఇతర ఐరోపా దేశాలకు వెళ్ళే జల మార్గాన్ని సాధించుటయే, రష్యా, బాల్కన్‌లో జోక్యం చేసుకోవటానికి గల ముఖ్య రాజకీయ కారణం.

3. ఇంగ్లండ్ తుల్య ప్రాబల్యత కొరకే టర్కీకి సాయపడుటకు యత్నించింది.

II 1 a) అడ్రియానోపుల్ సంధి 1829

b) లండన్ కన్వెన్షన్ 1832

2. వల్లేషియా — మాల్డెవియా

3. రష్యా — టర్కీ యుద్ధం.

## 9.12 పరీక్షా నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ప్రాచ్య సమస్య అంటే ఏమిటి? బాల్కన్ ప్రాంతంలో ఐరోపా దేశాల విభిన్న ఆసక్తులను వర్ణించండి.
2. గ్రీక్ విప్లవ సంఘటనలు, ఫలితాలెవ్వి?
3. క్రిమియన్ యుద్ధ కారణాలు, ఫలితాలెవ్వి?
4. రష్యా — టర్కీ యుద్ధానికి దారితీసిన పరిణామాలను, ఫలితాలను పేర్కొనండి.
5. బెర్లిన్ సమావేశ కృషిని విమర్శనాత్మకంగా పరిశీలించుము?

II క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ప్రాచ్య సమస్య అంటే అర్థమేమిటి?
2. అడ్రియానోపుల్ సంధి షరతులను, ఫలితాలను వర్ణించండి.
3. టర్కీ — ఈజిప్ట్ యుద్ధ కారణాలను, ఫలితాలను, తెలుపండి.
4. బల్గేరియన్ అత్యాచారాలు, రష్యా — టర్కీ యుద్ధానికెట్లు దారితీసాయి?
5. బెర్లిన్ సమావేశ ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులెవ్వి?

B R A O U

## 9.13 ఉపయుక్త గ్రంథాలు


1. ఏ.వి. కోటిరెడ్డి & వి. గోపాలకృష్ణ : ఆధునిక ఐరోపా చరిత్ర, *1452—1945*
2. తెలుగు అకాడమి ప్రచురణ : ఆధునిక ఐరోపా చరిత్ర, *1453—1945*
3. *Gooch. G.P.* : *History of Modern Europe. 1878-1919*
4. *Hazen, C.D.* : *Europe Since 1815*
5. *Hayes, C.J.H.* : *The History of Modern Europe Vol.I, upto 1870 Vol.II,*
6. *Marriott, J.A.R* : *The Eastern Question*
7. *Marriott, J.A.R* : *A History of Europe from 1815 to 1939*
8. *Peter Gay & R.K. Webb* : *Modern Europe*
9. *Taylor* : *The Struggle for Mastery in Europe, 1848-1918*


— కె.వి.యస్. వరదయ్య.

# ఖండం-VI బెర్లిన్ కాంగ్రెస్ అనంతర పరిణామాలు 1878-1913

1878–1913 మధ్యకాలంలో ఐరోపాలో జరిగిన సంఘటనల గురించి ఇందులో రెండు భాగాలున్నాయి. 1878లో జరిగిన బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత ఐరోపా ఖండంలోని దేశాలు, ద్వైపక్ష కూటమి (Dual Alliance) త్రైపక్ష కూటమి (Triple Anteate) అనే రెండు పక్షాలుగా ఏర్పడ్డాయి. 10వ భాగంలో ఈ విషయాల వివరణ వుంది. 11వ భాగం బాల్కన్ యుద్ధాలను గురించి.

BRAOU

BRAOU

# భాగం: 10 – ద్విపక్షమైత్రి మరియు త్రైపాక్షిక కూటమి

10. 0 లక్ష్యాలు
10. 1 పరిచయం
10. 2 ముగ్గురు చక్రవర్తుల కూటమి (డ్రైకైజర్ బండ్) 1872
10. 3 బెర్లిన్ కాంగ్రెస్ అనంతర పరిణామాలు
10. 4 రష్యా అనుసరించిన జర్మనీ వ్యతిరేక విధానం
10. 5 జార్ బెదిరింపులు
10. 6 బిస్మార్క్ మాతృ విధానం
10.6.1 రష్యాతో కాకుండా, ఆస్ట్రియాతో మైత్రి
10. 7 కైజర్ అభ్యంతరాల తిరస్కృతి
10. 8 ఆస్ట్రియా–జర్మనీ సంభాషణలు, ఆండ్రాస్సె–బిస్మార్క్‌ల మధ్య స్పర్థలు
10. 9 ద్విపక్ష కూటమి, 1879
10.10 ముగ్గురు చక్రవర్తుల కూటమి పునరుద్ధరణ, 1881
10.11 త్రిపక్షకూటమి, 1882
10.12 రష్యాతో పునర్ భద్రతా సంధి, 1887
10.13 పాతనాయకుని తొలగింపు
10.14 ఫ్రాన్స్, రష్యాల ద్విపక్ష కూటమి, 1895
10.15 ఆంగ్లేయుల 'స్ప్లెండిడ్ ఐసోలేషన్ విధానం'
10.16 ఫషోడా సంక్షోభం, 1898
10.17 జర్మనీతో బ్రిటన్ స్నేహప్రయత్నం
10.18 పెరిగిన ఉద్రిక్తత, జర్మన్ నావికా విధానం
10.19 ఇంగ్లాండ్ – ఫ్రాన్స్‌ల మధ్య సామరస్య ప్రయత్నాలు, 1904 స్నేహ ఒడంబడిక
10.20 ఇంగ్లాండ్, రష్యాల సామరస్యం, ఆంగ్లో – రష్యా అవగాహన, 1907
10.21 త్రిపక్ష మైత్రి, 1907
10.22 ముగింపు
10.23 సంగ్రహంగా
10.24 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు
10.25 పరీక్ష నమూనా ప్రశ్నలు
10.26 ఉపయుక్త గ్రంథాలు

## 10.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1. ఐరోపాలో 1878 మరియు 1913 మధ్య జరిగిన, రాజకీయ దౌత్య పరిణామాలను విశ్లేషించడం
2. మొదటి ప్రపంచయుద్ధానికి ముందు ఐరోపాదేశాలను, రెండు సాయుధ పక్షాలుగా విభజించుటకు దారితీసిన పరిస్థితులను విశ్లేషించడం

BRAOU

## 10.1 పరిచయం

1871 నాటికి ఐరోపాలో అత్యంత బలమైన శక్తిగా జర్మనీ ఏవిధంగా తయారయిందీ, 5వ పాఠంలో తెలుసుకున్నాం. జర్మనీ ఐక్యతకు ప్రధాన కారకుడైన ఆటోవాన్ బిస్మార్క్ ఐరోపాలో గొప్ప రాజ్యాధినేత అయ్యాడు. ఐరోపా రాజకీయాలలో 1871–1890 మధ్యకాలాన్ని, బిస్మార్క్ యుగం అనవచ్చు. జర్మనీ ఏకీకరణ తరువాత బిస్మార్క్ 'బ్లడ్ అండ్ ఐరన్' (కఠిన దండనీతి) విధానాన్ని వదలిపెట్టి, ఐరోపాలో శాంతి నెలకొనాలని, తీవ్రంగా ఆకాంక్షించాడు. జర్మనీ ఐక్యతకు, ఇది చాలా అవసరం. ఆయన దృక్పథంలో ఐరోపాలో శాంతిని భంగం చేసే రాజ్యాలలో ప్రధానమైనది ఫ్రాన్స్. ఫ్రాంక్ ఫర్ట్ ఒడంబడికలో ఫ్రాన్స్ పొందిన పరాభవానికి ప్రతీకారంగాయుద్ధం జరుగుతుందని భయపడ్డాడు. అందువల్ల, 1871 తర్వాత ఫ్రాన్స్‌ను ఒంటరిగా ఉంచడమే బిస్మార్క్ విదేశాంగ విధానంలో కీలక పాత్ర వహించింది.

## 10.2 ముగ్గురు చక్రవర్తుల కూటమి (డ్రైకైజర్ బండ్)– 1872

ఫ్రాన్స్‌ను ఏకాకిగా ఉంచడం కోసం, బిస్మార్క్, అన్ని ప్రధాన రాజ్యాలు జర్మనీకి మిత్ర రాజ్యాలుగా ఉండాలని తలంచాడు. ఈ విధంగా ఐరోపాలోని, బిస్మార్క్ కూటముల విధానం ప్రారంభమైంది. బ్రిటన్ 'స్ప్లెండిడ్ ఐసోలేషన్' (మహోజ్వల వేర్పాటు) విధానాన్ని పాటిస్తూ ఉండడం వల్ల, ఆవైపు నుండి ప్రమాదం లేదు. అంతర్జాతీయ రాజకీయాలలో ఇటలీ గొప్పశక్తి కాదు. అందువల్ల, ఫ్రాన్స్‌తో స్నేహంచేసే అవకాశం ఆస్ట్రియా, రష్యాలకు మాత్రమే ఉంది. అవి ఫ్రాన్స్‌కు దగ్గర కాకుండా చూడడమే, బిస్మార్క్ లక్ష్యం. అదృష్టవశాత్తూ, 1871లో ఫ్రాన్స్‌లో రిపబ్లిక్ ఏర్పడడం, ఆస్ట్రియా, రష్యా చక్రవర్తులకు ఏవగింపును కలిగించింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, 1872లో జర్మనీ, ఆస్ట్రియా – హంగరీ, రష్యా చక్రవర్తుల కూటమిని ఏర్పరిచాడు. సరిహద్దులను కాపాడుకోవడంలో, బాల్కన్ సమస్యల పరిష్కారంలో, విప్లవోద్యమాల అణచివేతలో ముగ్గురూ కలసి పనిచేయడానికి అంగీకరించాడు. ఇది పరస్పరావగాహనే తప్ప, ప్రత్యేకంగా ఒడంబడిక ఏదీ జరగలేదు. దీన్ని ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తిరిగి పొడిగించవలసి ఉంటుంది. 1878 బెర్లిన్ కాంగ్రెస్‌లో రష్యాకు వ్యతిరేకంగా, జర్మనీ ఆస్ట్రియాను సమర్థించడంతో, ఈ కూటమి దెబ్బతిన్నది.

## 10.3 బెర్లిన్ కాంగ్రెస్ అనంతర పరిణామాలు

బాల్కన్లలో ఆస్ట్రియా, రష్యాల ప్రయోజనాలు భిన్నమైనవి. శాన్‌స్టెఫానో సంధి ద్వారా బాల్కన్లలో రష్యా తన అధికారాన్ని స్థాపించింది. రష్యా ఆధిక్యాని అంగీకరించడానికి ఆస్ట్రియా సిద్ధంగా లేదు. అందుకే బెర్లిన్ కాంగ్రెస్‌లో, బ్రిటన్‌తో చేతులు కలిపింది. బెర్లిన్ కాంగ్రెస్‌లో నిజాయితీ పరుడైన మధ్యవర్తి పాత్ర వహించిన బిస్మార్క్, ఆస్ట్రియా, రష్యాలతో ఏదో ఒక పక్షాన్ని ఎన్నుకోవలసివచ్చింది. చివరికి ఆస్ట్రియా పక్షాన్ని అవలంబించాడు. తత్ఫలితంగా ఆస్ట్రియాకు బోస్నియా, హెర్జ్‌గోవినాలు లభించాయి. బాల్కన్లలో రష్యా ప్రభావం తగ్గిపోయింది. రష్యా, జర్మనీల మధ్య సంబంధాలు చెడడమే, బెర్లిన్ కాంగ్రెస్ ప్రధాన ఫలితం.

## 10.4 రష్యా అనుసరించిన జర్మనీ వ్యతిరేక విధానం

బెర్లిన్ కాంగ్రెస్‌లో జర్మనీ వైఖరి, రష్యాకు బాధాకరమైంది. తమకు లభించిన దాని విషయంలో, రష్యావారికి తీవ్రమైన అసంతృప్తి కలిగింది. టర్కీకి వ్యతిరేకంగా తాము ఖర్చుపెట్టిన ధనానికి, తాము ధారపోసిన రక్తానికి,



BRAOU

చెప్పలేదియా, కార్సులను తగిన ప్రతిఫలంగా వారు భావించలేరు. బెర్లిన్ కాంగ్రెస్‌ను రష్యా ప్రజలకు వ్యతిరేకమైన కుట్రగానూ, రష్యా నాయకులకు అవమానకరంగానూ, వారు భావించారు. దేశాల మధ్య సరిహద్దులను నిర్ణయించడానికి, జర్మనీ ప్రతినిధులతో అంతర్జాతీయ సంఘాన్ని నియమించడం కూడా, రష్యా ఆగ్రహానికి మరో కారణమైంది. అనంగీకారం ఉన్నచోట్ల, ఈ సంఘం రష్యాకు వ్యతిరేకంగా ఆస్ట్రియాను బలపరిచింది. ఇదంతా కావాలనే చేస్తున్నట్లు, రష్యా భావించింది. జర్మనీ ప్రతినిధులు ఆస్ట్రియా పక్షం వహించడం, రష్యాకు ఆందోళనను కలిగించింది.

## 10.5 జార్ బెదిరింపులు

రష్యా ప్రజల జర్మనీ వ్యతిరేక భావాలు, రష్యా చక్రవర్తి జార్ రెండవ అలెగ్జాండర్‌కు ఆందోళనను కలిగించాయి. ఈ ఆగ్రహం ఎంతగా పెరిగిందంటే, 1879లో ఆస్ట్రియాకు వ్యతిరేకంగా యుద్ధంలో ఇటలీ తోడ్పాటును కోరడమూ, ఫ్రాన్స్ అభిప్రాయాన్ని తెలుసుకొనే ప్రయత్నం చేయడమూ జరిగింది. ఇందువల్ల కలిగిన ఫలితమేమి లేదు. జర్మనీ, ఆస్ట్రియా సరిహద్దులలో రష్యా సైన్యాలను సమీకరించడమూ కేంద్రీకరించడమూ జరిగింది. జర్మనీతో యుద్ధానికి జార్ బెదిరించడం కూడా జరిగింది. 1879 జూన్‌లో తన మామ వివాహ స్వర్ణోత్సవంలో పాల్గొనడానికి — బెర్లిన్ సందర్శనను జార్ రద్దు చేసుకున్నాడు. జర్మనీ చక్రవర్తి కైజర్ ఒకటవ విలియమ్‌కు వ్రాసిన లేఖలో, జర్మనీ వైఖరిపట్ల ఫిర్యాదు చేశాడు. 1870 ఫ్రాన్స్ — ప్రష్యా యుద్ధంలో తన సేవలను పేర్కొంటూ, జర్మనీ ఈ వైఖరి రెండు దేశాలకూ వినాశకరంగా పరిణమించవచ్చునని హెచ్చరించాడు. ఈ లేఖలోని ఆగ్రహం, కైజర్‌కు బాధను కలిగించింది. ఛాన్సలర్ అయిన బిస్మార్క్‌ను సమాధానం రాయవలసిందిగా కోరాడు. బహుశా కైజర్ కూడా అదేస్థాయిలో జవాబు రాసిఉంటే, యుద్ధం తప్పనిసరి అయి ఉండేది. అప్పుడు యుద్ధానికి జర్మనీ సిద్ధంగా లేదు. జార్ ఆరోపణలు సరైనవి కావని మాత్రమే సమాధానమిచ్చి, యుద్ధ ప్రమాదాన్ని తొలగించుకొన్నాడు కైజర్.

## 10.6 బిస్మార్క్ నూతన విధానం

జర్మనీ ఛాన్సలర్ బిస్మార్క్ తన విదేశాంగ విధానాన్ని మార్చుకొనవలసిన సమయం వచ్చింది. ఆయన ఒక కొత్త విధానాన్ని సిద్ధం చేశాడు. రష్యా ప్రవర్తనపట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. రష్యాలో తనకు వ్యతిరేకంగా జరుగుతున్న పత్రికా ప్రచారం ఆయనకు బాధను కలిగించింది. ఆయనను అన్నిచోట్లా ఖండించడం జరిగింది. అంతవరకూ తన దేశాన్ని రష్యా ఏకైక సంరక్షణ స్థితికి చేర్చకుండా రష్యాతో స్నేహం చేసే విధానాన్నే బిస్మార్క్ అవలంబిస్తూ వచ్చాడు. బెర్లిన్ కాంగ్రెస్‌లో తన పాత్రను నిజాయితీ గలదైన మధ్యవర్తిగా నిర్వహించాడు. తానెప్పుడూ రష్యా ప్రయోజనాలకు పూర్తి ప్రాధాన్యం ఇచ్చానన్నాడు. అయినా, రష్యా జర్మనీపై పగ పట్టిందన్నాడు, బిస్మార్క్ వ్యతిరేకంగా రష్యా ప్రచారం, బిస్మార్క్ కొత్త విధానానికి కారణమైంది.

### 10.6.1 రష్యాతో కాకుండా, ఆస్ట్రియాతో మైత్రి

బిస్మార్క్ ఈ రెండు రాజ్యాలలో ఒకదాన్ని ఎన్నుకోవలసి వచ్చింది. బెర్లిన్ కాంగ్రెస్‌లో అప్పటికే ఆస్ట్రియా పక్షాన్ని అవలంబించాడు. మళ్ళీ ఈ విషయంలో ఆలోచించాడు భౌతికంగా చూసినట్లయితే, రష్యాతో స్నేహమే లాభదాయకం. ఆస్ట్రియాలో జర్మన్ జాతి ప్రజలు అధికంగా ఉండడం, వారు జర్మనీపక్షానికే మొగ్గు

చూపుతారన్న కారణంచేత, బిస్మార్క్ ఆస్ట్రియాకే ప్రాముఖ్యమిచ్చాడు. ఆస్ట్రియా విదేశాంగ మంత్రి అండ్రాస్సె రాజీనామా చేస్తాడన్న వార్త కూడా, దీనికి ఒక కారణం. బెర్లిన్ కాంగ్రెస్‌లో బిస్మార్క్, ఆండ్రాస్సె పక్షాన్ని అవలంబించాడు. ఆండ్రాస్సె రాజీనామా చేయకముందే, ఆస్ట్రియాతో కూటమిలో చేరడానికి, బిస్మార్క్ నిర్ణయించుకొన్నాడు. రష్యాకు వ్యతిరేకంగా జర్మనీతో కూటమి నేర్పరచుకోవడానికి, అండ్రాస్సె కూడా ఉత్సాహాన్ని చూపించాడు. ఇద్దరు నాయకులు గాస్టీన్‌లో కలుసుకున్నారు. సుదీర్ఘ, సుహృద్భావమైన సంభాషణలు జరిగాయి. ఈ సంభాషణలను చాలా వివరంగా పత్రికలు ప్రచురించాయి. జార్ బెదిరింపులు జర్మనీ విశ్వాసాన్ని ధ్వంసం చేశాయి కాబట్టి, జర్మనీ ఆత్మరక్షణకు ఆస్ట్రియాతో రక్షణాత్మక ఒడంబడిక అవసరమని బిస్మార్క్ వాదించాడు. ఈ ఒడంబడిక లేకపోతే రష్యా దాడి చేస్తుంది; ఆస్ట్రియా ఫ్రాన్స్‌తో చేతుల కలుపుతుంది. వెంటనే జర్మనీ ఆస్ట్రియా స్నేహాన్ని సంపాదించకపోతే, దానికి అవసరమైనప్పుడు ఆస్ట్రియా సహాయాన్ని పొందలేకపోవచ్చు. ఈ విధంగా ఒక శక్తివంతమైన కూటమి కోసం, బిస్మార్క్ ఆస్ట్రియానే ఎన్నుకొన్నాడు.

## 10.7 కైజర్ అభ్యంతరాల తిరస్కృతి

గాస్టీన్‌లో ఇద్దరు నాయకుల సమావేశం, ఒక కూటమి ఏర్పాటు నిర్ణయంతో ముగిసింది. తమ అధినేతలతో సంప్రదించి, మళ్ళీ కలుసుకోవడానికి వారు నిర్ణయించారు. ఫ్రాన్సిస్ జోసెఫ్ జర్మనీతో కూటమికి సుముఖమేనని, అండ్రాస్సె లేఖ వ్రాశాడు. కైజర్ అభ్యంతరాన్ని తెలిపాడు. జార్ తనకు బంధువు కావడంచేత, రష్యాకు వ్యతిరేకంగా ఆస్ట్రియాతో కూటమిలో చేరడానికి నిరాకరించాడు. రష్యా పట్ల పూర్వం నుండి కొనసాగుతున్న సాంప్రదాయిక విధానాన్ని మార్చడానికి అంగీకరించలేదు. కైజర్ ఎన్ని అభ్యంతరాలు చెప్పినా, ఆస్ట్రియాతో కూటమిని ఏర్పాటు చేయాలనే స్థిర సంకల్పంతోనే, బిస్మార్క్ ఉన్నాడు. రష్యాపై దాడిచేసే అభిప్రాయం లేదని స్పష్టీకరించాడు. రష్యా ఆస్ట్రియా మీద దాడిచేసే, జర్మనీ తన స్వప్రయోజనాల దృష్ట్యా ఆస్ట్రియాను సమర్థించక తప్పదన్నాడు. విజేత అయిన రష్యా ఒక ప్రక్క, పరాజిత అయిన ఆస్ట్రియా ఒక ప్రక్క, శత్రుభావంతో ఉన్న ఫ్రాన్స్ ఒక ప్రక్క ఉంటే, జర్మనీ పరిస్థితి సంకటంలో పడుతుంది. ఛాన్సలర్ తన వైఖరినే కొనసాగించాడు. అన్ని వైపుల నుండి కైజర్‌ను ఒప్పించడానికి వత్తడులు తెచ్చాడు చివరకు కైజర్ తన అభ్యంతరాలను త్రోసిపుచ్చి, ఆస్ట్రియాతో కూటమికి అంగీకరించక తప్పలేదు.

## 10.8 ఆస్ట్రియా జర్మనీ సంభాషణలు, ఆండ్రాస్సె — బిస్మార్క్‌ల మధ్య స్పర్థలు

గాస్టీన్ సంభాషణలు చక్రవర్తి, ఆండ్రాస్సె, బిస్మార్క్‌ల మధ్య మళ్ళీ ప్రారంభమయ్యాయి. కూటమి అంశాల విషయంలో సుదీర్ఘ సంభాషణల తర్వాత ఆండ్రాస్సె, బిస్మార్క్‌ల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. ఆస్ట్రియా ఛాన్సలర్ అయిన అండ్రాస్సె, కూటమి తన షరతుల ప్రకారమే జరగాలని పట్టుబట్టాడు. ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా జర్మనీకి సహాయపడడానికి అంగీకరించలేదు కాని, రష్యాకు వ్యతిరేకంగా ఆస్ట్రియాకు జర్మనీ సహాయం చేయాలన్నాడు. పరిమితమైన రహస్య ఒడంబడికకు, అండ్రాస్సె ప్రాముఖ్యమిచ్చాడు. బిస్మార్క్ ఈ ప్రతిపాదనలకు అభ్యంతరాన్ని తెలిపాడు. సుదీర్ఘ సంభాషణల అనంతరం ఆస్ట్రియా షరతులను అంగీకరిస్తూ, బిస్మార్క్ ఇలా అన్నాడు: "మీరు నా షరతులను అంగీకరించకపోతే, నేను మీ షరతులను అంగీకరించవలసి వస్తుంది." 1879 అక్టోబర్‌న వియన్నాలో, ఆస్ట్రియా — జర్మనీ ఒడంబడిక మీద సంతకాలు జరిగాయి. రెండు ప్రభుత్వాలు ఒడంబడికను అంగీకరించాయి.

## 10.9 ద్విపక్ష కూటమి, 1879

ఈ విధంగా 1879 అక్టోబర్‌ను జర్మనీ, ఆస్ట్రియాల మధ్య ఒడంబడికపై సంతకాలు జరిగాయి. సంధి స్వభావం పూర్తిగా రక్షణాత్మకమైనది, రష్యాకు వ్యతిరేకంగా తలపెట్టే సటువంటిది. ఒడంబడిక అంశాలు క్రింది విధంగా ఉన్నాయి.

అ. రష్యా దాడి చేసినట్లయితే, పరస్పర సహాయానికి ఉభయపక్షాలూ అంగీకరించాయి.

ఆ. మరేదేశమైనా, ముఖ్యంగా ఫ్రాన్స్ ఈ రెండు దేశాలలో దేని మీదనైనా దాడిచేస్తే, రెండో దేశం తటస్థంగా ఉండాలి.

ఇ. రష్యా ఫ్రాన్స్‌తో కలిసినట్లయితే, జర్మనీ, ఆస్ట్రియాలు కలిసిపోరాడుతాయి. కూటమిని నిర్ణీత కాలానుసారంగా పునరుద్ధరిస్తుండాలి. బిస్మార్క్ ఒడంబడిక షరతులను తెలివిగా రహస్యంగా ఉంచాడు. 1887 వరకూ రష్యాను సంతోషపెట్టే ప్రయత్నం చేస్తూనే వచ్చాడు. 1887లో సంధి షరతులు వెల్లడవడంతో, జర్మనీ, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## 10.10 ముగ్గురు చక్రవర్తుల కూటమి పునరుద్ధరణ, 1881

బిస్మార్క్ ద్విపక్ష కూటమిని రహస్యంగా ఉంచి, 1881లో ముగ్గురు చక్రవర్తుల కూటమిని పునరుద్ధరించడానికి, రష్యాను ఆహ్వానించాడు. ఫ్రాన్స్—రష్యాల కూటమి ఏర్పడుతుందేమోనన్న భయం కూడా, బిస్మార్క్ రష్యాతో స్నేహసంబంధాలను కోరడానికి, ఒక కారణం, 1881లో సింహాసనం ఎక్కిన కొత్త జార్ మూడవ అలెగ్జాండర్, రానురాను రష్యా ఏకాకి (ఒంటరిది) అవుతున్నదని భావించాడు. తానే ఒక నిరంకుశుడు కావడంవల్ల, రిపబ్లిక్ అయిన ఫ్రాన్స్ మీద అతనికేమీ ప్రేమలేదు. అందువల్ల, బిస్మార్క్ ఆహ్వానాన్ని, వెంటనే అంగీకరించాడు. ఫ్రాన్స్‌గాని, ఇంగ్లాండ్‌గాని, తమలో ఎవరిపైనైనా దండెత్తినా, మిక్కిన రెండు దేశాలు "ఉదార తాటస్థ్యాన్ని" అవలంబించడానికి ఆస్ట్రియా, జర్మనీ, రష్యాలు అంగీకరించాయి.

## 10.11 త్రిపక్ష కూటమి, 1882

ఆస్ట్రియా — జర్మనీ ద్విపక్ష కూటమిలో, ఇటలీ కూడా చేరేటట్లు చేసి, త్రిపక్ష కూటమిగా మార్చాడు, బిస్మార్క్. ఉత్తరాఫ్రికాలో ట్యునీసియా ఆక్రమణ విషయంలో, ఫ్రాన్స్, ఇటలీలు శత్రువులు. బెర్లిన్ కాంగ్రెస్‌లో ట్యునీసియాను ఆక్రమించుకోమని, ఫ్రాన్స్‌కు బిస్మార్క్ సూచించాడు. ఫ్రాన్స్ 1881లో ట్యునీసియాను ఆక్రమించింది. ఇది ఇటలీకి ఆగ్రహకారణమైంది. ఇది దౌత్యపరంగా, బిస్మార్క్‌కు ఘనవిజయం. రాజకీయంగా తాను ఒంటరినౌతున్నట్లు, ఇటలీ త్వరలోనే గ్రహించింది. ఆస్ట్రియాతో స్నేహం ఏర్పరచుకోదలచింది. కాని, బిస్మార్క్ నేర్పువల్ల, ఇటలీ ఆస్ట్రియా — జర్మనీలతో కలిసి, త్రిపక్ష కూటమిగా ఏర్పడింది. ఈ కూటమి ప్రధానంగా, ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా ఏర్పడింది.

## 10.12 రష్యాతో పునర్‌భద్రతా సంధి, 1887

ఆస్ట్రియాతో సన్నిహిత మిత్రత్వం ఉన్నప్పటికీ, బిస్మార్క్ రష్యాతో స్నేహసంబంధాలను కాపాడుకోవడానికే



BRAOU

ప్రయత్నించాడు. జర్మనీకి వ్యతిరేకంగా ఫ్రాన్స్, రష్యాలు కలవకుండా చూడడమే, అతని లక్ష్యం. అందుకే, 1887లో రష్యాతో పునర్‌భద్రతా సంధిని చేసుకొని, ఫ్రాన్స్‌ను ఐరోపాలో ఏకాకిగానే ఉంచాడు.

## 10.13 పాత నాయకుని తొలగింపు, 1890

బిస్మార్క్ యొక్క అద్భుతమైన రాజకీయ జీవితం, 1890లో ముగిసింది. నూతన చక్రవర్తి, యువకుడైన కైజర్ రెండవ విలియమ్, పాత ఛాన్సలర్‌ను 1890 మార్చి 20న తొలగించి, జర్మనీ విదేశాంగ విధానాన్ని తన చేతులలోకి తీసుకున్నాడు. ఈ విధంగా జర్మనీని అనేక తుఫానుల నుండి సురక్షితంగా నడిపించిన నావికుడు, తొలిగింపబడ్డాడు. కొత్త కైజర్ రష్యాతో, పునర్‌భద్రతా సంధిని పునరుద్ధరించడానికి తిరస్కరించాడు. బిస్మార్క్ తయారుచేసిన కూటముల వ్యవస్థను తీవ్రంగా గాయపరచాడు. అతడు అవలంబించిన విస్తృత నౌకాదళాభివృద్ధి విధానం, ఇంగ్లాండ్‌ను భయభ్రాంతం చేసి, ఫ్రాన్స్‌తో చేతులు కలిపేటట్లు చేసింది. పునర్‌భద్రతాసంధి కొనసాగకపోవడం, రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్‌లతో చేరడానికి దారితీసింది. 1890 తర్వాత ఐరోపాలోని అంతర్జాతీయ సంబంధాలలో, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యాల త్రిపక్ష మైత్రికి వ్యతిరేకంగా శత్రు శిబిర నిర్మాణమే ప్రధానమైంది.

## 10.14 ఫ్రాన్స్ – రష్యాల ద్విపక్ష కూటమి, 1895

పునర్‌భద్రతా సంధిని కొత్త కైజర్ కాలదోషం పట్టించడం, రష్యా–ఫ్రాన్స్ ద్విపక్ష కూటమి ఏర్పాటుకు దారితీసింది. ఇంతవరకూ పూర్తిగా ఒంటరిగా ఉన్న ఫ్రాన్స్, రష్యా–జర్మనీల మధ్య పెరుగుతున్న శత్రుత్వాన్ని ఆశక్తిగా పరిశీలించింది. ఆర్థిక సహాయం అత్యవసరంగా ఉన్న రష్యాను, ప్రలోభపెట్టసాగింది. ఆయుధాలనూ, ఆర్థిక సహాయాన్నీ అందజేస్తానన్నది. నౌకాదళ సందర్శనలు రెండు దేశాల మధ్య స్నేహాన్ని, మరింత దృఢం చేశాయి. చివరకు 1895లో, రెండు రాజ్యాల మధ్య ఒడంబడిక జరిగింది. జర్మనీగాని, ఇటలీగాని, ఆ రెండూ గాని, ఫ్రాన్స్ మీద దాడిచేసినట్లయితే, రష్యా ఫ్రాన్స్‌ను సమర్థించడానికీ, ఆస్ట్రియా – హంగరీ గాని, జర్మనీ గాని, రెండూ గాని, రష్యాపై దాడిచేస్తే, ఫ్రాన్స్ రష్యాకు సహాయం చేయడానికి, అంగీకరించాయి. ఈ విధంగా ఫ్రాన్స్ ఒంటరితనం ముగిసింది. ఐరోపాలోని రాజ్యాలు రెండు భిన్నమైనిక కూటముల వైపు కొట్టుకొనిపోసాగాయి గ్రేట్‌బ్రిటన్ ఒక్కటే దూరంగా ఉంది.

## 10.15 ఆంగ్లేయుల "స్ప్లెండిడ్ ఐసోలేషన్" విధానం

1815 వాటర్లూ యుద్ధంలో నెపోలియన్‌ను పడగొట్టిం తర్వాత, ఐరోపా రాజకీయాల నుండి దూరంగా ఉండే విధానాన్ని, ఇంగ్లాండ్ అనుసరించింది. కాని, ఐరోపీయ శక్తుల కారణంగా తూర్పున తన వలస ప్రయోజనాలకు భంగం కలిగినప్పుడు మాత్రం అప్పుడప్పుడూ ఐరోపా రాజకీయాలలో జోక్యం చేసుకొంటూనే ఉంది. ఇంగ్లాండ్ విదేశ వ్యవహారాలలో ఈ విధానాన్ని 'స్ప్లెండిడ్ ఐసోలేషన్' (మహోజ్వల వేర్పాటు) విధానం అని వర్ణించబడింది. ఈ కాలంలో ఐరోపాలోని ఏదేశంతోనూ, ఇంగ్లాండ్ చేతులు కలుపలేదు. ఇంగ్లాండ్ అవలంబించిన ఈ విధానానికి, ఐదు ప్రధాన కారణాలున్నాయి: 1) ఐరోపా రాజకీయాలలో జోక్యం వ్యర్థమని, ఇంగ్లాండ్ గుర్తించింది. 2) స్వపరిపాలన కోసం ఐరిష్ ప్రజల తీవ్ర ఉద్యమం వైపు ఇంగ్లాండ్ దృష్టి మరలి ఉండడం, 3) ఐరోపా వర్తకంలో ఏమాత్రం ఆసక్తి లేకపోవడంవల్ల, రాజకీయాల విషయంలో కూడా ఇంగ్లాండ్ ఆసక్తి సన్నగిల్లింది. 4) ఇంగ్లాండ్‌తో మైత్రి చేసుకొనే ఇష్టమున్న దేశమేదీ,

ఐరోపాలో లేదు. 5) ఉత్సాహవంతమైన విదేశాంగ విధానాన్ని అవలంబించే సామర్థ్యం ఉన్న రాజకీయ నాయకుడెవరూ, ఇంగ్లాండ్‌లో లేదు. కాని, బిస్మార్క్ ఏర్పరచిన కూటముల వ్యవస్థ, 1895 నాటికి ఐరోపా రాజ్యాలు రెండు సైనిక కూటములుగా ఏర్పడుతూ ఉండడం, తను ఒంటరిగా ఉండడంలోని ప్రమాదాన్ని, ఇంగ్లాండ్ గుర్తించేటట్లు చేసింది. 'స్ప్లెండిడ్ ఐసోలేషన్' విధానం నిష్ప్రయోజనమైనదని, తరువాత జరిగిన సంఘటనలు నిరూపించాయి.

## 10.16 ఫషోడా సంక్షోభం, 1898

1898 ఫషోడాలో సంఘటన జరిగింది. ఇది గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్‌ల మధ్య దాదాపు యుద్ధానికి దారితీసిన రాజకీయ సంక్షోభం. ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఆజ్ఞననుసరించి, కెప్టెన్ మర్చండ్ సైన్యాలతో సుడాన్‌లో ప్రవేశించి, ఫషోడా గ్రామంలో ఫ్రెంచి పతాకాన్ని ఎగురవేశాడు. ఇది తెలిసి, బ్రిటీష్ సైన్యాధిపతి కిచెనర్ హుటాహుటిన ఆ గ్రామాన్ని చేరుకొని, ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్ళవలసిందిగా మర్చండ్‌ను కోరాడు. యుద్ధం తప్పనిసరి అనిపించింది. అదృష్టవశాత్తు, ఇంగ్లాండ్‌కు అనుకూలుడైన క్రొత్త ఫ్రెంచి విదేశాంగ మంత్రి, డెల్కాసీ తమ సైన్యాల నుపసంహరించుకోవడానికి నిశ్చయించుకోవడంతో, ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారమైంది. ఈ సంఘటన శాంతియుతంగానే సమసిపోయినా, ఇంగ్లాండ్ తన ఒంటరితనాన్ని గుర్తు చేసుకొనేట్లు చేసింది. 1899లో దక్షిణాఫ్రికాలోని బోయర్లు, ఇంగ్లాండ్ పాలనపై తిరుగుబాటు చేశారు. ఐరోపాలోని పెద్ద రాజ్యాలన్నీ, బోయర్లనే సమర్థించాయి. ఎవరి సహాయం లేకుండానే బోయర్లను, ఇంగ్లాండ్ అణచివేసింది. ఇంగ్లాండ్ తన ఏకాకి విధానాన్ని మార్చుకోవడానికి, బోయర్ యుద్ధం కూడా ఒక కారణం. అప్పటి నుండి ఐరోపాలో, ఒక స్నేహితుడి కోసం ఇంగ్లాండ్ వెదకసాగింది.

## 10.17 జర్మనీతో స్నేహప్రయత్నం బ్రిటన్

గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్‌లు తమ వలస రాజ్యాల సందర్భంగా మొదటి నుండి శత్రువులే కాబట్టి, వారి మధ్య స్నేహానికి తావులేదు. బాల్కన్లలో, ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా, గ్రేట్ బ్రిటన్ శత్రువులు. ఇక మిగిలింది జర్మనీ. జర్మనీతో సంభాషణలు ప్రారంభించింది. 1900—1902 మధ్య జర్మనీ స్నేహాన్ని సంపాదించడం కోసం, ప్రయత్నాలు జరిగాయి. 1901లో విక్టోరియా మహారాణి మరణ సందర్భంలో – కైజర్ రెండవ విలియమ్స్ ఇంగ్లాండ్‌ను సందర్శించాడు. గ్రేట్ బ్రిటన్‌తో జర్మనీ సంబంధాలను గురించి గొప్పలు చెప్పాడు. ఎన్నో గౌరవాలందుకున్నాడు. బ్రిటీష్ రాజ్యాధినేతలు జర్మనీతో ఒడంబడికను ప్రతిపాదించారు కాని, జర్మనీవైపు నుండి స్నేహపూరితమైన జవాబు రాలేదు. బ్రిటీష్ ప్రతిపాదనకు అనుకూలత చూపించకపోగా, దాన్ని బ్రిటీష్ బలహీనతకు చిహ్నంగా జర్మనీ భావించింది. తత్ఫలితంగా, జర్మనీ స్నేహాన్ని సంపాదించే అన్ని ప్రయత్నాలనూ విడిచిపెట్టడం జరిగింది.

## 10.18 పెరిగిన ఉద్రిక్తత, జర్మన్ నావికా విధానం

స్నేహం కోసం ఇంగ్లాండ్ చేసిన ప్రతిపాదనలను జర్మనీ తిప్పికొట్టడమే కాక, ప్రపంచ శక్తి (Welt Politick) అనే యుద్ధోన్మాద విధానాన్ని ఆరంభించింది. ఈ విధానం ద్వారా ఐరోపాలో అన్నింటికన్నా గొప్ప సైనిక శక్తిగా రూపొందడమే గాక, మధ్య ప్రాచ్యం, బాల్కన్లలో తన ప్రభావాన్ని వ్యాపించేసి చేయడానికి, జర్మనీ నిశ్చయించింది. సముద్రాల కావల వలస రాజ్యాలను సంపాదించుకోవడానికి, ప్రపంచ మంతటిలోనూ



BRAOU

శక్తివంతమైన నౌకా సైన్యాన్ని నిర్మించుకోవడానికి, నిశ్చయించింది. రాబోయే ఇరవయ్యేళ్ళలో ఇంగ్లీష్ వారి రాయల్ నౌకా దళాధిక్యతకు ప్రమాదం చేకూర్చగల నౌకాదళాన్ని నిర్మించే విశాలమైన కార్యక్రమాన్ని, 1900లో చేపట్టడం జరిగింది. ఇది గ్రేట్ బ్రిటన్‌కు తీవ్ర మనస్తాపాన్ని కలిగించది. 1900 తర్వాత తర్వాత, ఇంగ్లాండ్ – జర్మనీ సంబంధాలు వేగంగా చెడిపోసాగాయి. జర్మన్ పరిశ్రమ విపరీతమైన అభివృద్ధి కూడా, ఆంగ్లేయులకు ఆందోళనను కలిగించింది. ఇంకా, బెదిరింపులలో కూడిన బాధ్యతారహితమైన కైజర్ ఉపన్యాసాలు, ఆంగ్లేయులలో పెరుగుతూ వున్న అవిశ్వాసానికి ఆజ్యంపోశాయి. జర్మనీ సవాళ్ళు, తిరస్కారాల కారణంగా, గ్రేట్‌బ్రిటన్ మిత్రుల కోసం ఇతర దిశలవైపు దృష్టిని సారించవలసి వచ్చింది.

## 10.19 ఇంగ్లాండ్—ఫ్రాన్స్‌ల మధ్య సామరస్యప్రయత్నాలు, 1904 స్నేహ ఒడంబడిక

1902లో జపాన్‌తో చేసుకున్న ఒడంబడిక, ఇంగ్లాండ్‌కు తృప్తినీయలేదు. జర్మనీ ప్రమాదం పెరుగుతున్న కొద్దీ, ఐరోపాలో మిత్రుల కోసం వెదకటం కూడా పెరిగింది. ఫ్రాన్స్, రష్యాల కంటే ప్రమాదకరమైన శత్రువును జర్మనీలో ఇంగ్లాండ్ చూసింది. జర్మనీ విజృంభణను అరికట్టడానికి, బ్రిటన్‌కు ఐరోపాలో స్నేహితుని అవసరం చాలా పెరిగింది. ఫ్రాన్స్ అందుకు చాలా అనుకూలంగా కనిపించింది. ఫ్రాన్స్, బ్రిటన్‌తో స్నేహానికి సిద్ధంగా ఉంది. ఈ విధంగా సాంప్రదాయిక శత్రువులైన ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు తమ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి సిద్ధపడ్డారు. ఫ్రెంచి విదేశాంగ మంత్రి డెల్‌కాసే, ఇంగ్లాండ్‌తో స్నేహంగా ఉండడంతో, ఆంగ్లో—ఫ్రెంచి, సంబంధాలు మెరుగుపడసాగాయి. 1903లో ఏడవ ఎడ్వర్డ్, ఫ్రాన్స్‌ను సందర్శించాడు. ఫ్రెంచి ప్రజలు ఆయనకు హృదయపూర్వకమైన స్వాగతమిచ్చారు. ఇంగ్లాండ్‌లో ఫ్రెంచి అధ్యక్షుడు లూబెట్, డెల్కాసేలకు కూడా హార్దిక స్వాగతం లభించింది. తత్ఫలితంగా 1904లో, ఆంగ్లో—ఫ్రెంచి అవగాహన ఏర్పడింది. ఇంగ్లాండ్ మొరాకోలో ఫ్రెంచి అధికారాన్ని అంగీకరించింది. ఈజిప్ట్, ఇంగ్లాండ్ రక్షణలో ఉండడాన్ని, ఫ్రాన్స్ అంగీకరించింది. పశ్చిమ ఆఫ్రికా, సయాం, న్యూఫౌండ్‌లాండ్‌ల విషయంలోని అభిప్రాయ భేదాలు కూడా, పరిష్కారమయ్యాయి.

ఆంగ్లో—ఫ్రెంచి అవగాహన, సైనిక కూటమి కాదు. రెండు దేశాల మధ్య హార్దిక సంబంధాలకు చిహ్నం మాత్రమే. ఈ అవగాహన ఆంగ్లో—ఫ్రెంచి సంబంధాల చరిత్రలో నూతన యుగాన్ని ప్రారంభించింది. సాంప్రదాయకమైన వైరం, స్నేహంగా మారింది. ఇది బ్రిటీష్ ఏకాకి విధానానికి, చరమగీతాన్ని పాడింది.

BRAOU

## 10.20 ఇంగ్లాండ్ రష్యాల సామరస్యం, ఆంగ్లో — రష్యన్ అవగాహన, 1907

మధ్యప్రాచ్యం, పర్షియా, టిబెట్లలో, రష్యా, ఇంగ్లాండ్‌లకు శత్రుత్వం ఉంది. రష్యా—ఇంగ్లాండ్‌ల మధ్య సామరస్యభావం కుదరవలసిన అవసరం, ఫ్రాన్స్‌కు చాలా ఉంది. దీన్ని సాధించడానికి, డెల్కాసే చాలా కృషి చేశాడు. ఆయనను తొలగించింతర్వాత కూడా, ఈ దిశలో కృషి జరిగింది. 1904 రష్యా—జపాన్ యుద్ధంలో రష్యా ఓటమి దాని బలహీనతను బయటపెట్టింది. రష్యా నుండి భయంలేదని ఇంగ్లాండ్ గ్రహించింది. పారిస్ ఒత్తిడి వల్ల, బ్రిటన్, రష్యాలు దగ్గరగా వచ్చాయి. తత్ఫలితంగానే 1907 నాటి ఆంగ్లో—రష్యన్ అవగాహన ఏర్పడింది. దీనితో, వారి మధ్య ఉన్న అన్ని వివాదాలూ, శాంతియుతంగా పరిష్కారమయ్యాయి. పర్షియాలో వారి ప్రయోజనాల విషయంలో అంగీకారం కుదిరింది. ఆఫ్ఘనిస్తాన్‌లో బ్రిటీష్ ఆధిక్యాన్ని గుర్తించడమైంది. టిబెట్ వ్యవహారంలో ఇరుపక్షాలూ జోక్యం కలిగించకూడదని, నిర్ణయించుకున్నాయి.

## 10.21 త్రిపక్ష మైత్రి, 1907

ఆంగ్లో–రష్యన్ అవగాహన, ఆంగ్లో–ఫ్రెంచి అవగాహనతో కలిసి, త్రిపక్ష మైత్రిగా రూపొందింది. ఇది సైనిక కూటమి కాదు. కాని మూడు పక్షాలూ అంతర్జాతీయ వ్యవహారాలలో పరస్పరం సంప్రదించుకోవాలని నిర్ణయించాయి. ఈ పరస్పర సహకారం వారిలో మరింత అవగాహనను, ఐక్యమత్యాన్ని కలిగించింది.

## 10.22 ముగింపు

పై సంఘటనలను బట్టి తెలిసేదేమంటే, 20వ శతాబ్ది ఆరంభంలో, బ్రిటన్ తన ఏకాకి విధానానికి స్వస్తి పలికింది. దూర ప్రాచ్యంలో దానికి జపాన్ మిత్రురాలు. సదవగాహనా ఒడంబడిక ద్వారా, రష్యాకు, ఫ్రాన్స్‌కు, దగ్గరగా వచ్చింది. కూటముల వ్యవస్థ, ఐరోపాలను రెండు శిబిరాలుగాచీల్చివేసింది. త్రిపక్ష కూటమిలో జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, ఇటలీలు; త్రిపక్ష మైత్రిలో గ్రేట్‌బ్రిటన ఫ్రాన్స్, రష్యాలు ఉన్నాయి. ఈ విధానాన్ని, ఐరోపాలో శాంతిని నెలకొల్పడానికి బిస్మార్క్ ప్రారంభించాడు. ఆయన సఫలుడయ్యాడు. కాని, అది కొనసాగడానికి చాలా నేర్పు గలిగిన దౌత్యం కావలసి ఉంది. బిస్మార్క్‌తోనే అది కూడా అంతమయింది. రెండు కూటముల మధ్య అనారోగ్యకరమైన ఆయుధాల పోటీ పెరగసాగింది. 1899, 1907 లలో జరిగిన హేగ్ సమావేశాలు ఈ ఆయుధీకరణను తగ్గించలేక పోయాయి. అనుమానం, అవిశ్వాసం, అసహ్యతా భావాలు రెండు వర్గాల మధ్య సంబంధాలను మరింత విషపూరితం చేశాయి. ఇవి, యుద్ధ రూపాన్ని తీసుకోవడానికి ఏదైనా ఒక చిన్న సంఘటన చాలు. 1914 జూన్ 28న, సరాజెవోలో ఆస్ట్రియా యువరాజు (Archduke) హత్యారూపంలో అది పూర్తయింది. మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమైంది.

## 10.23 మీ అవగాహన పరీక్షించుకోండి

1. ఏదేశానికి వ్యతిరేకంగా ద్విపక్షమైత్రి (Dual Alliance) ఉద్దేశించబడింది.
2. "త్రైపాక్షిక కూటమి" The Triple Entente 1907, లో ఏ రాజ్యాలు సభ్యులుగా ఉండేయి.

## 10.23 సంగ్రహంగా

1. ఫ్రాంస్‌ను ఒంటరిగా చేయడానికి ఉద్దేశించిన బిస్మార్క్ 'మైత్రిసంధి' విధానాన్ని ప్రవేశపెట్టాడు.

a. 1872లో జర్మనీ, రష్యా, ఆస్ట్రియా – హంగేరిలతో త్రిసామ్రాజ్య కూటమి (Drei Kusei bund)ను ఏర్పాటు చేశాడు.

2. జర్మనీ, రష్యా సంబంధాల్లో ఉదాసీనత ఏర్పడగానే, 1879లో జర్మనీ, ఆస్ట్రియాలతో కూడిన ద్విపక్షమైత్రిని ఏర్పాటు చేశాడు.
3. 1881లో బిస్మార్క్ రష్యాతో తిరిగి స్నేహాన్ని చేసి త్రి సామ్రాట్ కూటమి, రష్యా, జర్మనీ, ఆస్ట్రియాలతో, పునరుద్ధరించెను.
4. 1879లో ఏర్పాటు చేసిన ద్విరాజ్య కూటమిలో 1882లో నూతనంగా ఇటలీ చేరుటవల్ల, ఇది త్రిరాజ్య సంధిగా రూపొందించబడెను.

BRAOU

5. 1895లో బిస్మార్క్ పదవిచ్యుతుడైన తర్వాత, రష్యా—ఫ్రాన్స్‌ల మధ్య మైత్రి సంధి జరిగెను. ఈ సంధితో బిస్మార్క్ అవలంబించిన, రష్యాతో మైత్రి, ద్వారా ఫ్రాన్స్‌ను ఒంటరిగా చేయాలనే విధానం, అంతరించెను.

6. జర్మనీ వల్ల భయంతో ఇంగ్లండ్ ఈ దిగువ మైత్రి సంధులను చేసుకొనెను

a. 1902 ఆంగ్లో — జపాన్ మైత్రి సంధి.

b. 1904 ఆంగ్లో — ఫ్రెంచి సంధి (Entente Cordial)

c. 1907 ఆంగ్లో — రష్యన్ మైత్రిసంధి

d. 1907 త్రిపక్ష మైత్రి సంధి (ఇంగ్లండ్, ఫ్రాన్స్, మరియు రష్యా)

## 10.24 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

I 1. ఫ్రాన్స్‌ను ఒంటరిగా చేయుట.

2. ఆస్ట్రియా.

II 1. రష్యా

2. గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా

## 10.25 పరీక్ష — నమూనా ప్రశ్నలు

*I. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. బిస్మార్క్ నూతన విధాన మెట్టిది? దానిని కొనసాగించడంలో అతడు ఎంతవరకు కృతకృత్యు డయ్యాడు?
2. త్రిపక్ష కూటమి (Triple Alliance) ఏర్పాటుకు దారితీసిన సంఘటనలను సమీక్షించండి.
3. త్రిపక్ష మైత్రి (Triple Entente) రూపొందడానికి దారితీసిన సంఘటనలను సంక్షిప్తంగా వర్ణించండి.

*II. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. 1879 ద్విపక్ష కూటమి (Dual Alliance) ఏర్పాటు షరతుల గూర్చి వ్రాయండి.
2. ఇంగ్లాండ్ మహోజ్వల ఏకాకి (Splendid isloation) విధానాన్ని అనుసరించుటకు దారితీసిన కారణాలెవ్వి?
3. 1898 ఫషోడా (Fashoda) సంక్షోభం ఎట్టిది?
4. 1904 ఆంగ్లో — ఫ్రెంచి అవగాహన (Entente) ఎట్లేర్పడింది.?
5. 1907 ఆంగ్లో — రష్యా అవగాహన (Entente) ఏర్పాటు కావడానికి దారితీసిన అంశాలను పరిశీలించండి.

## 10.26 ఉపయుక్త గ్రంథాలు


1. *Gooch G.O.* : *History of Modern Europe - 1878-1919*
2. *Great & Temperley* : *Europe in the Nineteenth and Twentieth Centuries*


BRAOU

3. *Hayes, C.J.H.* : *History of Modern Europe since 1870*
4. *Hazon C.D* : *Modern Europe up to 1945*
5. *John and Gwenneth stokes* : *Europe and the Modern world 1870-1983*
6. *Marriot, J.A.R.* : *The Eastern Question*
7. *Marriot, J.A.R.* : *A History of Europe from 1815 to 1939*
8. *Octer Gay C. Webb, R.K.* : *Modern Europe*
9. *Taylor, A.J.O* : *The struggle for Mastery in Europe-1848-1918*

— కె.వి.యస్. నర్సయ్య.

BRAOU

# పాఠం: 11 – బాల్కాన్ యుద్ధాలు

## విషయక్రమం


11.0 లక్ష్యాలు
11.1 పరిచయం
11.2 బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత బాల్కాన్ సంఘటనలు
11.2.1 బల్గేరియా సమాఖ్య
11.2.2 ఆర్మేనియాలో తిరుగుబాటు
11.2.3 బోస్నియా హెర్జిగోవినియాలను, ఆస్ట్రియా ఆక్రమించుట
11.3 యంగ్‌టర్క్ ఉద్యమం
11.3.1 ఉద్యమ ప్రాముఖ్యత
11.4 బాల్కాన్ యుద్ధాలు – సంబంధిత రాజ్యాలు
11.4.1 గ్రీస్
11.4.2 సెర్బియా
11.4.3 బల్గేరియా
11.4.4 రుమేనియా
11.4.5 మాంటినీగ్రో
11.5 సాయుధ శాంతియుగం
11.5.1 ది హేగ్ సమావేశం 1899–1907
11.6 టర్కీ – ఇటలీ యుద్ధం 1911 దాని ప్రాముఖ్యత
11.7 బాల్కాన్ కూటమి
11.8 మొదటి బాల్కాన్ యుద్ధం 1912
11.8.1 లండన్ సంధి 1913
11.9 రెండవ బాల్కాన్ యుద్ధం 1913
11.9.1 బుకారెస్ట్ సంధి 1913
11.10 బాల్కాన్ పటంలో మార్పు
11.11 సంగ్రహంగా
11.12 మీ అవగాహనను పరీక్షించుకొండి – జవాబులు
11.13 పరీక్ష – నమూనా ప్రశ్నలు
11.14 ఉపయుక్త గ్రంధాలు


## 11.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు ఈ క్రింది వాటిని విశ్లేషించాలి.

1. బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత బాల్కాన్లలో జరిగిన సంఘటనలు
2. యంగ్ టర్క్ ఉద్యమ స్వభావం దాని ప్రాధాన్యత
3. బాల్కాన్ యుద్ధాల కారణాలు ఫలితాలు

BRAOU

## 11.1 పరిచయం

ఈ పాఠంలో, 1878 బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత, ప్రాచ్య సమస్యకు సంబంధించిన పరిణామాలను చర్చించడం జరిగింది. యంగ్ టర్క్ ఉద్యమ స్వభావం, దాని ప్రాధాన్యత మరియు రెండు బాల్కన్ యుద్ధాల కారణాలు. ఫలితాలు కూడా, ఈ పాఠంలో చర్చించారు.

## 11.2 బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత బాల్కన్ సంఘటనలు

1878 నాటి బెర్లిన్ ఒప్పందం, బాల్కన్ ద్వీపకల్ప సమస్యలను పరిష్కరించడంలో ఏ విధంగా విఫలమయిందో, 8వ పాఠంలో చూచాం. బాల్కన్‌లకు శాంతిని చేకూర్చడంలో బెర్లిన్ సంధి విఫలమైంది. అది వివిధ ప్రజల కోరికలకు తృప్తి పరచలేకపోయింది. బెర్లిన్ ఒడంబడిక షరతులను బాల్కన్ ద్వీపకల్పంలోని స్వతంత్ర రాజ్యాలేకాక, ఐరోపాలోని గొప్ప రాజ్యాలు కూడా అతిక్రమించాయి. బెర్లిన్ ద్వీపకల్పంలోని స్వతంత్ర రాజ్యాలేకాక, ఐరోపాలోని గొప్ప రాజ్యాలు కూడా అతిక్రమించాయి. బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత ప్రాచ్య సమస్యలో ప్రధాన మార్పులు జరిగాయి. టర్కీ సామ్రాజ్య పతనం వల్ల లాభాలను పొందడంలో బాల్కన్ రాజ్యాలు మధ్య శతృత్వం, టర్కీ పునర్నిర్మాణోద్యమాలు, మొదటి ప్రపంచ యుద్ధానికి దారి తీసిన విధంగా బాల్కన్లలో ఆస్ట్రియా — హంగరీ ప్రత్యక్ష జోక్యం, వీటిలో ముఖ్యమైనవి. 1878–1913 మధ్య జరిగిన బాల్కన్ సంఘటనలు, క్రింది తెలుపబడ్డాయి.

### 11.2.1 బల్గేరియా సమాఖ్య

బెర్లిన్ ఒడంబడిక తర్వాత కూడా ప్రాచ్య సమస్య కొనసాగడానికి, బల్గేరియాయే కారణం. ఈ సమస్యను బెర్లిన్ కాంగ్రెసే సృష్టించింది. శాన్‌స్టెఫానో ఒడంబడిక విశాలమైన బల్గేరియాను సృష్టించగా, బెర్లిన్ కాంగ్రెస్ తూర్పు రుమేలియాను దాని నుండి వేరు చేసింది. భవిష్యత్ సమస్యకు బీజాలు ఇక్కడే పడ్డాయి.

బెర్లిన్ కాంగ్రెస్ జరిగిన బల్గేరియా విభజన, స్వల్పకాలికమే. బల్గేరియాతో కలయికను కోరే బలమైన ఆందోళన, తూర్పు రుమేనియాలో చెలరేగింది. 1885లో తూర్పు రుమేనియాలోని బల్గార్లు, టర్కీ గవర్నర్ గమిల్ పాషామీద తిరుగుబాటు చేసి, అతన్ని బహిష్కరించారు. బల్గేరియాతో కలయికను ప్రకటించారు. బల్గేరియా రాజు ప్రిన్స్ అలెగ్జాండర్ దీనికి అంగీకరించి, బల్గేరియయన్ సమాఖ్యకు రాజుగా ప్రకటించుకొన్నారు. బల్గేరియా సమాఖ్య ఏర్పాటు రష్యా ఆగ్రహానికి కారణమయింది. జార్, బల్గేరియా రాజైన అలెగ్జాండర్‌ను సింహాసనం వదులుకొనేటట్లు చేశాడు. 'బల్గేరియన్ బిస్మార్క్' అని పేరు గాంచిన జాతీయ శాసన సభాధ్యక్షుడు, జాతీయవాద నాయకుడు అయిన స్టీఫెన్ స్టాంబులోఫ్ నాయకత్వాన, బల్గార్లు రష్యా జోక్యాలన్నింటినీ వ్యతిరేకిస్తూ వచ్చారు. జూలై 1887లో బల్గేరియా జాతీయ శాసనసభ, శాక్స్—కోబర్గ్ రాకుమారుడూ, జర్మన్ జాతీయుడూ అయిన ఫెర్డినాండ్‌ను, తమ రాకుమారునిగా ఎన్నుకొంది. దీనికతడు అంగీకరించాడు. రష్యా తీవ్రమైన అభ్యంతరాన్ని తెలిపింది. ఇతర ఐరోపా గొప్ప రాజ్యాలు అతణ్ణి గుర్తించలేదు. అయినా, జాతీయవాదులైన బల్గార్ల మద్దతుతో అతడు అధికారంలో కొనసాగాడు. 1908లో బల్గేరియా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొంది. పెద్ద రాజ్యాల వ్యతిరేకత, బల్గేరియా — తూర్పు రుమేనియా ఐక్యతా సాధనను ఆపలేకపోయింది. బల్గేరియా, రష్యా సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి. ఈ విధంగా, రష్యా చేతిలో కీలుబొమ్మగా ఉంటుందేమోనని భయపడుతున్న బల్గేరియా గట్టి శత్రువైంది. బల్గేరియా తరువాతి చరిత్రను, 1912, 13 బాల్కన్ యుద్ధాల సందర్భంగా వర్ణించవచ్చు.

### 11.2.2 ఆర్మీనియాలో తిరుగుబాటు

ఆసియా, మైనర్‌లో, ఆర్మీనియా టర్కీ పాలనలో ఉంది. టర్కీ ప్రభుత్వ శత్రుత్వవైఖరి దృష్ట్యా, ఆర్మీనియాలోని క్రైస్తవులు దురదృష్టవంతులనే చెప్పాలి. ఆర్మీనియాలోని క్రైస్తవులను బాగా చూస్తామని ఐరోపాలోని ప్రముఖ రాజ్యాలకు సుల్తాన్ బెర్లిన్ కాంగ్రెస్‌లో వాగ్దానం చేశాడు. ఈ వాగ్దానం నెరవేర్చక పోగా, ఆర్మీనియాలోని పరిస్థితులు విషమించాయి. 1894—96 మధ్య ఆర్మీనియన్లు, తమ టర్కిష్ సుల్తాన్ మీద తిరుగుబాటు చేశారు. టర్కీ సుల్తాన్, అబ్దుల్ హమీద్ ఆర్మీనియా మరో బల్గేరియాగా మారడాన్ని గుర్తించాడు. కాని, టర్కీ సామ్రాజ్యంలో మరో స్వతంత్ర దేశం ఏర్పడడాన్ని సహించలేకపోయాడు. ఐరోపా రాజ్యాలు విభాజ్యమై ఉన్నాయని, ఆర్మీనియన్లకు సహాయం చేయడానికి రావనీ కూడా, అతనికి బాగా తెలుసు. అందువల్ల తిరుగుబాట్లను సుల్తాన్ క్రూరంగా అణచివేశాడు. ఎందరో ఆర్మీనియా క్రైస్తవుల సామూహిక హత్యలకు గురయ్యారు. భయంకర కృత్యాలు జరిగాయి. ఐరోపా రాజ్యాలు ఆర్మీనియన్లకు సహాయపడలేదు. రష్యా కూడా నోరు మెదపలేదు. తిరుగుబాటు అణచివేయబడింది. సమస్య అపరిష్కృతంగానే ఉండిపోయింది. 1897లో క్రీట్‌లో వచ్చిన తిరుగుబాటును కూడా, టర్కీ సుల్తాన్ అణచివేశాడు. కాని, తిరుగుబాట్లు కొనసాగాయి. 1908లో క్రీట్ గ్రీస్‌లో విలీనమయింది.

### 11.2.3 బోస్నియా, హెర్జ్‌గోవినాలను ఆస్ట్రియా ఆక్రమించుట

1878 బెర్లిన్ సంధి ప్రకారం, బోస్నియా, హెర్జ్‌గోవినాలను ఆక్రమించుకొని పరిపాలించే హక్కు ఆస్ట్రియాకు లభించింది. బాల్కన్లలోని ఈ రెండు టర్కీ రాజ్యాలూ, స్లావ్ జాతివి. మూడు దశాబ్దాలపాటు ఆస్ట్రియా వీటిని తనలో కలుపుకోకుండానే పరిపాలించింది. బాల్కన్లలో తన పలుకుబడిని మరింత దృఢపరచుకొనే ఉద్దేశంతో, 1980 అక్టోబర్ 7న వీటిని తనలో విలీనం చేసుకొంటున్నట్లు ప్రకటించింది. ఇది, సెర్బియ జాతీయవాద ఆశలకు పెద్ద దెబ్బ. సెర్బియా ఈ రెండు రాజ్యాలు తనలో కలుస్తాయని. తద్వారా తనకు సముద్రానికి దారి ఏర్పడుతుందనీ, ఆశపడింది. రష్యా మద్దతుతో సెర్బియా ఈ విలీనీకరణకు అభ్యంతరాన్ని తెలిపింది. ఇరుపక్షాలలోనూ ఆవేశాలు పెరిగి, యుద్ధవాతావరణం నెలకొంది. యుద్ధం తప్పనిసరికాగా, జర్మనీ తన మిత్రురాలైన ఆస్ట్రియాను సమర్థిస్తానన్నది, రష్యా యుద్ధానికి సంసిద్ధంగా లేదు. సమయం కోసం ఆగింది. ఆస్ట్రియా టర్కీకి పరిహారం చెల్లించడంతో టర్కీ తృప్తి చెందింది. సెర్బియా మాత్రం, ఆస్ట్రియా ప్రవర్తనపట్ల సంతృప్తి చెందింది. తన ఆందోళనను కొనసాగించింది. వీటి పరస్పర వైరమే. 1914 ప్రపంచ యుద్ధానికి కారణమైంది.

---

## 11.3 యంగ్‌టర్క్ ఉద్యమం

---

ఆటోమన్ సామ్రాజ్యంలో యంగ్‌టర్క్ ఉద్యమవ్యాప్తి 1980లో ప్రాచ్య సమస్య ఒక కొత్త అధ్యాయంలో అడుగు పెట్టడానికి హేతువయింది. సుల్తాన్ రెండవ అబ్దుల్ హమీద్ నిరంకుశ క్రూర పాలన, దేశంలోని ప్రగతిశీల శక్తులకు నచ్చలేదు. ఈ శక్తులు పాశ్చాత్య భావాలైన జాతీయవాదం, ప్రజాస్వామ్య భావాలతో ప్రభావితమైనాయి. 'యంగ్‌టర్క్' లేక 'అభివృద్ధి ఐక్యతా సంఘం' అన్న పార్టీని వీరు స్థాపించారు. పాశ్చాత్య దేశాలలో చదువుకున్న యువకులు, ఈ పార్టీలో చేరారు. 1891లో జెనీవాలో ప్రారంభమై ఈ యంగ్ టర్క్ పార్టీ, టర్కీ రాజకీయాలలో ఇప్పుడు బలమైన శక్తిగా రూపొందింది. సైన్యంలో లెఫ్టినెంట్ అయిన అన్వర్ బే, యంగ్ టర్క్‌లలో ఒక ప్రముఖ కార్యకర్త. లంచగొండి, నిరంకుశ అసమర్థ సుల్తాన్ ప్రభుత్వాన్ని కూలద్రోయడం, ఉదార సంస్కరణలను ప్రవేశ పెట్టడం ద్వారా టర్కీని ఆధునికం చేయడం, పాశ్చాత్య దేశాల పద్ధతిలో పార్లమెంటరీ వ్యవస్థతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, మత, పత్రికా స్వాతంత్ర్యాలను ప్రవేశపెట్టడం అనేవి, యంగ్ టర్క్‌ల లక్ష్యాలు. టర్కీని ఒక గొప్ప సామ్రాజ్యంగా తయారు చేయడమూ,



BRAOU

దాన్ని పరాధికారం నుండి, రక్షణ నుండి తప్పించడం కూడా వీరి లక్ష్యమే. వీరు రహస్య స్థావరాలను స్థాపించి, టర్కీ సైన్య సహాయంతో ప్రచారం సాగించారు. యంగ్ టర్క్‌లు సైన్య సహాయంతో 1908లో విప్లవాన్ని విజయవంతం చేశారు. సుల్తాన్ అబ్దుల్ హమీద్ తప్పని సరిగా ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు. సైన్యం మీద అధికారాన్ని కోల్పోయిన సుల్తాన్ లొంగిపోయి, ఉదార రాజ్యాంగాన్ని నెలకొల్పాడు. కాని, త్వరలోనే సాంప్రదాయక ముస్లింల మద్దతుతో సుల్తాన్ ఉదార సంస్కరణలను ఉపసంహరించుకొని, ప్రగతి నిరోధక విధానాన్ని అవలంబించాడు. తత్ఫలితంగా 1909 ఏప్రియల్‌లో అన్వర్‌భే, తన ప్రగతి, ఐక్యతా సంఘం, రెండవ తిరుగుబాటును జరిపింది. దీని ఫలితంగా, అబ్దుల్ హమీద్ తొలగింపబడి, కారాగారం పాలయ్యాడు. మెతక స్వభావం కలిగిన అతని సోదరుడు, ఐదవ మొహమ్మద్ అన్న బిరుదంతో కొత్త సుల్తాన్‌గా నియమించడం జరిగింది. 1909 నుండి 1918 వరకూ ఇతనే పరిపాలించాడు.

కాని వాస్తవంగా 1909–1918 మధ్య, ఆటోమన్ సామ్రాజ్యం అన్వర్ బే, అతని యంగ్ టర్క్‌ల సైనిక నియంతృత్వం క్రింద ఉండింది. అన్వర్ భే, 'టర్కీకరణ' (Turkific tion) అన్న కార్యక్రమాన్ని ప్రారంభించాడు. సామ్రాజ్యంలో 'టర్కిష్‌ను అధికార భాషగా చేశారు. టర్కిష్ జాతీయ పాఠశాలలను స్థాపించారు. నిర్బంధ సైనిక విధానం అమలులోకి వచ్చింది. కాని, ఆటోమన్ సామ్రాజ్యాన్ని టర్కీ కరించడం ఘోరంగా విఫలమయింది. ఇటు బాల్కన్లలోని క్రైస్తవులు కాని, అటు ఆసియాలోని ముస్లిం అరబ్బులు కాని. యంగ్ టర్క్‌ల ఈ కార్యక్రమాన్ని అంగీకరించలేదు. అవరోధం కలుగగానే, యంగ్ టర్క్‌లు అణచివేత చర్యలకు పూనుకొన్నారు. అణచివేత చర్యలు పెరిగేకొద్దీ, వ్యతిరేకత పెరుగుతూ వచ్చింది.

## 11.3.1 ఉద్యమ ప్రాధాన్యత

ఆటోమన్ సామ్రాజ్యంలో యంగ్ టర్క్ ఉద్యమం విఫలమయినప్పటికి, ప్రాచ్య సమస్య విషయంలో మాత్రం, దాని ప్రాధాన్యత గొప్పదే. విశాల ఆటోమన్ సామ్రాజ్య పునరుద్ధరణ యంగ్ టర్క్ ఉద్యమ లక్ష్యం. కాని, అది సామ్రాజ్యంలో మరింత చీలికలకు దారితీసి, బాల్కన్లలో టర్కీ పాలన అంతం కావడానికే తోడ్పడింది. యంగ్ టర్క్‌ల ప్రేరణతో పునరుజ్జీవితమైన టర్కీ, పాత టర్కీ సామ్రాజ్య భాగాలను తిరిగి జయించే సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొంది. 1908లో ఆస్ట్రియా, బోస్నియా, హెర్జ్‌గోవినాలను కలుపుకొంది. ఇటలీ 1911లో టర్కీ మీద యుద్ధాన్ని ప్రకటించి, ట్రిపోలిని ఆక్రమించుకొన్నది. ఆరేండ్ల పాటు బాల్కన్ ద్వీపకల్పం, ప్రపంచంలో అలజడి కేంద్రమయింది. యంగ్ టర్క్ ఉద్యమ వైఫల్యం బాల్కన్లలో యుద్ధానికి, బాల్కన్ యుద్ధం ఐరోపా యుద్ధానికి దారితీశాయి.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకొండి

1. బెర్లిన్ కాంగ్రెస్ తర్వాత బాల్కన్‌లలో జరిగిన మూడు ముఖ్యమైన పరిణామాలులెవ్వి.
2. యంగ్ టర్క్ ఉద్యమం ముఖ్య లక్ష్యాలెవ్వి.

## 11.4 బాల్కన్ యుద్ధాలు – రాజ్యాలు

1908 యంగ్ టర్క్ ఉద్యమ ఫలితమే, బాల్కన్ యుద్ధాలు. ఇందులో పాల్గొన్న రాజ్యాలు. ఐరోపాలోని పెద్ద రాజ్యాల మద్దతులను పొందిన స్వతంత్ర బాల్కన్ రాజ్యాలు. బాల్కన్ రాజ్యాల జోక్యానికి కారణం కొంత తమ సహమతస్థుల పట్ల సానుభూతి అయితే, స్వీయ ప్రయోజనాల ప్రేరణ అధికం.

గ్రీస్ రాజ్యం ఏర్పడ్డప్పుడు గ్రీకులంతా అందులో చేరలేదన్న విషయాన్ని గమనించాలి. బహుళసంఖ్యలో గ్రీకులు ఇంకా సుల్తాన్ నిరంకుశ పాలనలో ఉన్నారు. బెర్లిన్ కాంగ్రెస్ కాలం నుండీ, క్రీట్, మాసిడోనియాలను కైవసం చేసుకోవాలనే దాని పైనే, గ్రీస్ కేంద్రీకరించింది. ఈ ప్రాంతాలలో గ్రీస్ తిరుగుబాట్లను ప్రోత్సహించింది. మాసిడోనియాలోని తిరుగుబాట్లను సుల్తాన్ అణచివేశాడు. కాని, క్రీట్ 1908లో గ్రీస్ కైవసమైంది. మాసిడోనియా కోసం బాల్కన్ రాజ్యాలన్నింటినీ ఒక 'బాల్కన్ కూటమి'గా కలపడానికి, తద్వారా 1912, 1913 బాల్కన్ యుద్ధాలకు దారి తీయడంలో, గ్రీస్ చాలా ప్రముఖ పాత్రను నిర్వహించింది.

## 11.4.2 సెర్బియా

సెర్బియా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని బెర్లిన్ కాంగ్రెస్ గుర్తించింది. సెర్బియా ప్రజలు స్లావ్ జాతీయులు, బోస్నియా, హెర్జ్ గోవినాలను ఆస్ట్రియాకు ఇవ్వడం ద్వారా, బెర్లిన్ కాంగ్రెస్ సెర్బియాకు సముద్రానికి త్రోవలేకుండా చేసింది. సెర్బియా, బోస్నియా, హెర్జ్‌గోవినాలను విలీనీకరణ ద్వారా, మధ్య యుగాల సెర్బియన్ సామ్రాజ్యాన్ని పునరుద్ధరించాలనీ, సముద్రానికి దారి సంపాదించాలనీ, అనేక సంవత్సరాలుగా ఆశిస్తూ వచ్చింది. 1908లో బోస్నియా, హెర్జ్‌గోవినాలను ఆస్ట్రియా కలుపుకోవడంతో, ఈ ప్రణాళికకు అడ్డంకు ఏర్పడింది. తత్ఫలితంగా సెర్బియా ఆస్ట్రియా — హంగరీల మధ్య సంబంధాలు విషపూరిత మయ్యాయి. 1912—1913 బాల్కన్ యుద్ధాలకు దారి తీసిన బాల్కన్ కూటమి ఏర్పాటుకు, బాల్కన్ రాజ్యాలతో సెర్బియా కూడా చేయి కలిపింది.

## 11.4.3 బల్గేరియా

శాన్ స్టెఫానో సంధి ఫలితంగా విశాలమైన బల్గేరియాకు ఒక వైపు డాన్యూబ్ నది, మరొకవైపు నల్లసముద్రం, ఇంకొకవైపు ఏజియన్ సముద్రం రష్యా ఆధీనంలో ఆల్బేనియాలు, సరిహద్దులుగా ఏర్పడ్డాయి. బెర్లిన్ కాంగ్రెస్, తూర్పు రుమేనియా, బల్గేరియాలని రెండు భాగాలుగా, ఈ విశాల బల్గేరియాను విభజించింది. ఈ బల్గేరియా మీద టర్కీకి గాని, రష్యాకుగాని అధికారం లేదు. అప్పటి నుండి తూర్పు రుమేనియా, మాసిడోనియాలను ఆక్రమించుకొని ఏజియన్ సముద్రానికి మార్గాన్ని సంపాదించే ప్రయత్నాన్ని బల్గేరియా చేస్తూంది. 1885లో బల్గేరియా, తూర్పు రుమేనియాల సమైక్యత సాధించబడింది. ఇది బల్గేరియా, రష్యాల మధ్య వైరానికి దారితీసింది. బల్గేరియా, మాసిడోనియా కైవసానికై, బాల్కన్ కూటమిలో చేరింది.

## 11.4.4 రుమేనియా

మోల్డావియా, వల్లాషియాలు కలిపి, స్వతంత్ర రుమేనియాగా రూపొందాయి. దీన్ని బెర్లిన్ కాంగ్రెస్ 1881లో గుర్తించి, రాజ్యంగా పేర్కొంది. కానీ, ఇంకా అనేక మంది రుమేనియన్లు, టర్కీలోనూ, రష్యా, ఆస్ట్రియాల క్రిందా జీవిస్తున్నారు. రుమేనియా జాతీయ సమైక్యత పూర్తి కాలేదు. అది మూడు శక్తులను— రష్యా ఆస్ట్రియా—హంగేరి, టర్కీలను ఎదుర్కోవలసి వచ్చింది. ముక్కలై పోతూ వున్న తుది దశలో టర్కీ సామ్రాజ్య భాగాలను సంపాదించుకోందామన్న కోరికతో, రుమేనియా బాల్కన్ కూటమిలో చేరింది.

## 11.4.5 మాంటినీగ్రో

సెర్బియన్లకు మాంటినీగ్రో, సెర్బియా అనే రెండు స్వతంత్ర రాజ్యాలున్నాయి. ఏడ్రియాటిక్ సముద్ర సమీపాన మాంటినీగ్రో, ఒక అతి చిన్న రాజ్యం బెర్లిన్ కాంగ్రెస్ మాంటినీగ్రో సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని గుర్తించింది. అది పెరగడం ప్రారంభించి, బాల్కన్ల లోని సెర్బియన్లందరికీ నాయకత్వం వహించాలని, తహతహ పడింది. చిన్న రాజ్యమైనప్పటికీ, 1912, 1913 బాల్కన్ యుద్ధాలలో మాంటినీగ్రో, ముఖ్యమైన పాత్రను నిర్వహించింది.

BRAOU

## 11.5 సాయుధ శాంతియుగం

1906—1911 మధ్య కాలాన్ని సాయుధ శాంతి శకం అనడం సముచితమే. అనేక సందర్భాలలో ఐరోపా శాంతికి ప్రమాదం ఏర్పడింది. కాని, అది 1914 వరకూ ఆశ్చర్యకరంగా ఏదో ఒక విధంగా ఆగుతూ, వాయిదా పడుతూ వచ్చింది. 1907 నాటికి ఐరోపా రెండు శత్రువర్గాలుగా ఏర్పడింది. ఈ రెండు వర్గాల మధ్య అనారోగ్యకరమైన ఆయుధీకరణ ప్రారంభమైంది. అన్ని ఐరోపా రాజ్యాలు తన సైన్యాలను పెంచుకొన్నాయి. జర్మన్ నౌకాదళ విస్తృతీకరణ కార్యక్రమం, పెద్ద రాజ్యాల మధ్య ఈ శత్రుత్వం మరింత విషమించేట్లు చేసింది. ఈ అనారోగ్యకరమైన పోటీ, ఐరోపాలో శాంతికి ప్రమాదకరంగా తయారయినట్లు అన్ని రాజ్యాలూ గుర్తించాయి. అందువల్ల ఆయుధాల తగ్గింపుకు, ఒక అవగాహనకు రావడానికై, రెండు ప్రయత్నాలు జరిగాయి.

### 11.5.1 1899 1907 ది హేగ్ — సమావేశాలు

జర్మని మొదటి నౌకాదళ విస్తృతీకరణ కార్యక్రమానంతరమే, రష్యా జార్ రెండవ నికొలస్ పశ్చిమ నెదర్లాండ్స్‌లోని హేగ్ పట్టణంలో, పరస్పర ఆయుధాల తగ్గింపు అవకాశాల పరిశీలన కోసం, పెద్ద రాజ్యాల సమావేశానికి పిలుపునిచ్చాడు. 1899లో జరిగిన మొదటి సమావేశానికి, అమెరికాతో సహా 26 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. నిరాయుధీకరణ సమస్యను చర్చించారు. ఈ సమావేశం హేగ్‌లో ఆయా దేశాలు తమకు జరిగిన అన్యాయాలను చెప్పుకోవడానికి, తగాదాలను తీర్చుకోవడానికి, మధ్యవర్తి న్యాయస్థానాన్ని ఏర్పరచారు. (తరువాత ఇదే అంతర్జాతీయ న్యాయస్థానం అయింది). జర్మనీ వ్యతిరేకించడం వల్ల, ఆయుధాల తగ్గింపు విషయంలో ఈ సమావేశం ఒక ఒప్పందానికి రాలేకపోయింది. రెండవ జర్మన్ నౌకాదళ విస్తరణ కార్యక్రమం, 1907లో ప్రారంభం కావడంతో, ఆయుధాల తగ్గింపు ద్వారా యుద్ధ భయాన్ని తగ్గించడం కోసం, జార్ అమెరికా అధ్యక్షుడు రూజ్ వెల్ట్‌తో కలిసి, మరో ప్రయత్నం చేశాడు. 1907లో జరిగిన రెండవ హేగ్ సమావేశానికి, 44 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. యుద్ధానికి ఒక నియమావళిని, ఆయుధాల పరిమితి మీద ఒక తీర్మానాన్ని తయారు చేసి, ఆమోదించారు. జర్మనీ తీవ్ర వ్యతిరేకత కారణంగా, ఈ రెండు సమావేశాలు కూడా ఆయుధాల తగ్గింపు విషయంలో, ఏ విధమైన అంగీకారానికి రాలేకపోయారు. రెండూ నిరుపయోగమయ్యాయి. మరో వైపు, 1914 ప్రపంచ యుద్ధానికి అనుగుణమైన పరిస్థితులేర్పడ సాగాయి.

BRAOU

## 11.6 టర్కీ — ఇటలీ యుద్ధం దాని ప్రాముఖ్యత

చాలాకాలం నుండి ఉత్తరాఫ్రికాలో ట్రిపోలీ మీద ఇటలీ కన్నువేసి ఉంచింది. యంగ్ టర్క్ విప్లవం తరువాత, తాను ఇంకా ఆలస్యం చేసినట్లయితే ట్రిపోలీ తనకు దక్కదని ఇటలీ భావించింది. టర్కీలోని అంతరంగిక సమస్యలను అవకాశంగా తీసుకొని, 1911లో ఇటలీ యుద్ధాన్ని ప్రకటించింది. 1912 అక్టోబర్‌లో, లాసాన్‌లో, టర్కీ ఇటలీతో శాంతిని చేసుకొంది. తత్ఫలితంగా, ఇటలీకి ట్రిపోలీ లభించింది. టర్కీ సామ్రాజ్యంలో చీలికలు తిరిగి ప్రారంభం కావడం, ఈ యుద్ధ ప్రాధాన్యత. టర్కీ సామ్రాజ్య సైనిక బలహీనతను, ఈ యుద్ధం వెల్లడి చేసింది. బాల్కన్ రాజ్యాల సమాఖ్య టర్కీ మీద తుది దాడి చేయడానికి ఇది తోడ్పడింది. ఇది, ఐరోపా యుద్ధానికి దారి తీసిన బాల్కన్ యుద్ధాలకు కారణమైంది.

## 11.7 బాల్కన్ కూటమి

ట్రిపోలీ సమస్యలో టర్కీ ఇటలీతో యుద్ధంలో నిమగ్నమై ఉన్నప్పుడు, ఒక సమైక్య కూటమిగా ఏర్పడడానికి బాల్కన్ రాజ్యాలు సంభాషణలను ప్రారంభించాయి. తత్ఫలితంగా బాల్కన్ కూటమి ఏర్పడింది. అనేక చారిత్రక, మానసిక, జాతి కారణాల వల్ల, పరస్పరాసహ్య భావనతో నిండి ఉన్న బాల్కన్ రాజ్యాలు, సమైక్యం కావడం అంత తేలిక కాదు. తమ బాధలకు కారణమైన టర్కీపట్ల అందరికీ సమానంగానే ఉన్న అయిష్టతను, వారిని ఒకటి చేసింది. యంగ్ టర్క్‌లు క్రైస్తవులపై జరిపిన మారణకాండ, వీరి ఆగ్రహాన్ని ప్రకోపింప జేసి, తమ ఉమ్మడి శత్రువులైన టర్కీపై పోరాటానికి తమ బేధాలను మరచి పోయేట్లు చేయడంలో, ఆశ్చర్యమేమీ లేదు. బల్గేరియా చొరవతో, బల్గేరియా, గ్రీస్, మాంటినీగ్రో, సెర్బియాలు కలిసి, 1912 మేలో బాల్కన్ కూటమిగా ఏర్పడ్డాయి.

## 11.8 1912 మొదటి బాల్కన్ యుద్ధం

మాసిడోనియాలో టర్కీ దుష్పరిపాలన, బాల్కన్ కూటమి సభ్యులనుత్తేజ పరచింది. టర్కీ క్రూరపాలన నుండి తమ సోదరులను కాపాడుకోవాలని, వారు నిర్ణయించుకొన్నారు. ఆల్బేనియాలోని తిరుగుబాటు, ఈ సమస్యను మరింత క్లిష్టం చేసింది. బాల్కన్ సమస్య మళ్ళీ విషమ స్థాయికి చేరకుంది. పెద్ద రాజ్యాలు మితవాదాన్ని ప్రచారం చేసినా, కూటమి 1912 అక్టోబర్‌లో టర్కీ మీద యుద్ధాన్ని ప్రకటించింది. ఇది, మొదటి బాల్కన్ యుద్ధం. ఇది చాలా కొద్ది కాలంలోనే ముగిసింది. బల్గేరియన్ల అద్భుత విజయంతో, టర్కీ పతనం పూర్తయింది. కూటమి మాసిడోనియాను ఆక్రమించుకొంది. కాన్‌స్టాంటినోపిల్ తప్ప, టర్కీ సామ్రాజ్యానికి ఏమీ మిగలేదు. ఈ సమయంలో పెద్ద రాజ్యాలు జోక్యం చేసుకొని, లండన్‌లో శాంతి సంభాషణలకు టర్కీని పిలిచాయి. 1913 మే లో, లండన్ సంధితో ఈ యుద్ధం ముగిసింది.

### 11.8.1 లండన్ సంధి 1913

1913 లండన్ సంధితో మొదటి బాల్కన్ యుద్ధం ముగిసింది. ఈ సంధి షరతులు:

1. టర్కీ ఐరోపాలోని తన భూభాగాన్నంతా వదలుకున్నది. కాన్‌స్టాంటినోపిల్, దాని చుట్టుపట్ల కొంత ప్రాంతం మాత్రమే టర్కీకి మిగింది.
2. ఆల్బేనియా అనే కొత్త రాజ్యం ఏర్పడింది.
3. గ్రీస్‌తో క్రీట్ కలయికను గుర్తించడం జరిగింది.
4. సెర్బియాకు సముద్రతీరం లభించలేదు.

ఈ ఒడంబడికతో ఐరోపా టర్కీ సామ్రాజ్యం అదృశ్యమయింది.

## 11.9 రెండవ బాల్కన్ యుద్ధం 1913

లండన్ సంధి వెంటనే, భూభాగాల పంపిణీ విషయంలో బాల్కన్ రాజ్యాల మధ్య కలత లేర్పడ్డాయి. బాల్కన్ కూటమి విచ్ఛిన్నమయింది. ఆల్బేనియా ఏర్పాటును సెర్బియా వ్యతిరేకించింది. బల్గేరియా నుండి మాసిడోనియాలో పరిహారాన్ని, ఏజియన్ సముద్ర తీరంలో ఒక రేవునూ, సెర్బియా కోరింది. మాసిడోనియా విభజన, గ్రీస్, బల్గేరియాలు రెండింటికీ, అసంతృప్తిని కలిగించింది. తత్ఫలితంగా బల్గేరియా,



B R A O U


THE BALKANS
1878–1914
Area of Turkey in Europe before Treaty of Berlin, 1878
Area of Turkey in Europe before the Balkan Wars 1912–1913
Boundaries before the Balkan Wars
Boundaries after the Balkan Wars
Dniester R.
BESSARABIA
Pruth R.
MOLDAVIA
Drave R.
Save R.
BANAT
BOSNIA
Occupied by Austria 1878: Annexed, 1908
Belgrade
ROUMANIA
Bucharest
Sarajevo
SERBIA
Danube R.
HERZEGOVINA
Area Ceded by Bulgaria to Roumania 1913
MONTENEGRO
BULGARIA
DALMATIA (AUS)
Sofia
Black Sea
Albania created from former Turkish territory 1913
Constantinople
Bosporus
ITALY
Sea of Marmora
IONIAN ISLANDS
Aegean Sea
GREECE
Athens
MOREA
DODECANESE to ITALY 1912
RHODES
Mediterranean Sea
to GREECE 1913

ఇతర బాల్కన్ రాజ్యాల మధ్య సంబంధాలు చెడిపోయాయి. బల్గేరియాకు వ్యతిరేకంగా, రక్షాత్మకంగానూ, పోరాటాత్మకం గానూ, గ్రీస్, సెర్బియా, మాంటినీగ్రో, రుమేనియాలలో ఒక కూటమి ఏర్పడింది. మొదటి బాల్కన్ యుద్ధంలో ప్రేక్షకులుగా మాత్రమే ఉన్న రుమేనియన్లు, బల్గేరియాలోని ఈశాన్య భూభాగాల కోసం, రెండో యుద్ధంలో పాల్గొన్నారు. కోల్పోయిన భూభాగాలను కొంత వరకైనా సంపాదించుకోవచ్చు నన్న ఆశతో, వీరితో టర్కీ కూడా చేరింది. పరిహారాల విప్వదానికి అంగీకరించకపోవడంతో 1913 జూన్‌లో బల్గేరియా మీద, ఈ కూటమి యుద్ధాన్ని ప్రకటించింది. ఇది రెండవ బాల్కన్ యుద్ధం. ఇది కూడా కొద్దికాలమే జరిగింది. 1913 జూలైలో, టర్కీ ఎడ్రియా నోపిల్‌ను తిరిగి ఆక్రమించింది. కూటమి బల్గేరియాపై దాడి చేసి, రాజధాని సోఫియా ఆక్రమణకు కాలుదువ్వింది. అన్ని వైపులా శత్రువులు చుట్టిముట్టి యుండటంతో, బల్గేరియా సంధికంగీకరించింది. 1913 ఆగస్టు 10 బుఖారెస్ట్ సంధి రూపంలో యుద్ధం ముగిసింది.

### 11.9.1 బుఖారెస్ట్ సంధి 1913

1. క్రీట్, ఏజియన్ ద్వీపాలు, సలోనికా, దక్షిణ మాసిడోనియాలు గ్రీస్‌కు లభించాయి.
2. టర్కీకి కాన్‌స్టాంటినోపిల్, ఏడ్రియానోపిల్ జలసంధులు లభించాయి.
3. డొబ్రూజాలో పెద్ద భూభాగం రుమేనియాకు లభించింది.
4. బోస్నియా, హెర్జ్‌గోవినాలు ఆస్ట్రియా పాలనలోనే ఉంచబడ్డాయి.
5. సెర్బియాకు, మధ్య మాసిడోనియా లభించింది. కాని, ఏడ్రియాటిక్ సముద్రానికి మార్గం లభించ లేదు.
6. ఆల్బేనియా స్వాతంత్ర్యం గుర్తించబడింది.

## 11.10 బాల్కన్ పటంలో మార్పులు

BRAOU

బాల్కన్ యుద్ధాలు తది ఫలితంగా, టర్కీ సామ్రాజ్యం ఐరోపాలో కాన్‌స్టాంటినోపిల్, ఏడ్రియానోపిల్‌లకు పరిమితం కావడమూ, క్రైస్తవ రాజ్యాలు — రుమేనియా, సెర్బియా, మాంటినీగ్రో, గ్రీస్‌లు — విస్తరించాయి. ఈ మార్పులవల్ల నష్టపోయిన దేశం, బల్గేరియా.

బాల్కన్ యుద్ధ ఫలితాలు ఆపత్కరంగా పరిణమించాయి. ఇవి ప్రాచ్య సమస్యను పరిష్కరించలేక పోయాయి. సెర్బియా, సెర్బియా మీద పగ తీర్చుకొని, మాసిడోనియాను సంపాదించాలని బల్గేరియా ఉవ్విళ్ళూరింది. సెర్బియా, మాంటినీగ్రోల విస్తరణ, బాల్కన్లలో శక్తి సమతను (Balance of power) నిర్ణయాత్మకంగా మార్చివేసింది. కేంద్ర రాజ్యాలయిన జర్మనీ, ఆస్ట్రియాలు. టర్కీతో ప్రత్యక్ష సంబంధాన్ని కోల్పోయి, అనుకూలం పరిస్థితికి లోనయ్యాయి. బోస్నియా, హెర్జ్‌గోవినాలను ఆస్ట్రియా కలుపుకోవడం, సెర్బియా — హంగరీల మధ్య వైరాన్ని పెంచింది. బాల్కన్లలో పలుకుబడి కోసం రష్యా పద్దతుతో గ్రీస్ — సెర్బియాలకూ, జర్మనీ, ఆస్ట్రియాల మద్దతుతో బల్గేరియా టర్కీలకూ మధ్య స్పర్ధతోకూడిన తీవ్రమైన పోటీ ఏర్పడింది. ఐరోపాలో పెద్ద యుద్ధానికి ఏదైనా ఒక వంక దొరికితే చాలు. బాల్కన్ ద్వీపకల్పంలోనే ఇటువంటి యుద్ధం ప్రారంభమౌతుందని ఊహించినవారి వాక్కులు నిజమయ్యాయి, "నేను ప్రపంచయుద్ధాన్ని చూడను. మీరు చూస్తారు. ఇది సమీప ప్రాచ్యంలోనే మొదలవుతుంది" అన్నాడు బిస్మార్క్. 1914 జూన్ 8న, బోస్నియా రాజధాని సరజెవోలో ఆస్ట్రియా యువరాజు (ఆర్చ్‌డ్యూక్) హత్య, ప్రపంచయుద్ధాన్ని ప్రారంభించడంతో బిస్మార్క్ జోస్యం నిజమైంది.

## మీ అవగాహన పరిక్షించుకొండి

1. బాల్కన్‌లీగ్‌లో సభ్యత్వం గల దేశాలేవి.

2. రెండు బాల్కన్ యుద్ధాల వల్ల కలిగిన ముఖ్యమైన మార్పులను తెలుపుము.

## 11.12 మీ అవగాహన పరిక్షించుకొండి — జవాబులు

I 1. బల్గేరియా, తూర్పు రోమిలియాతో ఏకీకరణ 1908

2. (a) టర్కీ యందలి, అంచగొండి, అసమర్థపు ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు

(b) టర్కీని ఆధునీకరణ చేయుటకు

(c) ప్రపంచంలో టర్కీ వైభవాన్ని పునరుద్ధరించుటకు

II 1. బల్గేరియా, గ్రీస్, మాంటినీగ్రో మరియు సెర్బియా.

2. (a) టర్కీ సామ్రాజ్యాన్ని తగ్గించి, దాన్ని కాన్‌స్టాంటినోపుల్, అడ్రియానోపుల్ వరకు పరిమితం చేయడం.

(b) క్రైస్తవ రాజ్యాలైన, సెర్బియా, రుమేనియా, మాంటినీగ్రో గ్రీస్ రాజ్యాలను విస్తరించడం.

## 11.13 పరిక్ష — నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. యంగ్‌టర్క్ ఉద్యమాన్ని, దాని ప్రాధాన్యతను వర్ణించండి?
2. బాల్కన్ యుద్ధాలకు దారి తీసిన సంఘటనలను సమీక్షించండి?
3. బాల్కన్ యుద్ధాలలో ఏఏ దేశాలు, ఎందుకు పాల్గొన్నాయి?

II క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. బల్గేరియన్ ఐక్యత (Union) ఎలా సాధించబడిది, దాని ప్రాధాన్యత ఎట్టిది?
2. 1897, 1907 ది హేగ్ సమావేశాల కృషిని పరిశీలించండి?
3. బాల్కన్ పటంలో బాల్కన్ యుద్ధాలు ఏ మార్పులను సృష్టించాయి?

## 11.14 ఉపయుక్త గ్రంథాలు


1. ఎ.వి. కోటిరెడ్డి & ఐ. గోపాలకృష్ణ : *ఆధునిక ఐరోపా చరిత్ర, 1453—1945*
2. తెలుగు అకాడమి ప్రచురణ : *ఆధునిక చరిత్ర, 1453—1945*
3. *Gooch, G.P* : *History of Modern Europe. 1878-1919*
4. *Hayes, C.J.H.* : *The History of Modern Europe, Vol. I, upto 1870 & Vol.II, Since 1870.*
5. *Hazen, C.D.* : *Europe Since 1815*
6. *Marriot, J.A.R.* : *The Eastern Question*
7. *Marriot, J.A.R.* : *A History of Europe from 1815 to 1939*
8. *Taylor, A.J.P.* : *The Struggle for Mastery in Europe, 1848-1918*


— కె.వి.యస్. నర్సయ్య.



BRAOU

# ఖండం-VII సామ్రాజ్యవాదం

ఈ ఖండంలో 3 భాగాలున్నాయి. ఈ భాగాలల్లో సామ్రాజ్యతత్వం అర్థం, స్వభావం, ఫలితాలు వివరించడం జరిగింది. 12వ భాగంలో సామ్రాజ్యవాదుల మధ్య పోటీవల్ల జరిగిన ఆఫ్రికా విభజన గురించి చర్చ వుంది. ఆసియా ఖండంలో సామ్రాజ్యవాదం ప్రభావం, 13వ భాగంలో వివరించారు. ఈ ఖండంలోని చివరి భాగం 1856 నుండి 1914 వరకు రష్యాలో జరిగిన పరిణామాలకు సంబంధించింది.

BRAOU

BRAOU

# పాఠం 12. సామ్రాజ్యవాదవైరం – ఆఫ్రికాకై పెనుగులాట

విషయక్రమం

12. 0 లక్ష్యాలు
12. 1 పరిచయం
12. 2 సామ్రాజ్యవాదం – అర్థం
12. 3 వలసవాదం – సామ్రాజ్యవాదానికి దారితీయుట
12. 4 1870 నుండి నవ్య సామ్రాజ్యవాదం
12. 4.1 కారణాలు
12.4.1.1 పారిశ్రామిక విప్లవం
12.4.1.2 పెట్టుబడులు
12.4.1.3 ముడి పదార్థాలు
12.4.1.4 యుద్ధావసరాలు
12.4.1.5 మతం
12.4.1.6 ప్రతిష్ఠ – జాతి పరువుప్రతిష్ఠలు
12. 5 ఆఫ్రికా
12. 6 ఆఫ్రికాలో వలస స్థావరాలకై కుమ్ములాట
12. 6.1 ఇంగ్లండ్
12.6.1.1 ఈజిప్టు – సూడాన్
12.6.1.2 దక్షిణ స్థావరాలు
12.6.1.3 ఇతర స్థావరాలు
12. 6.2 ఫ్రాన్స్
12.6.2.1 1847లో అల్జీరియాపై విజయం
12.6.2.2 1881లో ట్యునీషియా
12. 6.3 ఇటలీ – సోమాలిలాండ్, లిబియాల ఆక్రమణ
12. 6.4 జర్మనీ
12. 6.5 బెల్జియం – కాంగో
12. 6.6 పోర్చుగల్
12. 6.7 స్పెయిన్
12. 7 బెర్లిన్ సమావేశం
12. 8 సంగ్రహంగా
12. 9 మీ అవగాహనను పరీక్షించుకొండి – జవాబులు
12.10 పరీక్ష – నమూనా ప్రశ్నలు
12.11 ఉపయుక్త గ్రంథాలు

## 12.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన ఈ క్రింది విషయాలు తెలుసుకోగలిగాలి.

1. సామ్రాజ్యవాదం, యొక్క అర్థం – దాని పరిణామాలను నవ్య సామ్రాజ్య వాదం అర్థం పరిణామం వివరించగలగాలి.

B R A O U

2. ఐరోపా రాజ్యాలు ఆఫ్రికా ఖండంలో వలసల ఆక్రమణకై జరిపిన పెనుగులాట ఫలితాలను విశ్లేషించగలగాలి.

## 12.1 పరిచయము

ఈ పాఠంలో, సామ్రాజ్యవాదం యొక్క అర్థము దాని పరిణామాలను గూర్చి చర్చించడం జరిగింది. ఐరోపా రాజ్యాలు ఆఫ్రికాలో వలసల ఆక్రమణకై జరిపిన పెనుగులాటవల్ల కలిగిన ఫలితాలను కూడా చర్చించారు.

## 12.2 సామ్రాజ్యవాదం అర్థం

పందొమ్మిదవ శతాబ్దం పెద్ద ఎత్తున సామ్రాజ్యాల నిర్మాణం జరిగిన కాలం. అలా సాగిన ఉద్యమాన్నే, సామ్రాజ్యవాదమంటారు. సామ్రాజ్యవాదాన్ని గూర్చి చర్చించేముందు, అసలు సామ్రాజ్యవాదమంటే ఏమిటి? దాని స్వభావం, అర్థాన్ని తెలుసుకొనటం ఉచితం. చాలా కాలం వరకు సామ్రాజ్యవాదం, వలసవాదం జాతీయ ప్రభుత్వ విధానాల పరికరాలుగా, ఉపయోగించబడ్డాయి. సామ్రాజ్యవాదం అనే పదాన్ని, అందరూ అంగీకరించే విధంగా నిర్వచించడం కష్టం. ఇది భిన్న వ్యక్తులకు, భిన్న భిన్నంగా కన్పిస్తుంది. రాజకీయ, ఆర్థిక, జాతీయ, భావపూర్వక, సాంస్కృతిక సామ్రాజ్యవాదాలని, సామ్రాజ్యవాదం పలురకాలు. సాధారణార్థంలో సామ్రాజ్యవాదమంటే, "ప్రదేశ సంపాదనకై తృష్ణ" అంటే, దేశాధికారాన్ని దేశ పరిహద్దులు దాటి, విస్తరింపజేయటం. క్రొత్త ప్రదేశాలపై సాధారణంగా బలప్రదర్శనతో అధికారాన్ని స్థాపించే విధానమిది. ఛార్లెస్ హోజ్జస్ మాటల్లో, సామ్రాజ్యవాదమంటే "బాహ్యమైన ఒక విదేశీ రాజకీయ, ఆర్థిక, లేక సాంస్కృతికపరమైన అధికారాన్ని, ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా, ఇంకో దేశ ప్రజలు అంతరంగిక జీవితాలపై వ్యాపింపజేయటమే" ఒక ప్రదేశం, అచటి ప్రభుత్వం, ఇంకో ప్రదేశం, అచటి ప్రభుత్వానికి లోబడి వుంటే, ఆ సంబంధాన్ని గూర్చి చెప్పేదే సామ్రాజ్యవాదం. దీన్ని బట్టి, సామ్రాజ్యవాదమంటే ఎప్పుడూ లోబడివుండటమే. దీనిలో అధికారానికి సంబంధించిన బాంధవ్యం తప్ప, నిత్యనీతుల ప్రశ్నలేదు.

BRAOU

## 12.3 వలసవాదం, సామ్రాజ్యవాదానికి దారితీయుట

వలసవాదం, సామ్రాజ్యవాదం అనేమాటలను సామాన్యంగా ఒకే అర్థంలో ప్రయోగిస్తుంటారు. అయితే కొందరు పండితులు ఈ రెండు మాటల మధ్య అర్థభేదమున్నదని తెలిపారు. జె.ఎ హాబ్సన్ సామ్రాజ్యవాదాన్ని నిర్వచించడంలో విఫలుడైనప్పటికీ, వలసవాదాన్ని చక్కగా నిర్వచించాడు. ఆయన మాటల్లో "సరైన అర్థంలో వలసవిధానమంటే సహజంగా జాతీయతా భావం కట్టలు తెంచుకుని ప్రవహించటమే. వలసవచ్చిన వారు తాము మెట్టిన స్థావరంలోని సహజ, సాంఘిక వాతావరణంలో తమ నాగరికతను నాటగల వారిశక్తి, వలస విధానవాదానికి గీటురాయి" ఇది తండ్రీకొడుకుల సంబంధంలాంటిది. 1492లో కొలంబస్ కొత్తప్రపంచం— అమెరికాను — వాస్కోడిగామా 1498లో భారతదేశానికి కొత్త సముద్రమార్గాన్ని కనుక్కోవటంతో, ఐరోపాదేశాలు వలసస్థావరాల్ని స్థాపించటం మొదలైంది. ఈ ఆవిష్కరణలవల్ల ఐరోపా దేశాల్లో మొదటగా లాభం పొందినవీ, కొత్త పాత ప్రపంచాల (అమెరికా, ఆసియా) లో తమ స్థావరాల నేర్పాటు చేసుకొన్నవీ—స్పెయిన్, పోర్చుగల్ దేశాలు. 17వ శతాబ్దం సగం గతించేటప్పటికల్లా, మిగతా నావికాధిక్యత గలిగిన దేశాలు — ఇంగ్లీష్ ఫ్రెంచి, డచ్చివారు — వలస స్థావరాలకైన ఈ పరుగు పందెంలో అడుగిడినారు. వాణిజ్య

పరమైన లాభాలను దృష్టిలో ఉంచుకొని, అమెరికాలో, ఆసియాలో తమ తమ స్థావరాలను నెలకొల్పారు. వలస స్థావరాలను పోషించటానికి మాతృదేశం ఆర్థికంగా, పెద్ద బరువు నెత్తుకోవాల్సి వచ్చింది. పరిపాలనకై చాలా మంది ఉద్యోగులు, స్థావరాల రక్షణకై పెద్ద సైన్యం అవసరమైనాయి. వలస స్థావరాలపైగల ఆసక్తివల్ల ఐరోపా దేశాల మధ్య తీవ్రంగా, విషమంగా పోటీ మొదలైంది. ఈ పోటీ, యుద్ధాలకు దారి తీసింది. స్పెయిన్ వారసత్వ యుద్ధం (1701—13), ఆస్ట్రియా వారసత్వ యుద్ధం (1740—48), ఏడు సంవత్సరాల యుద్ధం (1756—63) ఐరోపా దేశాల భవిష్యత్తును, వారి ఆశయం, స్థావరసంపాదనల దృష్ట్యా, పెద్ద దెబ్బ తీశాయి. 'సముద్రాధిష్ఠాత్రి' (Mistress of the seas) అన ఇంగ్లాండ్ కూడా, నష్టాన్ని భరించాల్సి వచ్చింది. ఎంతో ఖర్చుతోకూడిన యుద్ధాన్ని చేసికూడా, తన 13 అమెరికా స్థావరాలను పోగొట్టుకుంది. 1776లో అమెరికాలోని 13 వలస స్థావరాలు ఏకమై, మాతృదేశమైన ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా విప్లవాన్ని తెచ్చి, చివరకు స్వాతంత్ర్యాన్ని పొందాయి. 19వ శతాబ్దపు మొదటి పాతిక సంవత్సరాలకల్లా, బలమైన శక్తిగా రూపొందిన అమెరికా సంయుక్త రాష్ట్రాల (U.S.A) కు ఈ 13 స్థావరాలు కేంద్రమయ్యాయి. అమెరికాలో ఇంకా వలస స్థావరాలను స్థాపించాలనే ఐరోపా దేశాల మహోత్సాకాంక్షకు, అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రాదుర్భావం పెద్ద దెబ్బ అయింది. ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలుకూడా, కొన్ని వలస స్థావరాలను పోగొట్టుకున్నాయి. అమెరికాలో ఐరోపా దేశాలు వలసస్థావరాల నేర్పరచరాదని, జోక్యం చేసుకోరాదని, 1823లో మన్రో సిద్ధాంతాన్ని ప్రతిపాదించటంతో, వారి ఆఖరి ఆశలు కూడా అంతరించాయి. ఎటుదారి లేక అలవాటు పడిన దేశాలు తమ రాజ్యాల విస్తరణకై స్థావరాలకై ఆసియా, ఆఫ్రికా ఖండాలపై తమ దృష్టిని మరలించాయి. 19వ శతాబ్ది అంతానికి, స్థావరాలపట్ల వలస విధాన వైఖరి సామ్రాజ్య వాదంగా మార్పు చెందింది. అలా ఐరోపా దేశాల వర్తక వాణిజ్య వలస విధాన వాదానికి, అది తిరిగి సామ్రాజ్యవాదానికి దారితీసాయి.

## 12.4 1870 నుండి నవ్య సామ్రాజ్యవాదం

ఆధునాతన సామ్రాజ్యవాదం రెండు రకాలు: మొదటిది, పాత సామ్రాజ్యవాదం. దీన్నే, 1492 నుండి 1763 వరకు సాగిన వలస విధానవాదమని సామాన్యంగా అంటారు. రెండవది నవ్య సామ్రాజ్యవాదం. ఇది 1870లో ప్రారంభమై ఇప్పటి వరకు కొనసాగుతూనే వుంది. 1870కల్లా ఐరోపా ఖండంలోని దేశాలు పారిశ్రామికంగా, జాతీయపరంగా, చాలా అభివృద్ధిని సాధించాయి. ప్రపంచంలో మిగతా దేశాలతో పరిపోల్చరాని, వస్తు సంపద, చాలా అభివృద్ధిని సాధించాయి. ప్రపంచంలో మిగతా దేశాలతో పరి పోల్చరాని, వస్తు సంపద, సాయుధ సంపత్తి ఆసైన తమతమ దేశాలను విస్తృతపర్చుకోవాలనే ఆకాంక్షా, వాటికున్నాయి. నూతన ఆర్థికాభివృద్ధి, వర్తక వాణిజ్యాల, పరిశ్రమ విస్తృతి, ప్రపంచదేశాల ప్రయాణాలకి వీలుకలగటం, జనాభా పెరుగుదల, అధికంగా సంపాదించటం, ధనం పెట్టుబడి పెట్టటానికి అవసరమైన మార్కెట్‌లు, ముడి పదార్థాలు— మొదలైనవన్నీ జాతీయవాదంతో కలిసి, 1870 తరువాత సామ్రాజ్య వాదానికో కొత్త ఊపు నిచ్చాయి. దీన్నే నవ్యసామ్రాజ్యవాద మంటాం. నవ్య సామ్రాజ్యవాదం తలెత్తటానికి గల కారణాలను, క్రింద ఇవ్వబడ్డాయి.

### 12.4.1 కారణాలు

#### 12.4.1.1 పారిశ్రామిక విప్లవం

19వ శతాబ్దంలో, ఐరోపాలో, పారిశ్రామిక విప్లవం వల్ల, దాని ప్రత్యక్ష ఫలితంగా, వచ్చిందే సామ్రాజ్యవాదం. 18వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో మొదలైన పారిశ్రామిక విప్లవం, క్రమంగా మిగతా ఐరోపా దేశాలకు విస్తరించింది. ఆవిరి యంత్ర ఆవిష్కరణ, ప్రత్తి—నూలు పరిశ్రమలు, ఇనుము—ఉక్కు పరిశ్రమలు రవాణా—



BRAOU

వార్తావిస్తరణ, ఆదిగాగల రంగాల్లో జరిగిన ఆవిష్కరణల ఫలితంగా, ఎన్నో కర్మాగారాలు, పరిశ్రమలు వెలకొన్నాయి. 1870 తరువాత పరిశ్రమలు విపరీతంగా పెరిగాయి. ఇంతవేగంగా ద్విగుణీకృత మవుతున్న ఐరోపా దేశాల పట్టణాల్లోని కర్మాగారాల్లో పనిచేసే లక్షలకొలది కార్మికులకు, ఆహారమవసరమయింది; యంత్రాలకు ముడిపదార్థాలు అవసరమైనాయి; తయారైన వస్తువులకు మార్కెట్‌లు కావాల్సి వచ్చాయి. వలస స్థావరాలు వీటినన్నిటిని, అధికంగా సమకూర్చగలవు. అందువల్ల, ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో వలస స్థావరాల స్థాపనకై పోటీ మొదలైంది. ఇది సామ్రాజ్యవాదానికి దారి తీసింది.

### 12.4.1.2 పెట్టుబడులు

మిగులు మూలధనమే పెట్టుబడికి మూలకారణం. ఐరోపా దేశాల్లోని పెద్ద వ్యాపారస్తులకు, పెట్టుబడిదారులకు, పెట్టుబడి పెట్టి డబ్బు సంపాదించటానికై, వలసస్థావరాలు కొత్త మార్గాలుగా కన్పించాయి. ఆర్థికంగా వెనకబడిన ఆఫ్రికా, ఆసియాలలో పెట్టుబడులు ముఖ్యంగా తోటలపైన (Plantations), రైల్వేలు. ఇంకా తదితర ప్రభుత్వ సంస్థలకు మాత్రమే పరిమితమైనాయి. తమతమ దేశాల్లో కంటే ఇక్కడ పెట్టుబడులు ప్రమాదంతో కూడుకున్నటువంటివి అయితే, వలసస్థావరాల్లో పెట్టిన పెట్టుబడికి ఎక్కువ లాభాలు వచ్చాయి. ఇంకా ఈ పెట్టుబడి పెట్టటం భూభాగాలను కలుపుకోవడానికి, సామ్రాజ్య వాదానికి దారితీసింది.

### 12.4.1.3 ముడిపదార్థాలు — మార్కెట్‌లు

పారిశ్రామిక విప్లవఫలితంగా ముడిపదార్థాలకు మార్కెట్‌లకు, గిరాకి పెరిగింది. ఉదాహరణకు సైకిల్, ఆటోమోబైల్ యంత్రాలు రావటంతో ఆఫ్రికా, ఆసియాల్లో రబ్బర్, మావె, తగరాల కొరకు వెదుకులాట ప్రారంభమైంది. కాఫీ, తేయాకు, కొబ్బరి, పంచదార, పొగాకు లాంటి సమశీతోష్ణ దేశాల్లో దొరికే వస్తువులకు ఐరోపా ఖండ దేశాల్లో గిరాకి పెరిగింది. వారికవి సుఖసాధనాలయ్యాయి. ఐరోపాలో తయారైన వస్తువుల అమ్మకానికై మార్కెట్‌ల వేట ప్రారంభమైంది. తయారైన వస్తువుల అమ్మకానికై మార్కెట్లకోసం, వర్తకాభివృద్ధికోసం, రూపొందించబడిందే సామ్రాజ్యవాదం. ఎగుమతి దిగుమతులు ఐరోపా వర్తకులకు లాభాలను చేకూర్చిపెట్టాయి.

### 12.4.1.4 యుద్ధావసరాలు

1870 తరువాత ఐరోపాలో ఏ దేశానికాదేశం, సామ్రాజ్యాధిపత్యాన్ని హోదాను పొందాలని ఉవ్విళ్ళూరింది. ఆనక మొత్తంలో వలసస్థావరాల అధిపత్యం లేకపోతే ఒక గొప్పదేశం ప్రపంచశక్తిగా మన్నన పొందదనే భావన, అందరి మనసుల్లో వుండేది. ఆనాటి యుద్ధతంత్ర నిపుణులు కీలకస్థానాల్లో వున్న నౌకాశ్రయాలను, బొగ్గుదొరికే స్థలాలను పట్టుకోటంలో గల లాభాలను గూర్చి చెప్పేవారు. సైన్యంలోనికి జవాన్ని చేర్చుకునేందుకు వలస స్థావరాలనుపయోగించాలనే, ఫ్రెంచివారు వాటికోసం ప్రయత్నించారు. వలస స్థావరాలు అవసరమొచ్చినప్పుడు మనుష్యులనుపయోగించుకునే మానవశక్తి నిలువలుగా తయారయ్యాయి. ప్రపంచ శక్తిగా వెల్ట్ పొలిటిక్స్ రూపొందాలనే, 1890 తరువాత జర్మనీ యుద్ధావసరాలు, ఐరోపా దేశాలను సామ్రాజ్యవాద విధానాన్ని ప్రవేశపెట్టేందుకై ఉత్సాహపరిచాయి.

### 12.4.1.5 మతం

వ్యాపారస్తుల ఆసక్తికి తోడైంది. క్రైస్తవ మిషనరీల ఉత్సాహం. వారు ఇతర దేశాల్లో క్రైస్తవ మత వ్యాప్తికై నడుంకట్టారు. ఇది గుర్తించుకోవాల్సిన విషయం. ఐరోపా దేశస్థులు ఎక్కడకు వెళ్ళినా తమతో తమ వ్యాపారాన్నే కాదు సిలువనూ తీసుకువెళ్ళారు. సైనిక విస్తరణతోపాటు, మతం మార్పిడికై వత్తిడి కూడ జోడీ అయింది. మిషనరీలు క్రైస్తవ సువార్తను, భూమండలంలోని అన్నికొనలకు విస్తరింపజేశారు. మతం పుచ్చుకున్న

BRAOU

వారికి చదువు చెప్పారు, మత గ్రంథ బోధన చేశారు. ఆ విధంగా మిషనరీల మతతత్వం సామ్రాజ్య వాదానికి దారితీసింది.

### 12.4.1.6 ప్రతిష్ఠలేక జాతి పరువు — ప్రతిష్ఠలు

'సూర్యుడితోస్థానం' సంపాదించటమే జాతి గౌరవ ప్రతిష్ఠలకు మూలమని చాలా మంది సామ్రాజ్యవాదులు నమ్మేవారు. తరతరాల ఆంగ్లేయులు బ్రిటిష్ సామ్రాజ్యంలో "సూర్యుడస్తమించ"దని గొప్పగా చెప్పుకునేవారు. దూరప్రాచ్యంలో ఫ్రెంచి సామ్రాజ్యవాదానికి హేతువు, తమ సంస్కృతి, కీర్తిప్రతిష్ఠలు, ప్రభావాల పట్ల గల గర్వం జాతి గర్వం. ప్రపంచంలోని వెనుకబడిన ప్రాంతాలలోని మానవాళిని ఉద్ధరించుట, నాగరికులను చేయుటం, తమ బరువుగా, బాధ్యతగా చాలామంది ఐరోపీయులు భావించేవారు. వెనుకబడిన నల్లవాళ్ళని, గోధుమరంగువాళ్ళను, పచ్చవాళ్ళని, ఉద్ధరించాల్సిన బాధ్యత తెల్లవాడి కర్తవ్యం. ఈ గర్వం సామ్రాజ్య వాదానికి దారితీసింది.

---

### I మీ అవగాహనను పరీక్షించుకోండి

---

1. "సామ్రాజ్యవాదం" అర్థాన్ని క్లుప్తంగా వివరించండి.
2. నవ్య సామ్రాజ్యవాదం ఏర్పడటానికి గల కారణములు ఏవి?

---

## 12.5 ఆఫ్రికా

---

పెద్దదైన ఆఫ్రికా ఖండం ఐరోపాకు కనుచూపు దూరంలోనే వుంది. భూమికి మధ్యలో ఏర్పడిన మెడిటేరియన్ సముద్రానికి దక్షిణ సరిహద్దు; ఐరోపాఖండానికి మూడురెట్లు పెద్దది. పెద్ద ఖండాల్లో రెండవదైన ఆఫ్రికా, అన్ని ఖండాలకంటే బీదదీ, వెనుకబడినదీను. ప్రపంచ తొలినాగరికతల్లో ఒకటైన ఈజిప్ట్ నాగరికత, ఉత్తర ఆఫ్రికాలో నైలు నదీలోయలో వర్ధిల్లింది. ప్రాచీన ప్రపంచానికి ఆఫ్రికా ఖండపు ఉత్తరతీరపు ఉత్తర తీరాలు మాత్రమే తెలుసు. మిగతా భాగం తెలియదు. 15వ శతాబ్దంలో వరుసగా భౌగోళిక శోధనలు మొదలయ్యాయి. తెలిసిన ప్రపంచ సరిహద్దులు విస్తరించబడ్డాయి. 1487 తరువాత బార్తలోమ్యూడయాజ్ గుడ్‌హోప్ అగ్రాన్ని కనుక్కున్నప్పుడు, ఇప్పటివరకు తెలియని ఖండపు విస్తీర్ణం, రూపం ప్రపంచానికి మొదటిసారిగా పొడకట్టాయి. అయితే, అచ్చటి ప్రజల గురించి వనరుల గురించి తెలిసిందేమిలేదు.

ఆఫ్రికాను ప్రపంచపు చీకటి ఖండంగా పిలిచేవారు. 19వ శతాబ్దం వరకూ, ఆఫ్రికా ఖండం ఎవరికీ తెలియకుండా, ఎవరూ శోధించకుండానే వుండిపోయింది. ఆఫ్రికాను ఆవిష్కరించమనే పనిని నిర్వహించింది. శోధకులూ, క్రైస్తవ మిషనరీలు, ఐరోపా దేశస్థులు చీకటి ఖండంపై కాలూనినపుడు, ఇంకా ముందుకు సాగినపుడు, అక్కడి వాతావరణం చాలావేడిగా, రోగాలు పుట్టించే ప్రాంతాలతోను, దూరసందులేని దట్టమైన అడవులతోనూ నిండివుంది. అయినా ఐరోపా దేశాలు 'తేలికడబ్బు' కోసం ఒకదానితో మరొకటి పోటీపడ్డాయి. నీలనైల్‌నది, నైగర్, తెల్ల నైల్ నదులు పుట్టుక స్థానాలు కనుగొనబడ్డాయి. బ్రూస్ 1769లో నీలనైల్ నది జన్మస్థానాన్ని ముంగోపార్క్ 1794లో నైగర్ నది పుట్టిన ప్రదేశాన్ని, స్పెక్ 1858లో తెల్లనైల్ నదీ మూల జన్మస్థానాన్ని, కనుగొన్నారు. 1858లో బర్టన్, టాంగనీకా, విక్టోరియా, న్యాసా సరస్సులను కనుగొన్నాడు. అయితే, ఈ శోధకులలో చెప్పుకోవల్సిన వ్యక్తులు ఇద్దరు. వారు డేవిడ్ లివింగ్ స్టోన్, హెన్రీ స్టాన్లీ. స్కాట్‌లాండ్ వైద్యుడైన డేవిడ్ లివింగ్‌స్టోన్ 1840లో ప్రొటెస్టెంట్ మిషనరీగా ఆఫ్రికా వెళ్ళాడు. అయితే, మతవ్యాప్తి చేసిన వాడుగాక, శోధకుడుగా గొప్పకీర్తి నార్జించాడు. 30 సంవత్సరాలుగా దక్షిణ—మధ్య

ఆఫ్రికా గహనారణ్యాల్లో తిరుగుతూనే వున్నాడు. శాస్త్రజ్ఞుల కాశ్చర్యం గొలిపే విషయాలను వ్రాసి, ప్రచురింపజేస్తూవుండేవాడు. ఆ విధంగా ఐరోపా అమెరికా ఖండాల్లో ఆఫ్రికా ఖండం పట్ల ఎంతో ఆసక్తిని కల్గించాడు. ఆయన న్యాసా సరస్సును కనుగొన్నాడు. జాంబెజీ చివరి దాకా వెళ్ళాడు. ఆరంజ్, కాంగో నదుల మధ్య గల అంతర్భాగ (Interior) ప్రదేశాలను శోధించాడు. ఆఫ్రికా శోధనా చరిత్రలో ప్రముఖపాత్ర వహించిన లివింగ్‌స్టన్. 1873లో మరణించాడు. గౌరవపురస్కారంగా ఆయన శరీరాన్ని ఇంగ్లాండ్ తీసుకువెళ్ళారు. వెస్ట్‌మినిస్టర్ అబేలో జాతీయ నాయకునికిచ్చే వీరోచిత సత్కారాలతో ఖననం చేసారు. ఆఫ్రికాను శోధించిన ఇంకో శోధకుడు, హెన్రీ స్టాన్లీ. ఈయన ఆంగ్లో – అమెరికన్ విలేఖరి, ఆఫ్రికా అడవుల్లో తప్పిపోయినట్లున్న లివింగ్‌స్టన్‌ను వెదకటానికై, 'న్యూయార్క్ హెరాల్' అనే పత్రిక యజమాని ఈయన్ను ఆఫ్రికా పంపించాడు. స్టాన్లీ 1871 లోనే లివింగ్‌స్టన్‌ను కనుగొన్నాడు. ఆపైన తన స్వంత శోధనలు మొదలెట్టాడు. టాంగానీకా, విక్టోరియా సరస్సులను పూర్తిగా శోధించిన దీయనే. కాంగోనది పుట్టిన స్థలాన్ని కనుక్కొన్నాడు. ఆయన వ్రాసిన ప్రముఖ గ్రంథాలు "నేనెలా లివింగ్‌స్టన్‌ను కనుక్కున్నాను" (How I found Livingstone) 'చీకటిఖండం గుండా' (Through the Dark Continent) 'చీకటి ఆఫ్రికాలో '(In Darkest Africa)' ఐరోపాలో ఈ పుస్తకాలను ఎంతో ఆసక్తితో చదివేవారు. ఈ గొప్ప ఖండాన్ని గూర్చి యింకా తెల్సుకోవాలనే జ్ఞానతృష్ణను పెంచాయా పుస్తకాలు. కాంగో ప్రాంతం వ్యాపార వాణిజ్యాలకు ప్రయోజనకారి అని బెల్జియం రాజైన రెండవ లియోపాల్ట్‌ను నమ్మించి, ఆ దురాశాపరుడైన రాజుగారి కాంగో స్వతంత్ర రాష్ట్రానికి ముఖ్య ప్రమోటర్‌గా నియమితుడయ్యాడు.

ఆఫ్రికాను శోధించిన మరొక సాహసికుడు, కార్ల్‌పీటర్స్. బ్రిటీష్ వలస స్థావర కార్యక్రమాల నధ్యయనం చేసిన జర్మనీ దేశపు విద్యార్థి ఈయన. జర్మనీ వలసస్థావర సంఘ ముఖ్య ప్రచారకుడుగా వ్యవస్థాకారుడుగా వుండేవాడు. 1884లో కొద్దిమంది స్నేహితులతో ఈయన ఆఫ్రికా తూర్పుతీరాన్ని చేరాడు. ఆఫ్రికా ఖండంలోని తెగల నాయకులతో స్నేహం చేసి వాళ్ళకు రకరకాల వస్తువులను, ఆట బొమ్మలను బహుమతులుగా నిచ్చి, ఎన్నో ఒప్పందాలు చేసుకుని 60,000 చదరపు మైళ్ళ భూభాగాన్ని సంపాదించాడు. తరువాత ఈ భూభాగమే, 'జర్మనీ తూర్పు ఆఫ్రికా' అయింది. ఆఫ్రికాను శోధించిన ఇంకో సాహసిక ప్రయాణీకుడు ఆంగ్లేయుడైన సిసిల్ రోడ్స్. తరువాత ఈయన్ను 'ఆఫ్రికా సామ్రాజ్య నిర్మాత'గా కీర్తించారు. ఆయన ఒక ఆంగ్లికన్ క్రైస్తవ మతాధికారి కొడుకు. కొడుకును కూడ తనలాగే మత వ్యాప్తికే ఉద్దేశించాడు తండ్రి. అయితే వయసులో జబ్బు పడ్డట్టు వుండే కొడుకును, ఆరోగ్యం కోసం 1870లో దక్షిణ ఆఫ్రికాలోని నేటాల్‌కు పంపాడు. అక్కడ ఆయన ఆరోగ్యం బాగుపడటమే కాదు; కింబర్లీలో కొత్తగా కనుక్కున్న వజ్రాల గనుల్లో, ధనాన్ని సంపాదించాడు. తరువాత ఇంగ్లాండ్ తిరిగివచ్చి కొంతకాలం ఆక్స్‌ఫర్డ్‌లో చదువుకొన్న తరువాత, దక్షిణ ఆఫ్రికాకు తిరిగివచ్చాడు. తిరుగులేని 'ప్రమోటర్'గా పెట్టుబడిదారుగా, పరిపాలనాదక్షుడుగా పేరుపొందాడు. వర్తక వాణిజ్యాల్లోను గనుల త్రవ్వకాల్లోను, విరివిగా ధనాన్ని గడించాడు. ఆ ఖండంలో మొత్తంలో అందరికంటే ధనవంతుడయ్యాడు. దక్షిణ ఆఫ్రికాలో చాల భూభాగాన్ని సంపాదించాడు. అదే తరువాత రొడీషియా అయింది.

## 12.6 ఆఫ్రికాలో వలస స్థావరాలకై కుమ్ములాట

చీకటి ఖండమైన ఆఫ్రికాలో శోధకుల, మిషనరీల కార్యకలాపాల వలన, అక్కడి ముడిపదార్థాలు, పారిశ్రామికావకాశాలు. మార్కెట్‌ల రూపంలో ధనం, ప్రపంచానికి మిరిమిట్లు గొలిపినట్లు చేసింది. దురాశాగ్రస్తమైన ఐరోపా దేశాలు, ఆఫ్రికాలో తమతమ కూటాల నేర్పరచుకోటానికై, పోటీపడసాగాయి. 1869లో సూయజ్ కాల్వ తెరువబడటంతో, ఆఫ్రికా ఖండ ప్రాముఖ్యత హెచ్చింది. ఆఫ్రికాను దోచుకోవాలనే

BRAOU

తున మొదలైంది. 19వ శతాబ్దాంతికల్లా ఐరోపా దేశాలు – ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, బెల్జియం, స్పెయిన్, పోర్చుగల్ మొత్తం ఆఫ్రికా ఖండాన్ని పంచుకొన్నాయి. ఈ కుమ్ములాట వలన దేశాల మధ్య దౌత్య సంబంధాలు చెడిపోవటం, సంక్లిష్ట మవటం జరిగింది. 'చీకటి ఖండాన్ని ఐరోపా దేశాలెలా పంచుకున్నాయో, ఇప్పుడు పరిశీలిద్దాం.

## 12.6.1 ఇంగ్లాండ్

### 12.6.1.1 ఈజిప్ట్ – సుడాన్

నెపోలియన్ బోనాపార్ట్ పతనం, ఈజిప్ట్‌పై బ్రిటన్ ప్రభావం, ఇంగ్లాండ్‌ను శక్తివంతమైన సామ్రాజ్యవాద దేశంగా మార్చివేశాయి. మొహమ్మద్ అలీ చనిపోయిన తరువాత, ఈజిప్ట్‌లో రాజకీయమైన అలజడులు చెలరేగాయి. ఇస్మాయిల్ పాషా పరిపాలించే కాలంలో మెడిటరేనియన్ సముద్రాన్ని ఎర్ర సముద్రంలో కలిపే సూయజ్ కాలువ త్రవ్వకం, 1869లో ఫ్రెంచి ఇంజనీర్ ఫెర్డినాండ్ డిలెసెప్స్ పర్యవేక్షణలో పూర్తయింది. రైల్వేలు, తంతి తపాలాలను ప్రవేశపెట్టడంతో, ఈజిప్ట్ ఆధునికతను సంతరించుకొంది. వీటన్నిటికీ ఈజిప్ట్ భారీ మొత్తాలను, ఇతర ఐరోపా పెట్టుబడిదారుల నుండి అప్పుగా తీసుకొంది. అప్పు తీర్చడం కోసం ఇస్మాయిల్ పాషా సూయజ్ కంపెనీలో తనకున్న షేర్లను అమ్మ నిశ్చయించుకున్నాడు. బ్రిటీష్ ప్రధాని డిస్రైలి, సూయజ్ కాలువ ప్రాముఖ్యతను గుర్తించిన వాడై, అవకాశాన్ని చేజిక్కించుకొని, షేర్లన్నింటినీ కొనేశాడు. ఈ విధంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌ల 'ఇద్దరి ఆధిపత్యం' సూయజ్ కాలువపై 1879లో స్థిరమై, 1883 దాక కొనసాగింది. 1882లో ఈజిప్ట్‌లో తిరుగుబాటు మొదలైంది. అలెగ్జాండ్రియాలో కొంతమంది ఐరోపా వాసులను హత్య చేయటం జరిగింది. వెంటనే ఆంగ్లేయులు, ప్రతిచర్యను గైకొన్నారు. బ్రిటీష్ సైన్యం ఈజిప్ట్ నాక్రమించుకొంది. ఆ విధంగా 1883 కల్లా, ఆంగ్లేయులు ఈజిప్ట్‌కు యజమానులై కూర్చున్నారు.

సుడాన్ ఈజిప్ట్‌లోని ఒక రాష్ట్రం. 1879లో సుడాన్ ప్రజలు తాము మెహది లేక నాయకుడుగా భావించే మహమ్మద్ అహ్మద్ ఆధ్వర్యంలో, ఈజిప్ట్ పాషాకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశాడు. 1885లో సుడాన్‌లోని బ్రిటీష్ సైన్యాధికారి గార్డన్, మెహది చేతిలో చుట్టుముట్టబడి, ఓడిపోయాడు. సుడాన్ యొక్క ఈజిప్ట్, బ్రిటీష్ రక్షకులు చంపబడ్డారు. గార్డన్ కూడ చంపబడ్డాడు. తరువాత 1898లో, జనరల్ కిచ్‌నర్ చేతిలో సుడాన్ ఓడిపోయింది. సుడాన్ ఇంగ్లీష్ వారి రక్షక రాష్ట్రంగా (Protectorate) గా మారిపోయింది. ఈజిప్ట్‌లోను, సుడాన్‌లోను ఇంగ్లీషు వారు పొందిన విజయాలు, వారి దృష్టిని ఆఫ్రికాలోని మిగతా భూభాగాల వైపు మళ్ళించింది.

### 12.6.1.2 దక్షిణ ఆఫ్రికా

బ్రిటన్ దక్షిణ ఆఫ్రికాలోని అన్ని వలస స్థావరాలను క్రమక్రమంగా హస్తగతం చేసుకొంది. గుడ్‌హోప్ అగ్రానికి చేరువగానున్న కేప్ వలస స్థావరం, మొదట్లో డచ్చివారిది. తరవాత అది నెపోలియన్ చేతుల్లోకి పోయింది. నెపోలియన్ పతనమైన తరువాత, దాన్ని ఇంగ్లాండ్ కొన్నది. స్థావరంలో ఇంకానున్న పాతడచ్చి నివాసితు (settlers) లను బోయర్లు అని పిలుస్తారు. మొదట్నుంచీ బోయర్లు, ఇంగ్లీష్ వారి మధ్య సంబంధాలు సరిగాలేవు. అందువల్ల బోయర్లు ఉత్తరంగా వలసపోయి, 'ట్రాన్స్‌వాల్', 'ఆరంజ్ స్వతంత్రరాజ్యం' అనే వలస స్థావరాల నేర్పరచుకొన్నారు. అయితే, బ్రిటీష్ వారికీ, బోయర్లకూ, దేశీయ తెగలవల్ల ప్రమాద మేర్పడగా, బ్రిటీష్ వారు నేటాల్‌నూ, కొత్తబోయర్ స్థావరాలను తమ స్థావరాలతో కలుపుకొన్నారు. ఇది 1881, 1902లో జరిగిన రెండు బోయర్ యుద్ధాలకు దారితీసింది. ఆ యుద్ధాల్లో బ్రిటీష్‌వారు బోయర్లను ఓడించారు. 1909లో ఇంగ్లీష్, డచ్చి స్థావరాలు సంఘటితమై, బ్రిటిష్‌వారి అధీనంలో 'దక్షిణ ఆఫ్రికా యూనియన్'గా వెలువడినై.

BRAOU

### 12.6.1.3 ఇతర స్థావరాలు

ఈజిప్ట్, సుడాన్, దక్షిణ ఆఫ్రికాలనే కాక, బ్రిటన్, జాంజిబార్, ఉగాండా, గోల్డ్‌కోస్ట్, న్యాసాలాండ్, రొడీషియా, బ్రిటిష్ తూర్పు ఆఫ్రికాలను కూడ సంపాదించింది. మొత్తం మీద ఆఫ్రికాలో పెద్దభాగాన్ని, ఇంగ్లాండ్ సంపాదించింది. దీని స్థావరాలు, గుడ్‌హోప్ అగ్రం నుండి కైరో (ఈజిప్ట్) వరకు వ్యాపించాయి.

### 12.6.2.1 ఫ్రాన్స్

ఫ్రెంచివారు ఆఫ్రికా పశ్చిమ తీరంలో అప్పటికే కొన్ని స్థావరాల నేర్పరచుకొన్నారు. అయితే, వారు వాటితో తృప్తిపడలేదు. తమ ప్రభావాన్ని సహారాగుండా, ఉత్తరతీరం వైపుగా పెంచుకోవాలని చూసారు. ముఖ్యంగా అల్జీరియా, ట్యూనీషియాలపై వారి కళ్ళు పడ్డాయి.

### 12.6.2.1 1847లో అల్జీరియాపై విజయం

లూయీ ఫిలిప్పే ఆధ్వర్యంలో ఫ్రెంచివారు, అల్జీరియాపై విజయాన్ని సాధించారు. అల్జీరియా పైరేట్‌లు (సముద్రపు దొంగ) 'బార్బరీ కార్‌సైర్స్'లను అణచే నెపంతో, అడుగు పెట్టి, 1847 కల్లా అల్జీరియా పూర్తిగా హస్తగతం చేసుకొన్నాడు.

### 12.6.2.2 1881 ట్యునీషియా

ట్యునీషియాపై ఫ్రెంచి, ఇటలీ వారి ఇద్దరి కండ్లూ పడ్డాయి. ఫలితంగా, వారిద్దరూ తీవ్రమైన విరోధులయ్యారు. ట్యూనిస్ అభివృద్ధికై, ఫ్రాన్స్ చాలా డబ్బు పెట్టుబడి పెట్టింది. ట్యూనిస్ పరిపాలన లంచగొండులు, అసమర్థుల చేతుల్లోవుంది. అందువల్ల, ఫ్రెంచివారి అప్పు తీరుతుందనే ఆశ లేదు. పరిపాలనను సక్రమమార్గంలో పెట్టాలనే మిషతో, ఫ్రాన్స్, ఇటలీలు ట్యునీషియా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలుగచేసుకున్నారు. 1878లో జరిగిన బెర్లిన్ కాంగ్రెస్ సమావేశంలో బిస్మార్క్, ట్యునీషియాను ఫ్రాన్స్ ఆక్రమించవచ్చుని సూచననిచ్చాడు. 1881లో ఫ్రాన్స్ ట్యునీషియానాక్రమించింది. దాన్ని తన రక్షణలోని రాష్ట్రంగా ప్రకటించింది. మే 12, 1881న జరిగిన 'బార్డో' ఒప్పందం ప్రకారం, పెద్ద దేశాలన్నీ ట్యునీషియాపై ఫ్రెంచివారి ఆధిపత్యాన్నంగీకరించాయి. అయితే, ఫ్రాన్స్‌కు చిరకాల మిత్రమైన ఇటలీ, విడిపోయింది.

### 12.6.3 ఇటలీ — సోమాలిలాండ్, లిబియాల ఆక్రమణ

ట్యునీషియా వ్యవహారంలో ఫ్రెంచివారి చేతిలో దెబ్బతిన్న ఇటలీ, మొదట్లో బాగా గాయపడింది. అయితే, కుమ్ములాటలో తన భాగం తనూ సంపాదించుకొంది. 1885లో ఇటలీ ఇరిత్రియాను సంపాదించింది. తూర్పు ఆఫ్రికాలోని సోమాలీలాండ్‌ను తన రక్షణలోకి తెచ్చుకొంది. 1911—12లలో ట్రిపోలి, సిరెనైకాల నాక్రమించింది. ఇవి తరువాత ఏకమై, లిబియాగా పిలువబడ్డాయి.

### 12.6.4 జర్మనీ

జర్మనీ 1871లో సంఘటితమైంది. అందువల్ల, వలసస్థావరాల స్థాపనకైన పరుగుపందెంలో వెనకకు పడిపోయింది. మొదట బిస్మార్క్, ఎలాంటి స్థావర విస్తరణనూ వ్యతిరేకించాడు. జర్మనీలో పారిశ్రామికీకరణ తరువాత, ఆ దేశం కూడ ముడిపదార్థాల అవసరాన్ని గ్రహించసాగింది. విదేశీ మార్కెట్‌ల విలువను, పెరుగుతున్న జనాభాకు తగిన స్థావరాలను కల్పించే అవసరాన్నీ, గ్రహించింది. ఇప్పుడు బిస్మార్క్ వలస విధానాన్నవలంబించి, తన దృష్టిని ఆఫ్రికావైపు కేంద్రీకరించాడు. 1885 కల్లా జర్మనీ, టోగోలాండ్, కామరూన్, జర్మన్ నైరుతి ఆఫ్రికా తూర్పు ఆఫ్రికాలను తన రక్షణలోకి తెచ్చుకొంది.

### 12.6.5 బెల్జియం — కాంగో

బెల్జియం రాజు, రెండవ లియోపాల్డ్ శోధకుల, విజ్ఞానశాస్త్రజ్ఞుల అంతర్జాతీయ సదస్సు నొకదానిని 1876లో ఏర్పాటు చేసి, మధ్య ఆఫ్రికా శోధన, నాగరికతలకై ఒక అంతర్జాతీయ సంఘాన్ని నడిపాడు. ఒక అంతర్జాతీయ ఆఫ్రికా సంఘం కూడ ఏర్పాటయింది. దాని శాఖలు చాల దేశాల్లో ఏర్పాటయ్యాయి. స్టాన్లీ ప్రయాణం వలన, ఆఫ్రికా సంఘం వారి దృష్టి కాంగోపై పడింది. కాంగోను పూర్తిగా శోధించాలని నిర్ణయించడమైంది. లియోపాల్డ్ రాజు వ్యక్తిగతంగా ఈ కార్యక్రమంలో ధనాన్ని వెచ్చించడం వల్ల, 'కాంగో స్వతంత్ర రాష్ట్రం' ఆయన వ్యక్తిగతమైన గుత్తాధికారంలోకి వచ్చింది. 1884లో సంఘం, కాంగోను స్వతంత్ర రాష్ట్రంగా గుర్తించింది. మరుసటి సంవత్సరం, లియోపాల్డ్ రాజు కాంగో రాష్ట్రంపై సార్వభౌమాధికారాన్ని పొందాడు.

### 12.6.6 పోర్చుగల్

పోర్చుగల్ కూడ మొజాంబిక్, అంగోలా, గినియాలను సంపాదించింది.

### 12.6.7 స్పెయిన్

ఆఫ్రికా ఆగ్నేయ తీరంలోని మొరాకో ప్రాంతాన్ని, స్పెయిన్ సంపాదించింది.

### 12.6.8 బెర్లిన్ సమావేశం (1884–85)

జర్మనీ, ఫ్రాన్స్, దేశాలు ఆఫ్రికా పరిస్థితులను, ముఖ్యంగా కాంగో సమస్యను చర్చించే నిమిత్తం, బెర్లిన్ సమావేశాన్నేర్పరచాయి. జర్మనీ ఛాన్సలర్ అయిన బిస్మార్క్, సమావేశానికి అధ్యక్షత వహించాడు. సమావేశానికి ఐరోపాలోని అన్నిదేశాలు (స్విట్జర్లాండ్ తప్ప), అమెరికా సంయుక్తరాష్ట్రాలు కూడా హాజరైనారు. సమావేశం కాంగో స్వతంత్ర రాష్ట్రపు స్వతంత్ర ప్రతిపత్తిని గుర్తించింది. బానిసత్వాన్నీ, బానిస వ్యాపారాన్నీ నిర్మూలించాలనీ, కాంగోబేసిన్‌లో వ్యాపార స్వాతంత్ర్య ముండాలనీ, అన్ని దేశాలు అంగీకరించాయి. అయితే, ఈ నిర్ణయాలను అమలుపరిచే యంత్రాంగాన్నేదీ, ఈ సమావేశం ఏర్పాటు చేయలేదు. అందువల్ల, ఒప్పందాల మల్లంఘించడం జరిగింది. బెర్లిన్ సమావేశానంతరం కూడా, ఆఫ్రికాలోనికి చొచ్చుకుపోయే పద్ధతి ఆగిపోలేదు. 1914కల్లా అబిసీనియా, లైబేరియాలు తప్ప, ఆఫ్రికా ఖండాన్నంతా వివిధ ఐరోపా దేశాలు పంచేసుకున్నాయి.

BRAOU

## II మీ అవగాహనను పరీక్షించుకోండి

1. ఆఫ్రికా ఖండంలో ఇంగ్లండ్ ఏ దేశాలను వలసలుగా ఆక్రమించింది.
2. వలస రాజ్యాల స్థాపన పోటీలో, ఫ్రాన్స్, ఆఫ్రికాలో సాధించిన విజయాలను పేర్కొనండి.

## 12.8.0 సంగ్రహంగా

1. సామ్రాజ్యవాదమనగా, ఒక దేశం, మరొక రాజ్యాన్ని గాని అచటి ప్రజలను గాని తమ అధికారానికి లోబడి ఉండేటట్లు చేయడం వలస విధానం వల్ల సామ్రాజ్యవాదం ఏర్పడింది.
2. అనేక ఆర్థిక అంశాలు, ముఖ్యంగా ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థికావసరాలు, రవాణా సౌకర్యాలు పెరుగుదల 1870 నుండి నవ్యసామ్రాజ్యవాదానికి దోహదం చేశాయి.

3. ఆఫ్రికాలో వలసల స్థాపనకై జరిగిన పెనుగులాటలో ఐరోపా దేశాలవారు ఈ క్రింది స్థావరాలను ఆక్రమించారు.

(a) ఇంగ్లండ్ — ఈజిప్ట్ — సూడాన్, దక్షిణ ఆఫ్రికా, జాంజిబార్, యుగాండా, గోల్డ్‌కోస్ట్, నయాసాలాండ్, రొడీషియా మరియు బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా.

(b) ఫ్రాన్స్: అల్జీరియా, ట్యునీషియా

(c) ఇటలీ: సోమాలీలాండ్, లిబియా

(d) జర్మనీ: టొగోలాండ్, కామరూన్, జర్మనీ, నైరుతి ఆఫ్రికా మరియు జర్మనీ తూర్పు ఆఫ్రికా.

(e) బెల్జియం: కాంగో

(f) పోర్చుగల్: మొజాంబిక్, అంగోలా మరియు గెయిరా

(g) స్పెయిన్: మొరాకో

## 12.9 మీ అవగాహనను పరీక్షించుకోండి — జవాబులు

1. సామ్రాజ్య వాదమనగా లోబడి ఉండేటట్లు చేయడం. అది ఒక అధికార స్థాపనా విధానం. ఒక రాజ్యం ఇతర రాజ్యాలపై అధికారాన్ని స్థాపించడాన్ని సామ్రాజ్యవాద మందురు.

2. ఆర్థికాభివృద్ధి — రవాణాసౌకర్యాల పెంపుదల వలస స్థాపనలకై దారితీసిన ముఖ్యకారణాంశాలు.

1. ఇంగ్లండ్ దేశం, ఆఫ్రికా ఖండంలో ఈజిప్ట్, సూడాన్, దక్షిణ ఆఫ్రికా, జాంజిబార్, ఉగాండా, గోల్డ్‌కోస్ట్, నయసాలాండ్, రొడీషియా, బ్రిటిష్ తూర్పు ఆఫ్రికాలను, వలసలుగా ఆక్రమించింది.

2. అల్జీరియా, ట్యునీషియా.

## 12.10 పరీక్షా నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ఐరోపీయ వలసవాదం సామ్రాజ్యవాదానికెలా దారితీసిందో తెలుపండి.

2. నవ్య సామ్రాజ్యవాదమంటే ఏమిటి? 1870 నుండి అది వృద్ధిపొందుటకు గల కారణాలను పేర్కొనుము.

3. ఆఫ్రికా 'చీకటిఖండ'మని ఎందుకు పరిగణించబడింది? అది ఎలా శోధించబడింది?

4. ఐరోపా రాజ్యాలలో 'ఆఫ్రికా కొరకు పెనుగులాట'ను, దాని ప్రభావాలను, విమర్శనాత్మకంగా పరిశీలించుము.

II క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. సామ్రాజ్యవాదమంటే అర్థమేమిటో వివరీకరించుము.

2. ఈజిప్ట్, సుడాన్‌లను బ్రిటన్ ఎలా ఆక్రమించుకొంది.

3. ఆఫ్రికా ఫ్రాన్స్ సాధించిన సైనిక విజయాలను వర్ణింపుము.

BRAOU




AFRICA IN 1890

## 12.11 ఉపయుక్త గ్రంథాలు


1. *Gooch G.P.* : *History of Modern Europe, 1878-1919*
2. *Hayes C.J.H.* : *The History of Modern Europe, Vol. I-Upto 1870 & Vol.II-Since 1870*
3. *Hazen C.D.* : *Europe Since 1815*
4. *Marriot J.A.R.* : *The Eastern Question*
5. *Marriot J.A.R.* : *A History of Europe from 1815 to 1939*
6. *Taylor A.J.P.* : *The Struggle for Mastery in Europe (1848-1918)*


కె.వి.యస్. నర్సయ్య.

BRAOU

# పాఠం: 13 – ఆసియాపై సామ్రాజ్యవాద ప్రభావం

విషయసూచిక


13.0 లక్ష్యాలు

13.1 పరిచయం

13.2 1850కి పూర్వం, ఆసియా, ఐరోపాల సంబంధాలు

13.3 1850 తర్వాత ఆసియా – ఆసియాలో ఐరోపాదేశాల ప్రాభల్యం

13.3.1 దూరప్రాచ్యం

13.3.2 జపాన్

13.3.2.1 జపాన్ ఐరోపీకరణ

13.3.2.2 జపాన్ సామ్రాజ్యవాదం

13.3.3 చైనా సామ్రాజ్యం

13.3.3.1 ఐరోపా దురాక్రమణ

13.3.3.2 అమెరికా ఓపెన్ డోర్ విధానం

13.3.3.3 ప్రతిచర్య – సంస్కరణలు

13.3.3.4 బాక్సర్ తిరుగుబాటు 1889 1901

13.3.3.5 చైనా విప్లవం 1911 12

13.3.4 భారతదేశం – పరిపాలన రాజు చేతిలోకి పోవటం

13.3.4.1 భారత దేశంపై బ్రిటిష్ వారి అధికారం

13.3.5 పయాం – పర్షియా తదితర రాజ్యాలు

13.4.0 సామ్రాజ్యవాద ఫలితాలు

13.4.1 ఆధునీకరణ

13.4.2 ఆర్థిక దోపిడి

13.4.3 జాతివివక్షత

13.4.4 ఇతర ఫలితాలు

13.5.0 సంగ్రహంగా

13.6.0 మీ అవగాహన పరీక్షించుకొండి – జవాబులు

13.7.0 పరీక్ష – నమూనా ప్రశ్నలు

13.8.0 ఉపయుక్త గ్రంథాలు


## 13.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు ఈ క్రింది విషయాలను తెలుసుకోగలగాలి.

1. 1850 తర్వాత పాశ్చాత్య రాజ్యాలు, ఆసియాలో, వలసలను స్థాపించడాన్ని వివరించగలగాలి.
2. ఆసియాలో సామ్రాజ్యవాద ఫలితాలను విశ్లేషించగలగాలి.

## 13.1 పరిచయం

ప్రపంచంలోని అన్ని ఖండాల్లోకీ బాగా పెద్దది, ఆసియాఖండం. దీంట్లో, ఐదు పెద్ద ప్రదేశాలున్నాయి. 1)



B R A O U

సోవియట్ ఆసియా 2) దూరప్రాచ్యం (చైనా, జపాన్) 3) ఆగ్నేయ ఆసియా 4) దక్షిణ ఆసియా 5) నైఋతి ఆసియా, లేక మధ్యప్రాచ్యం. ఈ ఖండంలో జనాభా కూడా ఎక్కువ. ఆసియా ఖండంలోని చాలా ప్రదేశాలు వెనుకబడి వున్నాయి. ప్రజల్లో అధిక సంఖ్యాకులు, భూమిలేని వ్యవసాయ కూలీలు, విద్యాశూన్యులు, భావాలను చెప్పలేనివారు. పైగా తరతరాలుగా బీదతనం, మూఢవిశ్వాసాలు, రోగాలతో పీడింపబడ్డారు. బ్రతుకు పోరాటం, ఆసియా ఖండపు ముఖ్యలక్షణం. ఇది అందరికీ తెలుసు—ఆసియా ఖండమంటే బీదతనమనీ, నిరక్షరాశ్యతనీ, రోగపూరితమనీ, జనాభావత్తిడి కలిగినదని. అయినప్పటికి, పురాతన కాలంలో ప్రపంచంలోని ఇతర దేశాలపై తన సాంస్కృతిక ఆధిక్యతను నిలబెట్టుకొంది, ఆసియాఖండం. ప్రపంచ తొలి నాగరికతలిచ్చటే ప్రభవించాయి. అవే—మెసపుటోమియా, సింధులోయ, చైనా నాగరికతలు, ఆసియా నాగరికత ప్రాచ్య, పాశ్చాత్య నాగరికతలకు మూలకందం. ప్రపంచంలోని గొప్ప మతాలన్నీ—హిందూమతం, బౌద్ధ మతం, యూదుమతం, జొరాష్ట్రియన్ మతం క్రైస్తవ మతం, ఇస్లాం, కన్ఫ్యూషియస్ మతం—ఆసియాలోనే ప్రభవించాయి.

## 13.2 1850కి పూర్వం ఐరోపా ఖండంతో ఆసియాకు గల సంబంధాలు

క్రీ.శ. 1453లో ఆటోమన్ టర్క్‌లు కాన్‌స్టాంట్‌నోపిల్ పట్టణాన్ని పట్టుకోవటంతో, ఐరోపాలో నూతన శకానికి నాంది పలికింది. కొత్త యుగపు లక్షణాల్లో ఒకటి ఆ కాలంలో జరిగిన భౌగోళిక ఆవిష్కరణలు. క్రీ.శ. 1498లో పోర్చుగీస్ నావికుడైన వాస్కోడిగామా భారతదేశానికి కొత్త నౌకామార్గాన్ని కనిపెట్టటంతో, ఆసియాతో ఐరోపాకు ప్రత్యక్ష సంబంధాలు మొదలయ్యాయి. ఆసియాతో ప్రత్యక్ష వ్యాపార సంబంధాలను స్థాపించిన మొదటి దేశం, పోర్చుగల్. వ్యాపార సంబంధాలు, వలస స్థావరాల స్థాపనకు దారితీశాయి. పోర్చుగీస్ వ్యాపారులు ఇండియా, శ్రీలంక, సుమత్రా, చైనా, జావా, జపాన్‌లలో వర్తక కేంద్రాల నేర్పాటు చేశారు. కొత్త ప్రదేశాలను కనుక్కోవాలని శోధన సాగించిన దేశం, పోర్చుగల్ ఒక్కటేకాదు. స్పెయిన్, ఇంగ్లాండ్, హాలెండ్, ఫ్రాన్స్ దేశాలు కూడా ఈ పనిని చేపట్టాయి. 16వ శతాబ్దాంతానికి ఆసియా ఖండానికి మార్గం, రాజమార్గమయింది. వ్యాపారస్తులతో క్రైస్తవ మిషనరీలొచ్చారు. దేశ ప్రజలను ఒక ప్రక్క క్రైస్తవ మిషనరీలు తమ మతంలోనికి మార్చుతుండగా, పాశ్చాత్య వ్యాపారులు, వుద్యోగులు మరో ప్రక్క దేశవాసుల క్షేమాన్ని ఏమాత్రం ఆలోచించకుండా వారినుండి వీలైనంత ధనాన్ని రాబట్టుకోవడం మొదలెట్టారు. 18వ శతాబ్దాంతానికి ఫ్రెంచివారిని వెళ్ళగొట్టి, భారతదేశంలో ఇంగ్లాండ్ గుత్తాధిపత్యాన్ని (monopoly) సాధించింది. జపాన్, చైనాలో కొన్ని సదుపాయాలను (concession) కూడ సంపాయించ ప్రయత్నించింది. ఫ్రెంచి మిషనరీలు, వ్యాపారులు ఇండో చైనాలో తమ స్థావరాల నేర్పాటు చేశారు. పోర్చుగీస్‌వారు కష్టంమీద భారతదేశంలో తమ భూభాగాలను—గోవా, డయ్యూడామన్‌లను, హాంగ్‌కాంగ్ సమీపంలోని మాకో ద్వీపాన్ని—నిలబెట్టుకోగలిగారు. డచ్చి (హాలండ్) వారు తూర్పు ఇండియా దీవులను, జపాన్‌లో నాగసాకి అఖాతంలోని దెషిమా ద్వీపాన్ని స్వాధీనపర్చుకున్నారు. 19వ శతాబ్ది తొలిదశలో, 1839—1842ల మధ్య జరిగిన నల్లమందు యుద్ధాల ద్వారా విదేశీయులు చైనాలో ప్రవేశించారు. 19వ శతాబ్ది మధ్యదాకా, ఈ సంబంధం ముఖ్యంగా వ్యాపార పరమైంది. రాజకీయ సంబంధాలు తరువాతే వచ్చాయి. సంస్కృతిపరంగా నిజమైన పాశ్చాత్యీకరణ జరగలేదు. అధిక సంఖ్యాకమయిన ఆసియా సమాజం, జనాభా, తమతమ సంకీర్ణ సంస్కృతిలో నిశ్చలంగా వుండిపోయాయి. పాశ్చాత్య వ్యాపారుల మిషనరీల, ఉనికి వాటినేమి ప్రభావితం చేయలేక పోయింది.

## 13.3 1850 తరువాత ఆసియా—ఆసియాలో ఐరోపా దేశాల ప్రాబల్యం

ఓ కొత్త ఐరోపా సామ్రాజ్యవాదం ఊపిరి పోసుకుని, 19వ శతాబ్ద ద్వితీయార్థంలో ఆసియాలో ప్రవేశించింది.



BRAOU

ఆ సమయంలో, ఆసియాలో, ఐరోపాదేశాల ప్రభావం విస్తృతమై, వేగాన్ని పుంజుకొంది. పారిశ్రామిక విప్లవం దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళింది. ముడి పదార్థాల సేకరణకూ, తయారయిన వస్తువుల అమ్మకానికీ, మిగులు మూలధనాన్ని పెట్టుబడి పెట్టటానికీ, అనువైన వలస స్థావరాలకై, ఆసియాలో కూడా, పారిశ్రామికీకరణ సాధించిన ఐరోపాదేశాల మధ్య, కుమ్ములాట మొదలైంది. ఇప్పుడాదేశాలు పరిమిత తీర వ్యాపారంతోను వ్యాపార సంబంధాలతో తృప్తిపడేస్థితిలో లేవు. ఆసియా రాజ్యాలపై తమ ఆధిపత్యాన్ని స్థాపించ ప్రయత్నించాయి. అప్పటికే పారిశ్రామికరణ జరిగి, పురోభివృద్ధి గాంచిన ఐరోపా దేశాలు, సైనిక, నౌకాధిపత్యాలను కలిగి వున్నాయి. ఆసియా పరిపాలకులను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు, తగిన ఆర్థిక సములు కూడ నాటికున్నాయి. మనం ఇప్పుడు ఆసియా ఎలా ఐరోపా ఆధిక్యతను ఎర అయిందో పరిశీలిద్దాం.

1876 నాటికల్లా బ్రిటన్ భారతదేశాన్ని స్వాధీనపర్చుకొని, బ్రిటీష్ సామ్రాజ్యంలో అదొక భాగంగా ప్రకటించింది. 1880లో బర్మా, బెలూచిస్తాన్‌లు భారత సామ్రాజ్యంలో కలిసిపోయాయి. ఆగ్నేయ ఆసియాలో సింగపూర్, మలక్కా, బోర్నియా ద్వీపాలు ఆక్రమించబడ్డాయి. నైఋతి ఆసియాలో ఏడెన్, కువైట్‌లను సంపాదించటమే కాక, దక్షిణ పర్షియాపై బ్రిటన్ తన పలుకుబడిని స్థాపించుకుంది. చైనా నుండి బ్రిటన్, హాంగ్‌కాంగ్‌ను సంపాదించింది. టిబెట్‌పై అధికారాన్ని స్థాపించింది. 20వ శతాబ్దపు ప్రారంభానికల్లా, ఆసియాల్లో మూడవవంతు జనాభాను గ్రేట్‌బ్రిటన్ పరిపాలించసాగింది. ఫ్రాన్స్, ఇండో చైనాను సంపాదించటమే కాక భారతదేశంలో కొన్ని వర్తక కేంద్రాలను కూడ పొందింది. సయామ్, చైనాలపై తన ప్రభావాన్ని పలుకుబడిని స్థాపించుకొంది. 1914 కల్లా, ఫ్రాన్స్ కూడా ఆసియాలో పెద్ద జనాభాను (అధికాంశం బౌద్ధులు) పరిపాలించసాగింది. హాలండ్ ప్రభుత్వం, డచ్ ప్రాచ్య భారత సామ్రాజ్యాన్ని, సుమత్రా జావా, సెలిబస్ దీవులను, బోర్నియాలో రెండువంతులను, కొత్త గినియాను సంపాదించింది. చాలామంది ఆసియావాదులు — వారిలో అధికాంశం మహమ్మదీయులు డచ్చివారిచే పరిపాలించబడినారు. పోర్చుగల్ భారతదేశంలో ఇంకా కొన్ని వర్తక స్థావరాలను, చైనాలో మకావో రేవుపట్టణాన్ని, తన ఆధీనంలో వుంచుకొంది. జర్మని 1880లో కొత్త ఈశాన్య గినియాను సంపాదించింది. చైనా నుండి కియాషా రేవును లీజు (అద్దె)కు తీసుకొంది. రష్యా సైబీరియాను స్వాధీనపర్చుకొని, తుర్కిస్తాన్, పడమర మధ్య ఆసియా గుండా, భారతదేశ హద్దుల వరకూ సాగింది. బ్రిటన్‌తో ఒప్పందం చేసుకుని, ఉత్తర పర్షియాపై తన పలుకుబడిని, ప్రభావాన్ని చూపనారంభించింది. ఇందులో ఆసక్తికరమయిన విషయం — అమెరికా సంయుక్త రాష్ట్రాలు (U.S.A.) కూడ ఆగ్నేయ ఆసియాలో, పసిఫిక్ తీరంలో భూభాగాలు కైవసం చేసుకోవటానికి, ఐరోపా దేశాలతో చేతులు కలిపింది. స్పానిష్ — అమెరికన్ యుద్ధం (1898)లో విజయాన్ని సాధించిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆసియా ఖండానికి దగ్గరగా వున్న ఫిలిప్పైన్స్ దీవులను సంపాదించింది.

### 13.3.1 దూర ప్రాచ్యం

ఈ విధంగా 20వ శతాబ్ది ప్రారంభానికల్లా, ఐదు భాగాల్లో మూడోవంతు, ఆసియాను ఐరోపా దేశాలు (అమెరికాతో సహా) హక్కు భుక్తం చేసుకున్నాయి. కాని, ఆసియాల్లో రెండు పెద్ద భాగాలు వీరి వాతబడకుండా, స్వతంత్రంగా వున్నాయి. అవి దూరప్రాచ్యంలోని చైనా, జపాన్, సయాం దేశాలు, మధ్య ప్రాచ్య ప్రాంతాలయిన ఒటోమన్ సామ్రాజ్యం, పర్షియా, ఆఫ్ఘనిస్తాన్, అరేబియాలు, ఈ దేశాలన్నీ, పాశ్చాత్యుల భౌతిక నాగరికతపట్ల సమ్మోహితులయినప్పటికీ, ఇవి పూర్తిగా ఐరోపా ఆధిక్యతకు లోబడలేదు.

### 13.3.2 జపాన్

'జపాన్' అన్నమాట 'ఉదయిస్తున్న సూర్యుడు' అనే అర్థాన్నిచ్చే, చైనా భాష పదసముచ్చయాన్నుండి



BRAOU

వచ్చింది. 1853 దాకా జపాన్ చాలా వెనుకబడిన దేశం. ఇతరులతో సంబంధం లేకుండా ఒంటరిగా కాలం వెళ్ళబుచ్చుతున్న దేశం. జపాన్ దేశ చట్ట ప్రకారం, విదేశీయులు జపాన్‌పై అడుగిడటానికీ, జపానీయులు ఇతర దేశాలు వెళ్ళటానికి వీలులేదు. చట్టప్రకారం నిషేధించబడినాయి. ముఖ్యంగా 1638 నుండి 1853 వరకు, జపాన్‌తో ఐరోపాకు, ఐరోపాతో జపాన్‌కు ఎలాంటి సంబంధాలు లేవు. నౌకా దాడి ఫలితంగా జపాన్, పాశ్చాత్య ప్రభావానికి లోనయింది. 1853లో కమ్మొడోర్ మాథ్యూపెర్రీ నాయకత్వంలో అమెరికా నౌకాదళం, జపాన్ సముద్రతీరానికి వెళ్ళి, జపాన్ రేవులు అమెరికా వ్యాపారార్థమై, తెరవబడాలని కోరింది. పెర్రీ తీసుకువచ్చిన నాలుగు పెద్ద యుద్ధ నౌకలను, అతడు వారికి చూపిన ప్రదర్శన వస్తువులను, అతని నౌకలోని ఫిరంగులను చూసి, జపనీయులు సమ్మోహితులయ్యారు. వారు పాశ్చాత్య పారిశ్రామిక నాగరికత, ఆధిక్యతలను గుర్తించారు. 1854లో జపాన్ రాజు అమెరికాతో ఒక ఒప్పందాన్ని చేసుకొన్నాడు. దాని ప్రకారం, జపాన్ ఇద్దరు అమెరికా వ్యాపారులు, రెండు జపాన్ రేవులను సందర్శించ ననుమతినిచ్చింది. వెంటనే బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, హాలెండ్, రష్యా తమ తమ నౌకాదళాల నంపి, అమెరికాలాగానే రేవుల సందర్శించ ననుమతి పొందాయి. పాశ్చాత్యులు జపాన్‌తో అడుగిడటంతో జపాన్‌లో అంతఃకలహం మొదలైంది. పురోగామివాదులు, జపాన్ పాశ్చాత్యీకరణను సంధించాలన్నారు. యథాతథ స్థితివాదులు (Conservatives) దాన్ని అసహ్యించుకున్నారు. దీని ఫలితమే, 1867–68లో వచ్చిన జపాన్ విప్లవం. విప్లవంలో పురోగామివాదులు విజయం సాధించటంతో జపాన్ రూపురేఖలు పూర్తిగా మార్పును పొందాయి. ప్రభుత్వాన్ని నడిపిన షోగునేట్ భూస్వామ్య వ్యవస్థ తొలగించబడింది. యువకుడూ, సమర్థుడూ అయిన ముట్సూహిటో చక్రవర్తి, జపాన్‌కు పేరుకే గాక, నిజమైన రాజుగా కూడ నియమితుడయ్యాడు.

## 13.3.2.1 జపాన్ ఐరోపీకరణ

ముట్సూహిటో (1867–1912) కాలంలో, జపాన్ శీఘ్రంగా పాశ్చాత్యీకరణను సాధించింది. తన దేశాన్ని పాశ్చాత్య పద్ధతుల ప్రకారం తిరిగి మార్పుచేయుట ప్రారంభించాడాయన. 1868 తరువాతి దశాబ్దాల్లో, జపాన్ శీఘ్రంగా మార్పును పొందింది. 1871లో భూస్వామ్య వ్యవస్థ తొలగించబడింది. యువకులయిన జపానీయులను అమెరికా, ఐరోపాలకు చదువునిమిత్తం పంపడం జరిగింది. విదేశీయులను, ముఖ్యంగా ఐరోపావార్ని, అమెరికా వార్ని, జపాన్ ఆహ్వానించింది. క్రైస్తవ మిషనరీలపట్ల మత సహనం చూపబడింది. విదేశీ వ్యాపర సంబంధాలకు ప్రోత్సాహం లభించింది. దేశంలోని రాజకీయ, విద్యా, సైనిక, ఆర్థిక, పారిశ్రామిక సంస్థల నాధునికంచేసే సమయంలో, పాశ్చాత్యుల భావాలను, వారి నమూనాలను జాగ్రత్తగా పరిశీలించటం జరిగింది. పరిపాలనా యంత్రాంగానికి పూర్తి మరమ్మత్తు అయింది. ప్రజలకు ప్రజాస్వామ్యయుత రాజ్యాంగ మివ్వబడింది. టోక్యో, క్యోటోలలో విశ్వవిద్యాలయాల స్థాపన జరిగింది. ప్రాథమిక విద్యకు బహుళ ప్రచారం లభించింది. పాశ్చాత్య పద్ధతిలో పబ్లిక్ స్కూల్ వ్యవస్థ ఏర్పాటయింది. జపాన భౌతికంగా కూడా గొప్ప నాగరికతను, అనతికాలంలో సాధించింది 1872లో మొదటి రైల్వేలైన్ టోక్యో నుండి యోకోహామా వరకు వేయబడింది. 1888 కల్లా జపాన్, రైలు రవాణా సౌకర్యాన్ని సమృద్ధిగా సాధించింది. సైన్యాన్ని, నౌకదళాన్ని పునర్నిర్మించటం జరిగింది. 19వ శతాబ్దంతానికల్లా, జపాన్ సమర్థవంతమైన సైనిక, నావికా బలాన్ని సమకూర్చుకోగలిగింది. పరిశ్రమలు స్థాపించటానికి, ముఖ్యంగా పట్టు, ప్రత్తి పరిశ్రమలు స్థాపించ, ప్రభుత్వం ప్రోత్సాహపరిచింది. అవసరమైన మూలధనాన్ని కూడా ప్రభుత్వం యిచ్చింది అనతికాలంలోనే, జపాన్‌లో అధిక సంఖ్యలో కర్మాగారాలు నెలకొన్నాయి. అధికోత్పత్తిని సాధించటంలో పాశ్చాత్య కర్మాగారాలతో పోటీపడసాగాయి. 20వ శాతాబ్దపు మొదటి దశాబ్దానికల్లా, అమెరికా, ఐరోపాల స్థాయిలో జపాన్ శీఘ్రంగా పారిశ్రామీకరణను సాధించింది.

## 13.3.2.2 జపాన్ సామ్రాజ్యవాదం

ఇలా శీఘ్రంగా ఐరోపీకరణను సాధించటంతో, జపాన్ ప్రపంచ రాజ్యాల్లో తానూ పెద్ద శక్తిగా మారాలని కలలు

కొనసాగింది. వస్తూత్పత్తిచేస్తూ, వ్యాపారంలోకి దిగిన జపాన్ తన వ్యాపారాన్ని, భూభాగాలను విస్తరింపచేయాలని చూసింది. దాని మిగులు జనాభాకై, జపాన్‌కు ఖాళీభూములు కావాల్సి వచ్చాయి. తన కర్మాగారాలకు ముడిపదార్థాలు, తయారైన వస్తువులకు మార్కెట్లూ కావల్సివచ్చాయి. ఈ కారణాలన్నీ జపాన్ సామ్రాజ్యవాద విధానావలంబింప చేశాయి.

పాశ్చాత్య దేశాలవలె, జపాన్ కూడా చైనాలో భూభాగాలకై ప్రయత్నించింది. తొలి 1890లలో, జపాన్, చైనా వ్యవహారాల్లో తీవ్రంగా జోక్యం చేసుకోవటం మొదలెట్టింది. జపాన్ సామ్రాజ్యవాదానికి, కొరియా లక్ష్యమైంది. 1894లో చైనా – జపాన్ యుద్ధం జరిగింది. జపాన చైనాను ఓడించింది. 1895లో జరిగిన షిమోనోసెకి ఒడంబడిక ప్రకారం, చైనా జపాన్‌కు కొరియాను ధారాదత్తం చేసింది. ఆర్థర్ రేవుతోపాటు, లియాటుంగ్ ద్వీపకల్పాన్ని, ఫార్మోజా ద్వీపాన్ని కూడ యిచ్చింది. జపాన్ ఓ బలవంతమైన ప్రాచ్య, సైనిక దేశంగా, ప్రాచ్యంలో శక్తివంతమైన పోటీదారుగా తయారవటం, పాశ్చాత్య దేశాలు గమనించాయి. ఈ జపాన్ శీఘ్రోన్నతికీ భయకంపితులైన రష్యా, జర్మనీ, ఫ్రాన్సులు చైనా ఐక్యతను పరిరక్షించే ఆపద్బాంధవులుగా దర్శనమిచ్చి– జపాన్‌పై వత్తిడి తెచ్చి, ఆర్థర్ రేవును, లియాటుంగ్ ద్వీపకల్పాన్ని, బలవంతంగా చైనాకిప్పించారు. తరువాత 1898లో, రష్యా ఆ ద్వీప కల్పాన్ని, ఆర్థర్ రేవుతో సహా తన వశమొనర్చుకొన్నది. అందువల్ల, జపాన్ రష్యాపై పగతీర్చుకోవాలని నిర్ణయించుకొన్నది.

జపాన్ రష్యాతో యుద్ధానికై చాలా జాగ్రత్తగా సన్నద్ధమైంది. 1902లో జపాన్, బ్రిటన్‌తో మిత్రపక్షపు ఒడంబడికను కుదుర్చుకొంది. దీన్నే ఆంగ్లో జపాన్ మైత్రి అంటారు. ఇంతలో రష్యా మంచూరియాను ఆక్రమించి, తన సైన్యాన్ని కొరియా సరిహద్దుల వైపుగా నడిపింది. ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1904లో జపాన్ రష్యాపై యుద్ధ ప్రకటన చేసింది. 1904–1905లో జరిగిన రష్యా, జపాన్‌ల యుద్ధం చాల కొద్దికాలం మాత్రమే సాగింది. జపాన్ విజయాన్ని సాధించింది. ఓడిపోయిన రష్యా, శాంతిస్థాపనకై ప్రార్థించింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు మధ్యవర్తిగా 1905లో పోర్ట్స్‌మౌత్ సంధి జరిగింది. దీని ప్రకారం రష్యా జపాన్‌కు ఆర్థర్ రేవును, లియాటుంగ్ ద్వీపకల్పాన్ని తిరిగి యిచ్చివేసి, కొరియాను జపాను పలుకుబడికి లోనైన దేశంగా గుర్తించింది. కొరియా, మంచూరియాల అంతరంగిక విషయాల్లో, తాను కల్పించుకోనని రష్యా ఒట్టు పెట్టుకొంది. తరువాత 1910లో, జపాన్, కొరియాను తనలో కలుపుకొంది. ఆ విధంగా సంపాదించిన ఆ ప్రదేశం, తనకు కావల్సిన ముడిపదార్థాలను సమకూర్చేందుకూ, జపాన్ వస్తువులకు మార్కెట్‌గాను, జపాన్ పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టేందుకు అనుకూలరంగంగా అవటంవల్ల, అది జపాన్‌కు చాలా విలువయినదయింది. రష్యా–జపాన్ యుద్ధానంతరం, జపాన్ శీఘ్రగతిలో పారిశ్రామిక రంగంలో, సైనిక, నావికా రంగాల్లోను అభివృద్ధిని సాధించింది. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ మిత్ర పక్షాలను సమర్థించింది. యుద్ధానాంతరం జపాన్, గణుతింప తగిన శక్తిగా గుర్తింపు పొందింది. శాంతి ఒడంబడికలను తయారుచేసిన ఐదు పెద్ద దేశాల్లో జపాన్‌కూ స్థానం లభించింది.

## 13.3.3 చైనా సామ్రాజ్యం

చైనా సామ్రాజ్యం చాల పురాతనమైనదీ, ప్రపంచంలో ఉన్నత నాగరికత సాధించిన దేశాల్లో ఒకటి. ఇది కూడా, పాశ్చాత్య దేశాలు వ్యాపార మార్కెట్లకై సాగించిన సామ్రాజ్య వాదయుతమైన పెనుగులాటలో, దురదృష్టకరమైన బలిపశువైంది. భూతకాలంలో చైనా సామ్రాజ్యంతో వ్యాపార సంబంధాలు, ఐరోపా దేశాలకున్నాయి. ఆధునిక యుగంలో కూడా, తేయాకు, పట్టు, నూలుబట్టలు, పింగాణీ సామానులాంటి చైనా వస్తువులకు చాలా గిరాకీ వుంది. అయితే, చైనీయులు బీదవారు, వెనుకబడినవారు. బయటి ప్రపంచాన్ని అసహ్యించుకుంటూ, చైనా ఒంటరిగా బ్రతికింది. చైనా సామ్రాజ్యం, ఏ విదేశీయుడు పెకింగ్‌లో స్థిరపడనమతివ్వలేదు. విదేశీయులు ఒకే ఒక్క రేవులో – కాంటన్‌లో – అదీ, సవాలక్ష నిబంధనలతో – వ్యాపారం చేసుకొన అనుమతొసంగినది చైనా. చైనా సామ్రాజ్యం చాలా పెద్దది. ముఖ్య చైనా భూభాగమే



BRAOU

(Chaina Proper) చైనా సామ్రాజ్యంలో అతి ప్రధానమైంది చుట్టూతా, బయటగా మంచూరియా, మంగోలియా, సింకియాంగ్, టిబెట్‌లాంటి రాష్ట్రాలున్నాయి. అంతకుముందు చైనాకు పాశ్చాత్యులతో సంబంధాలున్నా, అవి ప్రాథమికంగా వ్యాపారానికి, మతరంగానికి మాత్రమే పరిమితమయినవి. ఈ పరిచయం వల్ల చైనాలో, ఐరోపీకరణ జరుగలేదు. అయితే, విస్తృతమౌతున్న పాశ్చాత్య సామ్రాజ్యవాదం ముందు, చైనా యిప్పటిలా తన ఒంటరితనాన్ని కొనసాగించుకోలేకపోయింది. ఐరోపాలోని గొప్ప దేశాలు, చైనాను బలవంతంగా బయల్పరచాయి. ఏ ఒక్క బలమైన దేశమూ చైనాను జయించలేదు; కాని, అది మూకవుమ్మడి దోపిడీకి, వలస స్థావరమైంది. ఐరోపా దేశాలు వరుసగా దండయాత్రలు సల్పి, చైనా కొంత భూభాగాన్ని వదులుకునేటట్లుగా, వ్యాపార హక్కులు కల్పించే విధంగా, బలవంతం చేశాయి.

### 13.3.3.1 ఐరోపా దురాక్రమణ

కొత్తగా పారిశ్రామికీకరణ సాధించిన ఐరోపా దేశాల బలవంతంవల్ల, 19వ శతాబ్దంలో చైనా బయటివారికి చోటిచ్చింది. చైనా సామ్రాజ్యంపై 1840లో బ్రిటన్ నడిపిన నల్లమందు యుద్ధాలతో, ఇది మొదలైంది. చైనా ప్రభుత్వం నల్లమందు దిగుమతిని నిషేధించింది. నల్లమందు వ్యాపారంలో లాభాలు పెద్ద మొత్తంలో వుండటంతో, కాంటన్‌లోని బ్రిటిష్ వ్యాపారులు, భారతదేశాన్నుండి చైనాకు నల్లమందు తీసుకురావటం సాగిస్తూనే వున్నారు. చైనా ప్రభుత్వం నల్లమందు అక్రమంగా దేశంలో ప్రవేశించకుండా, చాల కట్టుదిట్టాలు చేసింది. 1839లో దొంగ వ్యాపారాన్ని (Smuggling) అరికట్టటానికై నియమింపబడిన ప్రత్యేక కమీషనర్, 20,000 నల్లమందు పెట్టెలను స్వాధీనంలోకి తీసుకుని, వాటినన్నిటినీ నాశనం చేశాడు. దానిపై, మొదటి నల్లమందు యుద్ధం (1839—42) జరిగింది. చైనీయులు ఘోరపరాజితులయ్యారు. చైనీయులు శాంతిని కోరగా, నాన్‌కింగ్ ఒడంబడిక (1842) జరిగింది. ఈ ఒడంబడిక ఫలితంగా, చైనా చాల పెద్ద మొత్తం నష్టపరిహారంగా యివ్వాల్సివచ్చింది. హాంగ్‌కాంగ్‌ను బ్రిటన్‌కు అప్పగించటమే కాక, కాంటన్‌తో పాటుగా, అమోయ్, నిన్‌పో, ఫూచౌ, షాంఘైలనే నాలుగు రేవులు, బ్రిటిష్ వారి వ్యాపారానికై తెరవబడ్డాయి. చైనాతో చేసుకున్న తమతమ ప్రత్యేక ఒడంబడికల్లో మిగతా పాశ్చాత్య దేశాలు కూడా అమెరికా, ఫ్రాన్స్, బెల్జియం, ప్రష్యా, హాలెండ్, పోర్చుగీస్ సంధులు చేసుకుని, బ్రిటన్‌లాగా అలాంటి హక్కులే పొందాయి. ఈ ఒడంబడికలు, మంచూ ప్రభుత్వ బలహీనతను వెల్లడిచేయటంతో, విదేశీ సామ్రాజ్యవాద దేశాలు ఇంకా చైనా లోపలికి దూర ప్రయత్నించాయి. ఫలితంగా, రెండో నల్లమందు యుద్ధం (1856—60) జరిగింది. 1856లో ఇంగ్లీష్‌వారు, ఫ్రెంచివారు చైనాపై యుద్ధాన్ని ప్రకటించారు. చైనీయులు బ్రిటిష్ జెండాను అగౌరవపర్చారనే నెపంతో ఆంగ్లేయులు, ఒక క్రైస్తవ మిషనరీ హత్యకు పగతీర్చుకోవాలనే నెపంతో ఫ్రెంచివారు, చైనాపై యుద్ధ ప్రకటన చేశారు. మళ్ళీ కలిసికట్టుగా వచ్చిన ఫ్రెంచి, బ్రిటిష్ బలాల చేతిలో చైనా ఓడిపోయింది. టియన్‌ట్సిన్ సంధి (1860) చేసికోబడింది. ఈ సంధి ప్రకారం, చైనా విదేశీ వ్యాపార నిమిత్తమై, ఇంకా ఆరు అదనపు రేవులను అనుమతించాలనీ, నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం చేయటానికీ, విదేశీ మంత్రులను పెకింగ్‌లో ఆహ్వానించాలనీ, నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం చేయటానికీ, విదేశీ మంత్రులను పెకింగ్‌లో ఆహ్వానించటానికీ, క్రైస్తవ మిషనరీ కార్యక్రమాలపై పరమత సహనాన్ని చూపించటానికీ, దేశాంతర్భాగంలో ప్రయాణించే ఐరోపా వారి క్షేమప్రదమైన ప్రయాణానికైన గ్యారంటీకి, చైనా ఒప్పుకున్నది. 1860లో ప్రత్యేక ఒడంబడిక ద్వారా, రష్యా, చైనా నుండి దూర ఆగ్నేయ ప్రాంతంలోని అమూర్—సముద్రతీరంతో కూడిన జిల్లాను రాబట్టుకొంది. అక్కడ వ్లాడివోస్టిక్ రేవును స్థాపించి, మంచూరియాపై తన పలుకుబడిని విస్తృతపరచుకొనటానికి, ఒక స్థావరంగా రష్యా వాడుకుంది. 1894—95లో చైనా—జపాన్ యుద్ధంలో, చైనా సామ్రాజ్యం నుండి ఇంకా భూభాగాలు విడిపోయాయి. ఐరోపీకరణ తరువాత, చైనాలో జపాన్ సామ్రాజ్యవాద విధానాన్నవలంబించింది. చైనా, జపాన్ల మధ్య కొరియా, కొట్లాటకు కారణమయింది. యుద్ధంలో చైనా, జపాన్ చేతిలో ఘోరపరాజయాన్ని పొందింది. షిమోనోసెకి (1895) సంధిప్రకారం ఫార్మోజాను,

BRAOU

లియాటుంగ్ ద్వీపకల్పాన్ని, ఆర్థర్ రేవుతో సహా, చైనా వదులుకోవాల్సి వచ్చింది. కొరియా సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిపత్తిని చైనా గుర్తించింది. ఐరోపా సామ్రాజ్యవాద శక్తులు ముఖ్యంగా, రష్యా—జపాన్ లియాటుంగ్ ద్వీపకల్పాన్ని, ఆర్థర్ రేవును ఆక్రమించటం, సహించలేకపోయాయి. జర్మనీ, ఫ్రాన్స్‌ల సహకారంతో రష్యా, జపాన్‌పై వత్తిడితెచ్చి, జపాన్ వాటిని తిరగి చైనాకు అప్పగించేటట్లు చేసింది. కాని, తరువాత 1898లో, రష్యా లియాటుంగ్ ద్వీపకల్పాన్ని, ఆర్థర్ రేవుతో సహా, స్వాధీనం చేసుకొంది.

జర్మనీ, ఫ్రాన్స్ దేశాల జోక్యంతో, చైనాపై ఐరోపాదేశాల దురాక్రమణ అధికమయింది. 1897లో జర్మనీ, జర్మన్ దేశస్థులైన ఇద్దరు క్రైస్తవ మిషనరీల హత్యల పరిహారార్థమును మిషతో, కియాచౌరేవుపై 99 సంవత్సరాల లీజును సంపాయించింది. చైనా రాష్ట్రమైన షాంటుంగ్‌లో ఆర్థికపరమైన లాభాలను, హక్కులను, గడించింది. ఫ్రాన్స్, అదే సంవత్సరంలో, దక్షిణచైనా క్వాంగ్‌చౌ అఖాతాన్ని వశం చేసుకోవటమేకాక, క్వాంగ్‌సి రాష్ట్రంలో, హైనాన్ దీవంపైన, ఆర్థికపరమైన హక్కులను సంపాదించింది. ఈ విధంగా సామ్రాజ్యవాద శక్తులు చైనాలో తమ పలుకుబడిని పెంచుకొన్నాయి. గ్రేట్‌బ్రిటన్ యాంగ్‌ట్జె లోయపైనా, రష్యా మంచూరియా, మంగోలియాలలోను, ఫ్రాన్స్ నైఋతి చైనాలోను, జర్మనీ షాంటుంగ్‌లోను, జపాన్ ఫుకియాన్‌పైనా, తమ పలుకుబడి, ప్రభావాలను పెంచుకొన్నాయి. 1898లో చైనాలో మనకు కన్పించే దృశ్యం, చైనాకు కూడా ఆఫ్రికాకు పట్టిన గతే పడుతున్నట్లు కన్పిస్తుంది.

### 13.3.3.2 అమెరికా ఓపెన్‌డోర్ విధానం

సామ్రాజ్య వాదశక్తుల మధ్య వైరమే, చైనా ముక్కలు కాకుండా కాపాడింది. ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలకు, ఇన్ని దేశాలు చైనాను పంచుకోవటం ఇష్టంలేదు. అన్ని దేశాల వారి వ్యాపారానికి చైనాలో వీలుకలగాలని, ఆ రెండు దేశాలు వాంఛించాయి. 1899లో అమెరికా రాజ్యకార్యదర్శి (Secretary of State) జాన్‌హే, ప్రముఖమైన ఓపెన్‌డోర్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఇతర దేశాలకు భూభాగాలపైగల హక్కులను, అప్పటికే ఆయాదేశాలు సంపాదించిన మిగతా హక్కులను గూర్చి, ఈ సిద్ధాంతం వివాదాన్ని లేవనెత్తలేదు. అయితే, ''చైనాలోని అన్ని రేవులు వ్యాపారానికై, పెట్టుబడికై, విదేశ పౌరులందరికీ సమానమైన ప్రాతిపదికపై, తెరచివుండాలని'' నొక్కిచెప్పింది సిద్ధాంతం. ఈ విధానం అందరికీ నచ్చింది. చైనా ముక్కలు కాకుండా కాపాడబడింది. నామమాత్రమైన స్వాతంత్ర్యం చైనాకివ్వబడింది.

---

### I. మీ అవగాహన పరీక్షించుకొండి

---

1. జపాన్‌లో పాశ్చాత్య ప్రభావానికి తలుపులు తీసిందెవరు?
2. ఓపెన్‌డోర్ విధానాన్ని ఎవరు రూపొందించారు?

### 13.3.3.3 ప్రతిచర్య సంస్కరణలు

ఐరోపాదేశాలు చైనాలోకి చొరబడటంతో, చైనా ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. కష్టాలు పడ్డారు. మంచూ పరిపాలకుల బలహీనత బహిరంగమయింది. ప్రజలకు ప్రభుత్వంపై గౌరవం నశించింది. సామ్రాజ్యమంతా విప్లవభావనతో నిండిపోయింది. ఫలితంగా హంగ్‌సిన్‌చువాన్ నాయకత్వంలో, తైపింగ్ తిరుగుబాటు (1850—65) సంభవించింది. చైనాలో 'తైపింగ్‌టియన్‌క్యుయో' (శాంతి స్వర్గరాజ్యం) అనే పేరుతో, ఓ పోటీరాజ్యాన్ని స్థాపించాడు హంగ్. ఈ రాజ్యంలో చైనాలోని 9 నైఋతి రాష్ట్రాలు భాగమయ్యాయి. వాటికి రాజధాని కాంటన్. అయితే మంచూ పరిపాలకులు తిరుగుబాటును అణచివేసి, ఈ శాంతి స్వర్గ రాజ్యాన్ని నాశనం చేశారు. ప్రజల్లో ఈ తిరుగుబాటు భావనవలననే, యువకుడైన మంచూ చక్రవర్తి క్వాంగ్‌సు (1875—1908) 1898లో వరసగా కొన్ని సంస్కరణ శాసనాల (decrees) ను విధిలేక జారీ చేయవలసి



BRAOU

వచ్చింది. పాఠశాలల, కళాశాలల స్థాపనకు, రైల్వేల నిర్మాణానికి ఆజ్ఞలు జారీచేశాడు. పాశ్చాత్య విజ్ఞానశాస్త్ర
అధ్యయనానికి ప్రోత్సాహాన్నిచ్చాడు. సైన్యాన్ని, పరిపాలనాయంత్రాంగాన్ని, పాశ్చాత్య నమూనాలపై
తీర్చిదిద్దాలని ఆదేశాలనిచ్చాడు. ఈ మౌలిక మైన సంస్కరణలు, చైనాలోని సాంప్రదాయకులలో కోపాన్ని,
ద్వేషాన్ని కల్గించాయి. సెప్టెంబర్ 1898లో, భరణం పొందుతున్న త్సు—సీ రాణి తలపెట్టిన కుట్రకు, ప్రముఖ
సేనానాయకుడు యువాన్—షి—కై మద్దతునివ్వగా, యువకుడైన చక్రవర్తి బంధింపబడ్డాడు. సంస్కరణలు
రద్దుచేయబడ్డాయి. ఆ విధంగా, సంస్కరణోద్యమ నౌక వికలమైంది.

## 13.3.3.4 బాక్సర్ తిరుగుబాటు — 1899—1901

త్సు—సీ రాణి ప్రోత్సాహంతో, రియాక్షనరీలలోని సంప్రదాయవర్గం చైనాలో రహస్య సంఘాల నేర్పాటుచేసింది.
రహస్య సంఘాల్లో ఒకటి "బాక్సర్లు" లేక "దేశభక్తి భావనతో స్వధర్మరక్షణకై పిడికిలిని ముడిచినవారు". వీరు
విదేశీయులను తమ దేశాన్నుండి వెళ్ళగొట్టాలని నిశ్చయించుకొన్నారు. వీరు హింసాకాండకు దిగి,
మతప్రచారకులను హత్య చేయుటం, రైల్వేలను నాశనం చేయుటం, విదేశీయుల ఇండ్లకు నిప్పు పెట్టటం వంటి
చర్యలకు దిగారు 1900ల సంవత్సరానికల్లా, ఈ ఉద్యమం చైనాలోని అన్ని ప్రముఖ నగరాలకు వ్యాపించింది.
పెకింగ్‌లో పతాకస్థాయికి చేరుకొంది. అందువల్ల, సామ్రాజ్యవాద శక్తులన్నీ కలసి, చర్చించి, రష్యా బ్రిటన్,
అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, జపాన్‌ల సైన్యభాగాలతో, ఓ అంతర్జాతీయ సైనిక కూటమి నేర్పరచి
చైనామీదకు బాక్సర్ల నణిచేందుకు దాడిని సలిపాయి. బాక్సర్లను క్రూరంగా అణచివేయుటం జరిగింది.
జయాన్ని పొందిన విదేశీరాజ్యాలు, తాము నిర్దేశించిన సూత్రాల మేరకు చైనా ఒడంబడిక చేసుకునేటట్లుగా
బలవంతపెట్టాయి. ఆ ఒడంబడిక మేరకు, విదేశీరాజ్యాలు చైనా ఐక్యతకు భంగం వాటిల్లదని హామీనిచ్చాయి.
చైనా తనవంతుగా పెద్ద మొత్తంలో 333 మిలియన్ల డాలర్లమేరకు యుద్ధ నష్టపరిహారాన్ని చెల్లించటానికి,
విదేశీయులను, దేశంలో విదేశీ ఆస్తులను పరిరక్షించటానికి, పెకింగ్, టియంట్‌సెన్‌లలో ఆత్మ రక్షణార్థం
విదేశీశక్తులు తమ తమ బలాలను నిల్పుకొనేందుకు అనుమతినివ్వటానికి, చైనా అంగీకరించింది. విదేశీ శక్తుల
చేతుల్లో చైనా లొంగిపోవటం, ఆ విధంగా పూర్తయింది.

## 13.3.3.5 చైనా విప్లవం, 1911–12

ఆ విధంగా సామ్రాజ్యవాద శక్తుల చేతుల్లో చైనా అవహేళింపబడి, దోపిడీకి గురైంది. విదేశాల్లో చదువుకొని,
పాశ్చాత్య భావాల ఆలోచనలతో ప్రభావితులైన యువతరానికి చెందిన చైనా మేధావులకు, ఈ పరిస్థితి
హృదయశల్యమైంది. అయితే, చైనాను 1644 నుండి పరిపాలిస్తున్న మంచూ వంశస్థులు సంస్కరణలపట్ల
ఉదాసీనంగా ప్రవర్తించారు. చైనా ప్రభుత్వంపై వారి అధికారం చాలా బలహీనమయింది. చైనా పునరుజ్జీవనం
పొందాలంటే మంచూ వంశం, వారి సంప్రదాయ పరిపాలన లొంగిపోవాలనే నిర్ణయానికి వచ్చారు.
తీవ్రవాదులైనా యువకులు, వీరికి నాయకుడు, సన్‌యట్‌సేన్. ఆయన 1866లో ఓ బీదరైతుబిడ్డగా
పుట్టాడు. వైద్యశాస్త్ర పట్టభద్రుడయ్యాడు. డబ్బు సంపాదించిపెట్టే (సర్జన్) వృత్తిని విడనాడి, విద్యార్థుల్లో,
సైనికుల్లో విప్లవ బీజాలు నాటటానికై, ప్రచారం చేయటానికై ముందుకు వచ్చాడు. ఆయన విప్లవాత్మక
చర్యలకు కినిసిన ప్రభుత్వం, 1895లో ఆయన్ను దేశం నుండి బహిష్కరించింది. దేశ బహిష్కరణలో
వుంటూకూడా ఆయన, జపాన్, ఐరోపాల నుండి చైనా విప్లవకూటమిని నిర్మించాడు. ఆపైన చైనాలోని చాలా
ప్రాంతాల్లో, మంచూ వంశ పతనానికై, రహస్య కూటములను నడిపాడు. రాణి త్సు—సీ, కీలుబొమ్మ చక్రవర్తి
క్వాంగ్‌సు—సు 1908లో ఒకేసారి చనిపోవటంతో విప్లవానికి మంచిరోజులు, అనుకూల పరిస్థితులు
సంఘటిల్లాయి. డాక్టర్ సన్‌యట్‌సేన్ విప్లవ కార్యక్రమాల ఫలితంగా, రాచరికానికి వ్యతిరేకంగా కొట్లాటలు,
అలజడులు 1911లో ప్రారంభమయ్యాయి. తొందరలోనే విప్లవకారులు కొన్ని ప్రముఖనగరాలను, రాష్ట్రాలను
ఆక్రమించుకో గలిగారు. డిసెంబర్ 1911లో సన్‌యట్‌సేన్ అధ్యక్షుడుగా, నాన్‌కింగ్‌లో తాత్కాలిక
ప్రజాప్రభుత్వ మేర్పాటయింది. 1912 ఫిబ్రవరిలో పిల్లవాడైన చక్రవర్తి సువాన్‌టుంగ్ సింహాసనాన్ని

BRAOU

త్యజించటంతో, చైనాలో మంచూవంశం పాలన అంతమొందింది. ఆ విధంగా, 1912 చైనా విప్లవం విజయవంతమై, చైనాను ప్రజా ప్రభుత్వంగా ప్రకటించింది.

## 13.3.4 భారతదేశం — పరిపాలన రాజు చేతిలో పోవటం

1498లో వాస్కోడిగామా ఇండియాకు కొత్త సముద్ర మార్గాన్ని కనుగొనటంతో, ఐరోపా వాసులు భారతదేశానికి రాసాగారు. భారతదేశంలో వ్యాపార కేంద్రాలను స్థాపించిన వారిలో మొదటివారు పోర్చుగీస్‌లు. వారి తరువాత డచ్చివారు, ఇంగ్లీష్‌వారు, ఫ్రెంచివారు వచ్చారు. ఐరోపా దేశాల మధ్య, భారతదేశంలో వ్యాపార గుత్తాధిపత్యానికై సాగిన తీవ్రపోరాటంలో, ఇంగ్లీష్, ఫ్రెంచివారు మిగిలపోయారు. అప్పుడు భారతదేశాన్ని మొగల్ వంశస్థులైన మహమ్మదీయ చక్రవర్తులు పరిపాలిస్తున్నారు. చివరి గొప్ప మొగల్ చక్రవర్తి అయిన ఔరంగజేబ్ మరణంతో, అంటే 1707 నుండి మొగల్ రాజ్య పతనం ప్రారంభమయింది. కేంద్ర ప్రభుత్వం పడిపోవటంతో, కొత్తశక్తుల రంగప్రవేశానికి అవకాశం లభించింది. వంద సంవత్సరాలకుపైగా, ఇంగ్లీష్, ఫ్రెంచి వర్తక కంపెనీలు భారతదేశంలో తమ ఆధిక్యతకై ఒక దానితో ఒకటి తలపడ్డాయి. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో ఫ్రెంచి వారిని ఓడించి, రాబర్ట్‌క్లైయివ్ భారతదేశంలో బ్రిటీష్ పరిపాలనను సుస్థిరం చేశాడు. ఫ్రెంచి నిర్మూలనతో, తూర్పు ఇండియా కంపెనీలోని సామ్రాజ్య నిర్మాతల ద్వారా, భారతదేశంలో బ్రిటీష్ వారి పాలన శీఘ్రగతిలో విస్తృతమయింది. 1818 కల్లా బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశానికి యజమానయిరది.

1857లో భారతదేశంలో బ్రిటీష్ వారి పరిపాలనకు సిపాయి కలహంతో అంతరాయమేర్పడింది. బ్రిటీష్ పరిపాలన ప్రమాదంలో పడింది. కలహం అణచివేయబడ్డా, భారతదేశంలో బ్రిటీష్ పరిపాలనపై చాలా ప్రభావాన్ని చూపెట్టింది. కలహం వల్ల కల్గిన ఒక ఫలితం—భారతదేశంలో మొగలాయీ పరిపాలనకు గ్రహణం పట్టటం. అప్పటిదాకా బ్రిటీష్ ప్రభుత్వం, ఈస్ట్ ఇండియా కంపెనీవారి ఇద్దరి ఒద్దికలో వుండాల్సిన బాధ, భారతీయులకు లేకుండా చేసిందీ సిపాయీ కలహం. 1858లో బ్రిటీష్ పార్లమెంట్ "సుదృఢభారతప్రభుత్వ చట్టా"న్ని (Better Government of India Act) ఆమోదించింది. ఆ చట్టప్రకారం, ఈస్ట్ ఇండియా కంపెనీ రద్దయింది. బ్రిటీష్ ప్రభుత్వం స్వయంగా తానే పరిపాలన చేపట్టి, భారతదేశపు పూర్తి బాధ్యతను వహించింది. తరువాత 1876లో ఇంకో చట్టంతో ఇండియాను 'సామ్రాజ్యంగా' ప్రకటించింది. బ్రిటీష్‌రాణిని, 'భారత చక్రవర్తిణి'గా పిలువసాగారు. ఆ విధంగా బ్రిటీష్ ప్రభుత్వం భారత రాజ్య పరిపాలనను హస్తగతం చేసుకొంది.

## 13.3.4 భారతదేశం దేశంపై బ్రిటీష్ వారి అధికారం

బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశ పరిపాలనను చేపట్టినప్పుడు, బ్రిటీష్ ఇండియా భిన్నప్రకృతుల దేశం. భౌగోళిక భేదాలతోపాటు, అనేక జాతుల, భాషల, మతాల, సంస్కృతుల కలగలుపది. బ్రిటీష్‌వారి రక్షణలో పేరుకు మాత్రం స్వాతంత్ర్యాన్ని కలిగిన 700 స్వదేశీ సంస్థానాలున్నాయి. ఇంత భిన్న ప్రకృతి గలిగిన భారతదేశాన్ని పరిపాలించటానికై, బ్రిటీష్ ప్రభుత్వ రెండు పద్ధతుల నవలంబించింది. ఒకటి నేరుగా బ్రిటీష్ పరిపాలనలో వున్న భారత భాగంని 'భారత సామ్రాజ్యం' ఇంగ్లాండ్ రాజప్రతినిధి (Vice-roy) చేత పరిపాలింపబడటం. రెండు బ్రిటీష్ ఆధిక్యాన్నంగీకరించిన దేశీయ ప్రభువులచే పాలింపబడే స్వదేశీ సంస్థానాలు, రాజప్రతినిధి పర్యవేక్షణలో కొనసాగటం.

బ్రిటీష్ సామ్రాజ్యంలో ఒక భాగంగా భారతదేశం బాగా అభివృద్ధి గాంచింది. రోడ్లు, రైలుమార్గాలు నిర్మింపబడ్డాయి. వ్యవసాయికోత్పత్తులు అధికమయ్యాయి. పరిశ్రమలు స్థాపింపబడ్డాయి. రేవుల పని కొనసాగింది, పారిశుభ్రత, ప్రజారోగ్యం అభివృద్ధి గాంచాయి. బ్రిటీష్ అధికార్లతో భారతసైన్యం ఏర్పాటయింది. అయినప్పటికీ, భారత జాతీయుల్లో జాతీయ భావనలు రగుల్కొన్నాయి. వాటికి



B R A O U

పతాకస్థాయిగా, భారత జాతీయ కాంగ్రెస్ 1885లో స్థాపంపబడింది. ఈ సంస్థ ద్వారానే భారతీయ స్వాతంత్ర్యానికి పోరాడారు. చివరకు ఆగస్ట్ 15వ తారీఖు 1947లో దానిని సాధించారు.

### 13.3.5 సయాం — పర్షియా, తదితర రాజ్యాలు

తన స్వాతంత్ర్యం కోల్పోకుండా, ఐరోపా ఆధిక్యతకు లొంగిన దూరప్రాచ్యంలోని మరో దేశం, సయాం. ఇండో—చైనాలో ఫ్రెంచి వారిదీ, బర్మాలో బ్రిటిష్‌వారి వలస స్థావరాల విస్తృతి, సయాం. అస్తిత్వాన్నే ప్రమాద పరిస్థితుల్లో పడవేసింది. రెండు ఐరోపా దేశాలు సయాం సరిహద్దు రాష్ట్రాలను హస్తగతం చేసుకున్నాయి. 1896లో తమ పలుకుబడిని విస్తరించుకునే ప్రదేశంగా, మొత్తం దేశ విభజనకు అంగీకరించాయి. అయితే, స్వతంత్ర సయాంను రెండు గొప్ప శక్తుల మధ్య ఒరిపిడి లేకుండా వుండటానికి, తమ ఆస్తుల మధ్య వుండిన దేశంగా రెండు దేశాలు పరిగణించటంతో, పాక్షికంగా ఆదేశం రక్షింపబడింది. పాక్షికంగా సయాం, రాజవంశీకుల దేశభక్తివల్లనూ రక్షింపబడింది.

మహమ్మదీయ 'సమీప ప్రాచ్యం', 'మధ్యప్రాచ్యులు' ఐరోపా ఆధిక్యతా ప్రభావానికి లోనయ్యాయి. ఈ ప్రాంతంలోని దేశాలు పర్షియా (లేక ఇరాన్), బెలుచిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, టర్కీస్తాన్. రష్యా తన దృష్టిని తూర్పువైపు, ఆగ్నేయంగా ప్రసరించ నారంభించింది. 1878లో కార్స్ రాష్ట్రాన్ని జయించింది. 1880లో చైనా, టర్కిస్తాన్‌ను తనలో కలుపుకుంది. ఆగ్నేయంగా పర్షియా, ఆఫ్ఘనిస్తాన్‌ల వైపు, రష్యా విస్తృతపర్చుకోవాలని చూడటం, ఇంగ్లాండ్ శతృత్వాన్ని ఆహ్వానించినట్లయింది. బ్రిటన్ తన భారత సామ్రాజ్యానికి, రష్యా విస్తృతిని ప్రమాదంగా పరిగణించసాగింది. 1878—81లో రష్యా ఇంగ్లాండ్‌ల మధ్య యుద్ధాలు మొదలయ్యాయి. సమస్య ఆఫ్ఘనిస్తాన్ ఎవరి పలుకుబడి స్థావరంగా ఉండాలి అని 1907 కల్లా ఫ్రాన్స్ మధ్య వర్తిత్వం వహించటంతో, విడిపోయిన రెండు దేశాలు మళ్ళా దగ్గరకొచ్చాయి. ఆంగ్లో — రష్యన్ అవగాహన (Anglo-Russian-Entente) జరగటంతో, పర్షియాలో ఒకరికొకరు పలుకుబడి స్థావరాలను గుర్తించాయి. రష్యా ఆఫ్ఘనిస్తాన్‌పై ఆలోచనలను మళ్ళించుకుంది.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు కూడా బ్రిటిష్ సామ్రాజ్యవాదం క్రిందికి వచ్చాయి. ఆస్ట్రేలియాలో బ్రిటిష్ వలస స్థావరాల స్థాపన 1788లో మొదలైంది. క్రమంగా న్యూసౌత్‌వేల్స్, క్వీన్స్‌లాండ్, దక్షిణ ఆస్ట్రేలియా, పడమర ఆస్ట్రేలియాలు స్థావరాలయినాయి. 1901లో బ్రిటిష్ వలస స్థావరాలన్నీ ఏకమై, 'ఆస్ట్రేలియా కామన్‌వెల్త్' ఏర్పడింది. 1926లో బ్రిటిష్‌వారు న్యూజిలాండ్‌లో స్థావరాల నేర్పాటుచేశారు. దేశీయులపై బ్రిటిష్‌వారు అధికారాన్ని సంపాదించారు 1907లో న్యూజిలాండ్‌కు డొమినియన్ ప్రతిపత్తి లభించింది.

## 13.4 సామ్యవాద ఫలితాలు

ఐరోపా సామ్రాజ్యవాదం వల్ల, చాల దీర్ఘమయిన ఫలితాలు కలిగాయి.

### 13.4.1 ఆధునికీకరణ

ఐరోపా సామ్రాజ్యవాదం ఆధునికీకరణకు శ్రీకారం చుట్టింది. ఐరోపా రాజ్యాలు వలస స్థావరాలను సంపాదించటంతో, ఐరోపా నాగరికత అన్ని ఖండాలకు వ్యాపించింది. అప్పటి దాకా చీకటి ఖండంగా వున్న ఆఫ్రికా, ఇంకా ఆసియా ఖండమూ, ఐరోపాదేశాల సంబంధ బాంధవ్యాలతో చాల లాభపడ్డాయి. బానిస వ్యాపారం నిర్మూలింపబడింది. ఆఫ్రికా తెగలు క్రైస్తవ మత ప్రభావానికి లోనయ్యాయి. పాశ్చాత్య విద్యవల్ల ఒనగూడే లాభాలను పొందారు. పాశ్చాత్య పద్ధతిలో ప్రభుత్వపాలన సాగింది. వలస స్థావరాలు మెల్లగా



BRAOU

స్వయంపరిపాలనను సాధించాయి. రైల్వేలు, తంతి, తపాలా సౌకర్యాలు, విద్యావకాశాలు మెరుగయ్యాయి. ఆసియా, ఆఫ్రికాదేశాలు పాశ్చాత్యుల అధీనంలో గొప్ప ఆర్థిక ప్రగతిని సాధించాయి.

### 13.4.2 ఆర్థిక దోపిడి

సామ్రాజ్యవాదం వల్ల చెడు ఫలితాలు కూడ కలిగాయి. వాటిల్లో ఒకటి, ఆర్థికపరమైన దోపిడి. మాతృదేశ లాభం కోసం, వలస స్థావరాల దోపిడి ఉధృతంగా సాగింది. ఖనిజాలను ముడిపదార్థాలను తమ కర్మాగారాలకై ఐరోపాదేశాలు తీసుకపోయేవి. తయారయిన వస్తువులను మళ్ళీ వలస స్థావరాలకు తెచ్చి, ఎక్కువ ధరకు అమ్మేవి.

### 13.4.3 జాతి వివక్షత

సామ్రాజ్యవాదం, ఆఫ్రికా, ఆసియాలలో వర్ణ వివక్షతకు దారితీసింది. ఆఫ్రికాలోని నల్లవాడిమీద, ఆసియాలో గోధుమరంగు వారిపై తెల్లవాడి ఆధిక్యత, వర్ణవివక్షతకు మార్గాన్ని చూపింది. ఐరోపావాసులు ముఖ్యంగా ఇంగ్లీష్‌వారు ఆఫ్రికా వాసులను నల్లజాతులుగా పరిగణించి వారిని బానిసలను చేశారు. ఈ వర్ణవివక్షత, జాతివివక్షత, స్థానిక ప్రజలను స్వపరిపాలన వైపు దృష్టిని మళ్ళించేటట్లు చేశాయి.

### 13.4.4 ఇతర ఫలితాలు

సామ్రాజ్యవాదం గొప్పదేశాల మధ్య వైషమ్యానికి, ఆవేశకావేషాలకు దారితీసింది. ఈజిప్ట్, సుడాన్ వ్యవహారాలు, ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లను యుద్ధంలోనికి దింపేశాయి. టునిషియా సమస్యపై ఇటలీ, ఫ్రాన్స్‌లు శత్రువులయ్యాయి. బోయర్ యుద్ధాలు ఇంగ్లాండ్, జర్మనీల మధ్య, వైరాన్ని కలుగజేసాయి. ఫ్రెంచి వారికి, జర్మన్‌లకూ, మొరాకో కొరకరాని సమస్యై, ప్రతిష్టా కారణమై కూర్చుంది. వలస స్థావరాల సంపాదనలో ప్రభవించిన ఈ అంతర్జాతీయ వైరం, ఈర్ష్యలు మొదటి ప్రపంచ యుద్ధ సమయానికి, రెండు సాయుధ బ్లాకులుగా రూపుదిద్దుకొన్నాయి. జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీలు త్రిపక్ష కూటమిగాను, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యాలు త్రిపక్ష అవగాహనగాను, విడివడ్డాయి. ఆ విధంగా మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభానికి సామ్రాజ్యవాదం ఒక కారణమైంది.

---

### II మీ అవగాహన పరీక్షించుకోండి

---

1. ఏ ఐరోపా రాజ్యం సియాంపై ఆధిపత్యం వహించింది?
2. ఆసియాలో సామ్రాజ్యవాదం యొక్క ముఖ్య ఫలితాలెవ్వి?

---

### 13.5 సంగ్రహంగా

---

1. ఆసియాలో ఐరోపావారి ఆధిపత్యం 1850 తర్వాత ఆరంభమైంది.
2. జపాన్ అమెరికా ప్రభావానికి లోనైంది.
3. చైనాలో అనేక ఐరోపా రాజ్యాల వారు (పలుకుబడి గల ప్రాంతాలను) స్పియర్ ఆఫ్ ఇన్ ఫ్లూయెన్స్ ఏర్పాటుచేసుకొన్నారు.
4. ఆసియాలో సామ్రాజ్యవాదం వల్ల ఆధునికీకరణ, ఆర్థికదోపిడి మరియు జాతి వివక్షత వంటి కొన్ని ముఖ్యమైన ఫలితాలు కలిగాయి.
5. భారతదేశం 1858 తర్వాత బ్రిటిష్ సార్వభౌమత్వ పాలన క్రిందికి వచ్చింది.

## 13.6 మీ అవగాహనను పరీక్షించుకొండి — జవాబులు

I 1. కమోడర్ పెర్రి
  2. జాన్ మో

II 1. బ్రిటన్ మరియు ఫ్రాన్స్.
  2. (a) ఆధునికీకరణ. (b) ఆర్థికదోపిడి. (c) జాతివివక్షత.

## 13.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. 1850 తరువాత ఆసియాలో ఐరోపా ఆధిపత్యాన్ని సమీక్షించండి.
2. 1890—1910 మధ్యకాలంలో, జపాన్ ఒక సామ్రాజ్యవాద దేశంగా ఎలా మారింది?
3. విదేశీ సామ్రాజ్యవాదానికి చైనా లోనైన దశలను పరిశీలించండి.
4. ఐరోపా సామ్రాజ్యవాద ప్రభావాలెట్టివి?

II క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. 1850కి పూర్వం, ఆసియా, ఐరోపాల మధ్యగల సంబంధాలను వర్ణింపుము.
2. జపాన్ ఐరోపీకరణెట్లు జరిగింది?
3. పాశ్చాత్య దేశాలు చైనాను బలవంతంగా బయల్పరచక (Opened) ముందు చైనా సామ్రాజ్య పరిస్థితు లెట్లుండెను?
4. చైనాలో 1911—12లో జరిగిన విప్లవ గమనాన్ని (Course) ప్రాముఖ్యతను సమీక్షించండి.
5. భారతదేశ సామ్రాజ్యంపై బ్రిటీష్ నియంత్రణా లక్షణాన్ని పరిశీలించుము.
6. సయామ్, పర్షియా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లలో, ఐరోపియా ఆధిపత్యస్థాపనను పేర్కొనండి.

BRAOU

## 13.8 ఉపయుక్త గ్రంథాలు


1. *Great & Temperley* : *Europe in the 19th and 20th centuries.*
2. *John &* : *Europe and the Modern world 1870-1983.*
3. *Hazen. C.D.* : *Modern Europe up to 1945.*
4. *Hayes C.J.H.* : *Contemporary Europe since 1870.*
5. *Snellgrase, L.E.* : *The Modern world since 1870.*


— కె.వి.యస్. నర్సయ్య.

# పాఠం: 14 – రష్యాలో పరిణామాలు 1856–1914

## విషయక్రమము


14.0 లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 రెండవ అలెగ్జాండర్ సింహాసనాధిష్టుడగుట 1855

14.2.1 అతని సంస్కరణలు 1855–81

- 14.2.1.1 సేద్య బానిస విధానం రద్దు
- 14.2.1.2 స్థానిక ప్రభుత్వం
- 14.2.1.3 న్యాయశాఖ

14.2.2 పోలెండ్‌లో తిరుబాటు 1863

14.2.3 జార్ దృక్పథంలో మార్పు

14.3 మూడవ అలెగ్జాండర్ (1881–1894) – రూసీకరణ

14.4 జార్ రెండవ నికోలాస్ (1894–1917)

- 14.4.1 పారిశ్రామికాభివృద్ధి
- 14.4.2 మార్క్సియన్ భావాల వ్యాప్తి
- 14.4.3 1905 విప్లవం
- 14.4.4 కొత్త రాజ్యాంగ చట్టం
- 14.4.5 రష్యా–జపాన్ యుద్ధం (1904–1905) రష్యా పరాజయం
- 14.4.6 ఇంగ్లండ్‌తో రాజీ – త్రిరాజ్య కూటమి

14.5 సంగ్రహంగా

14.6 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

14.7 పరీక్ష – నమూనా ప్రశ్నలు

14.8 ఉపయుక్త గ్రంథాలు


## 14.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు ఈ క్రింది విషయాలను

1. 1856 మరియు 1914 మధ్య కాలంలో రష్యా యందలి పరిణామాలను విశ్లేషించగలగాలి.
2. రెండవ జార్ అలెగ్జాండర్, సంస్కరణల ప్రభావాలను, ప్రాధ్యాన్యతలను విమర్శనాత్మకంగా అంచనా వేయగలగాలి.
3. మూడవ, జార్ అలెగ్జాండర్, రూసీకరణ ప్రాధాన్యతను అర్థం చేసుకోగలగాలి.
4. రష్యాలో మార్క్సియన్ భావాల వ్యాప్తిని గుర్తిస్తూ, 1905లో జరిగిన విప్లవానికి గల కారణాలను, స్వభావాన్ని ఫలితాలను విశ్లేషించడంతో బాటు–రష్యా–జపాన్ యుద్ధం (1905), కారణాలను, ప్రాధాన్యతను, ఫలితాలను కూడా విశ్లేషించగలగాలి.

## 14.1 పరిచయం

ఐరోపా ఖండ ఈశాన్య భాగంలో, విశాలమైన రష్యా దేశం వుంది. రష్యావాసులు స్లావ్ జాతీయులు. గ్రీక్

BRAOU

సాంప్రదాయక కాథలిక్ క్రైస్తవ మతానికి చెందినవారు. రష్యా చాలా కాలం, అంతఃకలహాలకు, పశ్చిమాన్నుండి వచ్చిన స్కాండినేవియన్ల దాడులకు, తూర్పు, దక్షిణాల నుండి సాగిన మంగోల్ దండయాత్రలకు గురైంది. రష్యా అనాగరికమైన, వెనుకబడిన ప్రాంతం. కొంత ఆసియా నాగరికత వలవర్చుకొన్న దేశం. ఆధునిక యుగారంభంలో, రష్యా ఐవనోవ్ వంశ పరిపాలనలో జాతీయ దేశంగా ఆవిర్భవించింది. మూడో ఐవాన్ (ఐవాన్ ది గ్రేట్, 1462—1505) రష్యాకు మంగోలియా అధీనత నుండి స్వాతంత్ర్యాన్ని సంపాదించాడు. అంతఃకలహాలకు స్వస్తి పలికించాడు. రష్యాలో జాతీయ రాజరిక వ్యవస్థకు పునాది వేశాడు. నాల్గవ ఐవాన్ ఆరవీరభయంకరుడని పేరుగాంచి, జార్ లేక చక్రవర్తి బిరుదాన్ని పొందాడు. ఆ విధంగా, అనిబద్ధత, సామ్రాజ్యవాద లక్షణాలు కల్గిన ఓ కొత్త జాతీయ రాచరికం, మాస్కో రాజధానిగా రష్యాలో వెనుకబడిన దేశంగా వుండిపోయింది. నవీన విద్య, విజ్ఞాన శాస్త్రాభివృద్ధి, మత పరమైన ఒడిదుడుకులు, పాశ్చాత్య, మధ్య ఐరోపా దేశాలను అధఃపాతనదేశాలుగా మార్చిన పెట్టుబడిదారీ ప్రాభవం, ఇంకా ఎలాంటి ఆధునిక యుగ ఫలాలను చవిచూసే అవకాశానికి, రష్యా నోచుకోలేదు, పాశ్చాత్య ఐరోపా దేశాలతో ఏమాత్రం వ్యాపార, సాంస్కృతిక సంబంధాలు లేకపోవటంతో, రష్యా పూర్తిగా ఒంటరిదైపోయింది. నల్లసముద్రం వైపు రుష్కులు, బాల్టిక్ దిక్కున పోలెండ్, స్వీడన్‌లు అడ్డుగోడలుగా నిల్చి, రష్యాకు బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండునట్లు చేశాయి. రష్యాకు ఈ రెండు మార్గాలు — 'పశ్చిమానికి కిటికీలు' — 17వ శతాబ్ది అంతంవరకూ, మూసుకునే వున్నాయి. రష్యాప్రజలు ఇంకా తమ ప్రవర్తనలో, ధరించే దుస్తుల్లో మంగోలులే. తల పాగాలు పెట్టుకొని, పొడుగాటి దుస్తులతో, ఆసియా వాసుల వేష్టవిధాల అనుకరిస్తూ వుండేవారు. పశ్చిమ ఐరోపాతో వారికున్న ఒకే ఒక్క అనుబంధం వారి మతం క్రైస్తవ మతం.

రోమనోవ్ వంశ చక్రవర్తుల కాలంలో (1613—1917) రష్యా ఐరోపీకరణను సాధించి, బ్రిటీష్ సామ్రాజ్యం తరువాత తానే గొప్ప సామ్రాజ్యంగా వెలిసింది. 18వ శతాబ్దం మొదట్లో, 'నవీన రష్యా దేశ పిత' యైన పీటర్ మహారాజు (1689—1725), రష్యాను, కొత్త దారి తొక్కించాడు. రష్యాలో పాశ్చాత నాగరికతను ప్రవేశ పెట్టాడు. ప్రజలు ఐరోపా జీవిత పద్ధతిని, అలవాట్లను, ప్రవర్తనను, వేషాన్ని అనుకరించేటట్లుగా చేశాడు. 'బంగ్రీ అనే ధనవంతుల వర్గాన్ని సృష్టించాడు. వారు పాశ్చాత్య నాగరికతను పూర్తిగా ఒంట పట్టించుకొని, రష్యా సమాజంలో పలుకుబడి, అధికారం కలిగిన వర్గంగా తయారయారు. అయితే ఈ సంస్కరణలేవీ జనసామాన్యంపై ఎలాంటి ప్రభావాన్ని చూపెట్టలేదు. సీడన్‌పై యుద్ధం చేసి, విజయాన్ని సాధించి, పాశ్చాతులతోడి సంబంధం పునరుద్ధరణకై, పీటర్ చక్రవర్తి, బాల్టిక్ సముద్రకిటికీని తెరిపించాడు. ఐరోపా నాగరికతకు చివరగా పుట్టిన బిడ్డలా, రష్యా కూడా ఐరోపా దేశాల మధ్య ప్రతిష్ఠను పొందింది. కాథరిన్ మహారాణి (1762—1796) కూడ, పీటర్ విధానాలనే అవలంబించింది. ఆమె టర్కీపై విజయవంతంగా యుద్ధంచేసి, కుచుక్ కైనార్జీసంధి (1774) ద్వారా, నల్లసముద్రంలోని అజోవ్ రేవును సంపాదించింది. ఆ విధంగా పాశ్చాత్య దేశాలతో సంబంధాలను మరింతగా పెంచుకోవటానికి, రష్యాకు నల్లసముద్రం వేపున్న కిటికీ కూడ తెరుచుకుంది.

పీటర్, కాథరిన్లు ఇంత ప్రయత్నం చేసినా, రష్యా పాశ్చాత్య నాగరికతా స్థాయికి ఎదగలేకపోయింది. ఐరోపాలోని మిగతా అభివృద్ధి గాంచిన దేశాలతో పోలిస్తే, రష్యా ఇంకా వెనుకబడిన దేశమే 19వ శతాబ్ది మధ్యదాకా, రష్యా ఆ పరిస్థితిలోనే కొనసాగింది. పనికిరాని పాతపద్ధతుల్లో వ్యవసాయాన్ని సాగిస్తూ వ్యావసాయిక దేశం, రష్యా. రష్యాలో సేద్య బానిస విధానం (సెర్‌డం) అనే ప్రత్యేకమైన భూస్వామ్య వ్యవస్థ నెలకొనివుంది. సమాజంలో రెండు వర్గాలున్నాయి. ప్రభువులు (Nobles), రైతులు (Peasant) ప్రభువులు చాలా పలుకుబడి కలిగిన వర్గం. అది సామాజికంగా, రాజకీయంగా అధికారం కలిగిన వర్గం. రైతుల్లో అధిక సంఖ్యాకులు సెర్ఫులు—హక్కులు, పలుకుబడి లేని వర్గమిది. జార్ చక్రవర్తుల పరిపాల అనిబద్ధమూ, సంపూర్ణాధికాలు గలదై, తీవ్ర అణచివేత విధానాన్ని అవలంబించింది. విద్య, వార్తపత్రికలు. విదేశీప్రయాణం పూర్తిగా ప్రభుత్వాధీనంలోనే వుండేవి. ఫ్రెంచి విప్లవ ఫలితంగాం వెలువడిన ఉదారవాద, రాజ్యాంగత్వ శక్తుల ప్రభావానికి, రష్యా పూర్తిగా లోను

BRAOU

# పాఠం: 14 – రష్యాలో పరిణామాలు 1856–1914

విషయక్రమము

14.0 లక్ష్యాలు
14.1 పరిచయం
14.2 రెండవ అలెగ్జాండర్ సింహాసనాధిష్టుడగుట 1855
14.2.1 అతని సంస్కరణలు 1855–81
14.2.1.1 సేద్య బానిస విధానం రద్దు
14.2.1.2 స్థానిక ప్రభుత్వం
14.2.1.3 న్యాయశాఖ
14.2.2 పోలెండ్‌లో తిరుబాటు 1863
14.2.3 జార్ దృక్పథంలో మార్పు
14.3 మూడవ అలెగ్జాండర్ (1881–1894) – రూపీకరణ
14.4 జార్ రెండవ నికొలాస్ (1894–1917)
14.4.1 పారిశ్రామికాభివృద్ధి
14.4.2 మార్క్సియన్ భావాల వ్యాప్తి
14.4.3 1905 విప్లవం
14.4.4 కొత్త రాజ్యాంగ చట్టం
14.4.5 రష్యా–జపాన్ యుద్ధం (1904–1905) రష్యా పరాజయం
14.4.6 ఇంగ్లండ్‌తో రాజీ – త్రిరాజ్య కూటమి
14.5 సంగ్రహంగా
14.6 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు
14.7 పరీక్ష – నమూనా ప్రశ్నలు
14.8 ఉపయుక్త గ్రంథాలు

BRAOU

## 14.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు ఈ క్రింది విషయాలను

1. 1856 మరియు 1914 మధ్య కాలంలో రష్యా యందలి పరిణామాలను విశ్లేషించగలగాలి.
2. రెండవ జార్ అలెగ్జాండర్, సంస్కరణల ప్రభావాలను, ప్రాధాన్యతలను విమర్శనాత్మకంగా అంచనా వేయగలగాలి.
3. మూడవ, జార్ అలెగ్జాండర్, రూపీకరణ ప్రాధాన్యతను అర్థం చేసుకొగలగాలి.
4. రష్యాలో మార్క్సియన్ భావాల వ్యాప్తిని గుర్తిస్తూ, 1905లో జరిగిన విప్లవానికి గల కారణాలను, స్వభావాన్ని ఫలితాలను విశ్లేషించడంతో పాటు–రష్యా–జపాన్ యుద్ధం (1905), కారణాలను, ప్రాధాన్యతను, ఫలితాలను కూడా విశ్లేషించగలగాలి.

## 14.1 పరిచయం

ఐరోపా ఖండ ఈశాన్య భాగంలో, విశాలమైన రష్యా దేశం వుంది. రష్యావాసులు స్లావ్ జాతీయులు. గ్రీక్

సాంప్రదాయక కాథలిక్ క్రైస్తవ మతానికి చెందినవారు. రష్యా చాలా కాలం, అంతఃకలహాలకు, పశ్చిమాన్నుండి వచ్చిన స్కాండినేవియన్ల దాడులకు, తూర్పు, దక్షిణాల నుండి సాగిన మంగోల్ దండయాత్రలకు గురైంది. రష్యా అనాగరికమైన, వెనుకబడిన ప్రాంతం. కొంత ఆసియా నాగరికత నలవర్చుకొన్న దేశం. ఆధునిక యుగారంభంలో, రష్యా ఐవనోవ్ వంశ పరిపాలనలో జాతీయ దేశంగా ఆవిర్భవించింది. మూడో ఐవాన్ (ఐవాన్ ది గ్రేట్, 1462—1505) రష్యాకు మంగోలియా అధీనత నుండి స్వాతంత్ర్యాన్ని సంపాదించాడు. అంతఃకలహాలకు స్వస్తి పలికించాడు. రష్యాలో జాతీయ రాజరిక వ్యవస్థకు పునాది వేశాడు. నాల్గవ ఐవాన్ అరవీరభయంకరుడని పేరుగాంచి, జార్ లేక చక్రవర్తి బిరుదాన్ని పొందాడు. ఆ విధంగా, అనిబద్ధత, సామ్రాజ్యవాద లక్షణాలు కల్గిన ఓ కొత్త జాతీయ రాచరికం, మాస్కో రాజధానిగా రష్యాలో వెనుకబడిన దేశంగా వుండిపోయింది. నవీన విద్య, విజ్ఞాన శాస్త్రాభివృద్ధి, మత పరమైన ఒడిదుడుకులు, పాశ్చాత్య, మధ్య ఐరోపా దేశాలను అధునాతనదేశాలుగా మార్చిన పెట్టుబడిదారీ ప్రాభవం, ఇంకా ఎలాంటి ఆధునిక యుగ ఫలాలను చవిచూసే అవకాశానికి, రష్యా నోచుకోలేదు, పాశ్చాత్య ఐరోపా దేశాలతో ఏమాత్రం వ్యాపార, సాంస్కృతిక సంబంధాలు లేకపోవటంతో, రష్యా పూర్తిగా ఒంటరిదైపోయింది. నల్లసముద్రం వైపు రుష్కులు, బాల్టిక్ దిక్కున పోలెండ్, స్వీడన్‌లు అడ్డుగోడలుగా నిల్చి, రష్యాకు బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండునట్లు చేశాయి. రష్యాకు ఈ రెండు మార్గాలు — 'పశ్చిమానికి కిటికీలు' — 17వ శతాబ్ది అంతంవరకూ, మూసుకునే వున్నాయి. రష్యాప్రజలు ఇంకా తమ ప్రవర్తనలో, ధరించే దుస్తుల్లో మంగోలులే. తల పాగాలు పెట్టుకొని, పొడుగాటి దుస్తులతో, ఆసియా వాసుల వేషధారణలను అనుకరిస్తూ వుండేవారు. పశ్చిమ ఐరోపాతో వారికున్న ఒకే ఒక్క అనుబంధం వారి మతం క్రైస్తవ మతం.

రోమనోవ్ వంశ చక్రవర్తుల కాలంలో (1613—1917) రష్యా ఐరోపీకరణను సాధించి, బ్రిటీష్ సామ్రాజ్యం తరువాత తానే గొప్ప సామ్రాజ్యంగా వెలిసింది. 18వ శతాబ్దం మొదట్లో, 'నవీన రష్యా దేశ పిత' యైన పీటర్ మహారాజు (1689—1725), రష్యాను, కొత్త దారి తొక్కించాడు. రష్యాలో పాశ్చాత నాగరికతను ప్రవేశ పెట్టాడు. ప్రజలు ఐరోపా జీవిత పద్ధతిని, అలవాట్లను, ప్రవర్తనను, వేషాన్ని అనుకరించేటట్లుగా చేశాడు. 'జంత్రీ' అనే ధనవంతుల వర్గాన్ని సృష్టించాడు. వారు పాశ్చాత్య నాగరికతను పూర్తిగా ఒంట పట్టించుకొని, రష్యా సమాజంలో పలుకుబడి, అధికారం కలిగిన వర్గంగా తయారయారు. అయితే ఈ సంస్కరణలేవీ జనసామాన్యంపై ఎలాంటి ప్రభావాన్ని చూపెట్టలేరు. స్వీడన్‌పై యుద్ధం చేసి, విజయాన్ని సాధించి, ఐరోపా పాశ్చాతులతోడి సంబంధం పునరుద్ధరణకై, పీటర్ చక్రవర్తి, బాల్టిక్ సముద్రకిటికీని తెరిపించాడు. ఐరోపా నాగరికతకు చివరగా పుట్టిన బిడ్డలా, రష్యా కూడా ఐరోపా దేశాల మధ్య ప్రతిష్ఠను పొందింది. కాథరిన్ మహారాణి (1762—1796) కూడ, పీటర్ విధానాలనే అవలంబించింది. ఆమె టర్కీపై విజయవంతంగా యుద్ధంచేసి, కుచుక్ కైనార్జిసంధి (1774) ద్వారా, నల్లసముద్రంలోని అజోవ్ రేవును సంపాదించింది. ఆ విధంగా పాశ్చాత్య దేశాలతో సంబంధాలను మరింతగా పెంచుకోవటానికి, రష్యాకు నల్లసముద్రం వేపున్న కిటికీ కూడ తెరుచుకుంది.

పీటర్, కాథరిన్లు ఇంత ప్రయత్నం చేసినా, రష్యా పాశ్చాత్య నాగరికతా స్థాయికి ఎదగలేకపోయింది. ఐరోపాలోని మిగతా అభివృద్ధి గాంచిన దేశాలతో పోలిస్తే, రష్యా ఇంకా వెనుకబడిన దేశమే 19వ శతాబ్ది మధ్యదాకా, రష్యా ఆ పరిస్థితిలోనే కొనసాగింది. పనికిరాని పాతపద్ధతుల్లో వ్యవసాయాన్ని సాగిస్తూ వ్యావసాయిక దేశం, రష్యా. రష్యాలో సేద్య బానిస విధానం (సెర్ఫడం) అనే ప్రత్యేకమైన భూస్వామ్య వ్యవస్థ నెలకొనివుంది. సమాజంలో రెండు వర్గాలున్నాయి. ప్రభువులు (Nobles), రైతులు (Peasant) ప్రభువులు చాలా పలుకుబడి కలిగిన వర్గం. అది సామాజికంగా, రాజకీయంగా అధికారం కలిగిన వర్గం. రైతుల్లో అధిక సంఖ్యాకులు సెర్ఫులు—హక్కులు, పలుకుబడి లేని వర్గమిది. జార్ చక్రవర్తుల పరిపాల అనిబద్ధమూ, సంపూర్ణాధికాలు గలదై, తీవ్ర అణచివేత విధానాన్ని అవలంబించింది. విద్య, వార్తపత్రికలు. విదేశీప్రయాణం పూర్తిగా ప్రభుత్వాధీనంలోనే వుండేవి. ఫ్రెంచి విప్లవ ఫలితంగాం వెలువడిన ఉదారవాద, రాజ్యాంగత్వ శక్తుల ప్రభావానికి, రష్యా పూర్తిగా లోను

BRAOU

గాకుండా వుండలేకపోయింది. రష్యా సమాజం మేల్కొంది. సామాజిక, రాజకీయ సంస్కరణల నాశించింది. 19వ శతాబ్దంలో రష్యా చరిత్ర, ప్రగతి, తిరోగతి శక్తుల మధ్య జరిగిన సంఘర్షణే.

## 14.2 రెండవ అలెగ్జాండర్ సింహాసనాధిష్టుడవటం 1855

నవీన దేశంగా రష్యా ప్రభవించటంలో కీలకపాత్ర వహించింది, క్రిమియన్ యుద్ధం (1854—56) పాశ్చాత్య దేశాలను విప్లవాత్మకంగా మార్చివేసిన ఆధునీకరణను, ఉదారవాదాన్ని, రష్యా అప్పటి వరకు ప్రతిఘటించింది. సంప్రదాయవాద మేటి నాయకుడైన మెటర్నిక్ ప్రభావానికి లోనైన మొదటి అలెగ్జాండర్ జార్ చక్రవర్తి, ఉదారమైన ప్రకృతి కలవాడైనప్పటికీ, తిరోగామి అయ్యాడు. అతడి వారసుడు మొదటి నికొలస్ చక్రవర్తి 1825—55 అనిబద్ధ, అనియమిత అధికార సంప్రదాయాల ననుసరించి, రాజ్యం చేశాడు. ఆయన పరిపాలనా కాలంలోనే క్రిమియన్ యుద్ధం మొదలైంది. ఆ యుద్ధంలో, రష్యా ఘోరపరాజయాన్ని పొందింది; అపైన, రష్యా సైనిక బలహీనత ప్రపంచానికి వెల్లడయింది. చక్రవర్తి క్రిమియాయుద్ధం జరుగుతూండగా, మధ్యలో మరణించాడు. ఆయన కుమారుడైన రెండవ అలెగ్జాండర్ సింహాసనాధిష్టుడయ్యాడు ఆయన్నే 'విముక్తి కారకుడైన Liberator) జార్ గా పిలుస్తారు. ఆయన సింహాసనానికి రావటంతో, రష్యాలో ఉదారమైన సంస్కరణల కొత్త యుగం మొదలైంది.

### 14.2.1 అతని సంస్కరణలు (1855–1881)

క్రిమియన్ యుద్ధం మధ్యలో రెండవ అలెగ్జాండర్ సింహాసనాధిష్ఠైనాడు. ఎంతో అవమానకరమైన పారిస్ సంధి (1856)పై సంతకం చేసి, క్రిమియన్ యుద్ధాన్ని ఆపుచేసిందీయనే. క్రిమియన్ యుద్ధం అయిపోగానే, రెండవ అలెగ్జాండర చక్రవర్తి రష్యాలో మౌలికమైన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించాడు. దేశంలో ఎంతో అసంతృప్తి ప్రబలిపోయింవుంది. క్రిమియన్ యుద్ధంతో దేశ ప్రతిష్ఠ నాశనమవటంవల్ల, ప్రభుత్వంపట్ల ప్రజలకు మరింత వ్యతిరేకత పెరిగింది. అపజయానికీ, అవమానకరమైన సంధి (1856)కీ బాధ్యత అనిబద్ధ ప్రభుత్వానిదే అని నిర్ణయించి, ప్రజలు ప్రభుత్వంపట్ల కోపాన్ని పెంచుకొన్నారు. ఆ పరిస్థితుల్లో రెండవ అలెగ్జాండర్ జార్, ప్రజలకు కొన్ని రాయితీలు, సంస్కరణల నందించి, వారిని సంతోషపరచాలనుకొన్నాడు. మొదటి మెట్టుగా ఆయన రాజకీయ ఖైదీలను విడుదల చేశాడు. వార్తా పత్రికలప, విశ్వవిద్యాలయాలపై, విదేశీ ప్రయాణంపై కట్టుబడులను సడలించాడు. ఈ సంస్కరణలను ప్రజలు హద్దులేని ఆనందంతో ఆహ్వానించారు.

#### 14.2.1.1 సేద్యబానిస విధానం (సెర్ఫ్డం) రద్దు

రెండవ అలెగ్జాండర్ తీసుకువచ్చిన సంస్కరణలలో చాలా ప్రధానమైంది, 1861లో సేద్యబానిస వ్యవస్థను రద్దుచేయటం. ఆకారణంగానే, ఆయనకు ప్రజలు విముక్తి కారకుడైన జార్ చక్రవర్తి అనే బిరుదును ప్రసాదించారు. రష్యా ప్రముఖంగా వ్యవసాయిక దేశం. మధ్య యుగపు భూస్వామ్య వ్యవస్థ దేశంలో నెలకొని వుంది. దేశంలో అధిక సంఖ్యాకులైన ప్రజలు సేద్యబానిస వ్యవస్థలో వున్నారు. రష్యా సామ్రాజ్యంలో సాగుభూమి పెద్ద ఎస్టేట్లుగా వుంది. అవి జార్‌కో, రాజ కుటుంబానికో, లేక సుమారు 1,00,000 ప్రభు కుటుంబాలకు చెందినవో అయివున్నాయి. సెర్ఫ్‌లు భూమికి కట్టుబడిన బానిసలు. దేశంలో సగం మంది సెర్ఫ్‌లు చక్రవర్తి ఆధీనంలోను, మిగిలినవారు ప్రైవేట్ యజమానులైన ప్రభువుల (నోబుల్స్) ఆధీనంలోనూ వున్నారు. రష్యా సమాజంలో సెర్ఫ్‌ల పరిస్థితి దుర్భరంగాను, దుఃఖభాజనంగాను వుంది వారు ఏ భూస్వాముల సేవలో వున్నారో, ఆ భూస్వామికి వారిచేత ఏపనైనా చేయించే హక్కు వుంది. అతడు వారిని అమ్మివేయగలడు, ఇతర చోట్లకు పంపగలడు, సైన్యానికి అప్పగించగలడు, క్రూరంగా శిక్షించనూగలడు. రెండవ అలెగ్జాండర్ చక్రవర్తి సెర్ఫ్‌లకు స్వాతంత్రం కల్పించాలని నిశ్చయించుకొన్నాడు. చివరకు మార్చి,



BRAOU

1861లో, విమోచనశాసనం ప్రకటింపబడింది. రష్యాలో సేద్యబానిస విధానం రద్దయింది. 35 మిలియన్ల రష్యన్ సెర్ఫ్‌లు స్వేచ్ఛను పొందారు. వారికి వ్యక్తిగతమైన స్వాతంత్ర్య మివ్వబడింది. తన యజమానులకు ఎలాంటి ఫ్యూడల్ చెల్లింపులు చెల్లించాల్సిన అవసరం లేదు. రాజుగారి భూమికి సంబంధించిన సెర్ఫ్‌లు భూస్వాములయ్యారు. ప్రైవేట్ భూముల మీది సెర్ఫ్‌లకు, వారు నివసించిన ఇండ్లు, చిన్న తోటా మాత్రమే లభించాయి. భూస్వాముల నుండి ప్రభుత్వం కొన్న భూమిని, గ్రామ సంఘాలకు (మీర్‌లకు) అప్పగించబడింది. అవి తిరిగి సెర్ఫ్‌లకు భూమిని పంచియిచ్చాయి. చాలా తేలిక వాయిదాల్లో సెర్ఫ్‌లు వాటి ధర చెల్లించాల్సి వుంటుంది. సెర్ఫ్‌ల నుండి డబ్బు వసూలు చేసే బాధ్యత గ్రామ సంఘాలది. సెర్ఫ్‌ల విమోచన, జార్ చక్రవర్తి మానవతాదృష్టికి తార్కాణం అయినప్పటికీ, ఇది సెర్ఫ్‌ల పరిస్థితినేమో, మెరుగుపర్చలేదు. వారి ఆర్థిక పరిస్థితి ఇంకా దిగజారింది. వాయిదాలు చెల్లించ నిరసించారు. రెండవ అలెగ్జాండర్ సెర్ఫ్‌లకు భూస్వాములనుండి విమోచన ప్రసాదించినది. వారిని ప్రభుత్వానికి సెర్ఫ్‌లుగా తయారు చేసుకోవటానికే అని కొంతమంది విమర్శించారు.

### 14.2.1.2 స్థానిక ప్రభుత్వం

సెర్ఫ్‌ల విమోచన, రష్యా పరిపాలనా యంత్రాంగపు పునాదినే నాసనం చేసింది. అందువల్ల స్థానిక ప్రభుత్వాన్ని పునర్నిర్మించటానికి, ప్రయత్నాలు జరిగాయి. 1864లో జెమ్‌స్ట్‌వో శాసనంవల్ల, దేశమంతటా స్థానిక స్వపరిపాలనా యంత్రాంగం ఏర్పడింది. దానిలో భూస్వాములకు, రైతులకు, పట్టణవాసులకు ప్రాతినిధ్యం లభించింది. ఐరోపియా రష్యా 360 జిల్లాలుగా, 34 రాష్ట్రాలుగా విభజింపబడినది. ప్రతి జిల్లాకు. రాష్ట్రానికీ, జెమ్‌స్ట్‌వో లేక ప్రతినిధుల సభలేర్పాటయ్యాయి. జిల్లాసభలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం లభించింది. జిల్లా సభలు, రాష్ట్ర సభలకు లేక జెమ్‌స్‌వోలకు ప్రతినిధుల నెన్నుకునేవి. ప్రాథమిక విద్యా వసతుల పర్యవేక్షణ, పారిశుద్ధ్యం బీదలకు సహాయం, దానధర్మాలు, కరువుకాటకాల నరికట్టటంలో రోడు, వంతెనలను కాపాడటం, శాంతి స్థాపనకై న్యాయమూర్తుల నెన్నుకోవటం లాంటి సాధారణ వ్యవహారాలను, ఈ సభలు నిర్వహించేవి.

### 14.2.1.3 న్యాయశాఖ

పరిపాలనా యంత్రాంగ పునర్నిర్మాణం, దేశ న్యాయశాఖలో సంస్కరణలకు దారితీసింది. 1862 న్యాయశాసనం ద్వారా, పాతవ్యవస్థను పశ్చిమ ఐరోపాదేశాల నమూనాలను దృష్టిలో వుంచుకొని తిరిగి వ్యవస్థీకరించారు. పరిపాలనా యంత్రాంగం నుండి న్యాయశాఖను విడగొట్టారు. ప్రజలే న్యాయమూర్తుల నెన్నుకొనే అవకాశం కల్గించబడింది. జిల్లా, రాష్ట్ర, సర్క్యూట్ న్యాయస్థానాలు స్థాపించబడ్డాయి. నివేదించుకోవటానికి ఉన్నత న్యాయస్థానం, సెనేట్ దేశంలో చట్టాలను వర్గీకరించి ఒక పద్ధతిలో క్రోడీకరించటం జరిగింది, పాశ్చాత్య పద్ధతుల ననుసరిస్తూ మేజిస్ట్రేట్లకు స్వాతంత్ర్యం సాక్ష్యంవినటం, జ్యూరీసభ్యులచే న్యాయ నిర్ణయం లాంటివి ప్రవేశ పెట్టబడ్డాయి. చట్టం దృష్ట్యా, సర్వసమానత్వ సిద్ధాంతం ప్రకటింపబడింది.

### 14.2.2 పోలెండులో తిరుగుబాటు, 1863

రెండవ అలెగ్జాండర్ చక్రవర్తి విప్లవాత్మక వుద్యమానికి, 1863 తరువాత అడ్డంకి ఏర్పడింద. ఆ సంవత్సరంలో పోలెండ్ ప్రజలు రష్యాకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. 18వ శతాబ్దంలో వరసగా, విభజన సంధులద్వారా దేశ భాగాలను చీల్చి, పొరుగు దేశాలయిన రష్యా, ప్రష్యా, ఆస్ట్రియాలకు ధారపోస్తూ, పోలెండ్ తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయింది. అధికాంశమైన పోలెండ్ రష్యాకు వచ్చిచేరింది. అప్పనుండి పోలిష్ దేశభక్తులు రహస్య సంఘాలను సమాయత్తపరుస్తూ, తమ దేశ స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందుటకు అలజడి చేయసాగారు. రెండవ అలెగ్జాండర్ ఉదార ప్రవృత్తిని చూపిన పోలెండ్ దేశస్థులు, తమకు కూడా రాజకీయ,

B R A O U

సామాజిక సదుపాయాలు దొరుకుతాయని ఆశపడ్డారు. అయితే, అలెగ్జాండర్ నిజమైన ఉదార ప్రవృత్తి కలవాడుకాదు. ఆయన నిజమైన ప్రజాస్వామ్యవాది కాదు. ప్రాజ్ఞనిరంకుశుడు. పోలిష్ ప్రజల ఆశలు తీర్చ నిరాకరించాడు. చక్రవర్తి, మార్చి, 1863లో పోలెండ్ ప్రజలు రష్యా ప్రభుత్వానికి వ్యతిరేకంగా, విప్లవ పతాకను ఎగురవేశారు. మొదటి నుండి తిరుగుబాటు సక్రమంగా జరగలేదు. సుశిక్షితులైన జార్ చక్రవర్తి సైనికులతో పోలిస్తే, తిరుగుబాటుదారులకు సైన ఆయుధాలు లేకుండెను. తిరుగుబాటు కూడ చక్కగా సమీకరింపబలేదు. పైగా, తిరుగుబాటు దారులకు ఎలాంటి విదేశీ సహాయం లభించలేదు. ఆపైన, తన అంతరంగిక, విదేశ విధానాల దృష్ట్యా, బిస్మార్క్, జార్ చక్రవర్తి ప్రష్యా సాయుధ సైనిక సహాయాన్ని అందివ్వ సమకట్టారు. కాని, ఎలాటి బాహ్యసహాయం అవసరం లేకుండా, రెండవ అలెగ్జాండర్ చక్రవర్తి పోలిష్ తిరుగుబాటును దమన నీతితో అణచివేశాడు. ఫలితంగా, పోలెండ్ పూర్తిగా రష్యా సామ్రాజ్యంలో భాగమయిపోయింది. పోలెండ్‌కు కూడా రష్యాభాషే అధికారభాష అని ప్రకటన జారీ చేయబడింది.

## 14.2.3 జార్ దృక్పథంలో మార్పు

పోలిష్ తిరుగుబాటు చక్రవర్తిని తిరోగామిగా తయారుచేసింది. ఆయన చనిపోయేంతవరకూ, అలాగే వుండిపోయాడు. వార్తాపత్రికలపై ఆంక్షలను విధించాడు. రహస్య పోలీస్ దళాన్ని పునరుద్ధరించాడు. విద్యా విధానాన్ని నియంత్రించాడు. విదేశీ ప్రయాణంపై ఆంక్షలను విధించాడు. రష్యాలోని తీవ్ర ఉదారవాదులు జార్ ఆలోచనల్లో మార్పును హర్షించలేదు. వారు ఎన్నో రహస్యసంఘాలుగా, విప్లవ సంఘాలుగా ఏర్పడి, రక్తపాతాన్ని, భీభత్సకాండను సృష్టించసాగారు. ఫలితంగా, రష్యాలో నిహిలిజమ్ ప్రభవించింది. 'నిహిలిజమ్'ను 'నాస్తిక వాద మనవచ్చు. నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న మేధావివర్గం, జార్ సంస్కరణలపట్ల అసంతృప్తులైన రైతులు, ఈ నాస్తికవాద ఉద్యమాన్ని నడిపారు. మౌలిక సిద్ధాంతవాది. ఐరోపా అరాచకవాద స్థాపకుడూ అయిన మైకేల్ బకూనిన్ అనుచరులే నాస్తికవాదులు. నిహిలిజమ్ అనేమాట, లాటిన్ "నిహిల్" అన్న పదం నుండి ఉద్భవించింది. దాని అర్థం 'ఏమీలేదు' అని, 'నాస్తి' అని ఉండేది ఏమీలేదు' అన్న సిద్ధాంతం, నాస్తికవాదులది. నాస్తికవాదులు వున్న వ్యవస్థను, సమాజాన్ని సమూలంగా నాశనం చేయాలని వాదించారు. జార్ పదవి, చర్చి, సామాజిక, ఆర్థిక వ్యవస్థ, సర్వం ఈ మారణహోమంలో భాగం కావాలి. వీటి సమాధులమీద హేతువు, విజ్ఞానశాస్త్ర ఆధారంగా కొత్త వ్యవస్థ తిరిగి నిర్మింపబడాలి, రెండవ అలెగ్జాండర్ చక్రవర్తి ఈ నాస్తికవాద ఉద్యమాన్ని రష్యాలో అణచివేయడానికి, కావల్సిన పద్ధతులన్నీ అవలంబించాడు. జార్ రహస్య పోలీసు బలగాలను హెచ్చరిక చేసింది. చాలామంది నాస్తిక వాదులు బంధింపబడ్డారు. దేశ బహిష్కృతులుగా సైబీరియాకు తరలింపబడ్డారు. చక్రవర్తి చర్యలు విప్లవకారులను మరింత ఉద్దీప్తులను చేశాయి. వారు మరింత భీభత్సకాండను సృష్టించసాగారు. కావాలని హింసా కృత్యాలకు దిగటం, పెద్ద ఉద్యోగస్తులను బాంబు, పిస్టల్, కత్తులతో హత్యచేసే ప్రయత్నాలకు దిగారు నాస్తికవాదులు. ఫలితంగా, ఒక నాస్తికవాది విసరిన బాంబుకు గురై, చక్రవర్తే 1881లో నిహతుడైనాడు. రెండవ అలెగ్జాండర్ చక్రవర్తి మరణంతో, రష్యాలో ఉదారవాదమనేది మచ్చుకు కనపడకుండా పోయింది.

## 14.3 మూడవ అలెగ్జాండర్ (1881–1894) రూసీకరణ

రెండవ అలెగ్జాండర్ చక్రవర్తి వారసుడుగా, ఆయన కుమారుడు మూడవ అలెగ్జాండర్ 1881లో సింహాసనాన్నధిష్టించాడు. ఆయన 13 సంవత్సరాలుగా పాలించాడు. ఆయన పరిపాలనాకాలం తిరోగమత్వానికీ, జులుంకూ చిహ్నం. ఆయన మహాకాయుడు కాని, మేధస్సు అత్యల్పం, ఉదారవాదానికతడు శత్రువు. అధిరాజత్వం (Autocracy)పై అపార విశ్వాసం కలదతడికి. నాస్తికవాద ఉద్యమాన్ని అణచడానికి, చాలా క్రూరమైన పద్ధతులను అతడు అవలంబించాడు. రహస్య పోలీసు బలగం చురుకుగా పనిచెయ్యసాగింది. నాస్తిక



BRAOU

వాదులను వేటాడి బంధించి, దేశ బహిష్కృతుల నొనర్చి, ఉరితీసేవారు. చక్రవర్తి విద్యను దేశపాలనా యంత్రాంగ ఆధీనం చేశాడు. విశ్వవిద్యాలయాలలోనికి ప్రవేశంపై పరిమితులు, ఆంక్షలు విధింపబడ్డాయి. ఉదార మనస్కులైన ఉపాధ్యాయులు, ఉద్యోగాలనుండి తొలగింపబడ్డారు. పత్రికలపై గట్టి సెన్సార్‌ను ప్రవేశపెట్టాడు. వార్తాపత్రికలపై, ఇతర ప్రచురణలపై ప్రభుత్వం వారి తీక్షణ దృష్టిపడగానే, చాలామంది తమ వ్యాపారానికి స్వస్తి చెప్పాల్సి వచ్చింది. కొన్ని వర్గాల కేసుల్లో, జ్యూరీ సభ్యులచేత న్యాయపరిష్కారం కావించబడటం రద్దయింది. స్థాపింపబడినప్పటినుండి చక్కగా కార్యనిర్వహణ చేస్తున్న జెమ్‌స్ట్‌వోల అధికారాలు తగ్గించబడ్డాయి. రైతులను ఆధీనంలోకి తీసుకోవటానికి గ్రామ సంఘాల్లో భూనాయకులు (Land-Captains) నియమించబడ్డారు. ఈ అధికారుల్లో చాలమంది, ఈ రైతుల మాజీ భూస్వాములు. మళ్ళీ వారికి ప్రజలమీద అధికారాలు లభించాయి. ఆ విధంగా మళ్ళీ గ్రామాల్లో భూనాయకుల నియామకంతో పాత ఫ్యూడల్ విధానం, లేక సేద్యబానిస విధానం, రష్యాలో నెలకొన్నది.

మూడవ అలెగ్జాండర్ చక్రవర్తి రూపీకరణ విధానాన్నవలంభించాడు. రష్యాసామ్రాజ్యంలో ప్రతిదీ రష్యాదయే వుండాలని కోరుకున్నాడు. ఈ దృష్టికోణంలో అతడి ఆశయం—ఒక జార్, ఒక చర్చి, ఒక రష్యా సామ్రాజ్యంలో రష్యన్లు కాని మైనారిటీ వర్గంవారి తలపై కూడ, రష్యలో భాష్య, రష్యన్ సంస్కృతి, రష్యన్ మతం (సాంప్రదాయిక క్రైస్తవ మతం) రుద్దబడ్డాయి. రష్యాలో సాంప్రదాయకచర్చి, 'హోలీ సినాడ్' ప్రొక్యులేటర్ ఆధీనంలో వుండేది. ప్రొక్యురేటర్‌గా నియమింపబడిన పాబ్ డొనెస్టెవ్, చక్రవర్తి ఆశయ సాధనకు ఎంతో కృషి చేశాడు. సాంప్రదాయిక చర్చికి చెందని వ్యక్తుల శిక్షించ నారాంభించాడు. రూపీకరణకై చేపట్టిన ఈ దండయాత్ర మరింత ఉధృతం, తీవ్రం కావాలని, క్షణం క్షణం తన అధికారులను హెచ్చరిస్తూ, ఉత్సాహపరుస్తూ, ఆదేశాలను, శాసనాలను వెంట వెంటనే పంపేవాడు, చక్రవర్తి. ఈ రూపీ కరణకు గురై బాధ పడినవారు పోలెండ్‌వారు, లిథూనియన్లు, లట్‌వియన్లు, ఎస్టోనియన్లు. వారి జాతీయభావాలు అణగద్రొక్కబడ్డాయి. వారి చర్చి విషయాల్లో ప్రభుత్వ జోక్యం అధికమయింది. వారి పాఠశాలలు పూర్తి రూపీకరణకు లోనయ్యాయి. వారి సాహిత్యం, భాష రష్యన్‌లో బోధింపబడ్డాయి. ప్రొటెస్టంట్‌లు, కాథలిక్కులు వేరుగా చూడబడ్డారు. వారి వివాహాలు, సంతానం అక్రమమైననిగా పరిగణింపబడ్డాయి. అందరికంటే ఎక్కువబాధ అనుభవించిన వారు యూదురు (Jews) వారి మతం వేరవటంవల్ల, హింసించటం, తీవ్రంగా శిక్షించడం, అధికమయ్యాయి. స్థిరాస్థి కలిగి ఉండటానికి గాని, భూమిని కౌలుకు తీసుకోవటానికిగాని, యూదుల అనుమతి లేదు. వారు పాఠశాలల్లో విశ్వవిద్యాలయాల్లో చేరటానికి, ఎన్నో ఆంక్షలు విధింపబడ్డాయి. వారు బయటకు కదలటం, తిరగటం కూడ నిషేధించబడింది. వారు ప్రభుత్వంవారి నిశిత పర్యవేక్షణలో. ఆధీనంలో వుండాల్సివచ్చింది. రష్యాలో వారి పరిస్థితి ప్రమాదభరితమయింది. అధిక సంఖ్యలో యూదులు ఇతరదేశాలకు, ముఖ్యంగా అమెరికాకు మృత్యువు నుండి తప్పించుకునేందుకై, తరలి వెళ్ళారు. రష్యా సామ్రాజ్యంలోని మైనారిటీ వర్గంవారు ఈ రూపీకరణ విధానంపట్ల తీవ్రమైన నిరసనను తెల్పారు. అయితే, చక్రవర్తి అమానుష విధానాల ననుసరించి, తన విధానాలను వ్యతిరేకించినవారిని అణచివేశాడు. అకస్మాత్తుగా 1894లో, మూడవ అలెగ్జాండర్ చక్రవర్తి మరణించాడు.

## I. మీ అవగాహన పరీక్షించుకొండి

1. జార్‌అలెగ్జాండర్ IIకు "జార్‌లిబరేటర్" విముక్తికారకుడైన చక్రవర్తి అనుబిరుదు ఎందువల్ల కలిగింది.
2. మూడో అలెగ్జాండర్, రూపీకరణ యొక్క ముఖ్యలక్ష్యాలెవ్వి?

## 14.4 జార్ రెండవ నికొలస్ (1894–1917)

మూడవ అలెగ్జాండర్ తరువాత ఆయన కుమారుడు రెండవ నికొలస్ రాజ్యానికొచ్చాడు. ఈయనే చివరి రోమనోవ్ వంశ సభ్యుడు. రష్యాలో చివరి (జార్) చక్రవర్తి. ఇతడు చాలా బలహీన మనస్కుడు. మూర్ఖత్వ వ్యక్తి, పైగా మొండివాడు. జారినా (రాణి) చేతిలో కీలుబొమ్మ. అయితే దురదృష్టవశాత్తూ, ఆమె కూడ, గ్రెగరీ రస్పుటిన్ అనే తిరోగమనవాది, అనుమానాస్పదుడైన క్రైస్తవ సన్యాసి ప్రభావంలో వుండిపోయింది. అతడు జారినాకు ఆప్తమిత్రుడు, దివ్యుడైన (Divine) సలహాదారు. తన భార్య, రాస్పుటిన్‌ల ప్రభావంతో, రెండవ నికొలస్ 1894 నుండి 1905 వరకు తిరోగమన, దమన నీతి విధానాల నవలంబించాడు. రూసీకరణ విధానం, పరమత అసహనంతో శిక్షించటం, తిరోగమన శీలం అలాగే సాగాయి. ఫిన్‌లాండ్‌ను రష్యా సామ్రాజ్యంలో కలుపుకుని, రూసీకరణ విధానాన్ని ఈ దేశంపై కూడా రుద్దటం జరిగింది.

### 14.4.1 పారిశ్రామికాభివృద్ధి

రెండవ నికోలస్ చక్రవర్తి కాలంలో రష్యాలో చాలా వేగంగా పారిశ్రామిక విప్లవం వ్యాపించింది. ఇది గుర్తించాల్సిన విషయం. మూడవ అలెగ్జాండర్ పరిపాలనా కాలంలోనే, రష్యాలో పారిశ్రామికీకరణ మొదలయింది. ఆయన కౌంట్ సెర్జ్‌విట్‌ను ఆర్థిక, రవాణా శాఖల మంత్రిగా నియమించాడు. రష్యాలో పరిశ్రమలు, భారీ వ్యాపారం అభివృద్ధి గాంచిందంటే, ఆ ఘనతంతా కౌంట్ సెర్జ్‌విట్‌దే. విట్ కాకసస్‌లోని టిఫ్లిస్ నివాసి. అక్కడ ఆయన తండ్రి సామ్రాజ్య పరిపాలకుడుగా వుండేవాడు. విట్ రాజకీయంగా ఏ మార్పూకోరని వ్యక్తి అయినప్పటికీ, పాశ్చాత్య పారిశ్రామిక, వాణిజ్యాభివృద్ధిపట్ల ఎంతో ఆసక్తిని చూపించేవాడు. మూడవ అలెగ్జాండర్ పరిపాలనా కాలంలో రైల్వేల అధిపతిగా విట్, ఐరోపాను పసిఫిక్ మహాసముద్రంలో కలిపే ట్రాన్స్–సైబీరియా రైలుమార్గాన్ని, 1891లో మొదలెట్టింది, 1902లో పూర్తి చేయించాడు. రష్యా పారిశ్రామిక విప్లవ చరిత్రలో ఇదో ఘనవిజయం. రెండవ నికోలస్ కాలంలో కూడ, సెర్జ్‌విట్ ఆర్థిక మంత్రిగా వుండేవాడు. 1903 దాకా, 10 సంవత్సరాలు ఆ పదవిని నిర్వహించాడు. ఆ కాలంలో, రష్యాలో భారీ వ్యాపారం బాగా పెరిగింది. భారీ వ్యాపారాభివృద్ధి గావటానికి, అనుకూల విధానాలను చక్రవర్తి అనుసరించేటట్లుగా, విట్ ప్రయత్నించాడు. దేశీయ పరిశ్రమలు అభివృద్ధి గాంచేందుకై, రక్షిత సుంకాలను (Protective tariffs) ప్రవేశపెట్టాడు. ప్రభుత్వ బ్యాంకులు అభివృద్ధిచెందాయి. రష్యన్ కార్మికులు, పనివారు సమర్థవంతంగా పనిచేసేటట్లు ప్రయత్నించాడు, విట్. మద్యం వ్యాపారాన్ని ప్రస్తుతం తన గుత్తాధికారంలోకి తీసుకోవటంవల్ల, ప్రజల్లో త్రాగుడు అలవాటుతగ్గి, సమర్థవంతంగా పనిచేయసాగారు. కార్మిక సంక్షేమ కార్యక్రమాలను కూడ చేపట్టటం జరిగింది. గనులు, కర్మాగారాలు, ప్రభుత్వ చట్టాల పరిధిలో నడిచేటట్లుగా చూశాడు. ఈ కాలంలో సాధించబడిన పారిశ్రామికీకరణాభివృద్ధి, రష్యా సామ్రాజ్యవాదానికి దారితీసింది. తిరోగమనశీలురు, అభివృద్ధి విరోధకులు విట్‌నూ, ఆయన విధానాలనూ వ్యతిరేకించారు. 1903లో ఆయన పదవీవిరమణ చేశాడు. ఆ తరువాత కూడ రష్యాలో పారిశ్రామికీకరణాభివృద్ధి వేగంగా సాగింది. బొగ్గు, ఇనుపగనుల్లో పని చురుగ్గా సాగింది. చమురు బావుల త్రవ్వకం సాగింది. అధిక సంఖ్యలో కర్మాగారాలు స్థాపించబడ్డాయి. నౌకాపరిశ్రమ, నౌకాశ్రయాలు అభివృద్ధిగాంచాయి. బొగ్గు, ముడిఇనుముల వార్షిక ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఈ అధిక పారిశ్రామికాభివృద్ధికి సగం కారణం, ఫ్రెంచి పెట్టుబడి, మిగతాది రష్యాలో మాజీ సెర్ఫ్‌లు చాల తక్కువ కూలికి పనిచేయటం.

### 14.4.2 మార్క్సియన్ భావాల వ్యాప్తి

పరిశ్రమల శీఘ్రాభివృద్ధి, రష్యాలో ఎన్నో సమస్యలను సృష్టించింది. ఇంకో కొత్తవర్గాన్ని—రష్యా సమాజంలో



BRAOU

కార్మిక వర్గాన్ని సృజించింది. పారిశ్రామిక విప్లవం. అధిక సంఖ్యలో కార్మికవాడలు, పట్టణాలు ఉద్భవించాయి. తక్కువ వేతనాలు, దీర్ఘమైన పనిగంటలు, బాలకార్మికుల లాంటి అన్యాయాలు, సమాజమంతా వ్యాపించి వున్నాయి. దానితో పెట్టుబడిదారులకు, కార్మికులకు మధ్య చెలరేగే మామూలు సమస్యలు తలెత్తాయి. పెట్టుబడిదారులకు, కార్మికులకు మధ్య అభిప్రాయభేదాలు ప్రవర్ధిల్లాయి. ఆ విధంగా మార్క్సియన్ సామ్యవాదం రష్యాలో అవతరించటానికి కావాల్సిన భూమిక తయారయింది. కార్మికుల పరిస్థితులు మెరుగు పర్చటానికి సామ్యవాదులు ముందుకు వచ్చారు. ఇది శక్తివంతమైన కార్మిక సంఘ నిర్మాణానికి, రాజకీయపార్టీల అవతరణకు దారితీసింది. మార్క్సియన్ సామ్యవాద సిద్ధాంతాల ప్రాతిపదికపై పట్టణ పారిశ్రామిక కార్మికవర్గం, 1398లో సామ్యవాద ప్రజాస్వామ్య పార్టీని ఏర్పరచింది. ఈ పార్టీ తరువాత రెండుగా చీలింది— అవి మెన్షివిక్కులు లేక మితవాదులు (అల్పసంఖ్యాక పక్షం), బోల్షివిక్కులు లేక మౌలిక వాదులు (అధిక సంఖ్యాక పక్షం). బోల్షివిక్కుల నాయకుడు లెనిన్. 1901లో, ప్రముఖంగా రైతులతో కూడిన సాంఘిక విప్లవ పక్షం అనే కొంత పార్టీ వెలుగులోకి వచ్చింది. భూసంస్కరణలకై ఆందోళన సాగిస్తూ, భీభత్సకాండను, రాజకీయ హత్యలను ప్రోత్సాహపరిచారు. 1903లో, జార్ నియంతృత్వ విధానాలతో అసంతృప్తులైన వర్తకులు, పెట్టుబడిదారులు, బాంకర్లు ఉదారవాద పక్షంగా, 'స్వతంత్రుల సంఘం' అనే పేరుతో పార్టీని స్థాపించుకున్నారు. వారు మరింత రాజకీయ సంస్కరణలకై అలజడి సల్పారు. అల్పసంఖ్యాకులైనప్పటికి, మార్క్సువాద సామ్యవాదులు రష్యాలో కార్మిక సంఘాలను నడిపిస్తూ, చురుకుగా పనిచేశారు. జార్ దమననీతితో అణచివేయ ప్రయత్నించినా పట్టణ పారిశ్రామిక వాడల్లో కార్మికసంఘాలు కృంగిపోక, అధికసంఖ్యలో పనిచేయసాగాయి. పరిశ్రమల్లో పనిని నిలుపుదల చేయటం' (Strike) కార్మికులచేతిలో శక్తివంతమైన ఆయుధంగా పరిణమించింది. ఆ విధంగా మార్క్సియన్ సామ్యవాదులు జార్ పరిపాలనను అంతంచేయటానికి, ప్రభుత్వాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవటానికీ, పన్నాహాలు మొదలెట్టారు.

## 14.4.3 1905 విప్లవం

రెండవ నికొలస్‌కాలంలో రష్యా రెండు విప్లవాలకు లోనయింది. మొదటిది 1905లో రెండవది 1917లో వచ్చాయి. బోల్షివిక్ విప్లవం అని మరో పేరుతో పిలవబడే 1917వ సంవత్సరపు విప్లవం, మొదటి దానికన్నా బలమైనదీ, ప్రముఖమైనదీ కూడాను. 1917వ సంవత్సరపు విప్లవానికి, 1905లో వచ్చిన విప్లవం నాంది, పూర్వపీఠిక (Dress rehearsal) లాంటిది. 1905లో వచ్చిన విప్లవ కారణాల నీవిధంగా సంగ్రహించ వచ్చును.

దమననీతితో కూడిన రెండవ నికొలస్ పరిపాలన పట్ల వ్యవసాయదారులు, కార్మికులు మధ్యతరగతివారు 1900 కల్లా, అసంతృప్తితో వ్యవహరించసాగారు. వ్యవసాయ దారులు భూసంస్కరణలను కోరారు. భూస్వాములకు, పన్నువసూలు చేసే ఉద్యోగులకు వ్యతిరేకంగా, అక్కడక్కడ వారు తిరుగుబాటును లేవదీశారు. మార్క్సియన్ సామ్యవాదం వలన ప్రభావితులైన కార్మికులు, కార్మిక సంఘాలుగా సంఘటితులై, తమ పరిస్థితులను మెరుగు పర్చే సంస్కరణలకై, అలజడి చేయసాగారు. సమ్మెలను చేయసాగారు. మధ్యతరగతి పెట్టుబడిదారులు, వ్యాపరస్థులు, రాజకీయ సంస్కరణలను కోరారు. కార్మికుల సమ్మెలు, వ్యవసాయదారుల తిరుగుబాట్లు, రష్యాలో సర్వసామాన్యమైపోయాయి. 1904—1905 సంవత్సరాల్లో జరిగిన రష్యా—జపాన్ యుద్ధం, పరిస్థితులను మరింత క్షీణింపచేసింది. ఐరోపా ఖండానికి చెందిన మహా పర్వతంలాంటి రష్యా, ఆసియాఖండానికి చెందిన చిట్టెలుకలాంటి జపాన్ చేతిలో ఓడిపోయింది. దీనితో, సామ్రాజ్య అంతర్గత బలహీనత వెల్లడయ్యింది. రష్యా ప్రజలు ప్రభుత్వాని, యుద్ధం చేయటంలో అబల అనీ, దేశప్రజల నణచటంలో మాత్రం సబలయని విమర్శించారు నిరసించారు.

అలాటి సమయంలో, సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఒక సంఘటన జరిగింది. అదే 1905 విప్లవాన్ని తీసుకవచ్చింది. జనవరి 22, 1905 ఆదివారం రోజున, కార్మికులు, వ్యవసాయదారులు, స్త్రీలు, పురుషులతో

BRAOU

కూడిన పెద్ద ఊరేగింపు, చక్రవర్తి శీతాకాల రాజప్రాసాదం వైపుగా సాగిపోయింది. వారికి నాయకుడు, ఒక మతాధికారి అయిన, గాపన్. తమ బాధలు, కష్టాల గూర్చి లిఖింపడిన ఒక పత్రాన్ని, చక్రవర్తికి, ఆయన సమర్పించాలనుకున్నాడు. జార్‌కు విషయం తెలిసి పారిపోయాడు. ఆయన ఉద్యోగులు భయపడ్డారు. ఊరేగింపు గమ్యం చేరకుండానేర రాజభవన రక్షకసిబ్బంది, సైన్యం, గుంపుపై తుపాకులను కాల్చటం మొదలెట్టారు. ఆ కాల్పుల్లో ఎంతోమంది చనిపోయారు, ''రక్తపాతయుత భానువార''పు వధకా దీన్ని వర్ణించారు. ఈ సంఘటన 1905 విప్లవ ప్రారంభానికి సూచన అయింది. ఆ తరువాత రష్యా అంతటా, రాజకీయమైన అలజడులు మొదలయ్యాయి. అప్పటిదాకా అజ్ఞాతవాసంలో వున్న విప్లవకారులు, నాయకత్వాన్ని వహించటానికి ముందుకువచ్చారు. ప్రభువుల (Nobles) గృహాలను వ్యవసాయదారులు దగ్ధం చేశారు. సైన్యంలోను, నౌకాదళంలోను విద్రోహాలు మొదయ్యాయి. ఫిబ్రవరి 1905లో, మాస్కోలో జార్ పినతండ్రి, గ్రాండ్ డ్యూక్ సెర్జ్ హత్యకావింపబడ్డాడు. సార్వత్రిక వోటు హక్కులు, ప్రభుత్వాన్ని ఏర్పరచాలని ఉదారవాదులు కోరారు. జూన్ నుండి కార్మికులు అన్నిచోట్ల తిరుగుబాటు చేయటం మొదలెట్టారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో మొదటి సోవియట్‌ను, సాంఘిక ప్రజాస్వామ్య వాదులు సంఘటితపరచ్చారు. అక్టోబర్ 1905 నాటి దేశవ్యాప్తమైన సమ్మెను కూడ నిర్వహించారు. 1917 బోల్షివిక్ విప్లవంలో ప్రధాన పాత్ర వహించింది, ఈ సోవియట్టే. దేశవ్యాప్తంగా సాగినసమ్మె, ప్రభుత్వాన్ని స్థంభింపజేసింది. రెండవ నికోలస్ లొంగిపోయిన కారణంగా, ఉదారమైన సంస్కరణలను ప్రవేశపెట్టవలసివచ్చింది. అక్టోబర్ 30, 1905న పేరుపొందిన అక్టోబర్ మానిఫెస్టో (ప్రణాళిక)ను వెలువరించాడు. ఆ విధంగా రష్యాలో, సాంప్రదాయికంగా, సర్వంసహాధికారాలతో దమననీతితో కూడిన జార్ ప్రభుత్వంలో, 1905 విప్లవం మార్పును తెచ్చింది. మరోవైపిది, 1917 మహా విప్లవానికి మార్గనిర్దేశక మయింది.

## 14.4.4 కొత్త రాజ్యాంగ చటం

జార్ విడుదల చేసిన అక్టోబర్ మానిఫెస్టో, భావప్రకటనా స్వాతంత్ర్యాన్ని, మతస్వాతంత్ర్యాన్ని, వ్యక్తులు సంఘటితమయే స్వాతంత్ర్యాన్ని, వాగ్దత్తం చేసింది. శాసనసభగా, పరిమిత వోటుహక్కు ఆధారంగా 'ఇంపీరియల్ డ్యూమా'ను ఎన్నుకోవటం జరిగింది. 'డ్యూమా' ఏ శాసనాలనయినా ప్రవేశపెట్టి, ఖరారు చేయవలసివుంది. అయితే, ఈ సంస్కరణలు ఉదారవాదులందరినీ సంతృప్తిపరచలేదు. వారిలో చీలిక లేర్పడ్డాయి. 'కాడెట్లు' అని పిలువబడే ఉదారుల్లోని మౌలికతావాదులు, రాజ్యాంగ ప్రజాస్వామ్య పార్టీని (Constitutional Democractic Party) స్థాపించారు. 'అక్టోబర్ మానిఫెస్టో'ను తిరస్కరించారు. శాసనసభకు (డ్యూమా) బాధ్యతవహించి పనిచేసే మంత్రివర్గ పరిపాలన, అంటే రాజ్యాంగ బద్ధమైన రాచరికాన్ని వారు కోరారు. ఉదారుల్లోని యథాస్థితివాదులను, ప్రముఖంగా 'అక్టోబర్ మానిపెస్టో'కు మద్దతునిచ్చిన 'జెమ్స్‌ట్వో' వ్యక్తులను, 'అక్టోబరిస్ట్‌లు' అని పిల్చారు. డ్యూమాకు అవకాశాన్ని కల్పించే 'మానిఫెస్టో' వ్యక్తులను, 'అక్టోబరిస్ట్‌లు' అని పిల్చారు. డ్యూమాకు అవకాశాన్ని కల్పించే 'మానిఫెస్టో'ను వారు అంగీకరించారు. ఉదారుల మధ్య చీలికల నవకాశంగా తీసుకుని, జార్ దమన కాండను ప్రారంభించి, అంతకుముందిచ్చిన సడలింపుల నన్నిటినీ తొలగించివేశాడు. డ్యూమాకు కల్పించదల్చుకొన్న శాసనాధికారాలను చాలా భాగం తగ్గించివేశాడు. అతడు రెండో సభను ఏర్పరచాడు. అది సామ్రాజ్యమండలి. ఎన్నికవలనకాక, నియామకంవల్ల ఏర్పడిన సభ ఇది డ్యూమాతోపాటు శాసనాధికారాలను పంచుకొంటుంది.

మొదటి డ్యూమా కొరకై ఎన్నికలు మే, 1906లో జరిగాయి. సామ్యవాదులు ఎన్నికలను బహిష్కరించగా, మొదటి డ్యూమాలో అధికంగావున్న సభ్యులు ఉదారవాదులు. 'కాడెట్లు రాజ్యాంగబద్ధ ప్రభుత్వాన్ని కోరారు. వారికోరికను మన్నించే స్థితిలో లేడు చక్రవర్తి. అందువల్ల ఆయన డ్యూమా (శాసనసభ)ను రద్దుచేశాడు. 'కాడెట్లు' ఏంచేయాలో తోచని పరిస్థితిలో పడ్డారు. ఫిన్‌లాండ్‌లోని విబోర్గ్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, పన్నులు కట్టవద్దనీ, సైన్యంలో చేరవద్దనీ, ప్రజల నర్థించారు. అయితే, వారి అభ్యర్థనకు ప్రజల్లో మద్దతు లభించలేదు. రెండవ డ్యూమాను ఎన్నికలయ్యాయి. మార్చి 1907లో సభ ఏర్పాటంది. దీన్లో ఎక్కువమంది



BRAOU

మౌలికవాదులున్నారు. అధిక సంఖ్యాకులు సామ్యవాదులు. అలాంటి డ్యూమా ఎక్కువ కాలం చర్చల్లో పాల్గొని విషయాలను నిర్ధారించటం, శాసనాలు చేయటం, జార్‌కు నచ్చలేదు. అందువల్ల, దాన్ని అతడు జూన్‌లో రద్దుచేశాడు. ఆ తరువాత ఎన్నికల చట్టాన్ని, ఏకపక్ష నిర్ణయంగా యిష్టంవచ్చినట్లు మార్చటమూ జరిగింది. నియోజకవర్గాలను తిరిగి విభజించటం జరిగింది. వోటుహక్కు పరిమితమైంది. కొత్త ఎన్నికల చట్టం ప్రాతిపదికంగా ఎన్నుకోబడిన మూడవ డ్యూమా, నవంబర్ 1907లో సమావేశమయింది. ప్రభుత్వపు పని నడపటానికి కావలసిన సంఖ్యాబలం, మూడవ డ్యూమాలో వుంది. 1907–1912ల మధ్య డ్యూమా ఎన్నోసార్లు సమావేశమయింది. నిజమైన అధికారాన్ని అది ప్రదర్శించినప్పటికీ, (అధికారం లేకపోవటం వలన), సాంఘిక బీమా పథకం, విద్యా సంస్కరణలు, భూబ్యాంకులు స్థాపనలాంటి సంస్కరణ లెన్నిటినో చేపట్టింది. 1912లో నాల్గవ డ్యూమా సమావేశమవటం జరిగింది. ఇది మూడవ డ్యూమకంటే తిరోగమన శీలమైంది. అందువల్ల, జార్ సర్వంసహాధికార పరిపాలన నిరాఘాటంగా సాగింది. అలా నిరంకుశుడైన జార్ పరిపాలనలో రష్యా సైద్ధాంతికంగా రాజ్యాంగబద్ధమైన రాజరికమైంది. ఇలాంటి ప్రభుత్వంతో సామ్యవాదులు విసిగిపోయారు. సాయుధ తిరుగుబాటుతో ప్రభుత్వాన్ని బెదిరించసాగారు. విప్లవం ఆసన్నమయినట్లు కన్పించింది. అగస్ట్ 1914లో మొదటి ప్రపంచయుద్ధం మొదలయింది. దేశభక్తి ప్రపూరితమైన అన్ని పక్షాలు ఒక మౌలిక సామ్యవాదులు తప్ప — అందరూ తమ మధ్యవున్న భేదాభిప్రాయాలను విస్మరించి, ప్రభుత్వానికి మద్దతు నిచ్చారు. మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమయినపుడు, రష్యా అంతరంగిక పరిస్థితి అలావుంది.

### 14.4.5 రష్యా — జపాన్ యుద్ధం (1904–1905) రష్యా పరాజయం

చైనా — జపాన్ యుద్ధం (1894—1895)లో జపాన్ సాధించిన విజయాన్ని చూసి, రష్యాకు కన్నుకుట్టింది. వెచ్చటి నీటి రేవు పట్టణమైన అర్థర్ రేవును, రష్యా ఆక్రమించుకోవాలనుకొంది. 1895లో జరిగిన షిమోనోసెకీ సంధి మూలంగా, జపాన్ ఫార్మోజా, లియాతుంగ్ ద్వీపకల్పం, అర్థర్ రేవు పట్టణాన్ని సంపాదించింది. రష్యా, ఫ్రాన్స్ జర్మనీలను తన మిత్రబృందంగా, తనలో కలుపుకొంది. మూడు దేశాలు కలిసి, జపాన్ తాను సంపాదించిన భూభాగాలను వదిలేదాకా, ఆదేశాన్ని బలవంతపెట్టాయి. ఆ మూడు దేశాలు కలసిన సంఘటిత శక్తిని ఎదుర్కొనే బలంలేక, తనతో కలిసే మిత్రదేశాలు లేక, లియాతంగ్ ద్వీపకల్పాన్ని, ఆర్థర్ రేవును వదిలివేసింది, జపాన్ తరువాత 1897లో, చైనాను బలవంతపెట్టి, రష్యా అర్థర్‌రేవును కౌలుకు తీసుకుంది. ఆపైన, ట్రాన్స్—సైబీరియన్ రేలు మార్గం అక్కడి వరకు వచ్చేందుకై అనుమతిని సంపాదించింది. రష్యా జరిపిన ఈ ఆకృత్యంపట్ల, జపాన్‌లో నిరసన ప్రదర్శించటం జరిగింది. ప్రాచ్యంలో జపాన్‌కు రష్యా కాలుదువ్వే శత్రువైంది. రష్యా నెదుర్కొనేందుకు ఐరోపా ఖండంలో తనతో చేయికలిపే మిత్ర దేశంకోసం, జపాన్ వెదుకసాగింది. అదే సమయంలో, బ్రిటన్ దేశానికి కూడా, తూర్పులో ఒక మిత్రదేశం కావల్సివచ్చింది. పశ్చిమాన రష్యా భయం, బర్మా వైపున ఇండో—చైనాలో తిష్టవేసిన ఫ్రెంచివారి భయం, బ్రిటన్‌ను బాధపెట్టింది. తన వలస స్థావరమైన భారతదేశానికి ముప్పుగా వాటిని పరిగణించింది. ఫలితంగా 1902లో, ఇంగ్లాండ్, జపాన్ దేశాలు మిత్రులై, ఒక ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఏదేశంలో యుద్ధం సంభవించినా, పరస్పరం సహాయ, సహకారాల నందించుకోవాలని నిర్ణయించుకున్నాయి 1905లో ఒప్పందాన్ని వ్రాసుకున్నాయి. ఈ ఒప్పందంతో, ప్రాచ్యంలో రష్యా ముందుకు సాగకుండావ్యతిరేకించటానికి తగిన ధైర్యాన్ని సంతరించుకొంది జపాన్. ఇంతలో రష్యా మంచూరియాను ఆక్రమించి, తన సైన్యాన్ని కొరియా సరిహద్దువైపు నడిపింది. ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా, 1904లో జపాన్ రష్యాపై యుద్ధాన్ని ప్రకటించింది. ఇదే రష్యా—జపాన్ యుద్ధం.

జపాన్ రష్యాపై వరుసగా విజయాలను పొందసాగింది. కొరియాపై దండయాత్ర చేసి, రష్యన్లను ద్వీపకల్పాన్నుండి తరిమివేసింది. ఆర్థర్ రేవును ఒకటిన్నర సంవత్సరాల ముట్టడి జరిపి ఆక్రమించుకుంది.

BRAOU

లియాతుంగ్ ద్వీపకల్పాన్నుండి రష్యన్ల నందరిని తరిమివేసింది. మార్చి 1905లో, మంచూరియాలోని ముక్డెన్‌వద్ద, జపాన్ చేతిలో రష్యా సైన్యం ఘోర పరాజయాన్ని పొందింది. ఈలోగా జార్, చైనా సముద్రంలో తాము పోగొట్టుకున్న ప్రదేశాలను తిరిగి సంపాదించటానికి, తన బాల్టిక్ నావికా సైన్యాన్ని పంపాడు. జపాన్ నౌకాదళం ఆ సైన్యంపై విరుచుకుపడింది. పూర్తిగా ఓడించి వేసింది సంపూర్ణ పరాజితుడైన రెండవ నికొలస్ చక్రవర్తి జపాన్‌తో ఏ పద్ధతిలోనైనా, సంధికి సిద్ధపడ్డాడు. అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మధ్యవర్తిగా వుండగా, 1905లో పోర్ట్స్‌మాత్‌లో జపాన్, రష్యాల మధ్య ఒడంబడిక జరిగింది. దాని ప్రకారం, రష్యా ఆర్థర్ రేవుతో సహా, లియాతుంగ్ ద్వీపకల్పాన్ని జపాన్‌కు సమర్పించింది. కొరియాను జపాన్ పలుకుబడిలోని ప్రాంతంగా గుర్తించింది. మంచూరియాను తిరిగి చైనాకు ఒప్పగించింది.

## 14.4.6 ఇంగ్లాండ్‌తో రాజీ—త్రిరాజ్య కూటమి (Triple Entente)

రష్యా—జపాన్ యుద్ధం, ఐరోపా ఖండంలో దేశాల బలాబలాల తూకంపై, ఎంతో ప్రభావాన్ని చూపెట్టింది. అది పరోక్షంగా ఇంగ్లాండ్ — రష్యాల ఒడంబడికకు దారితీసింది. ఈ యుద్ధం, 1904లో కొత్తగా ఏర్పడిన ఇంగ్లాండ్ — ఫ్రాన్స్ దేశాల మిత్రకూటమికి భంగం వాటిల్లేటట్లు తయారయింది. కారణం — ఫ్రాన్స్‌కు మిత్రరాజ్యమయిన రష్యా, ఇంగ్లాండ్‌కు మిత్రరాజ్యమయిన జపాన్‌ల మధ్య శతృత్వం. అయితే, రష్యా పడిపోవడంతో, పరిస్థితి మెరుగయింది. రష్యాను గూర్చి భయపడార్పిందేమిలేదని, ఇంగ్లాండ్ పూర్తిగా సమాధానపడ్డది. మరో ప్రక్క, జర్మన్ సామ్రాజ్యవాదం పట్ల, రష్యాకు భయం మొదలయింది. రెండవ నికొలస్ జార్, రెండవ విలియమ్ కైజర్‌తో స్నేహబంధాలకంత సుముఖంగాలేడు. బెర్లిన్ — బాగ్దాద్ రైలు మార్గ నిర్మాణంపట్ల ఇంగ్లాండ్, రష్యాలు రెండూ, నిరసనను వెలిబుచ్చాయి. భారతదేశ భద్రతపట్ల, ఇంగ్లాండ్‌కు భయం కలిగింది. కాన్‌స్టాంటినోపిల్ పై జర్మన్ ప్రభావం స్థిరపడి పోతుందేమోనని రష్యా భయపడింది. రెండు దేశాలకు ప్రమాదంగా పరిణమించిన జర్మన్ దురాక్రమణ, రష్యా బ్రిటన్ దగ్గరకు చేరేందుకు వీలును కల్పించింది. ఫ్రాన్స్, మధ్యవర్తిత్వం వహించగా, ఆగస్ట్ 31, 1907న ఇంగ్లాండ్—రష్యాలు మిత్రకూటమిగా ఏర్పడ్డాయి. తమ మధ్య వివాదాలకు హేతువులయిన ఆఫ్ఘనిస్తాన్, పర్షియా, టిబెట్లలోని వ్యవహారాలను, శాంతియుతంగా పరిష్కరించుకున్నాయి. తరువాత 1907లోనే, ఈ రెండు దేశాలకూటమి, ఫ్రాన్స్ కూడా చేరిపోగా త్రిరాజ్య మిత్రకూటమిగా ఏర్పాటయింది. ఇది సైన్య సంబంధాలకు బాహిరమైన ఒప్పందం. మూడు దేశాలు, అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇచ్చిపుచ్చుకోవటానికి సిద్ధపడ్డాయి. జర్మనీ, ఆస్ట్రియా—హంగరీ, ఇటలీలలో ఏర్పడిన త్రిరాజ్య మిత్రపక్షానికి (Triple Alliance) వ్యతిరేకంగా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యాలు, త్రిరాజ్య మిత్రకూటమిగా ఏర్పడ్డాయి.

BRAOU

---

### II. మీ అవగాహన పరీక్షించుకొండి

1. 1905, అక్టోబర్ మానిఫెస్టో (ప్రణాళిక) ఎందువల్ల జారీచేయడం జరిగింది.
2. ఏ సంధి ద్వార రష్యా—జపాన్ యుద్ధం ముగిసింది

---

## 14.5 సంగ్రహంగా

---

1. జార్ మొదటి అలెగ్జాండర్ (1855—1881) సేద్యబానిసవిధానాన్ని రద్దు చేసెను—జిల్లాసలహా సంఘాలను ప్రవేశ పెట్టేను— న్యాయస్థానాలను పాశ్చాత్య పద్ధతిలో పునర్వ్యవస్థీకరించెను
2. జార్ అలెగ్జాండర్ III (1881—1894) రూపీకరణవేతన లక్ష్యంగా పెట్టుకొనెను.
3. 19వ శాతాబ్దపు చివరి భాగంలో మరియు 20వ శతాబ్దపు తొలిభాగంలో మార్క్సియన్ భావాలు రష్యాలో వ్యాప్తి చెందనారంభించెను.

4. రష్యాలో 1905లో జరిగిన విప్లవం, 1917లో జరుగబోయే మహావిప్లవానికి మార్గ నిర్దేశకమైంది.
5. 1905లో, రష్యా, జపాన్ చేతిలో ఓటమి పొందటం కూడా రష్యా విప్లవానికి మార్గం వేసింది.

## 14.6 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు

I. 1. ఎందుకనగా అతడు సేద్యబానిస విధానాన్ని రద్దుచేశాడు.
   2. ప్రతి వస్తువు రష్యాకు చెందిన దైయుండాలని, రష్యన్‌భాష, రష్యన్ సంస్కృతి, రష్యన్ మతము, మొత్తం రష్యా సామ్రాజ్యంలో వ్యాప్తి చెందాలను లక్ష్యంగలగియుండేది.

II. 1. ఉదారసంస్కరణలను కోరిన రష్యన్ తిరుగుబాటుదారుల కోరికలకు తలొగ్గినందున, ఇది జారీ చేయటం జరిగింది.
   2. పోర్ట్స్‌మత్ సంధి

## 14.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. *క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయుండి*
   1. రెండవ జార అలెగ్జాండర్ రష్యాలో ప్రవేశపెట్టిన సంస్కరణలను సమీక్షించండి
   2. మూడవ అలెగ్జాండర్ అంతరంగిక విధానాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుము
   3. రెండవ నికొలస్ పాలనా కాలంలోని పారిశ్రామిక ప్రగతిని వర్ణింపుము
   4. రష్యాలోని 1905 విప్లవ కారణాలను, ఫలితాలను వివరించుము
   5. 1906 నుండి 1912 వరకు రష్యాలో జరిగిన రాజ్యాంగపరమైన సంస్కరణలెట్టివి?
   6. రష్యా—జపాన్ యుద్ధ కారణాలను, క్రమాన్ని, ఫలితాలను తెలుపుము

II. *క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.*
   1. 1863 పోలెండ్ తిరుగుబాటును గూర్చి నీవేమెరుగుదువు?
   2. 1863 తరువాత, రెండవ జార్ అలెగ్జాండర్‌లో వచ్చిన మార్పును పరిశీలించుము
   3. ఆంగ్లో—రష్యా మిత్రకూటమి, త్రిరాజ్య మిత్రకూటాల ఏర్పాటుకు దోహదంచేసిన అంశాలెవ్వి?

## 14.8 ఉపయుక్త గ్రంథాలు


1. *Gooch G.P.* : *History of Modern Europe. 1878-1919.*
2. *Hayes C.J.H.* : *The History of Modern Europe, Vol.I, upto 1870 & Vol. II, Since 1870.*
3. *Hazen C.D.* : *Europe Sicne 1815.*
4. *Ketelby C.D.M.* : *A History of Modern Europe.*
5. *Palmer & Perkins* : *International Relations.*
6. *Taylor A.J.P.* : *The Struggle for Mastery in Europe, 1848-1919.*
7. ఎ.వి. కోటిరెడ్డి *&* ఐ. గోపాలకృష్ణ : *ఆధునిక ఐరోపా చరిత్ర, 1453—1945.*
8. తెలుగు అకాడమి ప్రచురణ : *ఆధునిక ఐరోపా చరిత్ర 1453—1945.*


— కె.వి.యస్. వర్రయ్య.



BRAOU

# ఖండం-VIII 1914-1919
# మధ్య ఐరోపా

ఈ ఖండంలో 15వ భాగం నుండి 22వ భాగం వరకు మొత్తం 9 భాగాలున్నాయి. 1914–1945 మధ్య ఐరోపాలో జరిగిన పరిణామాలు ఈ భాగాలలో వివరించారు. మొదటి ప్రపంచ యుద్ధ కారణాలు, ఫలితాలు, రెండు ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో జరిగిన రష్యన్ విప్లవం, ఇటలీలో ఫాసిస్ట్ ప్రభుత్వ స్థాపన, జర్మనీలో నాజీ ప్రభావం, గురించి ఇందులో భాగాలున్నాయి. నానాజాతిసమితిని గురించి వివరంగా తెలిపే ఒక భాగం కూడా ఇందులో వుంది. రెండవ ప్రపంచయుద్ధానికి దారితీసిన పరిణామాల గురించి కూడా ఒక ప్రత్యేక విభాగం వుంది.

B R A O U

BRAOU

# పాఠం 15 మొదటి ప్రపంచయుద్ధ కారణాలు — ఫలితాలు

విషయక్రమము


15. 0 లక్ష్యాలు

15. 1 పరిచయం

15. 2 సాయుధ శాంతియుగం 1870—1914

15. 3 మొదటి ప్రపంచయుద్ధ కారణాలు

15. 3.1 విరోధపూరిత కూటముల ఏర్పాటు — రెండ సైనిక శిబిరాలు

15. 3.2 సైన్య సమాయత్తం

15. 3.3 అంతర్జాతీయ అరాచకం

15. 3.4 విదేశ దురభిమానంతో కూడిన తీవ్రజాతీయవాదం

15. 3.5 సామ్రాజ్యవాదం

15. 3.6 జర్మనీలో యుద్ధోన్మాదం

15. 3.7 యుద్ధానికి ముందు జరిగిన సంఘటనలు

15. 3.7.1 మొరాకో విషమ సమస్య

15. 3.7.2 బాల్కన్ విషమసమస్య

15. 3.7.3 అగాడిర్ సంఘటన లేక రెండవ మొరాకో విషమ స

15. 3.8 మొదటి ప్రపంచయుద్ధానికి తక్షణ కారణం — సరాజీవో హత్య

15. 4.0 యుద్ధ స్వభావం

15. 5.0 యుద్ధగతి

15. 5.1 మొదటిదశ 1914—1917

15. 5.1.1 ప్రాచ్యరంగం

15. 5.1.2 సమీప ప్రాచ్యంలో యుద్ధం

15. 5.1.3 సముద్రంపై యుద్ధం

15. 5.1.4 రష్యా పతనం

15. 5.2 రెండో దశ 1917—1918

15. 5.2.1 కేంద్రశక్తుల లొంగుబాటు

15. 6.0 యుద్ధ ఫలితాలు

15. 6.1 జర్మనీ నష్టాలు

15. 6.2 చర్చి దాని నష్టాలు

15. 6.3 రాచరిక ప్రభుత్వాల స్థానే రిపబ్లిక్ ప్రభుత్వాలు

15. 6.4 నూతన జాతీయరాజ్యాలు

15. 6.5 నిరంకుశపాలన స్థానే ప్రజాస్వామ్యాలు

15. 6.6 స్వయం నిర్ణయాలు ఆసియా, ఆఫ్రికాలో వ్యాప్తి

15. 6.7 అమెరికా రష్యాలపై వాటి ఫలితాలు

15. 6.8 రష్యన్ విప్లవం

15. 7.0 సంగ్రహంగా

15. 8.0 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు

15. 9.0 పరీక్ష నమూనా ప్రశ్నలు

15.10.0 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 15.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు,

1. మొదటి ప్రపంచయుద్ధానికి గల కారణాలను విశ్లేషించ గలగాలి.
2. యుద్ధ గమన మందలి వివిధ దశలను గూర్చి తెలియజేయగలగాలి.
3. మొదటి ప్రపంచయుద్ధపు స్వభావాన్ని వర్ణించ గలగాలి.
4. యుద్ధ ఫలితాలను విశ్లేషించాలి.

## 15.1 పరిచయం

మానవ మారణ హోమానికి కారణమైన 1914—1918 నాటి మొదటి ప్రపంచ యుద్ధం, కనీవినీ ఎరుగనిది. అదేమీ, ఊహించని విషాదంత సంఘటన కాదు. యుద్ధానికి 40 సంవత్సరాల ముందునుండి, ఐరోపాలోని పరిస్థితులు యుద్ధానికి దారితీసేటట్లుగా వున్నాయి. పరిస్థితులు విస్ఫోటనాత్మకంగా (explosive) వున్నప్పటికీ, పెద్ద రాజ్యాలు 1914 దాకా, శాంతియుతంగా వుండేందుకు ప్రయత్నించాయి. ఇలాంటి ప్రశాంతతనే 'సాయుధశాంతి' అని చాల చక్కగా వర్ణించారు.

## 15.2 'సాయుధ శాంతి' యుగం 1870 – 1914

BRAOU

ఐరోపాలో 1870—1914 మధ్యకాలాన్ని 'సాయుధ శాంతియుగ'మని పిల్చారు. ఐరోపాఖండంలోని చాల దేశాలు, ఈ కాలంలోనే పారిశ్రామికీకరణ సాధించి, ఆర్థికాభివృద్ధిని చూరగొన్నాయి. శీఘ్రంగా సాగిన పారిశ్రామికీకరణ, ఐరోపా నాగరికతా స్వరూపాన్నే మార్చివేసింది. 1871 నుండి పరిశ్రమలు, వ్యాపారం విపరీతంగా వ్యాప్తిగాంచాయి. రైలు మార్గాల నిర్మాణం జరిగింది. ఆవిరి ఓడ మార్గాలు ఏర్పడ్డాయి. వ్యవసాయం అభివృద్ధి గాంచింది. సాంకేతిక విద్య, వైజ్ఞానిక పరిశోధనలకు ప్రోత్సాహం లభించింది. దేశ వనరులను పరిశ్రమలు, వర్తకం, వాణిజ్యాల అభివృద్ధికై, స్వేచ్ఛగా వెచ్చించటం జరిగింది. చాల దేశాలు ప్రపంచంలో కెల్లా, గొప్ప వ్యాపార, వస్తూత్పత్తి కేంద్రాలుగా తయారయ్యాయి. ఐరోపా పారిశ్రామికీకరణ వలన ముడిపదార్థాల సంపాదనకు, తయారయిన వస్తువుల విక్రయానికి, వలస స్థావరాలు ఎంతో అవసరమయ్యాయి. ఐరోపా రాజ్యాల ఈ ఆకలికి, ఆఫ్రికా, ఆసియా దేశాలు ఎఱ అయ్యాయి. స్థావర శోధన, ఐరోపా రాజ్యాల మధ్య వలస స్థావర శతృత్వానికి, పోటీకి దారితీసింది. ఈ యుద్ధాలు చిన్నవి; ఒక ప్రదేశానికి పరిమితమైనవి. ఐరోపా ఖండంలో ఇంకా శాంతి వెలకొనేవుంది.

పారిశ్రామికీకరణ ఐరోపాలో కార్మికవర్గ ఉద్యమాన్ని తీసుకువచ్చింది. సమాజంలో ఇంకో క్రొత్తవర్గం కార్మికవర్గం తలెత్తింది. పారిశ్రామిక కార్మికులు అధిక సంఖ్యాకులయ్యారు. వారి జీతాలు చాల తక్కువ. దీర్ఘకాల పనిగంటలు, అత్యల్పమైన వేతనాలు, పారిశ్రామికాభివృద్ధి తొలి దశలోని లక్షణాలు. గనుల్లో, కర్మాగారాల్లో స్త్రీలకు, పిల్లలకు కూడ పనులివ్వబడ్డాయి. పారిశ్రామిక వాడలచుట్టూ, మురికివాడలు వెలిశాయి. ఇది దారిద్ర్యానికి, అనారోగ్యానికి, అవినీతికీ, నేరాలకూ కేంద్రమయ్యాయి. పెట్టుబడిదారునకు, కార్మికులకు మధ్య సంఘర్షణ, పారిశ్రామిక సమాజ ప్రధాన లక్షణమైంది. కార్మికుల స్థితిని మెరుగుపర్చేందుకై, ఎన్నో సాంఘిక, మానవతా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇవి, వరుసను తెలిపే రకరకాల సామ్యవాద ఉద్యమాలు తలెత్తటానికి కారణమయ్యాయి. కొంతమంది మౌలిక సమాజవాదులు సమ్మెలు చేయటం, నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాట్లను లేవనెత్తటం, మొదలెట్టారు. ఐరోపాలో కొన్నిరాజ్యాలు,

కార్మికుల పరిస్థితిని మెరుగుపర్చేందుకై చట్టాలను ప్రవేశపెట్టాయి. బిస్మార్క్ ఆధ్వర్యంలో, జర్మనీ దేశంలో ప్రభుత్వ సామ్యవాదం ప్రవేశపెట్టబడింది. 1905 విప్లవం తరువాత, నిరంకుశుడైన జార్ చక్రవర్తి పరిపాలనలోని రష్యాకూడ, ఉదారవాదం వైపు మొగ్గుచూపింది. ఆ విధంగా కార్మికులకు, పెట్టుబడిదారీ దేశాలకు మధ్య, యుద్ధం తొలగిపోయింది.

సాయుధ శాంతి యుగపు ప్రముఖ లక్షణాలలో యింకొకటి దురుసైన జాతీయవాదం (militant nationalism) జాతీయవాదం, దేశాల మధ్య అసామరస్యత (estranged relations) కు కారణమైంది. ట్యుటానిక్ జాతులైన జర్మన్, ఆస్ట్రియాల ప్రజలకు, స్లావ్ జాతులయిన రష్యా, సెర్బియా ప్రజలకు మధ్య, గాఢమైన వైరముంది. 19వ శతాబ్దం నుండి ఆల్సాస్‌లొరైన్ రాష్ట్రాలు, జర్మనీ—ఫ్రాన్స్‌ల మధ్య వివాదానికి కారణమయ్యాయి. ఇటాలియన్లు, ఆస్ట్రియాను తమజాతి శత్రువుగా పరిగణించసాగారు. 1908లో ఆస్ట్రియా, బోస్నియా, హెర్జ్ గోవినాలను తనలో కలుపుకోవటం, సెర్బియా, దాని మిత్రదేశమైన రష్యాల నిరసనకు కారణమైంది. ఐరోపా నుండి టర్కీ బహిష్కరణ తరువాత, బాల్కన్ రాజ్యాల మధ్య శతృత్వం, పోటీ అధికమయ్యాయి. పరస్పర సంశయాలు, వైరాలు, ఈ దేశాలను ఆయుధ సేకరణకై పరుగులు పెట్టించాయి. అన్ని ఐరోపాదేశాలు, తమ సైనికబలాన్ని పెంచుకున్నాయి. 1907 కల్లా ఐరోపా ఖండం రెండు సాయుధ శిబిరాలుగా విడిపడటం జరిగింది. ఆ రెండ మధ్య అనారోగ్యకరమైన ఆయుధ సేకరణకై పోటీకూడా సాగింది. ఐరోపా శాంతికి ఎన్నో సార్లు ప్రమాదం ఏర్పడినా, పెద్ద ఎత్తున యుద్ధం జరగలేదు. 1914 దాకా వాయిదా పడింది. ఆ విధంగా, సాయుధ శాంతియుగపు ముఖ్య లక్షణాలు పారిశ్రామికీకరణ, కార్మికవర్గ ఉద్యమం, దురుసు జాతీయవాదం.

## 15.3 మొదటి ప్రపంచ యుద్ధ కారణాలు

మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభానికి గల సాధారణ కారణాల నిలా పేర్కొనవచ్చు.

### 15.3.1 విరోధపూరిత కూటముల ఏర్పాటు — రెండు సైనిక శిబిరాలు

1907 కల్లా ఐరోపా ఖండం, రెండు సైనిక శిబిరాలుగా విడిపడింది. అవి, త్రిరాజ్య కూటమి (Triple Alliance), త్రిరాజ్య మిత్రకూటమి (Triple Entente). 1879లో జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీల మైత్రీ సంబంధాలకై, ఒప్పందానికి వచ్చింది. అది అలా, రెండు దేశాల మిత్రపక్ష మయింది. 1982లో ఇటలీ కూడా ఈ మిత్రపక్షంలో చేరగా, అది త్రిరాజ్య కూటమయింది. బిస్మార్క్ జర్మనీకి ఛాన్సలర్‌గా వున్నంతకాలం, ఫ్రాన్స్, రష్యాలు ఒక దగ్గరకు రాకుండా, తన చేతనైనంతగా ప్రయత్నించాడు. అయితే 1890లో, ఆయన గద్దె దిగిపోయిన తరువాత, జర్మనీ రష్యాను లక్ష్యపెట్టలేదు. అప్పటినుండి, రష్యా ఫ్రాన్స్‌వైపు మొగ్గుచూపనారంభించింది. ఫ్రాన్స్ కూడా రష్యాతో స్నేహ సంబంధాలకై, ప్రయత్నించ సాగింది. అలా 1894లో, ఫ్రాంకో—రష్యన్ మిత్రకూటమి ఏర్పడింది. ఇంగ్లాండ్, తన ఏకాకి విధానానికి స్వస్తిచెప్పి, స్నేహితులకై వెదకులాట ప్రారంభించింది. జర్మనీ నౌకా విస్తరణ కార్యక్రమాలకు జడిసిన ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌తో సౌహార్ద్ర పూరితమైన ఒప్పందాన్ని చేసుకుని, మిత్రకూటమిగా, రెండు సైనిక శిబిరాలుగా విడిపోయింది. త్రిరాజ్యకూటమిలో జర్మనీ, ఆస్ట్రియా—హంగేరి, ఇటలీ దేశాలున్నాయి. త్రిరాజ్య మిత్రకూటమిలో ఫ్రాన్స్, రష్యా, ఇంగ్లాండ్‌లున్నాయి. పరస్పర ద్వేషం, ఈర్ష్యాసూయలు, రెండు శిబిరాల మధ్య పెరిగాయి. రహస్య మిత్రవర్గాలుగా ఏర్పడటం, దాని వలన జనించిన పరస్పర ద్వేషం, 1914లో యుద్ధం మొదలవటానికి కారణభూతమయ్యాయి.

### 15.3.2 సైన్య సమాయత్తం

మొదటి ప్రపంచయుద్ధం రావటానికి గల కారణాల్లో మరొకటి, సైనిక వ్యవస్థ, మిత్రవర్గ విధానం, ఐరోపా



BRAOU

ఖండాన్ని రెండు శత్రు శిబిరాలుగా తయారుచేసింది. మొదటగా రాజ్యాలు మిత్రవర్గాలుగా ఏర్పడినాయి. జాతీయ భద్రతకోసం, అయితే వాస్తవానికి, ఈ మిత్ర వర్గ ప్రాదుర్భావం, ఐరోపాఖండ రాజ్యాల భద్రతకు భంగం వాటిల్లేటట్లుగా, తయారయింది. ప్రతివర్గం, ఎదుటి వర్గం సైన్య సమాయత్తం చేస్తుందని, భయపడింది. ఈ అపనమ్మకం, అనుమానం, ఆయుధ సమీకరణకైన పోటీకి, దారితీశాయి. సంవత్సరం ఐరోపా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితిని కలిగించి, మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావానికి భూమిక అయింది.

## 15.3.5 సామ్రాజ్యవాదం

సామ్రాజ్యవాదం, వలస స్థావరాల విషయంలోని వైరం, మొదటి ప్రపంచయుద్ధానికి మరోసమిధ అయింది. 19వ శతాబ్దంలో ఐరోపాలో జరిగిన శీఘ్ర పారిశ్రామికీకరణ, ముడిపదార్థాల, మార్కెట్‌ల అవసరాన్ని సృష్టించింది. ప్రతిదేశం, ప్రపంచంలోని అన్ని ప్రదేశాల్లో మార్కెట్లను సంపాదించ ప్రయత్నించింది. ఆఫ్రికా, ఆసియాల్లో రక్షక రాష్ట్రాలను (Protectorates) స్థాపించటం, వెనుకబడి రంగాలను పెంచటానికి ఈ దేశాలు చేసిన కృషి వాటి మధ్య సామ్రాజ్యవాద పరమైన వైరం రాజుకొనటానికి, కారణమై ఇది, ఇంకా కొన్ని విషమ సమస్యలకు దారితీసింది. బాల్కన్లలో ఆస్ట్రియా, రష్యాలు సంఘర్షణ పడటం మొదలెట్టాయి. 20వ శతాబ్ది మొదటినుండి జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యాలకు తీవ్రసామ్రాజ్య వాద ప్రత్యర్థి అయింది. రెండవ విలియం కైజర్ (చక్రవర్తి) తలపెట్టిన బెర్లిన్—బాగ్దాద్ రైలు మార్గం, బాల్కన్‌లలో రష్యా ఆసక్తులను, తూర్పున ఇంగ్లాండ్ ఆసక్తులను దెబ్బతీసేటట్లుగా కన్పించింది. దక్షిణ ఆఫ్రికాలో జర్మనీ విస్తరణ, ఆ ప్రాంతంలోని బ్రిటీష్ ప్రాభవానికి ప్రమాదమైంది. కీల్ కాలువను వెడల్పుచేయటం, నౌకారంగంలో ఇంగ్లాండ్‌తో పోటీపడటానికి జర్మనీ చేసిన అన్ని ప్రయత్నాలు, ఇంగ్లాండ్‌కు తన సముద్రాధిపత్యాన్ని జర్మనీ ధిక్కరించినట్లనిపించింది. పైగా, మొరాకోలో జర్మనీ,ఫ్రాన్స్‌లు విరోధులయ్యాయి. మొరాకో. అగడిర్ విషమ సమస్యలు, జర్మనీ—బ్రిటన్‌ల మధ్య పూర్తి వైరానికి కారణమయ్యాయి. ఈ రెండు దేశాల మధ్య తలెత్తిన ఆర్థిక వైరం, అన్నిటికంటేఎక్కువ శత్రుత్వాన్ని కల్గించింది. 20వ శతాబ్ది ప్రారంభానికల్లా, జర్మనీలో తయారయిన పారిశ్రామిక వస్తువులు, బ్రిటన్‌తో తీవ్రంగా పోటీచేయడం మొదలెట్టాయి. ఈ ఆర్థిక సామ్రాజ్యవాదం కూడ, ఇంగ్లాండ్ జర్మనీల వేర్పాటుకు కారణమైంది. ఆ విధంగా మొదటి ప్రపంచ యుద్ధానికి సామ్రాజ్యవాదం కూడ, ఒక కారణమైంది.

## 15.3.6 జర్మనీలో యుద్ధోన్మాదం

జర్మనీ మొదటినుండీ, సైనిక రాజ్యమే. బిస్మార్క్ యొక్క "కఠిన దండనీతి" (Blood & Iron) విధానం వల్ల ఏర్పడిన రాజ్యం, జర్మనీ. జర్మనీ ఐక్యత సాధించిన తరువాత కూడ, అదే విధానాన్నవలంబించసాగింది. జర్మన్‌లు సైనిక వ్యవస్థ పట్ల గొప్ప భక్తులు. "ప్రష్యా జాతీయ పరిశ్రమ, యుద్ధ" మని ఎవరో చక్కగానే అన్నారు. యూరప్‌లో కెల్లా బలమైంది, శక్తివంతమైనదీ, జర్మన్ సైన్యం. 20వ శతాబ్ది మొదట్లో, జర్మనీలో అధికంగా యుద్ధ ప్రచారం జరిగింది. రెండవ విలియమ్ కైజర్‌గా సింహాసన మధిష్టించటంతో, జర్మనీలో యుద్ధోన్మాదం మొదలైంది. అతడు యువకుడు, చురుకైనవాడు. జర్మనీ గొప్ప ప్రపంచ శక్తిగా గుర్తింప బడాలనుకునేవాడు. కొత్త కైజర్ సారధ్యంలో, జర్మనీ తనకో సముచిత స్థానాన్ని, సామ్రాజ్యాన్ని కోరింది. 'వెల్‌పాలిటిక్'లేక 'ప్రపంచ విధానం' జర్మన్‌ల నినాదమైంది. ఇదే సమయంలో, జర్మన్‌లనో కొత్తనమ్మకం ఆవహించింది. తమజాతి గొప్పదనీ (అందరికంటె), తమ సంస్కృతి ప్రపంచాన్ని జయించటానికై నిర్దేశింపబడినదనీ, జర్మన్‌లు నమ్మారు. మహత్వాకాంక్షతో కూడిన కైజర్ సామ్రాజ్యవాద విధానం, ఈ నమ్మకానికి అగ్నిలో ఆజ్యం పోసినట్లయింది. ఇది సాధించటానికి, బ్రిటన్‌పై నౌకాధిపత్యం సాధించవలసి వుంది జర్మనీ. 1898, 1907లలో కైజర్, గొప్పగా నౌకావిస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాడు. ఇది బ్రిటీష్ వారి శత్రుత్వాన్ని, పోటీని, కొనితెచ్చుకుంది. జర్మనీ బ్రిటన్ నౌకాధిపత్యాన్ని సవాలు చేయనంతవరకు, రెండు

దేశాల మధ్య సంబంధాలు సౌహార్ద్రపూర్వంగానే వున్నాయి. బిస్మార్క్, బ్రిటన్‌తో పోటీపడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాడు. అయితే, ఆయన పదవీ విరమణ చేసిన వెంటనే, క్రొత్త కైజర్, జర్మనీ సాంప్రదాయిక వైదేశిక విధానాలను మార్చివేశాడు. ఇది, ఇంగ్లాండ్, జర్మనీల మధ్య సంబంధాలను నాశనం చేసింది.

## 15.3.7 యుద్ధానికి ముందు జరిగిన సంఘటనలు

మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభానికి ఒక దశాబ్దం ముందు, అంటే 1905—1914 మధ్యకాలంలో, ఐరోపాలో వరుసగా రకరకాల సమస్యలు ఏర్పడ్డాయి. ఇవి, రెండు సాయుధ శిబిరాలను యుద్ధోన్ముఖులను చేశాయి. అయితే, 1914 దాకా పెద్ద యుద్ధం జరగకుండా వుండటమనేది, అద్భుతం.

### 15.3.7.1 మొరాకో విషమ సమస్య

ఆఫ్రికా ఉత్తర తీరంలోని ఫ్రెంచి అల్జీరియాకు పొరుగుదేశం, మొరాకో. ఫ్రాన్స్, జర్మనీ రెండు దేశాలకూ మొరాకోలో, ఆర్థికపరమైన ఆసక్తివుంది. 1905లో మొరాకోలో, రాజకీయ పరిస్థితులు అస్తవ్యస్తంగా వున్నాయి. ఫ్రాన్స్ ఆ దేశ వ్యవహారాల్లో కల్పించుకోవాలని నిశ్చయించుకుంది. పరిస్థితులను మెరుగుపర్చేందుకు సంస్కరణలు చేపట్టేటట్లుగా, ఫ్రాన్స్ సుల్తాన్ అబ్దుల్ అజీజ్‌ను బలవంతపెట్టింది. అయితే, మొరాకో అంతరంగిక వ్యవహారాల్లో ఫ్రాన్స్ తలదూర్చటానికి, జర్మనీ అభ్యంతరాన్ని తెలిపింది. రెండవ విలియమ్స్ కైజర్, తానే స్వయంగా సైన్యసమేతుడై, టాంజియర్‌లో కాలిడి, సుల్తాన్ స్వాతంత్ర్యానికి తన మద్దతును ప్రకటించాడు. ఈ జర్మనీ సైనిక విధాన వైఖరి, పెద్ద అంతర్జాతీయ విషమ సంఘటనగా దీన్నే మొదటి మొరాకో విషమ సంఘటన (1905)గా పేర్కొంటారు తయారైంది. అయితే ఫ్రాన్స్, మొరాకో వివాద పరిష్కారార్థమై, పెద్దదేశాల అంతర్జాతీయ సమావేశాన్ని జరపాలన్న జపాన్ కోరికను మన్నించటంతో, పెద్ద యుద్ధం జరిగే పరిస్థితి తొలగిపోయింది. ఆ ప్రకారం, 1906లో దక్షిణ స్పెయిన్‌లోని అల్జిసిరాస్‌లో ఒక అంతర్జాతీయ సమావేశం జరగటానికి ఏర్పాటు చేయబడ్డాయి. 1904లో బ్రిటన్, ఫ్రాన్స్‌ల మధ్య ఏర్పడిన మైత్రీకూటమిని ధ్వంసం చేయటమే, జర్మనీ లక్ష్యం. కాని సమావేశంలో చర్చలు సాగినంతసేపూ, బ్రిటన్, ఇటలీ, మిగతా దేశాలూ ఫ్రాన్స్‌ను సమర్థిస్తూనే వున్నాయి. సమావేశంలో జర్మనే ఒంటరిదయిపోయింది. బ్రిటన్ మద్దతుతో, ఫ్రాన్స్ మొరాకోలో తన రక్షక ప్రభుత్వాన్ని స్థాపించింది. జర్మనీ ఆశలకది, పెద్ద ఆశనిపాతమయింది. ఇంగ్లాండ్‌పై ప్రత్యేకంగా కోపం వహించింది. ఆ విధంగా, మొరాకో విషమ సమస్య, జర్మనీ, ఇంగ్లాండ్‌ల మధ్య పాత వైరాన్ని పునరుద్ధరించింది. ఫ్రాన్స్ ఇంగ్లాండ్‌ల మధ్య స్నేహాన్ని మరింత పటిష్టం చేసింది.

### 15.3.7.2 బాల్కన్ విషమ సమస్య

1907లో ఇంగ్లాండ్—రష్యాల మధ్య జరిగిన సౌహార్ద్ర ఒడంబడిక, అంతర్జాతీయ రాజకీయ చతురతలో మచ్చుతునక. రెండు దేశాల మధ్య ఎంతోకాలంగా సాగుతున్న శతృత్వం దీంతో అంతరించిపోయింది. దీంతో, జర్మన్‌ల మనస్సుల్లో ఉద్రిక్తత ప్రారంభమయింది. జర్మనీని అందరూ చుట్టుముట్టారని, కైజర్ తీవ్రంగా నొసమెన్నాడు. త్రిరాజ్య కూటమిని పటిష్టం చేయాలనుకున్నాడు. 1908తో తలెత్తిన యంగ్‌టర్క్ ఉద్యమం, టర్కీ పునరుద్ధరణకు నాంది అవుతుందేమోనని, ఆస్ట్రియా కూడ భయపడ్డది. అందువల్ల, జర్మనీ సమర్థించటంతో, 1908లో ఆస్ట్రియా—హంగరీ, బోస్నియా, హెర్జ్ గోవినా రాష్ట్రాలను తనలో కలుపుకుంది. ఇది, 1878 బెర్లిన్ ఒడంబడికను భంగపరచింది. ఆస్ట్రియా చర్యను, సెర్బియా తీవ్రంగా నిరసించింది. రష్యా, సెర్బియాను సమర్థించింది. ఆస్ట్రియా—సెర్బియాల వివాదం వల్ల, యుద్ధచ్ఛాయలు అలుముకున్నాయి. బోస్నియా, హెర్జ్‌గోవినా రాష్ట్రాల నష్టాన్ని పూరించటానికై, టర్కీకి ఆస్ట్రియా నష్టపరిహారాన్నివ్వటంతో, యుద్ధం తప్పిపోయింది. ఆస్ట్రియా—హంగరీ, బోస్నియా, హెర్జ్‌గోవినా రాష్ట్రాలను కలుపుకోవటానికి టర్కీ అంగీకరించటంతో, రష్యా ఏమనలేకపోయింది. మౌనం వహించింది. అయితే ఈ కలిపివేత ఆస్ట్రియా

BRAOU

సెర్బియాల మధ్య తీవ్ర వైమనస్యతకు దారితీసింది. సెర్బియా విరోధ వైఖరి బాల్కన్‌లలో ప్రశాంతతకు, ప్రమాద కారణమైంది. ఈ పరిస్థితే చివరకు, మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

### 15.3.7.3 అగాడిర్ సంఘటన లేక రెండో మొరాకో విషమ సమస్య

1911లో మొరాకో, అంతఃకలహం చెలరేగింది. మొరాకో సుల్తాన్, ఫ్రాన్స్ సహాయాన్నర్థించాడు. వెంటనే ఫ్రాన్స్, నౌకాదళాన్ని పంపింది. మొరాకోలో దిగిన ఈ నౌకాదళం, రాజధాని అయిన ఫెజ్‌ను ఆక్రమించి, మొరాకోలో ఫ్రెంచి జోక్యాన్ని, జర్మనీ వ్యతిరేకించింది. జర్మన్‌ల, జర్మనీ ఆర్థిక ఆసక్తుల పరిరక్షణార్థం, 'పాంథర్' అనే పేరుగల ఫిరంగి నౌకను, మొరాకో అట్లాంటిక్ తీరంలో వున్న అగాడిర్ రేవుకు పంపింది జర్మనీ. మళ్ళీ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఐరోపాలో ప్రశాంతతకు ప్రమాద మేర్పడింది. దీన్నే, అగాడిర్ సంఘటన, లేక రెండో మొరాకో సమస్య అంటారు. ఈ విషయంలో బ్రిటన్, ఫ్రాన్స్‌ను బాగా సమర్థించింది. జర్మనీ సైనిక చర్యను గర్హించింది. జర్మనీ బ్రిటన్‌తో యుద్ధంజేసే సాహసకృత్యం చేయసిద్ధంగా లేదు. ఫలితంగా, జర్మనీ తన యుద్ధనౌకను తిరిగి వెనక్కు తెప్పించుకుంది. ఆ విధంగా, యుద్ధం ఆగిపోయింది. సంవత్సరానికీ, పెద్దదేశాల సైన్యం, నౌకాదళం, ఆయుధ సేకరణ విపరీతంగా పెరగసాగాయి. అలా 1890 తరువాత, ఐరోపాఖండ దేశాల్లో పెద్ద సైన్యాలు, పెద్దపెద్ద సైనిక బడ్జెట్లు, రివాజయిపోయాయి. జర్మనీ, ఇంగ్లాండ్‌ల నౌకాదళాల మధ్య, తీవ్రమైన పోటీ మొదలయింది. రెండుదేశాలు నౌకా ఆయుధ నౌకా ఆయుధ సమాయత్తం చేయసాగాయి. జర్మనీ తయారుచేసిన ప్రతిఒక్క నౌకకు, ఇంగ్లాండ్ రెంటిని తయారుచేయసాగింది. హేగ్‌లో జరిగిన రెండు సమావేశాలు, ఈ ఆయుధపోటీని ఆపలేకపోయాయి. ఆయుధ సేకరణ 1912 నుండి, శీఘ్రగతిన సాగింది. ఆస్ట్రియా హంగేరి, రష్యాలు, తమ సైనిక సంఖ్యను అధికం చేశాయి. ఆయుధ సేకరణ పోటీలో, ఫ్రాన్స్ కూడా ఉత్సాహంగా పాల్గొన్నది. ఫ్రెంచి, రష్యన్, సైనిక విస్తరణకు భయపడిన జర్మనీ కూడా, తన స్థిరసైన్యాన్ని పెంచసాగింది. పెద్ద యుద్ధమేదో రాబోతుందన్న నమ్మకంతో, చిన్నచిన్న దేశాలు కూడా సైన్య సమాయత్తం చేయసాగాయి. ఈ ప్రయత్నాలన్నీ 1914 యుద్ధంతో పరాకాష్టకు చేరుకున్నాయి.

### 15.3.3 అంతర్జాతీయ అరాచకం

ఐరోపాలో ఏర్పడిన అరాచకం పరిస్థితి, యుద్ధానికి గల కారణాల్లో మరొకటి. యుద్ధ నిర్మూలనకైన శాంతి యంత్రాంగం నాశనమై పోవటం, అంతర్జాతీయ అరాచక పరిస్థితుల నేర్పరిచింది. రాజ్యాల మధ్య వివాద పరిష్కారానికై అంతర్జాతీయ యంత్రాంగమేదైనా వుండివుంటే, యుద్ధం వచ్చివుండేది కాదు. నెపోలియన్ యుద్ధాల తరువాత, భవిష్యత్తులో యుద్ధాలు రాకుండా ఆపేందుకై ఏర్పడిన ఐరోపా బద్ధకూటమి (Concer of Europe) అకాలమృత్యువు వాతబడింది. దానికి బదులుగా మరేదీ, ఆస్థానాన్నాక్రమించలేదు. బిస్మార్ రహస్య మిత్రవర్గ విధానం, రాజ్యాల మధ్య స్నేహసంబంధాల పెరుగుదలకు భంగమయ్యే వాతావరణా కల్పించింది. ఒకరిపై మరొకరికున్న అపనమ్మకం, అనుమానం, అందరూ ఆయుధ సన్నద్ధులౌటా దారితీసింది. రెండవ నికొలాస్ జార్, మధ్యవర్తి తీర్పుకు ఏమైనా అవకాశాలున్నాయేమోనని 1899, 1907 తలపెట్టిన రెండు హేగ్ సమావేశాలు, ఘోర పరాజయాన్ని పొందాయి. ప్రపంచ శాంతికై, శాశ్వ అంతర్జాతీయ యంత్రాంగ నిర్మాణ ప్రయత్నంలో, రెండు సమావేశాలు ఫలితాలను సాధించలేదు. సమావేశ ఫలితంగా హేగ్‌లో, మధ్యవర్తి నిర్ణయ న్యాయస్థానమేర్పాటైనా, రాజ్యాల మధ్య శాంతిని మా సాధించలేకపోయింది. రెండు మొరాకో విషమ సమస్యల పరిష్కారానికి గాని, ప్రభంజనంలా, దాహకశక్తి సాగిన రెండు బాల్కన్ యుద్ధాల నివారణకు గాని, ఎలాంటి శాంతి యంత్రాంగం లేకుండింది. అంతర్జాతీయ యంత్రాంగం, నైతిక విలువలు మృగ్యమవటం వల్ల, 1914లో మహాయుద్ధం దాపురించింది.

### 15.3.4 విదేశ దురభిమానంతో కూడిన తీవ్ర జాతీయవాదం

యుద్ధం తలెత్తటానికి మరో కారణం, తీవ్ర, సంకుచిత జాతీయవాదం, దేశభక్తినే, జాతీయవాదమం టారు.



BRAOU

దేశభక్తి అంటే, ప్రజలకు తమ దేశంపై గల ప్రేమ, అభిమానం, తమ దేశాన్ని ప్రేమించటంతోపాటు, ఇతర దేశాలను ద్వేషించటం కూడ ప్రారంభమయింది. జర్మనీ పైని ప్రేమ, ఫ్రాన్స్‌ను ద్వేషించేట్లుగా చేసింది. ఈ జాతీయవాదం, దేశ దురభిమానానికి దారితీసింది. ఇది రాజ్యాల మధ్య, అసఖ్యతను సృష్టించింది. ట్యుటానిక్ జాతులు, స్లావ్ జాతుల మధ్య వైరం ఎంతోకాలంగా నెలకొనివుంది. జర్మనీ సంఘటిత మైనప్పటినుండి, ఆల్సాస్, లొరైన్ రాష్ట్రాలు, ఫ్రాన్స్, జర్మనీల మధ్య వివాద కారణమయ్యాయి. ఇటాలియన్‌లు ఆస్ట్రియాను తమ జాతి శత్రువుగా పరిగణించసాగారు. పైగా 'ఇటాలియా ఇర్రెడెంటా'ను ఆస్ట్రియా పాలన నుండి విముక్తిచేయ నభిలషించారు. బోస్నియా, హెర్జ్‌గోవినాలను ఆస్ట్రియా కలుపుకోవటాన్ని సెర్బియా నిరసించింది. సెర్బియాతో జాత్యైక్యత కలిగిన ఈ రెండు రాష్ట్రాల ప్రజలు, తాము సెర్బియాతో కలిసిపోవాలనే జాతీయవాద భావలతో ఊగిసలాడి పోయారు. ఐరోపా నుండి టర్కీ బహిష్కరింపబడిన తరువాత, బాల్కన్ రాజ్యా మధ్య వైరం మొదలైంది. బాల్కన్ రాజ్యాలైన బల్గేరియా, రుమేనియా, సెర్బియా, గ్రీస్, మాంటినిగ్రోల మధ్య వైరం, 1913లో జరిగిన రెండవ బాల్కన్ యుద్ధంగా, పతాకస్థాయి నందుకొంది. మిగతా బాల్కన్ రాజ్యాల కూటమి వలన, ఆ యుద్ధంలో అవమానపడిన బల్గేరియా, పగతీర్చుకోటానికి యుద్ధం చేయకృతనిశ్చయమైంది. సెర్బియాలో ప్రభావితమైన తీవ్రజాతీయవాదం, సెర్బియా, ఆస్ట్రియా హంగేరీల మధ్య వైరానికి కారణమయింది. ఈ బాల్కన్ విషమ పరిస్థితే, చిట్టచివరకు మొదటి ప్రపంచయుద్ధానికి నెపంగా పరిణమించింది. ఆ విధంగా, దేశ దురభిమానంతో కూడిన జాతీయవాదం, మొరాకోను ఫ్రెంచివారి రక్షణలోని రాష్ట్రంగా, జర్మనీ గుర్తించింది. జర్మనీకి నష్టపరిహారంగా, ఫ్రెంచి కాంగోలో విశాలమైన భూభాగాలు ఇవ్వబడ్డాయి. చివరకు, ఆఫ్రికాలోని ఫ్రెంచి వలస సామ్రాజ్యాలో ఒక భాగమైంది మొరాకో.

## 15.3.8 మొదటి ప్రపంచయుద్ధానికి ప్రత్యక్ష కారణం, సరాజెవో హత్య

ఆస్ట్రియా సింహాసనానికి వారసుడైన ఆస్ట్రియా ఆర్చ్‌డ్యూక్, ప్రిన్స్ ఫెర్డినాండ్ హత్య, మొదటి ప్రపంచ యుద్ధం మొదలవటానికి, ప్రత్యక్షకారణం. 1914 ఐరోపాలో పరిస్థితి మహాయుద్ధాన్ని రెచ్చగొట్టేటట్లుగా వుంది. బాల్కన్ ఖండంలో ఆస్ట్రియా హంగేరీ, సెర్బియాల మధ్య వైరం, ప్రవర్ధమాన మవుతూనేవుంది. యుద్ధం తలెత్తటానికి కావలసింది, ఏదో ఒక నెపం. 1914 జూన్ 28న ఆ నెపం దొరికింది. బోస్నియా రాజధాని సరాజెవోలో ఆర్చ్‌డ్యూక్ ప్రిన్స్ ఫెర్డినాండ్, ఆయన భార్య, హత్యచేయబడ్డారు. అఖిల సెర్బియన్ సంఘానికి చెందిన 'నల్లచేయి' (Black Hand) అనే రహస్య సెర్బియన్ సంఘానికి చెందిన ఒక సభ్యుడు హత్యచేశాడు. సెర్బియన్ ప్రజలు నివసించే ప్రాంతాల ఏకీకరణ, లేక దాని సాధనలో మరణించడమే, ఆ సంఘ ఆశయమై యుండెను. సెర్బియా ప్రోత్సాహంతో, యీ హత్య జరిగింది. సెర్బియాను అణగద్రొక్కడానికి, క్రొత్త పరిస్థితిని తన కనువుగా మలచుకోవాలని చూసింది ఆస్ట్రియా. దానిపై ఆస్ట్రియా, సెర్బియాకు ఒక అల్టిమేటమ్ (తుది హెచ్చరిక)ను పంపింది. సెర్బియా, దానికి డొంకతిరుగుడుగా సమాధాన మిచ్చింది. జర్మనీ మద్దతుతో ఆస్ట్రియా, సెర్బియాపై యుద్ధ ప్రకటన చేసింది. సెర్బియాకు మిత్రదేశమైన రష్యా, ఆస్ట్రియా, సెర్బియాపై యుద్ధ ప్రకటన చేసింది. సెర్బియాకు మిత్రదేశమైన రష్యా, ఆస్ట్రియా సెర్బియాపైచేసిన యుద్ధప్రకటన వార్తను విని, తాను జర్మనీపై యుద్ధ ప్రకటన చేసింది. రష్యా మిత్రరాజ్యమైన ఫ్రాన్స్ కూడ జర్మనీపై యుద్ధ ప్రకటన చేసింది. బెల్జియం తాటస్థ్యాన్ని జర్మనీ భంగపరచగా, బ్రిటన్ కూడా ఫ్రాన్స్ రష్యాలతో చేయి కలిపింది. ఆ విధంగా 1914 సంవత్సరపు ప్రపంచ మహాయుద్ధం మొదలైంది.

---

## I. మీ అవగాహనను పరీక్షించుకొండి.

---

1. 1905 నుండి 1914 వరకు ప్రపంచంలో ఏర్పడిన మూడు విషమ సమస్యలేవి.
2. మొదటి ప్రపంచయుద్ధానికి సన్నిహిత కారణమేది.

BRAOU


EUROPE
in 1914
European Allied States of World War I
Central States of World War I
Neutral states
Atlantic Ocean
Arctic Ocean
ICELAND
IRELAND
GREAT BRITAIN
FRANCE
SPAIN
ITALY
GERMAN EMPIRE
AUSTRIA-HUNGARY
RUSSIA
OTTOMAN EMPIRE
Black Sea
Caspian Sea
Aral Sea
PERSIA
ARABIA
EGYPT
TRIPOLITANIA
ALGERIA
MOROCCO
Mediterranean Sea
Adriatic Sea
CRETE
CYPRUS
SICILY
SARDINIA
CORSICA
Persian Gulf
Lisbon
Tangier
Algiers
Tunis
Tripoli
Benghazi
Cairo
Jerusalem
Brest
Berlin
Vienna
Naples
Barcelona
DENMARK
THE NETHERLANDS

## 15.4 యుద్ధస్వభావం

యుద్ధంలోకి దిగిన అనేక దేశాలు, ప్రజలు ఉపయోగించిన ఆ యుధాల స్వభావం, జరిగిన వినాశనం, మానవ నాగరికతపై దాని ప్రభావం, మొదలైన విషయాల దృష్ట్యా చూస్తే, అప్పటిదాకా జరిగిన యుద్ధాల్లో, అంతపెద్ద ఎత్తున జరిగిన యుద్ధం, మొదటి ప్రపంచయుద్ధమే. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, 27 దేశాలు యుద్ధంతో సంబంధాన్ని కలిగివున్నాయి. మిత్రవర్గాలు (Allies) త్రిరాజ్య మిత్రకూటమి (ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్లు), సెర్బియా, రుమేనియా, జపాన్, బెల్జియం. కేంద్రశక్తులు (The Central Powers) త్రిరాజ్యకూటమి (జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీ ఇటలీలు), బల్గేరియా, టర్కీ, యుద్ధం మొదలైనప్పుడు, ఇటలీ తటస్థంగా వుంది. కాని, మే 1915లో, ఇటలీ ఆస్ట్రియాపై యుద్ధప్రకటనచేసి, మిత్రవర్గాలతో చేయికలిపింది. యుద్ధం నాలుగు దీర్ఘ సంవత్సరాలు నడించింది. యుద్ధం పెద్దఎత్తున జరిగింది. మొదటిసారిగా, ఆకాశాన్ని యుద్ధభూమిగా వాడటం జరిగింది. నవీన యుద్ధ సాంకేతిక రీతులను పద్ధతులను అప్పటిదాకా తెలియని కొత్త ఆయుధాలను విరివిగా వాడటం జరిగింది. కందక యుద్ధవిధానం (trench warfare) చాల ప్రధాన యుద్ధ పద్ధతైంది. శత్రువుల అగ్నివర్షాన్నుండి తప్పించుకునేందుకై, అస్తవ్యస్తంగా, పొడుగ్గా పొట్టిగావున్న కందకాలను, సైనికులే ప్రత్యేకంగా త్రవ్వుకున్నారు. ఇంకో యుద్ధ లక్షణం యుద్ధంలో విమానాల వాడకం సర్వేలకు ఫోటోతీసినట్లు శత్రుస్థావరాన్ని పసికట్టేందుకు, 'జెప్పెలిన్లు' అనే గాలిబెలూన్లను వాడటం జరిగింది. ఇంకొక ఆయుధం విషవాయువు దీన్ని మొదటగా జర్మన్లు 1915లో వాడారు. శత్రువుల కందకాల గుండా పోవడానికి, శత్రుశిబిరాల సామీప్యంకాదా వినాశనాన్ని వెంటపెట్టుకు వెళ్ళేందుకై, సాయుధ మోటరుబండ్లను (వాటిపై ప్రముఖంగా మెషీన్‌గన్లు) అంటే, టాంకులను వాడటం జరిగింది. జలాంతర్గామి యుద్ధతంత్రం కూడ, యీ యుద్ధానికున్న లక్షణాలలో ఒకటి. సముద్రంపై వున్న శత్రు నౌకలపై జలాంతర్గాములు దాడి చేసేవి. 1917 కల్లా, పెద్దఎత్తున జలాంతర్గాముల దాడి జరిగింది. 'యు—బోట్' అని పిలువబడే జర్మన్ జలాంతర్గాములు, బ్రిటిష్ నౌకల చలనాన్ని విజయవంతంగా నిరోధించాయి. మానవ జీవితానికి, నాగరికతకు, యుద్ధం ఆశనిపాత మయింది. చాలమంది జనం, యుద్ధంలో చనిపోయారు. అసంఖ్యాకమైన పట్టణాలు, కార్మిక వాడలు, నాశనమయ్యాయి.

## 15.5 యుద్ధగతి

ఆగస్ట్ 1914న, ఆస్ట్రియా సెర్బియాపై యుద్ధం ప్రకటించిన రోజున, ఈ మహాయుద్ధం ప్రారంభమయింది. అలా ప్రారంభమైన యుద్ధం, నవంబర్ 1918 దాకా కొనసాగింది. ఈ యుద్ధ గతిని రెండు దశలుగా విభజించవచ్చును. మొదటిదశ 1914 నుండి 1917 వరకు, రెండోదశ, 1917 నుండి 1918 వరకు.

### 15.5.1 1914 – 1917

పశ్చిమ రంగం: జర్మనీ, యుద్ధాన్ని రెండు రంగాల్లో సాగించాల్సి వచ్చింది. తూర్పున రష్యాకు వ్యతిరేకంగాను, పశ్చిమాన బ్రిటన్, ఫ్రాన్స్‌లకు వ్యతిరేకంగాను, మొదటగా జర్మనీ, తన దృష్టినీ జర్మన్ సైనికుల పురోగతిని, బ్రిటిష్, ఫ్రెంచిసైన్యం నిలువరించింది. కందకయుద్ధ నీతికి చిరస్మరణీయమైనది మార్న్‌యుద్ధం. మిత్రవర్గం జర్మన్‌లను ఓడించి, ఫ్రాన్స్ నుండి వారిని తరిమికొట్టింది. ఆ విధంగా జర్మన్ ఆక్రమణ నుండి పారిస్ రక్షించబడింది. కాని, ఫ్రెంచి యుద్ధం అంతటితో ముగియలేదు. ఫ్రాన్స్ సరిహద్దులలో కొనసాగింది.

#### 15.5.1.1 ప్రాచ్య రంగం

తూర్పున రష్యా సైన్యం, ఆస్ట్రియా, జర్మనీలపై దాడిని సాగించింది. రష్యాకు వ్యతిరేకంగా ఆస్ట్రియా సాగించిన

BRAOU

యుద్ధంలో, జర్మనీ ఆస్ట్రియాకు సహాయం చేయవలసి వచ్చింది. రష్యా సైన్యం నిరాయుధమై వుంది. వున్న ఆయుధాలు పరికరాలు చాలాకొద్ది. కేంద్ర శక్తులతో పోలిస్తే, రష్యా ఎందుకూ పనికిరాదు. 1915లో టన్నెన్‌బర్గ్ యుద్ధంలో జర్మన్ సేనానాయకుడు హిండెన్‌బర్గ్ చేతిలో రష్యా ఓడిపోయింది. అయినప్పటికి రష్యా ఆస్ట్రియాపై గుర్తింపదగిన విజయాన్నే సాధించింది. హంగేరిని రష్యా ఆక్రమించే స్థితిలో వుంది. జర్మనీ ఆస్ట్రియా సహాయార్థమై వచ్చింది. రష్యా ఆస్ట్రియన్ భూభాగాల నుండి బలవంతంగా వేయవలసి వచ్చింది.

### 15.5.1.2 సమీపప్రాచ్యంలో యుద్ధం

అక్టోబర్ 1914 టర్కీ కేంద్రశక్తుల పక్షాన యుద్ధంలోకి దిగింది. దీంతో, రష్యాకు మిత్రవర్గంతో పూర్తి సంబంధాలు పోయాయి. ఇది వారికి పెద్ద దెబ్బ అయింది. రష్యా ఒంటరిదైపోయింది. రష్యా కెలాంటి సహాయం అందకూండా చూసింది టర్కీ. జర్మన్ నౌకాదళం, బాల్టిక్ సముద్రం, నల్లసముద్రాలపై పూర్తి ఆధిపత్యాన్ని వహించింది. రష్యాకు సహాయం చేయడం కోసమై గల్లిపోలి ద్వీపకల్పాన్ని పట్టుకోవటానికి, డార్డెనల్స్ జలసంధిని తెరిపించడానికి, కాన్‌స్టాంట్‌నోపిల్‌ను వశంచేసికోవటానికై ఇంగ్లాండ్ తీవ్రంగా ప్రయత్నించి విఫలమైంది. అయితే, బ్రిటీష్‌వారు టర్కీని ఓడించి, సైప్రస్, ఈజిప్ట్ మెసపొటేమియా, పాలస్తీనా ప్రదేశాలను వశం చేసికొన్నారు. ఇంతలో 1915లో ఇటలీ ఆస్ట్రియా నుండి ఇటాలియా ఇర్రెడెంటాను సాధించేందుకై మిత్ర వర్గం వారి పక్షం వహించింది. అయితే, ఇటలీ చాలచోట్ల ఘోర పరాజయాన్ని పొందింది. ఫ్రెంచి, బ్రిటీష్‌సైన్యం, కష్టంతో ఇటలీ ఆస్ట్రియా చేతిలోకి పోకుండ కాపాడగలిగారు. బల్గేరియా కేంద్రశక్తులతో చేయి కలపగా, రుమేనియా జర్మనీ, ఆస్ట్రియాలపై 1916లో యుద్ధ ప్రకటన చేసింది. కాని, రుమేనియా యుద్ధంలో ఘోరంగా ఓడిపోయింది. జర్మనీ, రుమేనియా రాజధాని బుఖారెస్ట్‌ను ఆక్రమించింది. రుమేనియా, చాల అవమానకరమైన ఒడంబడికను చేసుకోవాల్సి వచ్చింది.

### 15.5.1.3 సముద్రంపై యుద్ధం

సముద్రం మీద కూడ యుద్ధం జరిగింది. ఇంగ్లాండ్ జర్మనీ నౌకల రాకపోకల నటకాయించింది. ఉత్తర సముద్రంపై బ్రిటీష్ నౌకాదళం కాపుకాయగా, మెడిటరేనియన్ సముద్రంపై ఫ్రెంచి, ఇటాలియన్ నౌకాదళాలు ఆధిపత్యం వహించాయి. జర్మనీ ఈ అటకాయింపును తప్పుకోవటానికి, ఎన్నో ప్రయత్నాలు చేసింది. విధిలేక 1916లో బ్రిటీష్ వారితో తాడోపేడో తేల్చుకోవాలనే ఉద్దేశ్యంతో జట్‌లాండ్‌లో యుద్ధం చేసింది. ఇరుపక్షాలు తీవ్రంగా నష్టపోయాయి. ఇది ఇంగ్లాండ్‌కు ఘనవిజయం. యుద్ధం అయిపోగానే తొంగిపోవటానికి అన్నట్లుగా, జర్మనీ నౌకలు కీల్ కాలువకు తిరిగివెళ్ళాయి. అటకాయింపును నిరోధించలేక, పరాజయం పొంది, జర్మనీ బ్రిటీష్ దీవుల మీద తన జలాంతర్గాములతో యుద్ధం చేయసాగింది. జర్మన్ యు—బోట్లు బ్రిటీష్ వాణిజ్య నౌకలకే కాక, తటస్థ దేశాలైన అమెరికా లాంటి దేశాలకు కూడా తీవ్ర నష్టాన్ని కల్గించాయి. యుద్ధం ముగిసే వరకు ఇంగ్లాండ్ తన నౌకాధిపత్యాన్ని నిలబెట్టుకుంది.

### 15.5.1.4 రష్యా పతనం

యుద్ధంలో వరసగా రష్యా ఎదుర్కొన్న పరాజయాలు, తీవ్రస్థాయిలో రష్యాలో జార్ ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలుచేసాయి. అది ప్రజల అభిమానాన్ని కోల్పోయింది. ఫలితంగా లెనిన్ జార్ ప్రభుత్వాన్ని కూల్చద్రోసి 1917లో బోల్షివిక్ ప్రభుత్వాన్ని స్థాపించాడు. బోల్షివిక్ ప్రభుత్వ, ప్రశాంతతను వాంఛించింది. జర్మనీతో బ్రెస్ట్‌లిటోలిస్క్ సంధిని చేసుకుంది. ఆ విధంగా రష్యా యుద్ధం నుండి విరమించుకుంది.

### 15.5.2 రెండోదశ 1917–1918 మిత్రవర్గాల పక్షాన అమెరికా చేరిక

1917లో రష్యా యుద్ధం నుండి విరమించటంతో జర్మనీ శక్తివంతమైన దేశమయింది. తన బలాలన్నిటిని



BRAOU

పశ్చిమాన కేంద్రీకరించ మొదలిడింది. మిత్ర కూటమి (Allies) నష్టపోయినట్లుగా కన్పించింది. ఇలాంటి విషమ సమయంలో వారికి బాసటగా నిల్చింది అమెరికా. మే 1915లో ఒక సంఘటన జరిగింది. అమెరికా పౌరులను తీసుకువెళ్తున్న బ్రిటిష్ రవాణా నౌకను, జర్మన్ జలాంతర్గాములు సముద్రంలో ముంచివేయటం జరిగింది. దీనితో, జర్మనీపై అమెరికా ప్రజలు తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించారు. చివరకు జర్మనీ తన అనియత జలాంతర్గామి యుద్ధ నీతిని ఇంకా సాగించాలని నిర్ణయం తీసుకోవటంతో అమెరికా సంయుక్త రాష్ట్ర కూడ కేంద్ర శక్తులపై యుద్ధాన్ని ప్రకటించాల్సి వచ్చింది. "ప్రపంచంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై" అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ 1917లో జర్మనీపై యుద్ధప్రకటన చేశాడు. అధిక సంఖ్యలో అమెరికా దళాలు ఐరోపాకు రాసాగాయి. సముద్రంపై అమెరికా నౌకాదళం బ్రిటిష్ వారికి సాయం చేయసాగింది. అమెరికా తమ వైపు తిరగటంతో మిత్రవర్గం బలం పుంజుకుంది. జయాని ఆకాంక్షిస్తోంది.

### 15.5.2.1 కేంద్రశక్తుల లొంగుబాటు

అమెరికా యుద్ధ ప్రవేశం, మిత్రవర్గానికి కీలకమయింది. 1918లో జర్మనీ, ఆస్ట్రియాలు చివరి దాడిని జరిపాయి. విజయమో, వీరస్వర్గమో అన్నట్లుగా ఈ సవాలును ఎదుర్కొనటానికై, ఫ్రెంచి సేనానాయకుడైన మార్షల్ ఫోక్‌ను, మిత్రవర్గ సర్వసైన్యాధిపతిగా చేయటం జరిగింది. వరసగా జర్మన్‌లకు ఓటమి తరువాత ఓటమి తటస్థించింది. జర్మనీ వెనక్కి వెళ్ళిపోవటం మొదలెట్టింది. ఇంతలో టర్కీ, బల్గేరియాలు ఓడిపోయాయి. ఆస్ట్రియా ఓడిపోయింది. చివరకు లొంగిపోయింది. నవంబర్ 9, 1918న రెండవ విలియం కైజర్ జర్మనీ సింహాసనాన్ని త్యజించి హాలెండ్‌కు పారిపోయాడు. జర్మనీ రిపబ్లిక్‌గా ప్రకటించబడింది. కొత్త వీమర్ రిపబ్లిక్ శాంతికై ప్రార్థించింది. బేషరతుగా జర్మనీ మిత్రవర్గానికి లొంగిపోవటంతో యుద్ధం అయిపోయింది. 1918 నవంబర్ 11న సంధి జరిగింది.

## 15.6 యుద్ధఫలితాలు

ఈ మహాయుద్ధ ఫలితంగా, ఎంతోమంది మనుష్యులు చనిపోయారు ధనం, వస్తుసముదాయం నాశనమయ్యాయి. కనీ, వినీ ఎరుగని వినాశనం జరిగింది. అసంఖ్యాకమైన పట్టణాలు నేలమట్టమయ్యాయి. లక్షలకొలది జనం మృత్యువు వాతబడ్డారు. యుద్ధం తరువాత ఐరోపాలో ఎక్కడచూసినా ఆకలి అంటురోగాలు అనారోగ్యం వీరవిహారం చేశాయి. జర్మనీ నౌకా అటకాయింపుతో, ఎక్కడ బట్టినా ఐరోపా ఖండమంతటా ఆహార పదార్థాల కొరత ఏర్పడింది. యుద్ధంలో కోట్లకొలది ధనం వెచ్చించటమైంది. దేశాల్లో పరిశ్రమలు కుంటుపడ్డాయి. ద్రవ్యోల్బణం అధిక ధరలు ప్రజలను నాశనం చేశాయి. అన్నిదేశాలకంటే ఎక్కువ బాధపడిన దేశాలు రష్యా జర్మనీ ఆస్ట్రియా ఇటలీలు. ఆర్థిక పరమైన చికాకులతో పాటు, చాల ఐరోపా దేశాల్లో రాజకీయ విప్లవాలు ప్రారంభమయ్యాయి. వంశపారంపర్యంగా వచ్చే రాజరిక సామ్రాజ్యాలు కూలద్రోయ బడ్డాయి. ఆ శిధిలాలనుండి కొత్త రాజ్యాలు ప్రభవించాయి.

### 15.6.1 జర్మనీ నష్టాలు

యుద్ధంలో జర్మనీ నష్టం అధికం. యుద్ధానికి కారకురాలుగా జర్మనీ బాధ్యత వహించాల్సి వచ్చింది. జర్మనీ ఎన్నో భూభాగాలను వదులుకోవాల్సి వచ్చింది. తన సైన్యాన్ని తగ్గించుకోవాల్సి వచ్చింది. పెద్ద మొత్తాల్లో, యుద్ధ నష్టపరిహారాన్ని చెల్లించాల్సి వచ్చింది. యుద్ధం అయిపోయిన తరువాత జర్మనీ, బెల్జియం, లగ్జింబర్గ్, ఆల్సాస్, లొరైన్ ప్రాంతాలను అప్పగించాల్సి వచ్చింది. పోలెండ్ భూభాగాన్ని ఖాళీచేసింది. సార్‌లోయలో వున్న తన బొగ్గు గనులను ఫ్రాన్స్‌కు లీజ్‌కు యిచ్చింది. ఆయుధ సేకరణకు, మందు గుండు సామాను భద్రపరచడానికి, జర్మనీపై ఎన్నో ఆంక్షలు విధించబడ్డాయి. జర్మనీ వలస స్థావరాలన్నిటినీ, బ్రిటన్, ఫ్రాన్స్‌లు తమలోతాము పంచుకొన్నాయి. తప్పిదానికి పరిహారంగా, అధికమొత్తాల్లో మిత్రవర్గానికి ధనం చెల్లించింది 

BRAOU

జర్మనీ. పాలిస్తున్న హోహెన్‌జోలర్న్ రాజవంశస్తుల్ని పదవీచ్యుతుల్ని చేసి, జర్మనీలో రిపబ్లికన్ ప్రభుత్వం ఏర్పాట చేయబడ్డది. జర్మనీ భరించిన ఈ అవమానాలే, ఇంకో నియంత జర్మనీలో తలెత్తటానికీ, హిట్లర్ వల్ల రెండో ప్రపంచ యుద్ధం రావటానికీ, హేతువులయ్యాయి.

## 15.6.2 టర్కీ నష్టాలు

యుద్ధ బాధితుల్లో టర్కీ ఒకటి. కేంద్ర శక్తులతో చేయికలిపి, మిత్రవర్గానికి వ్యతిరేకంగా టర్కీ యుద్ధం చేసింది. ఓడిపోయింది. టర్కీ తన భూభాగాల వెన్నింటినో మిత్ర వర్గానికి సమర్పించింది. ఈజిప్ట్, సుడాన్, సైప్రస్, సిరియా, మెసపొటోమియా, పాలస్తీనా, అరేబియాలపై తన హక్కులను వదులుకొన్నది. తప్పేదానికైే, పెద్ద మొత్తంలో నష్టపరిహారాన్ని చెల్లించింది. యుద్ధం తరువాత టర్కీ అనుభవించిన అవమానాల ఫలితంగా, టర్కీ సుల్తానుల పరిపాలన అంతమైంది. రిపబ్లిక్ స్థాపించబడింది.

## 15.6.3 రాచరిక ప్రభుత్వాల స్థానే రిపబ్లికన్ ప్రభుత్వాలు

యుద్ధ కారణంగా ఐరోపాలో రాజరిక మహాసామ్రాజ్యాలు కూలద్రోయబడ్డాయి. ఆస్ట్రియాలో హేప్స్‌బర్గ్ వంశీకులు, జర్మనీలో హోహెన్‌జోలర్న్ వంశీకులు, రష్యాలో రోమనోవ్ వంశీకులు, టర్కీలో సుల్తానులు, ఆ శిధిలాలపై కొత్త రిపబ్లికన్ ప్రభుత్వాలు వెలిశాయి. జర్మనీలో వీమర్ రిపబ్లిక్ ఏర్పాటయింది. ఆస్ట్రియా—హంగేరీ రాజరికం నాశనమవటంతో ఆస్ట్రియా, హంగేరీ రిపబ్లిక్‌లు అవతరించాయి. టర్కీలోనూ రాచరికం పోయి, రిపబ్లిక్ వచ్చింది. ఈ విధంగా యుద్ధం తరువాత, రాచరికాల స్థానంలో, రిపబ్లికన్ ప్రభుత్వాలు నెలకొన్నాయి.

## 15.6.4 నూతన జాతీయ రాజ్యాలు

ఈ మహాయుద్ధం వల్ల కొత్త జాతీయ రాజ్యాలు ఏర్పడ్డాయి. అవి ఆస్ట్రియా, హంగేరీ, రష్యా, జర్మనీ దేశాల భూభాగాల నుండి, లేక వాటిని ఇంకో భూభాగంతో కలపటం వల్లగాని, ఏర్పడ్డాయి. ఆస్ట్రియా హంగేరీ శిధిలాలనుండి ప్రభవించిన మొదటి జాతీయ రాజ్యం, జెకోస్లోవేకియా, బొహీమియా, మొరావియా రాజ్యాలు కలిసి, జెకోస్లోవేకియా అయింది. ఇంకో కొత్త జాతీయ రాజ్యం, యుగోస్లావియా. ఈ దేశం, సెర్బియా, మాంటనిగ్రోలతో పాటు, బోస్నియా, హెర్‌జగోవినా, క్రోషియా, డాల్మాషియా రాష్ట్రాలు కలిసి ఏర్పడింది. మధ్య ఐరోపాలో ఏర్పడిన ఇంకో నూతన రాజ్యం, పోలెండ్. 18వ శతాబ్దంలో, తన పొరుగు దేశాలయిన ప్రష్యా, ఆస్ట్రియా, రష్యాల దురాశవల్ల, అవి పంచుకోవటం వల్ల, ఐరోపా పటం నుండి అంతరించిపోయిన పోలెండ్, మళ్ళీ కొత్త స్వతంత్ర దేశంగా అవతరించింది.

## 15.6.5 నిరంకుశ పాలనల స్థానే ప్రజాస్వామ్యాలు

ఈ మహాయుద్ధం ఫలితంగా చాల దేశాల నియంతృత్వాలు తొలగింపబడి, ఆయా దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు నెలకొన్నవి. జర్మనీలో కైజర్ ప్రభుత్వం పోయి, రిపబ్లిక్ ఏర్పడింది. 1917లో రష్యాలో జార్ నియంతృత్వం తొలగి, కార్మిక ప్రమేయ రిపబ్లికన్ ప్రభుత్వం నెలకొన్నది. టర్కీలో సుల్తానుల పాలన అంతరించి, రిపబ్లికన్ పాలన మొదలైంది. ఆ విధంగా నియంతృత్వంపై ప్రజాస్వామ్యం విజయాన్ని సాధించింది. ప్రజలకు హక్కులు, పాలనలో వారు పాల్గొనే అవకాశం లభించాయి.

## 15.6.6 స్వయం నిర్ణయ సూత్రాలు — ఆసియా, ఆఫ్రికాల్లో వ్యాప్తి

యుద్ధ ఫలితంగా, జాతీయ వాదానికీ, అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడైన ఉడ్రోవిల్సన్ ప్రతిపాదించిన స్వయంనిర్ణయ సిద్ధాంతానికీ, గుర్తింపు లభించింది. స్వయం నిర్ణయ సిద్ధాంతం ప్రకారం, వివాదగ్రస్తమైన ప్రదేశాల్లో ప్రజల కోర్కెలను తెలుసుకోవటానికి ప్రజాభిప్రాయ సేకరణలు జరిగాయి. ఆ ప్రకారం ఫిన్‌లాండ్, లిట్వేయా, ఎస్టోనియా, లిథూనియాలు కొత్త జాతీయరాజ్యాలుగా వెలువడినాయి. ఈ స్వయం నిర్ణయ



BRAOU

సిద్ధాంతం ఐరోపాకే పరిమితం కాక, ఆసియా, ఆఫ్రికా ఖండాలకు కూడా వ్యాపించింది. ఈజిప్ట్, చైనా, ఇండియాలలో ఎన్నో జాతీయోద్యమాలు తలెత్తాయి.

### 15.6.7 అమెరికాపై ప్రభావం

యుద్ధ ఫలితంగా అమెరికా సంయుక్తరాష్ట్రం మన్రో సిద్ధాంతాన్ని త్రోసిరాజని, అంతర్జాతీయ రాజకీయాల్లో పాల్గొనసాగింది. అమెరికా ప్రపంచ శక్తిగా అవతరించింది. యుద్ధం వల్ల ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రియాల ఆధిక్యత తగ్గిపోయింది.

### 15.6.8 రష్యన్ విప్లవం

రష్యాలో వచ్చిన బోల్షివిక్ విప్లవం, పరోక్షంగా మొదటిప్రపంచ యుద్ధ ఫలితమే. రష్యా ప్రపంచంలో మొదటి కమ్యూనిస్ట్ దేశంగా అవతరించింది. ప్రపంచ రాజకీయాల్లో కొత్త యుగానికి నాంది పలికింది.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1. మొదటి ప్రపంచయుద్ధంలో తొలిసారిగా విషవాయువు ఉపయోగించిందెవరు.
2. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన నూతన రాజ్యాల పేర్లను తెలుపుము.

## 15.7 సంగ్రహంగా

1. ఈ దిగువనుదాహరించినవి, మొదటి ప్రపంచయుద్ధానికి ముఖ్యమైన కారణాలు.
   (a) విరోధభావపూరిత కూటములు ఏర్పడుట.
   (b) సైనిక సమాయత్తం.
   (c) దురభిమాన పూరిత జాతీయత.
   (d) సామ్రాజ్యవాదం
   (e) అంతర్జాతీయంగా ఏర్పడిన, మొరాకో విషమసమస్య బాల్కన్ విషమ సమస్య అగాడిర్ సంఘటన.
   (f) ఆస్ట్రియా యువరాజైన ప్రాన్సిస్ ఫెర్డినాండ్‌ను హత్యచేయడం, తక్షణ కారణం.
2. అమెరికా మిత్రరాజ్యాలైన (ఇంగ్లండ్, ఫ్రాన్స్)ల తరపున 1917లో యుద్ధంలో చేరింది. జర్మనీ ఇటలీ, టర్కీ ఎదుట పక్షంలో ఉండేవి. వీటిని మధ్య ఐరోపారాజ్యాల కూటమని లేక అక్షరాజ్య కూటమని అంటారు.
3. మొదటి ప్రపంచయుద్ధం ఈ క్రింద నుదహరించిన ఫలితాలనిచ్చింది.
   (a) అది విపరీతమైన ప్రాణనష్టము, ఆస్తి నష్టాన్ని కలిగించింది.
   (b) టర్కీ సామ్రాజ్యం కుంగిపోయింది.
   (c) ఆస్ట్రియా, జర్మనీ, రష్యాల్లో రాజరికాల స్థానంలో గణతంత్ర రాజ్యాలేర్పడ్డాయి.
   (d) నిరంకుశ రాచరికం స్థానే ప్రజాస్వామ్యం ప్రవేశించింది.
   (e) చెకొస్లొవేకియా, యుగోస్లావియా, పోలెండ్‌లను నూతన రాజ్యాలు ఏర్పడ్డాయి.
   (f) నానాజాతిసమితి ఉద్భవించింది.

BRAOU

## 15.8 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

I. 1. మొరాకో విషమసమస్య, బాల్కన్ విషమసమస్య ఆగాడిర్ సంఘటన.

2. ఆర్చ్‌డ్యూక్ ఫ్రాంసిస్ ఫెర్డినాండ్‌ను జూన్ 28, 1914 వాడు సరాజివో నగరంలో హత్య చేయుట.

II. 1. జర్మనీ.

2. చెకొస్లొవేకియా, యుగోస్లావియా, పోలండ్

## 15.9 పరీక్ష — నమూనా ప్రశ్నలు

*I. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. ఐరోపాలో 1870 నుండి 1914 వరకు గల కాలాన్ని 'సాయుధ శాంతికాలం' అనడం సమంజస మేనా?
2. మొదటి ప్రపంచ యుద్ధం సంభవించుటకు దారితీసిన ప్రధాన కారణాలెవ్వి?
3. మొదటి ప్రపంచ యుద్ధప్రారంభానికి ముందు తలెత్తిన విషమ సమస్యలను సమీక్షించండి.
4. మొదటి ప్రపంచ యుద్ధగతిలోని ముఖ్య సంఘటనలను సంక్షిప్తంగా వర్ణించండి.
5. మొదటి ప్రపంచ యుద్ధ ఫలితాలను పరిశీలించండి.

*II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. మొదటి ప్రపంచ యుద్ధానికి సామ్రాజ్యవాద మొక కారణమెలా అయింది?
2. జర్మనీలో రాజ్యస్థాపన నుండి నెలకొన్న యుద్ధ మనస్తత్వాన్ని (War Psychosis) వర్ణించుము.
3. మొరాకో విషమ సమస్య ఎలా తలెత్తింది.
4. బాల్కన్ సమస్య అంటే ఏమిటి?
5. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడానికి దోహదం చేసిన తక్షణ కారణమేమిటి?
6. మొదటి ప్రపంచ యుద్ధ స్వభావాన్ని విశ్లేషించండి.

## 15.10 ఉపయుక్త గ్రంథాలు


1. *C.D. Hazen* : *Modern Europe upto 1945.*
2. *C.J.H.Hayes* : *Contemporary Europe Since 1870.*
3. *James Joll* : *Europe Since 1870-An International History.*
4. *David Thomson* : *Europe Since Napoleon.*
5. *Weg* : *Europe Since 1945.*
6. *John and Gwenneth Stokes* : *Europe And the Modern World,* 1870-1983.
7. *L.E. Snellgrove* : *The Modern World Since 1870.*
8. *E. Lipson* : *Europe Between the Two World Wars.*
9. *Grant and Temperley* : *Europe In the 19th And 20th Centuries.*
10. *Prof. L. Mukherjee* : *A Study of Modern Europe And the World (1815-1950).*


— కె.వి.యస్. వర్మయ్య.



BRAOU

# పాఠం: 16 – రష్యా విప్లవం

## విషయక్రమం

16. 0 లక్ష్యాలు
16. 1 పరిచయం
16. 2 19వ శతాబ్దపు ద్వితీయార్థంలో రష్యాలో పరిస్థితులు
16. 3 మార్క్సిస్టుల ఆవిర్భావం
16. 4 విప్లవ కారణాలు
16.4.1 రాజకీయ కారణాలు
16.4.2 ఆర్థిక కారణాలు
16.4.3 ఆదర్శాలను గత కారణాలు
16.4.4 ఇతర కారణాలు
16.4.5 తక్షణ కారణం – మొదటి ప్రపంచయుద్ధం
16. 5 విప్లవ ప్రారంభం
16. 6 ఫిబ్రవరి విప్లవం
16. 7 తాత్కాలి ప్రభుత్వం– జార్జ్ల్వాన్, మరియు కెరిన్స్కీ
16. 8 అక్టోబర్ విప్లవం – లెనిన్ – ట్రోట్స్కీ
16. 9 క్రొత్త ప్రభుత్వం స్థాపన
16.10 బ్రెస్ట్‌లిటవాస్క్ సంధి 1918
16.11 లెనిన్ సంస్కరణలు
16.11.1 ఆర్థిక సంస్కరణలు
16.11.2 సాంఘిక సంస్కరణలు
16.11.3 సైనిక సంస్కరణలు
16.11.4 పాలనా యంత్రాగంలో సంస్కరణలు
16.12 కొత్త ఆర్థిక విధానం
16.13 విప్లవంపై అంచనా
16.14 సంగ్రహంగా
16.15 మీ అగాహన పరిక్షించుకొండి – జవాబులు
16.16 పరిక్ష – నమూనా ప్రశ్నలు
16.17 ఉపయుక్త గ్రంధాలు

## 16.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. రష్యా విప్లవ కారణాలను వివరించాలి.
2. రష్యా విప్లవ గతిని తెలుపాలి.
3. లెనిన్ సంస్కరణలను విశ్లేంషించాలి.
4. విప్లవ ఫలితాలను వివరంగా తెలియబరచాలి.
5. రష్యా విప్లవ ప్రాధాన్యతను అంచనా వేయాలి.



BRAOU

## 16.1 పరిచయం

1917లో రష్యాలో అవతరించిన విప్లవం, ఐరోపా ఖండ చరిత్రలోనే కాక, మానవ జాతి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే సంఘటన. ఫ్రెంచి విప్లవం తరువాత పెద్ద ఎత్తున సామాజిక, రాజకీయ పరివర్తనలు తీసుకు వచ్చింది. కార్మిక వర్గ ప్రభుత్వ స్థాపనగా పరాకాష్ఠ నందుకొన్నదీ రష్యా విప్లవమే. లిప్సన్ అన్నట్లుగా 'రష్యా విప్లవ కారణాలు రష్యా చరిత్రలోనే లోతుగా పాతుకుని వున్నాయి' 14వ పాఠంలో, 1856 నుండి 1914 వరకు రష్యాలోగల పరిస్థితులను విపులంగా చర్చించటం జరిగింది. 19వ శతాబ్దంలో ఐరోపాలో కెల్లా పెద్దదైన సామ్రాజ్యం, ప్రపంచంలోనూ చాలా పెద్దదీ, బ్రిటిష్ సామ్రాజ్యం తరువాత ఎన్నతగందీ, రష్యా సామ్రాజ్యమే. దాని పరిహద్దులు ఉత్తరంలో బాల్టిక్, ఆర్కిటిక్, సముద్రాలు; దక్షిణంలో నల్ల సముద్రం, కాస్పియన్ సముద్రం; తూర్పున రష్యా పరిహద్దులు, ప్రష్యా, ఆస్ట్రియా, తూర్పు పరిహద్దులను తాకుతూ, పసిఫిక్ సముద్రం వరకూ వ్యాపించి వున్నాయి.

## 16.2 19వ శతాబ్ది ద్వితీయార్థంలో రష్యాలో పరిస్థితులు

ఇంత విశాలమైన సామ్రాజ్యం, జార్ చక్రవర్తి సార్వభౌమ, నియంతృత్వ పరిపాలనలో వుంది. రష్యన్ సామ్రాజ్యం రష్యన్ రచ్చి రెండింటిపై నిర్నివారమైన అధికారం కలవాడు. రష్యాజార్. ఆయన మంత్రులు, అధికారులు పూర్తిగా ఆయన ఆధీనంలో పనిచేసేవారు. ఆయన విశ్వాసాన్ని చూరగొన్నంత కాలం పదవిలో వుండేవారు. సామ్రాజ్యంలో ఆయన కోరుకున్నదే చట్టం, రెండవ అలెగ్జాండర్ జార్, మొదట్లో ఉదారమైన సంస్కరణలను ప్రవేశపెట్టినప్పటికీ, చివరికి యథాస్థితివాదిగా, తిరోగమన శీలిగా మారిపోయాడు. ఆయన వారసులు మూడవ అలెగ్జాండర్, రెండవ నికొలస్ చక్రవర్తులు, సంపూర్ణ యథాస్థితి వాదులు, తిరోగమన శీలురు. రష్యాలో పరిపాలకులు తామే ఒక వర్గంగా మారిపోయారు. రాజన్యులు (Nobles), కులీనులు (aristocrats) తమ అధికారాలకు, హక్కులకై జార్ (చక్రవర్తి) దయపై ఆధారపడ్డారు. వారు సమాజంలో ప్రత్యేక హక్కులు కలిగిన ఉన్నత వర్గంవారు. మధ్య తరగతి వారు, రైతులు, బానిసలు (Serfs) ఎలాంటి హక్కులులేని వర్గానికి చెందినవారు విశ్వవిద్యాలయ, మాధ్యమిక విద్యా విభాగాలు ప్రభుత్వాధీనంలో వుండేవి. అవి గుత్తకు తీసుకున్నట్లుగా, ఉన్నత వర్గాలకే పరిమితమైనవి. పరిపాలకులు పాశ్చాత్య నాగరికతా సంస్కృతులు నలవర్చుకోగా, రైతులు, కార్మికులు నిరక్షర కుక్షులుగా, మూఢ విశ్వాసాలతో, అర్ధ—ఆటవిక స్థితిలో కాలం గడిపేవారు. 19వ శతాబ్ది చివరికల్లా, రైతులు ఆర్థిక పరిస్థితి చాలా హీనమైంది. 1861లో రెండవ అలెగ్జాండర్ జార్ సెర్ఫ్‌లకు స్వేచ్ఛను ప్రసాదిస్తూ శాసనాన్ని చేసినప్పటికీ, రైతుల అదృష్టరేఖలో మార్పు కానరాలేదు. శాసనం ప్రకారం, ప్రతి కుటుంబానికి కొద్దిగా భూమి లభించింది. రైతు భూమి వెలను, దీర్ఘకాలిక వాయిదాలో చెల్లించాల్సి వచ్చింది. కొత్త ఏర్పాటుతో వారెవరూ పూర్తిగా తృప్తిపడలేదు. వారికి వచ్చిన భూమి చాలా కొద్ది. దాన్ని విడిపించుకోవటానికయ్యే ఖర్చు చాలా ఎక్కువ. విదేశీ అప్పులు, యుద్ధాల కారణంగా, పన్ను వేయుటం కూడా అధికమయింది. రష్యాలో ప్రతిచోటా, ముఖ్యంగా రైతుల్లో అసంతృప్తి నిరాశా నిస్పృహలు ప్రబలిపోయాయి. జార్‌కు, రాజన్యులకు వ్యతిరేకంగా అక్కడక్కడా, అప్పుడప్పుడు తిరుగుబాట్లు అలజడులు తలెత్తాయి.

BRAOU

## 16.3 మార్క్సిస్టుల ఆవిర్భావం

రష్యాలో రెండవ నికోలస్ జార్ పరిపాలనా కాలం (1894–1917) నుండి, క్రమంగా పారిశ్రామికరణ

మొదలైంది. పరిశ్రమలు పెరిగాయి. వాటితోపాటు సమాజంలో మరోకొత్త వర్గం ఏర్పడింది. అదే ప్రొలెటేరియట్, లేక కార్మిక వర్గం. అసంతృప్తి చెందిన రైతులు చాలమంది, పారిశ్రామిక వాడలకొచ్చి, అధిక సంఖ్యలో కార్మాగారాల్లో పనివారుగా చేరిపోయారు. పెట్టుబడిదారులు వారి చేత చాలా ఎక్కువ గంటలు పని చేయించసాగారు. ఇచ్చే వేతనం, అతి స్వల్పమైంది. వారి క్షేమానికై ఎలాటి శ్రద్ధ గైకొనబడలేదు. రష్యా కార్మిక వర్గాల పరిస్థితి, చాలా హీనంగా వుంది. పెట్టుబడిదారులు తమను దోచుకొంటున్నారని కార్మికులు భావించారు. అందువల్ల విప్లవ ప్రచారానికి తొందరగా చెవియొగ్గారు. కార్మికుల, కర్షకుల, దైన్యవిస్పష్టమైన స్థితిని రష్యా మేధావి వర్గానికి చెందిన లియోటాల్‌స్టాయ్, మాక్సిమ్‌గోర్కీ, టుర్గెనోవ్ లాంటి రచయితలు తమ రచనల ద్వారా తెల్పారు. అయితే రష్యన్ విప్లవం రావటానికి కావాల్సిన భావాలను, చాలాకాలం క్రితమే కార్ల్‌మార్క్స్ ప్రవచించాడు. మార్క్సియన్ సామ్యవాదం రష్యా కార్మిక వర్గాన్ని ఆకర్షించింది. కార్మిక సంఘాలు అవతరించాయి. పారిశ్రామిక సమ్మెలను నిర్వహించడం మొదలైంది. 1898లో సామ్యవాద ప్రజాస్వామ్య పక్షం (Social Democratic Party) వెలిసింది. అది తరువాత, మితవాదులు లేక మెన్షెవిక్స్, తీవ్రవాదులు లేక బోల్షివిక్స్‌గా చీలిపోయింది. కార్ల్ మార్క్స్ కమ్యూనిస్ట్ భావాలతో బాగా ప్రభావితుడైన లెనిన్, బోల్షివిక్కులకు నాయకుడయ్యాడు. ఆ విధంగా 19వ శతాబ్దాంతానికి, మార్క్స్ వాదుల వర్గం రష్యాలో పటిష్టమైన శక్తిగా రూపొందింది.

---

## 16.4 విప్లవ కారణాలు

---

### 16.4.1 రాజకీయ కారణాలు

18,19 శతాబ్దులలో రష్యాలో రాజకీయ పరిస్థితులు, 1789 ఫ్రెంచి విప్లవానికి ముందు ఫ్రాన్స్‌లో ఎలా వున్నాయో, అలాగే వున్నాయి. రష్యా ప్రభుత్వం నిరంకుశమైంది. రాజకీయ అధికారమంతా ఒకచోట కేంద్రీకరింపబడింది. సంపూర్ణాధికారాలు గలిగిన జార్ ప్రభుత్వానికధిపతి. చర్చి, సైన్యం కూడా ఆయన ఆధీనంలోనే వున్నాయి. రాజకీయ పౌర హక్కులకు రష్యాలో ఎలాంటి స్థానం లేదు. చట్టాన్ని ప్రసాదించేదీ, రక్షించేదీ చక్రవర్తే. కొంత మంది ఉదార మనస్కులైన రెండవ అలెగ్జాండర్ లాంటి చక్రవర్తులు, ప్రజాస్వామ్య సంస్కరణలు చేపట్టినా, రష్యాలో జరిగిన సంఘటనలను వారిని మళ్ళీ యథాస్థితి వాదులుగా, తిరోగమన శీలురుగా, మార్చివేశాయి. 1854లో క్రిమియన్ యుద్ధంలోను 1905లో రష్యా—జపాన్ యుద్ధంలోను రష్యా పరాజయం పొందటంతో, జార్ల పరిపాలన ఎంత అసమర్థమైందో, అందరికీ తెలిసిపోయింది. విప్లవ సమయాన రష్యా నేలుతున్న రెండవ నికొలస్, ఆయన భార్య సందేహాస్పదుడయిన సెయింట్ గ్రెగరీ రాస్పుటిన్ ప్రభావంతో పడివున్నారు. 1907 నుండి విప్లవం వచ్చిందాక, రష్యా రాజ్య కార్యాలను చక్కబెట్టిన రాస్పుటిన్, తీవ్రమైన తిరోగమన శీలి. రెండవ నికొలస్ జార్ ప్రవేశపెట్టిన డ్యూమా— లేక రష్యా శాసనసభ — పట్టి పలహీ సంఘమయింది. మొదటి ప్రపంచ యుద్ధంలో వరుసగా రష్యా చవిగూన్న పరాజయాలు, రష్యన్ సైన్య బలహీనతను బయల్పరచాయి. ఇది ప్రజల్లో అసంతృప్తిని కలిగించి, వారిని రాజవిద్రోహానికై పురిగొల్పింది. చివరకది, జార్‌ను పదవీచ్యుతుని చేయుటంతో, పతాక స్థాయినందుకొంది.

### 16.4.2 ఆర్థిక కారణాలు

ప్రాచ్య ఐరోపాలో చాలాకాలం వరకూ రష్యా పాతకాలపు పరిస్థితుల తోనే కాలం గడిపింది. ఐరోపా ఖండంలో నవయుగోదయాన సంభవించిన విప్లవాత్మక మార్పులు, రష్యాను స్పృశించనేలేదు. ఫ్యూడల్ లక్షణాలు కలిగినది, రష్యా సమాజం. రష్యా ప్రధానంగా వ్యవసాయిక దేశం. ఓ ప్రత్యేకమైన ఫ్యూడల్ వ్యవస్థ, సెర్ఫ్ వ్యవస్థ, రష్యాలో నెలకొన్నాయి. రాజన్యులు (Nobles) లేక కులీనుల చేతిలో సెర్ఫ్‌లు లేక బానిసలు, అన్ని రకాల కష్టాల పాలయ్యారు. సమాజంలో వారి ఆర్థిక పరిస్థితి, దైన్యాతి దైన్యంగా వుంది. రెండవ అలెగ్జాండర్ జార్

BRAOU

1861లో సెర్ఫ్‌ల బానిసత్వం నుండి విడుదల ప్రకటించినప్పటికీ, వారి పరిస్థితులు మెరుగు పడలేదు. పీటర్ మహారాజు, కాథరిన్ మహారాణీల ప్రయత్నాలు, రష్యాను ఆధునికత వైపు, విదేశీ వ్యాపారం వైపు నడిపించాయి. ఆధునికత సంతరించుకోవటంలో మెల్లగా అడుగిడునప్పటికీ, 1800 తరువాత రష్యా, పరిశ్రమలో కొంత అభివృద్ధిని సాధించింది. చివరి జారైన రెండవ నికొలస్ కాలంలో రష్యా పారిశ్రామికాభివృద్ధిని శీఘ్రంగా సాధించింది. రైలు మార్గాలు. ఓడలు, యంత్రాలు, కార్మాగారాలు ప్రవేశపెట్టబడ్డాయి. మెరుగు పర్చబడ్డాయి. పరిశ్రమల పెరుగుదల, కొత్త పారిశ్రామిక వేతన దారులు (కార్మికుల) లేక ప్రొలెటేరియట్లవర్గాన్నేర్పరచింది. అసంతృప్తులైన రైతులు, పారిశ్రామిక వాడలకు వచ్చారు. కార్మికుల సంఖ్యను పెంచారు. అదే సమయంలో ఇంకోవర్గం— ధనవంతులైన పరిశ్రమాధిపతులు లేక పెట్టుబడి దారుల వర్గం— అవతరించింది. పెట్టుబడిదారుల కార్మికులను దోచుకోవటం మొదలెట్టారు. అలా సామ్యవాద అవతరణకు, భూమిక తయారైంది. ప్రభుత్వాధికారంలో పాలు పంచుకునే అవకాశం లేకపోవటంతో, జార్ ప్రభుత్వం పట్ల పెట్టుబడిదారులు కూడా కోపంగానే వున్నారు. అందువల్ల విప్లవ భావాలకు వెంటనే తలలూపారు.

## 16.4.3 ఆదర్శానుగత కారణాలు

పీటర్ మహారాజు కాలం నుండి రష్యాలో మేధావి వర్గాల మేలుకొలుపు మొదలైంది. రష్యా మేధావులు ఫ్రెంచి విప్లవ సిద్ధాంతాలతోను, పాశ్చాత్య రాజకీయ భావాలతోనూ, జాతీయ వాదంతోను, రాజ్యాంగ చట్టబద్ధ ప్రభుత్వం, పౌరహక్కులు, సామ్యవాదం వంటి భావాలతోను ప్రభావితులైనారు. 19వ శతాబ్దంలో రష్యాలో మేధావి వర్గం ఉద్రిక్తమై వుంది. రష్యా విశ్వవిద్యాలయాలు, విప్లవ భావాలకు తేనెపుట్టలయ్యాయి. భయపడిన జార్‌లు విశ్వవిద్యాలయాలను ప్రభుత్వాధీనంలోకి తెచ్చారు. విదేశీ సాహిత్యంపై ఆంక్ష (Censor) విధించబడింది. రష్యన్‌ల విదేశ గమనానికి అనుమతి లభించలేదు. అయినప్పటికీ, టాల్‌స్టాయ్, టుర్గెనోవ్, మాగ్జిమ్‌గోర్కీ, చెఖోవ్‌లాంటి ప్రపంచ ప్రఖ్యాతులైన రష్యన్ పండితులు, తత్త్వవేత్తలు, రచయితలు, రష్యా ప్రజలు ఊహాశక్తిని మేల్కొలిపారు తత్త్వబోధ చేశారు. రష్యాలో జార్ నియంతృత్వ పాలనలోని బలహీనతను, అసమర్థతను వారు బయల్పరిచారు. మాగ్జిమ్ గోర్కీ రచన అమ్మ రష్యన్‌ల మనస్సులపై విపరీతమైన ప్రభావాన్ని చూపెట్టింది. పాత వ్యవస్థ వినాశనోద్దేశంతో అవతరించిన అరాచకవాదం, నాస్తికవాదం టాల్‌స్టాయ్, చఖోవ్‌ల రచనలతో స్ఫూర్తిని పొందాయి. సామ్యవాద ప్రవక్త అయిన కార్ల్‌మార్క్స్ ఆదర్శం భావాలు, రష్యా పారిశ్రామిక కార్మికవర్గంపై ఎంతో ప్రభావాన్ని చూపెట్టాయి. 1848లో ఆయన సామ్యవాద ప్రణాళికను 'కమ్యూనిస్ట్ మానిఫెస్టో' రష్యన్ విప్లవ పఠన గ్రంథమైంది. మార్క్స్ భావాలను మొదట ప్రచారం చేసినవాడు. ప్లెఖనోవ్. రష్యా విప్లవానికి పునాదిగా మార్క్సియన్ సామ్యవాదాన్ని గ్రహించిన లెనిన్, తన మేధస్సుతో ప్లెఖనోవ్‌ను మరుగుపర్చాడు.

## 16.4.4 ఇతర కారణాలు

పైన పేర్కొన్న ముఖ్య కారణాలే గాక, విప్లవావిర్భావానికి కారణభూతమైన హేతువులు, మరికొన్ని వున్నాయి. మొదటి — బాల్కన్ ఖండంలోను సెర్బియాలోను బాధపడే ప్రజలు మరింతగా బాధపడేటట్లు, దురుసైన వైదేశిక విధానాన్నవలంభించారు, జారులు. క్రిమియన్ యుద్ధంలోను, రష్యా — జపాన్ యుద్ధంలో రష్యా పరాజయం, జార్ ప్రభుత్వ బలహీనతను, అసమర్థతను బయల్పరచింది. రెండవది—రష్యాలో తలెత్తిన నాస్తిక వాదం, ప్రజాపక్ష వాదం, అరాచక వాదం, సామ్యవాదం. విప్లవం వచ్చేందుకై పరిస్థితులను ప్రజ్వలింపజేశాయి. 1989లో మిన్స్క్‌లో మార్క్సియన్ సామ్యవాదలు సామ్యవాద ప్రజాస్వామ్య పక్షాన్ని ప్రారంభించారు. అదే సంవత్సరంలో మార్క్స్‌వాద పేపర్ 'ఇస్క్రా' (నిప్పురవ్వ) విదేశం నుండి రష్యాలోకి (స్మగుల్) రహస్యంగా చేరవేయబడింది. 1903లో ఈ పక్షణ (పార్టీ) రెండుగా చీలింది. మెన్షెవిక్కులు, బోల్షెవిక్కులు. సామ్యవాద సాధనకై అహింసాయుత పద్ధతుల ననుసరించాలన్న మెన్షెవిక్కులు మితవాదులు, లేక అల్పసంఖ్యాక వారు. హింసాయుత కార్మిక విప్లవాన్ని సమర్థించిన బోల్షెవిక్కులు, మౌలిక సామ్యవాదులు. లేక అధిక సంఖ్యాక

BRAOU

వర్గంవారు. వీరు తమను కమ్యూనిస్టులుగా పిల్చుకొన్నారు. మూడవది 19వ శతాబ్దపు జార్‌లు, రష్యాలో వున్న పోల్‌లు (పోలెండ్ దేశవాసులు), జర్మన్, ఫిన్నులు, యూదులు లాంటి అల్పసంఖ్యాక వర్గం వారి యోగ క్షేమాలను పూర్తిగా విస్మరించారు. జార్‌ల రూపీకరణ విధానం వలన, అల్పసంఖ్యాక వర్గం వారి విశ్వసనీయ సేవ దేశానికి లభించలేదు. నాల్గవది—1905 విప్లవంలో వచ్చిన 'రక్తపాత రవివారం' (Bloody Sunday) పెద్ద విప్లవం రాబోయే ముందు చిన్న రిహార్సల్‌గా అయింది. జార్ తాత్కాలికంగా లొంగిపోయి, సమస్యలు తీర్చమని డ్యూమాకు పిలుపు నిచ్చాడు. రాస్పుటిన్ చెడు ప్రభావం నుండి బయటపడలేని రెండవ నికోలస్ జార్, నిరంకుశ, దమన నీతిని సాగించాడు. 1914 కల్లా చాలా చోట్ల సమ్మెలు జరిగాయి. ప్రభుత్వం భయపడ్డది. రాజధానిలో సాయుధ సంఘర్షణలు మొదలైనాయి. విప్లవం ఎప్పుడయినా రావచ్చనిపించింది. ఆ సమయంలో, 1914 ఆగష్టు ప్రారంభంలో మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది.

## 16.4.5 తక్షణ కారణం: మొదటి ప్రపంచ యుద్ధం

మొదటి ప్రపంచ యుద్ధ నిర్వహణలో జార్ అశక్తత, మహా విప్లవ ప్రభంజనానికి కారణమైంది. మొదటి నుండి రష్యా, మిత్రవర్గాల వైపునుండే యుద్ధంలో పాల్గొన్నది. సెర్బియాను సమర్థిస్తూ, జర్మనీపై యుద్ధ ప్రకటన చేసింది. యుద్ధం మొదలైనపుడు రష్యా అంతా ఒక కొత్త రకమైన ఉత్సాహపు వెల్లువతో నిండిపోయింది. ఒక్క మౌలిక సామ్యవాదులు తప్ప రష్యాలోని ప్రత్యర్థి పక్షాలు అభిప్రాయభేదాలు వున్నిటిని ప్రక్కనించి, జార్‌కు అతని ప్రభుత్వానికీ, పూర్తి మద్దతునిచ్చాయి. కాని జార్ ప్రభుత్వం వారు అందించిన చేయిని పుచ్చుకోవటంలో విఫలమైంది. యుద్ధ నిర్వహణ విషయంలో జార్‌కూ, డ్యూమాకు మధ్య సంబంధాలు 1915 కల్లా బాగా చెడిపోయాయి. జార్ యుద్ధ నిర్వహణ లోపభూయిష్టమైవుంది. రష్యన్ సైనికులకు ఆయుధాలు, మందుగుండు సామాను తగినంత ఇవ్వబడలేదు. జార్ తనంతట తానే యుద్ధ సైన్యాధిపత్యాన్ని నిర్వహించాడు. జార్ రాజధాని నుండి దూరమైనప్పుడు, ఆయన స్థానే ప్రజలకూ, సైన్యానికి అసలు పడని రాస్పుటిన్, ప్రభుత్వ వ్యవహారాలను పరోక్షంగా నిర్వహించాడు. యుద్ధంలో రష్యన్‌లు పరాజయం తరువాత పరాజయన్నెదుర్కోవాల్సి వచ్చింది. యుద్ధంలో చాలామంది రష్యనలు చనిపోయారు. చాలామంది గాయపడ్డారు. పైగా, అప్పటి ఆర్థిక పరిస్థితులు కూడా పరిస్థితిని మరింత సంక్లిష్టం చేశాయి. ఆహార పదార్థాల కొరత తీవ్రమైంది. పెద్ద ఎత్తులో వస్తువుల రవాణా, దేశ పారిశ్రామిక ఉత్పత్తిని భంగపరిచింది. జార్ ప్రభుత్వం అప్రతిష్ట పాలైంది. ప్రభుత్వం పట్ల ప్రజలకోపం ఇనుమడించింది. 1916 డిసెంబర్ 30వ రాస్పుటిన్‌కు విషమివ్వబడింది. అతడు కాల్చి చంపబడ్డాడు. అయితే, రాస్పుటిన్ హత్య పరిస్థితి మెరుగుపర్చడంలో విఫలమైంది. ప్రభుత్వంలో అసమర్థత, అవినీతి లంచగొండితనం అలాగే వుండిపోయాయి. పరిస్థితి ఉద్రిక్తమయింది. కొంత మంది జనం బాహటంగా విప్లవాన్ని ప్రకటించారు. ఆ విధంగా, 1917వ సంవత్సరపు మహావిప్లవం మొదలైంది.

BRAOU

## మీ అవగాహన పరిక్షించుకొండి

1. రష్యా విప్లవానికి గల రెండు ముఖ్యమైన ఆర్థిక కారణాలను తెలియజేయండి.
2. రష్యా విప్లవానికి తక్షణ కారణమేమి.

## 16.5 విప్లవ ప్రారంభం

1917 నాటి రష్యా విప్లవం. రెండు దశల్లో సంభవించింది. మొదటిది, మార్చి విప్లవం అది జార్ ప్రభుత్వాన్ని

పడగొట్టి కెరెన్‌స్కీ ఆధ్వర్యంలో తాత్కాలిక ఉదార ప్రభుత్వాన్ని నెలకొల్పింది. రెండవది అక్టోబర్ విప్లవం. అది కెరెన్‌స్కీ ప్రభుత్వాన్ని పడగొట్టి, లెనిన్ ఆధ్వర్యంలో కార్మిక ప్రభుత్వాన్ని నెలకొల్పింది. రెండు విప్లవాలు ప్రశాంతంగా, ఎక్కువ రక్తపాతం లేకుండా సాధించబడ్డాయి. మార్చి విప్లవం 8, 1917న మొదలైంది. ఆ రోజున ఆహార పదార్థాలను కోరుతూ, పెట్రోగ్రాడ్ (సెయింట్ పీటర్స్ బర్గ్) మిల్లు స్త్రీ కార్మికులు సమ్మె చేశారు. అది రష్యా విప్లవానికి నాంది.

## 16.6 ఫిబ్రవరి విప్లవం

యుద్ధ సమయాన ఆహార పదార్థాల తీవ్ర కొరతవలన, ఆకలితో స్త్రీలు, పురుషులు హింసాకాండలకు దిగేశారు. అవి ఒక పెద్ద రాజకీయ వ్యతిరేక ప్రదర్శనగా, పరాకాష్ఠనందుకొన్నాయి. 1917 మార్చి 8న సెంట్‌పీటర్స్‌బర్గ్‌లోని మిల్లు స్త్రీ కార్మికులు ఆహార పదార్థాలను కోరుతూ సమ్మె చేశారు. దీని వెనువెంటనే, సామ్యవాదుల మద్దతుతో పారిశ్రామిక కార్మికులు, పెద్ద ప్రదర్శనిచ్చారు. 'యుద్ధ ఆగిపోవాలి, నిరంకుశ పాలన అంతమొందాలి' అన్న నినాదాలివ్వబడ్డాయి. ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల్లో, సైనికులు కూడా అనతికాలంలో చేరారు. పరిస్థితి విషమమై కూర్చుంది. జార్‌ను సమర్థించేవారు ఒక్కరూ లేకపోయారు. డ్యూమాన్ రద్దు పర్యటానికై, మాస్కోనుండి పెట్రోగ్రాడ్‌కు జార్ హుటాహుటి బయలుదేరారు. పెట్రోగ్రాడ్ బయట ఆయన బండిని నిలిపివేయటం జరిగింది. మార్చి 11న జార్ డ్యూమాను రద్దుచేశారు. కాని, డ్యూమా రద్దవటానికి వ్యతిరేకించింది. ఆపైన మార్చి 12, 1917న డ్యూమా కుట్ర జరిపి, జార్జిల్వావ్ రాజకుమారుడు నాయకుడుగా, ఒక తాత్కాలిక ప్రభుత్వాన్నేర్పరచింది. తన పరిస్థితి క్లిష్టమవటంతో రెండవ నికొలస్ జార్ 1917 మార్చి 15న సింహాసనాన్ని త్యజించివేశాడు. ఆయనను ఆయన కుటుంబాన్నీ, కారాగృహంలో బంధించాడు. తరువాత వారు 1918 జూలై 6న కాల్చి చంపబడ్డారు. జార్ సింహాసనాన్ని త్యజించటంతో మూడు శతాబ్దులకు మించిన రోమనావ్ వంశస్థుల పాలన రష్యాలో అంతమైంది. ఆ విధంగా మార్చి విప్లవం రష్యాలో జార్ నియంతృత్వ పాలనకు స్వస్తి చెప్పింది.

## 16.7 తాత్కాలి ప్రభుత్వం: జార్జిల్వాల్, కెరెన్‌స్కీ

రష్యాలో మార్చి విప్లవం తర్వాత ఏర్పడిన తాత్కాలి ప్రభుత్వం, మితవాద సామ్యవాదులైన మెన్షివిక్కులతోను, మధ్య తరగతివారి (బూర్జువాలు)తోను ప్రబలమైంది. అది రష్యాను రిపబ్లిక్‌గా ప్రకటించింది. ఎలాటి డ్యూమా ఎన్నుకోబడలేదు. ఉదారుడైన భూస్వామి, జార్జాల్వావ్ రాజకుమారుని అధ్యక్షతన కార్యనిర్వాహక సంఘం (Executive Committee) ఏర్పడింది. ఇది బూర్జువాల నియంతృత్వం. కొత్త ప్రభుత్వం వెంటనే సంఘటిత నయే హక్కును, వార్తపత్రికల స్వేచ్ఛను, మత స్వాతంత్ర్యాన్ని ప్రసాదించింది. ప్రకటించింది అది, వేలకొలది బంధితలను విడుదల చేసింది. రాజకీయ నిర్వాసితులపై ఆవరోధం రద్దయింది. ఫిన్‌లాండ్‌లో రాజ్యాంగచట్ట నిబద్ధతన్ను తిరిగి ప్రవేశపెట్టింది. పోలెండ్ ఏకీకరణకు, స్వపరిపాలనకు వాగ్దానం చేసింది. రష్యా భవిష్యత్ ప్రభుత్వ శాశ్వత రూపాన్ని నిర్ణయించేందుకై, వయోజన వోటుహక్కు ప్రాతిపదికగా, జాతీయ రాజ్యాంగ సభకు ఎన్నిలు జరుగుతాయని, కొత్త ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ప్రజల్లో, ఆశ, ఆనందం వెల్లి విరిశాయి. అయితే, ప్రభుత్వం మిత్రవర్గంతో కలిసి, జర్మనీకి వ్యతిరేకంగా యుద్ధం సాగించాలని నిశ్చయించటంతో, ప్రజలు ఉత్సాహం నీరు కారిపోయింది. దీనివల్ల తాత్కాలిక ప్రభుత్వానికి, సోవియట్లకు (కార్మికుల సభలు) మధ్య అభిప్రాయభేదాలొచ్చాయి. "సాధారణ, ప్రజాస్వామ్య శాంతి"ని జర్మనీతో కోరింది. బోల్షివిక్కులతో ప్రబలమైన పెట్రోగ్రాడ్ సోవియట్, సోవియట్లకు, మిత్రవర్గ పక్షపాతులైన తాత్కాలిక

ప్రభుత్వానికి మధ్యగల అంతఃకలహాన్ని, జర్మనీ తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించింది. సోవియట్లకు బలం కూర్చేందుకై, లెనిన్, ఇంకా ఇతర బోల్షివిక్ నాయకులు రష్యాలో కాలిడేందుకై కావలసిన ఏర్పాట్లను జర్మనీ చేసింది. వారిరాక పోరాటాన్ని తీవ్రతరం చేసి, తాత్కాలిక ప్రభుత్వాన్ని పూర్తిగా బలహీన పర్చింది. 1917 జూలై 20న ల్వావ్ రాజకుమారుడు రాజీనామ చేశాడు. అలెగ్జాండర్ కెరెన్ స్కీ తాత్కాలిక ప్రభుత్వానికి అధిపతయ్యాడు.

కెరెన్‌స్కీ సామ్యవాది: యుద్ధంలో జయించాలని అతని లక్ష్యం. ఆయుధాలు, మందుగుండు సామాగ్రి పూర్తిగా అయిపోవటం వలన అది అసాధ్యం. ఆ పైన రష్యన్‌లు యుద్ధమంటే పూర్తిగా విసిగిపోయి వున్నారు. యుద్ధాన్నాపేసి, విప్లవ లాభాలను కూడగట్టుకోవాలనుకున్నారు. రష్యాలో కెరెన్స్కీ ప్రభుత్వ, శాంతిభద్రతలను కాపాడకలేకపోయింది. ఒక రకమైన అప్రశాంతత వ్యాపించింది. దేశం మొత్తం మీద కార్మికులు పనిచేయ నిరాకరించారు. రైతులు పన్నులు చెల్లించటానికి, సైనికులు యుద్ధం చేయటానికి నిరాకరించారు.

## 16.8 అక్టోబర్ విప్లవం — లెనిన్, ట్రాట్‌స్కీ

రష్యాలో బలమైన నాయకత్వం లేకపోవటంతో, బోల్షివిక్కులకు అధికారం సంపాదించటానికి అవకాశం దొరికింది. అధిక సంఖ్యలో బోల్షివిక్కులు, తమ నాయకుడైన లెనిన్ చుట్టు మూగారు. దేశమంతటా సోవియట్లను (కార్మికుల సభలను) వారు స్థాపించారు, బాంబులు, మెషీన్‌గన్నులాంటి ఆయుధాలతో సన్నద్ధులైన కొద్ది వందలమంది యువ కార్మికులకు 'రెడ్ గార్డ్' అన్న పేరతో రహస్యంగా ఒక పక్షం రోజుల్లో, లెనిన్ కూడగట్టాడు. లెనిన్‌కు కొంతమంది సమర్థులైన లెఫ్టినెంట్లున్నారు. అందులో యిద్దరు, లియాన్ ట్రాట్‌స్కీ, జొసెఫ్‌స్టాలిన్. ట్రాట్‌స్కీ, స్టాలిన్‌లు, లెనిన్‌కు కుడిచేయి, ఎడమ చేయిలాంటివారు. నేవానదిలో పెట్రోగ్రాడ్ ఎగువన బోల్షివిక్కులచే నడుపబడుతున్న యుద్ధనౌక 'అరోరా' నిరీక్షిస్తుంది. 1917 నవంబర్ 6న బోల్షివిక్ సైన్యం, కేంద్రతంతి, తపాల, టెలిఫోన్ కార్యాలయాలను, రైల్వేస్టేషన్లను, రాష్ట్ర బ్యాంక్‌ను, కోటను, సైన్యాధికారుల క్వార్టర్లను, తాత్కాలిక ప్రభుత్వస్థానిక కార్యాలమైన వింటర్ పాలెస్ తప్ప పెట్రోగ్రాడ్‌లోని అన్ని ప్రముఖ భవనాలను — వశపర్చుకున్నది 1917 డిశంబర్ 7న లెనిన్, ట్రాట్‌స్కీల నాయకత్వంలో. కెరెన్‌స్కీ తాత్కాలిక ప్రభుత్వాన్ని, హింసాయుత పద్ధతిలో, బోల్షివిక్కులు తొలగించివేశారు. కెరెన్‌స్కీ రష్యా నుండి పారిపోయాడు. ఈ విధంగా రష్యాలో బోల్షివిక్కులు అధికారానికి వచ్చారు. ఈ దశ వరకు సాగిన విప్లవాన్ని బోల్షివిక్ విప్లవం, లేక అక్టోబర్ విప్లవం (రష్యా కాలెండర్ ప్రకారం) అంటారు.

BRAOU

## 16.9 కొత్త ప్రభుత్వ స్థాపన

తాత్కాలిక ప్రభుత్వాన్ని పడగొట్టిన తరువాత, లెనిన్ ''సోవియట్ రిపబ్లిక్'' లేక ''కార్మికవర్గ నియంతృత్వం''గా ప్రకటించారు. కొత్త బోల్షివిక్ ప్రభుత్వం తనను ప్రజాకమిస్సార్ల (నాయకుల) సభగా వర్ణించుకొన్నది. ఈ సభకు అధిపతి, లెనిన్. విదేశాంగ వ్యవహార కమిసార్. ట్రాట్‌స్కీ, అంతరంగిక వ్యవహారాల కమిసార్. స్టాలిన్ ఆ విధంగా రష్యా ప్రపంచంలో మొదటి కమ్యూనిస్టు దేశంగా అవతరించింది. లెనిన్ రష్యాలో అధికారాన్ని హస్తగతం చేసుకున్న తరువాత, తన కొత్త ప్రభుత్వ కార్యక్రమాలను ప్రకటించాడు. కేంద్రీయ శక్తులతో వెంటనే సంధి చేసుకోవటం, భూమిని జాతీయకరణ చేసి, దాన్ని రైతులకు పంచటం పరిశ్రమలను జాతీయాకరణచేసి, వాటిని కార్మికవర్గ కమిటీల ఆధీనంలో వుంచటం— కొత్త ప్రభుత్వ కార్యక్రమాలు. లెనిన్ ప్రజాహక్కుల ప్రకటన (Declaration of the Rights of Peoples) ను

నెలువరించాడు. దానిలో ఆయన, రష్యాలో రష్యన్‌లు కాని ప్రజలకు స్వయం నిర్ణయాధికార హక్కును కలుగజేశాడు. 1917లో రష్యా అంతటా ఏర్పాటు చేయబడ్డ సోవియట్లకు, ఈ కార్యక్రమాలు వచ్చాయి. సెంట్‌పీటర్స్ బర్గ్, మాస్కోను దాటి, దేశమంతా లెనిన్ తన కమ్యూనిస్టు పరిపాలనను ఈ సోవియట్ల ద్వారా వ్యాపింపచేశాడు.

## 16.10 బ్రెస్ట్‌లిటో విస్క్ సంధి 1918

కొత్త ప్రభుత్వం ఎదుర్కొన్న తక్షణ సమస్య, జర్మనీతో యుద్ధం. బోల్షివిక్కులు యుద్ధాన్ని వేగంగా ముగించటమే, తమ లక్ష్యంగా ప్రకటించారు. కొత్త ప్రభుత్వం శత్రుత్వాలు మానుకోమని, భూభాగాలు కలుపుకోవటం గాని, నష్టపరిహారం చెల్లించటంగాని, లేని ప్రాతిపదికపై, సంధి చేసుకోమని యుద్ధం చేస్తున్న రాజ్యాలన్నిటినీ అభ్యర్థించింది. మిత్రవర్గం అభ్యర్థనను తిరస్కరించింది. కాని, జర్మనీ రష్యాతో శాంతి సంధికై సుముఖత చూపింది. సుదీర్ఘమైన చర్చల అనంతరం, 1918 మార్చి 3న కేంద్రీయశక్తులతో (జర్మనీ, ఆస్ట్రియా, హంగరీ, బల్గేరియా, ఆటోమన్ సామ్రాజ్యం), రష్యా చాలా అవమానకరమైన సంధి పత్రంపై (బ్రెస్టులిటో విస్క్ వద్ద) సంతకం చేసింది. ఈ సంధి ప్రకారం, రష్యా యుక్రైన్, పోలెండ్, బాల్టిక్ రాష్ట్రాలను (లిథువేనియా, లట్‌వియా, ఎస్టోనియా), ఫిన్‌లాండ్, కాకసస్‌లను పోగొట్టుకొని, యుద్ధనష్టపరిహారంగా ఆరు బిలియన్ల మార్కులు చెల్లించటానికీ ఒప్పుకుంది. ఆ విధంగా, రష్యా మొదటి ప్రపంచ యుద్ధాన్నుండి, 1918 కల్లా విరమించుకుంది. మిత్రవర్గం, బోల్షివిక్కుల శత్రువులు, ఈ సంధిని తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే యుద్ధం తర్వాత మిత్ర వర్గం సంధిని గుర్తింపులోకి తీసుకోకపోవటంతో, బోల్షివిక్ రష్యా తాను పోగొట్టుకున్న భూభాగాలను తరువాత తిరిగి పొందింది.

## 16.11 లెనిన్ సంస్కరణలు

BRAOU

లెనిన్ అసలు పేరు వ్లాదిమిర్ ఇల్యిచ్ యుల్యానోవ్. ఆయన్ను సామాన్యంగా, ఆయన కలంపేరు యన్. లెనిన్ అని పిల్చేవారు. ఏప్రిల్ 22, 1870న వోల్గా తీరంలోని సిమ్బిర్‌స్క్‌లో పుట్టాడు. ఆయన తండ్రి స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్. ఆయన మధ్య తరగతికి చెందినవాడు. ఆయనకు 16 సంవత్సరాల వయస్సులో, మూడవ అలెగ్జాండర్ జార్‌ను చంప కుట్ర చేశాడన్న నేరంపై ఆయన అన్నను ఉరి తీశారు. కజన్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదువుతున్నప్పుడు, ఆయన కార్ల్‌మార్క్స్ యొక్క గొప్ప శిష్యుడై పోయాడు. రెండవ నికొలస్ జార్ సింహాసనాధిష్టుడైన సంవత్సరంలో, అంటే 1894లో, లెనిన్ సెంట్‌పీటర్స్‌బర్గ్‌లో మార్క్స్ సిద్ధాంతాలను ప్రచారం చేసిన కారణంగా, ఆయన్ను సైబీరియాకు మూడు సంవత్సరాల దేశ బహిష్కరణ శిక్షను విధించారు. ఆ సమయంలో ఆయన రష్యా పెట్టుబడిదారి విధానంపై ఓ పుస్తకాన్ని వ్రాశాడు. అది రష్యాలోని సామ్యవాదులపై గొప్ప ప్రభావాన్ని చూపెట్టింది. 1903 నుండి 1917 వరకు, అంటే 14 సంవత్సరాలు, తానే స్వయం బహిష్కరణను విధించుకొని, స్విట్జర్లాండ్‌లో గడిపాడు. అక్కడనుండి ఆయన ప్రచురించిన మార్క్సియన్ సామ్యవాద పత్రిక 'ఇస్క్రా' (నిప్పురవ్వ) రష్యాలోకి గుట్టుగా ప్రవేశించేది. చివరకు, ఏప్రిల్ 1917న రష్యాకు తిరిగి వచ్చాడు; బోల్షివిక్కుల నాయకుడైనాడు, లెనిన్. 1917 నవంబర్ విప్లవం ద్వారా, రష్యాలో కార్మిక, సైనిక, కృషీవలుల సోవియట్ రిపబ్లిక్‌ను స్థాపించాడు. రిపబ్లిక్‌కు లెనిన్ నియంత అయ్యాడు. జర్మనీతో యుద్ధాన్ని అంతం చేసి, బ్రెస్ట్‌లిటోవిస్క్‌లో చాలా అవమానకర సంధి పత్రంపై సంతకం చేశాడు. కొత్త లెనిన్ ప్రభుత్వాన్ని,, పాత రాజన్యులు (Nobles), జార్ నభిమానించే ప్రభుత్వాధికారులతో కూడిన విప్లవ వ్యతిరేకవర్గం, వ్యతిరేకించింది. దీంట్లో వీరికి,

పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలు– బ్రిటన్, ఫ్రాన్స్‌లు, మద్దతునిచ్చాయి. వారు సైన్యాన్ని 'తెల్లసైన్యాన్ని' ప్రోగుచేసి, ట్రాట్‌స్కీ నాయకత్వంలోని విప్లవ సైన్యంతో ఎర్రసైన్యం'తో 1918 నుండి 1921 వరకు అంతర్యుద్ధాన్ని సాగించారు. ఆ యుద్ధ ఫలితంగా విప్లవాన్ని వ్యతిరేకించే వారందరూ నశించారు. ఎర్ర సైన్య సహాయంతో లెనిన్ నిర్దాక్షిణ్యంగా తన ప్రత్యర్థుల నందరినీ మట్టుపెట్టాడు. కార్ల్‌మార్క్స్ సిద్ధాంతాల నాధారంగా, చాలా ప్రజనాత్మక కార్యక్రమాలను, సంస్కరణలను, లెనిన్ తన ప్రత్యర్థుల నణచిన తరువాత, ప్రవేశపెట్టాడు.

## 16.11.1 ఆర్థిక సంస్కరణలు

లెనిన్ కొత్త ప్రభుత్వం ఎన్నో క్లిష్టమైన ఆర్థిక సమస్యల నెదుర్కోవాల్సి వచ్చింది. ప్రభుత్వ భూమిని వశం చేసుకుని, కర్మాగారాలను, వర్క్‌షాప్‌లను స్వాధీనం చేసుకొన్నది. 1918–1921 మధ్య "యుద్ధ కమ్యూనిజం" యుగం రష్యాలో ఆరంభమైంది. ప్రైవేట్ ఆస్తిని ప్రభుత్వం బలవంతంగా తన ఆధీనం చేసుకొన్నది. దేశీయ, విదేశీయ అప్పులు, రెంటిని రద్దు చేసింది. ప్రభుత్వ వస్తుమార్పిడి విధానం ప్రవేశపెట్టబడింది. దీని ప్రకారం, ప్రభుత్వ పరిశ్రమలకు వస్తు రూపంలో ఆర్థిక సహాయం చేసింది; ఈ పరిశ్రమలు తిరిగి తమ ఉత్పత్తులను ఇతర పరిశ్రమలకు పంపిణీ చేయటానికి ప్రభుత్వానికి, ప్రజలకు, సైన్యానికి అందించాయి. అయితే, ఈ ఆర్థిక విధానాలు మంచి ఫలితాలను సాధించలేదు. తరువాత లెనిన్ తన సామ్యవాద చట్రం లోకి కొన్ని పెట్టుబడిదారీ విధానాలను కూడా కలిపి, 1921లో కొత్త ఆర్థిక విధానాన్ని రష్యాలో ప్రవేశపెట్టాడు. ఇది రష్యాను అభివృద్ధివైపు తీసుకువెళ్ళింది.

## 16.11.2 సాంఘిక సంస్కరణలు

రష్యాను సామ్యవాద దేశంగా తీర్చిదిద్దడానికై, బోల్షివిక్కులు కొన్ని మౌలిక, సాంఘిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఆస్తి హక్కు రద్దయింది. కర్మాగారాలు, భూమి, సమాజపరమైనాయి. విద్యాబోధన ప్రభుత్వాధీనమైంది. బోల్షివిక్కులకు మతంలో నమ్మకం లేదు. 1918లో రష్యాలో సాంప్రదాయిక చర్చి ఎత్తివేయబడ్డది. చర్చి ఆస్తులన్నీ ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకున్నది. చర్చీలను మూయటం, మత విద్యకు స్వస్తి చెప్పటం జరిగింది. వివాహాలను పూజారులు నిర్వహించటం, ఎప్పుడో ఆగిపోయింది. సాంఘిక వివాహాలు మాత్రమే అంగీకరింపబడ్డాయి.

## 16.11.3 సైన్య సంస్కరణలు

విప్లవాన్ని బాహ్య, అంతర్గత శత్రువుల నుండి రక్షించటానికి, లెనిన్ ఎన్నో మౌలికమైన మార్పులను తీసుకువచ్చాడు. యుద్ధ కమిషనరైన ట్రాట్‌స్కీ ప్రతిభావంతంగా యుద్ధం చేసి ఓ బలగాన్ని 'ఎర్రసైన్య' మనే పేరుతో తయారు చేశాడు. అది అంతఃకలహాన్ని అణచివేసింది. విదేశీ శక్తుల నోడించి, దేశం నుండి వెళ్ళగొట్టించి, రష్యాలో విప్లవాన్ని రక్షించింది. విప్లవం పట్ల విముఖత కల్గిన వ్యతిరేక శక్తులనన్నిటినీ తుడిచి పెట్టేందుకై 'చెకా' అనే రష్యా పోలీస్ శాఖను కూడ, లెనిన్ తయారు చేశాడు. రష్యాలో చెకా 'ఎర్ర భయాన్ని' ప్రవేశపెట్టింది. జార్ ఆయన కుటుంబ సభ్యులు, కాల్చి చంపబడ్డారు. 'చెకా' నాతబడిన వ్యక్తులు వేల సంఖ్యలో వున్నారు. తరువాత 1923లో దాని స్థానాన్ని ఓ.డి.పి.యు తీసుకుంది. ఇది విప్లవ వ్యతిరేకులకు తన ఇష్టం వచ్చినట్లు అరెస్టు చేయటం, జైల్లో పెట్టడం, దేశ బహిష్కరణను విధించటం, ఉరి తీయటం లాంటి చర్యలతో తొంగతీసుకున్నది.

## 16.11.4 పాలనా యంత్రాంగ సంస్కరణలు

రష్యాలో అనేక జాతులున్నాయి. అన్ని జాతులను ఫెడరల్ వ్యవస్థలోకి తీసుక రావటానికి, ప్రతి జాతి ఒక రిపబ్లిక్‌గా రూపొందింది. ఆ విధంగా రష్యా ఒక సమాఖ్య అయింది. సోవియట్ సామ్యవాద ప్రజా ప్రభుత్వాల

BRAOU

సంఘంగా (U.S.S.R) గా రూపొందింది కమ్యూనిస్ట్ నియంతృత్వ స్థాపన జరిగింది. రష్యాలో ప్రత్యర్థి పక్షాల కనుమడిలేదు. వార్తాపత్రికలు, విద్యాసంస్థలు, సినిమాలు, రేడియోలు కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రచారం చేయాలి. కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థలో పరిపూర్ణ పాలనాధికారాలున్న మహోన్నత సభ, పొలిట్‌బ్యూరో, దానిలో 9 మంది సభ్యులుంటారు.

## 16.12 కొత్త ఆర్థిక విధానం

లెనిన్ పరిశోధన 'యుద్ధ కమ్యూనిజం' విజయవంతం కాలేదు. ఉత్పత్తులు విపరీతంగా పడిపోయాయి. రష్యా చాలా భాగాల్లో కరువు, కాటకాలు వ్యాపించాయి. రైతులు తిరుగుబాటు చేశారు. ఇది లెనిన్‌ను, పెట్టుబడి దారీ విధానంతో రాజీ పడేటట్లు చేసింది. 1921లో పెట్టుబడిదారీ విధానం (కాపిటలిజం) కమ్యూనిజం, రెండూ కలిసిన ఓ కొత్త ఆర్థిక విధానాన్ని ఆరంభించాడతడు. కొన్ని రంగాల్లో స్వేచ్ఛా వ్యాపారాన్ని ప్రోత్సహించాడు. రైతులు ఓపెన్ మార్కెట్లలో తమ ధాన్యం అమ్ముకునేందుకే అనుమతి నిచ్చాడు. చిన్నతరహా ఉత్పత్తుల్లో వ్యక్తులు ముందుకు వచ్చి నడిపించటం సహించబడింది. కాని ప్రభుత్వం, కొన్ని పెద్ద రంగాలను, అంటే విదేశీ వ్యాపారం, బ్యాంకులు, గనులు, అడవులు, రైలు మార్గాలు, ఇంకా భారీ పరిశ్రమలలాంటి వాటిని, తన ఆధీనంలో వుంచుకొన్నది. లెనిన్ కొత్త ఆర్థిక విధానం, రష్యాలో ఆర్థిక ప్రగతిని సాధించింది. విప్లవాన్ని రక్షించటానికై, లెనిన్ దానిని రష్యాలో పరిశోధనాత్మకంగా ప్రవేశపెట్టాడు.

లెనిన్ కొత్త ఆర్థిక విధానం, ఆయన సాధించిన చివరి విజయం. ఆయన ఆధిపత్యం వహించే బలమైన మనస్సు కలిగిన వ్యక్తి. ఆయన బోధానశక్తి చాలా గొప్పది. ఆయన కమ్యూనిస్ట్ పార్టీకి నిర్వివాద నాయకుడు. రష్యాకు ఆరు సంవత్సరాల వరకు ఏకైక నియంత ఆరోగ్యం చెడిపోయినా, చనిపోయేంత వరకూ నిర్విరామంగా కృషి చేశాడు లెనిన్. ఆయన జనవరి 21, 1924న మాస్కో దగ్గరవున్న గోర్కీలో మరణించాడు.

BRAOU

## 16.13 విప్లవంపై అంచనా

1917లో రష్యాలో అవతరించిన మహావిప్లవం. ఐరోపా ఖండ చరిత్రలోనేకాక, మానవజాతి చరిత్రలోనే ఓ పెద్ద మైలురాయి. ఇది ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చివేసింది. 1789లో జరిగిన ఫ్రెంచి విప్లవం స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తే, 1917 నాటి రష్యా విప్లవం ఆర్థిక స్వాతంత్ర్యానికి నాదుకొల్పింది. చరిత్రలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వలె, జనామోదం పొందిన మార్క్సియన్ సామ్యవాదమనే కొత్త శక్తినీ విప్లవం ప్రసాదించింది. ప్రపంచంలో కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రాతిపదికపై మొదటి సామ్యవాద దేశంగా ఆవిర్భవించింది రష్యా. వర్గ కలహానికి స్వస్తి పలికిన మొదటి విప్లవమది. విప్లవంలో కార్మికవర్గం, పెట్టుబడిదారుల నెదుర్కొన్నారు. ఒక మానవుణ్ణి ఇంకో మానవుడు దోచుకునే వ్యవస్థ నుండి బయటపడి, ఓ కొత్త రకమైన దేశాన్ని స్థాపించుకున్నారు రష్యా కార్మికులు, వ్యవసాయదారులు. అణగారిన కార్మిక, కర్షకులకు దివ్యజ్యోతిని ప్రసాదించిందీ విప్లవం. అంతేకాక, ప్రపంచంలోనే అన్ని దేశాల్లోని అణచబడ్డ వర్గాలన్నీ, పెట్టుబడిదారీ వ్యవస్థ, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా, పని చేయటానికి స్ఫూర్తినిచ్చింది. ఈ విప్లవమే, స్వాతంత్ర్యపు హక్కు, స్వయం నిర్ణయాధికారం లాంటి భావాలు, వలస స్థావరాలలోని ప్రజలు, ముఖ్యంగా భారతీయులు తమ స్వాతంత్ర్యానికై పోరాడటానికీ, ఉత్సాహాన్ని కలుగ చేశాయి. ఇవాల్టి రోజున ప్రపంచంలోని సగం దేశాలు రష్యా విప్లవ సిద్ధాంతాల భూమికపై విధానాన్ని మలచుకొన్నాయి.

## మీ అవగాహన పరీక్షించుకోండి

1. మార్చి 1917లో సింహాసనాన్ని త్యజించిన జార్ ఎవరు?
2. నూతన ఆర్థిక విధానం యొక్క ముఖ్య లక్షణమేది?

## 16.14 సంగ్రహంగా

1. ఈ క్రింది సూచించిన కొన్ని రష్యా విప్లవానికి ముఖ్య కారణాలు
a. జార్ చక్రవర్తుల నియంతృత్వ ప్రభుత్వం.
b. 1905లో రష్యా జపాన్ చేతిలో ఓటమి.
c. రైతులు, శ్రామికులు ఆర్థికంగా అనుభవించే బాధలు.
d. మార్క్సిస్టు ఆదర్శాల వ్యాప్తి
e. రష్యా మొదటి ప్రపంచయుద్ధంలో అపజయం పాలగుట.
2. రష్యా విప్లవం మార్చి 8, 1917 (రష్యా క్యాలెండర్‌లో ఫిబ్రవరి) శ్రామికులు సమ్మె చేయటంతో ఆరంభమైంది.
3. మార్చి 1917లో ల్వావ్‌రాజకుమారుని ఆధ్వర్యంలో ఒక తాత్కాలిక ప్రభుత్వమేర్పడింది. ఆ తర్వాత కెరెన్స్కీ తాత్కాలిక ప్రభుత్వానికధిపతి అయ్యాడు. నవంబర్ 7, 1917లో (రష్యా కాలెండర్ ప్రకారం అక్టోబర్)లో, కెరెన్స్కీ ప్రభుత్వాన్ని బోల్షివిక్‌లు, లెనిన్, ట్రోట్స్కీ నాయకత్వంలో కూలద్రోసి అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు. దీన్నే బోల్షివిక్ విప్లవమంటారు.
4. లెనిన్ అనేక ఆర్థిక, సైనిక, సాంఘిక సంస్కరణలను ప్రవేశపెట్టాడు.

## 16.15 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

I. 1. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో ఏర్పడిన ఆర్థిక దోపిడి విధానంవల్ల, రైతులు, శ్రామికులు ఆర్థిక దోపిడికి గురి కావడం, ఆహారపు కొరత.
2. జార్ ప్రపంచయుద్ధ నిర్వహణ లోపభూయిష్టం కావడం.

II. 1. జార్ రెండవ నికొలస్.
2. కొన్ని రంగాల్లో స్వేచ్ఛా వ్యాపారాన్ని అనుమతించడం, కొత్త ఆర్థిక విధానమందలి ముఖ్య లక్షణం.

## 16.16 పరీక్షా నమూనా ప్రశ్నలు

I. *క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*
1. రష్యాలో అక్టోబర్ విప్లవానికి దారి తీసిన కారణాలను సమీక్షించండి.
2. 1917 రష్యా విప్లవం ఎలా, ఏ దశలలో సంభవించింది?
3. లెనిన్ ప్రవేశపెట్టిన వివిధ సంస్కరణలను పరిశీలించండి.

II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 వంక్తులలో జవాబు వ్రాయండి.

1. 19వ శతాబ్ది రెండవ భాగంలో రష్యాలో నెలకొన్న పరిస్థితులను సంక్షిప్తంగా వర్ణించండి.
2. అక్టోబర్ మహా విప్లవానికి విప్లవము ద్వారా దారి తీసిన తక్షణ కారణమేది?
3. మార్చి విప్లవం ద్వారా స్థాపించిన తాత్కాలిక ప్రభుత్వంలో జార్జిల్వావ్, కెరెన్‌స్కీలు నిర్వహించిన పాత్రను పరిశీలించండి.
4. నవంబర్ 1917 విప్లవాన్ని సాధించుటలో లెనిన్, ట్రాట్స్కీలు నిర్వహించిన పాత్రను వర్ణించుము.
5. లెనిన్ ప్రారంభించిన నూతన ఆర్థిక విధాన ఆవశ్యకతను, లక్షణాలను తెలుపండి.
6. 1917 అక్టోబర్ విప్లవాన్ని అంచనా వేయండి.

---

## 16.17 ఉపయుక్త గ్రంథాలు


| | |
|---|---|
| 1. *Gooch,G.P* | : ***History of Modern Europe. 1878-1919.*** |
| 2. *Hayes,C.J.H.* | : ***The History of Modern Europe, Vol.I, upto 1870 & Vol.II, Since 1870.*** |
| 3. *Hazen,C.D.* | : ***Europe Since 1815.*** |
| 4. *Ketelby,C.D.M* | : ***A History of Modern Europe.*** |
| 5. *Palmer & Perkins* | : ***International Relations.*** |
| 6. *Taylor,A.J.P.* | : ***The Struggle for Mastery in Europe, 1848-1919.*** |
| 7. ఎ.వి. కోటిరెడ్డి & ఐ.గోపాలకృష్ణ | : ఆధునిక ఐరోపా చరిత్ర, *1453—1945వ* |
| 8. తెలుగు అకాడమి ప్రచురణ | : ఆధునిక ఐరోపా చరిత్ర, *1453—1945వ* |


— కె.వి.యస్. నర్సయ్య.

BRAOU

# పాఠం: 17 – వర్సైల్స్ సంధి

విషయ్యకమం


17.0 లక్ష్యాలు
17.1 పరిచయం
17.2 పారిస్ సమావేశం
17.2.1 సమావేశానికి హాజరైన ప్రతినిధులు
17.3.0 సంధి షరతులు
17.3.1 రాజకీయ షరతులు
17.3.2 ఆర్థిక – సైనిక షరతులు
17.4.0 ఇతర రాజ్యాలతో ఒప్పందాలు
17.4.1 ఆస్ట్రియా
17.4.2 బల్గేరియా
17.4.3 హంగేరి
17.4.4 టర్కీ
17.5.0 జర్మనీ పట్ల అనుసరించిన వైఖరి
17.6.0 రాజకీయ పరిణామాలు
17.6.1 జర్మనీ – వీమర్ రాజ్యాంగం
17.6.2 ఆస్ట్రియా – హంగేరీ విభజన
17.6.3 జెకొస్లవేకియా
17.6.4 యుగోస్లావియా
17.6.5 పోలాండ్ రిపబ్లిక్
17.6.6 హంగేరీ పబ్లిక్
17.6.7 జర్మన్ – ఆస్ట్రియా రిపబ్లిక్
17.6.8 బల్గేరియా
17.6.9 టర్కీ రిపబ్లిక్
17.7.0 సంగ్రహంగా
17.8.0 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు
17.9.0 పరీక్ష – నమూనా ప్రశ్నలు
17.10 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 17.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. పారిస్ శాంతి సమావేశం నిర్వహించిన పనులను విమర్శనాత్మకంగా విశ్లేషించాలి.
2. వెర్సైల్స్ సంధి షరతులను వర్గీకరిస్తూ వాటి గుణదోషాలను వ్యక్తపరచాలి.
3. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత వివిధ ఐరోపాదేశాల మధ్య జరిగిన సంధుల ముఖ్యాంశాలను విశ్లేషించాలి.

4. మొదటి ప్రపంచయుద్ధం తరువాత మధ్య ఐరోపారాజ్యాల్లో ఏర్పడ్డ రాజకీయపరిణామాలను వివరించ గలగాలి.

## 17.1 పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధానంతరం పారిస్ శాంతి సమావేశంలో అనేక సంధులను ఆమోదించారు. వీటన్నింటిలో చాలా ముఖ్యమైంది.[?] "వెర్సైల్స్ సంధి" — ఆ సంధి షరతులను మరియు తదితర సంధి షరతులను గూర్చి ఈ పాఠంలో చర్చించడమైనది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత మధ్య ఐరోపాయందు సంభవించిన రాజకీయ పరిణామాలను కూడా ఈ పాఠంలో చర్చించడం జరిగింది.

## 17.2 పారిస్ సమావేశం

మొదటి ప్రపంచ యుద్ధానంతర ఐరోపా రాజకీయ పటాన్ని రూపొందించడానికి పారిస్ నగరాన్ని సమావేశ కేంద్రంగా ఎంపిక చేశారు. ఈ నగరం మిత్ర రాజ్యాల కేంద్రంగా, జర్మనీని ప్రతిఘటించింది. అయితే, ఈ నగరం చుట్టుప్రక్కల యుద్ధ కాలంలో భీకర పోరాటం జరిగి, అంతులేని అపారనష్టం వాటిల్లటంతో, ఈ నగరంలో శాంతి సమాలోచనలు జరగడం, అంత సబబైన నిర్ణయం కాదు. భయంకర జ్ఞాపకాలు, మాసిపోని యుద్ధ భీభత్స చిహ్నాలు, పారిస్ నగరంలో జరిగిన శాంతి సమాలోచనలపై ప్రభావాన్ని చూపి, నిర్ణయాల తీరును నిర్దేశించిందనే చెప్పాలి.

శాంతి సమావేశం వర్సైల్స్ నగరంలోని పేరు మోసిన అద్దాల భవనంలో, క్రీ.శ. 1919 సంవత్సరం, జనవరి 18వ తేదీన, మొదలైంది. ఇక్కడే, ఈ భవనంలోనే, ఇదే రోజున 48 సంవత్సరాల క్రితం, హోహెన్ జొలర్న్ వంశీయుడైన ప్రష్యా రాజు, జర్మన్ చక్రవర్తిగా ప్రకటించబడ్డాడు. యుద్ధంలో ఘోర పరాజయానికి గురై, చితికిపోయి, అవమానాల పాలైన జర్మనీ భవితవ్యం, ఈ భవనంలోనే నిర్ణయింపబడడం, చారిత్రక చోద్యం కదా:

### 17.2.1 సమావేశానికి హాజరైన ప్రతినిధులు

మిత్ర రాజ్యాల ప్రముఖులు హాజరైన గొప్ప సమావేశంగా, దీనిని పేర్కొనవచ్చు. ఈ సమావేశంలో ఫ్రాన్స్ తరపున, ఫ్రెంచి వృద్ధ రాజకీయ పులిగా పేరుగాంచిన ఆ దేశపు ప్రధానమంత్రి క్లైమెన్‌స్యూ, యుద్ధసంధాత, విజేతైన మార్షల్ ఫాక్, అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు ఉడ్రో విల్సన్, ఇంగ్లాండ్ తరపున లాయడ్ జార్జ్, ఇటలీ ప్రధాన మంత్రి ఆర్లెండో, జపాన్ తరపున సార్క్యోన్ సైయాన్‌జి, దక్షిణాఫ్రికా తరపున జనరల్స్ బోథా స్మట్‌లు, పాల్గొన్న ప్రముఖులు. ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, న్యూఫౌండ్‌లాండ్ ప్రధానమంత్రులు, ఇండియా అరేబియా నుండి రాకుమారులు, నూతనంగా ఆవిర్భవించిన యుగోస్లావియా, పోలెండ్, జకొస్లవేకియా ప్రధాన మంత్రులు గూడ, ఈ సమావేశానికి హాజరైనారు.

ఈ శాంతి సమావేశం, క్రీ.శ. 1919 జనవరి 18వ తేదీన, లాంఛనప్రాయంగా ప్రారంభమైన తర్వాత, అరుదుగా సమావేశమైంది. ఈ సమావేశపు పనిని, నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీలే చాలామేరకు నిర్వర్తించాయి. ఈ కమిటీలు సమర్పించిన నివేదికలు, మిత్ర రాజ్యాల ప్రతినిధుల అంగీకారాన్ని పొందిన తర్వాత, వీటిని, నిండు సమావేశానికి సమర్పించడం జరిగేది. నిజంగా అన్ని ప్రముఖ నిర్ణయాలు,



BRAOU

అగ్రనాయకులైన క్లెమెన్‌స్యూ, లాయడ్ జార్జ్, ఆర్లెండో, విల్సన్‌ల అంగీకారంతో జరిగాయి. ఈ సంధి షరతులు పూర్తిగా నిర్ణయించబడ్డ తర్వాత, జర్మనీ ప్రతినిధుల అంగీకారానికి ప్రవేశపెట్టబడ్డాయి. వారు ఈ షరతులు కఠినాతికఠినంగా, అన్యాయంగా వున్నాయని, విల్సన్ యుద్ధ సమయంలో ప్రవచించిన 14 సూత్రాలకు అనుగుణంగా లేవని వాదించినా, చివరకు ఈ షరతులను, పరాజయం పొందిన జర్మనీ అంగీకరిస్తూ, వర్సైల్స్‌లోని అద్దాల భవనంలో, క్రీ.శ. 1919 జూన్ 23వ తేదీన, ఈ సంధి పత్రంపై సంతకాలు చేసింది. ఈ సంధినే వర్సైల్స్ శాంతి ఒప్పందమంటారు.

---

## 17.3.0 సంధి షరతులు

---

ఈ సంధి షరతులు 15 భాగాలు కలిగి, 440 అంశాల (articles) తో, 20 అనుబంధ పట్టికలతో నిండి వుంది. ఈ షరతులను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

### 17.3.1 రాజకీయ షరతులు

1. అల్సాస్ — లొరైన్‌లను జర్మనీ నుండి ఫ్రాన్స్ గ్రహించింది.
2. పోసెన్, పోమరేనియా, తూర్పు ప్రష్యాల మధ్య, 60 మైళ్ళ నిడివిగల భూభాగం, పోలెండ్ కివ్వబడింది.
3. డాన్‌జిగ్ పట్టణం, దాని పరిసర 700 చదరపు మైళ్ళ భూభాగం, నానాజాతి సమితి ఆధ్వర్యంలో, స్వేచ్ఛా నగరంగా ప్రకటింపబడింది.
4. పశ్చిమాన చిన్న చిన్న జర్మనీ భూభాగం, బెల్జియంకు దత్తం చేయబడింది.
5. మెమెల్ పట్టణం, మెమెల్ పట్టణానికి ఈశాన్య దిక్కున ఉన్న కొంత భూభాగం, మిత్ర రాజ్యాల ఆధీనంలో ఉంచబడింది.
6. షెల్ స్విగ్, ఎగువ సైలీషియాలలో ప్రజా నిర్ణయం తీసుకోబడుతుంది. ఈ నిర్ణయం ప్రకారం, షెల్ స్విగ్ డెన్మార్క్‌కు, సైలీషియా పోలెండ్‌కు సంక్రమించాయి.
7. జర్మనీ, ఖండాంతర వలసలన్నింటిపైన, అధికారాన్ని వదులుకుంది. ఈ వలసలు నానాజాతి సమితి అధిష్ట (Mandatory) ప్రాంతాలుగా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, బెల్జియం, జపాన్‌లకు బదలాయించడం జరిగింది.
8. బెల్జియం, పోలెండ్, జెకోస్లవేకియాలను, స్వతంత్ర రాజ్యాలుగా జర్మనీ గుర్తించింది.
9. అంతేగాకుండా, తూర్పు ఐరోపాను సరిదిద్దే విషయంలో, మిత్ర రాజ్యాలకు జర్మనీ పూర్తి అధికారాలను హస్తగతం చేసింది.

### 17.3.2 ఆర్థిక, సైనిక షరతులు

1. సార్ నదీ ప్రాంతంలోని బొగ్గు గనులు, ఫ్రాన్స్‌కు 15 సంవత్సరాల కాలం పాటు ఇవ్వబడ్డాయి. ఆ తర్వాత జర్మనీ వాటిని తిరిగి ఖరీదు చేయవచ్చు. ఈ 15 సంవత్సరాలు ఫ్రాన్స్ హక్కులను కలిగి వుంటుంది.
2. చైనా, సయామ్, లైబీరియా, ఈజిప్ట్, మొరాకోలలో జర్మనీకి గల ప్రత్యేక ఆర్థిక సదుపాయాలన్నీ రద్దు చేయబడ్డాయి.
3. జర్మనీ సైన్యం లక్షకు పరిమితం చేయబడింది. నిర్బంధ సైనిక సేవ రద్దు చేయబడింది.
4. జర్మన్ నావికాబలం గస్తీ ఏర్పాట్లకు మాత్రమే పరిమితం చేయబడింది. జలాంతర్గాముల ఉపయోగం నిషేధింపబడింది. రైన్ నదికి పశ్చిమ ప్రాంతమంతా, తూర్పు ప్రాంతంలో 49 మైళ్ళ మేరకు, ఎలాంటి సైన్య సమీకరణ చేయకూడదు.

BRAOU

5. జర్మనీ యుద్ధ క్షిపణులు (Tanks) విమానాలు, మిగతా యుద్ధ పరికరాలను తయారు చేయకూడదు. మామూలు యుద్ధ పరికరాల తయారీపై కూడా, మిత్ర రాజ్యాల పర్యవేక్షణ ఉంటుంది.
6. హెలిగోలాండ్ నౌకా నిర్మాణ కేంద్రం నాశనం చేయబడి, కీల్ కాలువ అన్ని రాజ్యాలకు తెరువబడింది.
7. ఈ షరతులకు తోడు, మొదటి ప్రపంచ యుద్ధానికి జర్మనీదే బాధ్యత అని నిర్ణయించి, జర్మనీపై యుద్ధ ఖర్చుగా, ఆర్థిక నష్ట పరిహారాన్ని కోరారు. ఈ నష్ట పరిహారానికై, జర్మనీ వర్తక నావలను, మొత్తం ముడి పదార్థాలను, బొగ్గు రసాయనాలను, పెద్ద మొత్తాలలో స్వీకరించడం జరిగింది. అంతేగాకుండా, క్రీ.శ. 1921 మే నెల లోపుగా, 500 కోట్ల డాలర్లను ప్రథమ చెల్లింపుగా చెల్లించాలనే షరతులను విధించారు. ఈ షరతులన్నీ పూర్తిగా అమలుపరచే వరకు, హామీగా మిత్రరాజ్య సైన్యాలు 15 సంవత్సరాల కాలం పాటు, జర్మనీ ఖర్చుతో, జర్మనీ భూభాగంపై తిష్టవేస్తాయి.
8. యుద్ధ కాలంలో బెల్జియం, ఫ్రాన్స్‌ల నుండి తరలించిన కళాఖండాలను, జర్మనీ తిరిగి ఆయా దేశాలకు పంపాలి.

సంధి షరతులు కఠినాతికఠినంగా వున్నమాట వాస్తవం. దీంతో, జర్మనీ 8వ వంతు భూభాగాన్ని, 10వ వంతు జనాభాను, 70 శాతం ప్రకృతి వనరులను మూటికినూరు శాతం విదేశీ పెట్టుబడులను కోల్పోయింది.

## 17.4 ఇతర రాజ్యాలతో ఒప్పందాలు

వర్సైల్స్ సంధి అన్నిటికంటె అతి ముఖ్యమైనదైనా, ఆస్ట్రియా, బల్గేరియా, హంగేరీలతో, ఆటోమన్ సామ్రాజ్యంతో కూడా, ఇతర సంధులు చేసుకోబడ్డాయి.

### 17.4.1 ఆస్ట్రియా

క్రీ.శ. 1919 సెప్టెంబర్‌లో, సెయింట్ జర్మన్ సంధి ఆస్ట్రియాలతో చేసుకోబడింది. ఈ సంధి ప్రకారం ఆస్ట్రియా, హంగేరీ, జెకోస్లవేకియా, పోలెండ్, యుగోస్లావియాల స్వాతంత్ర్యాన్ని గుర్తించింది. భవిష్యత్తులో ఆస్ట్రియా, జర్మనీతో సంలీనం చెందకూడదు. నష్ట పరిహారం, కమిటీ నిర్ణయం మేరకు యుద్ధ ఖర్చును కొంత భరించాలి. ఆస్ట్రియా ఓడరేవులను వదులుకోవలసి వచ్చింది. ఈ దేశపు సైన్యం 30 వేలకు, నావికాబలం 3 నౌకలకు పరిమితం చేయబడింది. ఈ షరతులన్నింటితో, ఆస్ట్రియా ఒక చిన్న జర్మన్ రాజ్యంగా మిగిలిపోయింది.

### 17.4.2 బల్గేరియా

క్రీ.శ. 1919 నవంబర్‌లో జరిగిన న్యూలీ (Neuilly) సంధి మేరకు బల్గేరియా, రుమేనియాకు డోబ్రుజాను, యుగోస్లావియాకు మాసిడోనియాను, గ్రీస్‌కు పశ్చిమ త్రేస్‌ను, ఏజియన్ కోస్తా ప్రాంతాన్నివ్వవలసి వచ్చింది. దాంతో, బల్గేరియా బాల్కన్ యుద్ధాలలో పొందిన చాలా భూభాగాన్ని, మొదటి ప్రపంచ యుద్ధంలో గెలుచుకున్న భూభాగాన్నంతా పోగొట్టుకుంది. బల్గేరియా యుద్ధ నష్ట పరిహారంగా 5 కోట్ల డాలర్లు చెల్లించడానికి, సైన్యాన్ని 33 వేలకు తగ్గించడానికి అంగీకరించింది.

### 17.4.3 హంగేరీ

క్రీ.శ. 1919 జూన్‌లో జరిగిన ట్రియానన్ సంధి వలన హంగేరీ, జకొస్లవేకియాకు స్లోవాక్ రాష్ట్రాలను, రుమేనియాకు ట్రాన్సిల్వేనియాను, యుగోస్లావియాకు క్రోషియాను ఇచ్చి వేసింది. హంగేరీ భూభాగం తరిగి, జనాభా తగ్గి, సైన్యం 45 వేలకు పరిమితం చేయబడింది.



BRAOU

## 17.4.4 టర్కీ

క్రీ.శ. 1920 ఆగస్టులో టర్కీ, సెవ్రెస్ సంధిని చేసుకుంది. ఈ సంధి ప్రకారం, పాలస్తీనా, మెసపొటేమియా, జోర్డాన్‌లు, బ్రిటీష్ వారి అధీన ప్రాంతాలుగా, సిరియా ఫ్రెంచి అధీన ప్రాంతంగా గుర్తింపబడ్డాయి. థ్రేస్, ఏడ్రియానోపుల్, గల్లిపోలి, మరికొన్ని ద్వీపాలు, గ్రీస్ కివ్వబడ్డాయి. డార్డెనల్స్ జల సంధి అంతర్జాతీయం చేయబడింది. ఈ విధంగా ఒకప్పటి ఆటోమన్ మహా సామ్రాజ్యం, కాన్‌స్టాంటినోపుల్ పట్టణానికి, మరికొన్ని ప్రాంతాలకు పరిమితమై, చిన్న టర్కిష్ రాజ్యంగా మారిపోయింది. ఈ చిన్న రాజ్యం, మోయలేని ఋణాలకు గురై, పరాయి దేశాల ఆర్థిక అజమాయిషీకి లోనైంది. అయితే ఈ సంధిని టర్కీ జాతీయ శాసన సభ అంకారాలో, ముస్తఫా కెమల్ నాయకత్వంలో తిరస్కరించింది.

వర్సైల్స్ సంధి, తక్కిన సంధులన్నీ గూడ, విజేతలైన మిత్ర రాజ్యాలు, అపజయానికి గురైన జర్మనీ, తదితర రాజ్యాలపై రుద్దినవిగా, పరిగణించబడడంలో ఆశ్చర్యంలేదు.

## 17.5 జర్మనీ పట్ల అనుసరించిన వైఖరి

ఫ్రాన్స్ ప్రధాన క్లైమెన్‌స్యూ, ఇటలీ ప్రధాన ఆర్లెండో, తమ దేశాల మద్దతుతో, జర్మనీపై కక్ష సాధింపునకు తలపడ్డారు. క్లైమెన్‌స్యూ బలప్రయోగం ద్వారా శాంతిని కాంక్షించి, విల్సన్ ప్రవచించిన 14 సూత్రాలను గేలి చేశారు. లాయిడ్ జార్జ్ "కైజర్‌ను ఉరితీసి, జర్మనీని చెల్లించేటట్లు" చేయమనే నినాదాలతో, క్రీ.శ. 1918 డిసెంబర్ సాధారణ ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించుకున్నా, జర్మనీ నుండి పరిహారంగా అంతులేని మొత్తాన్ని వసూలు చేయడం తన అభిమతం కాదని, పేర్కొన్నాడు. జర్మనీని ఆవుగా భావించి, దాని నుండి ఒకేసారి పాలను, మాంసాన్ని పొందగోరడం తెలివైన పనేనా, అని ప్రశ్నించాడు. కాని లార్డ్స్, జార్జ్‌ను, ఇంగ్లాండ్ దేశస్థులు జర్మనీ నుండి వీలైనంత వరకు యుద్ధ నష్ట పరిహారాన్ని రాబట్టవలసిందని, ఒత్తిడి చేశారు.

ఉడ్రో విల్సన్ నానాజాతి సమితి ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యమిచ్చాడు. అదే తన ఏకైక లక్ష్యంగా భావించాడు. ఈ లక్ష్య సాధనకే ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లతో ఎన్నో రకాలుగా రాజీమార్గాన్ని అవలంభింపక తప్పలేదు, ఆ దేశాలలో సర్దుబాట్లకు ఒప్పుకోక తప్పలేదు. అవి కోరిన మినహాయింపులకు అంగీకరింపక తప్పలేదుగూడ. ఉదాహరణకు, జర్మన్ వలసలలో చాలా వాటిని అధీన విధాన మిషతో, బ్రిటీష్ సామ్రాజ్యానికి కైంకర్యం చేయవలసి వచ్చింది. ఈ విధంగా విల్సన్ ఎంత పట్టుదల గలవాడైనా, పట్టును సడలించవలసి వచ్చింది.

జర్మనీ అవమానాలపాలు చేయబడి, యూరోప్ ఖండంలో మన్నించే మిత్రులు లేకుండా అయిపోయింది. ఇదంతా విజేత మిత్ర రాజ్యాలు పని గట్టుకుని, కక్ష సాధింపు చర్యగా నిర్వర్తించిన నిర్వాహకం. జర్మనీని ముసాయిదా వర్సైల్స్ సంధి పత్రాన్ని స్వీకరించడానికి, విందు దౌత్య బృందాన్ని పంపమని ఆదేశించడం జరిగింది. ఈ ఆదేశం మేరకు, జర్మనీ విదేశాంగ మంత్రి నాయకత్వంలో దౌత్య బృందం, వర్సైల్స్ చేరింది, కాని, దురదృష్టవశాత్తు, వర్సైల్స్‌లో, వారిపై ఎన్నో ఆంక్షలు విధింపబడ్డాయి. స్వేచ్ఛగా బయటికి వెళ్ళటానికి గూడా, వారు నోచుకోలేదు. వారిని హోటళ్ళలో, ముళ్ళకంచె వెనుక వుంచారు. వారు ఎవ్వరితో సంప్రదించరాదు. క్లైమెన్‌స్యూ జర్మనీ దౌత్య ప్రతినిధి వర్గాన్ని ఉద్దేశించి అన్న మాటలివి; మీ "ముందు, మీ చేత దారుణంగా యుద్ధానికి గురిచేయబడి ఏకమై, మీతో పోరాడిన పెద్ద చిన్న రాజ్యాల అధికార ప్రతినిధులున్నారు. యుద్ధానంతర పరిష్కారానికి సమయమాసన్నమైంది. మీరు శాంతిని కోరారు. మేము మీకు శాంతిని ప్రసాదించడానికి సిద్ధంగా వున్నాం."

BRAOU

ఫ్రెంచి ప్రధానిపై నిందాపూరిత మాటలకు జవాబిస్తూ జర్మనీ విదేశాంగ మంత్రి, జర్మనీకి యుద్ధబాధ్యతను అంటగట్టడాన్ని, గట్టిగా ఎదుర్కొన్నాడు. కాని, జర్మనీ దౌత్య బృందం మూడు వారాలలోగా తమ జవాబును పంపాలని, ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ, వ్రాత పూర్వకంగానే జరగాలనీ, విజేత రాజ్యాలు ఆదేశించాయి. శాంతి ప్రతిపాదనల ప్రకటన, జర్మనీలో ఎంతో ద్వేషభావాన్ని రేకెత్తించింది.

వారు మిత్ర రాజ్యాల నిరుపమతనాన్ని, మోసాన్ని, క్రోధాన్ని ఖండించారు. జర్మన్ ప్రభుత్వ నివేదిక 443 పేజీలుండగా, సంధి అంశాలలో కొన్ని చిన్న మార్పులు గావించి, ఈ సంధి అంశాలను 5 రోజులలోగా అంగీకరించమని, అలా జరగనిచో జర్మనీ దండయాత్రకు గురవుతుందని హెచ్చరించడం జరిగింది. జర్మన్‌లు సంధి అంశాలు అన్యాయంగా వున్నాయని భావించినా, ఫీల్డ్ మార్షల్ హిండెన్ బర్గ్ మిత్ర రాజ్యాలతో పోరాడటం అసంభవమని భావించడం వల్ల దేశంలో ఎదురైన క్షామ పరిస్థితుల దృష్ట్యా, వీమర్‌లో సమావేశమైన జర్మన్ శాసన సభ, సంధి షరతులను అంగీకరించడానికి ఒప్పుకుంది. అయితే ఈ సభ జర్మనీ యుద్ధానికి బాధ్యురాలనే అంశాన్ని, యుద్ధ నేరస్తులు లొంగిపోవాలనే అంశాన్ని, ఆక్షేపిస్తూ, అంగీకారాన్ని తెలిపింది.

అయితే, మిత్ర రాజ్యాలు జర్మనీ ఏ షరతులు లేకుండా శాంతి అంశాలను ఒప్పుకోవాలని పట్టుపట్టడంతో, మార్గాంతరంలేని జర్మనీ చివరకు తల ఒగ్గవలసి వచ్చింది. మరో మారు జర్మనీ విదేశాంగ మంత్రి, సంధి పత్రంపై సంతకాలు చేయడానికి వర్సైల్స్ వెళ్ళే ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించి, పారిస్ చేరాడు. ఈమారు గూడ జర్మన్ ప్రతినిధి వర్గానికి పారిస్‌లో అవమానాలపాలు చేసారు. వర్సైల్స్‌కు వెళ్ళే జర్మనీ ప్రతినిధి వర్గాన్ని దుర్భాషలాడి, రాళ్ళతో రువ్వారు పారిస్ మూక. ఇలాంటి జుగుప్సాకరమైన పరిస్థితులలో, అవమానాల హేళనల మధ్య, జర్మనీ ప్రతినిధి వర్గం సంధిపై క్రీ.శ. 1919, జూన్ 28వ తేదీన సంతకం చేయవలసి వచ్చింది. మొదటి ప్రపంచ యుద్ధానికి దారి తీసిన సంఘటన జరిగిన ఐదు సంవత్సరాల తర్వాత, అదే తేదీన, ఈ సంధిపై సంతకాలు చేయడం జరిగింది.

ఈ సంధిలో జర్మనీపై విధించిన అమానుషమైన, కఠినాతికఠినమైన షరతులు, అప్పటికి సమంజసమనిపించినా, తర్వాతి కాలంలో శాంతి ప్రయత్నాలకు ఇవి శాపంగా మారి, ఐరోపా ఖండ రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేశాయి. కఠినాతికఠినమైన షరతులకు గురైన, అవమానాలపాలైన జర్మనీలో, జాతీయ దురహంకారం మిన్నుముట్టి సైనిక నియంతృత్వాన్ని రేపి, ప్రపంచాన్ని రెండో ప్రపంచ యుద్ధానికి బలిచేసింది. విల్సన్ ప్రవచించిన 14 సూత్రాలు ఈ సంధికి ప్రాతిపదిక అని పేర్కొన్నా, విజేత రాజ్యాలు మాత్రం వాటిని పాటించలేదనడం, కాదనరాని సత్యం.

ఉడ్రోవిల్సన్ తన దేశాన్ని యుద్ధంలో ప్రవేశ పెట్టేటప్పుడు, ప్రపంచం ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరంగా ఉండేటట్లు చేయడమే, తన లక్ష్యమని ఎంతో ఔదార్యంతో గంభీరోపన్యాసం చేసాడు. అంతేగాకుండ, యుద్ధానంతర సంధి నిష్పక్షపాతంగా విశ్వమానవ అభీష్టాన్ని మన్నించి, న్యాయ సమ్మతమై, చిర కాలం పాటు శాంతిని ప్రసాదించేదిగా వుండాలని, వుద్వేగంతో తన సహజ ధోరణితో ఉడ్రో విల్సన్ వక్కాణించాడు. అయితే, సంతకాలు చేయబడిన సంధిలో ఈ మహోన్నత ఆదర్శాలు శూన్యమై, యుద్ధ విజేతలకే సర్వం దక్కుతుందనే పాత సామెతను ఋజువు చేసింది. ఈ సంధి ప్రాతిపదికగా, జాతీయతా భావం మన్నించబడ్డా, అలాంటి జాతీయతా భావం పరాజిత రాజ్యాలకు ముప్పును కలిగిస్తూ, విజేత రాజ్యాలకే మేలును చేకూర్చింది. జర్మనీ వలసలు, టర్కీ, పాలిత ప్రాంతాలు, మిత్రరాజ్యాల వశమగుట గమనార్హం. మచ్చుకు, హంగేరీ తన జనాభాలో నాలుగో వంతు పోగొట్టుకున్న విషయాన్ని ప్రస్తావించవచ్చు.

ఈ సంధి, జర్మనీ దురహంకారానికి గురై, బీభత్సం పాలై, జర్మనీయే ఈ మారణ హోమానికి కారణమని నమ్మి, దానిని విశేషంగా, కసితో కోపంతో నిందించే కాలంలో విజేత మిత్ర రాజ్యాలు చేసియున్న చారిత్రక

BRAOU

విషయాలను విస్మరించగూడదు—అందుకే, ఈ దేశాలు జర్మనీపై అలాంటి కసి, ద్వేషంతో ప్రవర్తించాయి. అలాంటి జర్మనీ, ఔదార్యానికి, కరుణకు అనర్హురాలని భావించడం జరిగింది. అంతేగాకుండా, మిత్రరాజ్యాల మధ్య నెలకొన్న విరుద్ధ వైఖరులు, ఒకరితో ఒకరు ముందుగానే చేసుకున్న రహస్య సంధులు గూడ, అవి జర్మనీ విషయంలో అనుసరించిన వైఖరిని తెలియజేస్తాయి. యుద్ధానంతరం, మిత్ర రాజ్యాల పక్షం వహించిన (యుద్ధకాలంలో) రాజ్యాలకు ముందుగా చూపిన ఆశలను నెరవేర్చవలసి రావటంతో గూడ, ఈ సంధి అంశాలు యుద్ధానంతరం ఏకపక్షంగా, బలవంతపు నిర్ణయాలు తోస్తాయి.

## I. మీ అవగాహన పరీక్షించుకొండి.

1. పారిస్ శాంతి సమావేశానికి గౌరవాధ్యక్షుడెవరు.
2. వర్సైల్స్ సంధి జర్మనీపై ఎలాంటి ఫలితాలను కలిగించిందో క్లుప్తంగా వివరించుము.

## 17.6 మధ్య ఐరోపాలో రాజకీయ పరిణామాలు

మొదటి ప్రపంచ యుద్ధంలో సైనిక ఘోర పరాజానికి గురైన జర్మనీ, ఆస్ట్రియా, టర్కీలలో రాజకీయ విప్లవాలు సంభవించాయి. సామ్యవాదులు ఈ విప్లవాలకు కారకులైనా, ఇవన్నీ ఒకే రీతిలో సాగి, ప్రజాస్వామ్య జాతీయతా భావాన్ని ప్రోది చేసాయి. అంతేగాని, ఇవి మౌలిక సాంఘిక పరివర్తనను కలుగచేయలేదు.

### 17.6.1 జర్మనీ — వీమర్ రాజ్యాంగం

జర్మనీలో అలజడి హెచ్చుకాజొచ్చింది. ఈ అలజడిని అదుపులో పెట్టాలని ప్రధాన మంత్రయిన మాక్సిమిలియన్ రాకుమారుడు, క్రీ.శ. 1913 వ సంవత్సరం, అక్టోబర్‌లో, ఎన్నో రాజ్యాంగ సంస్కరణలను వాగ్దానం చేసాడు. కాని, రాచరికాన్ని రూపుమాపాలనే వాదం, నానాటికి బలీయమైంది. ఈ ఉద్యమానికి, ప్రపంచ సనతిని చూరగొన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడైన ఉడ్రోవిల్సన్ మహాశయుని దీవెనలు తోడైనవి.

B R A O U

ఇలాంటి పరిస్థితులలో జర్మని చక్రవర్తిని, సైనిక, నౌకాదళాలు విసర్జించాయి. జర్మనీలోని ప్రతి పట్టణంలో సామ్యవాద సంఘర్షణ మొదలై, విప్లవ శ్రామిక సంఘాలు ఏర్పడ్డాయి. క్రీ.శ. 1918వ సంవత్సరం నవంబర్ 8వ తేదీన, ఈ గందరగోళ పరిస్థితులలో, బవేరియా ప్రజాస్వామ్య సామ్యవాద రిపబ్లిక్‌గా ప్రకటించబడింది. అంతకుముందే, పదవీ పరిత్యాగం చేయమని చక్రవర్తికి, ప్రధానమంత్రి సలహా యిచ్చాడు. పరిస్థితులను ఆకళింపు చేసుకొన్న చక్రవర్తి దగ్గరలోని నెదర్‌ల్యాండ్స్‌కు పారిపోయాడు. ఇతని పలాయనంతో, హోహెన్ జోలర్న్ వంశాధీనంలోని జర్మన్ సామ్రాజ్యం, కాలగర్భంలో కలిసిపోయింది.

క్రీ.శ. 1918వ సంవత్సరం నవంబర్ నెలలో, ప్రధానమంత్రైన మాక్సిమిలియన్ రాకుమారుడు, పదవి నుండి వైదొలగాడు. ఫ్రెడరిక్ ఎబర్ట్ నూతన ప్రధానయ్యాడు. ఇతడు సామ్యవాది. ఇతని పర్యవేక్షణలో, బెర్లిన్‌లో ప్రజా సదుపాయాల సంఘాలు ఏర్పరచబడ్డాయి. ప్రోగ్రెసివ్, సెంట్రిస్ట్, సోషల్ డెమొక్రటిక్ పార్టీలు కలిసి, ఉదార ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ను ఏర్పరచాయి. క్రీ.శ. 1919 ఫిబ్రవరి 6వ తేదీ నాటికి, రాజ్యాంగ పరిషత్తు వీమర్‌లో సమావేశమైంది. ఇది, జర్మనీ మిత్ర రాజ్యాలతో చేసుకున్న శాంతి సంధిని ఆమోదించింది. జూలై నాటికి, నూతన రాజ్యాంగం రూపొందింపబడింది. ఇదే, వీమర్ రాజ్యాంగంగా ప్రసిద్ధిగాంచింది. ఎబర్ట్ ప్రథమ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. ఇతనితోటి సామ్యవాది షీడెమన్ ప్రధానిగా నియమితుడయ్యాడు.

ఈ వీమర్ రాజ్యాంగం. జర్మనీ ఫెడరల్ వ్యవస్థను కొనసాగించింది. ఇంతకు పూర్వంవలె, కేంద్ర ప్రభుత్వానికి విశేషాధికారాలు లభించాయి. రాష్ట్రాల అధికారాలు తగ్గించబడ్డాయి. వీమర్ రిపబ్లిక్ కార్య నిర్వాహక అధికారాలను ప్రజలచే ఎన్నుకోబడి, ఏడు సంవత్సరాలు పదవిలో కొనసాగే అధ్యక్షుడు నిర్వహిస్తాడు. శాసన నిర్మాణానికి ద్విసభతో కూడిన శాసన సభ ఉంటుంది. అవి రీష్‌స్టాగ్, రీష్‌రాట్. మొదటిది: ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. రెండోది: సమాఖ్య దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. 25 సంవత్సరాలు నిండిన జర్మనీ స్త్రీ–పురుషులందరూ ఓటర్లే. ఈ రాజ్యాంగంలో విపులీకరించిన హక్కుల తీర్మానం (Bill of Rights) పొందుపరచబడింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు వీలు కలిగించే విధాన సభకు వెలుపలి శాసనాలు చేయు పౌరహక్కు (Initiative), ప్రజా నిర్ణయం (Referendum), వెనక్కి పిలిపించుట (Recall), ఈ రాజ్యాంగంలో చోటు చేసుకున్నాయి. దీనిలో క్రమానుగత (Proportional), వృత్తిపరమైన (Professional) ప్రాతినిధ్యానికి వీలు కల్పించబడింది. పై అంశాలన్నీ, ఈ రాజ్యాంగానికి ఒక ప్రత్యేకతను సంతరించాయి.

## 17.6.2 ఆస్ట్రియా — హంగేరీ విభజన

క్రీ.శ. 1918—19 సంవత్సరాల మధ్య సంభవించిన విప్లవాల మూలంగా, ఆస్ట్రియా, హంగేరీ ద్వంద్వ సామ్రాజ్యం, కూలిపోయి, దాని నుండి విడిపోయి జకోస్లొవేకియా, పోలెండ్‌లు ప్రజాస్వామ్య రిపబ్లిక్‌లుగాను, యుగోస్లావియా రాచరిక రాజ్యంగాను, ఆవిర్భవించాయి..చక్రవర్తి మొదటి చార్లెస్ తన సామ్రాజ్యాన్ని ఫెడరల్ వ్యవస్థగా మార్చి, వివిధ జాతులు ప్రజాస్వామ్య స్వయం పాలనను కలిగి వుండటానికి అంగీకరిస్తూ, క్రీ.శ. 1918 అక్టోబర్‌లో ఒక రాజీ మార్గాన్ని సూచించినా, అవి సామ్రాజ్యంనుండి విడిపోవాలని పట్టుబట్టడంతో, చక్రవర్తి రాజీ ప్రతిపాదన వ్యర్థమైంది.

## 17.6.3 జకోస్లొవేకియా

క్రీ.శ. 1918 అక్టోబర్‌లో జక్ దేశభక్తులు, థామస్ మసరిక్, ఎడువర్డ్ బెన్స్ నాయకత్వంలో, చార్లెస్‌ను బొహీమియా రాజుగా తొలగిస్తూ, పారిస్ నగరం నుండి జకోస్లవేకియాను రిపబ్లిక్‌గా ప్రకటించారు.

ఆదే నెలలో జక్ జాతీయ సభ ప్రేగ్ నగరంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో హంగేరీలోని స్లొవాక్ రాష్ట్ర జాతీయ సభ, స్లొవాక్‌లను జక్ జాతీయ రాజ్యంలో సంవిలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రేగ్‌లో జాతీయ శాసన సభను సమావేశపరిచారు. ఈ జాతీయ సభ, పై పరిణామాలన్నింటిని సమర్థిస్తూ, నూతన రిపబ్లిక్ అధ్యక్షునిగా మాసరిక్‌ను, బెన్స్‌ను విదేశాంగ మంత్రిగాను ఎన్నుకోవడం జరిగింది. క్రీ.శ. 1920 ఫిబ్రవరి నాటికి, ఈ నూతన రిపబ్లిక్ ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంది.

## 17.6.4 యుగోస్లావ్ రాజ్యం

ఆస్ట్రియా —హంగేరీ సామ్రాజ్యంలోని దక్షిణ స్లావ్‌లు కూడా, జక్, ఉత్తర స్లొవాక్‌ల వలెనే, ఆ సామ్రాజ్యంపై ఎదురు తిరిగారు. క్రీ.శ. 1918 అక్టోబర్‌లో చక్రవర్తి చార్లెస్‌ను పదవి నుండి తొలగిస్తూ, హంగేరీ నుండి క్రోషియా, డాల్మేషియాలను వేరుచేస్తూ, క్రోషియా పార్లమెంట్ (Diet) ప్రకటన గావించింది. విప్లవ యుగోస్లావ్ కాంగ్రెస్ సభ, బోస్నియా, హెర్జ్ గోవినా, స్లొవేన్ రాష్ట్రమైన కార్నియోలా నుండి ప్రతినిధులను చేర్చుకుంటూ, నిర్ణయాలను గైకొన్నది. ఈ కాంగ్రెస్ నవంబర్‌లో ఆస్ట్రియా — హంగేరీలోని యుగోస్లావ్ ప్రాంతాలను, స్వతంత్ర సెర్బియా రాజ్యంలో సంవిలీనం గావిస్తూ, నిర్ణయాలను గైకొన్నది. డిసెంబర్‌లో సెర్బియా రాజైన పీటర్, ఈ నూతన రాజ్య రాజుగా పదవీ బాధ్యతలను స్వీకరించాడు. ఇతని కుమారుడు అలెగ్జాండర్ రాజు ప్రతినిధి కాగా, పేరు మోసిన సెర్బియా రాజకీయ నాయకుడు, నికొలస్ పాసిక్, మంత్రివర్గానికి అధిపత్యం వహించాడు. ఈ రాజకీయ మార్పులను నిరోధించలేని ఆస్ట్రియా — హంగేరీ నిస్సహాయంగా వుండిపోయింది.

BRAOU

### 17.6.5 పోలాండ్ రిపబ్లిక్

ఆస్ట్రియా ఆధీనంలోని గలీషియా పోలిష్ ప్రజలు వేరుపడి, ప్రష్యా, రష్యా ప్రాంతాలలోని పోలిష్ జాతి వారితో ఏకమై, పోలిష్ జాతీయ రాజ్యాన్ని ఏర్పరచుకున్నారు. సైనికంగా చితికిపోయిన ఆస్ట్రియా జర్మనీలు ఈ పరిణామాన్ని అరికట్టలేకపోయినై. ఈ పరిణామంలో పేరుమోసిన సంగీత విద్వాంసుడు, ఇగ్నేసి పదేరెస్కీ, పేరుగాంచిన యోధుడు, తీవ్రవాదైన జోసెఫ్ పిల్‌సుద్‌స్కీ ప్రముఖ పాత్రను వహించారు. వుడ్రోవిల్సన్ ప్రకటనలు పోలెండ్ విముక్తికి ఎంతగానో ఉపకరించాయి. పోలెండ్ విముక్తి క్రీ.శ. 1918—19లలో, మధ్య ఐరోపాలో సంభవించిన విప్లవాల ముమ్మరంలో జరగటం, గమనార్హం. ఆస్ట్రియా — హంగేరీ సామ్రాజ్య విచ్ఛిన్నం, జర్మనీ సైనికంగా చితికిపోయి లొంగిపోవటం, అప్పటికి వాటి ఆధీనంలోనున్న పోలిష్ ప్రజలు ఏకం కావడానికి వీలు కలిగింది. తాత్కాలిక ప్రభుత్వానికి, పిల్‌సుద్‌స్కీ అధ్యక్షుడుగాను, పదేరెస్కీ విదేశాంగ, ప్రధానమంత్రిగాను, పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఐరోపా ఖండరాజకీయ పటం నుండి మాయమైన పోలెండ్, క్రీ.శ. 1919 సంవత్సరం నాటికి పునర్జన్మ నెత్తి, రిపబ్లిక్‌గా అవతరించింది.

ఇదే కాలంలో యుగొస్లావియా, జకొస్లొవేకియా, పోలెండ్‌లతో పాటు, రుమేనియా భాష మాట్లాడే ప్రజలంతా జాతీయ ఏకీకరణను సంతరించుకున్నారు.

### 17.6.6 హంగేరీ రిపబ్లిక్

క్రీ.శ. 1918 అక్టోబర్‌లో సంభవించిన విప్లవాల కాలంలో, హంగేరిలో కౌంట్ మైకేల్ కరోల్యి, తాత్కాలిక ప్రభుత్వానికి అధిపత్యం వహించాడు. నవంబర్ నెలలో, హంగేరీని రిపబ్లిక్‌గా ప్రకటించి, తనను గవర్నర్‌గా పేర్కొన్నాడు. ప్రజల ఇక్కట్లను రూపుమాపుతానని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతానని ప్రకటించాడు. కానీ, ఆంతరంగిక స్పర్థలు, విదేశీ దాడులు, ఇతడు తలపెట్టిన పనిని క్లిష్టం గావించాయి.

క్రీ.శ. 1919 మార్చి నెలలో, మైకేల్ కరోల్యి రాజీనామా చేశాడు. వామపక్ష సామ్యవాది, యూదు పత్రికా రచయితైన బెలాకున్, ప్రభుత్వాధినేతయ్యాడు. ఇతడు కరుడు గట్టిన కమ్యూనిస్ట్ హంగేరీలో శ్రామిక నియంతృత్వాన్ని ప్రకటించాడు. ఇతడు మగ్‌యర్లపై కమ్యూనిజాన్ని రుద్దటానికి, ఎదురు తిరిగే జాతులపై బల ప్రయోగానికి పూనుకున్నాడు. ఎర్ర సైన్యాన్ని ఏర్పరచి, దానిని స్లావాక్‌ల, రుమేనియన్‌లపైకి పంపాడు. అయితే, రుమేనియన్లు ఈ చర్యను ప్రతిఘటించి, బుడాపెస్ట్‌వైపు విజృంభించారు. ఇంతలో బెలాకున్ అప్రతిష్టపాలై, ఆస్ట్రియాకు పారిపోయాడు. బుడాపెస్ట్‌ను రుమేనియన్లు ఆక్రమించారు. అయినా, హంగేరీ అంతరంగిక విషయాలను, కులీన వర్గ నాయకులైన అడ్మిరల్ నికొలెస్ హోర్తి, కౌంట్ స్టీఫెన్ బెత్‌లెన్‌లు, నియంత్రించారు.

రుమేనియన్ సైన్యాలు ఉపసంహరింపబడిన పిదప, హంగేరిలో సాధారణ ఎన్నికలు క్రీ.శ. 1920 జనవరిలో జరిగాయి. ఎన్నికల ఫలితాలు, అభివృద్ధి నిరోధక శక్తులను అనుకూలించాయి. అడ్మిరల్ హోర్తి వెంటనే రాజప్రతినిధిగా నియమితుడయ్యాడు. కాని, క్రీ.శ. 1921 నుండి పది సంవత్సరాల పాటు, కౌంట్ బెత్‌లెన్ ప్రధానిగా, ఎదురులేని నియంతగా, పాలన గావించాడు.

### 17.6.7 జర్మన్ ఆస్ట్రియా రిపబ్లిక్

క్రీ.శ. 1918 అక్టోబర్‌లో వియన్నాలో శ్రామికులు, విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. ఛార్లెస్ చక్రవర్తి పరిస్థితి చేయి దాటిందని గ్రహించాడు. మొదటి ప్రపంచ యుద్ధం అతన్ని సమూలంగా నాశనం గావించింది. క్రీ.శ. 1919 నవంబర్‌లో పదవిని పరిత్యజించాడు. దీనితో, ఎంతో కాలంగా సాగిన హాప్స్‌బర్గ్ వంశాధికారి అంతరించింది. ప్రముఖ రాజకీయ పార్టీలు తమలో తాము సంప్రదించుకుని, జర్మన్ జాతీయ ఆస్ట్రియా రాజ్య

తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచాయి. చక్రవర్తి పదవి నుండి వైదొలగిన మరునాడే ఆస్ట్రియా రిపబ్లిక్‌గా ప్రకటింపబడింది. క్రీ.శ. 1920 ఫిబ్రవరిలో రాజ్యాంగ సభ ఏర్పాటయింది. ఈ సభే, వీమర్ రాజ్యాంగ నమూనాలో, ఆస్ట్రియాకు ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించింది.

## 17.6.8 బల్గేరియా

సరైన సమయంలో, తెలివిగా, బల్గేరియా రాజు ఫెర్డినాండ్ చేసిన పదవీ త్యాగంతో, ఆదేశంలో రాజవంశం, రాచరిక స్వరూపం కొనసాగాయి. యువకుడైన మూడో బోరిస్, తండ్రి ఫెర్డినాండ్ తదుపరి రాజయ్యాడు. యువకుడైన ఈ రాజు, సర్వాధికారాలను ప్రజలు మన్నించే నేతైన అలెగ్జాండర్ స్టాంబులిస్కీకి, అప్పగించాడు. ఈ నూతన నేత, జన్మతః వ్యవసాయదారుడు. ఇతడు బల్గేరియా వ్యావసాయిక పార్టీ (Agrarian party) అధినేత. ఇతని ఎన్నో గట్టి అంతరంగిక చర్యలు, సంస్కరణలు వ్యవసాయదారులకు లాభసాటైనాయి. అంతేగాకుండా, ఇతని నాయకత్వంలోని బల్గేరియాలో దేశభక్తి వెల్లువికి, సర్వజన సంక్షేమానికి అవకాశాలు మెరుగయ్యాయి.

## 17.6.9 టర్కీ రిపబ్లిక్

సుల్తాన్ ఐదో మహ్మద్, క్రీ.శ. 1918 జూలైలో మరణించాడు. ఇతని వారసుడు సుల్తాన్ ఆరో మహమ్మద్, జర్మనీలో చేరి, టర్కీ వినాశానికి కారకుడైన ఎన్‌వర్ పాషా, తదితర యువ టర్కీ మంత్రుల రాజీనామాలను అంగీకరించాడు. ఇలాంటి పరిస్థితులలో, సమర్థుడైన ముస్తఫా కెమాల్, దేశంలోని దేశభక్తి పూరితమైన దళాలకు నాయకత్వం వహించి, ఎన్‌వర్ పాషా విధానాలను దుయ్యబట్టి, క్రీ.శ. 1919 నాటికి జాతీయమైన, పటిష్టమైన టర్కీ ప్రభుత్వాన్ని, అనటోలియాలో ఏర్పరచాడు. క్రీ.శ. 1923 నాటికి, కాన్‌స్టాంట్‌నోపిల్ పట్టణాన్ని వశపరచుకుని, సుల్తాన్ ఆరో మహమ్మద్‌ను పదవిచ్యుతునిగావించి, ఆటోమన్ సామ్రాజ్యాన్ని టర్కీ జాతీయ రిపబ్లిక్‌గా రూపొందించాడు. అంకారా, ఈ నూతన టర్కీ రిపబ్లిక్ రాజధాని.

---

## II. మీ అవగాహన పరీక్షించుకోండి.

---

1. ఆస్ట్రియా, హంగేరి, టర్కీలతో జరిగిన సంధులెవ్వి.
2. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత కూడా బల్గేరియాలో రాజరికం ఎందుచేత ఉండగలిగింది.

BRAOU

---

## 17.7 సంగ్రహంగా

---

1. పారిస్ శాంతి సమావేశం, మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా రాజకీయపటాన్ని తిరిగి గీయటానికై (రాజకీయ విభాగాల మార్పులు చేయుటకై) సమావేశం అయ్యింది.
2. వర్సైల్స్ సంధి, జర్మనీని అవమానకరమైన స్థాయికి కృంగదీయడంవల్ల, రెండవ ప్రపంచ యుద్ధాని కవసరమైన విత్తనాలు ఏర్పడ్డాయి.
3. ఇతర దేశాలతో జరిపిన సంధులను ఈ క్రింద ప్రస్తావించడం జరిగింది.

ఎ. ఆస్ట్రియా — సెంట్ జర్మన్ సంధి

బి. బల్గేరియా — న్యూయిల్లీసంధి

సి. హంగేరీ — ట్రియనాన్ సంధి

డి. టర్కీ — సెవియర్స్ సంధి

4. జర్మనీ, ఆస్ట్రియా, చెకొస్లవేకియా, యుగొస్లావియా, పోలెండ్, హంగేరి, టర్కీలలో మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ముఖ్య రాజకీయ పరిణామాలు సంభవించాయి.

## 17.8 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు

I. 1. క్లెమెన్సూ ఫ్రెంచి ప్రధానమంత్రి.

2. జర్మనీ తన భూభాగంలో $\frac{1}{8}$ వంతు జనాభాలో ఒకటి బై పదో వంతు కోల్పోయింది. దాని సహజ వనరులలో 70 శాతం వదులుకోవాల్సి వచ్చింది. సంక్షిప్తంగా జర్మనీ అవమానకరమైన స్థాయికి కృంగదీయబడింది.

II. 1. ఆస్ట్రియా — సెంట్ జర్మని సంధి.

బల్గేరియా — నెవెల్లి సంధి.

టర్కి — సెవయర్స్ సంధి.

2. బల్గేరియాలో రాచరికం నిలిచిపోవడానికి కారణం, బల్గేరియా రాజు ఫెర్డినాండ్, తన కుమారునికి అనుకూలంగా రాజ్యాన్ని పరిత్యజించడం.

## 17.9 పరీక్ష నమూనా ప్రశ్నలు.

*I. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. వెర్సైల్స్ సంధిలోని వివిధాంశాలను తెలుపండి.
2. జర్మనీపట్ల అనుసరించిన వైఖరిని విమర్శనాత్మకంగా విశ్లేషించుము.
3. మధ్య ఐరోపాలో మొదటి ప్రపంచయుద్ధం తరువాత సంభవించిన విప్లవాల లక్షణం, ఫలితాలెవ్వి?

*II క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. పారిస్ సమావేశానికి హాజరైన ప్రతినిధుల గూర్చి వ్రాయండి.
2. ఆస్ట్రియా, బల్గేరియా, హంగెరి, ఆటోమన్ సామ్రాజ్యంతో నిర్వరచుకొన్న శాంతి సంధులలోని ప్రధానాంశాలను పేర్కొనండి.
3. పారిస్ సమావేశ చర్చలలో ఉడ్రోవిల్సన్ పాత్ర ఎట్టిది?
4. పోలిష్ రిపబ్లిక్ ఎలా ఆవిర్భవించింది?
5. హంగెరీ రిపబ్లిక్ నిర్మాటును వర్ణించండి?

B RAOU

## 17.10 ఉపయుక్త గ్రంథాలు


| | |
|---|---|
| 1. *G.P. Gooch* | : *History of Modern Europe. 1878-1919.* |
| 2. *C.J.H. Hayes* | : *The History of Modern Europe, Vol.I, upto 1870 & Vol.II, Since 1870.* |
| 3. *C.D. Hazen* | : *Europe Since 1815.* |
| 4. *C.D.M. Ketelby* | : *A History of Modern Europe.* |
| 5. *Palmer & Perkins* | : *Internations Relations.* |
| 6. *A.J.P. Taylor* | : *The Struggle for Mastery in Europe, 1848-1919.* |
| 7. ఎ.వి.కోటిరెడ్డి & ఐ.గోపాలకృష్ణ | : *ఆధునిక ఐరోపాచరిత్ర, 1453—1945.* |
| 8. తెలుగు అకాడమి ప్రచురణ | : *ఆధునిక ఐరోపాచరిత్ర, 1453—1945.* |


— ఐ. వెంకటస్వామి.

# పాఠం — 18 నానాజాతి సమితి

విషయసూచిక


18. 0 లక్ష్యాలు
18. 1 పరిచయం
18. 2 తొలి ప్రయత్నాలు — దిహేగ్ శాంతి సమావేశాలు
18. 3 విల్సన్ 14 సూత్రాలు
18. 4 సమితి స్థాపన — ముఖ్యోద్దేశాలు — లక్ష్యాలు
18. 5 సభ్యత్వం
18. 6 సమితి నిర్మాణం
18.6.1 సమితి సార్వత్రిక సభ
18.6.2 సమితి మండలి
18.6.3 సమితి సచివాలయం
18.6.4 అంతర్జాతీయ న్యాయస్థానం
18.6.5 ఇతర అంగాలు
18. 7 సమితి విజయాలు
18.7.1 నిరాయుధీకరణ
18.7.2 ఇతర విజయాలు
18. 8 అంతిమ వైఫల్యం
18. 9 సంగ్రహంగా
18.10 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు
18.11 పరీక్ష — నమూనా ప్రశ్నలు
18.12 పదకోశం
18.13 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 18.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. నానాజాతి సమితి ఏర్పడటానికి దారి తీసిన పరిస్థితులను విశ్లేషించాలి.
2. నానాజాతి సమితి లక్ష్యాలను, విధులను, వ్యవస్థను విశదీకరించాలి.
3. నానాజాతి సమితి, సాధించిన విజయాలను, వైఫల్యాలను అంచనా వేయాలి.
4. నానాజాతి సమితి వైఫల్య కారణాలను విశ్లేషించాలి.

## 18.1 పరిచయం

నానాజాతి సమితి, శాంతి స్థాపనకై శాంతికాముకులైన రాజకీయవేత్తల ప్రయత్నాల ప్రతిబింబంగా అంతర్జాతీయ సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికై, ప్రపంచంలో శాంతి స్థాపనకై కావలసిన

పరిస్థితులను కల్పించడానికై చేసిన, వ్యవస్థీకృత కృషిగా పేర్కొనడం జరిగింది. ఈ పాఠంలో నానాజాతి సమితి ఆవిర్భావం, లక్ష్యాలు, విధులు, నిర్వహణలు మరియు సమితి నిర్మాణాన్ని వివరించడం జరిగింది. సమితి సాధించిన విజయాలు పొందిన వైఫల్యాలను కూడా ఈ పాఠంలో చర్చించడం జరిగింది.

## 18.2 తొలి ప్రయత్నాలు — హేగ్ సమావేశాలు

క్రీ.శ 1889లో హేగ్‌లో జరిగిన శాంతి సమావేశం, బహుశా ప్రపంచ శాంతి పరిరక్షణకు చేసిన తొలి ప్రయత్నం. రష్యా చక్రవర్తి, రెండో నికొలస్, నెదర్‌లాండ్స్ రాణి, విల్ హెల్‌మినా అంగీకారంతో, హేగ్‌లో క్రీ.శ. 1899లో ఈ ప్రపంచ శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసాడు. శాంతి పరిరక్షణ అంతర్జాతీయ విధాన లక్ష్యమని, రష్యా చక్రవర్తి పేర్కొన్నాడు. ఐరోపా, ఆసియా ఖండాల నుండి, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, మెక్సికోతో కలిపి 26 రాజ్యాల ప్రతినిధులు, హేగ్‌లో సమావేశమయ్యారు. అంగీకారం కుదరక పోయినా, ఆయుధాల సాధారణ పరిమితి విషయంలో, యుద్ధం సంభవిస్తే కొన్ని రకాల ఆయుధాల పరిమితి వాడకంపై కొన్ని చర్యలు తీసికోబడ్డాయి. అంతేగాకుండా, నిర్ణాయక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయటానికి కూడా, నిర్ణయాలు గైకొనబడ్డాయి.

క్రీ.శ. 1907లో రెండో అంతర్జాతీయ శాంతి సమావేశాన్ని హేగ్‌లో అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు, థియొడోర్ రూజ్‌వెల్ట్, రష్యా చక్రవర్తి రెండో నికొలస్ ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి 44 ప్రభుత్వాల ప్రతినిధులు (అమెరికా ఖండం నుండి వచ్చిన 19 ప్రభుత్వాలతో సహా) హాజరయ్యారు. నానాటికి పెరుగుతున్న సైనిక, నౌకాదళాల ఖర్చును ఈ సమావేశం అదుపు చేయలేకపోయినా, యుద్ధానికి సంబంధించిన ఒక నియమావళిని అంగీకరించడం జరిగింది. ఉదాహరణకు, పై సమావేశంలో పాల్గొన్న దేశాలు, యుద్ధాలలో విషవాయువును వినియోగించరాదని అంగీకరించాయి. అంతేగాకుండా, క్షతగాత్రులైన యుద్ధ ఖైదీల విషయంలో అనుసరించదగు ఒక నియమావళి గూడా రూపొందించుకోబడింది. వీటికి తోడు, హేగ్‌లో శాశ్వత నిర్ణాయక న్యాయస్థానం స్థాపించబడింది. ఈ న్యాయస్థానం దేశాలు సంప్రదించి అంగీకరిస్తే, అంతర్జాతీయ వివాదాల పరిష్కారంలో సహాయ పడుతుంది. అయితే దేశాలను సంప్రదించమని గాని, వివాదాలను నివేదించమనిగాని, ఈ న్యాయస్థానం బలవంత పెట్టజాలదు. తన నిర్ణయాలను అంగీకరించమని దేశాలకు చెప్పే క్షమత గూడా, ఈ న్యాయస్థానానికి లేదు. ఈ సమావేశంలో, భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలు క్రమం తప్పకుండా జరగాలని సలహాలివ్వబడ్డాయి.

ఆశావాదులైన శాంతికాముకులు, ఈ సమావేశం హేగ్ కేంద్రంగా, అంతర్జాతీయ సమాఖ్య ఆవిర్భావానికి నాందిగా తలపోసారు. ఈ న్యాయస్థానం క్రీ.శ. 1901—1914 సంవత్సరాల మధ్య, శాంతియుతంగా ఎన్నో అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించిన మాట వాస్తవమే. అంతర్జాతీయ శాంతి, సహకారాల సాధనకు, క్రీ.శ. 1915లో మూడో హేగ్ సమావేశం జరపాలని యుద్ధం అనుకోబడింది. అయితే దురదృష్టవశాత్తు, క్రీ.శ. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం సంభవించడంతో, శాంతి ప్రయత్నాలన్నీ నమ్మి, అప్పటివరకు శాంతి పరిరక్షణకు చేసిన ఏర్పాట్లన్నీ కొరగాకుండా పోయాయి.

## 18.3 విల్సన్ 14 సూత్రాలు

మానవతావాది, ఆశావాది అయిన అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ మొదటి ప్రపంచ యుద్ధకాలంలో క్రీ.శ 1918 జనవరిలో, గంభీరోపన్యాసం గావిస్తూ, ప్రపంచ దేశాలను మిత్రరాజ్యాల యుద్ధ

BRAOU

ఆశయాలకు బాసటగా నిలవమని విజ్ఞాపన చేసాడు. ఆ సమయంలోనే చరిత్ర ప్రసిద్ధి కెక్కిన తన 14 సూత్రాలను ప్రతిపాదించి, ప్రవచించాడు. వాటిలో ఈ క్రిందివి అతి ముఖ్యమైనవి:

1. దేశాలు రహస్యంగా గాక, బాహాటంగా ఒడంబడికలు చేసుకోవలె.
2. అన్ని దేశాలకు స్వేచ్ఛా సముద్రయాన హక్కులుండవలె.
3. అంతర్జాతీయ వర్తకం నిరాఘాటంగా సాగవలె.
4. దేశాలు ఆయుధ బలాన్ని తగ్గించుకోవలె.
5. ఆధీన ప్రజలు స్వయం నిర్ణయాధికారాన్ని పొందవలె.
6. అంతర్జాతీయ శాంతి సంస్థ ఏర్పడాలి. ఈ సూత్రం విల్సన్‌కు అత్యంత ప్రీతిప్రదమైనది. ఇదే 14వ సూత్రం.

## 18.4 సమితి స్థాపన ముఖ్యోద్దేశాలు, లక్ష్యాలు

14వ సూత్రం ప్రాతిపదికగా, ప్రపంచ శాంతి స్థాపనకు నానాజాతి సమితి క్రీ.శ. 1920లో స్థాపించబడింది. పారిస్ శాంతి సమావేశంలో అగ్రరాజ్యాలు దాని స్థాపనకు అంగీకరించాయి. ప్రపంచంలోని అన్ని రాజ్యాల స్వాతంత్ర్య పరిరక్షణకు, ప్రాదేశిక సమగ్రతను కాపాడడానికి కృషి చేయాలి. సమితిలోని సభ్యదేశాలు తమ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. సూక్ష్మంగా చెప్పాలంటే, యుద్ధ నివారణ, శాంతి పరిరక్షణ, ఈ సమితి ముఖ్యోద్దేశం. అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించి, అంతర్జాతీయ శాంతిభద్రతలను సాధించడం, యుద్ధాన్ని తలపెట్టక సభ్యదేశాలు బాధ్యతలను నిర్వర్తించడం, దేశాల మధ్య బహిరంగంగా, న్యాయంగా, గౌరవప్రదమైన సంబంధాలను ఏర్పరచడమనేవి, కొన్ని ముఖ్యోద్దేశాలని చెప్పవచ్చు. ఈ ఉద్దేశాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన దేశంపై, తక్కిన సభ్యదేశాలు చర్యలను తీసుకుంటాయి. ఈ చర్యలను సమితి ఎప్పటికప్పుడు నిర్ణయిస్తుంది. ఆ చర్య, వర్తక నిషేధంగా గాని, దిగ్బంధనంగాగాని, సైనిక ప్రయోగంగాని వుంటుంది. నానాజాతి సమితి సభ్యదేశాల అంతరంగిక వ్యవహారాలలో ఎలాంటి జోక్యాన్ని కలుగజేసికోరాదు. ఈ సమితి అధిష్ట రాజ్యాల క్షేమాన్ని, పాలనను సమీక్షిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ భీభత్సాన్ని చూసిన ప్రపంచ ప్రజలు ఈ నానాజాతి సమితి శాంతిని పరిరక్షించగలదని ఎంతో ఆశపడ్డారు.

BRAOU

## 18.5 సభ్యత్వం

తొలుత ఈ సమితి సభ్యత్వం మిత్రరాజ్యాలకు, వాటితో సహకరించిన రాజ్యాలకు, పారిస్ సంధికి అంగీకారం తెలిపిన రాజ్యాలకు కొద్ది తటస్థ దేశాలకు పరిమితం చేయబడింది. క్రీ.శ. 1920లో సమితి సభ్యదేశాల సంఖ్య 42 కాగా, క్రీ.శ. 1931 నాటికి 62కు పెరిగింది. ఈ నానాజాతి సమితి స్థాపనకు ప్రతిపాదన చేసిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సమితిలో సభ్యదేశంగా లేకపోవడం విచిత్రమనిపిస్తుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల సెనేట్‌లోని అత్యధిక సభ్యుల విముఖత వలన, ఈ దేశం సమితిలో సభ్యదేశంగా చేరలేకపోయింది. క్రీ.శ. 1931—38ల మధ్య బ్రెజిల్, కోస్టారికా, జర్మనీ, జపాన్, పెరుగ్వేలు సమితినుండి వైదొలగగా ఆఫ్ఘనిస్తాన్, ఈక్వెడార్, రష్యా దేశాలు సమితిలో చేరుట గమనార్హం.

## 18.6 సమితి అంగాలు

ఈ నానాజాతి సమితిలో నాలుగు ప్రధాన అంగాలున్నవి. అవి;

1. సమితి సార్వత్రిక సభ (League Assembly)
2. సమితి మండలి (League Council)

3. సమితి సచివాలం (League Secretariat)

4. అంతర్జాతీయ న్యాయస్థానం (Court of International Justice)

### 18.6.1 సమితి సార్వత్రిక సభ

ఇది అత్యంత ప్రధానమైనది. దీనిలో అన్ని సభ్యదేశాలకు ప్రాతినిధ్యం వుంటుంది. ప్రతి సభ్యదేశం ముగ్గురు ప్రతినిధులను పంపవచ్చు. అయితే, వారికి ఒకే ఓటు వుంటుంది. దాని నిర్ణయాలన్నీ, అన్ని సభ్యదేశాల ఆమోదాన్ని పొందాలి. ఈ సభ, ప్రపంచశాంతికి ముప్పుతెచ్చే అంతర్జాతీయ, ఆర్థిక అంశాలను చర్చిస్తుంది. సభ్య దేశాలకు ఎన్నో విషయాలలో సలహాలిస్తుంది. అయితే, సభ్యదేశాలకు శాసనాలను రూపొందించే అధికారం గాని, తన నిర్ణయాలను సభ్యదేశాలు తప్పనిసరిగా అమలు చేయాలని నిర్బంధించడానికి గాని, ఈ సభకు అధికారాలు లేవు. ఇది సమితి బడ్జెట్‌ను రూపొందించి, పర్యవేక్షిస్తుంది. మండలినివిపై పర్యవేక్షణ, ఈ సభకు మండలి తాత్కాలిక సభ్యుల ఎన్నిక, క్రొత్త సభ్యులను చేర్చుకోవడం, ఈ సభ నిర్వర్తించే ముఖ్య అధికారాలు. ఈ సభ ప్రతి సంవత్సరం జెనీవాలో సమావేశమౌతుంది.

### 18.6.2 సమితి మండలి

మండలి 9 మంది కలిగిన చిన్న సంస్థ. ఇది నానాజాతి సమితి నిర్వాహణాధికార అంగం. దానిలో శాశ్వత సభ్యులు, తాత్కాలిక సభ్యులు, నిర్ణీత కాలానికి ఎన్నుకోబడే ప్రతినిధులు వుంటారు. జపాన్, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఇటలీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు శాశ్వత సభ్యులు, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సమితిలో చేరకపోవడంతో, శాశ్వత సభ్యుల సంఖ్య నాలుగైంది. మరికొంత మంది శాశ్వత సభ్యులను సార్వత్రిక సభ, మండలి అంగీకారంతో చేర్చుకోవచ్చు. క్రీ.శ. 1926లో జర్మనీకి, 1934లో రష్యాకు, మండలిలో శాశ్వత సభ్యత్వం లభించింది. జపాన్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్‌లు ఎన్నో కారణాలవల్ల, క్రీ.శ. 1934–41ల మధ్య తమ శాశ్వత సభ్యత్వానికి రాజీనామా ఇవ్వగా, రష్యా క్రీ.శ. 1939లో ఫిన్‌లాండ్‌పై దురాక్రమణ చేయగా, మండలినుండి బహిష్కరించబడింది. తాత్కాలిక సభ్యుల సంఖ్య 11 వరకు పెరిగింది.

ఈ మండలి ముఖ్యవిధులు

1. ఆయుధాల తగ్గింపుకు ప్రణాళికలను తయారు చెయ్యడం.
2. దురాక్రమణ నుండి సభ్యదేశాలను రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవడం.
3. సభ్యదేశాల మధ్య, వివాద పరిష్కారాలలో మధ్యవర్తిత్వం నెరపడం.
4. అధిష్ఠ ప్రాంతాల పాలనను గమనించడం.

ఇది సంవత్సరానికి మూడుసార్లయిన, జెనీవాలో సమావేశం కావాలి. ఇది సంవత్సరానికి ఒకసారైన సమావేశం కావాలె. అత్యవసర పరిస్థితులలో, ఎప్పుడైనా సమావేశం కావొచ్చు. మండలి ముఖ్య నిర్ణయాలన్నీ ఏకగ్రీవమై వుండాలి.

### 18.6.3 సమితి సచివాలయం

సచివాలయ కేంద్రస్థానం జెనీవా. దాని అధినేత సెక్రటరి జనరల్. మండలి ఇతనిని నియమిస్తుంది. సెక్రటరీ జనరల్ మండలి ఆమోదంతో సిబ్బందిని నియమిస్తాడు. సచివాలయ వ్యయాన్ని సభ్య రాజ్యాలు కొంత దామాషాలో చెల్లిస్తాయి. ఇది సంవత్సరమంతా పని చేసే కార్యాలయం, సమితి పని నిర్వహణలో, ఈ సచివాలయ సిబ్బంది కొన్ని ప్రత్యేక హక్కులను, మినహాయింపులను పొందుతారు. అంతర్జాతీయ సమస్యలపై విషయసేకరణ, సంధులను నమోదు చేయడం, సమితి మండలి, సభల కార్యనిర్వాహణకు తోడ్పడం, ఈ సచివాలయ ముఖ్యవిధులు.

BRAOU

### 18.6.4 అంతర్జాతీయ న్యాయస్థానం

ఈ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సమితి హేగ్‌లో క్రీ.శ. 1922లో ఏర్పరచింది. ఇది క్రీ.శ. 1945 అక్టోబర్ వరకు కొనసాగింది. దీనిలో 15 మంది న్యాయాధిపతులుంటారు. సభ, మండలి, కలిపి వీరిని తొమ్మిది సంవత్సరాల పదవీకాలానికి ఎన్నుకుంటారు. ఇలా ఎన్నికైన వారిని పదవినుండి తొలగించడం సాధ్యపడదు. సార్వత్రిక సభ, సమితి, దాని సలహాలను కోరవచ్చు. రాజ్యాల మధ్య తగాదాలను, వివాదాలను, అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం పరిష్కరించడం, మండలికి ముఖ్య విషయాలలో సలహాలివ్వడం ఈ న్యాయస్థానపు ముఖ్యవిధులు.

ఈ న్యాయస్థానపు నిర్ణయాలపై ఫిర్యాదుకు అవకాశం లేదు. అయినా, ప్రత్యేక పరిస్థితులలో తన నిర్ణయాలనే ఇది తిరిగి పరిశీలించవచ్చు.

### 18.6.5 ఇతర అంగాలు

పై అంగాలతో బాటు, సమితి అంతర్జాతీయ సహకార, సౌహార్దాలు పెంపొందింపజేసి, అంతర్జాతీయ యోగ క్షేమాలకు కృషి చేసింది. కార్మికులు బాగోగుల పరిశీలనకై, అంతర్జాతీయ కార్మిక సంస్థ జెనీవాలో ఏర్పరచబడింది. ఇది ముఖ్య నిర్ణయాలను వార్షిక సమావేశాలలో గైకొనేది. బడుగు దేశాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడానికి, రాకపోకల సౌకర్యాల విస్తృతికి ప్రపంచ ప్రజల విద్యాభివృద్ధికి, ఎన్నో ప్రత్యేక శాఖలను నానాజాతి ఏర్పరచింది.

---

### 18.7 సమితి విజయాలు

---

ఈ నానాజాతి సమితిని అభిప్రాయాల వేదికని, దొంగల సమితని, వాయిదాల కూడలి అని చులకన చేసి, పరిహసించడం జరిగింది. ఇది మొతిగేదేగాని, కరిచేది గాదని, ఈసడించడం గూడా జరిగింది. ఏది ఏమైనా, ఇది కొనసాగిన 20 సంవత్సరాల కాలంలో ఎంతో కృషి సల్పిందని చెప్పకతప్పదు. రాజకీయంగా, ఆర్థికంగా ఎన్నో శాంతియుత విజయాలను సాధించింది. రాజకీయంగా దాదాపు నలభై వివాదాలను పరిశీలించి, పరిష్కరించింది.

ఈ క్రింది పేర్కొన్నవి ముఖ్యమైనవి:

1. ఇటలీ, గ్రీస్‌ల మధ్య తగాదాలో, ఇటలీ వారిని గ్రీస్ భూభాగంలో హత్య గావించడం
2. టర్కీ – ఇంగ్లాండ్‌ల మధ్య మోసుల్ సరిహద్దు తగాదా
3. ఫిన్‌లాండ్ – రష్యాల మధ్య, తూర్పు కరేలియా ప్రజలను చూచిన తీరుపై
4. గ్రీస్ – బల్గేరియాల మధ్య, సరిహద్దు సంఘర్షణలు
5. స్వీడన్ – ఫిన్‌లాండ్ వివాదాలు
6. ఇటలీ – గ్రీస్‌ల మధ్య కొర్ఫూ ద్వీప ఆక్రమణ విషయంలో
7. పెరుగ్వే – బొలీవియాల మధ్య చాకో వివాదం

అయినా సమితి, జర్మనీ ఆస్ట్రియాను ఆక్రమించడం. జెకొస్లవేకియాను విచ్ఛిన్నం గావించడం, ఇటలీ ఇథియోపియాపై జరిపిన దురాక్రమణను, నిస్సహాయంగా తిలకించవలసి వచ్చింది. కానీ, రష్యా, ఫిన్‌లాండ్‌పై చేసిన దురాక్రమణకు మండలి నుండి బహిష్కరించబడింది. కొన్ని అగ్రరాజ్యాలు సమితినుండి వైదొలగడంతో, సమితి శాంతి ప్రయత్నాలకు విఘాతం కలిగింది.

## మీ అవగాహన పరీక్షించుకోండి

1. నానాజాతి సమితిలో అమెరికాకు సభ్యత్వం ఎందువల్ల లేదు.
2. నానాజాతి సమితి ప్రధాన కేంద్రం ఎక్కడ వుండేది.

### 18.7.1 నిరాయుధీకరణ

నిరాయుధీకరణకు సమితి ఎన్నో ప్రయత్నాలను చేసింది. కాని, ఏ దేశం గూడా తన ఆయుధ సంపత్తిని తగ్గించడానికి అంగీకరించక పోవడంతో, సమితి ప్రయత్నాలన్నీ వ్యర్థమైనాయి. క్రీ.శ. 1932లో జెనీవాలో జరిగిన ప్రపంచ నిరాయుధీకరణ సమావేశంలో, అగ్రరాజ్యాలతో సహా 64 దేశాలు పాల్గొన్నాయి. ఆయుధాలలో నాలుగోవంతు తగ్గించుకోవాలని. జలాంతర్గాములను, విమానాలను యుద్ధాలలో వాడకూడదని, ప్రతిదేశం సైనిక ఖర్చును పరిమితం చేయవలెనని, మరెన్నో ప్రతిపాదనలు చేయబడ్డాయి. కాని, ఈ ప్రతిపాదనల పత్రాలపై సంతకం చేసిన వారిలో ఎవ్వరూ వీటిని పాటించకపోవడంతో, ప్రయత్నాలన్నీ వ్యర్థమైనాయి. ఇదే విధంగా, వాషింగ్‌టన్, జెనీవా, లండన్ సమావేశాలలో నౌకాదళాలను పరిమితం చేసుకోవాలన్న ప్రతిపాదనలు, ప్రతిపాదనలు గానే మిగిలిపోయాయి. క్రీ.శ. 1939 నాటికి, నిరాయుధీకరణ ప్రయత్నాలన్నీ నిలిచిపోయాయి. ఆయుధ బలాలు తగ్గలేదు సరిగదా, మొదటి ప్రపంచయుద్ధం నాటికన్నా ఎన్నో రెట్లు ఆయుధాల పెంపు ప్రతి దేశంలో జరిగింది.

### 18.7.2 ఇతర విజయాలు

నిరాయుధీకరణ విషయంలో సమితి వైఫల్యం పొందినా, ఆర్థిక, సాంఘిక, మానవ సంక్షేమ విషయాలలో గణనీయమైన కృషిని సల్పి, ప్రగతిని సాధించింది. అంతర్జాతీయ అవగాహనకు, సహకారానికి, సుహృద్భావానికి పునాదులు వేసింది. ఆర్థిక దుస్థితి నుండి, కరువు కాటకాల నుండి, ఆకలి చావుల నుండి, ఆస్ట్రియా, హంగేరీలను ఆదుకొన్నది. టర్కీ నుండి పారి వచ్చిన శరణార్థులకు గ్రీస్, బల్గేరియాలో ఆశ్రయాన్ని కల్పించి, ద్రవ్య సహాయాన్ని చేసింది. అల్పసంఖ్యాక వర్గ ప్రజల సంక్షేమానికై తోడ్పడింది కూడా.

సమితి అధీన రాజ్యాల సంక్షేమానికి, అభివృద్ధికి ఎంతో కృషిని సల్పింది. బ్రిటన్, ఫ్రాన్స్, మరికొన్ని అగ్రరాజ్యాల ఆధీనంలో వుంచబడ్డ జర్మన్, ఆటోమన్ సామ్రాజ్యపు వలస పాలనను సమితి పర్యవేక్షించి, మెరుగుపరిచింది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సమితి ఎంతో కృషి చేసింది. ఇవే కాకుండా, సాంఘిక సంక్షేమానికి, ఆరోగ్యం, పారిశుధ్యం మొదలైన విషయాలలో గూడా, బడుగు దేశాలకు ఎంతో సహాయమందించడం జరిగింది. రోగ నిరోధక ఔషధాలను సమకూర్చి, అంటువ్యాధులను అరికట్టడానికి ఎంతో శ్రమించింది. అంతర్జాతీయ న్యాయశాస్త్ర క్రోడీకరణను గావించింది. బానిస విధానం రద్దుకు, స్త్రీల, శిశువుల నిర్బంధ కూలీ నిషేధానికి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నరికట్టడానికి కృషి చేసింది. అంతేగాకుండా, శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధికి అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందింపజేసింది. అంతర్జాతీయ రాకపోకల అభివృద్ధికి గూడా దోహదం చేసింది.

BRAOU

## 18.8 అంతిమ వైఫల్యం

నానాజాతి సమితి కొనసాగిన 20 సంవత్సరాల కాలంలో కొన్ని సమస్యలను పరిష్కరించింది. కాని, రెండవ ప్రపంచ యుద్ధం సంభవించకుండా చేయలేకపోయింది. ప్రపంచ శాంతి స్థాపనలో విఫలమైంది. అయితే, ఈ వైఫల్యానికి ఎన్నో కారణాలున్నాయి. వాటిని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

అగ్రరాజ్యమైన అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఈ సమితిలో చేరలేదు. మరో అగ్రరాజ్యమైన రష్యా ఆలస్యంగా చేరి, కేవలం నాలుగు సంవత్సరాలు వుండి వైదొలగింపబడింది. ఈ రెండు అగ్రరాజ్యాల పూర్తి సహకారం సమితికి లభించలేదు. అగ్రరాజ్యాలు తమ ప్రయోజనాలను సర్దుబాటు చేసుకోటానికి సుముఖంగా లేవు. జపాన్, జర్మనీ, ఇటలీ దురాక్రమణలను అధిక్షేపించగలిగిందేగాని, అరికట్టలేకపోయింది. దురాక్రమణలను అరికట్టడానికి సమితికి కావలసిన అధికారాలుగాని, ఆయుధాలుగాని, యంత్రాంగం గాని లేవు.

మండలిలో అన్ని ముఖ్య నిర్ణయాలను ఏకగ్రీవంగా తీసుకోవాలనే సూత్రం, బొత్తిగా ఆచరణయోగ్యం కాలేదు. సమితి ఉనికి, నిర్వాహణ, సభ్యదేశాల సహాయ, సహకారాలపైనే గాక, ద్రవ్య సహాయంపై గూడా ఎంతో ఆధారపడి వుంది. ఇవి అనుకున్న మేరకు ఎప్పుడూ అందిరాలేదు. ఈ లొసుగులకు తోడు, అసలు సమితి విధులపైన, బాధ్యతలపైన సభ్యదేశాల మధ్య బొత్తిగా పొసగని విరుద్ధ భావాలున్నాయి. అంతేగాకుండా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు ఈ సమితిలో పైచేయిగా వుండటంతో, తక్కిన సభ్యదేశాలకు దీనిలో నమ్మకం సన్నగిల్లింది.

ఇంగ్లాండ్ సమితిని సమతుల్య పరిరక్షణ సంస్థగా పరిగణించగా, ఫ్రాన్స్ దానిని జర్మనీని చుట్టుముట్టడానికి సాధనమని తలపోసింది. అందుకే సమితి ప్రపంచానికి ప్రాతినిధ్యం వహిస్తుందని భావించినా, తీరా దాని పనితీరులో అదెప్పుడూ అంత మేరకు ఎదగలేదు. సంకుచిత జాతీయత, రాజ్యాలను ఉదారంగా ప్రవర్తించనీయక, త్యాగాలు చేయనీయకపోవడంతో, సమితి పనితీరు మెరుగుపడలేదు.

జపాన్, జర్మనీ, ఇటలీలలోని, నియంతృత్వ ప్రభుత్వాలు, సమితి విజయావకాశాలను వమ్ము చేశాయి. ఉదాహరణకు జపాన్ నూతన భూభాగాల ఆక్రమణకు ఒడిగట్టగా, సమితి విమర్శించగా, (ముఖ్యంగా మంచూరియా విషయంలో) జపాన్ సమితి నుండి వైదొలగింది. అంటే, సమితి, సభ్య దేశాల స్వార్థ ప్రయోజనాలకు ఆటంకమని అవి తలపోసినప్పుడు, జంకూ, బొంకూ లేకుండా సమితి నుండి వైదొలగడమో, నిర్లక్ష్యం చేయడమో చేసేవి.

ఎలాగైనా సమితి వైఫల్యానికి ఆ సంస్థగాక, ఆ సంస్థను నడిపే మనుష్యులే, అంటే దేశాలే కారణమని చెప్పవచ్చు. ఎన్ని లోపాలున్నా, సమితి అంతర్జాతీయంగా సమస్యలను చర్చించి, ప్రపంచ అభిప్రాయ సేకరణ గావించిందనడం, ఎంతైనా సబబు. మానవుడు సాధించిన ఘన కార్యాలలో, అంటే అంతర్జాతీయ సహకారంలో, అంతర్జాతీయ శాంతి స్థాపనలో, ప్రపంచ రాజ్యాల వివాదాల పరిష్కారంలో, దానిని తొలి నిర్దిష్ట ప్రయత్నమనే చెప్పాలి.

ఈ సంస్థ నడిచేసిన అనుభవమే. రెండో ప్రపంచ యుద్ధానంతరం స్థాపించబడ్డ ఐక్యరాజ్య సమితి పనితీరును మెరుగుపరిచింది. ఐరోపా, అమెరికా ఖండాలలో ప్రజలు, ఈ సమితిపై ఎన్నో గొప్ప ఆశలు పెట్టుకొని, ఇది ప్రపంచంలో ఒక నూతన శకారంభానికి నాంది అని తలపోసారు.

## మీ అవగాహన పరీక్షించుకోండి

1. ఆధిష్ఠ పద్ధతి అనగానేమి? వివరించుము.
2. నానాజాతి వైఫల్యానికి రెండు ముఖ్య కారణాలు తెలుపుము.

## 18.11 సంగ్రహంగా

1. 1920లో యుద్ధాలు తిరిగి జరగకుండా ఆపటానికి, ప్రపంచశాంతికి దోహదం కల్పించటానికై, అమెరికా అధ్యక్షుడు విల్సన్ చేసిన కృషి ఫలితంగా నానాజాతి సమితి స్థాపన జరిగింది.



BRAOU

2. సమితి సార్వత్రిక సభ, సమితి మండలి, సచివాలయం, అంతర్జాతీయ న్యాయస్థానం, నానాజాతి సమితి ముఖ్యాంగాలు.

3. సమితి చిన్న చిన్న అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించగలిగింది. నిరాయుధీకరణ సాధించుటకై కొంత కృషి చేసింది. అయినప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఆపలేకపోయింది.

4. ప్రపంచమండలి అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాల సహాయం లభించకపోవడం, ఇంగ్లండ్, ఫ్రాన్స్ వంటి దేశాలు, తన స్వీయ జాతీయతా ప్రయోజనాలకై సమితి ఉపయోగించడం, ఇటలీ, జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నియంతృత్వాధినేతలు విజృంభించడం, సమితి వైఫల్యానికి ముఖ్య కారణాలు.

## 18.12 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

I. 1. అమెరికా సంయుక్త రాష్ట్రం, నానాజాతి సమితి సభ్యురాలిగా చేరకపోవటానికి కారణం, అమెరికన్ సెనేట్ తన దేశం నానాజాతి సమితిలో చేరటాన్ని ఆమోదించలేదు.

II. 1. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మధ్య ఐరోపా రాజ్యాలకు చెంది జయించబడిన వలస ప్రాంతాల ప్రజలను, నానాజాతి సమితి నిర్దేశాల ప్రకారం వారి సంక్షేమాన్ని అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని, సమితి ఆదేశాలననుసరించి పాలించే విధానాన్ని అధిష్ఠ విధానం అనడం జరిగింది.

2. (a) అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు రష్యా సహాయం సమర్థన నానాజాతి సమితికి లభించక పోవడం.

(b) జర్మన్, జపాన్, ఇటలీ దేశాల్లో నియంతృత్వ పాలన బలపడటం.

## 18.13 పరీక్షా నమూనా ప్రశ్నలు

*I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. ప్రపంచ శాంతిని పరిరక్షించుటకు హేగ్ సమావేశాలు చేసిన ప్రయత్నాలను సమీక్షించండి.
2. నానాజాతి సమితి నిర్మాణాన్ని తెలుపుము.
3. నానాజాతి సమితి సాధించిన విజయాలెట్టివి?
4. నానాజాతి సమితి ఎక్కడ, ఎందుకు విఫలమైంది?

*II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. విల్సన్ ప్రతిపాదించిన 14 సూత్రాలెవ్వి?
2. కౌన్సిల్ సభ్యత్వ, అధికారాలను వర్ణించుము?
3. నానాజాతి సమితి సాధించిన తొలి విజయాలెట్టివి?

## 18.14 పదకోశం

అధిష్ఠ రాజ్యాలు (Mandatories) : నానాజాతిసమితి నుండి, ఇతర ఖండాలు లేక దేశాలలోని వలసలపై, పరిపాలనాధికారాన్ని పొందిన రాజ్యాలు.

కైజర్ : జర్మనీ అధినేత బిరుదు

ఫ్రాంక్ : ఫ్రెంచి కరెన్సీ యూనిట్.

B R A O U

మార్క్ : జర్మనీ కరెన్సీ యూనిట్.

సాయుధశాంతి (Armed peace) : ఒకవైపు శాంతి వెలకొంటూ, మరొకవైపు ఇతర రాజ్యాల నుండి ప్రమాదం లేక బెదిరింపులను శంకిస్తూ, రాజ్యాలు పోటీగా తన సైనిక శక్తిని పెంపుచేసుకొన్న పరిస్థితి.

## 18.15 ఉపయుక్త గ్రంధాలు


1. ఎ.వి. కోటిరెడ్డి : బి.ఎ., ఆధునిక ఐరోపా చరిత్ర.
2. తెలుగు అకాడమి ప్రచురణ : ఆధునిక ఐరోపా చరిత్ర.
3. తెలుగు అకాడమి ప్రచురణ : ఆధునిక ప్రపంచ చరిత్ర.
4. *David Thomson* : *Europe Since NapoleonQ*
5. *Grant and Thomson* : *Europe in the 19th and 20th CenturiesQ*
6. *Hayes,C.J.H.* : *Europe upto 1870Q*
7. *Hayes,C.J.H* : *Contemporary Europe Since 1870Q*
8. *Hazen,C.D* : *Europe Since 1815Q*
9. *James Joll* : *Europe Since 1870Q*
10. *Johan and Gwenneth Stoeks* : *Europe and the Modern world, 1870-1888Q*
11. *Snelgrove L.E.* : *The Modern world Since 1870Q*


— ఐ. వెంకటస్వామి.

BRAOU

# పాఠం: 19 – ఫ్రాన్స్ – భద్రత కోసం అన్వేషణ

విషయ సూచిక:


19. 0 లక్ష్యాలు

19. 1 పరిచయం

19. 2 తన భద్రత గురించి ఫ్రాన్స్ ఆందోళన

19.2.1 ఫ్రాన్స్ ఆందోళనకు కారణాలు

19. 3 భద్రతను కల్పించే వ్యవస్థకై ప్రయత్నాలు

19. 4 అంతర్జాతీయ భద్రతా వ్యవస్థకై సమిష్టి ప్రయత్నాలు పరస్పర సహాయక సంధి – 1923

19.4.1 జెనీవా ఒప్పందం

19.4.1.1 ప్రాముఖ్యత

19.4.2 లోకార్నో ఒప్పందాలు

19.4.3 కెల్లాగ్ – బ్రియాండ్ ఒప్పందం

19. 5 వెర్సైయిల్స్ సంధి పునఃపరిశీలనకై జరిగిన ప్రయత్నాలు

19. 6 నిరాయుధీకరణ సమస్య

19.6.1 నిరాయుధీకరణకై సమితిచేసిన ప్రయత్నాలు

19.6.2 నిరాయుధీకరణకై అమెరికా ప్రయత్నాలు

19. 7 సమిష్టి భద్రతా సాధన చర్యలు విఫలం కావడానికి కారణాలు

19. 8 సంగ్రహంగా

19. 9 మీ అవగాహన పరీక్షించుకోండు – జవాబులు

19.10 పరీక్ష – నమూనా ప్రశ్నలు

19.11 ఉపయుక్త గ్రంథాలు


## 19.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత తన భద్రతకై ఫ్రాన్స్ ఆందోళన చెందటాన్ని వివరించాలి.
2. అంతర్జాతీయ భద్రతా సాధనకై ఫ్రాన్స్ చేసిన ప్రయత్నాలు విపులీకరించాలి.
3. నిరాయుధీకరణకై ఫ్రాన్స్ చేసిన ప్రయత్నాలను తెలుసుకోవాలి.
4. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, నానాజాతిసమితి, నిరాయుధీకరణకై చేసిన యత్నాలను వివరించ గలగాలి.
5. అంతర్జాతీయ భద్రతా సాధన యత్నాలు విఫలమగుటకు గల కారణాలను వివరించాలి.

## 19.1 పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధంలో విజయాన్ని సాధించిన మిత్రమండలిలో ఫ్రాన్స్ భాగస్వామి అయినప్పటికీ, ఆ దేశం విజయానందాన్ని పొందలేకపోయింది. అందుకు కారణం యుద్ధంలో బాగా దెబ్బతిని ఉండటమే. ఆర్థిక

నష్టంతోబాటు అపారమైన మానవ నష్టం గూడా జరిగింది. యుద్ధపు మలిదశలో బ్రిటన్, అమెరికాలతో కలిసి భారం వహించినా, యుద్ధపు తొలిదశలో మాత్రం ఫ్రాన్స్ పైనే ఎక్కువగా దెబ్బపడింది. ఒక తరానికి తరమే మానవశక్తి నష్టమైంది. పారిశ్రామికంగా అభివృద్ధి అయిన ఉత్తర ప్రాంతమంతా హతమారిపోయింది. ఇంత జరిగినా 1925 నాటికి, తిరిగి ఆర్థికంగా కోలుకోగలిగింది. అందుకు పాక్షికంగా నష్టపరిహారం ధనం తోడ్పడినప్పటికీ, అట్లా ఫ్రాన్స్ కోలుకోవడం ఘనతే.

యుద్ధంవల్ల జరిగిన ఈ వినాశనంతో, ఒక అంతర్జాతీయ నియంత్రణా వ్యవస్థ సత్వరంగా అవసరమని రుజువైంది. యుద్ధానంతరం పారిస్‌లో జరిగిన చర్చలలో గూడా ఆ విషయానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది కూడా. అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రాబల్య సమతౌల్యం (Balance of Power) అనే సిద్ధాంతానికి కాలంచెల్లి, సహకార ధోరణి అవసరాన్ని గుర్తించడం జరిగింది. అంతర్జాతీయ శాంతిభద్రతల కోసం అన్వేషణ మొదలైంది.

## 19.2 తన భద్రత గురించి ఫ్రాన్స్ ఆందోళన

రైన్‌నది పశ్చిమతీరాన్ని జర్మనీ నుండి విడదీయాలన్న ఫ్రాన్స్ ప్రతిపాదనను మిత్రదేశాలు తిరస్కరించడంతో, తన భద్రత గురించి మిత్రమండలి వారు స్పష్టమైన హామీనైనా ఇవ్వాలని ఫ్రాన్స్ కోరింది. ఇట్లాకోరడానికి కారణం, రైన్‌లాండ్‌లో జర్మనీ సైన్యాన్ని నింపగలదని ఫ్రాన్స్ భయపడడమే. ఆ విధంగా సైనికీకరణ జరిగి, ఫ్రాన్స్‌పై జర్మనీ దాడిచేస్తే బ్రిటన్, అమెరికాలు సాయం చేయాలనుకున్నా, చేయలేని పరిస్థితి ఏర్పడుతుందనే వాదించింది ఫ్రాన్స్. ఈ వాదనే 1940లో నిజమైంది. అయితే, ఎంత వాదించినా లాభం లేకపోయింది. ఒక శక్తివంతమైన యంత్రాంగాన్ని పొందుపరిస్తేనే తప్ప, అంతర్జాతీయ శాంతిభద్రతల నిర్వహణకు సమితి సమర్థకమైన సాధనం కాజాలదని గూడా, ఫ్రాన్స్ వ్యాఖ్యానించింది. ఆ అనుమానం కూడా తరువాత కాలంలో నిజమైంది. అమెరికా అంతరంగిక వ్యవహారాల్లో రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీల కుమ్ములాట కారణంగా, నానాజాతి సమితి ఒప్పందంగానీ, సంధినిగానీ, ధృవపరచే ప్రకటనను చేయలేకపోయింది. సంధి ఏర్పరచిన సరిహద్దులను కాపాడే హామీ ఇవ్వడానికి బ్రిటన్ నిరాకరించింది. ఫలితంగా, తన భద్రత కోసం ఫ్రాన్స్ స్వయంగా ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది.

### 19.2.1 ఫ్రాన్స్ ఆందోళనకు కారణాలు

ఫ్రాన్స్ భయాందోళనలు సహేతుకమైనవే. 1981లో జర్మనీ చేతుల్లో పొందిన ఘోరపరాజయాన్ని, ఫ్రాన్స్ ఇంకా మరచిపోలేదు. జర్మనీ దురాక్రమణ ధోరణి పెచ్చు పెరిగిపోతున్నప్పటికీ, దానిని అరికట్టడానికి ఐరోపా దేశాలు ప్రయత్నం చేయలేకపోవడం, తత్ఫలితంగా జర్మనీ దాడికి తానే గురికావడం, ఫ్రాన్స్ గుర్తుంది. మళ్లీ అటువంటి ఉపద్రవం వచ్చిపడుతుందేమో అని ఆందోళన చెందటం సహజమే మరి! ఈ ఆందోళనను ద్విగుణీకృతం చేసిన అంశాలు రెండు: యుద్ధానంతరం ఫ్రాన్స్ స్థితి వికలం కావడం; జర్మనీ ఆర్థిక స్తోమతగానీ, సైనిక బలంగానీ, ఏ మాత్రం తగ్గకపోవడం. వీటికితోడు, జర్మనీపట్ల బ్రిటన్ చూపిన ఉదార ధోరణి ఫ్రాన్స్ ప్రయోజనాల్ని దెబ్బతీసేలాగుండింది. నష్టపరిహారం చెల్లింపులలో మిత్రమండలిని నిస్సహాయస్థితిలో పెట్టే విధానంగా, తన ద్రవ్యవిధానాన్ని తలక్రిందులు చేయసాగింది జర్మనీ.

భద్రత విషయానికివస్తే, బెల్జియం, జకోస్లవేకియాలు కూడా ఫ్రాన్స్ వలె సంకటస్థితిలో పడినాయి.

## 19.3 భద్రతను కల్పించే వ్యవస్థకై ప్రయత్నాలు

సంధి ఏర్పాటు అనంతరం వచ్చిన ఈ పరిణామాల కారణంగా యుద్ధానంతర కాలం ఫ్రాన్స్‌కు పరీక్షా



BRAOU

సమయుంగా పరిణమించింది. ఈ కాలంలో ఫ్రాన్స్ తన ప్రయోజనాల పరిరక్షణకు, అంతర్జాతీయ శాంతి కొరకు, తీవ్రప్రయత్నం చేసింది. ఆ ప్రయత్నాల ఫలితమే బెల్జియం, పోలెండ్, జెకొస్లవేకియాలతో చేసుకొన్న సైనిక సంధులు.

1920లో ఫ్రాన్స్, బెల్జియంతో ఒక సైనిక ఒప్పందాన్ని చేసుకొంది. ఆ తరువాత పోలెండ్‌తో సైనిక మైత్రిని సాధించింది. కొత్తగా ఏర్పడిన దేశాలలో కల్లా పెద్దదైన పోలెండ్ రష్యన్, జర్మనీ, ఆస్ట్రియన్ సామ్రాజ్యాలలోని కొన్ని భాగాలను కలుపగా ఏర్పడ్డది. సైనిక సంధిని చేసుకొని, ఆ దేశానికి ఆయుధ సహాయం చేయడానికి సిద్ధపడింది ఫ్రాన్స్. 1924లో జెకొస్లవేకియాతో గూడా ఇటువంటి సంధినే చేసుకుంది ఫ్రాన్స్. అప్పటికే జెకొస్లవేకియా, రుమేనియా, యుగొస్లవేకియాలతో కూడా ఇదే విధంగా ఒప్పందాలను చేసుకుంది. కానీ సైనిక రక్షణ దృష్ట్యా చూస్తే, ఈ ఒప్పందాలు ఫ్రాన్స్‌కు పెద్దగా ప్రయోజనకారులు కావనే చెప్పాలి. ఎందుకంటే, ఈ ఒప్పందాల మూలంగా ఫ్రాన్సే తూర్పు ఐరోపా దేశాలకు ఆయుధ సహాయం రుణాలను ఇవ్వవలసి వచ్చింది. ఇంతాచేసి, దశాబ్ది తిరగగానే తూర్పు ఐరోపాదేశాలు ఆర్థిక ప్రయోజనాలను ఆశించి జర్మనీతో చేరడం చూసి, నాలిక కరచుకొంది ఫ్రాన్స్.

1923 వరకు రావలసిన నష్టపరిహార ధనాన్ని జర్మనీ చెల్లించక పోవడంతో, రూర్ లోయను ఆక్రమించి ఫ్రాన్స్, ఉద్రిక్తంగా వచ్చిన పరిణామాలవల్ల, ఫ్రాన్స్ — జర్మనీల మధ్య సంబంధాలు దిగజారిపోయాయి.

## 19.4 అంతర్జాతీయ భద్రతావ్యవస్థకై సమిష్టిప్రయత్నాలు — పరస్పర సహాయకసంధి

పైన చెప్పిన సైనిక ఒప్పందాలు, అంతర్జాతీయ రక్షణ కల్పించుకొనే ఉద్దేశంతో, ఫ్రాన్స్ తనకు తానుగా చేసిన ప్రయత్నాలు. ఇదే ఉద్దేశంతో నానాజాతి సమితిలో సమిష్టి యత్నాలు కూడా జరిగాయి. సమితి రాజ్యాంగంలోని పదో ప్రకరణం ప్రకారం, సభ్యదేశాలు దేశాల స్వాతంత్ర్యం, పరిరక్షణ, ప్రాదేశిక సమగ్రతల నిర్వహణకై కలసికట్టుగా పనిచేయాలి దురాక్రమణకు గురైన దేశాలకు తోడ్పడటంలో ముందుండా పాల్గొనాలి. పదహారో ప్రకరణానుసారం, దురాక్రమణ చేసిన దేశంతో ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను త్రెంచుకొని, దాడికి గురైన దేశానికి సైనికంగా సాయపడడం, సభ్యదేశాల విధి. అయితే ఈ విధి బాధ్యతలను నిర్వహించడంలో సభ్యదేశాలకు ఐచ్ఛికత లభించే విధంగా ప్రకరణలను సవరించడం జరిగింది. ఈ సవరణంతో సమిష్టి భద్రతా సూత్రం బలహీనమైపోయింది. ఒకవైపు సైనిక ఒప్పందాలను రూపొందించుకుంటూ, మరో పక్క సమితిలోని ఈ బలహీనతను తొలగించటానికి యత్నించింది ఫ్రాన్స్. ఈ ప్రయత్నాల నేపథ్యంగానే, 1923లో పరస్పర సహాయక సంధి రూపొందింది. ఈ సంధి, సైనికదాడి అంతర్జాతీయమైన నేరమని ప్రకటిస్తూ, అట్టిదాడి జరిగినప్పుడు సమితి ఆంక్షలను విధించాలని, దాడికి గురైన దేశాలకు సాయపడటం సభ్యదేశాల విద్యుక్త ధర్మమని పేర్కొన్నది. అయితే ఈ సంధికి మెజారిటీ సభ్యుల ఆమోదం లభించలేదు. సంధిని వ్యతిరేకించిన బ్రిటన్, సమితి శక్తిసామర్థ్యాలను పెంచడం మంచిదని ప్రత్యామ్నాయ సూచన చేసింది.

### 19.4.1 జెనీవా ఒప్పందం

1924 నాటికి అంతర్జాతీయ భద్రతావ్యవస్థ సాధనకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫ్రాన్స్ రూర్ — ఆక్రమణ విషయం, పరిష్కారమైంది. డావ్స్ ప్రణాళికతో పరిహారం చెల్లింపు సమస్య తీరింది. జర్మనీ వ్యతిరేకి అయిన పాయింకేర్ స్థానంలో, ఉదారవాది హెరియట్ అధికారంలోకి వచ్చారు. ఈ పరిస్థితుల్లో గ్రీస్, జెకొస్లవేకియాల ప్రతినిధులు జెనీవాలో సమావేశమై జెనీవా ఒప్పందం ముసాయిదాను రూపొందించాయి. అంతర్జాతీయ భద్రతను సాధించడానికై అన్ని విధాల ప్రయత్నాలు జరగాలని, ఆయుధాల పోటీని అరికట్టడానికి



BRAOU

ఒక అంతర్జాతీయ సమావేశం 1925లో జరగాలనీ ఒప్పందం ప్రతిపాదించింది. న్యాయబద్ధంగా పరిష్కారం కావలసిన విధానాలను సమితి చర్చించాలని నిర్దేశిస్తూ, అంతర్జాతీయ సమస్యలన్నీ సంప్రదింపులు. మధ్యవర్తిత్వాల ద్వారానే తీర్చుకోవాలని ప్రతిపాదించింది జెనీవా ఒప్పందం. అంతర్జాతీయ మధ్యవర్తిత్వాన్ని అంగీకరించని దేశాలను దురాక్రమణ దారులుగా ప్రకటించి, ఆ దేశాలపై సమితి మండలి ఆర్థిక, సైనిక ఆంక్షలను విధించాలని, ఒప్పందం ప్రతిపాదించింది. యుద్ధానికి కారకులైన దేశాలపై, నష్టపరిహార ధనాన్ని విధించాలని సూచించింది.

బ్రిటన్‌లోని కన్సర్వేటివ్ ప్రభుత్వమూ, అధినివేశ రాజ్యాలు మసాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తూ తీర్మానంలోని అంశాలు దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యాన్ని సమర్థించే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డాయి. మధ్యవర్తిత్వాన్ని తప్పకుండా అంగీకరించాలనడం, అనేక సభ్యదేశాలు అంగీకరించలేక పోయాయి. దాడికి గురైన దేశాలకు సాయపడటం, సభ్యదేశాల విద్యుక్త ధర్మంగా పేర్కొనడాన్ని, బ్రిటన్ వ్యతిరేకించింది. బ్రిటన్ వైఖరి ఫ్రాన్స్‌కు అసంతృప్తిని కలిగించింది.

### 19.4.1.1 ప్రాముఖ్యత

ఆమోదాన్ని పొందలేక పోయినా, జెనీవా ఒప్పందం ముసాయిదాకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. అంతర్జాతీయ భద్రతావ్యవస్థ పరిణామంలో అది ఒక మైలురాయి. సమితిలోని అంతర్గత లోపాన్ని భర్తీచేయాలని అది యత్నించింది. యుద్ధాన్ని అంతర్జాతీయమైన నేరంగా ప్రకటించడమేగాక, అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వమనే సూత్రాన్ని ప్రతిపాదించి, దానికి అందరూ బద్ధులుగా ఉండాలని ప్రకటించింది ముసాయిదా.

---

### I. మీ అవగాహన పరీక్షించుకోండి

---

1. భద్రతకై ఫ్రాన్స్ ఆందోళన చెందుటకు ముఖ్యకారణమేది?
2. జెనీవా ఒప్పందం 1924, ప్రాముఖ్యతను తెలిపే రెండు కారణాలు పేర్కొనుము?

### 19.4.2 లోకార్నో ఒప్పందాలు

అంతర్జాతీయ భద్రతావ్యవస్థ ఏర్పాటు వీలుగాకపోయినా, మనుగడ దృష్ట్యా అటువంటి వ్యవస్థ అత్యంతావశ్యకమని ఐరోపా దేశాలు గ్రహించాయి. చివరకు స్వయంగా జర్మనీయే ఫ్రాన్స్ భయాందోళనలను గ్రహించి, కొన్ని ప్రతిపాదనలను చేసింది. వాటి ప్రకారం ఫ్రాన్స్, జర్మనీల మధ్య వర్సైల్స్ సంధి ఏర్పరచిన సరిహద్దులను గౌరవించడానికి, ప్రాంతీయ భద్రత కొరకు చేసుకొనే సంధులకు తాను సిద్ధమనీ, జర్మనీ తెలియజేసింది. 1922లో రష్యా జర్మనీల మధ్య జరిగిన రపాలో సంధివల్ల, జర్మనీలో కమ్యూనిస్టుల ప్రభావం పెరిగిపోతుందేమోనన్న భయం పట్టింది. బ్రిటీష్ రాజనీతివేత్తలకు ఫ్రాన్స్, సంధి సంప్రదింపులకు సిద్ధమని ప్రకటించింది. 1925లో స్విట్జర్లాండ్‌లోని లోకర్నోలో సంధులు జరిగాయి. ఈ సంధులు ఐరోపా పునఃస్థాపనలో ఘనమైన చర్య అని చర్చిల్ హర్షించాడు. వీటిలో జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, ఇటలీ, బెల్జియంల మధ్య ఏర్పడ్డ సంధి, ఆయా దేశాల మధ్యగల సరిహద్దులను పరస్పరం గౌరవించుకోవాలని ఒప్పందమైంది. జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, పోలెండ్, జెకొస్లవేకియాల మధ్య జరిగిన నాలుగు ఒప్పందాల ద్వారా, జర్మనీ ఫ్రాన్స్‌ల మధ్య బెల్జియం — జర్మనీల మధ్య సరిహద్దులకు భద్రత ఒనగూరింది. రైన్‌లాండ్ నిస్సైనిక స్థితిలోనే ఉండాలని అంగీకారం కుదిరింది. మరొక రెండు సంధుల ద్వారా వచ్చిన హామీల మూలంగా, జర్మనీ, పోలెండ్, జెకొస్లవేకియాల మధ్యగల సరిహద్దులకు భద్రత ఏర్పడ్డది. సంధి కర్తలు సమితి నేతృత్వంతో, నిరాయుధీకరణ సూత్రాచరణకు అంగీకరించారు. జర్మనీ సమితిలో సభ్యదేశమైంది.



BRAOU

ఎంతో కాలంగా ఫ్రాన్స్ కోరుతూ వచ్చిన భద్రత, లోకార్నో సంధుల ద్వారా లభించింది. జర్మని వాంఛించిన విధంగా, వర్సైల్స్ సంధి పునఃపరిశీలన జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. అన్నిటికన్నా ముఖ్యం, ఈ సంధుల ద్వారా అంతర్జాతీయ అవగాహన ధోరణి నెలకొన్నది. దీనినే లోకార్నో స్ఫూర్తి అనడం జరిగింది. అయితే, సంధులపై విమర్శ కూడా వచ్చింది. సంధులు వాస్తవికతను విస్మరించాయి. వర్సైల్స్ సంధిని బలహీనపరచాయని విమర్శ వచ్చింది. లోకార్నో సంధి మూలంగా జర్మనికి, ఇతర ఐరోపా దేశాలతో సమానమైన హోదా లభించింది.

### 19.4.3 కెల్లోగ్ – బ్రియాండ్ ఒప్పందం

1927లో రెండు చరిత్రాత్మకమైన నిర్ణయాలు జరిగాయి; ఒకటి సమితి సర్వసభ్య సమావేశంలో, మరొకటి అఖిల అమెరికా సమ్మేళనంలో, ద్వైపాక్షిక వివాదాలను యుద్ధం ద్వారా తీర్చుకొనే ధోరణిని, రెండు నిర్ణయాలలోనూ ఖండించడం జరిగింది. ఫ్రాన్స్ – అమెరికాల మధ్య యుద్ధవ్యతిరేక సంధిని ప్రతిపాదిస్తూ, ఫ్రెంచి విదేశాంగ మంత్రి బ్రియాండ్ చేసిన సూచనకు జవాబిస్తూ, అమెరికా విదేశాంగ మంత్రి కెల్లోగ్, ఇటువంటి సంధిలో ఎక్కువ దేశాలు చేరితే మంచిదని సూచించారు. బ్రిటన్ కూడా ఈ సంధిలో చేరడానికి అంగీకరించింది గాని, తనకు అత్యంత ముఖ్యమైన ప్రాంతాలలో సైనిక చర్య తీసుకునే విషయంలో స్వేచ్ఛ ఉంటుందని ప్రకటించింది. 1928లో జరిగిన ఈ కెల్లోగ్ – బ్రియాండ్ ఒప్పందాన్ని, పదిహేను దేశాలు ఆమోదించాయి. 1990 నాటికి, ఈ దేశాల సంఖ్య 61కి పెరిగింది.

కెల్లోగ్ – బ్రియాండ్ ఒప్పందాన్ని అంగీకరించిన దేశాలు, అంతర్జాతీయ వివాదాల పరిష్కారంలో శాంతియుతమైన మార్గాన్ని అనుసరిస్తామనీ, యుద్ధానికి దిగమనీ, ప్రకటించాయి. వీటిలో ఏదైనా యుద్ధానికి తలపడితే, ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లవుతుందని, తత్ఫలితంగా ఇతర దేశాలు ఒప్పందం నియమాలకు కట్టుబడాల్సిన అవసరం ఉందని, సంతకాలు చేసిన వారు అంగీకరించారు.

BRAOU

కెల్లోగ్ – బ్రియాండ్ ఒప్పందం చాటి చెప్పిన యుద్ధవ్యతిరేక వైఖరి, విస్తృతంగా ప్రశంసలను అందుకుంది. అంతర్జాతీయ సంధుల గురించి రష్యా, అమెరికాల మధ్య సంప్రదింపులను ప్రారంభించడం వల్ల, ఈ ఒప్పందానికి చాలా ప్రాధాన్యత ఒనగూరింది. వివిధ దేశాల మధ్య నిర్యుద్ధ ఒప్పందాలకు, మైత్రీ ఒప్పందాలకు ఈ సంధి నాంది పలికింది. అయితే, ఈ ఒప్పందం కేవలం నైతికమైన కట్టుబాటేగాని, శక్తివంతమైన ఏర్పాటు కాదు. ఒప్పందంలోని షరతుల్ని వివరించడానికి, వాటిని అమలు పరచడానికి, ఏ విధమైన యంత్రాంగాన్ని రూపొందించడం జరగలేదు. వలస రాజ్యాల సంరక్షణ కోసం జరిపే యుద్ధాలను మాత్రం, ఒప్పందం పూర్తిగా యుద్ధవ్యతిరేక సిద్ధాంతాన్ని సమర్థించిందని చెప్పలేదు. ఏమైనా, అంతర్జాతీయ వ్యవహారాలలో అప్పటి దాకా అమెరికా అవలంబిస్తూ వచ్చిన అసంపర్క విధానం, ఈ ఒప్పందంతో అంతమైంది.

1953లో నానాజాతి సమితి రూపొందించిన సాధారణ ఒప్పందం, ద్వైపాక్షిక వివాదాలను విచారించడానికి మధ్యవర్తి సంఘాల నిర్మాణాన్ని ప్రతిపాదించింది. అంతర్జాతీయ న్యాయాలను ఉల్లంఘించిన వివాదాలలో, వివాద పక్షాలు అంతర్జాతీయ న్యాయస్థానం చేసే నిర్ణయాలను శిరసావహించాలని ప్రకటించింది. సాధారణ ఒప్పందం యత్నాలు విఫలమైనాయి.

## 19.5 వర్సైల్స్ సంధి పునఃపరిశీలనకై జరిగిన ప్రయత్నాలు

పైన పేర్కొన్న ప్రయత్నాలతోబాటు, మొదటి ప్రపంచ యుద్ధంలో ఓడిన దేశాలు కూడా కొన్ని ప్రయత్నాలను చేరాయి. ఈ దేశాలను 'రివిజనిస్ట్ వర్గం' అని వ్యవహరించడం జరిగింది. ఆస్ట్రియా, హంగరీ,

బల్గేరియాలు కూడా చేరిన ఈ వర్గంలో, కొత్తగా ఏర్పడిన రుమేనియా, యుగోస్లోవేకియా దేశాలు కూడా ఉన్నాయి. ఈ వర్గం, సంధి షరతులను పునఃపరిశీలించాలని కోరింది. మధ్య ఐరోపాలో ఆధిక్యతనూ, బాల్కన్ ద్వీపకల్పంలో ప్రాబల్యాన్ని సంపాదించే ఉద్దేశంలో, ఇటలీ కూడా వీరితో చేరింది. 1934 తరువాత, దుడుకైన విధానాన్ని అవలంబించిన జర్మనీ కారణంగా, ఈ వివిధ దేశాల వారు ఒక వర్గంగా ఏర్పడ్డాయి.

స్కాండినేవియన్ దేశాలు, బాల్కన్ దేశాలు, జర్మనీ పన్నాగాల నుండి తమను తాము రక్షించుకోవడానికి, ఒక ప్రాంతీయ భద్రత వ్యవస్థను నెలకొల్పడానికి యత్నించాయి. 1933 ముస్సోలినీ ప్రయత్నాల వల్ల ఏర్పడిన 'రోమ్ ఒప్పందం'లో బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీలు చేరాయి. ఈ ఒప్పందం తాత్కాలికంగా శాంతిస్థాపనకై యత్నించింది. రష్యా కూడా పొరుగు దేశాలతో, తూర్పు ఐరోపా దేశాలతో, పరస్పర సైనిక సహాయ సంధులను చేసుకుంది. ఈసంధులు కూడా ప్రాంతీయ భద్రతకై చేసుకున్నవే. 1935లో ఫ్రాన్స్, రష్యా, ఇటలీ, జెకొస్లవేకియాలతో సంధులను చేసుకొని, జర్మనీ పథకాలను విరోధించ యత్నించింది. అయితే ప్రాంతీయ భద్రత కోరి చేసుకొన్న ఈ ఏర్పాట్లు, ఆశించిన ఫలితాన్నీయక పోగా ఉద్రిక్తతలను పెంచి మరో ప్రపంచ యుద్ధానికి దారితీశాయి.

## 19.6 నిరాయుధీకరణ సమస్య

పంథొమ్మిదో శతాబ్ది ద్వితీయ భాగంలో, భారీ ఎత్తున ఆయుధ నిర్మాణం జరిగింది. పోటాపోటీగా జరిగిన ఈ ఆయుధ సేకరణవల్ల, సైనిక వాదం ప్రబలింది. మొదటి ప్రపంచ యుద్ధానికి గల ప్రధాన కారణాలలో ఇదొకటి.

విల్సన్ తాను ప్రతిపాదించిన పధ్నాలుగు సూత్రాలలో, దేశాల ఆయుధ శక్తిని తగ్గించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పాడు.

వర్సైల్స్ సంధి ద్వారా జర్మనీ ఆయుధ సంపత్తిపై పరిమితి విధించినప్పుడు, ఇతర దేశాలు కూడా స్వచ్ఛందంగా, ఆయుధ పరిమితి సూత్రాన్ని పాటిస్తాయని ఆశించడం జరిగింది.

రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో నిరాయుధీకరణ సమస్య, ఐరోపా దేశాలన్నింటినీ దృష్టిని ఆకర్షించింది. ఇందుకు కారణం, ఆ దేశాలు అన్వేషిస్తూ భద్రతనే సమస్య నిరాయుధీకరణతో ముడిపడి ఉండటమే. నానాజాతి సమితి ఒప్పందంలోని ఎనిమిదో ప్రకరణం సభ్యదేశాలన్నీ తమ తమ భద్రతలకు అవసరమైనంత వరకే, ఆయుధశక్తిని పరిమితం చేసుకోవాలని నిర్దేశించింది. తొమ్మిదో ప్రకరణం, సైనిక, నౌకా, వైమానిక, శక్తులపై పరిమితం చేసుకోవాలని నిర్దేశించింది. తొమ్మిదో ప్రకరణం, సైనిక, నౌకా, వైమానిక, శక్తులపై పరిమితిని అమలు పరచడానికి ఒక శాశ్వత సంఘం ఏర్పడాలని నిర్దేశించింది. ఈ నిర్దేశ సూత్రాల లక్ష్యసాధనలో భాగంగానే, నిరాయుధీకరణను అమలు జరపాలని సమితి ప్రయత్నాలు చేసింది.

### 19.6.2 నిరాయుధీకరణకై అమెరికా ప్రయత్నాలు

నిరాయుధీకరణకై సమితి చేసిన ప్రయత్నాలే కాక, అమెరికా కూడా కొంత ప్రయత్నం చేసింది. పెరుగుతుండిన జపాన్ నౌకాబలం వల్ల, పసిఫిక్ సముద్ర ప్రాంతంలో అమెరికా ప్రయోజనాలకు కొంత ప్రమాదం కనిపించింది. అమెరికా అధ్యక్షుడు హార్డింజ్ చొరవతీసుకుని, 1921—22లో వాషింగ్టన్‌లో ఒక సమావేశాన్ని ఏర్పరచాడు. ఈ సమావేశంలో చైనా — జపాన్ వివాదాల్ని చర్చించడంతోబాటు, అమెరికా — జపాన్‌ల మధ్య నౌకాబలం

BRAOU

విషయంలో ఏర్పడ్డ పోటీని నివారించే ప్రయత్నమూ జరిగింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీల మధ్య నౌకాబలం నిష్పత్తిని నిర్ణయించడం జరిగింది. అయితే, ఫ్రాన్స్ వ్యతిరేకత కారణంగా విధ్వంసక నౌకలు మొదలైన వాటిని పరిమితం చేయడం కుదరలేదు. అయినా, నాటి ఆందోళనకరమైన పరిస్థితిలో, వాషింగ్టన్ సమావేశం సాధించిన నిర్ణయం, కారుచీకటిలో కాంతిరేఖలా గోచరించింది. 1927లో జెనీవా సమావేశం, 1920లో లండన్ ఒప్పందం జరిగాయి. కాని పరస్పర వ్యతిరేక ధోరణుల వల్ల అవి అంతగా విజయవంతం కాలేదు.

## 19.7 సమిష్టి భద్రతా సాధన చర్యలు విఫలం కావడానికి కారణాలు

సమిష్టి భద్రతా వ్యవస్థను నెలకొల్పడానికి జరిగిన ప్రయత్నాలు విఫలం కావడానికి ఐరోపా దేశాల మధ్య విశ్వాస భావన లేకపోవడమొక కారణం. సహకార ధోరణి కోల్పోయిన ఐరోపా దేశాలు, ప్రాబల్యం సమతౌల్యం కోసమై, ప్రయత్నించసాగాయి. భద్రతా నిర్వహణకు వీలుగా, సమితికి తన సైన్యాలను ఒప్పజెప్పడానికి వైముఖం చూపాయి. సభ్యదేశాలు. దురాక్రమణకు గురైన దేశం పక్షాన పోరాడటానికి ఆ దేశాలు సంసిద్ధతను చూపలేదు. ఫ్రాన్స్ తదితర దేశాలు రూపొందించిన ప్రాంతీయ భద్రతా వ్యవస్థలు, పరస్పర విరుద్ధ లక్ష్యాలకై పనిచేశాయి. ఈ పరిస్థితులలో, సమితి అంతగా ప్రగతిని సాధించలేకపోయింది.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

1. కెలాగ్ బ్రియాండ్ సంధిపై సంతకం చేసిన ఇద్దరు ప్రముఖులను పేర్కొనుము
2. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత సమిష్టి భద్రతా సాధన చర్యలు విఫలమగుటకు రెండు ముఖ్య కారణములను తెలుపుము.

## 19.8 సంగ్రహంగా

1. ప్రథమ ప్రపంచ యుద్ధం తర్వాత, ఫ్రాంస్ ముఖ్యంగా, జర్మనీ దాడిచేస్తుందేమోననే భయంతో ఆందోళన చెందింది.
2. ఈ ఆందోళన వల్ల తన భద్రతను సురక్షిత పరచుకోవటానికి ఫ్రాంస్ పోలెండ్, చెకొస్లవేకియా, రుమేనియా, యుగొస్లావియాలతో సైనిక సంధులు చేసుకున్నది.
3. ఫ్రాంస్, నానాజాతి సమితి ద్వారా అంతర్జాతీయ భద్రతా చర్యలకే ప్రయత్నించింది — పరస్పర సహాయక సంధి 1923, జినీవా ఒప్పందం 1924. ఈ ప్రయత్నాల వల్ల ఏర్పడ్డ ముఖ్యసంధులు
4. లోకార్నో ఒప్పందాలు 1925, మరియు కెల్లాగ్ బ్రియాండ్ ఒప్పందం 1927 ఫ్రాంస్ భద్రతా ఆందోళన ఫలితంగా ఏర్పడ్డాయి.

## 19.9 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు

1. (1) జర్మనీ దాడి చేస్తుందనేభయం
2. (ఎ) అది, యుద్ధాన్ని అంతర్జాతీయ నేరంగా ప్రకటించింది.

BRAOU

(బి) అంతర్జాతీయ వివాదాలను, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచిస్తుంది.

1. ఫ్రాంస్ మరియు అమెరికా

2. అగ్రరాజ్యాలమధ్య పరస్పర నమ్మకం విశ్వాసంగా లేకుండుట.

## 19.10 పరీక్ష — నమూనా పత్రాలు

**I. *ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి***

1. మొదటి ప్రపంచ యుద్ధ పరిసమాప్తి కాలంలో ఫ్రాన్స్ పరిస్థితి ఏమిటి?
2. అంతర్జాతీయ భద్రతా వ్యవస్థను రూపొందించడానికి చేసిన సమిష్టి ప్రయత్నాలను సంక్షిప్తంగా వర్ణించుము.
3. నిరాయుధీకరణ సమస్యను సమీక్షించి దానికై నానాజాతి సమితి చేసిన ప్రయత్నాలను చర్చించుము

**II. *క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.***

1. ఫ్రాన్స్ తన భద్రతా సాధనకై ఎట్టి ప్రయత్నాలు చేసింది.
2. జెనీవా ఒప్పందం, దాని ప్రాధాన్యతను చర్చించుము.
3. లోకర్నో సంధులు ఏ సందర్భంలో చేయబడ్డాయి? అవి సాధించినదేమిటి?
4. అంతర్జాతీయ సంబంధాలలో కెల్లోగ్ — బ్రియాండ్ ఒప్పందం ప్రాధాన్యతను తెలుపుము.

## 19.11 ఉపయుక్త గ్రంథాలు


1. *Grant & Temperley* : *Europe in the 19th and 20th Centuries.*
2. *Mazen, C.D.* : *Modern Europe up to 1945.*
3. *Hayes, EIJH* : *Contemporary Europe since 1870.*
4. *James Joll* : *Europe since 1870-An International History.*
5. *John and Gwenneth stakes* : *Europe and the modern worlds 1870 - 1983.*
6. *Lipson, E* : *Europe between the two world war.*
7. *Snellgrose. L.E.* : *The modern world since 1870.*
8. *Thompson, David* : *Europe since Nepolean.*


— యస్. నరసింహారావు.

BRAOU

# పాఠం: 20 – జర్మనీలో నాజీజం – అడాల్ఫ్ హిట్లర్

## విషయసూచిక


20. 0 లక్ష్యాలు
20. 1 పరిచయం
20. 2 ఐరోపాలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు
20. 3 వీమర్ రిపబ్లిక్
20. 4 సోషల్ డెమోక్రాట్ల వైఫల్యానికి కారణాలు
20. 5 1929 ఆర్థిక సంక్షోభం
20. 6 హిండన్బర్గ్ ఛాన్సలర్ బ్రూనింగ్
20. 7 అడాల్ఫ్ హిట్లర్ (1889—1945)
    20.7.1 జీవిత సంగ్రహం – ఉన్నతి
    20.7.2 హిట్లర్ అధికారాన్ని చేపట్టడం
    20.7.3 నియంతృత్వం
    20.7.4 ఫ్యూరర్‌గా హిట్లర్
    20.7.5 అఖిల జర్మన్ భావన – యూదు వ్యతిరేకత
    20.7.6 చర్చితో (church) సంబంధాలు
20. 8 సంగ్రహంగా
20. 9 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు
20.10 పరీక్ష – నమూనా ప్రశ్నలు
20.11 పదకోశం
20.12 ఉపయుక్త గ్రంథాలు


## 20.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు.

1. జర్మనీలో నాజీజం, ఏర్పడడం, వృద్ధి చెందడానికి గల కారణాలను విశ్లేషించాలి.
2. అడాల్ఫ్ హిట్లర్, జీవిత సంగ్రహాన్ని, ఉల్లేఖిస్తూ అతని విధానాలను విశ్లేషించి, అతని విజయాలను అంచనా వేయాలి.

## 20.1 పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధానంతరం అనేక ఐరోపా రాజ్యాలలో నిరంకుశ పాలన ఏర్పడింది. ఈలాంటి పాలన జర్మనీలో, నా జీజం రూపంలో అడాల్ఫ్ హిట్లర్ నాయకత్వంలో ఏర్పడింది. నాజీజం వ్యాప్తి హిట్లర్ అధికార ప్రాబల్యాల అభివృద్ధి, ఇతర ప్రపంచ దేశాలల్లో, సుదూర పరిణామాల్ని కలిగించాయి. ఈ పాఠంలో జర్మనీలో నాజీజం వృద్ధి చెందటం, హిట్లర్ జీవిత సంగ్రహం, అధికార ప్రాప్తి అతడు ఉపయోగించిన విధానాలు, అతని విజయాలు, వాటికి తోడ్పడిన పరిస్థితులను గూర్చి వివరించడం జరిగింది.



B R A O U

## 20.2 ఐరోపాలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు

ఐరోపాలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు

మొదటి ప్రపంచ యుద్ధంతో, ఆస్ట్రియా, రష్యా, టర్కీ, జర్మనీలో బహుజాతి సామ్రాజ్యాలు కూడా అంతమొందాయి. ఈ సామ్రాజ్యాల శిథిలాలపై రిపబ్లిక్‌లు అవతరించాయి. అవన్నీ జాతీయ రిపబ్లిక్‌లు కాకపోయినా, జాతీయతా ధోరణి కలవే ఈ రిపబ్లిక్‌లలో కొన్ని పురాతన రాజ్యాల నవీన రూపాలు; మరికొన్ని పూర్తిగా క్రొత్తవి. ఈ రిపబ్లిక్ రాజ్యాలలో మొదట ప్రజాస్వామ్యం అంకురించింది గానీ, కాలం గడిచిన కొద్దీ, కొన్ని ప్రాంతాలలో ఆ ప్రజాస్వామ్యపు పెరుగుదల దెబ్బతిన్నది.

ఎంతో చారిత్రకమైన ఆస్ట్రియా—హంగేరీ సామ్రాజ్యం పతనమైపోయింది. పోగా మిగిలిన ప్రాంతంలో (ఎనిమిది రాష్ట్రాలు), ఆస్ట్రియా రిపబ్లిక్ వెలకొన్నది. దీనికి డాక్టర్ మైకెల్ హానిష్ అధ్యక్షుడు, కార్ల్‌రెనర్ ఛాన్సలర్.

ఆస్ట్రియా — హంగేరీ సామ్రాజ్యంలోని భాగాలలో, రష్యన్, జర్మన్ సామ్రాజ్య భాగాలలో నాలుగు క్రొత్త రాజ్యాలావిర్భవించాయి. వీటిని 'వారస రాజ్యాలు' (Succession States) అన్నారు. ఇవి హంగేరీ, జెకొస్లవేకియా, పోలండ్, యుగొస్లావియాలు.

హాబ్స్‌బర్గ్ (ఆస్ట్రియా—హంగేరీ) సామ్రాజ్యం నుండి విడిపోయిన హంగరీలో, 1918లో రిపబ్లిక్ వెలకొన్నది. కౌంట్ మైకెల్ కార్లోయి దానికి అధ్యక్షుడు. కార్లోయి ప్రభుత్వం ఎంతోకాలం మనలేదు. నాలుగు నెలలైనా ముగియక ముందే, తిరుగుబాటు జరిగి, కమ్యూనిస్ట్‌లు అధికారాన్ని చేపట్టారు. రాజ్య వ్యవహారాల్ని నడిపిన బేలాకున్ హింసాయుత పద్ధతుల నవలంభించి, రాజకీయ, ఆర్థిక వ్యవస్థను నిర్మూలించి, కమ్యూనిజాన్ని స్థాపించాలని యత్నించాడు. అప్పుడు హంగేరీకి రుమేనియాతో యుద్ధం జరుగుతూండింది. రుమేనియా సైన్యాలు బుడా పెస్ట్ నగరాన్ని ఆక్రమిస్తున్న దశలో, ఎడ్మిరల్ హార్తీ నేతృత్వంలో, ప్రతి విప్లవం మొదలైంది. 1920 మార్చి, మొదటి రోజున, హోర్తి నూతన ప్రభుత్వాన్ని నెలకొల్పాడు.

జెకొస్లొవేకియా నూతన రాజ్యం, హంగేరీ ఉత్తర ప్రాంతమైన స్లవేకియా, చారిత్రకంగా రాజరిక రాజ్యంగా వుండిన బొహేమియాలు కలువగా, ఈ రాజ్యమేర్పడింది. 1919లో రిపబ్లిక్‌గా ఏర్పడిన జెకొస్లవేకియా, ఏకజాతి రాజ్యంకాదు. ఆ రాజ్య జనాభాలో స్లావిక్ జాతేతర వర్గాలు కూడా చెప్పుకోదగిన సంఖ్యలో వున్నాయి. అయినా, ప్రగతిశీలమైన ఈ రాజ్యంలో, అల్ప సంఖ్యాక జాతులకు కూడా సముచిత అవకాశాలు ఇవ్వబడ్డాయి. నిజానికి, ప్రజాస్వామ్య వ్యవస్థ దృఢంగా నెలకొన్న కొద్ది దేశాలలో (మధ్య, తూర్పు ఐరోపాలో) జెకొస్లవేకియా ఒకటి.

పోలండ్ సుదీర్ఘమైన తన చరిత్రలో తన మనుగడకే ప్రమాదం తెచ్చిన అనేక అవాంతరాల నెదుర్కొన్నది. చివరి 1919లో పిల్‌సుడ్‌స్కీ అధ్యక్షతన అక్కడ రిపబ్లిక్ అవతరించింది. మానవశక్తి గానీ, సహజ సంపద గానీ కొరవడని పోలండ్; ఐరోపాలో ఒక అగ్రశ్రేణి రాజ్యంగా సంపొంది వుండేది. కానీ, భిన్న రాజకీయ వ్యవస్థల నుండి సంక్రమించిన మూడు ప్రాంతాలలోని వైవిధ్యతలు, ఇందుకు అవరోధమైనాయి. అయినా, జటిలమైన బృహత్ సమస్యల నెదుర్కొంటూ, జాతి పునర్నిర్మాణానికి నడుం కట్టింది పోలండ్. అధ్యక్షుడుగా పిల్‌సుడ్‌స్కీ, ప్రధానిగా పాడెరెవిస్కీ సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రసాదించారు.

బాల్కన్ ద్వీపకల్పంలో పుట్టిన మరొక క్రొత్త రాజ్యం యుగొస్లావియా. ఇందులో సెర్బియా, మాంటెనిగ్రో, బోస్నియా, హెర్జ్‌గోవినా, క్రోషియా, డాల్మేషియా, స్లవోనియా, చేరివున్నాయి. ఈ సెర్బ్‌లూ, క్రోట్లూ, స్లవెన్లు, రాజకీయ, ఆర్థిక, మత సంబంధమైన సమస్యలు, పార్లమెంట్‌లో జటిలమైన వివాదాలై, క్రోషియన్

BRAOU

నాయకుడొకరు, అతని అనుచరుల హత్యతో పరాకాష్ఠకు చేరుకున్నాయి. ఈ సంఘటనలతో రాజా అలెగ్జాండర్, పార్లమెంట్‌ను రద్దుచేసి, నియంతృత్వాన్ని నెలకొల్పాడు.

మరొక తూర్పు ఐరోపా రాజ్యం రుమేనియా, కర్షకులు, భూస్వాముల మధ్య స్పర్థ తోటి, రాజరిక వారసత్వ సమస్యలతోటే, సంక్షుభితమైంది. 1930లో రుమేనియా సింహాసనాన్ని కెరోల్ సంపాదించాడు. సైనికాధికారుల మద్దతుతో నిరంకుశ పాలనను నెలకొల్పాడు.

## 20.3 వీమర్ రిపబ్లిక్

మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓటమితో, హోహెన్ జోలర్న్ సామ్రాజ్య చరిత్ర పరిసమాప్తమైంది. చక్రవర్తి విలియం సింహాసనాన్ని వదలి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, హాలండ్‌కు పారిపోయినాడు. కొద్ది నెలలు, అలజడి, హింసాకాండ సాగింది. ఆ తరువాత, నవంబర్ 1918లో రిపబ్లికన్ వ్యవస్థ నెలకొన్నది. జర్మనీలో, తాత్కాలికంగా, సోషల్ డెమొక్రాట్ ఫ్రెడరిక్ ఎబర్ట్ అధ్యక్షత క్రింద నెలకొన్న ప్రభుత్వం, యుద్ధ విరమణ సంధి కంగీకరించింది. సార్వత్రిక ఓటు హక్కు ప్రాతిపదికపై ఎన్నికైన 423 సభ్యులతో, 1919 ఫిబ్రవరిలో వీమర్‌లో జాతీయ రాజ్యాంగ సభ సమావేశమైంది. ఈ సభ రూపొందించిన రాజ్యం, సమాఖ్య స్వభావంగల రిపబ్లిక్‌ను వ్యవస్థాపించింది. ఏడు సంవత్సరాల కాలానికి ఎన్నికయ్యే అధ్యక్షుని నేతృత్వంలో, జాతీయ పార్లమెంట్ (రీస్టాగ్)కు బాధ్యత వహించే ఛాన్సలర్, ఇతర మంత్రివర్గం వుంటుంది. ఫెడరల్ రాష్ట్రాలు ఎన్నుకున్న ప్రతినిధులతో కూడిన, జాతీయ మండలి రూపొందించబడింది. ఉదారవాద నిర్దేశితమైన హక్కులను పొందుపరుస్తూ, ఈ రాజ్యాంగం అభిప్రాయ పార్టీలకు నివేదన (Initiative) అభిప్రాయ సేకరణ, పునరాయనం, భిన్న రాజకీయ పార్టీలకు భిన్న నిష్పత్తిలో ప్రాతినిధ్యం మొదలైన సూత్రాలను నిర్దేశించింది.

అయితే, వీమర్ రిపబ్లిక్ అనేక సమస్యల నెదుర్కొనవలసి వచ్చింది. రాజరిక వాదులు, వామపక్షీయులు గూడా, రిపబ్లిక్‌ను నిరసించారు. వర్సైల్స్ సంధి నిర్ణయించిన నష్ట పరిహారపు మొత్తాలు అన్యాయమైనవనీ, భారమైనవనీ, జర్మన్లు భావించారు. తీవ్రమైన ద్రవ్యోల్బణం, జర్మన్ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలో పడేసింది. నాలుగు మార్కులకు ఒక డాలర్ చొప్పున వున్న మారకపు రేటు దిగజారి, 1921లో, డెబ్బై అయిదు మార్కులకు ఒక డాలర్ అయింది. 1922లో నాలుగు వందల మార్కులకు ఒక డాలర్ కాగా, 1923లో పద్దెనిమిది వేల మార్కులకు ఒక డాలరైంది. అదే సంవత్సరంలో జూలైలో ఒక లక్ష అరవై వేల మార్కులకు ఒక డాలర్, ఆగష్టులో ఒక మిలియన్ మార్కులకు ఒక డాలర్ — ఈ విధంగా ఒక డాలర్‌కు కావలసిన మార్కుల సంఖ్య మిలియన్లలోకి, బిలియన్లలోకి ప్రాకింది.

1920లో సోషలిస్ట్‌లు, కార్మిక సంఘాలు సంఘటితం కావడం వలన, మితవాదులు (Rightists) తలపెట్టిన పథకం (కాప్‌పట్ష్) విఫలమైంది. 1922లో నష్టపరిహారపు మొత్తాల్ని వసూలు చేయడానికిగాను, రూర్‌లోయను ఫ్రాన్స్ ఆక్రమించింది.

అయితే, 1924 నాటికి రిపబ్లిక్ పరిస్థితి కొంచెం మెరుగు పడసాగింది ఫ్రాన్స్ రూర్ ప్రాంతం నుండి ఉపసంహరించుకుంది. డాస్ ప్రణాళిక జర్మనీకి ఆర్థిక స్వేచ్ఛను ప్రతిపాదిస్తూ, ఆర్థిక పునర్నిర్మాణానికిగాను ఎనిమిది వందల మిలియన్ల బంగారు మార్కుల ఋణాన్ని మంజూరు చేసింది. 1925లో కుదిరిన లొకార్నో సంధి, జర్మనీ, ఫ్రాన్స్‌ల మధ్య ఉద్రిక్తతను తగ్గించింది. 1924–28 మధ్యకాలంలో రిపబ్లిక్‌ను సెంట్రిస్ట్‌లు, డెమొక్రాట్లు, సోషలిస్ట్‌లతో కూడిన సంకీర్ణ ప్రభుత్వాలు నిర్వహించాయి.

ప్రష్యాలోని ప్రభువర్గ (జంకర్లు) మద్దతు పొందిన జాతీయవాద పార్టీ మ్యూనిక్‌లో ప్రభుత్వాన్ని హస్తగతం



BRAOU

చేసుకోడానికి ప్రయత్నం చేసింది. (దీనిని 'బీర్ హాల్ పట్ష్' అన్నారు). ఇందులో జనరల్ లుడెన్‌డార్ఫ్, అడాల్ఫ్ హిట్లర్లు పాత్రను నిర్వహించారు. 1925లో ప్రెసిడెంట్ ఎబర్ట్ మరణానంతరం, జాతీయవాద అభ్యర్థి హిండెన్‌బర్గ్, అధ్యక్ష పదవికి ఎన్నికైనాడు. సామ్రాజ్యం పట్లా, ప్రభువర్గం పట్లా, సైన్యం పట్లా, మొగ్గు గలవాడైనప్పటికీ, పదవీ స్వీకార ప్రమాణాన్ని నిలబెట్టుకొని, రిపబ్లిక్‌ను నిలబెట్టాడు. 1932లో రిపబ్లికన్ అభ్యర్థిగా నిలిచి, కమ్యూనిస్ట్ అభ్యర్థి థాల్‌మన్, నాజీ అభ్యర్థి హిట్లర్‌లపై గెలిచి, అధ్యక్షుడైనాడు.

## 20.4 సోషల్ డెమొక్రాట్ల వైఫల్యానికి కారణాలు

వీమర్ రిపబ్లిక్‌లోని డెమొక్రాట్లు, తమ బాధ్యతలేని కొన్ని పరిణామాలు కారణంగా, ప్రజల మద్దతును కోల్పోయినారు. జర్మన్లను రెచ్చగొట్టే విధంగా, వర్సైల్స్ పంధి యుద్ధానికి బాధ్యతంతా వారిపైనే వేసి, నష్ట పరిహారాన్ని విధించింది వీమర్ రిపబ్లిక్ అనివార్య పరిస్థితుల్లో ఆ పంధిని అంగీకరించాల్సి వచ్చింది. అయితే, అట్లా అంగీకరించడం, జర్మన్లను ఆవేశపరచింది. నష్ట పరిహార చెల్లింపుల మూలంగా, జర్మనీ ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యాలతో కల్లోలమైంది. ఈ పరిణామం, డెమొక్రాట్లపై ప్రభావాన్ని చూపింది. చారిత్రక విధి వైపరీత్యాలకూ, ఆర్థిక విపరిణామాలకూ, వారే బాధ్యులైనట్లు కన్పించింది.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. 1919లో నిర్పడిన రాజ్యాంగ చట్టాన్ని వైమర్ రాజ్యాంగమని ఎందుకు పిలిచారు.
2. సోషల్ డెమోక్రాట్‌లు వైఫల్యం చెందడానికిగల ముఖ్య కారణాలను పేర్కొనుము.

B R A O U

## 20.5 1929 ఆర్థిక సంక్షోభం

1929లో వచ్చిన ఆర్థిక సంక్షోభం, ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన పరిణామం. అయితే, అస్థిర ఆర్థిక వ్యవస్థకుతోడు, నష్ట పరిహార చెల్లింపులు, ఆర్థిక పునర్నిర్మాణ సమస్యలు తోడుగావడంతో, జర్మనీ ఎక్కువగా దెబ్బతిన్నది. 1924 తరువాత జర్మనీ తిరిగి కోలుకోవడానికి ముఖ్యాధారం, అమెరికా నుండి వచ్చిన ఋణాలే. అటువంటి స్థితిలో, అమెరికా ఆర్థిక మాంద్యంలో పడటంతో, జర్మనీ పూర్తిగా దెబ్బతినిపోయింది.

పారిశ్రామిక ముడిపదార్థాల సేకరణకు కావల్సిన ధనాన్ని ఆహార ధాన్యాలకు కావల్సిన ధనాన్ని, పారిశ్రామిక ఎగుమతుల ద్వారా సమకూర్చుకుంటూ వచ్చింది, జర్మనీ. అంతర్జాతీయ వాణిజ్యం మందగించడంతో, జర్మనీ ఎగుమతి వ్యాపారం దెబ్బతిన్నది. ఫలితంగా జర్మనీ కర్మాగారాలు నిలిచిపోయి, వేలాది మందికి, ఉద్యోగాలు పోయాయి. 1931 జూలైలో 'బర్మ్‌స్టాటర్', నేషనల్ బ్యాంక్‌లు పడిపోవడంతో, మిగతా బ్యాంక్‌లు గూడా మూతబడ్డాయి. నమోదైన నిరుద్యోగుల సంఖ్య, ఆరు మిలియన్లకు పెరిగింది.

## 20.6 హిండెన్ బర్గ్ – ఛాన్సలర్ బ్రూనింగ్

ఈ పరిస్థితుల్లో, సోషల్ డెమొక్రాట్స్ పక్షానికి చెందిన హెర్మన్ ముల్లర్ చాన్సలర్ పదవికి రాజీనామా ఇచ్చాడు. అప్పుడు అధ్యక్షుడు హిండెన్‌బర్గ్, కాథలిక్ సెంటర్ పార్టీకి చెందిన హెన్రిచ్ బ్రూనింగ్‌ను

ఛాన్సలర్‌గా నియమించాడు. బ్రూనింగ్ నిజాయితీపరుడు నిస్వార్థ ధోరణి గలవాడు. తాను ప్రతిపాదించిన చర్యలకు పార్లమెంట్ ఆమోదం లభించకపోయేసరికి, అత్యవసర శాసనంగా అధ్యక్షుడు ఆ చర్యలను ఆమోదిస్తూ, ఉత్తర్వును జారీ చేయాలని కోరాడు. ఆ ఉత్తర్వును ఉపసంహరించాలని, పార్లమెంట్ కోరింది. ఈ విధంగా ఛాన్సలర్‌కూ, పార్లమెంట్ (రీష్‌స్టాగ్)కూ ఘర్షణ వచ్చింది. ఈ సమస్యా పరిష్కారం కోసం, పార్లమెంట్‌ను రద్దుచేసి, తిరిగి ఎన్నికలు జరపాల్సిందిగా, అధ్యక్షుని కోరాడు, బ్రూనింగ్, హిట్లర్ నిరీక్షిస్తున్నది ఈ సువర్ణావకాశం కోసమే.

## 20.7 అడాల్ఫ్ హిట్లర్ (1889–1945)

### 20.7.1 జీవితం — ఉన్నతి

హిట్లర్ 1889లో ఆస్ట్రియా—జర్మనీ సరిహద్దులో వున్న భ్రానా—ఆన్—ఇన్ అనే పట్టణంలో జన్మించాడు. లంబాక్‌లో వున్న బెనెడిక్టైన్ ఆశ్రమంలో వుంటూ, చర్చి ప్రార్థనలలో పాల్గొంటూ, ఏనాటికైనా మతాచార్యుడు కావాలని ఆశిస్తుండేవాడు. తరువాత లింజ్‌లో, ఉన్నత పాఠశాలలో చదువు సాగించాడు. చదువులో అతనిది మధ్యస్థాయి. కళాకారుడిగా జీవితాన్ని సాగించాలని, వియన్నాలోని లలిత కళా ఎకాడమీలో ప్రవేశానికీ సయత్నించి, విఫలుడైనాడు కొన్ని రోజులు ఏవో చిల్లర పనులు చేసుకుంటూ గడిపాడు. ఈ కాలంలో అతనికి అఖిల జర్మన్ వ్యవస్థా ధోరణి, యూదు వ్యతిరేకత, ఒంటబట్టాయి. ఇదే కాలంలో ప్రజా ఉద్యమం, ప్రచారాల శక్తిని గురించి, అతనికి గట్టి నమ్మకం ఏర్పడింది. సామాన్య జనాన్ని లొంగ దీయడానికి మానసిక వత్తిడి, శారీరక హింస, బాగా ఉప కరిస్తాయని గ్రహించాడు. ఈ అభిప్రాయాలు, నమ్మకాల పైనే, తరువాత కాలంలో అతను రాజకీయ పక్షాన్ని, వ్యూహాన్ని రూపొందించాడు. 1914లో అతను సైన్యంలో చేరాడు. యుద్ధంలో రెండుసార్లు గాయపడ్డాడు. ఒకసారి ద్వితీయ శ్రేణి ఐరన్ క్రాస్‌ను, రెండోసారి కార్పొరల్‌గా ప్రథమశ్రేణి ఐరన్ క్రాస్‌ను, సత్కారంగా పొందాడు. వీమర్ రిపబ్లిక్ కాలంలో, యుద్ధ విరమణ సంధి జరిగినప్పుడు, లక్షలాది మంది జర్మన్లవలె హిట్లర్ కూడా, జర్మనీని సోషల్ డెమొక్రాట్లు వెన్నుపోటు పొడిచారని భావించాడు. ఇదే సమయంలో, రాజకీయాల్లో ప్రవేశించాలని అతను నిర్ణయం తీసుకున్నాడు.

1919లో సైన్యంలోని రాజకీయ వ్యవహారాల విభాగం, హిట్లర్‌ను జర్మన్ కార్మికుల పార్టీ సమావేశానికి, పర్యవేక్షణకై పంపింది. తరువాత ఆ పార్టీలో సభ్యత్వాన్ని తీసుకుని, త్వరలోనే ముఖ్య స్థానాన్ని పొందాడు, హిట్లర్. పార్టీలో ముఖ్య స్థానాన్ని పొందాక, ఒక సమావేశంలో ఇరవై అయిదు అంశాల కార్యక్రమాన్ని ప్రకటించాడు. అందులోని కొన్ని ముఖ్యాంశాలు — బృహత్ జర్మనీ స్థాపన, యూదు వ్యతిరేకత, శ్రమించి సంపాదించని ఆదాయాల రద్దు, ట్రస్ట్‌ల జాతీయాకరణలు.ఒక జెండానుతయారు చేయడం గూడా జరిగింది. ఎర్ర రంగులో వుండే, ఆ జెండాకు, మధ్యలో తెల్లటి ఒక వలయం, ఆ వలయంలో నలుపు రంగులో స్వస్తిక చిహ్నముంటుంది. హిట్లర్ ఉద్దేశంలో ఎరుపు రంగు ఉద్యమ సామాజిక భావనకు సంకేతం; తెలుపు రంగు జాతీయతా భావాన్ని, స్వస్తిక చిహ్నం ఆర్యజాతి శక్తిని సూచిస్తుంది. హెస్, గోరింగ్ రోసెన్ బెర్గ్ మొదలైన ప్రముఖులు చేరడంతో, పార్టీకి బలం చేకూరింది.

1933లో హిట్లర్ తన అనుయాయులతో కలిసి, అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ఒక ప్రయత్నం చేశాడు. (దీనిని బీర్‌హాల్ పట్ష్ అన్నారు). ఈ ప్రయత్నం విఫలమై హిట్లర్ బందీ అయినాడు. జైలులో ఉండగానే తన జీవిత గాథను 'మైన్‌కాంఫ్' ('నా పోరాటం') అనే పేరుతో రచించాడు. అధికార సంగ్రహణ యత్నం విఫలమై, నాయకులందరూ బందీలు కావడంతో, నాజీ పార్టీకి కొంతకాలం గ్రహణం పట్టింది. 1929లో ఆర్థిక మాంద్యం ఏర్పడి, జర్మనీ దుస్థితిలో ఉన్నప్పుడు, నాజీలకు మరొక అవకాశం వచ్చింది.

BRAOU

భిన్న వర్గాల ప్రజలు హిట్లర్‌ను సమర్థించారు — దిగువ మధ్య తరగతివారు, ధనిక వర్తకులు చివరికి భూస్వాములు కూడా. 1928 నుండి నాజీ పార్టీ సంఖ్యలోనూ, బలంలోనూ క్రమంగా పెరగసాగింది.

## 20.7.2 హిట్లర్ అధికారాన్ని చేపట్టడం

1932—33లో జర్మనీలో రాజకీయంగా, అనిశ్చిత స్థితి ఏర్పడింది. బ్రూనింగ్, వాన్ పాపెన్, ష్లీచర్‌లు వరుసగా ఛాన్సలర్‌లయినారు. ఈ పరిస్థితిలో జర్మనీ అధ్యక్షుడు హిండెన్ బర్గ్, సాంప్రదాయిక జాతీయవాదులు చేసిన సూచనను అంగీకరించి, హిట్లర్‌ను ఛాన్సలర్‌గా నియమించాడు.

అయితే, హిట్లర్‌కు మాత్రం జాతీయ వాదులంటే గాఢాభిమానమేమీలేదు. వారిని అతడు అవకాశ భాగస్వాములుగానే పరిగణించాడు. కొద్ది కాలంలోనే అతడు, పోలీస్ బలాన్ని, నాజీ కార్యకర్తల దళాన్ని (స్టార్మ్‌ట్రూప్) ఉపయోగించి, రాజకీయ ప్రత్యర్థులను భయభీతుల్ని చేశాడు. 1933 మార్చి నెలలో జరిగిన ఎన్నికలలో, నాజీలు అధిక సంఖ్యలో స్థానాల్ని గెల్చుకున్నారు. అయితే, వారికి మొత్తం ఓట్లలో 44 శాతం కంటె తక్కువే వచ్చాయి. నాజీలు, జాతీయవారులు కలసి పార్లమెంట్‌లో (రీష్‌స్టాగ్) 340 స్థానాలను సంపాదించారు. అయినా, హిట్లర్ ఆశయ సాఫల్యానికి కావలసిన మూడింట రెండు వంతుల మెజారిటీ రాలేదు.

తనకు నాలుగు సంవత్సరాల కాలానికి విశేష శాసనాధికారాన్ని దత్తం చేసే ఒక తీర్మానాన్ని ('ఎనేబ్లింగ్ యాక్ట్') పార్లమెంట్ ఆమోదించేలా చేయాలని, హిట్లర్ ఉద్దేశం. కాని ఈ తీర్మానానికి మూడింట రెండు వంతుల సభ్యుల ఆమోదం కావాల్సి వచ్చింది.

'ఎనేబ్లింగ్ చట్టం' ఆమోదం పొందడానికి, నాజీలు ఒక గొప్ప నాటకాన్ని ఆడారు. పార్లమెంట్ సమావేశం పాట్స్‌డాంలోని గారిజన్ చర్చిలో ఏర్పాటైంది. ఈ భవనం ప్రష్యా సామ్రాజ్య సంబంధమైన ఘనకార్యాలెన్నింటికో గుర్తుగా నిలిచింది. సమావేశమైన తేదీ మార్చి 21 — పార్లమెంట్ (రీష్‌స్టాగ్) తొలి సమావేశపు వార్షిక దినం. రెండో విశేషమేమంటే, 1871లో సరిగా అదే తేదీన, ప్రష్యా సామ్రాజ్యం ప్రకటించబడింది. దీనికి తోడు, ప్రచార మంత్రి గోబెల్స్, అనేక ప్రచారపుటెత్తులను నిర్వహించాడు. కొందరు సభ్యుల్ని నిర్బంధంలో వుంచడం జరిగింది. మరికొందరు సభ్యుల్ని హాజరవకుండా చేశారు. సమావేశ స్థలంలో, భయం కలిగించే విధంగా, 'గోధుమరంగు చొక్కాల' దళం సమీకరించబడటంతో, మిగతా తంతు అనుకున్న విధంగా ముగిసింది. చట్టాన్ని ఆమోదిస్తూ 441 ఓట్లు రాగా, వ్యతిరేకించిన వారు కేవలం 84 మంది మాత్రమే.

BRAOU

## 20.7.3 నియంతృత్వం

ఆ విధంగా హిట్లర్, సంపూర్ణ నిరంకుశత్వ లక్ష్యంవైపు పురోగమించాడు. ఏప్రియల్ 7న తేదీన, అన్ని రాష్ట్రాలకూ నాజీ గవర్నర్ల నియామకం జరిగింది. వీరికి ప్రభుత్వాధికారుల్ని తొలగించే అధికారమేగాక, రాష్ట్ర సభలైన 'డైట్ల'ను రద్దుచేసే అధికారం గూడా ఇవ్వబడింది. రాష్ట్రాలకు గల ఫెడరల్ అధికారాలు అంతరించసాగాయి. 'రీష్' (సామ్రాజ్య) పునర్నిర్మాణ చట్టం ద్వారా, రాష్ట్రాలకు గల అధికారాలన్నింటిని కేంద్రీకృతం చేయడంతో, రాష్ట్రాలు కేవలం 'మూడో సామ్రాజ్యపు' పరిపాలనా విభాగాలుగా మాత్రమే నిలిచాయి. నాజీయేతర రాజకీయపక్షాలు రద్దుకావడమో, అణచివేయబడటమో జరిగింది. జాతీయ సామ్య వాద జర్మన్ కార్మికపక్షం ఒక్కటే, జర్మనీలోని రాజకీయపార్టీ అని, చట్టరీత్యా ప్రకటించడం జరిగింది.

తరువాత హిట్లర్ తన దృష్టిని, కార్మిక సంఘాల వైపు సారించాడు. ప్రభుత్వం మే ఒకటో తేదీని, జాతీయ సెలవు దినంగా ప్రకటించి, ఆ దినాన్ని చాలా ఆడంబరంగా నిర్వహించింది. 'పనినీ, కార్మికుణ్ణీ గౌరవించాలి'

అనే వివాదాన్ని ప్రకటించింది, ప్రభుత్వం. కానీ, మే రెండో తేదీన్నే, కార్మిక సంఘాల కార్యాలయాల్ని, నిధుల్ని, స్వాధీనం చేసుకొని, నాయకుల్ని నిర్బంధంలోకి తీసుకుంది, ప్రభుత్వం. సమ్మెల్ని నిషేధించడం జరిగింది.

కొంత కాలంపాటు, నాజీ దళాలైన "స్టార్మ్ ట్రూపర్లు" (స్టుర్మాబ్ టేలింగ్, లేక ఎస్.ఏ) ప్రజా జీవితంలో తమ చర్యలతో భయభ్రాంతులను, ఉద్రిక్తతలనూ సృష్టించారు. ఆ దళాల్ని అదే విధంగా కొనసాగిస్తే, రాగల ప్రమాదాల్ని గుర్తించిన హిట్లర్, 'స్టార్మ్ ట్రూపర్ల'ను నష్టం చేయాలని నిర్ణయించాడు. అయితే, ఆ దళానికి నాయకుడైన రోహమ్ (Roehm), మరి కొందరు కలిసి, హిట్లర్‌ను ఎదిరించాలని నిశ్చయించుకున్నారు. వెంటనే హిట్లర్, పార్టీ రక్షక దళంతో (షుట్జ స్టాఫీన్, లేక ఎస్.ఎస్.) గోరింగ్ తన పోలీసులతో దాడిచేసి 150 మంది 'స్టార్మ్ ట్రూపర్ల' నాయకులను తుద ముట్టించారు. జూన్ 30 నాటి ఆ రక్తమయ వారాంతం నాడు హతులైన వారిలో, 'స్టార్మ్ ట్రూపర్ల' ముఖ్యాధినేత, రోహమ్, జనరల్ షీషర్, జనరల్ వాన్ బ్రెడోవ్, స్ట్రాసర్ ప్రభృతులున్నారు. హిట్లర్‌ను వ్యతిరేకించిన వారు, విషయాల్ని ఎక్కువగా గ్రహించినవారు, తాము చేసిన పనులకూ తమకు తెలిసిన విషయాలకూ పరిహారంగా ప్రాణాల్ని పణంగా చెల్లించాల్సి వచ్చింది. హిట్లర్ అధికారారోహణకు తోడ్పడిన "స్టార్మ్ ట్రూపర్ల" దళాన్ని నిర్మూలించడం జరిగింది.

## 20.7.4 ఫ్యూరర్‌గా హిట్లర్

1934 ఆగస్ట్ రెండో తేదీన అధ్యక్షుడు హిండెన్‌బర్గ్ మరణించాడు. ఆయన మరణానంతరం, అధ్యక్ష పదవిని రద్దు చేయడం జరిగింది. హిట్లర్ రాజ్యాధినేత సర్వ సైన్యాధికారీ అయినాడు. ఫ్యూరర్‌గా 'రీచ్ (సామ్రాజ్య) ఛాన్సలర్‌గా కావడంలో, హిట్లర్‌కు తోడ్పడిన వారిలో ముఖ్యంగా చెప్పుకోదగిన వ్యక్తులు, హిండెన్‌బర్గ్ కుమారుడైన ఆస్కార్ వాన్ హిండెన్‌బర్గ్, వాన్‌పాపెన్‌లు.

## 20.7.5 అఖిల జర్మనీ భావన — యూదు వ్యతిరేకత

హిట్లర్ వ్యక్తిత్వంలోని రెండు ముఖ్యాంశాలు, అఖిల జర్మనీ భావన, యూదు వ్యతిరేక ధోరణి ప్రారంభంలో హిట్లర్ అభిమానించిన అఖిల జర్మన్ జాతీయవాద పార్టీలో ఇవి ముఖ్య సూత్రాలు అయితే, యూదు వ్యతిరేకత ఆ నవిలో విద్యార్థి దశలోనే రూపొందింది. వియన్నాలో అతను చదివిన యూదు వ్యతిరేకత సాహిత్యం, ఆ ధోరణిని దృఢ పరచింది. వ్యభిచారం, బానిస వ్యాపారం మొదలైన దురాచారాలన్నింటికీ, యూదులే మూల కారణమనే అభిప్రాయం అతనిలో కలిగింది. దాంతో, వారి పట్ల అతనిలో అసహ్యత పెరిగిపోయింది. ప్రజా జీవనంలో అన్ని రంగాలలోనూ, యూదులను నిరివేయడం జరిగింది. 'ఎస్.ఎ.,' 'ఎస్.ఎస్.' దళాల కార్యకర్తలు యూదుల వస్తు ధనాల్ని చేతికందినదల్లా హరించి వేశారు. అనేకమంది యూదుల్ని, ఊడిగపు పనులు చేయడానికి నియమించారు. ధనికులైన యూదులు, తమ దుకాణాలన్నీ, కర్మాగారాల్ని, తదితర వ్యాపార సంస్థల్నీ నాజీలకు విక్రయించి, దేశం నుంచి బైటపడే మార్గం చూసుకున్నారు. యూదులను దేశం విడిచిపోయేందుకు అనుమతించడానికి, వలస వ్యవహారాల కార్యాలయ మొకటి నెలకొల్పడం జరిగింది. ఈ కార్యాలయం, యూదుల్ని తుదముట్టించే సంస్థగా మారింది. చివరకు లలిత కళలు, సారస్వతం యిత్యాది రంగాల్లో కూడా, యూదులను వదలి పెట్టలేదు. యూదు రచయితలు, నాటక కర్తలు వ్రాసిన గ్రంథాలు నిషిద్ధాలైనాయి. యూదులు దర్శకత్వం వహించిన నాటకాలూ, మెండెల్సాన్, పాల్ హిండెమిత్‌ల సంగీతమూ, నిషేధానికి గురైనాయి. 'మూడో సామ్రాజ్యపు' అనంతర దశలో, లెక్క లేనంత మంది యూదులను నిర్దాక్షిణ్యంగా చంపివేయడం జరిగింది.

## 20.7.6 చర్చితో (Church) సంబంధాలు

నాజీ ప్రభుత్వం వాటికన్‌తో ఒక ఒప్పందానికి వచ్చి, తదనుసార్యం, చర్చి, మత సంబంధమైన వ్యవహారాలలో,

BRAOU

కాథలిక్కులకు స్వేచ్ఛనిచ్చింది. ఇది జరిగిన కొద్ది నెలలలోగానే, కాథలిక్ చర్చి ఏవగించుకునే 'సంతాన నిరోధ' చట్టాన్ని చేయటం జరిగింది. జాతి గురించి, నాజీ సిద్ధాంతాల్ని సమర్థించే "జర్మన్ క్రైస్తవ మత విశ్వాస ఉద్యమం" అనే సంఘాన్నొకదాన్ని, హిట్లర్ సన్నిహిత అనుయాయి, లడ్విగ్ మ్యూలర్ స్థాపించాడు. దీనికి వ్యతిరేకంగా, నిమోల్లర్ 'కన్‌ఫెషనల్ చర్చి' అనే సంఘాన్ని స్థాపించి, నాజీ సిద్ధాంతాల్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఈ రెండు సంఘాలలో దేనినీ సమర్థించని జర్మన్ క్రైస్తవులు, చర్చి విషయాలలో హిట్లర్ జోక్యాన్ని అంగీకరించారు. ఈ పరిస్థితులనదునుగా చేసుకొని, హిట్లర్ తన అనుయాయి మ్యూలర్‌ను, సామ్రాజ్యపు బిషప్‌గా ఎన్నికయ్యేలా చేశాడు. తద్వారా, 'ఒకే జాతి, ఒకే సామ్రాజ్యం, ఒకే మతం' అనే తన ఆదర్శం సిద్ధించాలని, హిట్లర్ ఉద్దేశించాడు. చర్చి, ప్రభుత్వం పట్ల విధేయంగా వుండాలని, క్రైస్తవంలోకి మారిన యూదులను వెలివేయాలని, అతని కోరిక. యూదు వ్యతిరేకతనూ, నాజీ జాత్యున్మాదాన్ని, కన్‌ఫెషనల్ చర్చి ఎదురించగా, వందలాది మంది పాస్టర్లను నిర్బంధించి, ప్రవాస శిబిరాలకు పంపించింది, నాజీ ప్రభుత్వం. 1938లో నాజీలు హింసాయుత చర్యలతో భయపెట్టి, ప్రొటెస్టంట్ మతాచార్యులచే 'ఫ్యూరర్' పట్ల విధేయత కలిగి వుంటామనే ప్రమాణాన్ని చేయించారు.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1. ట్రేడ్ యూనియన్ల పట్ల హిట్లర్ విధానమెట్టిది?
2. హిట్లర్ విధానాలు ఆధారపడిన, రెండు ముఖ్యమైన మౌలిక సిద్ధాంతలెవ్వి.

## 20.8 సంగ్రహంగా

BRAOU

1. మొదటి ప్రపంచ యుద్ధానంతరం అనేక ఐరోపా రాజ్యాల్లో జర్మనీ, ఇటలీ, రష్యా, పోలెండ్, యుగొస్లావియా, చెకొస్లొవేకియా, రుమేనియాల్లో నియంతృత్వ శక్తులు విజృంభించి, అధికారాన్ని చేపట్టాయి.
2. 1918లో జర్మనీ రిపబ్లిక్ ఏర్పడింది. తర్వాత వైమార్ రాజ్యాంగా చట్టం రూపొందింది. రాజ్యాంగంలో 'రిష్‌టాగ్' పేరున, జాతీయ శాసన భావ రూపకల్పన చేశారు.
3. సోషల్ డెమొక్రాట్‌ల వైఫల్యాలు, హిట్లర్ విజృంభించటానికి దారితీశాయి.
4. హిట్లర్ అనేక అక్రమ మార్గాలనవలంభించుట ద్వారా అధికారాన్ని వశపరుచుకున్నారు. చివరకు 1914లో సర్వ సైన్యాధ్యక్షుడు — రాజ్యాధినేతగా (ఫ్యూరర్) అధికారాన్ని చేపట్టాడు.
5. అఖిల జర్మన్ల ఐక్యత, యూదుల పట్ల శతృత్వ భావన అనే ఈ రెండు మౌలిక సిద్ధాంతాలపై, హిట్లర్ విధానాలు ఆధారపడ్డాయి.

## 20.9 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

I. 1. ఎందుకనగా అది వైమార్ వద్ద రూపొందించబడింది.
   2. యుద్ధానంతరం జర్మనీలో ఏర్పడ్డ అన్ని వైషమ్య పరిస్థితులను సోషల్ డెమొక్రాట్లేబాధ్యులను భావన ప్రజల్లో వ్యాపించుటయే, వారి వైఫల్యానికి ముఖ్య కారణము.

II. 1. హిట్లర్ ట్రేడ్ యూనియన్లను (కార్మిక సంఘాలను) వ్యతిరేకించెను. అతడు సమ్మెలను నిషేధించెను. కార్మికోద్యమాలనణచివేసెను.

2. అఖిల జర్మన్ల ఐక్యత — యూదుల పట్ల వ్యతిరేకత.

## 20.10 పరీక్ష — నమూనా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. మొదటి ప్రపంచ యుద్ధానంతరం, మధ్య పశ్చిమ యూరోపులో ప్రజాస్వామ్యం పనితీరును పరిశీలించుము.
2. వీమర్ రిపబ్లిక్‌ను గూర్చి వ్రాయండి.
3. అడాల్ఫ్ హిట్లర్ జీవితం, ఉన్నతిని వివరించుము.
4. నాజీ సిద్ధాంతంలోని ముఖ్యాంశాలేవి?

II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. వీమర్ రిపబ్లిక్ మౌలిక లక్షణాలేవి?
2. హిట్లర్ అధికారాన్ని ఎలా చేజిక్కించుకున్నాడు?
3. హిట్లర్ నిరంకుశాధికారాలను పొందిన మార్గాలను, పద్ధతులను, పరిశీలించుము.
4. 'అఖిల జర్మనీ', యూదు వ్యతిరేక భావనలను విశదీకరించండి.

## 20.11 పదకోశం

ఫ్యూరర్ : జర్మనీ రాజ్యాధినేతగా, 'నాయకుడు' అనే అర్థాన్నిచ్చే, హిట్లర్ వహించిన బిరుదు.
పట్ష్ : కుట్ర లేక తిరుగుబాటు

## 20.12 ఉపయుక్త గ్రంథాలు


1. *Grant and Temperley* : *Europe in the 19th and 20th centuries.*
2. *Hazen C.D.* : *Modern Europe upto 1945.*
3. *Hayes C.J.H.* : *Contemporary Europe since 1870.*
4. *James Joll,* : *Europe since 1870 – An International History.*
5. *John and Gwenneth stakes* : *Europe and the modern world 1870 – 1983.*
6. *Lipson, E* : *Europe between the two world wars.*
7. *Thompson . David* : *Europe since* Nepolean


— వి.ఎస్.నరసింహారావ్.

BRAOU

# పాఠం: 21 – ఇటలీలో ఫాసిజం – బెనిటోముస్సోలిని

విషయసూచిక

21.0 లక్ష్యాలు
21.1 పరిచయం
21.2 ఇటలీ నిరాశనిస్పృహలు
21.3 ఆర్థిక సమస్యలు
21.4 రాజకీయ అస్థిరత
21.5 బెనిటోముస్సోలిని (1883 1945) జీవితం – ఉన్నతి
21.6 ఫాసిస్టులు – అధికారాన్ని సాధించటం
21.7 ఫాసిస్టుల భీతావహ చర్యలు
21.8 రాజ్యాంగ యంత్రాంగం – పార్టీలపై ఫాసిస్టుల నియంత్రణ
21.9 ఫాసిస్ట్ సిద్ధాంతాలు
21.10 కార్పొరేటివ్ రాజ్యం
21.11 కంకార్డట్ – పోపుతో ఒప్పందం
21.12 సామ్రాజ్యవాదం
21.13 సంగ్రహంగా
21.14 మీ అవగాహన పరీక్షించుకోండి
21.15 పరీక్ష – నమూనా ప్రశ్నలు
21.16 ఉపయుక్త గ్రంథాలు

BRAOU

## 21.0. లక్ష్యాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు:

1. ఇటలీలో ఫాసిజం అభివృద్ధి చెందడానికి తోడ్పడ్డ పరిస్థితులను విశ్లేషించాలి
2. ముస్సోలిని జీవిత సంగ్రహం, అతడు సాధించిన విజయాలను వివరించాలి
3. ఫాసిస్ట్ విధాన మౌలిక సిద్ధాంతాలను వివరించాలి

## 21.1. పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఇటలీలో బెనిటో ముస్సోలిని నాయకత్వంలో ఫాసిజం ఆవిర్భవించడం, ఆకర్షణీయమై, బోధనాత్మకమైన కథగా, చదువతగింది – ఈ పాఠంలో ఇటలీ యందు ఫాసిజం ఆవిర్భవించడాన్ని వివరించడం జరిగింది. అదేవిధంగా ఇటలీలో ఫాసిజం ఉద్భవించడానికి కృషి చేసిన ప్రధాన శిల్పి ముస్సోలిని జీవిత సంగ్రహం, అతడు అవలంబించిన విధానాలు, సాధించిన ఘన కార్యాలు కూడా చర్చించారు.

## 21.2. ఇటలీ నిరాశ నిస్పృహ

మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభమయ్యే నాటికి ఇటలీ, ఆస్ట్రియా, జర్మనీలతో ప్రతిపక్ష కూటమిలో ముడిపడి ఉంది. యుద్ధం మొదలైనాక మాత్రం అది ఆత్మరక్షణ కోసం చేసే యుద్ధం కాదనే నెపంపై, తటస్థంగా ఉండిపోయింది ఇటలీ. 1915లో మిత్రదేశాలతో కలిసి, లండన్‌లో ఒక రహస్య సంధిని చేసుకుంది. ఈ సంధి ద్వారా, మిత్రదేశాలు యుద్ధవ్యయానికై ఇటలీకి సాయం చేయడమేగాక, యుద్ధానంతరం జరిగే సంపకాలలో ఇటలీకి కూడా భాగం పెట్టడం జరుగుతుందని వాగ్దానం చేశాయి. యుద్ధంలో జయం సాధించిన తరువాత ఇటలీకి ఇస్తామని మిత్రదేశాలు వాగ్దానం చేసిన ప్రాంతాలు, ట్రెంటినో, దక్షిణ టైరాల్, ఇస్ట్రియా, ట్రియెస్టేనగరం, ఏడ్రియాటిక్ సముద్రంలోని డాల్మేషియన్ దీవులు. టర్కీని విభజించడం జరిగే పక్షంలో, ఇటలీ ఆసియా మైనర్‌లోని ఆదాలియా ఇవ్వడం జరుగుతుందని మిత్రదేశాలు మాట ఇచ్చాయి. ఇటలీ యుద్ధంలో ప్రవేశించడం వల్ల, మిత్రదేశాలకు వారు ఆశించినంత ప్రయోజనం ఒనగూరి ఉండకపోవచ్చు; కానీ, ఇటలీకి మాత్రం పెద్దఎత్తున జననష్టం, ధననష్టం జరిగింది. ఏడులక్షల సైనికుల్ని, పన్నెండు మిలియన్ల డాలర్లనూ, ఇటలీ నష్టపోయింది. ఇంత కష్టనష్టాలకు గురైనా, ఇటలీకి సముచితమైన ప్రతిఫలం లభించలేదు. వర్సైల్స్ సంధి ఇటలీకి తీవ్రమైన ఆశాభంగాన్ని కలుగజేసింది. ఉత్తర సరిహద్దు బ్రెన్నర్ కనుమకు విస్తరించింది గానీ, ఏడ్రియాటిక్ ప్రాంతంలో ఇటలీకి లభించింది బహుస్వల్పం. డాల్మేషియన్ ప్రాంతంలో లగోస్టాదీవులు, జారీ అనే తీరనగరం మాత్రమే ఇటలీకి లభించాయి. ఇంకా దక్షిణంగా చూస్తే, ఆల్బేనియాలోని వలోనా రేవు లభిస్తుందని ఇటలీ ఆశించింది గానీ, అది దొరకలేదు. ఎంతగానో కోరుకున్న ఫ్యూమ్ కూడా ఇటలీకి లభించలేదు. లండన్ సంధిలో చేసిన వాగ్దానాల్ని, మిత్రదేశాలు నెరవేర్చలేదు. అందువల్ల, ఇటలీ అసంతృప్తి నిరాశకు గురికావడం సహజమే. ఎంత కష్టనష్టాలను భరించినా, ఇటలీ "మధ్యధరా సముద్రపు బందీ"గానే ఉండిపోయింది.

BRAOU

## 21.3. ఆర్థిక సమస్యలు

యుద్ధానంతరం ఇటలీలోని పరిస్థితులు కూడా నికృష్టంగా తయారైనాయి. పెరుగుతుండిన ద్రవ్యోల్బణానికి తోడు, నిరుద్యోగం; ఈ రెంటికి తోడు, మాజీ సైనికుల సమస్య. అంతర్జాతీయ వ్యాపారంలో తగ్గుదల, అత్యవసర వస్తువుల కొరత, పారిశ్రామిక అశాంతి, వీటన్నిటితో సతమతమైంది ఇటలీ. పంటలు తగ్గిపోవడంతో, రేషన్ పద్ధతిలో ఆహార పంపిణీ జరగాల్సి వచ్చింది. అటు పరిశ్రమలు, ఇటు వ్యవసాయం, రెండూ శ్రామికుల కొరత మూలంగా దెబ్బతిన్నాయి. 1917లో ట్యూరిన్ నగరంలో సమ్మెలు జరిగాయి. వ్యవసాయ శ్రామికులకూ, భూకామందులకూ మధ్య, నిరంతర సంఘర్షణ జరిగింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లలోని ఇటాలియన్లు, ఇండ్లకు పంపే ధనం కూడా ఆయా ప్రభుత్వాలు చేసిన శాసనాల ఫలితంగా ఆగిపోయింది. ఆ దేశాలు తమ దేశాలకు ఇటలీ నుండి వలస రావడాన్ని నిరోధించే శాసనాలను చేయసాగాయి. అంతకు పూర్వం అమెరికా ప్రాంతాలకు సంవత్సరానికి ఐదు లక్షల మంది వరకు వలసపోయేవారు. ఆ అవకాశం కాస్తా తొలగిపోవడంతో, అదనమైన జనాభాను తరలించడానికి, ఇతర ప్రాంతాలకై వెదుకసాగింది ఇటలీ.

## 21.4. రాజకీయ అస్థిరత

యుద్ధానంతరం రాజకీయ పరిస్థితులు కూడా నికృష్టంగానే తయారైనాయి. సోషల్ డెమోక్రాట్లు, కాథలిక్

పార్టీ సంఖ్య పెరుగగా, లిబరల్ ప్రభుత్వం అతిస్వల్పమైన మెజారిటీతో నిలిచి ఉంది. అందువల్ల, ప్రభుత్వంపై ఒత్తిడి అధికమైంది. మిత్రదేశాల వాగ్దానం చేసిన ప్రాంతాల్ని సంపాదించనందుకు, మితవాదపక్షం, ప్రభుత్వాన్ని విమర్శించింది. బోల్షివిక్ ప్రభావానికి లోనైన వామపక్షం, సమ్మెలు, అలజడులను నిర్వహించసాగింది. ఫ్యాక్టరీల నుండి యజమానులను తరిమివేయడం జరిగింది. ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేయలేక పోయింది. మూడు సంవత్సరాల స్వల్పకాలంలోనే, ఆరు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

1920 నాటికి, ఇటలీ మనుగడ కొనసాగాలంటే, ఎంతో పటిష్టమైన నాయకుడు రావాల్సిన అవసరమేర్పడింది. దేశంలోని రాజకీయ అస్థిరత వల్ల, అరాచకత, ఆర్థిక సంక్షోభం తలెత్తాయి. ఇటువంటి పరిస్థితుల్లో, బెనిటో ముస్సోలిని రంగం మీద అవతరించి, తన వాగ్ధాటితో ప్రజలను ఉత్తేజపరచి, అధికారాన్ని చేపట్టాడు.

## 21.5. బెనిటో ముస్సోలిని (1883–1945) జీవితం, ఉన్నతి

ముస్సోలిని 1883 సార్డినియాలో ఒక కమ్మరి కుటుంబంలో జన్మించాడు. యువకుడుగా ఉన్నప్పుడు, సోషలిస్టు కార్యకర్తగా, పార్టీపత్రిక 'అవాంటె'ను నడిపేవాడు, రష్యాతో యుద్ధం మొదలు కాగానే, జర్మనీలోని సోషలిస్టులు సైనిక పద్దులను ఆమోదించడం గమనించి దేశభక్తి రాజకీయ సిద్ధాంతం కన్నా ముఖ్యమైన సూత్రమని గ్రహించాడు. ఆ వెంటనే, సోషలిస్టు పార్టీని వదలి, యుద్ధ ప్రకటనను సమర్థించి, ఇటాలియన్ సైన్యంలో చేరాడు. యుద్ధంలో గాయపడి వచ్చాక, 'ఇల్ పొలాయిడ్ ఇటలీ' అనే పత్రికను ప్రచురించసాగాడు. యుద్ధానంతరం, రాజకీయాలలో ప్రవేశించి, ఫాసిస్టు పార్టీని ప్రారంభించాడు. తొలుత ఈ పార్టీలో నూటయాభై మంది మాజీ సైనికులు మాత్రమే ఉండేవారు. ఈ పేరు 'ఫాసియో' అనే పదం నుంచి వచ్చినది 'ఫాసియో' అనేది రోమన్ సామ్రాజ్యంలోని న్యాయాధికారుల లాంఛనంగా ఉండేది. దీనినేపార్టీ గుర్తుగా స్వీకరించడం జరిగింది. ఫాసిస్టు పార్టీ, క్రమశిక్షణ, భక్తి అనే సూత్రాలకు ముఖ్య స్థానాన్నిచ్చింది. క్రమంగా ఫాసిస్టు పార్టీ సభ్యుల సంఖ్య పెరిగింది. ఫాసిస్టులు నల్లటి చొక్కాలను ధరించేవారు. ప్రాచీన రోమన్‌ల శైలిలో అభివాదం చేసేవారు. తమ రాజకీయ ప్రత్యర్థులను వీరు బాగా వేధించేవారు.

ముస్సోలిని మంచివక్త. అతని ఉపన్యాసాలు ప్రజలను ముగ్ధులను చేసేవి. సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఇస్తానని, ఇటాలియన్ ఆర్థిక వ్యవస్థను చక్కబరుస్తానని, శాంతి భద్రతలను పునరుద్ధరిస్తానని, అవినీతిని అంతమొందిస్తానని, పుష్కలంగా వాగ్దానాలు చేశాడు.

నిరుద్యోగులైన యువకులు, మాజీ సైనికులు, భూస్వాములు చాలామంది, ఫాసిస్టు పార్టీలో చేరారు. పార్టీ కమ్యూనిస్టు వ్యతిరేకతను చూసి, చాలా మంది పెట్టుబడిదారులు కూడా అందులో చేరారు. అమిత త్వరితగతిన, పార్టీ సంఖ్యా బలం పెరిగింది. 1921 నాటికి ఐదు లక్షల మంది సభ్యులు పార్టీలో చేరారు. వారి సంఖ్యాబలం వృద్ధిచెందిన కొద్దీ, సోషలిస్టులకూ వారికీ మధ్య సంఘర్షణలు పెరిగిపోయాయి.

## 21.6 ఫాసిస్టులు అధికారాన్ని సాధించడం

1920లో ఇటాలియన్ వామపక్షీయులు, విప్లవాన్ని తేవాలని యత్నించారు. ఫ్యాక్టరీల నుండి యజమానులను తరిమి, కార్మిక సోవియట్లను స్థాపించారు. భూస్వాముల క్షేత్రాలను కూడా వారాక్రమించారు. గియొలిట్టీ ప్రభుత్వం, వారిని అణచలేక పోయింది. ఏప్రియల్ 1921లో, పార్లమెంటు రద్దయి, ఎన్నికలు జరిగాయి. ఎన్నికలలో ఉదారవాదులు ఎక్కువ సంఖ్యలో విజయాన్ని సాధించినప్పటికీ, వారిలో ఐక్యత



BRAOU

లేకపోయింది. ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం బలహీనమైనది. 1922లో ఇటలీలో ఒక సమ్మె జరిగింది. ఈ సమ్మె కాలంలో ఫాసిస్టులు, మిలాన్, జినోవా, లెఘార్న్ నగరాలలో ప్రాబల్యాన్ని సంపాదించారు. మిలాన్‌లో సోషలిస్టులను నగరం నుంచి తరిమివేసి, పెట్టుబడిదారుల, భూస్వాముల సానుభూతిని సంపాదించారు. 1922లో ముస్సోలినీ, అధికారాన్ని తనకప్పగించకపోతే, రోమ్‌నగరంపై దాడిచేస్తానని బెదిరించాడు. దాదాపు ముప్పయి వేల మంది ఫాసిస్టులు రోమ్‌నగరంలోనికి ప్రవేశించి, కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకొన్నారు. ముస్సోలినీకి, భూస్వాములు, పెట్టుబడిదారులతో బాటు, ఉద్యోగ బృందం మద్దతు కూడా ఉంది. చర్చి పట్ల గౌరవం, రాజుపట్ల విధేయత ప్రకటించాడు కూడా దాంతో, అక్టోబర్ 30 నాడు, రాజు మూడవ విక్టర్ ఇమ్మాన్యువల్, ముస్సోలినీని ప్రధానిగా నియమించారు. 'ఛాంబర్ ఆఫ్ డెప్యూటీస్' అనే సభలోని ఫాసిస్టేతర సభ్యులు కూడా ముస్సోలినీకి ఒక సంవత్సరం పాటు నిరంకుశ అధికారాన్ని ఇచ్చివేశారు.

ఒకసారి అధికారంలోకి వచ్చాక, ఫాసిస్టులు గట్టిపడటానికి చేయగలిగిందంతా చేశారు. 'ఛాంబర్ ఆఫ్ డెప్యూటీస్' అధికారాన్ని పూర్తిగా తగ్గించడంతో, 1928 నాటికి అది నామమాత్రంగా మిగిలింది. 1938 వరకు అది పేరుకు మాత్రమే కొనసాగింది. ప్రజల మనోభావాలను గ్రహించి, రాజుయొక్క నామమాత్రపు ఆధిక్యతను కొనసాగనిచ్చాడు ముస్సోలినీ.

## 21.7. ఫాసిస్ట్‌ల భీతావహ చర్యలు

ప్రభుత్వంలోని ముఖ్యస్థానాల్లో, ఫాసిస్టులను నింపివేయడం జరిగింది. ఫాసిస్టు పార్టీకి ప్రజాభిమానాన్ని సంపాదించడానికి, ఉధృత ప్రచారం సాగింది. ప్రతిపక్ష పార్టీలను అణచివేయడం జరిగింది. వ్యతిరేకించిన వారిని, ఆముదం త్రాగించడం మొదలైన దుశ్చర్యలకు గురిచేసేవారు. కొందరిని, అననుకూల వాతావరణం గల లిపారిన్ దీవులకు, ప్రవాస శిక్షవేసి పంపారు. 1924లో సోషలిస్టు నాయకుడు 'ఫాసిస్ట్‌ల బండారం' (The Fascists Exposed) అనే గ్రంథాన్ని ప్రచురిస్తే, అతన్ని హత్యచేశారు. మాట్టియోట్టి హత్యతో ఉదారవాదం క్షీణించిపోయింది.

B R A O U

## 21.8. రాజ్యాంగ యంత్రాంగం పార్టీలపై ఫాసిస్ట్‌ల నియంత్రణ

పార్లమెంటులో చేసిన వివిధ చట్టాల ద్వారా ఫాసిస్టేతర రాజకీయ పార్టీలు నిషేధానికి గురైనాయి. సెన్సార్ నిబంధనలను కఠినతరం చేశారు. ఏ మాత్రం విద్రోహశక్తి కన్పించినా, త్వరితంగా దానిని అంతమొందించారు. ముస్సోలినీపై నాలుగోసారి హత్యాయత్నం జరిగాక, సోషలిస్టు, కమ్యూనిస్టు, రిపబ్లికన్ పార్టీలను 'జాతివ్యతిరేక పక్షాలు'గా ప్రకటించి, అణచివేయడం జరిగింది. రహస్య సమాజాలపై నిషేధశాసనాలను చేయడం జరిగింది. 1928 నుండి "ఛాంబర్ ఆఫ్ డెప్యూటీస్" నామమాత్ర సంస్థగా పరిణమించింది. ఎంపిక చేసిన కొద్దిమంది ఫాసిస్టులలో, ఎవర్నో ఒకర్ని ఎన్నుకునే వరకే ఎన్నికలు పరిమితమైనాయి. ప్రధానిగా, పార్టీ అధినేత (డ్యూస్)గా, ముస్సోలినీ అధికారాలన్నింటినీ తన చేతిలో కేంద్రీకరించుకున్నాడు. పార్లమెంటును, రాజ్యాంగబద్ధ రాజరిక వ్యవస్థను ప్రదర్శనకై ఉంచినా, నిజమైన అధికారాన్ని చెలాయించింది, ఫాసిస్టు పార్టీయే ప్రాంతీయ, రాష్ట్రస్థాయిలలో, రష్యన్ కమ్యూనిస్టు పార్టీ పద్ధతిలో, వ్యవస్థీకృతం అయిన పార్టీలో, అధికారాలన్నీ గ్రాండ్ కౌన్సిల్ అనే ఉన్నత సంస్థకు ఇవ్వబడ్డాయి. ఈ సంస్థకు అధ్యక్షుడైన ముస్సోలినీ, ప్రభుత్వంలోని అన్ని శాఖలపైనా, పార్టీకి చెందిన దళాలపైనా, సంపూర్ణాధికారాన్ని చెలాయించేవాడు.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

1. ఇటలీలలో మొదటి ప్రపంచ యుద్ధానంతరం, ఫాసిజం అభివృద్ధి చెందడానికి తోడ్పడిన పరిస్థితులను విపులీకరించండి.
2. ముస్సోలినీ ఇటలీ యందు రాచరికాన్ని ఎందుకు రద్దుచేయలేదు

## 21.9. ఫాసిస్ట్ సిద్ధాంతాలు

చరిత్రకారుడు హెచ్.ఎ.ఎల్.ఫిషర్, ఫాసిస్ట్ పార్టీని కాథలిక్ ధోరణిగలది గానూ జాతీయతా స్వభావం గలదిగానూ, స్త్రీ వ్యతిరేక, ఉదారవాద వ్యతిరేకమైనదిగానూ, చిత్రించాడు. ఫాసిస్ట్ పార్టీ ఒక రాజకీయ సంస్థకాదనీ, ఇటలీని ప్రగతి విముఖ మితవాదుల బారినుండి, వామపక్ష అతివాదుల బారినుండి, ఇటలీని రక్షించాలని మాత్రమే తాను దానిని రూపొందించాననీ, ముస్సోలినీ చెప్పాడు. ఫాసిస్ట్‌ల ప్రధాన లక్ష్యం. ఇటాలియన్‌ల భౌతిక, ఆధ్యాత్మిక ఉన్నతి ఒక్కటే.

ఫాసిస్ట్ పార్టీ ఉద్దేశంలో, వ్యక్తి రాజ్యానికి లొంగి ఉండాలి. అధికారమంతా, రాజ్యానికే ఉండాలి రాజ్యానికి అతీతంగా గానీ, వ్యతిరేకంగా గానీ ఉన్న అంశమూలేదు. అధికారమూ లేదు. కమ్యూనిజం, నాజీజంల వలెనే ఫాసిజం గూడా సంపూర్ణాధికారాలను చెలాయించే సంస్థ ఫాసిజంలోని మరొక లక్షణం. అది ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తుంది. ప్రజాస్వామ్యమే ఇటలీ ఇబ్బందులన్నింటికీ మూలహేతువని, ఫాసిస్టులు భావించేవారు. శక్తి సామర్థ్యాలు గల కొద్దిమంది పాలనలోనే, ఇటలీ ప్రయోజనాలు సిద్ధిస్తాయని వారు భావించే వారు.

ఫాసిజం సామ్యవాదాన్ని తీవ్రంగానూ వ్యతిరేకిస్తుంది. వ్యక్తుల ఆస్తి హక్కులను గౌరవించినా, విదేశీ వాణిజ్యాన్ని మాత్రం రాజ్యమే చేపడుతుంది. కార్మిక సంఘాలపై నియమనిబంధనలను విధించి, రాజ్య నియంత్రణలోకి తేవడం జరుగుతుంది. కార్మికుల జీవితాలను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. సమ్మెలూ, లాకౌట్లు నిషిద్ధాలు

నాజీల వలె ఫాసిస్టులు కూడా శాంతివాద వ్యతిరేకులు. యుద్ధం చేయడం మానవుని స్వాభావిక చర్య అని అభివర్ణించాడు. ముస్సోలినీ యుద్ధంలో ఎన్నో మంచి అంశాలున్నాయని కీర్తించాడు. ఈ యుద్ధప్రీతి ఫలితమే ఇటాలియన్ సామ్రాజ్యవాదం.

## 21.10. కార్పొరేటివ్ రాజ్యం

ఇటలీ పాత ఉదారవాద రాజ్యస్థానంలో "కార్పొరేటివ్ రాజ్యం" అనే నూతన రాజ్యాన్ని స్థాపించామని, ఫాసిస్ట్‌లు చెప్పుకున్నారు. తాను రూపొందించిన ఈ వ్యవస్థ, అటు కమ్యూనిజానికీ, ఇటు కేపిటలిజానికి కూడా ప్రత్యామ్నాయ వ్యవస్థ అని సగర్వంగా చెప్పుకున్నాడు ముస్సోలిని, ఈ వ్యవస్థలో సమ్మెలూ, లాకౌట్లు, నిషిద్ధాలని పైన చదివాం. మొత్తం పదమూడు జాతీయ సంఘాలను (National Confederations) రూపొందించడం జరిగింది. వీటిలో ఆరు ఉద్యోగుల సంఘాలుకాగా, ఆరు యజమానుల సంఘాలు, ఒకటి వృత్తిపని వారిది. కార్మికుల హక్కులను "లేబర్ ఛార్టర్" అనే పత్రంలో వివరించడం జరిగింది. ఫాసిస్ట్ కార్మిక సంఘాలను మాత్రమే యజమానులు గుర్తించేవారు. సమ్మెలుండవనీ, అన్ని సమస్యలు సంప్రదింపులు మధ్యవర్తిత్వాల ద్వారానే పరిష్కారమవుతాయని ఫాసిస్ట్ పార్టీ యజమాని వర్గానికి వాగ్దానం చేయడం జరిగింది.

ప్రభుత్వం పర్యవేక్షణ చేసేదేగాని, ప్రైవేట్ పరిశ్రమలలో జోక్యం చేసుకొనేది కాదు. బ్యాంక్‌లు, తదితర ద్రవ్యసంస్థలు అవసర పరిస్థితిలో ఉన్న పరిశ్రమలకు రుణాలిచ్చేవి ఆర్థికంగా నష్టదాయకాలైన వాటిని మూసివేయడం జరిగేది. యజమానుల, ఉద్యోగుల సంఘాల మధ్యతలెత్తే సమస్యలపై మధ్యవర్తిత్వం నెరపడానికి ప్రత్యేక కార్మిక న్యాయస్థానాలుండేవి. కార్పొరేషన్ల జాతీయ మండలి ఒకటుండేది. 22 కార్పొరేషన్లు గల మండలి, ఉత్పత్తి సంస్థలను క్రమబద్ధం చేస్తూ, పర్యవేక్షణ చేసేది. ఈ వ్యవస్థ మొత్తానికి అధినేత ముస్సోలినీ. క్రమంగా ఈ జాతీయ మండలి పార్లమెంట్ స్థానాన్ని ఉపక్రమిస్తుందని ముస్సోలినీ భావించేవాడు.

సేంద్రీయ ఎరువుల ఉత్పత్తి, భూసార పుష్టీకరణ, వ్యవసాయ బ్యాంకింగ్ మొదలైన చర్యలను ముస్సోలినీ ప్రవేశపెట్టాడు. తద్వారా ఇటలీని ధాన్యం విషయంలో స్వయం సమృద్ధం చేయాలని తలపోశాడు. జలవిద్యుదుత్పాదక కేంద్రాల్ని స్థాపించడం జరిగింది. నౌకా నిర్మాణం, మోటారు వాహనాల తయారీలో ఇటలీ త్వరితగతిన పురోగమించింది. విద్యను రాజ్యం ఖచ్చితమైన నియంత్రణలో ఉంచేది. 18 – 33 సంవత్సరాల వయస్సుగల వారందరకూ నిర్బంధ సైనిక శిక్షణ ఇవ్వబడేది.

## 21.11 కంకార్డట్ – పోప్‌తో – ఒప్పందం

1870–71లలో ఇటలీ ఏకీకరణ జరిగినప్పటి నుండీ, రోమన్ కాథలిక్ చర్చికీ, ఇటలీ రాజ్యానికి గల సంబంధాలు దెబ్బతిన్నాయి. పోప్ అధీనంలోని ప్రదేశాలు, రాజ్యస్వాధీనం కావడం, పోప్‌లౌకికాధికారం క్షీణించడం, రోమన్ కాథలిక్ చర్చికి రుచించలేదు. 1870 నుండి పోప్ పీఠాన్నధిష్టించిన వారు. తాము వాటికన్‌లో బందీలమైనామని భావించేవారు. చర్చితో ఒక సమాధానానికి రావాలన్న అభిమతం పెద్దగా లేకపోయినా ఇటాలియన్ కాథలిక్కులను సంతృప్తిపరచడానికి గాను, ముస్సోలినీ పోప్ పయస్ IX తో ఒక అంగీకారానికి వచ్చాడు. లాటరన్ ఒప్పందంగా పేర్కొనబడిన ఈ అంగీకారం (1929) ద్వారా, ప్రభుత్వం వాటికన్‌ను సర్వసత్తాకమైనదిగా గుర్తించింది. పోప్ కూడా ఇటలీ రాజ్యాన్ని గుర్తించాడు. కంకార్డట్ అనే మరొక అంగీకారం ద్వారా చర్చి – ప్రభుత్వ సంబంధాలు తీర్చిదిద్దబడ్డాయి.

BRAOU

## 21.12 సామ్రాజ్యవాదం

మొదటి ప్రపంచ యుద్ధానంతరం, కష్టనష్టాలతో, నిరాశానిస్పృహలతో క్రుంగిపోయి ఉన్న ఇటలీని, తన ధైర్యవంతమైన విధానాలతో జాగృతం చేశాడు ముస్సోలినీ. ఇటలీ అతని సారధ్యంలో చేపట్టిన కార్యక్రమంలోని మూలసూత్రాలు – సైనికవాదం, సామ్రాజ్యవాదం. తాను కోరిన ప్రాంతాలను పొందలేకపోయానన్న నిరాశనుండి ఇటలీ ఇంకా కోలుకోలేదు. ఏడ్రియాటిక్ ప్రాంతంలో ఇటలీ తలపెట్టిన విస్తరణ పథకం, మిత్రదేశాల స్వార్థపూరిత వైఖరివల్ల ఆగిపోయింది. పైగా ఏడ్రియాటిక్ రాజ్యమైన అల్బేనియాను గుర్తించవలసి రావడంతో, ఇటలీ అసంతృప్తి ఇంకా తీవ్రమైంది. అదే విధంగా ఉత్తర ఆఫ్రికాలోని జర్మన్ వలసల్ని తనకి ఇవ్వడం జరుగుతుందని ఇటలీ ఆశించింది. కాని, వాటిని బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియంలు పంచుకున్నాయి. తనకు జరిగిన ఈ అన్యాయాన్ని ముఖ్యంగా ఉత్తర ఆఫ్రికా, తూర్పు ఐరోపాలలో దుడుకైన విధానం ద్వారా సరిచేయాలని ఇటలీ తలపోసింది. ముస్సోలినీ ఎత్తుగడలలో ఒకరకమైన తెగింపు ధోరణి కనిపించింది. ఇందుకు కారణం వలసల వ్యవస్థాపనకు గల అవకాశాల్ని అప్పటికే ఐరోపా దేశాలు పూర్తిగా వాడుకున్నాయి.

ముడిపదార్థాల సరఫరా మొదలైన ఆర్థికావసరాల కోసం, ఇటలీ వలసలకై అన్వేషణ జరపాల్సి వచ్చింది. అమెరికా, ఫ్రాన్స్‌లు అవలంబించసాగిన వలస నిరోధక విధానాల మూలంగా, తన మిగులు జనాభా అవసరాల

కోసం కూడా కొని ప్రాంతాలు ఇటలీకి అవసరమైనాయి. ఇటాలియన్లు భూప్రాంతాల కోసం ఆకలిగొని ఉన్నారని ముస్సోలినీ బాహాటంగా ప్రకటించాడు. ఇటలీ అవలంబించిన అంతర్జాతీయ విధానంలోని మరొక ముఖ్యసూత్రం, ఒక రాజ్యాన్ని మరొక రాజ్యంపై ప్రయోగించడం — ఫ్రాన్స్‌ను ఇంగ్లండ్‌పైనా, ఇంగ్లండ్ ఫ్రాన్స్‌పైనా.

ఆఫ్రికా, ఆసియాలలోని అనాగరికత జాతుల వారిని సంస్కరించే బాధ్యత, ఇటలీపైనా కూడా ఉన్నదని, ముస్సోలినీ వాదించాడు.

అన్నింటికన్నా ముఖ్యంగా, ఐరోపాలోని అగ్రదేశాల పంక్తిలో ఇటలీని కూడా చేర్చాలన్న ఆశయంతో ముస్సోలినీ ఉత్తేజితుడైనాడు.

## 11. మీ అవగాహన పరీక్షించుకోండి

1. ఫాసిజం ముఖ్య సిద్ధాంతాలను వివరించండి.
2. ముస్సోలిని, విదేశీ విధానం యొక్క ముఖ్య ఆశయాలేవి.

## 21.13 సంగ్రహంగా

1. ఆర్థిక ఇబ్బందులు, రాజకీయ అస్థిరత, నిరాశా విస్పృహలు మొదటి ప్రపంచ యుద్ధానంతరం, ఇటలీలో ఫాసిజం ఆవిర్భవించటానికి కారణమైంది.
2. 1922లో ముస్సోలిని ఇటలీ ప్రధాన మంత్రి అయ్యాడు. అతడు పార్లమెంటరీ పద్ధతులతోబాటు, హింసా పద్ధతులు, బలవంతపు చర్యలను, ప్రవేశపెట్టి విజయాన్ని సాధించాడు.
3. ఎ. వ్యక్తిని రాజ్యానికి లోబడేటట్లు చేయడం.
   బి. ఆధారచెవ్వానిజం — సర్వసత్తాధికార స్థాపన.
   సి. కమ్యూనిజం — పెట్టుబడిదారి విధానాలను వ్యతిరేకించడం.
   డి. తీవ్రవాద జాతీయతను బలపరచడం.
   ఇ. శాంతివాద వ్యతిరేకత.
4. ముస్సోలిని, స్వేచ్ఛారాజ్యానికి బదులు "కార్పొరేటివ్" రాజ్యాన్ని స్థాపించాడు.
5. 1929లో ముస్సోలిని, పోప్‌తో గల తన సంబంధాలను సువ్యవస్థీకరించడానికై, కంకార్డతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. ఈ ఒప్పందం ద్వారా చర్చితో సత్ సంబంధాలను ఏర్పరచుకున్నాడు.
6. ముస్సోలిని, దురాక్రమణ విధానాన్ని అవలంబించడం ద్వారా ఇటలీని ఐరోపాలో అగ్రరాజ్యాంగా చేయాలని తలంచాడు

## 21.14 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

1. ఇటలీ మొదటి ప్రపంచ యుద్ధంలో విజేతల పక్షానికి చెందినప్పటికీ, రాజకీయ ఆర్థిక రంగంలో నిరాశా నిస్పృహలు వెల్లివిరిసాయి. యుద్ధం వల్ల ఇటలీకి ఏమి లభించలేదు. ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగ సమస్య, రాజకీయ అస్థిరత, ఫాసిజం అభివృద్ధికై దోహదం చేసింది.

2. రాజరికం వైపు మొగ్గుగల ప్రజాభిప్రాయాన్ని గౌరవించడానికై ముస్సోలినీ రాజరికాన్ని రద్దుచేయ లేదు.

2.1 ఎ. వ్యక్తి స్వేచ్ఛను రాజ్యానికి లోబడేటట్లు చేయడం.
బి. కమ్యూనిజంను వ్యతిరేకించుట.
సి. జాతీయతను బలపరచుట.
డి. సర్వాధికార సత్తాగల(టొటాలి టేరియన్) ప్రభుత్వాన్ని స్థాపించటం.
ఇ. ఇటలీని ఐరోపాలో అగ్రరాజ్యంగా రూపొందించుట.
ఎఫ్. ఇటలీ కొరకు, ఆసియా, ఆఫ్రికాల్లో వలసలను స్థాపించుట.

## 21.15 పరీక్ష నమూనా ప్రశ్నలు

I ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి

1. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఇటలీ ఎదుర్కొన్న మానసిక, ఆర్థిక రాజకీయ సమస్యలేవి?
2. ఇటలీలో ముస్సోలినీ జీవితాన్ని, అధికారానికి రావడాన్ని తెలుపండి.
3. ఫాసిస్ట్ సిద్ధాంత మౌలిక లక్షణాలను తెలిపి, కమ్యూనిజానికి, కాపిటలిజానికి (పెట్టుబడిదారీ విధానానికి) 'కార్పొరేటివ్ స్టేట్' ఎలా ప్రత్యామ్నాయంగా చూడబడిందో పరిశీలించండి.

II క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి

1. రాజ్యాంగ యంత్రాంగం ఫాసిస్ట్ పార్టీపై ముస్సోలినీ ఎలా నియంత్రణను సంపాదించాడు?
2. పోప్‌తో జరిగిన కన్‌కార్డట్‌కు గల ప్రాధాన్యతను తెలుపండి.
3. సామ్రాజ్యవాద విధానాన్ని అనుసరించుటకు ముస్సోలినీని ప్రభావితం చేసిన అంశాలేవి?

## 21.16 ఉపయుక్త గ్రంథాలు


1. *Grant and Temperley* : *Europe in the 19th and 20th centuries.*
2. *C.D.Hazen* : *Modern Europe upto 1945.*
3. *Contemporary C.J.H.Hayes* : *Europe since 1870.*
4. *James Joll* : *Europe since 1870 - An International History.*
5. *John and Gwenneth stokes* : *Europe and the Modern world, 1870 - 1983.*
6. *E.Lipson* : *Europe Between the two world wars.*
7. *L.E.Snellgrove* : *The Modern world since 1870.*
8. *David Thomson* : *Europe since Napolean.*


— ఐ. వెంకటస్వామి.

BRAOU

# పాఠం: 22 – ద్వితీయ ప్రపంచయుద్ధానికి దారితీసిన సంఘటనలు మరియు దాని ఫలితాలు

విషయసూచిక


22. 0 లక్ష్యాలు
22. 1 పరిచయం
22. 2 కారణాలు
22.2. 1 ప్రజాస్వామ్య వ్యవస్థల వైఫల్యం
22.2. 2 నానాజాతి సమితి వైఫల్యం
22.2. 3 ఫాసిస్టులు, నాజీలు జాతీయాభిమానాన్ని రెచ్చగొట్టడం
22.2. 4 జపాన్ మంచూరియాను ఆక్రమించుట
22.2. 5 ఇటలీ మంచూరియాను ఆక్రమించుట
22.2. 6 అక్ష రాజ్య కూటమి ఏర్పాటు
22.2. 7 స్పెయిన్ అంతర్యుద్ధంలో విదేశాల జోక్యం
22.2. 8 జర్మన్ల దురాక్రమణ
22.2. 9 అన్‌షలస్ సంధి
22.2.10 మ్యూనిక్ సంధి – సంతృప్తి పరిచే విధానం
22.2.11 నాజీ సోవియట్ ఒప్పందం 1939
22. 3 యుద్ధ స్వభావం
22. 4 యుద్ధ దశాల – ప్రధాన ఘట్టాలు
22. 5 శాంతి షరతులు
22.5.1 ఇటలీతో శాంతి షరతులు
22.5.2 రుమేనియా, బల్గేరియా, హంగేరిలతో సంధులు
22.5.3 జర్మనీకి సంబంధించిన ఏర్పాటు
22.5.4 జపాన్‌తో సంధి
22. 6 యుద్ధ ఫలితాలు
22. 7 సంగ్రహంగా
22. 8 మీ అవగాహన పరీక్షించుకోండి
22. 9 పరీక్ష – నమూనా జవాబులు
22.10 పదకోశం
22.11 ఉపయుక్త గ్రంథాలు


## 22.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. రెండవ ప్రపంచ యుద్ధానికి తోడ్పడిన పరిస్థితులు.
2. యుద్ధం స్వభావాన్ని దాని వివిధ దశల విశదీకరించాలి.
3. యుద్ధానంతరం జరిగిన వివిధ శాంతి సంధుల యందలి ముఖ్యాంశాలను వ్యక్తపరచాలి.



BRAOU

4. యుద్ధ ఫలితాలను విశ్లేషించాలి.

## 22.1 పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధం, జరిగిన రెండు దశాబ్దాల్లోనే రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభమైంది. ఈ యుద్ధంలో దాదాపు ప్రపంచ మండలి అన్ని దేశాలు ప్రత్యక్షంగాను పరోక్షంగాను చేరాయి. రెండవ ప్రపంచ యుద్ధం ప్రపంచానికి లెక్కించవలనంత ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని కలిగించింది. ఈ పాఠంలో, రెండవ ప్రపంచ యుద్ధానికి కారణాలను, దాని స్వభావాన్ని ఫలితాలను వివరించడం జరిగింది.

## 22.2 కారణాలు

### 22.2.1 ప్రజాస్వామ్య వ్యవస్థల వైఫల్యం

జర్మనీ, ఇటలీలలో ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనలేక పోయిందన్న విషయం, వెనుకటి పాఠాల్లోచదివారు. ఒక విధంగా అది, ద్వితీయ ప్రపంచ యుద్ధానికి దారి తీసిందని చెప్పవచ్చు. జర్మనీలో వీమర్ రిపబ్లిక్ కొద్దికాలం మాత్రమే మనగల్గింది. తరువాత హిట్లర్ సంపూర్ణ నియంతృత్వం నెలకొన్నది. హిట్లర్ అవలంభించిన దుడుకైన విధానంలోని మూల సూత్రాలు – సైనిక ధోరణి, సామ్రాజ్య వాదం, జాత్యహంకార ధోరణి. ఈ సూత్రాలు ఫ్రాన్స్, జెకొస్లవేకియా, పోలండ్‌ల ప్రయోజనాలకు భంగకరమైనాయి.

ఇటలీలో కూడా, జర్మనీలో జరిగినట్లే, ప్రజాస్వామ్యం మూణ్నాళ్ళ ముచ్చటగా వెలిగి, ఆ తరువాత, సంపూర్ణ నియంతృత్వ వ్యవస్థ ఏర్పడింది. నియంత ముస్సోలినీ, దేశాన్ని సామ్రాజ్యవాద దురాక్రమణ విధానంలో నడిపి, ఫ్రాన్స్, యుగోస్లావియా, గ్రీస్ దేశాల ప్రయోజనాన్ని దెబ్బతీశాడు.

జర్మనీ, ఇటలీలలో ప్రజాస్వామ్యం విఫలం కావడానికి కారణం. ఆ వ్యవస్థలోని లోపం కదు. మొదటి ప్రపంచ యుద్ధానంతరం, మిత్రరాజ్యాలు వర్సైల్స్ సంధి షరతుల్ని రూపొందించేటప్పుడు, అగ్రరాజ్యాల ప్రయోజనాల్నీ మాత్రమే దృష్టిలో పెట్టుకున్నారు గానీ మిత్రదేశాలలోని కొన్ని చిన్న దేశాల ఉద్దేశాల్నీ, ఓడిన జర్మనీ వారి భావాల్ని గాని, ఖాతరు చేయలేదు. ఇందువల్ల, మిత్రదేశమైన ఇటలీ, నష్టపోయినట్లు భావించింది. జర్మనీ సంధి షరతుల్ని అవమానకరమైనవిగా భావించింది. పర్యవసానంగా, ఇటలీ, జర్మనీ దేశాల ప్రజలలో కలిగిన అసంతృప్తి, అవమాన భావాల్ని, హిట్లర్, ముస్సోలినీలు రెచ్చగొట్టసాగారు.

### 22.2.2 నానాజాతి సమితి వైఫల్యం

ఉడ్రోవిల్సన్ ప్రతిపాదించిన సూత్రాలలో, పధ్నాలుగో సూత్రాన్ననుసరించి, వ్యవస్థాపితమైన నానాజాతి సమితికి, ఆ ఆశయాలను సాధించగల్గే స్తోమత లేకపోయింది. ఈ పధ్నాలుగో సూత్రం ప్రపంచంలోని చిన్న, పెద్ద దేశాల స్వాతంత్ర్యాన్నీ, ప్రాదేశిక సమగ్రతనూ పరిరక్షించేందుకు, ఒక అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడాలని సూచించింది. సమితి రూపంలో ఆ వ్యవస్థయితే ఏర్పడిందిగానీ, ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. 1933లో జపాన్ మంచూరియాను ఆక్రమించినప్పుడు, చైనా దేశపు ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించడానికి, సమర్థవంతమైన చర్యలేమీ తీసుకోలేకపోయింది. నానాజాతి సమితి అదే విధంగా, 1934లో ఇథియోపియాపై ఇటలీ దురాక్రమణ జరిగినప్పుడు సమితి విధించ తలపెట్టిన ఆంక్షల్ని, తీవ్ర విమర్శల్నీ, నెగ్గకుండా చేసింది, బ్రిటన్. అందుకు ఫ్రాన్స్, అమెరికాలు తోడ్పడ్డాయి. 1936 — 39లలో స్పెయిన్‌లో అంతర్యుద్ధం జరిగినప్పుడు, ఇటలీ, జర్మనీల సహకారంతో ఫ్రాన్స్ జోక్యం చేసుకుని, ఆ దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని

BRAOU

కూలదీస్తున్నప్పుడు కూడా, సమితి అసహాయంగా చూస్తూండిపోయింది. జెకోస్లవేకియా, పోలండ్ దేశాలపై జర్మనీ దురాక్రమణ చేసినప్పుడు కూడా, సమితి నిస్సహాయ ధోరణిని చూపింది. ఈ సంఘటనే, ద్వితీయ ప్రపంచ యుద్ధానికి దారితీసింది. పోతే, నిరాయుధీకరణ లక్ష్యాన్ని సాధించడంలో గూడా సమితి విఫలమైంది.

## 22.2.3 ఫాసిస్టులు, నాజీలు జాతీయాభిమానాన్ని రెచ్చగొట్టడం

వర్సైల్స్ సంధి షరతుల పట్ల, ఇటాలియన్లలో కలిగిన అసంతృప్తి, కోపావేశాల్ని తెలివిగా, తన కనుకూలంగా రెచ్చగొట్టాడు, ఫాసిస్ట్ నియంత ముస్సోలినీ. అతడు ప్రాచీన రోమ్ సామ్రాజ్య వైభవాల్ని పునరుద్ధరిస్తానని వాగ్దానాలు చేస్తూ, ప్రజలలో ఉద్రేకాల్ని రగిలించాడు. ఒక పథకం ప్రకారం నిరంతర ప్రచారం చేస్తూ, చారిత్రక చిహ్నాల్ని, భవనాల్ని పరిరక్షించే కార్యక్రమాన్ని రూపొందించి, తద్వారా ప్రజలలోని తీవ్ర జాతీయభినివేశాన్ని తరగకుండా చేశాడు జర్మనీలో అడాల్ఫ్ హిట్లర్ కూడా ఇదే విధమైన వ్యూహాన్ని అనుసరించాడు. ఎంతో చాకచక్యవంతమైన ప్రచారాన్ని నడిపి, జర్మన్‌లలో జాత్యహంకార, జాతీయావేశాల్ని, అఖిల జర్మన్ రాజ్య సిద్ధాంతాన్ని, సామ్రాజ్యవాద ధోరణినీ, యూదు వ్యతిరేకతనూ, రేకెత్తించాడు. పోలండ్, జెకోస్లవేకియాలలో జర్మన్ మైనారిటీలపై సాగిన దురంతాల్ని, గాథలుగా ప్రచారం చేసి, రోషావేశాలతో కూడిన జాతీయ భావాన్ని కలిగించాడు.

## 22.2.4 జపాన్ మంచూరియాను ఆక్రమించడం

1880లో తన కనుకూలమైన ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోబూనిన జపాన్, ఐరోపా దేశాల రాజ్యాంగాల్ని పరిశీలించడానికి ఒక అధ్యయన బృందాన్ని పంపింది. ఈ బృందంలోని ప్రతినిధులు జర్మన్ రాజ్యాంగాన్ని ఎంపికచేసి, అదే జపాన్ కనుకూలమైందని తీర్మానించారు. నాటి నుండి జపాన్ చరిత్ర గూడా, జర్మనీ చరిత్ర గతిని అనుసరించింది. జర్మనీ వలెనే, జపాన్ కూడా సామ్రాజ్య వాద ధోరణినను సరించింది. సైన్యాన్ని, నౌకాదళాన్ని విస్తారంగా పెంచి, మంచూరియా ఆక్రమణకు సమకట్టింది జపాన్. 1929లో జపాన్ ప్రధాని తనాకా ఒక ప్రకటన చేస్తూ, మంచూరియా, తూర్పు మంగోలియాలలో తనకు తానై రక్షించుకోవాల్సిన ప్రత్యేక ప్రయోజనాలు జపాన్ కున్నాయని ఉద్ఘాటించాడు. 1929లో తనాకా ప్రభుత్వం రాజీనామా చేసినా, అతను రూపొందించిన విధానాల్నే, మరికాస్త దుడుకైన ధోరణిలో అమలుపరచసాగారు, జపాన్ సైనిక వాదులు. 1931లో జపాన్ తన రైల్వేల పరిరక్షణా నెపంతో, మంచూరియాలోకి సైన్యాన్ని పంపి, 1932 నాటికి మంజూరియాలో ఒక కీలుబొమ్మ ప్రభుత్వంతో, 'మంచుకువో' రాజ్యాన్ని ఏర్పరచి, దాన్ని తన నియంత్రణలో ఉంచుకొంది. ఈ విషయమై సత్య నిర్ధారణకుగాను, సమితి లిట్టన్ కమిషన్‌ను ఏర్పరచింది. ఈ కమిషన్ నివేదిక ఆధారంగా, జపాన్ దురాక్రమణ చేసిందని సమితి ఆరోపించగా, సమితి నుండి తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకుంది, జపాన్. ఆ తరువాత, చైనాలోని అనేక ప్రాంతాలను ఆక్రమించింది, జపాన్. 1936లో జర్మనీతో చేయి కలిపి, అంతర్జాతీయ కమ్యూనిస్ట్ వ్యతిరేక ఒప్పందాన్ని (Anti–Comintern Pact) చేసుకుంది. 1937లో ఇటలీ కూడా, వీరితో చేరడంతో, రోమ్–బెర్లిన్–టోక్యో అక్ష్యకూటమి రూపొందింది.

## 22.2.5 ఇటలీ ఇథియోపియాను ఆక్రమించడం

ద్వితీయ ప్రపంచ యుద్ధాన్ని త్వరితపరిచిన మరొక సంఘటన, ఇటలీ ఇథియోపియాను ఆక్రమించడం, ముడిపదార్థ వనరుల అవసరం, పెరుగుతున్న జనాభాను పునరావాస ప్రదేశాల ఆవశ్యకత, తనకుతానై విధించుకొన్న నాగరకీకరణ లక్ష్యం — వీటి కారణంగా, ఇటలీ మధ్య ధరా సముద్ర తీర ప్రాంతాలలో ఒక సామ్రాజ్యాన్ని నిర్మించాలని పథకం వేసింది. ఈ పథకంలో భాగంగా, ఇథియోపియా (అబిసీనియా)పై దాడి చేసింది. ఈ దాడికి పూర్వం, 1928లో ఇటలీ. ఇథియోపియాలు ఒక స్నేహ సంధిని చేసుకున్నవి. అయితే,

BRAOU

1934లో వాల్‌వల్ ఒయాసిస్సులపై ఎవరికి యాజమాన్య హక్కు వున్నదీ అన్న విషయమై, వివాదం తలెత్తింది. 1928 స్నేహ ఒప్పందాన్ననుసరించి, వివాదాన్ని పరిష్కరించుకోవల్సిందిగా సమితి సూచించింది గానీ, ఈ సూచనను ఇటలీ లక్ష్యపెట్టలేదు. ఈ వివాదం గురించి, ఇటలీ సైనిక కార్యకలాపాల్ని గురించీ, 1935లో ఇథియోపియా సమితికి మరొక అభ్యర్థన పత్రాన్ని పంపింది. 1935 అక్టోబర 3వాడు, ఇథియోపియాపై దాడి చేసింది ఇటలీ. అదే నెల ఏడో తేదీన, ఇటలీని దురాక్రమణదారుగా నిర్ధారిస్తూ, ఆంక్షల్ని విధిస్తూ, సమితి తీర్మానం చేసింది. అయితే, సమితి విధించిన ఆర్థిక, సైనిక ఆంక్షలు, ఇటలీ చర్యల్ని అరికట్టలేకపోయినాయి. 1936 మే నెలలో, ఇటలీ ఇథియోపియాను స్వాధీనం చేసుకుంది. 1939లో అల్బేనియాను గూడా ఆక్రమించింది.

## 22.2.6 అక్షరాజ్య కూటమి ఏర్పాటు

ఇథియోపియాపై దాడి చేస్తున్న కాలంలోనే, తన ప్రయోజనాలు జర్మనీతో ఎక్కువగా ముడిపడి వున్నాయని ఇటలీ గ్రహించింది. (అప్పటికే జర్మనీ, రైన్‌లాండ్‌ను సైనికీకరించసాగింది). జర్మనీ కూడా, ఇథియోపియా ఆక్రమణ ఇటలీకి చాలా లాభకరమని గ్రహించింది. మంచూరియా ఆక్రమణ తరువాత సమితి నుండి వైదొలగిన జపాన్, కమ్యూనిజాన్ని అరికట్టే ఉద్దేశంతో, జర్మనీతో కమ్యూనిస్ట్ వ్యతిరేక ఒప్పందాన్ని చేసుకుంది. ఆ విధంగా కమ్యూనిస్ట్ వ్యతిరేకతలోనూ, ఫ్రాన్స్, బ్రిటన్‌ల పట్ల వ్యతిరేకతలోనూ, ఏకీభావంతో ఉన్న ఇటలీ, జర్మనీలు రోమ్—బెర్లిన్ అక్షమనే ఒప్పందాన్ని చేసుకున్నవి. 1936లో జర్మనీతో కమ్యూనిస్ట్ వ్యతిరేక ఒప్పందాన్ని చేసుకోవడం ద్వారా, జపాన్ కూడా వీరితో కలిసింది. దాంతో, రోమ్—బెర్లిన్—టోక్యో అక్షరాజ్య కూటమి ఏర్పడింది.

## 22.2.7 స్పెయిన్ అంతర్యుద్ధంలో విదేశాల జోక్యం

మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొనని కొద్ది దేశాలలో, స్పెయిన్ ఒకటి. 1936లో అక్కడ ఒక సంక్షోభం తలెత్తింది. 1931లో జరిగిన ఒక తిరుగుబాటు కారణంగా, రాజు అల్ఫాన్సో పదవిచ్యుతుడైనాడు. స్పెయిన్ రిపబ్లిక్‌గా అవతరించింది. 1936 వరకు రిపబ్లిక్ మనుగడ కొనసాగినా, వామపక్షీయులకూ, మితవాదులకూ మధ్య అంతర్యుద్ధం సంఘటిల్లింది 1934లో వామపక్షీయులు జరిపిన ఒక తిరుగుబాటు విఫలమైంది. 1933లో జరిగిన ఎన్నికలలో సోషలిస్ట్‌లూ, సిండికలిస్టులూ, అతివాద రిపబ్లికన్లూ, కమ్యూనిస్టులూ కలిసిన రాజకీయ కూటమి, అధికారాన్ని హస్తగతం చేసుకోగలిగింది. వారవలంబించిన విధానంలోని ముఖ్య సూత్రాలు —శాంత ధోరణి, సామ్యవాదం. చర్చిపై ప్రభుత్వ నియంత్రణ ఈ పరిస్థితిలో, జనరల్ ఫ్రాన్సిస్కో ఫ్రాంకో నాయకత్వాన, కొందరు సైనికాధికారులు అధికారాన్ని కైవసం చేసుకోడానికి యత్నించారు. వారి ప్రయత్నం విఫలమైంది గానీ, దేశంలో అంతర్యుద్ధం మొదలైంది — ఒకవైపు వామపక్ష కూటమి, రెండోవైపు రాజరిక వాదులు, సనాతనవాదులు, ఫాసిస్టులతో కూడిన వర్గం మధ్య. ఈ అంతర్యుద్ధానికి, అంతర్జాతీయ ప్రాముఖ్యత వచ్చింది జర్మనీ. ఇటలీలు జనరల్ ఫ్రాంకో సేనలకు సాయం చేయగా, రష్యా, వామపక్ష భాగస్వాములకు మద్దతునిచ్చింది. బ్రిటన్, అమెరికాలు అంతర్యుద్ధంలో జోక్యం మానవలసిందిగా ఐరోపా దేశాలకు విజ్ఞప్తి చేశాయి గానీ, ఫాసిస్టు దేశాలు ఆ విజ్ఞప్తిని లక్ష్యపెట్టకుండా, ఫ్రాంకోకు తమ సహాయాన్ని కొనసాగించాయి. చివరకు, ఫ్రాంకో సేనాని, 1939 మార్చిలో అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు. ఈ విధంగా ఫ్రాంకో నియంతృత్వాన్ని స్థాపించడం, ఉదారవాద, ప్రజాస్వామిక దేశాలలో భయాందోళనలను కలిగిస్తే, మరొక ప్రక్క, ఇటలీ జర్మనీలు సంతోషపడ్డాయి.

## 22.2.8 జర్మనీ దురాక్రమణ

జర్మన్ జాతివారు నివసించే ఆస్ట్రియా, డాంజిగ్, మెమెల్, సుడెటన్‌లాండ్ మొదలైన ప్రాంతాలన్నింటినీ, జర్మనీలో కలిపి వేయాలన్న లక్ష్యంతో, హిట్లర్ అధికారంలోకి వచ్చినప్పట్నించి, ఒక పథకం ప్రకారం

BRAOU

పనిచేయసాగాడు. ఆస్ట్రియాను స్వాధీనం చేసుకోడానికి చేసిన తొలి ప్రయత్నం, కుట్ర విఫలం కావడంతో, నెరవేరలేదు. ఈ సంఘటనతో కలవరం చెందిన ఇటలీ, ఫ్రాన్స్, జెకొస్లవేకియాలు, మరొకసారి ఇటువంటి పనికి పూనుకుంటే, జర్మనీపై యుద్ధ చేస్తామని ప్రకటించాయి. హిట్లర్ వెనుకంజ వేయక తప్పలేదు.

1935లో వర్సైల్స్ సంధిననుసరించి, సార్‌లోయలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అక్కడి ప్రజలు అత్యధిక మెజారిటీలో జర్మనీతో విలీనం కావడాన్ని కోరుకున్నారు. ఈ సంఘటన తరువాత నాజీలు, అఖిల జర్మనీ భావన అనే తమ ఆశయాన్ని ద్విగుణీకృతోత్సాహంతో ప్రచారం చేయసాగారు.

1935 మార్చిలో హిట్లర్, జర్మనీ సైనిక శక్తిపై వర్సైల్స్ సంధి విధించిన నియంత్రణ షరతులన్నింటినీ, తిరస్కరించడం జరుగుతుందని ప్రకటించాడు. దీంతో కలవరం చెందిన బ్రిటన్, ఫ్రాన్స్‌లు, (వీరితో ఇటలీ కూడా చేరింది) 1935 ఏప్రియల్ లో స్ట్రెసాలో సమావేశమై, వర్సైల్స్ సంధినీ, సమితినీ, విఫలం కానీయబోమని ఉద్ఘాటించాయి. ఫ్రాన్స్, రష్యా, జెకొస్లవేకియాలు, తమ రక్షణకై సైనిక ఒప్పందాలను చేసుకున్నాయి.

ఇటువంటి క్షణంలో, ఇటలీ ఇథియోపియా ఆక్రమణకు సమకట్టింది. ఈ దురాక్రమణపై, బ్రిటన్, ఫ్రాన్స్‌లలోని ప్రజలు తీవ్రమైన నిరసనను తెలుపడంతో ఆ రెండు దేశాలూ సమితి సమావేశంలో, ఇటలీపై ఆంక్షలకు మద్దతునివ్వక తప్పలేదు. దాంతో, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్‌లతో మైత్రిని విడనాడింది. సరిగ్గా ఈ సమయంలో, హిట్లర్ ఇటలీ పట్ల సానుభూతిని ప్రకటించడమే గాకుండా, సైనిక సహాయాన్ని గూడా ఇవ్వజూపాడు. ఆ విధంగా, అక్షరాజ్య కూటి ఏర్పాటుకు దారితీసిన ఇటలీ, జర్మనీల మైత్రి ప్రారంభమైంది.

1936లో జర్మనీ రైన్‌లాండ్‌ను సైనికీకరించసాగింది. ఇది, లోగడ జర్మనీ (వీమర్ రిపబ్లిక్) సంతకం చేసిన లోకర్నో సంధికి విరుద్ధం. ప్రజలు శాంతిని వాంఛించడం వల్లా, ఇతర ఐరోపా దేశాలు ఔదాసీన్యం చూపడం వల్లా, ఫ్రాన్స్ నిస్సహాయంగా చూస్తూండిపోవలసి వచ్చింది. జర్మనీ చర్యను ఖండిస్తూ, సమితి చేసిన తీర్మానాలు, అరణ్యరోదనమే అయినాయి. 1936లో అక్షరాజ్య కూటమి ఏర్పడింది.

BR AOU

## 22.2.9 అన్‌ష్లస్ సంధి

1936లో చేసుకొన్న ఒక ఒప్పందం ద్వారా, ఆస్ట్రియా, జర్మనీ పెత్తనాన్ని అంగీకరించింది. అయితే, ఈ ఒప్పందంలోని షరతుల్ని ఉల్లంఘించి, ఆస్ట్రియాలోని నాజీల ద్వారా ఆ దేశ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోసాగింది, జర్మనీ. నాజీ ఉద్యమాన్ని అణచడానికి ఆస్ట్రియా చర్యలు తీసుకోజూసింది గానీ, జర్మనీ తన పట్టు దృఢతరం చేసి, సేస్ ఇన్‌క్వర్ట్‌ను ఛాన్సలర్‌గా చేసి, నాజీ వ్యతిరేకత చర్యల్ని ఉపసంహరించేలా చేసింది. దీనిని సాధించడంతో 1938లో జర్మన్ సైన్యం వియన్నాలోనికి ప్రవేశించింది. ఆస్ట్రియా పార్లమెంట్‌ను రద్దు చేయడం గూడా జరిగింది. 'అన్‌ష్లస్' అనబడే ఈ జర్మనీ – ఆస్ట్రియాల కలయిక రష్యా, పోలండ్‌లలోనే గాక, ఇటలీలోని ఫాసిస్టు వర్గాలలో గూడా, సంచలనాన్ని కలిగించింది. ఇంగ్లండ్‌మాత్రం, ఇది ప్రజాభిప్రాయానికి లభించి విజయమని సరిపెట్టుకుంది. ఇటలీ అప్పటికే, జర్మనీ మిత్రదేశమైంది.

## 22.2.10 మ్యూనిక్ ఒప్పందం – సంతృప్తిపరచే విధానం

తరువాత హిట్లర్, జెకోస్లవేకియావైపు దృష్టిని సారించాడు. ఆ దేశంలో సుడెటన్లనబడే జర్మన్ జాతివారు, నాలుగు మిలియన్ల మంది వున్నారు. వారిని జెక్ ప్రభుత్వం రాపాడుతున్నదంటూ, ఫిర్యాదు మొదలుపెట్టాడు, హిట్లర్. నాజీల ప్రోత్సాహంతో సుడెటన్లు, తమ ప్రాంతాన్ని జర్మనీ స్వాధీనం చేసుకోవాలని బహిరంగంగా కోరసాగారు. సుడెటాన్‌లాండ్‌ను జర్మనీకి దత్తం చేయకపోతే, యుద్ధానికి జెకోస్లవేకియాను

బెదిరించాడు, హిట్లర్. జెకోస్లవేకియా ఫ్రాన్స్, రష్యాల నుండి, సహోర్థ సంధి (లిటిల్ ఎంతెంత్) దేశాల నుండి సాయాన్ని కోరింది. యుద్ధ భీతితో, ఎవరూ సాయానికి రాలేదు. ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీలు మ్యూనిక్‌లో హిట్లర్‌తో సమావేశమై, సుడెటన్‌లాండ్‌ను జర్మనీ కిచ్చివేయడం జరుగుతుందని వాగ్దానం చేయడంతో, ఉద్రిక్తత కొంచెం సడలింది. నిస్సహాయ స్థితిలో నున్న జెకోస్లవేకియా నుండి, పోలండ్, హంగరీలు కూడా, కొంత ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాయి. సుడెటన్ లాండ్ విషయంలో, బ్రిటన్, ఫ్రాన్స్‌ల చర్య, సంతృప్తిపరచే విధానానికి పరాకాష్ఠ అని చెప్పవచ్చు. తరువాతి పది నెలలలో, బొహీమియా, మొరావియాలు, జర్మనీ అధీన ర మ్యాలైనాయి లిథూనియా, మెమెల్‌ను వదులుకోవలసి వచ్చింది.

ఈ సంఘటన తరువాత హిట్లర్, జర్మన్ మైనారిటీ వారిని హింసిస్తున్నారనే ఆరోపణను పోలండ్‌పై చేశాడు. పోలండ్ నుండి డాంజిగ్ జర్మనీకి రావాలనీ, పోలిష్ కారిడర్ పరిహద్దును సరిచేయాలనీ, కోరసాగాడు.

ఈ పాటికి బ్రిటన్, ఫ్రాన్స్‌లు, జర్మనీని సంతృప్తిపరచ ప్రయత్నించడం, వృధా ప్రయాస అని గ్రహించాయి. పోలండ్ స్వాతంత్ర్యానికే హాని వాటిల్లినా, తాము జర్మనీతో యుద్ధం చేయగలమని హెచ్చరించాయి. ఆలస్యంగా చేసిన ఈ హెచ్చరిక జర్మనీపై ఎట్టి ప్రభావాన్నీ చూపలేదు.

### 22.2.11 నాజీ – సోవియట్ ఒప్పందం, 1939

సరిగ్గా యిదే సమయంలో, బ్రిటన్, ఫ్రాన్స్‌లు రష్యాతో నిర్యుద్ధ సంధినిన ఆహ్వానించాడు. హిట్లర్ జర్మనీతో ఘర్షణను నివారించే ఉద్దేశ్యంతో నిర్యుద్ధ సంధి చేసుకుంది. రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు దూరదృష్టిని చూపకపోవడం వల్లనే, ఈ సంధి జరిగింది. ఈ సంధి ద్వారా, ఫిన్లండ్, ఎస్టోనియా, లట్వియా, బెస్సరేబియాలు, రష్యా ప్రాబల్య పరిధిగానూ, విల్నాతో సహా లిథూనియా, జర్మన్ ప్రాబల్య ప్రాంతంగానూ, ఇరుదేశాలు గుర్తించాయి. పది సంవత్సరాలు అమలులో వుండే ఈ సంధి షరతులననుసరించి, ఇరు దేశాలలో ఏ దేశం పైనైనా, మూడో దేశం దాడిచేస్తే, సంధి పక్ష దేశం తటస్థంగా వుండాలి. ఇరుదేశాలలో ఎవరి శత్రుదేశంతోనూ, ఇతర పక్షం వారు చేరరాదు.

మార్చి 1939లో మెమెల్, లిథూనియాలను స్వాధీనం చేసుకున్న తర్వాత, డాంజిగ్ తనకు రావాలనీ, పోలిష్ కారిడర్‌గుండా రైలు మార్గాన్ని నిర్మించుకోనివ్వాలనీ, జర్మనీ పోలెండ్‌ను ఒత్తిడి చేయసాగింది. పోలెండ్ జర్మనీ కోరికలను తిరస్కరించడంతో, ఆగస్టు 31 నాడు, జర్మన్ సైనికులే పరిహద్దులోని ఒక జర్మన్ స్టేషన్‌పై దాడిచేసి, ఆ దాడిని పోలండ్ చేసినట్లు, ఒక సాకును కల్పించారు. ఆ సాకు ఆధారంగా, మరునాడు జర్మన్ సైన్యాలు పోలండ్‌లోనికి తరలినాయి.

జర్మనీ తక్షణమే తన సైన్యాలనుపసంహరించాలని, బ్రిటన్, ఫ్రాన్స్‌లు ప్రకటించాయి గానీ, జర్మనీ ఆ ప్రకటనను లక్ష్యపెట్టలేదు. దాంతో, సెప్టెంబర్ 3, 1939 నాడు, బ్రిటన్, ఫ్రాన్స్‌లు యుద్ధాన్ని ప్రకటించాయి. ద్వితీయ ప్రపంచ యుద్ధం ఆరంభమైంది.

## 22.3 యుద్ధ స్వభావం

రెండవ ప్రపంచ యుద్ధం ఇంతకుముందు జరిగిన యుద్ధాలకంటే ఎన్నో విధాల భేదాన్ని కలిగియుంది. ఇది "సంపూర్ణ యుద్ధం", ఎందుకంటే, రాజ్యాల అన్ని వనరులు, కార్యకలాపాలు, యుద్ధ ప్రయోజనాలకే సమీకరించబడ్డాయి. మానవ జీవన విధానంలోని అన్ని కార్యకలాపాలపై రాజ్యం నియంత్రణను కలిగియుండి, అవన్నీ యుద్ధానికి పణంగా పెట్టబడినాయి.

BRAOU


EUROPE
in 1939
Atlantic
Ocean
North
Sea
GREAT
BRITAIN
IRISH
FREE
STATE
London
Edinburgh
Dublin
DENMARK
NORWAY
Oslo
FRANCE
Paris
Brest
Bordeaux
Toulouse
Lyons
Marseille
SPAIN
Madrid
Burgos
Cordova
Barcelona
Gibraltar
PORTUGAL
Lisbon
BALEARIC IS.
CORSICA
SARDINIA
SICILY
Mediterranean
Sea
ALGERIA
MOROCCO
TUNIS
SWITZ.
ITALY
Rome
Naples
Milan
Venice
Adriatic
Berlin
Munich
Vienna
AUSTRIA
Prague
CZECHOSLOVAKIA
Budapest
HUNGARY
POLAND
Warsaw
Cracow
LATVIA
LITHUANIA
EAST PRUSSIA
Minsk
Leningrad
Moscow
UNION OF SOVIET
SOCIALIST REPUBLICS
Kharkov
BESSARABIA
TRANSYLVANIA
ROUMANIA
Bucharest
BULGARIA
Sofia
YUGOSLAVIA
Belgrade
SERBIA
CROATIA
ALBANIA
GREECE
Athens
CRETE
Black
Sea
TURKEY
CYPRUS

అంటే, యుద్ధ ప్రయత్నాలలో ప్రతి ఒక్కరు కూడా తమ వంతు పాత్రను నిర్వహించవలసి వచ్చింది. రెండవది, ఈ యుద్ధ పరిధి మాదిరిగానే, దీని వ్యూహం కూడా ప్రపంచ వ్యాప్తమైనట్టిది. దీనికి సంబంధించిన యుద్ధాలు భూగోళంలోని అన్ని ప్రాంతాలలో జరిగాయి. మాటకి ఆర్కిటిక్ ప్రాంతంలోని మంచు ప్రాంతాలలోను, ఉత్తర ఆఫ్రికాలోని ఎడారులలోను, బర్మా న్యూగినియా అడవులలోను, అట్లాంటిక్ సముద్రంలోను, దూర ప్రాచ్యంలోని పసిఫిక్ దీవులలోను దీనికి సంబంధించిన యుద్ధాలు జరిగాయి.

మూడవది, యుద్ధ పద్ధతులు, వ్యూహాలతో చూసినను, ఈ యుద్ధానికి, మొదటి ప్రపంచ యుద్ధానికి, ఎంతో వ్యత్యాసముంది. మొదటి ప్రపంచ యుద్ధం స్తబ్దమైనదే (Static) గాక, ఇది కందకాలలో దాగుకొని యుద్ధం చేసే స్వభావంతో ముఖ్యంగా కూడుకొన్నటువంటిది. అలాగాక రెండవ ప్రపంచ యుద్ధమనేది, కనీవినీ ఎరుగని వేగంతో నడిచింది. హిట్లర్ నడిపిన మెరుపు యుద్ధం లేక 'బిట్జ్‌క్రీగ్' (Blitz Krieg) మూడు నెలల కాలంలోనే, ఆరుదేశాలు ఓడిపోయేటట్లు చేసింది. దీనికంతటికీ ప్రధాన కారణం జర్మనీ పదాతి, వాయు సేనలు, సరఫరా శాఖల మధ్య సన్నిహిత సంబంధం ఉండడమే. ఈ యుద్ధ మరో లక్షణమేమంటే, విమానాలను ప్రధానమైన ఆయుధంగా ఉపయోగించడం. వాయుశక్తి పాతయుద్ధ సంప్రదాయాలను దాటి, రక్షణకు సంబంధించినవి — మట్టుపెట్టి సైనికులకు, పౌరులకు మధ్యగల భేదాన్ని తుడిచివేసింది.

చివరిగా, ఈ యుద్ధం వివిధ భావాలకు, దేశాలకు మధ్య జరిగిన యుద్ధంగా చెప్పవచ్చు, తాము 'గొప్పజాతి (Master race) కి చెందిన వారమనే భావనచే ప్రేరేపించబడిన నాజీలు తాము ఉన్నత వర్గీయులమని, ఉన్నత స్థాయిలో జీవించాలని, తమ సముల తోడ్పాటులో తక్కువ జాతుల వారుండాలని, తలంచినారు. ఈ నమ్మకమే, ఇతర దేశాలపై వారి అన్యాయ దురాక్రమణలకు మూలమైంది. దీనితో పాటు, నాజీజం, ఫాసిజం వ్యక్తి స్వేచ్ఛకు ఎలాంటి అవకాశంలేని సంపూర్ణ నిరంకుశత్వాన్ని స్థాపించాలని పూనకున్నాయి. ఇది పశ్చిమ ఐరోపాలో నెలకొనియున్న ప్రజాస్వామ్య జీవన విధానానికి ఒక సవాలుగా పరిణమించింది. అలాగే, ఈ ప్రజాస్వామ్య జీవన విధానాన్ని పరిరక్షించుకోవడానికి మిత్రరాజ్యము (Allied Powers) కంకణం కట్టుకొన్నాయి. ఈ విధంగా, మిత్రరాజ్యాల సిద్ధాంతం అక్షరాజ్యాల సిద్ధాంతానికి భిన్నంగా నిల్చింది. స్పష్టమైనదేమంటే, కేవలం రాజకీయ స్వేచ్ఛ పణంగా పెట్టబడటమే కాకుండా ఐరోపా నాగరికతకే ముప్పు వాటిల్లింది.

## 22.4 యుద్ధ దశలు — ప్రధాన ఘట్టాలు

1939, సెప్టెంబర్‌లో జర్మనీ, పోలాండ్‌పై దాడి చేయడంతో, యుద్ధం మొదలైంది. ఇక్కడ జర్మన్ల "బ్లిట్జ్ క్రీగ్" (మెరుపు యుద్ధం) వ్యూహం ప్రదర్శించబడి, పోలాండ్ రాజధానియైన 'వార్సా' పదిహేను రోజులలోనే పతనం గావించబడింది. అంటే మొత్తం ఆరువారాలలోపే, పోలాండ్ జర్మనీ దాడిని ఎదుర్కోవడంలో విఫలురాలైంది. అలాగే, హిట్లర్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, రష్యా కూడా పోలాండ్‌పై దాడి జరిగింది. జర్మనీ, రష్యాలు — ఇద్దరు దురాక్రమణదారులు — పోలాండ్‌ను తమ మధ్య పంచుకున్నాయి.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. రెండవ ప్రపంచ యుద్ధానికి కారణ భూతులై, దురాక్రమణలు చేసిన, మూడు రాజ్యాలను పేర్కొనుము.
2. రెండవ ప్రపంచ యుద్ధానికి గల మూడు ముఖ్య లక్షణాలను పేర్కొనుము.



B R A O U

యుద్ధానికి అవసరమయ్యే ఆయుధాల తయారీకి ఉపయోగపడే ఇనుప గనుల నిమిత్తం, హిట్లర్ నార్వేపై దాడిచేశాడు. దాని తర్వాత వెంట వెంటనే, డెన్మార్క్, హాలెండ్, బెల్జియం, ఫ్రాన్స్‌లను వశపరచుకున్నాడు. జర్మన్ సైన్యం 1940 జూన్ 5న ఫ్రాన్స్‌లో ప్రవేశించి, మూడు వారాల లోపునే ఫ్రెంచ్ జనరల్ అయిన మార్షల్ పెటేన్‌ను ఎలాంటి షరతులు లేకుండానే లొంగిపోయేటట్లు చేసింది హిట్లర్ బ్లిట్జ్‌క్రీగ్ (మెరుపు యుద్ధం) విజయాన్ని చూసి ప్రపంచం మొత్తం ఆశ్చర్యంలో మునిగిపోయింది. ముస్సోలినీ నాయకత్వంలోని ఇటలీ, జర్మనీ తరపున ఇప్పుడు యుద్ధంలో చేరింది.

హిట్లర్ గనుక వెంటనే బ్రిటన్‌పై దాడిచేసి ఉంటే, మొత్తం యుద్ధ ఫలితమే వేరేవిధంగా ఉండేది. కాని, హిట్లర్ ఫ్రాన్స్‌పై దెబ్బతీసిన తరువాత, పెద్దఎత్తున నగరాలపై, బాంబుల వర్షం కురిపిస్తూ, నౌకలను ముంచివేయడం ద్వారా ఇంగ్లాండ్ ధైర్యాన్ని సడలింపజేయాలని రెండు నెలలు గడిపాడు. ఆంగ్ల పారిశ్రామిక ప్రాంతాలు, నౌకాశ్రయాలు, లండన్ రాజధానీ నగరం కూడా విపరీత విమానదాడులకు గురైనాయి; ఎందరో పౌరులు ప్రాణాలను కోల్పోయారు. అయినప్పటికీ, ఇంగ్లీషువారు పట్టుదలతో పోరాడారు. వారి ధైర్యం సడలలేదు. బ్రిటన్ హిట్లర్‌కు వ్యతిరేకంగా దృఢవిశ్వాసంతో ఎదురొడ్డి పోరాడినది. 1940—41 మధ్య కాలంలో (దీనిని 'బ్రిటన్ యుద్ధం' అని అంటారు) బ్రిటన్ లొంగదీసుకోవడంలో జర్మనీ విఫలం కావడమనేది చివరకు అది జర్మన్ పరాజయానికి కారణమైంది.

ఫ్రాన్స్ పతనం చెందిన తరువాత ముస్సోలినీ యుద్ధంలో ప్రవేశించడానికి ప్రధాన లక్ష్యం, బ్రిటన్‌లో నెలకొన్న విషయ పరిస్థితిని అవకాశంగా తీసుకొని, ఉత్తర ఆఫ్రికాలోని బ్రిటిష్ వలసలను ముఖ్యంగా ఈజిప్టు, సూయజ్ కాలువలను వశపరచుకోవడం ప్రారంభంలో ఇటాలియన్లు కొంత విజయాన్ని సాధించారు; కానీ వెంటనే జనరల్ వేవెల్ వారిని తరిమివేసి ఇరిట్రియా, అబిసీనియా, సైరెనై కాలాంటి ఆఫ్రికాలోని వలసలను చాలా వరకు హస్తగతం చేసుకున్నాడు. చాలామంది ఇటాలియన్లు ఇతనికి లొంగిపోవడమేగాక, దాదాపు 1,40,000 మంది ఖైదు చేయబడ్డారు. ఇటలీని రక్షించుకోడానికి, రోమెల్ నాయకత్వంలో జర్మనీ సైన్యం ఉత్తర ఆఫ్రికా చేరుకున్నది. ఇతడు అలెగ్జాండ్రియాకు 80 మైళ్ల దూరం వరకు వచ్చి, సూయజ్ కాలువను ఆక్రమించడానికి ప్రయత్నించాడు. అయితే, జనరల్ మాంట్‌గోమరీ ఈ పరిస్థితి నుండి సూయజ్ కాలువను పరిరక్షించి, రోమెల్ సైన్యాన్ని 1942 అక్టోబర్‌లో ఎల్ అలామీన్ వద్ద ఓడించి, ఎడారి పశ్చిమ దిశగుండా వెనక్కి తరలించి వేశాడు. బ్రిటీష్ వారి ఈ విజయం ఈ యుద్ధంలో ఒక గొప్ప మలుపులాంటిది. ఆఫ్రికా విషయంలో ముస్సోలినీ పన్నాగం విఫలమైంది. మీదుమిక్కిలి ఉత్తర ఆఫ్రికాలో మిత్రరాజ్యాలు సాధించిన విజయం అతని పతనానికి నాంది పలికింది

1941వ సంవత్సరం మిత్ర రాజ్యాలకు అతిక్లిష్టమైన సంవత్సరం. బ్రిటన్ వ్యతిరేకతను తెలిపినప్పటికీ, జర్మనీ గ్రీస్‌ను జయించి, మధ్యప్రాచ్యం (Middle East) ను భయపెట్టే స్థితిలో ఉంది. తరువాత హిట్లర్, రష్యామీదకి తన పెద్ద సైన్యాన్ని పంపించాడు. ప్రారంభంలో బ్రహ్మాండమైన విజయాలను సాధించాడు. 1940లో జర్మనీ, ఇటలీలతో కమ్యూనిస్టు వ్యతిరేక ఒప్పందంపై జపాన్ సంతకాలు చేసింది. ఆ విధంగా బెర్లిన్, రోమ్, టోక్యోల అక్షరాజ్య కూటమి ఏర్పడింది. జపాన్ అమెరికాను యుద్ధం చేసేటట్లు పురికొల్పుటకు, పెరల్ హార్బర్‌లోని అమెరికా నౌకాదళంపై బాంబులను వేసింది. వరుసగా విజయాలను సాధిస్తూ, ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచేసింది. ఆ విధంగా మిత్రరాజ్యాలకు, నలువైపులా అపాయం ఎక్కువైంది.

రష్యాపై దాడిచేయుటకు హిట్లర్ విస్తృతమైన ఏర్పాట్లు చేశాడు. జర్మన్ సైన్యం వెయ్యిమైళ్ల యుద్ధప్రాంతం (Front) గుండా పురోగమించింది. మూడు బ్రహ్మాండమైన దాడులు నిర్వహించబడ్డాయి. ఉత్తర దిశగా లెనిన్ గ్రాడ్‌పైకి, మధ్యగా మాస్కోనగరం పైకి, దక్షిణంగా స్టాలిన్ గ్రాడ్‌పైకి, జర్మన్ సైనికులు లెనిన్‌గ్రాడ్, మాస్కోలకు అతి చేరువలోకి వచ్చారు. కాని, రష్యా సైనికుల ప్రతిఘటన కారణంగా ఆగిపోవలసి వచ్చింది. వంతెనలు, ఫ్యాక్టరీలను, రైల్వేలను, పంటలను నాశనం చేసుకుంటూ రష్యన్ సైనికులు తెలివిగా



BRAOU

పురోగమిస్తున్న జర్మన్ సైన్యానికి ముందు తిరోగమనించారు. ధైర్యాన్ని కూడతెచ్చుకొని స్టాలిన్‌గ్రాడ్ వద్ద రష్యన్‌లు శత్రువుతో ఢీకొన్నారు. చరిత్రాత్మక యుద్ధం దాదాపు ఆరుమాసాలు నడిచింది. సెప్టెంబర్ 1942లో రష్యన్‌లు త్రిప్పికొట్టారు. 3,30,000 సంఖ్య నుండి 12,000 లకు క్షీణించిన జర్మన్‌సైన్యం లొంగిపోయింది. ఇది అంత్యానికి ఆరంభం.

ఈలోపుగా, పసిఫిక్ రంగంలో మిత్రరాజ్యాలు వరుసగా అపజయాలను పొందాయి. పెరల్ హార్బర్‌పై బాంబుదాడి జరిపిన మూడు రోజుల అనంతరం, "ప్రిన్స్ ఆఫ్ వేల్స్" 'రిపల్స్' అను పేర్లుగల రెండు బ్రిటిష్ యుద్ధ నౌకలను సయామ్ సింధుశాఖలో జపాన్ ముంచివేసింది. జపనీయులు వరుసగా హాంగ్‌కాంగ్, వేక్ (Wake) మలయా, సింగపూర్, బర్మాలను తమ వశం చేసుకొన్నారు. డచ్చి తూర్పు ఇండియా దీవులను దాటివెళ్లారు. నాలుగు మాసాల గట్టి పోరాటం అనంతరం, ఫిలిప్పయిన్స్ దీవులు లొంగిపోయాయి. అక్టోబర్, 1941 నాటికి ఇండియా తూర్పు ద్వారాల వద్ద ఆస్ట్రేలియా ఉత్తర ద్వారాల వద్ద జపనీయులు తట్టనారంభించారు.

1943 సంవత్సర ప్రారంభం నుంచి మిత్రరాజ్యాల అవకాశాలుమెరుగయ్యాయి. అలామిన్, స్టాలిన్‌గ్రాడ్ విజయాలు, హిట్లర్ పథకాన్ని దెబ్బకొట్టాయి. మిత్రరాజ్యాల విజయం తథ్యమైంది, కాని హిట్లర్ గట్టి శత్రువు. అతడిని అధిగమించటానికి రెండు సంవత్సరాల పటుతర పోరాటం అవసరమైంది.

మాంట్‌గోమరీ నడుపుతున్న ఎనిమిదవ సైన్యం (Eight Army) రోమెల్‌ను వెంటాడుతుండగా అమెరికన్ జనరల్ ఐసెన్‌హోవర్ నాయకత్వం క్రింద బ్రిటిష్ — అమెరికన్ సైన్యం వాయువ్య ఆఫ్రికాలో అల్జీర్స్ సమీపంలో నిలిచింది. చాలా పోరాటాల అనంతరం, రెండు మిత్రసైన్యాలు టునీషియాలో కలిశాయి. మే 1943లో శత్రుసైన్యాలు పూర్తిగా తొలగించబడ్డాయి. మిత్రరాజ్యాలు తరువాత దాడిచేసి, సిసిలీని ఆక్రమించాయి. అక్కడ నుండి ఇటలీ మధ్య భాగానికి వెళ్లి రోమ్‌పై దాడికి పూనుకున్నారు. ముస్సోలినీ పదవిని కోల్పోయాడు. ఏ షరతులు లేకుండా ఇటలీ లొంగిపోయింది. కాని, ఇటలీలో ఉన్న జర్మన్ సైన్యం గట్టి ప్రతిఘటన ఇచ్చింది. ఐదుమాసాల వరకు మిత్రరాజ్యాల సైన్యాన్ని నిలిపివేసింది. జూన్ 1944లో రోమ్ జయించబడింది. దీనికి ముందే ఫాసిస్ట్ వ్యతిరేకుల చేత ముస్సోలినీ కాల్చి చంపబడ్డాడు. ఈ లోపుగా మిత్రరాజ్యాలు పశ్చిమం నుండి జర్మనీపై దాడి చేయటానికి సన్నద్ధమవుతున్నాయి. దీనికి ముందు చర్యగా, జర్మనీ మీద నిరంతర భీకరమైన బాంబుదాడిని ప్రారంభించారు. రూర్ ఇతర పారిశ్రామిక కేంద్రాలు, రైల్వేలు, కాలువలు అన్నీ ఈ భారీ విమానదాడుల విధ్వంసక ఫలితాలను అనుభవించాయి. ఈ విధంగా జర్మనీ మీద తుదిదాడికి రంగం సిద్ధం చేయబడింది. జూన్ 6, 1944న ఐసెన్ హోవర్ నాయకత్వంలో పెద్ద మిత్రరాజ్య సైన్యాలు నార్మండీలో నిలిచాయి. జర్మన్‌లు గట్టి ప్రతిఘటనను ఇచ్చినా, ప్రతిచోట వారు వెనుకకు నెట్టివేయబడ్డారు. ఆగస్టులో పారిస్ విముక్తిని పొందింది. తర్వాత బెల్జియం, హాలెండ్‌ల నుండి, జర్మన్‌లు పారద్రోలబడ్డారు. 1944 చివరలో, జర్మనీ పశ్చిమ సరిహద్దులో మిత్రసైన్యాలు సమీకరించబడ్డాయి. తదుపరి అవి జర్మనీలోకి ప్రవేశించి, రైన్‌కుండా వెళ్తూ బెర్లిన్‌వైపు పయనించాయి. ఈ లోపుగా రష్యన్‌ను పోలెండ్ ద్వారా పెద్ద దాడిని ప్రారంభించి బెర్లిన్‌లో పోరు సల్పుటమైంది. హిట్లర్ ఆత్మహత్య చేసుకొన్నాడు. మే 7, 1945న, ఏ షరతులు లేకుండా జర్మనీ లొంగిపోయింది.

జర్మనీ, ఇటలీలు లొంగిపోయినప్పటికీ యుద్ధం మాత్రం ముగియలేదు. జపాన్ పోరును కొనసాగించింది. బర్మా అడవులలో బ్రిటిష్ — ఇండియన్ సైన్యం ఒకటి జపాన్‌తో పోరాడింది; అమెరికన్లు మాత్రం నైరుతి పసిఫిక్‌లోనున్న జపాన్ స్థావరాలపై దాడులను ప్రారంభించారు. క్రమక్రమంగా అమెరికన్లు జపాన్ దగ్గరగానున్న దీవులను పట్టుకోసాగారు. ఈ దీవులపై విమానదాడులు కూడా మొదలైనై సోలమన్స్, మరియానా దీవులు పట్టుబడ్డాయి. జనవరి, 1945లో ఫిలిప్పీన్స్ దీవులు తిరిగి జయించబడ్డాయి. టోక్యోకు 1000 మైళ్ల దూరాన ఉన్న ఓకినావా, భీకర పోరాటం అనంతరం, శత్రువశమైంది. రెండువైపుల జననష్టం అధికమైంది. జపాన్

BRAOU

లొంగిపోకపోతే సర్వనాశనానికి గురిచేయబడుతుందని, మిత్రరాజ్యాలు ఇక్కడ జపాన్‌కు తుది హెచ్చరికలు ఇచ్చాయి. జపాన్ ప్రభుత్వం, దీనిని కొట్టిపారవేసింది. ఆ తర్వాత అమెరికన్లు మొదట హిరోషిమా మీద, తదుపరి నాగసాకి మీద రెండు చిన్న ఆటంబాంబులను వేశారు. ఈ రెండు నగరాలు సర్వనాశనమయ్యాయి. నిరాశా పరిస్థితిని గమనించి, జపాన్ 14 ఆగస్టు, 1945న లొంగిపోయింది. దీనితో యుద్ధం అన్ని చోట్లా ముగిసింది.

## 22.5 శాంతి షరతులు

మిత్రరాజ్యాలు జర్మనీ, జపాన్‌లను లొంగదీసుకున్న తరువాత శాంతిని ఏర్పరచడం, యుద్ధానంతరం పునర్వ్యవస్థీకరణ వంటి కష్టమైన సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. సంక్లిష్టమైన పరిస్థితి అలముకొని ఉండటం, వివిధ ఉన్నత స్థాయి సమావేశాలలో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేయబడినప్పటికీ, సాంప్రదాయ పద్ధతిని విడనాడి, సమస్యలను దశలవారీగా క్రమక్రమంగా పరిష్కరించుకోవాలని తలంచబడింది. చివరిగా, రాజీమార్గం కనుక్కోవడమనేది, అగ్రరాజ్యాలైన రష్యా, బ్రిటన్, అమెరికాల ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని, రాజకీయ యధార్థవాదం తెలుసుకోనేటట్లు చేసింది. అందువల్ల, శాంతిని ఏర్పరచడంలో గల జటిలమైన సమస్యలను పరిష్కరించడానికి, 1945లో పాట్స్‌డామ్ (Potsdam) లో విదేశాంగ మంత్రుల మండలి స్థాపించబడింది.

1947లో, ఇటలీతో మాజీ అక్షరాజ్య భాగస్వాములైన (Axis Satellites) రుమేనియా, బల్గేరియా, హంగరీ, ఫిన్‌లాండ్‌లతో శాంతి సంధులు ఏర్పరచుకోబడ్డాయి.

### 22.5.1 ఇటలీతో శాంతి షరతులు

ఇటలీకి ఆఫ్రికాలో ఉన్న వలసలైన లిబియా, ఇరిట్రియా, ఇటాలియన్ సోమాలి లాండ్‌లు, దానినుండి లాక్కోబడ్డాయి. యుద్ధకాలంలో ఇటలీ నియంత్రణ నుండి విముక్తిచేయబడిన ఇథియోపియా, అల్బేనియాల స్వతంత్రతను, సార్వభౌమత్వాన్ని గౌరవిస్తానని, ఇటలీ ఒప్పుకుంది. ఇది గ్రీస్‌కు డెడకనీస్ దీవులను ఇచ్చివేసింది. ఇటలీకి వాయవ్యదిశలో గల సరిహద్దును ఫ్రాన్స్‌కు అనుకూలంగా ఈశాన్య దిశలోనున్న సరిహద్దును యుగొస్లావియాకు అనుకూలంగా మార్చబడ్డాయి. దీనితోపాటు యుగొస్లావియా ఏడ్రియాటిక్ దీవును కూడా పొందింది. ఇటలీ, యుగొస్లావియాలకు మధ్య ఎంతో కాలంగా వివాదాస్పదంగా ఉన్న ట్రియస్ట్ అనే ఏడ్రియాటిక్ నగరం, స్వతంత్ర భూభాగంగా చేయబడి ఐక్యరాజ్య సమితి యొక్క భద్రతా మండలిచే నియమించబడిన గవర్నర్‌చే పాలించబడే ఏర్పాట్లు చేయబడ్డాయి. ఇటలీ సైన్యం 2,50,000కు కుదించబడింది; ఇటలీ 369 మిలియన్ డాలర్ల యుద్ధ నష్టం చెల్లించేటట్లు నిర్ణయించబడింది.

### 22.5.2 రుమేనియా, బల్గేరియా, హంగరీలతో సంధులు

ఈ సంధులన్నియు, సైనిక బలాలను కుదించేటందుకు, యుద్ధ పరిహారాన్ని చెల్లించేటందుకూ, మానవ హక్కులకు, ప్రాథమిక స్వేచ్ఛలకు హామీలివ్వడానికి, ఏర్పాటుగాబడ్డవే. అయితే ఒక బల్గేరియాను మినహాయిస్తే, మిగతా దేశాలన్నీ తమ తమ భూభాగాలను పోగొట్టుకున్నటువంటివే. రుమేనియా విషయంలో చూస్తే, అది రష్యాకు బెసరేబియాను, బల్గేరియాకు దక్షిణ డొబ్రుజాను, తన భూభాగాల నుండి వదులుకుంది. అలాగే, హంగరి, రుమేనియాకు ట్రాన్సిల్వేనియాను, జెకొస్లవేకియాకు కొన్ని స్లోవాలియన్ భూభాగాలను, తిరిగి ఇవ్వాల్సి రావడం జరిగింది. ఫిన్‌లాండ్ కరెలియన్ ఇస్తమస్, పెట్సామో జిల్లాను రష్యాకు వదులుకోవాల్సి వచ్చింది.



BRAOU

## 22.5.3 జర్మనీకి సంబంధించిన ఏర్పాటు

1945లో యాల్టావద్ద ఏర్పరచబడిన మిత్రరాజ్యాల సమావేశంలో జర్మనీ ఆక్రమణ, నియంత్రణలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. యుద్ధానంతరం జర్మనీని, మూడు ప్రధాన జోన్ల(Zones)గా విభజించి, ఒక్కొక్కదాన్ని మూడు మిత్రరాజ్యాలైన బ్రిటన్, అమెరికా, రష్యాలకు అప్పగించాలని, ఇవిగాక మరో చిన్న జోన్‌ను ఏర్పరచి, ఫ్రాన్స్‌కు ఇవ్వాలని, ఒక అంగీకారం కుదిరింది. అలాగే జర్మనీలో నిసైనికీకరణను ప్రవేశపెట్టాలని, నాజీలను నామరూపాలు లేకుండా చేయాలనీ, నిర్ణయించబడింది. యాల్టా సమావేశంలో నిర్ణయించబడినట్లే యుద్ధం ముగిసిన తర్వాత, మిత్రరాజ్యాలు మొత్తం జర్మనీ రాజ్యాన్ని ఆక్రమించుకున్నాయి. ఏ ఏ దేశానికి కేటాయించిన ప్రత్యేక జోన్‌పై ఆయా దేశపు సైన్యాధ్యక్షుడు నియంత్రణను, అధికారాన్ని కలిగి యుంటాడు. అయితే, వివిధ జోన్ల మధ్య సమన్వయాన్ని ఏర్పరచడానికి, ఈ నాలుగు జోన్ల ప్రధాన, సైనికాధికారులతో కూడిన మిత్రరాజ్య నియంత్రణా మండలి (Allied Centrol Council) నొకదాన్ని ఏర్పరచారు. ఇది మొత్తం జర్మనీ భూభాగంపై నియంత్రణ, అధికారాన్ని కలిగియుంటుంది. మిత్రరాజ్య సైనికాధికారులు, జర్మనీని నిరాయుధికంగా చేసి, జర్మనీకి చెందిన ప్రతి జీవన రంగాన్నుండి నాజీజాన్ని తుద ముట్టించడానికి కృషి చేశారు. అలాగే వారు, ఇంతకు ముందెన్నడూ లేనటువంటి, అంతర్ — మిత్రరాజ్య సైనిక న్యాయస్థానా (Inter Allied Military Tribunal)నొకదాన్ని, నాజీ యుద్ధ నేరస్థులను విచారణ జరిపేందుకు, నరేంబర్గ్‌లో ఏర్పాటు చేశారు. నాజీ విదేశాంగ మంత్రియైన రిబెన్‌ట్రాప్, నాజీ పార్టీ తాత్వికవేత్త అయిన రోసెన్‌బర్గ్‌తో సహా, పది మంది నాజీ ఉద్దండులు ఉరితీయబడ్డారు. ఇక కొద్ది నిముషాల్లో ఉరికంబం ఎక్కిస్తారనే దానికి ముందు, గోరింగ్ విషం పుచ్చుకుని, ఆత్మహత్య చేసుకున్నాడు.

జర్మనీపై విధించే సంధి షరతుల విషయంలో, ఒక అంగీకారానికి రావడంలో, మిత్రరాజ్యాలు విఫలమయ్యాయి, కమ్యూనిస్ట్‌లే కీలక పాత్ర వహించగల ప్రభావవంతమైన ఒకే రాజకీయ పార్టీ బాలిష్టంగా ఉండే కేంద్రీయ ప్రభుత్వాన్ని స్థాపించాలని, రష్యన్లు కోరారు. మరో ప్రక్క, స్థానిక స్వయం ప్రతిపత్తి కలిగి, వివిధ రాజకీయ పార్టీలకు పోటీ ఉండే జర్మనీ సమాఖ్యాను స్థాపించాలని, అమెరికా, బ్రిటన్‌లు వాంఛించాయి. ఇంకా రష్యా, జర్మనీ త్వరితగతిన పారిశ్రామికీకరణ చెందాలని కోరింది. అయితే, జర్మనీ వేగంగా పారిశ్రామికీకరణ చెందిన గొప్ప దేశంగా పునర్నిర్మాణం చెందటమనేది, అమెరికా, బ్రిటన్‌లకు ఇష్టంలేదు. ఈ విధంగా, వీటి మధ్య తీవ్ర భేదాభిప్రాయాలున్నందున, ఇక తమ ఇష్టం వచ్చిన రీతిలో, వేర్వేరు చర్యలను తీసుకున్నాయి. దీని ఫలితంగా, రెండు జర్మనీలు ఏర్పడ్డాయి—ఇందులో ఒకటి, బాన్ రాజధానిగా గల పశ్చిమ జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్. రెండవది, రష్యా ఆధీనంలో ఉన్న బెర్లిన్ సెక్టర్ (విభాగం) రాజధానిగాగల జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్. అయితే, ఈ రెండు రిపబ్లిక్‌ల నుండి, బెర్లిన్ నగరం మినహాయించబడింది. వాస్తవంగా చూస్తే, జర్మనీ విభజించబడింది. కానీ, ఈ రెండు రాజ్యాల సైనిక వ్యవహారాలు, విదేశ సంబంధాలు, ఆక్రమిత దేశాల నియంత్రణలో ఉన్నందున, శివి సార్వభౌమ రాజ్యాలు కావు.

## 22.5.4 జపాన్‌తో సంధి

జపాన్ లొంగిపోయిన తరువాత, జనరల్ మెకార్థర్ ఆధ్వర్యంలో మిత్రరాజ్యాలు దానిని ఆక్రమించుకున్నాయి. యుద్ధ కాలంలో జపాన్‌కు సంబంధించిన, మిత్రరాజ్యాల వివిధ సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే పని, అతనికి అప్పగించబడింది. 1914 నుండి పసిఫిక్ ప్రాంతంలో జపాన్ సాధించిన రాజ్య భాగాలన్నిటినీ కోల్పోయింది; చైనా నుండి అది తీసుకున్న ప్రాంతాలన్నిటినీ, తిరిగి చైనాకు ఇచ్చివేసింది. పాత సామ్రాజ్యవాద రాజ్యాంగాన్ని రద్దు చేసి, దాని స్థానే, కొత్తది, ఎక్కువ ఉదారవాద, ప్రజాస్వామికపరమైన రాజ్యాంగాన్ని, మెకార్థర్ ప్రవేశపెట్టాడు. రాజరికం కొనసాగించబడింది; కాని, ఇంతవరకూ చక్రవర్తి చుట్టూ

పరివేష్టితమైవున్న దైవత్వం (Divinity), తొలగించబడింది.'షింటో', మతానికి రాజ్య మద్దతు తీసివేయబడింది; పాఠశాలలో దాని జాతీయవాద సూత్రాల బోధన నిషేధించబడింది. మెకార్థర్, జపాన్ సైనిక, నౌకాదళాలను, ఆయుధాలు లేకుండా, కదలిక లేకుండా (demobilised) చేశాడు; ఆయుధాలు, నౌకాదళ సంబంధమైన నౌకలు, వాయు సామగ్రులను రద్దు చేయటం కాని, మిత్ర రాజ్యాలకు తరలించడం కాని జరిగింది; నిర్బంధ సైనిక పద్ధతి రద్దు చేయబడింది. జర్మనీలోవలే, చాలామంది సైనిక అగ్రగణ్యులు, నాయకులు — జనరల్ తమాషిటా, టోజో వంటి వాళ్ళు యుద్ధ నేరస్థులుగా ఉరి తీయబడ్డారు. ఆరు సంవత్సరాల తరబడి సాగిన సుదీర్ఘ చర్చల అనంతరం, జపాన్‌తో 1951లో శాంతి సంధి సంతకం చేయబడింది. రష్యా సంతకం చేయలేదు.

## 22.6 యుద్ధ ఫలితాలు

రెండవ ప్రపంచయుద్ధం, ఐరోపా రాజ్యాల సాపేక్ష (relative) హోదాలను గొప్పగా మార్చివేసింది. అక్షరాజ్యాలు, వాటి ఆధారిత రాజ్యాల (satelites) పతనం, తూర్పు ఐరోపాలో రష్యా తనకు గొప్ప పలుకుబడితో కూడిన స్థానాన్ని పటిష్టపరచుకొనటానికి వీలైంది. హంగేరీ, రుమేనియా, బల్గేరియాలలో సోవియట్ రష్యా ప్రాబల్యం ఎదురులేనిదైంది. ఈ దేశాలలో ప్రతిచోట, ''ప్రజాగణ రాజ్యాలు (Peoples Republics)'' ఏర్పాటు చేయబడ్డాయి; వీటిలో కమ్యూనిస్ట్ అల్ప సంఖ్యాకవర్గాలు మాస్కో అండతో, రాజకీయాధికారాన్ని చెలాయిస్తూ క్రమేణా సోవియట్ నమూనా ఆధారంగా, ఆర్థిక, సామాజిక వ్యవస్థలను రూపొందించుకున్నారు.

జెకొస్లొవేకియాలో, 1945లో రష్యా సహాయంతో కుట్ర ద్వారా కమ్యూనిస్ట్‌లు అధికారాన్ని కైవసం చేసుకున్నారు. అప్పటి నుండి ఈ దేశం, ''స్లావ్‌కోట''లో అంతర్లీనమైంది జర్మనీతో తాత్కాలిక నిర్యుద్ధ ఒడంబడిక (Non–aggression pact)ను చేసుకొనుట ద్వారా యుద్ధపు తొలి రోజుల్ని, రష్యా తాను మొదటి ప్రపంచ యుద్ధ కారణంగా కోల్పోయిన చాలా రాజ్య భాగాన్ని తిరిగి సంపదించుకోవటానికి వుపయోగించుకుంది. ఎస్టోనియా, లట్వియా, లిథూనియా, పోలాండ్, ఫిన్‌లాండ్‌లలో కొన్ని భాగాలు — రష్యా ఆ విధంగా, తిరిగి సంపాదించిన భూభాగాల్లోనివే. ఈ విధంగా బాల్టిక్ సముద్రాన్నుండి ఏజియన్ సముద్రం వరకు, పొడవైన వరుసలో వున్న రాజ్యాలన్నీ, రష్యా రక్షణ నియంత్రణ క్రిందకు తేబడ్డాయి.

అయితే, రష్యా ప్రాబల్యమనే ''ఇనుపతెర (Iron curtain)'' వెనుక, ఒక మినహాయింపు detention)సూత్రముంది. మార్షల్ టిటో నాయకత్వం క్రింద వున్న యుగోస్లేవియా, రష్యా తన వుపగ్రహ రాజ్యాల నుండి కోరుతున్న పూర్తి విధేయతా సూత్రానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, మాస్కో ప్రభావ మండలాన్నుండి తొలగి, బయట వుండసాగింది. తూర్పు ఐరోపాలో అమెరికా ఆర్థిక, సైనిక సహాయంతో రెండు దేశాలు—గ్రీస్, టర్కీ—మాత్రమే, సోవియట్ యూనియన్ కక్ష నుండి బయట వుంచబడ్డాయి. ఈ విధంగా, మొదటి ప్రపంచ యుద్ధానంతరం, బీదరిక, క్షీణదశలో నుండి, రాజ్యాల కుటుంబాల నుండి వెలివేయబడినట్లుగా భావించబడిన రష్యా, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఐరోపాలో ప్రాబల్య శక్తిగా అవతరించింది. పశ్చిమ ఐరోపాలో, చిన్న, పెద్ద రాజ్యాలు, సహాయం, రక్షణ కొరకు అమెరికా నాశ్రయించసాగాయి. ఈ విధంగా, ఈ రెండు అగ్రరాజ్యాల (Super Powers) అవతరణతో, ఐరోపా, ప్రపంచంలోని సమతుల్య ప్రాబల్యత (Balance of Power) మార్పు చెందింది.

మానవాళి వునికికే ప్రమాదంగా పరిణమించిన నాజీ, ఫాసిస్ట్ శక్తులు, రెండవ ప్రపంచ యుద్ధం ద్వారా నాశనం చేయబడినప్పటికీ, ఈ యుద్ధ పర్యవసానంగా, సైనిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో అగ్రరాజ్యాల (Super Powers) మధ్య వున్న స్పర్థను స్థాపుగా చేసికొని, ప్రపంచ వివిధ భాగాల్లో, ''ప్రచ్ఛన్న యుద్ధ (Cold War)''

వాతావరణం నెలకొన్నది. ఈ పరిస్థితి రెండు దశాబ్దాల వరకు కొనసాగింది; దీని పర్యవసానంగా, అలీన రాజ్యోద్యమం ఆవిర్భవించింది; ఈ రాజ్యాలు, రెండు ప్రాబల్య శక్తుల (Power Blocks) నుండి దూరంగా వుండాలని నిశ్చయించుకున్నాయి. ఈ విధంగా యుద్ధ శక్తులను అదుపులో వుంచేందుకై, ఒక సమతుల్య శక్తి ఆవిర్భవించింది.

యుద్ధం వల్ల వచ్చిన ఇంకొక సత్ఫలితమేమంటే, శతాబ్దాల తరబడివున్న వలస పరిపాలన నుండి, ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా భాగాలలోని అనేక దేశాలు విముక్తి పొందాయి. ఇది సులభం, సాధ్యం కావటానికి దోహదపడిన పరిణామం యుద్ధ అలసటను పొందిన బ్రిటన్, ఫ్రాన్స్, ఇతర యిరోపా వలస రాజ్యాధికారం గల రాజ్యాలు, తమ వలస ప్రజలకు స్వాతంత్ర్యాన్నిచ్చుట కంగీకరించటం, ఆటువంటి పరిస్థితులలో స్వాతంత్ర్యాన్ని పొందిన దేశాల్లో, ఇండియా ఒకటి.

సమకాలీన ప్రపంచానికి, రాబోవుతరాల వారికికూడా, అత్యంత ప్రాముఖ్యతకల యుద్ధఫలితం — 24 అక్టోబర్, 1945న ఐక్యరాజ్యసమితి స్థాపించబడటం. రూజ్వెల్ట్, చర్చిల్‌ల నిరంతర ప్రయత్నాల ఫలితంగా భావించబడిన ఈ సంస్థ, పాత, క్రొత్త రాజ్యాలు, రెంటినీ కూడా, శాంతి, అంతర్జాతీయ సహకారాలను కాపాడే బాధ్యతకు బద్ధులను చేస్తూంది. నానాజాతి సమితి సమితికంటే భిన్నమైన ప్రాతిపదికలపైన, ఐక్య రాజ్య సమితి ఏర్పాటు చేయబడింది; క్రొత్త ప్రపంచ వ్యవస్థను కోరే, అందరి సమానత్వం, పురోగతి నాధారంగా చేసికొని, సామాజిక, మానవతా, సాంస్కృతిక శాస్త్రీయ అంశాలకిది ప్రాధాన్యత నిచ్చింది.

---

## II. మీ అవగాహనను పరీక్షించుకొండి

1. ఈ యుద్ధం తర్వాత రెండు జర్మనీలు ఎట్లు ఏర్పడ్డాయి?
2. రెండవ ప్రపంచయుద్ధం, ఆసియా, ఆఫ్రికా దేశాలకు స్వేచ్ఛ కల్గించటంతో ఎట్లుతోడ్పడింది.

BRAOU

## 22.7 సంగ్రహంగా

1. రెండవ ప్రపంచయుద్ధానికి అనేక కారణాలు తోడ్పడ్డాయి. జర్మనీ, ఇటలీ మరియు జపాన్ దురాక్రమణల వల్ల యుద్ధం సంభవించింది.
2. రెండవ ప్రపంచయుద్ధం "సంపూర్ణయుద్ధం" ఇది ఆశయాల యుద్ధం. ఇది పూర్వపు యుద్ధాల కన్నా ఎన్నోవిధాల భిన్నంగా ఉండింది.
3. యుద్ధం 1945లో అంతమైంది. అమెరికా హీరోషిమా, నాగసాకిలపైఅణుబాంబులు వేయడం వల్ల జపాన్ లొంగిపోయింది.
4. యుద్ధం అనేక ముఖ్య ఫలితాలను కల్గించింది. అతి ఘోరమైన వినాశనం కల్గించడమే గాక, అది కమ్యూనిజం వ్యాప్తిని వలసల విముక్తిని సులభతరంగా చేసింది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం కూడా రెండవ ప్రపంచయుద్ధానికి ఒక ముఖ్య ఫలితం.

## 22.8 మీ అవగాహనను పరీక్షించుకొండి — జవాబులు

1\. 1. జర్మనీ, ఇటలీ, జపాన్.
   2. (a) అది సంపూర్ణయుద్ధం

(b) అది ఆశయాల యుద్ధం
(c) వైమానిక శక్తి ఈ యుద్ధంలో ప్రధానపాత్ర వహించింది.

II. 1. రెండవ ప్రపంచయుద్ధానంతరం, సైద్ధాంతిక విభేదాలు గల, రష్యా ఒకవైపు అమెరికా బ్రిటన్, ఫ్రాన్స్‌లు మరొకవైపు ఉండటం వల్ల రెండు జర్మనీలు ఏర్పడ్డాయి.

2. రెండవ ప్రపంచయుద్ధం వల్ల వలసల ఆధిపత్యం గల బ్రిటన్, ఫ్రాన్స్‌లు బలహీనపడ్డాయి. దీనివల్ల ఆసియా ఆఫ్రికా దేశాల విముక్తిమార్గం సుగమమైంది.

## 22.9 పరీక్ష — నమూనా ప్రశ్నలు

I. *ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. రెండవ ప్రపంచయుద్ధం సంభవించడానికి తోడ్పడిన అంశాలను సంక్షిప్తంగా వర్ణించండి.
2. రెండవ ప్రపంచయుద్ధ ప్రారంభానికి అక్షరాజ్యాల దురాక్రమణ ఎట్లు కారణభూతమైనవి?
3. జర్మన్ దురాక్రమణలోని భిన్న చర్యల రీతి, ప్రభావాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుము.
4. రెండవ ప్రపంచయుద్ధగతిలోని ముఖ్య దశలు, ముఖ్య సంఘటనలను సమీక్షించండి.
5. రెండవ ప్రపంచయుద్ధాన్ని ముగించిన శాంతి సంధుల ముఖ్యాంశాలను తెలుపుము.

II. *క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. మధ్య దక్షిణ ఐరోపాలలోని ప్రజాస్వామ్యాల వైఫల్యత, రెండవ ప్రపంచయుద్ధం రావటానికెట్లు తోడ్పడింది?
2. రెండవ ప్రపంచయుద్ధ ప్రారంభానికి నానాజాతి సమితి ఏ విధంగా బాధ్యురాలు?
3. జపాన్ మంచూరియాను ఆక్రమించుటకు గల ప్రాధాన్యతను వర్ణించండి.
4. ఇటలీ ఇథియోపియా నాక్రమించుటను పరిశీలించుము.
5. స్పెయిన్ అంతర్యుద్ధ అంతర్జాతీయ ప్రాముఖ్యతను వివరించుము.
6. రెండవ ప్రపంచయుద్ధ స్వభావాన్ని వర్ణించండి.
7. రెండవ ప్రపంచయుద్ధ ఫలితాలను పేర్కొనండి.

## 22.10 పదకోశం

## 22.11 ఉపయుక్త గ్రంథాలు


1. *Grant and Temperley* : *Europe in the 19th and 20th centuries.*
2. *C.D. Hazen* : *Modern Europe upto 1945.*
3. *C.J.H. Hayes* : *Contemporary Europe since 1870.*
4. *James Joll* : *Europe since 1870-An International History.*
5. *John and Gwenneth Stokes* : *Europe and the Modern world, 1870-1983.*
6. *E.Lipson* : *Europe Between the two world wars.*
7. *L.E. Snellgrove* : *The Modern world since 1870.*
8. *David Thomson* : *Europe since Napolean.*


— ఎస్. నర్సింహరావు.



BRAOU

# పాఠం: 23 – స్టాలిన్ యుగం

విషయసూచిక


23. 0 లక్ష్యాలు

23. 1 పరిచయం

23. 2 సోవియట్ సామ్యవాద రిపబ్లిక్‌ల సమాఖ్య వ్యవస్థాపన – ప్రజాస్వామిక రాజ్యాంగం

23. 3 కమ్యూనిస్ట్‌పార్టి నియంత్రణ

23. 4 లెనిన్ మృతి

23. 5 పార్టిలో అంతర్గతస్పర్థలు

23. 6 స్టాలిన్ అధికారానికి రావడం – నిరంకుశరాజకీయ మార్పులు

23. 7 స్టాలిన్ జాతీయ సామ్యవాదం

23. 8 పంచవర్ష్రప్రణాళికలు – ఆర్థికాభివృద్ధి

23. 9 ప్రచారసరళి

23.10 క్షాళనలు

23.11 మతవిరుద్ధ ప్రచారం

23.12 స్టాలిన్ విదేశవిధానం

23.13 సంగ్రహంగా

23.14 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

23.15 పరీక్ష – నమూనా ప్రశ్నాలు

23.16 ఉపయుక్త గ్రంథాలు


## 23.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. రష్యా దేశంలో, రష్యన్ విప్లవం మరియు, స్టాలిన్ అధికారానికి రావడానికి మధ్యకాలంలో జరిగిన రాజకీయ పరిణామాలు వర్ణించాలి
2. స్టాలిన్ రాజకీయ ఆర్థిక విధానాలను విమర్శనాత్మకంగా విశ్లేషించాలి.
3. స్టాలిన్ విధానాన్ని విశ్లేషణాత్మకంగా వివరించాలి

4స్టాలిన్ విజయాలను వైఫల్యాలను అంచనా వేయాలి.

## 23.1 పరిచయం

లెనిన్ మరణించిన తర్వాత స్టాలిన్ రష్యా అధినేత అయ్యాడు. అతని నాయకత్వంలో, అనేక రాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రధానమైన మార్పులు వచ్చాయి. ఇది స్టాలిన్ పరిపాలనకాలంలో జరిగింది. అతని, స్వదేశీ, విదేశీ విధానాల వివరణ ఈ పాఠంలో ఇవ్వడం జరిగింది.

లెనిన్ 'ఏప్రిల్ థీసిస్' అనే పత్రంలో, రష్యాకై నిర్దేశించిన కార్యక్రమంలో, మూడు ముఖ్యాంశాలున్నాయి. అవి:



BRAOU

సత్వర శాంతి, భూసంపద జాతీయాకరణ, కార్మిక ప్రతినిధుల సోవియట్లకు సమగ్రాధికార ప్రధానం. 'సోవియట్' అన్న పదానికి అర్థం, మండలి, మొదటిసారిగా, 'సోవియట్' సూత్రాన్ని 1905లో ఆచరణలోకి తేవడం జరిగింది. ఆ సందర్భంలో దానికి లభించిన ప్రజాదరణ కారణంగా, 1907లో తిరిగి ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ విధంగా పునరుద్ధారితమైన సోవియట్లలో, ''బోల్షివికేతరులకు'' మెజారిటీ వుండింది. అయితే, లెనిన్ 'దున్నేవాడికే భూమి', 'శాంతి', అనే 'ద్వితీయ విప్లవం' వినాదాలతో, ప్రజాస్వామిక విప్లవ వాదులను ఏకుసాయులుగా, నిరుత్తరులుగా చేసి, ''మెన్షివిక్''ల నుండి ''బోల్షివిక్‌లు'' అధికారాన్ని చేపట్టడానికి, వీలు కల్పించాడు. ''బోల్షివిక్‌లు'' పీపుల్స్ కమిసర్లుగా అధికారాన్ని పొందాలు బ్రెస్ట్–లిటోవ్స్క్ సంధి జరిగింది. కర్షకులు వ్యవసాయ క్షేత్రాల్ని స్వాధీనం చేసుకొన్నారు. పరిశ్రమలను జాతీయం చేయడం జరిగింది.

రెండు సంవత్సరాల కాలం, దేశాన్ని కదిపివేసింది అంతర్యుద్ధం. ''బోల్షివిక్‌లు'' దాన్ని అణచివేయగలిగారు. అయితే, అదే సందర్భంలో తలెత్తిన ధోరణి, పార్టీ నిరంకుశత్వానికి దారితీసింది. ''చెకా'' అనే రహస్య పోలీస్ దళం, ఒకటి రూపొందింది. ఆ దళం సామ్యవాద విప్లవకారులనేకుల్ని, విఘాతకారులు, విప్లవ వ్యతిరేకులు, అన్న ఆరోపణలుచేసి, నిర్బంధంలోకి తీసుకుంది. తుదకు ఏక పార్టీ పాలనను ఆమోదించే, ఒక రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది. రాజకుటుంబానికి మరణ శిక్ష విధించారు. ఆ తరువాత, ''బోల్షివిక్'' వ్యవస్థను విమర్శించే వారిపై, మూకుమ్మడిగా దౌర్జన్యకాండ జరిగింది. బలవంతంగా కార్మికుల్ని పనిలోకి ప్రవేశపెట్టడం, నిరంకుశ నియంత్రణ, మొదలైన సద్యఃచర్యల (Improvisations)తో పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను కొనసాగించారు గానీ, అంతర్యుద్ధం అంతం కాగానే యుద్ధంతో దస్సిపోయిన జాతిని తిరిగి శక్తివంతం చేయడానికి, లెనిన్ 'నూతన ఆర్థిక విధానాన్ని' రూపొందించవలసివచ్చింది. ఆహారపు కొరత ఏర్పడివుంది. వాణిజ్య స్తంభించి పోయింది. కార్మికులు ఆహారం కోసం గ్రామ ప్రాంతాలకు తరలిపోవడంతో, పరిశ్రమలు మూలబడ్డాయి. క్షామ పరిస్థితులు నెలకొనడంతో, పరిస్థితి మరింత దిగజారిపోయింది.

## 23.2 సోవియట్ సామ్యవాద రిపబ్లిక్‌ల సమాఖ్య (U.S.S.R.) వ్యవస్థాపన ప్రజాస్వామిక రాజ్యాంగం

1918 రాజ్యాంగం రాజ్యాన్ని రష్యన్ ఫెడరేటెడ్ సోషలిస్ట్ రిపబ్లిక్ అని వ్యవహరించింది, దానితో ఐరోపీయ రష్యా, సైబీరియాలు చేరివున్నాయి. అంతర్యుద్ధానంతరం, యుక్రెయిన్, బైలో రష్యా, జార్జియా, ఆర్మీనియా, అజర్ బైజన్‌లలో, సోవియట్ ప్రభుత్వాలు నెలకొన్నాయి. ఈ రాష్ట్రాలన్నీ, రష్యన్ ఫెడరేటెడ్ సోషలిస్ట్ రిపబ్లిక్‌తో కలసి పోవడానికి అంగీకరిస్తూ, సంధులు చేసుకొన్నాయి. అయినా, వాటి మనుగడకూ, వాటిని కమ్యూనిస్టుల నియంత్రణలోకి తీసుకురావడానికి, ప్రధానంగా ఎర్ర సైన్యం దోహదపడింది. 1922లో మాస్కోలో సోవియట్ల తొలి సమావేశం జరిగింది. అక్కడే యూనియన్ ఏర్పాటుకు ధృవీకరిస్తూ, ప్రకటన చేయడం జరిగింది. సోవియట్ సామ్యవాద రిపబ్లిక్‌ల సమాఖ్య (U.S.S.R.) నూతన రాజ్యాంగం, 1923లో అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అధికార విభజనను పేర్కొన్నప్పటికీ, ఆ విభజన కేంద్రక వ్యవస్థ కనుగుణంగా వుంది. అత్యంత ప్రాముఖ్యత కల్గినదీ, ప్రస్తావించబడినదీ అయిన అంశమేమిటంటే, నియంత్రణాధికారం కమ్యూనిస్టు పార్టీ గుప్పిట్లోకి రావడం. ఈ రాజ్యాంగం 1936లో సవరించబడ్డది. ఇందులో ప్రజాస్వామిక ధోరణి, కేవలం నామమాత్రమేనదే, వాస్తవంలో, సంపూర్ణ నియంత్రణ కమ్యూనిస్టు పార్టీ చేతుల్లో వుండేది. స్థానిక సోవియట్లు, ప్రాంతీయ సోవియట్లకు ప్రతినిధులను ఎన్నుకొనేవారు. ప్రాంతీయ సోవియట్లు, సోవియట్ల కాంగ్రెస్‌కూ, అఖిల సోవియట్ కాంగ్రెస్‌కూ, ప్రతినిధుల్ని ఎన్నుకొనేవారు. ఈ అఖిల సోవియట్ కాంగ్రెస్‌లో, రెండువేల మందిదాకా సభ్యులుండేవారు. రాజ్యాంగరీత్యా యిదే సర్వోన్నత పాలనా సంస్థ అయినా, దీని చేత ఎన్నుకోబడే కేంద్ర సంఘం ఒకటుంది. ఆ కేంద్ర సంఘానికే ప్రజా కమిసర్ల



BRAOU

మండలి బాధ్యత వహిస్తుంది.

## 23.3 కమ్యూనిస్ట్ పార్టీ నియంత్రణ

కమ్యూనిస్టు పార్టీ గూడా, స్థానిక, ప్రాంతీయ, యూనియన్ స్థాయాలలో, పైన వివరించిన నమూనాలో, వ్యవస్థీకృతమై వుంటుంది. మార్క్స్ సిద్ధాంతానుసారం, వర్గ పోరాటాన్ని తుదిదశలో నివారించాలంటే, రాజకీయ పక్షం ఒకటే ఉండాలి. అదే సూత్రాన్ననుసరించి, కమ్యూనిస్టు పార్టీ తప్ప, ఏ యితర రాజకీయ సంస్థకూ ఆమోదం లేదు. మార్క్స్ సిద్ధాంతాలలో మొక్కవోని దృఢ విశ్వాసం గలవారూ, పార్టీ క్రమశిక్షణా నియమావళిని పాటించే వారు మాత్రమే కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వానికి అర్హులు. సభ్యుల దీక్షనూ, కట్టుబాటునూ, తెలుసుకోడానికిగాను కొంత పరీక్షా కాలం వుండేది. అందువల్ల, పార్టీ సభ్యుల సంఖ్య కొద్ది మొత్తంలో వుండేది. 1939లో పన్నెండు, కోట్ల దేశ జనాభాలో, పదిలక్షల మంది మాత్రమే, కమ్యూనిస్టు పార్టీలో సభ్యులు.

ఫ్యాక్టరీలు, తదితర ప్రదేశాల పార్టీ విభాగాలు, ప్రాంతీయ సభలకు ప్రతినిధులను పంపేవి. ఆ ప్రాంతీయ సభలు. అఖిల పార్టీ కాంగ్రెస్‌కు ప్రతినిధులను పంపేవి. అఖిల పార్టీ కాంగ్రెస్, ఒక కేంద్ర కమిటీని ఎన్నుకొనేది. ఈ కేంద్రకమిటీ, 'పొలిట్ బ్యూరో' అనే ఒక సంస్థను ఎన్నుకొనేది. 'పొలిట్ బ్యూరో' ప్రధాన విధానాలను రూపొందించి, పార్టీయంత్రాంగం ద్వారా ఆ విధానాల అమలును పర్యవేక్షిస్తుంది. పార్టీ ఎర్ర సైన్యాన్ని తన నియంత్రణలో వుంచుకొంటూ, 'చెకా' అనే న్యాయస్థానం ద్వారా పార్టీ వ్యతిరేకులను శిక్షిస్తూ, ప్రతికలను సెన్సార్ చేస్తుంది. పార్టీ వ్యతిరేకులలో విప్లవ వ్యతిరేకులేగాక, పార్టీ విధానం నుండి విభేదించిన కమ్యూనిస్టులు కూడా వున్నారు.

## 23.4 లెనిన్ మృతి

1924లో లెనిన్ మృతితో, సోవియట్ యూనియన్‌కు పెద్ద అఘాతం ఏర్పడింది. వారసుడెవరన్న సమస్య తలెత్తింది. వారసులుగా పోటీపడ్డ స్టాలిన్, ట్రాట్స్కీలిరువురి గురించి లెనిన్ తన మరణ శాసనంలో విమర్శ చేశాడని చెబుతారు. ఇరువురిలో స్టాలిన్, రెండు సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. అయితే, లెనిన్ అభిప్రాయాలు ఎందువల్లనో బైటికి రాలేదు. పోటీలో స్టాలిన్ విజయాన్ని సాధించాడు.

## 23.5 పార్టీలో అంతర్గత స్పర్థలు

వారసత్వపు పోటీలో ఇరువురి వ్యక్తిగత గుణాలేగాక, సిద్ధాంత సంబంధమైన విషయాలు గూడా, పరిగణనలోకి వచ్చినట్లుంది. స్టాలిన్ జార్జియా రాష్ట్రంలోని కర్షక కుటుంబాన్నుంచి వచ్చాడు గనుక, రష్యన్ ప్రజా బాహుళ్యం గురించి, అతనికి సన్నిహితమైన అవగాహన వుండింది. సిద్ధాంత నిపుణుడు గాకపోయినా, ఆచరణ శీలి 'దేశ పరిమితిలో సామ్యవాదం' అనే లక్ష్యాన్ని నొక్కి చెప్పిన అతడు, 'ఏక కాలంలో ప్రపంచ వ్యాప్త విప్లవం' అనే దృక్పథాన్ని అంగీకరించలేదు. కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శిగా పనిచేశాడు గనుక ఆ కీలకమైన పదవిని తన ప్రయోజనాల కనుగుణంగా వాడుకున్నాడు. పార్టీలో సీనియర్ నాయకుడూ, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ అధ్యక్షుడూ అయిన జీనోవివ్, పార్టీకేంద్ర కమిటీలోని ముగ్గురు సభ్యులలో ఒకడైన కామనేవ్, స్టాలిన్‌కు మద్దతు నిచ్చారు. స్టాలిన్ రష్యాను యిరోపా ఉపగ్రహంగా కాకుండా, ఒక ప్రత్యేక నాగరికతగల దేశంగా

BRAOU

భావించేవాడు.

లియాన్ ట్రాట్స్కీ (లెవీ బ్రాన్‌స్టీన్) కులీన కుటుంబం నుండి వచ్చాడు. కొంతకాలం సైబీరియాలో ప్రవాసాన్ననుభవించాడు. సిద్ధాంత రీత్యా, అతడు ప్రపంచ విప్లవాన్ని సమర్థించాడు అతని దృష్టిలో రష్యన్ విప్లవం ప్రపంచ విప్లవానికి ఉపక్రమణిక మాత్రమే. ఐరోపాలోని సంఘటనలు అత్యంత ప్రభావశీలమైనవి గనుక, ఐరోపాలో విప్లవాన్ని సాధించడానికి అన్ని అవకాశాలనూ వినియోగించుకోవాలి, అన్ని ప్రయత్నాలూ చేయాలని అతను వాదించేవాడు. పదవిరీత్యా, ట్రాట్స్కీ పెట్రోగ్రాండ్ సోవియట్‌కు అధ్యక్షుడుగానూ, యుద్ధ వ్యవహారాల కమీసర్ గానూ పనిచేశాడు. ఎర్రసైన్య నిర్మాణంలో ముఖ్యపాత్ర నిర్వహించాడు కూడా.

## 23.6 స్టాలిన్ అధికారానికి రావడం—నిరంకుశ రాజకీయ మార్పులు

1925లో ట్రాట్స్కీని యుద్ధ కమిసర్ పదవినుంచి తొలగించడమేకాక, పార్టీ కాంగ్రెస్‌లో కూడా స్టాలిన్ తన ప్రత్యర్థుల ప్రాముఖ్యతను తగ్గించి వేయగలిగాడు. స్టాలిన్ ట్రాట్స్కీల మధ్య స్పర్థ, జాతీయవాదికీ, అంతర్జాతీయ విప్లవవాదికి మధ్య సంఘర్షణ అయింది. యుద్ధంతో విసుగుచెందిన ప్రజలను స్టాలిన్ జాతీయవాదం. శాంతి అనే సూత్రాల ద్వారా మెప్పించడమేగాక, జాతీయ గౌరవం అనే అంశాన్ని ప్రవేశపెట్టి, వారిలోని స్వాభిమాన ధోరణిని సంతృప్తి పరచాడు. ఇంచుమించు అదే కాలంలో బ్రిటన్‌లో జరిగిన సార్వత్రిక సమ్మెలో విప్లవ స్ఫూర్తిని ప్రవేశ పెట్టడానికి ప్రయత్నించి, ట్రాట్స్కీ అనుయాయులు విఫలులు కావడంతో, వారి సిద్ధాంతాలు విశ్వసనీయతను కోల్పోయాయి. ఈ పరిణామాల మాతగా తీసుకొని, ట్రాట్స్కీ జినోవీవ్‌లను, 'పొలిట్ బ్యూరో' నుండి బహిష్కరించడం జరిగింది. ట్రాట్స్కీ దేశ బహిష్కారానికి గురైనా టర్కీ, స్వీడన్, మెక్సికోలనుండి తన పోరాటాన్ని కొనసాగించాడు. ఆఖరుకు 1940లో మెక్సికోలో, ఒక హంతకుని చేతిలో హతుడైనాడు. 1941 వరకూ స్టాలిన్ ప్రభుత్వ పదవులను చేపట్టకపోయినా, పార్టీకేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా, ఎదురులేని విధంగా సంపూర్ణాధికారం అతని చేతిలో వుండేది.

## 23.7 స్టాలిన్ జాతీయ సామ్యవాదం

ట్రాట్స్కీ, అతని అనుచరులు ప్రతిపాదించిన నిరంతర విప్లవ సిద్ధాంతాన్ని, స్టాలిన్ ఒప్పుకోలేదు. వారినతడు ప్రమాదకారులైన సాహసికులుగా నిరసికులుగా నిరసించాడు. సైద్ధాంతికంగా, పందొమ్మిదో శతాబ్దిలో రష్యన్‌ల సృజనాత్మక శక్తి నుద్ఘాటించిన స్లావోఫైల్స్ వాదానికి వారసుడు, స్టాలిన్. చదువుకొన్నది కొద్దిగానే అయినా, తన ప్రత్యర్థులవలె సిద్ధాంత నిపుణుడు కాకపోయినా, దేశానికి పరిమితమైన సామ్యవాదం అనే సిద్ధాంతాన్ని రూపొందించడంలో వారికంటె ఎక్కువ వాస్తవిక దృక్పథాన్ని, వారికంటె నిశితమైన ముందుచూపునూ ప్రదర్శించాడు స్టాలిన్. 1923లో జర్మన్ కమ్యూనిస్టుల వైఫల్యం. పశ్చిమ ఐరోపా—రష్యాల మధ్య అనుబంధం అంటూ లేకపోవడం, యీ రెండు అంశాలు స్టాలిన్‌లో జాతీయ సామ్యవాదం పట్ల నమ్మకాన్ని ఏర్పరచాయి. రష్యా తనకుగల అపారమైన సహజవనరులు, మానవశక్తులతో, స్వయం సమర్థమైన సామ్యవాద సమాజాన్ని నిర్మించగలదని అతని దృఢ విశ్వాసం. ఒకవైపు దేశంలో సామ్యవాద విధానాలను అమలు జరుపుతూనే, మరోవైపు అంతర్జాతీయ విప్లవంలో దేశం కల్పించుకోవాలన్న ట్రాట్స్కీ అనుచరుల వాదాన్ని, స్టాలిన్ తిరస్కరించాడు. మన సిద్ధాంతానికి దేశభక్తి అనే సూత్రాన్ని జోడించి, యువతరం కార్యకర్తల్ని ఆకర్షించాడాయన. ఈ యువతరాన్ని స్టాలిన్ స్వయంగా పెంపొందించాడు.

## 23.8 పంచవర్ష ప్రణాళికలు – ఆర్థికాభివృద్ధి

లెనిన్ రూపొందించిన నూతన ఆర్థిక విధానం అంతర్యుద్ధ కాలంలో స్తంభించిన సోవియట్ ఆర్థిక వ్యవస్థను తిరిగి చలనశీలం చేసింది. 1923లో 'సిజర్స్ సంక్షోభం' అనబడిన మరొక ఆర్థిక వైపరీత్యం తలెత్తింది. 1921, 1922లో వ్యావసాయిక కరుణం బాగుండి, ఆహారధాన్యాలు సమృద్ధిగా ఉత్పత్తి అయ్యాయి. వ్యవసాయకోత్పత్తుల ధరలు తగ్గిపోయాయి. అటుప్రక్క పారిశ్రామికోత్పత్తులు మాత్రం, ఇరవయ్యో శతాబ్ది సమ అవసరాలకు సరిపడేంతగా పెరగలేదు. దాంతో, పారిశ్రామిక వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ విపరీత పరిస్థితిలో, స్వల్ప ధరలకు వ్యవసాయోత్పత్తులను నగరాలకు తరలించడానికి బదులు, తామే వాడుకొన్నంత వాడుకొని, మిగతా దాన్ని నిలువ చేయడమే మంచిదనుకొన్నారు. దాంతో – నగర జనానికి ఆహారవస్తువులందించడం, సోవియట్ ప్రభుత్వానికి పెద్ద సమస్య అయింది. ఆ సమస్యను తీర్చడానికి, పరిశ్రమలను వృద్ధి చేయడానికీ గాను, ప్రభుత్వంలోని ప్రణాళికా, నియంత్రణాంగాల నుపయోగించి, అవరోధాలను తొలగించడానికి నిశ్చయించాడు స్టాలిన్. ఈ దిశగా జరిగిన తొలి చర్య, 1928లో సాముదాయిక వ్యవసాయాన్ని ప్రవేశ పెట్టడం. వ్యష్టికమతాలను కలిపివేసి, పెద్ద వ్యవసాయ క్షేత్రాలను ఏర్పరచడానికి, పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా వినియోగించడం జరిగింది. నిరోధించిన ''కులక్''లు లొంగిపోయినారు. లొంగని వారిని తమ యిష్టానుసారం సేద్యం చేసుకొమ్మని, సైబీరియాకు పంపివేశారు. వారు పోయేముందు, తమ పొలాల్లోని పంటల్ని తగలబెట్టి, పశుగణాన్ని చంపివేసి, భూదగ్ధ విధానాన్ని (Scroched earth tactics) అవలంబించారు. ఈ చర్య, సాముదాయిక క్షేత్రాల వ్యవస్థాపనకు కొంతవరకు కుంటుపడ చేసింది. 1932లో పంట దెబ్బతినడంతో, పరిస్థితి యింకా దిగజారింది. ప్రభుత్వం రెండెకరాల వరకు కమతాల్ని, కొన్ని పశువుల్ని వుంచుకోడానికి, కర్షకులకు అనుమతి నిచ్చింది. ''కులక్''ల ప్రతిఘటన అణగిపోగానే, పరిస్తితి మెరుగుపడింది. దాంతో త్వరలోనే 95 శాతం కమతాలు, సామూహిక క్షేత్రాల్లోకి కలసిపోయాయి. ఈ సమష్టీకరణ చర్యవల్ల కలిగిన ఒక ముఖ్య ఫలితం, వ్యవసాయ క్షేత్రాల్లోని అదనపు కార్మిక శక్తిని భారీ పరిశ్రమల్లోకి మళ్ళించడానికి వీలైంది.

వ్యవసాయ సమిష్టీకరణకు అనుకూలమైన రెండో చర్య సత్వ పారిశ్రామికీకరణ. ఇందుకోసం, ప్రణాళికాసంఘం కృషి చేసింది. జాతీయ ప్రణాళికా సంఘాన్ని 'గోస్ప్లాన్' (Gosplan) అనేవారు. మొదటి పంచవర్ష ప్రణాళిక (1928–1933) భారీ పరిశ్రమలు, విద్యుదుత్పాదనలను లక్ష్యంగా పెట్టుకొంది. తొలి ప్రణాళిక లక్ష్యాలు చాలా పెద్దవి. దానికితోడు, కార్మిక శక్తి కొరత, ఆహారధాన్యాల కొరత మొదలైన యిబ్బందులెదురైనాయి. అయినా, భారీ పరిశ్రమలు, జలవిద్యుత్కేంద్రాల స్థాపనలో గణనీయమైన ప్రగతి సాధించబడింది. రెండో ప్రణాళిక (1933–37), ఆర్థిక వ్యవస్థను మరింత సంతులితమైన రీతిలో వృద్ధిచేయాలని తలపెట్టింది. హిట్లర్ ఆగమనంతో, భారీ పరిశ్రమలకు ప్రాధాన్యతా క్రమంలో అగ్రస్థానాన్ని కొనసాగించాల్సి వచ్చింది.

పారిశ్రామికాభివృద్ధి విస్తృతంగా జరిగినా, రష్యన్ ప్రజల జీవనస్థాయి మాత్రం అంతంతమాత్రంగానే వుండిపోయింది. సరిపోయినంత గృహవసతి లేదు. వినియోగ వస్తువుల కొరత వుండింది. కార్మికుల పనికాలం ఎక్కువగా వుండేదిగాని, వేతనం మాత్రం నిత్యావసర వస్తువులను కొనుక్కోడానికే సరిపోయేది. మొత్తం మీద, తొలి రెండు ప్రణాళికల కాలంలో భారీ యంత్రాల రంగంలో లక్ష్యాను అధిగమించడం జరిగింది గానీ, వినియోగ వస్తువుల ఉత్పత్తి కుంటుబడింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక దేశాలలో రష్యా కూడా ఒకటైంది. ఇంత అభివృద్ధి, చెప్పుకోదగినంత విదేశీ సహాయం లేకుండానే, జరిగింది.

సోవియట్ రిపబ్లిక్‌లను స్థాపించింది. దూరప్రాచ్యంలో జపాన్‌తో, దురాక్రమణ విరోధక ఒప్పందాన్ని చేసుకుంది. అయితే, 1941లో నాజీ జర్మనీ సోవియట్ యూనియన్‌పై దాడి చేయడంతో, పరిస్థితి పూర్తిగా మారిపోయింది. యుద్ధ కాలంలో దేశ రక్షణే అత్యంత ప్రధానమైన అంశమైంది. అదే లక్ష్యంతో, సోవియట్ దౌత్యం, రష్యాపై యుద్ధ భారాన్ని తగ్గించేందుకు, ద్వితీయ యుద్ధ కేంద్రాన్ని ఆరంభించవలసిందిగా, మిత్రమండలి దేశాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. ఈ కాలంలో, సోవియట్ యూనియన్ మిత్ర దేశాలతో అనేక సంధుల చేసుకుంది. అదే విధంగా, యుద్ధానంతరం, సోవియట్ ప్రయోజనాల పరిరక్షణకోసం, ప్రవాసంలోని పోలండ్ ప్రభుత్వంతో సంధి చేసుకుంది. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం, సోవియట్ యూనియన్‌కూ, పశ్చిమా దేశాలకూ మధ్య, విభేదాలు తిరిగి తలెత్తినాయి. యుద్ధానంతరంర ఐరోపా పునర్నిర్మాణ విషయంలో కూడా, యీ విభేదాలు కొనసాగినాయి. పశ్చిమ ఐరోపా, అమెరికా నుండి సాయం పొందగా, తూర్పు ఐరోపా, రష్యా సాయాన్ని పొందింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

I. 1. మొదటి అయిదు పంచవర్ష ప్రణాళికల ముఖ్య లక్ష్యాలెవ్వి.
   2. స్టాలిన్ మత విధానమెట్టిది.

## 23.13 సంగ్రహంగా

1. 1918లో, రష్యాలో అంతర్యుద్ధకాలం తర్వాత, సోవియట్, సామ్యవాద, రిపబ్లిక్‌ల సమాఖ్య ఏర్పడింది.
2. లెనిన్ మరణించినప్పటినుండి కమ్యూనిస్ట్ పార్టీ రష్యాలో అన్ని వ్యవహారాలపై నియంత్రణ కలిగియుండింది.
3. 1924లో లెనిన్ మరణానంతరం వారసత్వానికై జరిగిన సంఘర్షణలో స్టాలిన్ విజేత అయ్యెను.
4. స్టాలిన్ తన నియంతృత్వకాలంలో, జాతీయ సామ్యవాదాన్ని స్థాపించాడు. రష్యాలో జీవితమందలి అన్ని రంగాల్లో కమ్యూనిజంభావన వ్యాపించింది. అవి అన్ని కమ్యూనిస్టు పరలిలో రూపొందించబడ్డాయి.
5. స్టాలిన్ మత విరుద్ధ విధానాన్ని నాస్తికతత్వాన్ని అవలంభించెను.
6. స్టాలిన్ మొట్టమొదటి జర్మనీ, నిరాయుధీకరణ కోరికను సమర్థించాడు. ఆ తర్వాత, సమిష్టి భద్రతా ఆశయాలను బలపరిచెను. అతని విదేశీ విధానం అతి ప్రధాన్యంగా ప్రపంచంలో రష్యన్‌ల, కమ్యూనిస్టుల, ప్రాభల్యానికి రక్షించడానికి ఉపయోగించాడు.

## 23.14 మీ అవగాహన పరీక్షించుకొండి — జవాబులు

1. పొలిట్‌బ్యూరో అనగా ఒక కేంద్ర కమిటి అది ముఖ్య విధానాలను నిర్ణయించడమేగా వాటిని అమలు పరుచుటను కూడా పర్యవేక్షించండి
2. జాతీయత — శాంతి

II. 1. త్వరితగతిలో పారిశ్రామీకరణ — విద్యుదుత్పాదన
   2. కమ్యూనిజం ముఖ్య సిద్ధాంతం నాస్తికవాదం — అందువల్ల స్టాలిన్ మత — విరుద్ధవిధానాల వవలంభించాడు.

## 23.15 పరీక్ష – నమూనా ప్రశ్నలు

*I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతివానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. లెనిన్ మరణానంతరం రష్యాలు సంభవించిన పార్టీ అంతర్గత స్పర్ధను, దాని పర్యవసానాన్ని వర్ణించండి.
2. స్టాలిన్ యుగంలోని పంచవర్ష ప్రణాళికలను, ఆర్థికాభివృద్ధిని పరిశీలించండి.
3. 'బృహత్ క్షాళనలు', అంటే ఏమిటి' వాటిని విశదీకరించుము.
4. స్టాలిన్ వైదేశిక విధానంలోని వివిధ దశలను సమీక్షించండి.

*II. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 10 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. సోవియట్ సామ్యవాద రిపబ్లిక్ల సమాఖ్య (U.S.S.R.) ఎట్లేర్పడింది.?
2. కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థా నిర్మాణాన్ని గూర్చి వ్రాయండి.
3. స్టాలిన్ ప్రతిపాదించిన 'జాతీయ సామ్యవాదం భావనను విశదీకరించండి.
4. స్టాలిన్ యుగ మత విరుద్ధ ప్రచారమంటే ఏమిటి?

## 23.16 ఉపయుక్త గ్రంథాలు


1. David Thomson : *Europe Since Napoleon.*
2. *John & Gwenneth Stoeks* : *Europe and the Modern world, 1870 - 1983.*
3. *James Joll* : *Europe Since 1870.*
4. *Hayes C.J.H.* : *Contemporary Europe Since 1870.*
5. *Hazen C.D.* : *Modern Europe upto 1945.*


— యస్. నరసింహారావ్.

BRAOU

BRAOU

# ఖండం-IX 1945-1964
# మధ్య ఐరోపా

ఈ ఖండంలో రెండు భాగాలున్నాయి. 24వ భాగం ఐక్యరాజ్యసమితి గురించి. చివరి భాగం (25వ భాగం) 1945–1964 మధ్య ఐరోపా ఖండంలో జరిగిన పరిణామాలను తెలియజేస్తుంది.

BRAOU

## 24.2 సన్నాహక కృషి

### 24.2.1 అట్లాంటిక్ ప్రకటన

ద్వితీయ ప్రపంచయుద్ధం జరుగుతూవున్నప్పుడే, ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకై, పథకాన్ని యోచించడం జరిగింది. 1914 ఆగస్టు నెలలో, అమెరికా అధ్యక్షుడు, ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్ట్, బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్, ఇరువురూ అట్లాంటిక్ సముద్రంలో న్యూఫౌండ్‌లాండ్ రేవు ప్రాంతంలో, ఒక ఓడ మీద సమావేశమైనారు. ఈ సమావేశ ఫలితమే, అట్లాంటిక్ ప్రకటనా పత్రం. వారిరువురూ సంతకాలు చేసిన ఈ అట్లాంటిక్ ప్రకటనలో, ఏకాభిప్రాయం కుదిరిన ఎనిమిది అంశాలు పేర్కొనబడ్డాయి. ఇవి— ప్రాదేశిక దురాక్రమణ చేయకుండా ఉండటం, అంతర్జాతీయ సరిహద్దులను ప్రజాభిప్రాయానుసారం పునర్వ్యవస్థీకరించడం, ప్రభుత్వాన్నేర్పరచుకోవడంలో ప్రజా నిర్ణయ సూత్రాన్ని ధృవపరచడం, అంతర్జాతీయ సహకారణ ధోరణిలో దేశాల ఆర్థిక ప్రగతిని సాధించడం, కార్మికుల స్థితిగతులను మెరుగుపరచడం, యుద్ధ భయాన్ని తొలగించి, శాంతి పూరిత వాతావరణాన్ని సృష్టించడం, లేమి — పేదరికాల నుండి విమోచన సాధించడం, సముద్రయాన విషయాలలో దేశాలన్నింటికి సమాన హక్కును కలిగించడం, నిరాయుధీకరణను సాధించడం, 1942 సంవత్సర ప్రారంభం నాటికి,, 26 దేశాలు అట్లాంటిక్ ప్రకటనా పత్రాన్ని ఆమోదిస్తూ, ఒక సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశాయి. 1912 నుండి ఈ ప్రకటన పత్రమే 'ఐక్యరాజ్యప్రకటన'గా భావించబడుతూంది.

అట్లాంటిక్ ప్రకటన తరువాత కూడా, మిత్ర మండలిలోని దేశాల నాయకులు, వివిధ సమావేశాలలో (కాసబ్లాంకా, మాస్కో, టెహరాన్‌లలో), కలుసుకోవడం జరిగింది గానీ, ఆ సమావేశాలలో ప్రధానంగా యుద్ధ వ్యూహాన్ని గురించి చర్చలు మాత్రమే జరిగాయి.

### 24.2.2 డంబార్టన్ ఓక్స్ సమావేశం

వాషింగ్టన్‌లో డంబార్టన్ ఓక్స్ వద్ద జరిగిన సమావేశం, ఐక్యరాజ్యసమితి చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం. ఎందుకంటే, ఈ సమావేశంలో ఐక్యరాజ్యసమితి ప్రకటన పత్ర ముసాయిదా ప్రతిని తయారు చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు అమెరికా, బ్రిటన్, రష్యాల ప్రతినిధులు. భవిష్యత్తులో యుద్ధాల నివారణకై, పదకొండు మంది సభ్యులతో కూడిన ఒక భద్రతా మండలిని ఏర్పాటు చేయాలని, సూత్రప్రాయంగా అంగీకరించడం కూడా జరిగింది.

ఫిబ్రవరి 1945లో యాల్టాలో జరిగిన సమావేశంలో అగ్రనాయకులు ముగ్గురూ కలుసుకొని, ప్రపంచ శాంతి పరిరక్షణకై, అంతర్జాతీయ సంస్థ నొకదానిని ఏర్పాటు చేయాలని అంగీకరించారు. అట్టి ఐక్యరాజ్య సంస్థకు, రాజ్యాంగాన్ని తయారు చేయుడానికై, అమెరికాలో ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పరచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

నిర్ణయానుసారం, శాన్‌ఫ్రాన్సిస్కోలో 1945 ఏప్రియల్ 25 నుండి, 26 జూన్ వరకు, ఒక అంతర్జాతీయ సమావేశం జరిగింది. 51 దేశాల ప్రతినిధులు ఆ సమావేశంలో పాల్గొన్నారు, క్షుణ్ణంగా చర్చించిన తరువాత, మూడింట రెండొంతుల మెజారిటీ ఆమోదంపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అంతర్జాతీయ వ్యవహారాలలో అగ్రదేశాల ప్రముఖ పాత్రను గుర్తించాల్సిన ఆవశ్యకతపై, చర్చిల్, స్టాలిన్, రూజ్వెల్ట్‌లు ముగ్గురూ అంగీకారానికి వచ్చారు. 'వీటో' అధికార విషయమై, తీవ్ర విమర్శ వచ్చింది. ఒక దశలో సమావేశం విఫలమౌతుందా అని అనిపించింది. అదృష్టవశాత్తు, అంగీకారం కుదిరి, ఐక్యరాజ్యసమితి పత్రాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

## 24.3 ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం — ఆశయాలు

అత్యధిక దేశాల పార్లమెంట్‌లు ధృవీకరించడంతో, 1945 అక్టోబర్ 24వ తేదీన, లాంఛనప్రాయంగా ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించింది. ఐ.రా.స. పత్రం ఉపక్రమణికలో, సంస్థ ఆశయాలను, లక్ష్యాలను పేర్కొన్నారు. మానవ హక్కులను ధృవీకరించడం, అంతర్జాతీయ ఒప్పందాలు, ఒడంబడికలలో అంతర్జాతీయ న్యాయసూత్రాలకు కట్టుబడి వుండటం, జీవన స్థాయిలను మెరుగుపరచి, సాంఘిక ప్రగతిని సాధించడం, యుద్ధ భయాన్ని నిర్మూలించడం మొదలైనవి. పత్రం, సభ్యదేశాలన్నీ అంతర్జాతీయ ఐక్యత, సహన ధోరణుల్ని అలవరచుకోవాలని , పొరుగు దేశాలతో సఖ్యతగా వుండాలనీ ఆదేశించింది. దేశాలు వివాదాల్ని పరిష్కరించుకోవడంలో, యుద్ధ ధోరణిని విడిచిపెట్టి, ఐ.రా.స. వేదిక ద్వారా పరిష్కారాన్ని సాధించుకోవాలని, మానవుల సామాజికార్థిక పురోగతి కృషికై, ఐ.రా.స.ని వేదికగా ఉపయోగించుకోవాలని, పత్రం ఉపదేశించింది. సభ్య దేశాలన్నీ, ఐ.రా.స. పత్రానికి చిత్తశుద్ధితో కట్టుబడి వుండాలనీ, ద్వైపాక్షిక సమస్యలను శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలనీ, ఇతర దేశ ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యాలను భంగపరచే ధోరణిలో బలప్రయోగం చేయడం మానాలనీ, తద్విరుద్ధంగా ప్రవర్తించే దేశాలపై తీసుకొనే ఐ.రా.స. చర్యలకు సహాయం, మద్దతు ఇవ్వాలనీ, సభ్యదేశాలను పత్రం కోరింది. అంతర్జాతీయ శాంతికి భంగం వాటిల్లినప్పుడు తప్ప, దేశాల అంతరంగిక వ్యవహారాలలో ఐ.రా.స. జోక్యం చేసుకోదని ప్రకటించబడ్డది.

ఐ.రా.స. పత్రం సామాజిక—ఆర్థిక లక్ష్యాలను గూడా పేర్కొన్నది. వాటిలో కొన్ని, ప్రజల జీవన స్థాయిలను పెంచడం, సామాజిక — ఆర్థిక ప్రగతిని సాధించడం, విద్య, ప్రజారోగ్యరంగాలలో అంతర్జాతీయ అవగాహన, సహకారాల్ని పెంపొందించడం, వలసలలోని ప్రజలకు స్వయం నిర్ణాయక హక్కులను అనువర్తింప చేయడం.

ఐక్యరాజ్యసమితి ఆశయాలు, లక్ష్యాలను అంగీకరించే ఏ దేశమైనా, సంస్థలో సభ్యత్వాన్ని పొందవచ్చు. ప్రస్తుతం, సభ్యదేశాల సంఖ్య దాదాపు 157 సంస్థ స్థాపన, నిర్వాహణా వ్యయాన్ని, సభ్యదేశాలే భరిస్తాయి.

ఐక్యరాజ్యసమితికి ప్రత్యేక పతాకం వుంది. నీలం రంగుపై రెండు ప్రక్కల ఆలివ్ కొమ్మలతో, భూగోళం చిత్రించిన జెండా అది.

BRAOU

## 24.4 ఐ.రా.స. ప్రధానాంగాలు, కృషి

ఐ.రా.స.లో ఆరు ప్రధానాంగాలున్నాయి. అవి: 1. సాధారణసభ, 2. భద్రతామండలి, 3. ఆర్థిక, సాంఘిక మండలి, 4. ధర్మకర్తృత్వమండలి, 5. అంతర్జాతీయ న్యాయస్థానం, 6. సచివాలయం.

వీటితోపాటు ప్రధానాంగాల ఆధ్వర్యంలో పనిచేసే ప్రత్యేక సంస్థలున్నాయి. వాటిలో కొన్ని — అంతర్జాతీయ ద్రవ్య సహాయనిధి (ఐ.ఎమ్.ఎఫ్), అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంక్ (ఐ.బి.ఆర్.డి.), ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ.), ఐక్యరాజ్య విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో), ఐక్యరాజ్య అంతర్జాతీయ శిశు అత్యవసరం నిధి (యునిసెఫ్).

### 24.4.1 సాధారణసభ

సాధారణసభ సమితికి పునాది లాంటిది. ఈ సభకు ప్రతి సభ్యదేశం అయిదుగురి వరకు ప్రతినిధులను

పంపవచ్చు. అయితే, సభ్యులకు ఒక్కో ఓటు చొప్పున మాత్రమే ఉంటుంది. సాధారణ సభ సమావేశాలు సెప్టెంబర్ నెలలో జరుగుతాయి. భద్రతామండలి కోరికపై, ప్రత్యేక, అత్యవసర సమావేశాలు కూడా జరుగుతాయి. అంతర్జాతీయ శాంతిభద్రతలతో కూడిన వ్యవహారాలలో, ఇతర అంగాలకు సభ్యుల ఎన్నికలోనూ, క్రొత్త సభ్యుల్ని చేర్చుకొనేటప్పుడూ, ధర్మకర్తృత్వ వ్యవహారాలలోనూ, మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం.

సాధారణసభ ప్రకటన పత్రంలో పేర్కొన్న ఏ విషయంపైనైనా, చర్చ జరుపవచ్చు. కానీ, ఏదైనా ఒక విషయం భద్రతా మండలి పరిశీలనలో వుంటే, ఆ విషయాన్ని సాధారణ సభ చర్చించవచ్చు. ఏదైనా అత్యవసర స్థితి ఉత్పన్నమైతే, దాన్ని సాధారణ సభ, భద్రతా మండలి దృష్టికి తేవచ్చు.

## 24.4.2 భద్రతామండలి

భద్రతామండలి ఐక్యరా.స.లో అత్యంత ముఖ్యమైన అంగం. ఎందుకంటే అది అంతర్జాతీయ శాంతిభద్రతలను నిర్వహిస్తుంది. సమితి కార్యనిర్వాహక సభగూడా, భద్రతా మండలిలో ఐదుగురు శాశ్వత సభ్యులు, సాధారణ సభచేత రెండు సంవత్సరాల కాలానికి ఎన్నుకోబడే పదిమంది సభ్యులు ఉంటారు. (ఆఫ్రికా—ఆసియా దేశాల నుండి ఐదుగురు, లాటిన్ అమెరికా నుండి ఇద్దరు, పశ్చిమ యూరోప్ నుండి ఇద్దరు, తూర్పు యూరోప్ నుండి ఒక్కరు). ఒకసారి ఎన్నికైన వారు వెంటనే రెండో దఫా ఎన్నిక కావటానికి వీల్లేదు. భద్రతా మండలి కనీసం పదిహేను రోజుల కొకసారైనా సమావేశమౌతూంటుంది. అధ్యక్షుడు నెలకొకసారి సభ్యదేశాల నుండి అక్షర క్రమంలో ఎన్నికోబడతాడు. స్థాయీ సంఘాలూ, తాత్కాలిక సంఘాలు ఏర్పడి, అప్పగించిన పనులను నిర్వహిస్తాయి. భద్రతామండలి పనిపై అత్యంత ప్రభావం కలిగి వున్న ముఖ్యాంశం, శాశ్వత సభ్యులకు గల వీటో హక్కు. ఈ హక్కు ద్వారా వారు ఏ తీర్మానాన్నైనా ఓడించవచ్చు.

అంతర్జాతీయ వివాదంలో చిక్కుకొన్న ఏ సభ్యదేశమైనా, ఆ విషయాన్ని భద్రతామండలికి నివేదించవచ్చు. లేదా భద్రతా మండలి స్వయంగా అటువంటి విషయాలలో చొరవ తీసుకొని, వివాదాన్ని పరిష్కరించవచ్చు. భద్రతామండలి ఆదేశాలను పాటించని రాజ్యాలపై, ఆంక్షలను విధించవచ్చు, సైనిక చర్యకు కూడా పూనుకోవచ్చు. కీలక ప్రాంతాలు, ధర్మకర్తృత్వ ప్రదేశాలకు సంబంధించిన వ్యవహారాలన్నీ, భద్రతా మండలి పర్యవేక్షణలో ఉంటాయి.

## 24.4.3 ఆర్థిక, సాంఘిక మండలి

ఆర్థిక, సాంఘిక మండలి సాధారణ సభ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. దీనిలో 27గురు సభ్యులుంటారు. సభ్యత్వ కాలం మూడు సంవత్సరాలు. తిరిగి ఎన్నికగావచ్చు. ఈ మండలి, సంవత్సరానికి రెండు సార్లు సమావేశమౌతుంది. ప్రత్యేక సమావేశాలు కూడా జరుగుతాయి. ప్రజల జీవనస్థాయిని మెరుగుపరచడం, సామాజిక, ఆర్థిక ప్రగతి కనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం, విద్యా, సాంస్కృతిక, ప్రజారోగ్య రంగాలలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం, జాతి, మత వివక్షణ లేకుండా మానవహక్కులను సమర్థించడం, మండలి ప్రధాన ఆశయాలలో కొన్ని. మండలి అవసరమైన విషయాలపై సర్వే జరిపి, సాధారణ సభకు, సభ్యదేశాలకు నివేదికను పంపుతుంది. ప్రస్తుతం, ఆర్థిక, సాంఘిక మండలి తరపున, నాలుగు ప్రాంతీయ ఆర్థిక కమిషన్లు పనిచేస్తున్నాయి. యూరోప్‌లో ఒకటి, ఆసియా, దూరప్రాచ్యంలో ఒకటి, లాటిన్ అమెరికాలో ఒకటి, ఆఫ్రికాలో ఒకటి. ఇంకా తొమ్మిది ప్రత్యేక కమిషన్లు జనాభా, మానవహక్కులు, మాదక ద్రవ్యాలు, అల్పసంఖ్యాక జాతులు, అంతర్జాతీయ వ్యాపారం మొదలైన విషయాలపై పనిచేస్తున్నాయి. మండలి, ప్రపంచ ఆరోగ్య సంస్థ (W.H.O.) అంతర్జాతీయ కార్మిక సంస్థ, (I.L.O.) ఆహార వ్యవసాయ సంస్థ (F.A.O.) యునెస్కో, యునిసెఫ్, అంతర్జాతీయ ద్రవ్య సహాయ నిధి (I.M.F.) మొదలగు ప్రత్యేక సంస్థల ద్వారా పనిచేస్తుంది.



BRAOU

## 24.4.4 ధర్మకర్తృత్వ మండలి

నానాజాతి సమితిలో అధిష్ట రాజ్య పద్ధతిని సంస్కరించి, నిర్మించబడిన సంస్థే "ధర్మకర్తృత్వ మండలి". ఈ మండలి ఆశయాలు — అంతర్జాతీయ శాంతి భద్రతలను పెంపొందించడం, ధర్మకర్తృత్వ వ్యవస్థ అజమాయిషీలో వున్న రాజ్యాలలోని ప్రజలు సాంఘిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం, తద్వారా, వారు స్వాతంత్ర్య, స్వపరిపాలనలకు సమర్థులయ్యేలా చూడటం. ధర్మకర్తృత్వ మండలిలో మూడు రకాల సభ్యులున్నారు. i) ధర్మకర్తలుగా కొన్ని ప్రదేశాలను పాలిస్తున్న దేశాలు. ii) భద్రతా మండలి శాశ్వత సభ్యులు. iii) సాధారణ సభ మూడు సంవత్సరాల కాలానికి గాను ఎన్నుకొన్న సభ్యులు. మండలి, ధర్మకర్త దేశాల నుండి వచ్చే నివేదికలను పరిశీలిస్తుంది. అదే విధంగా, వారి పాలన లోని ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను కూడా చూస్తుంది. ధర్మకర్తృత్వ వ్యవస్థలోని ప్రదేశాలను పర్యటించి చూస్తుంది. ధర్మకర్తృత్వ వ్యవస్థ సంబంధిత విషయాలలో, ఆర్థిక, సాంఘిక మండలి కలిసి పనిచేసేలా చూస్తుంది. మండలి సంవత్సరానికి రెండుసార్లు సమావేశమౌతుంది. ప్రత్యేక సమావేశాలు జరిపే వీలున్నది.

## 24.4.5 అంతర్జాతీయ న్యాయస్థానం

సమితి మరొక ప్రధానాంగం "అంతర్జాతీయ న్యాయస్థానం". దీనికి కేంద్రం, హేగ్. ఈ న్యాయస్థానంలో పదిహేను మంది న్యాయమూర్తులుంటారు. వీరిని సాధారణ సభ, భద్రతా మండలులు ఎన్నుకుంటాయి. న్యాయమూర్తి పదవీకాలం తొమ్మిది సంవత్సరాలు. ఈ న్యాయమూర్తులను ప్రఖ్యాత న్యాయ నిపుణుల నుండి ఎన్నుకుంటారు. ఈ న్యాయస్థానం సభ్యదేశాల వివాదాలను విచారిస్తుంది. దీని నిర్ణయాలపై అప్పీలుండదు.

"సచివాలయం" ఐక్యరాజ్య సమితి కార్యాలయం. కార్యాలయాధికారి, సెక్రటరీ జనరల్ ప్రస్తుత సెక్రెటరీ జనరల్ జేవియర్ పెరెజ్ డి క్యూయర్.

B R A O U

### I. మీ అవగాహనను పరీక్షించుకోండి

1. ఐక్యరాజ్యసమితి ఆశయాలను తెలిపే పత్రమేది.
2. ఐక్యరాజ్యసమితి కార్యనిర్వహణ అంగమేది.

## 24.5 ఐ.రా.స. కృషి — సాధించిన కార్యాలు

వ్యవస్థాపన కాలం నుండి ఐ.రా.స. అనేక "రాజకీయ సమస్యలను" తీర్చవలసి వచ్చింది. వీటిలో చాలా వాటిని, భద్రతామండలి పరిష్కరించాల్సి వచ్చింది. వాటి ఒక సమస్య, ఇరాన్‌లోని రష్యన్ సైన్యం సంగతి. ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో ఇరాన్‌లోనికి వెళ్ళిన మిత్రమండలి సైన్యాలలో బ్రిటీష్, అమెరికా సైన్యాలు, యుద్ధం కాగానే ఉపసంహరించుకొన్నాయి. రష్యన్ సైన్యాలు మాత్రం అజర్ బైజన్‌లోనే వుండిపోయాయి. ఈ విషయాన్ని గురించి, ఇరాన్ భద్రతా మండలికి ఫిర్యాదు చేసింది. భద్రతా మండలి ఆదేశించగా, రష్యన్ సైన్యం ఉపసంహరించుకుంది. ఫ్రెంచి, బ్రిటీష్ సైన్యాలను గురించి యిదే విధమైన ఫిర్యాదు, సిరియా, లెబనాన్‌ల నుండి వచ్చింది. ఆ సైన్యాలు కూడా, ఉపసంహరించుకొన్నాయి. 1947లో హాలండ్, ఇండోనీషియాలో సాయుధ చర్యకు దిగింది. అప్పుడు భద్రతా మండలి జోక్యం చేసుకొని, సాయుధ చర్యవాపివేసి, అమెరికా, ఆస్ట్రేలియా, బెల్జియంలతో కూడిన విచారణా సంఘాన్ని నియమించింది. తత్ఫలితంగా, ఇండోనీషియా స్వాతంత్ర్యం సాధ్యమైంది. 1956లో ఈజిప్ట్ సూయజ్ కాలువను

జాతీయం చేసినప్పుడు, ఫ్రాన్స్, బ్రిటన్‌లు భద్రతా మండలికి ఫిర్యాదు చేశాయి. ఇజ్రాయిల్ దాడి ప్రారంభించగానే, బ్రిటన్, ఫ్రాన్స్‌లు కూడా ఈజిప్ట్‌పై దాడిచేశాయి. అయితే ఐ.రా.స. అత్యవసర సైన్యాన్ని పంపడంతో, సంక్షోభం నివారించ వీలయింది. 1960లో మధ్య ఆఫ్రికాలో, కాంగో కటంగాల మధ్య, అంతర్యుద్ధం ప్రారంభమైనప్పుడు ఐ.రా.స. ఒక అంతర్జాతీయ సైన్యాన్ని పంపి, అంతర్యుద్ధాన్ని నివారించగలిగింది. ఈ సంఘర్షణలు తప్ప, ప్రపంచానికి పెద్ద యుద్ధ ప్రమాదమేమీ తలెత్తలేదు. అందువల్ల, ఐక్యరాజ్యసమితికి గూడా పెద్ద సమస్య రాలేదు. అయినా, ఒక విషయం మాత్రం గమనార్హం. చిన్నచిన్న యీ సంఘర్షణలలోనే మొత్తం పది మిలియన్ల మంది దాకా విహతులైనారు.

"ఆర్థికరంగంలో" కూడా ఆర్థిక, సాంఘిక మండలి ద్వారా, ఇతర ప్రత్యేక సంస్థల ద్వారా, చెప్పుకోదగిన కృషి చేసింది. ఐక్యరాజ్యసమితి. ఈ కృషిలో అంతర్జాతీయ ద్రవ్య సహాయనిధి, అంతర్జాతీయ పునర్నిర్మాణం, అభివృద్ధి బ్యాంక్, విశిష్టమైన సేవను చేశాయి. ఐక్యరాజ్య సహాయ పునరావాస నిర్వహణ సంఘం (యు.ఎన్.ఆర్.ఏ) ద్వారా యిచ్చిన 1250 మిలియన్ల డాలర్ల సహాయమూ, అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంక్ యిచ్చిన ఋణాల ఫలితంగా, యుద్ధం వల్ల నష్టపోయిన దదేశాలలో రైల్వేలు, రోడ్లు, టెలీఫోన్లు, టెలిగ్రాఫ్ మొదలైన సౌకర్యాలు పునర్నిర్మించబడ్డాయి. అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంక్ నుండి విశేషంగా మేలుపొందిన దేశాలలో భారతదేశమూ ఒకటి.

ఆర్థిక సాంఘిక మండలి ఆధ్వర్యంలో పనిచేసే ప్రత్యేక సంస్థలు చాలా ఉన్నాయి. అవి, వివిధ శాస్త్ర, సాంకేతిక సమాచారాన్ని పరిజ్ఞానాన్ని సమీకరించి, ఆ పరిజ్ఞాన సమాచారాల్ని సభ్యదేశాలకు అందించటం ద్వారా, ఆ దేశాల సాంఘిక, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నాయి. వివిధ దేశాలలో ప్రబలుతూండే అంటు వ్యాధులు, స్థానికంగా ప్రబలే వ్యాధులు మొదలైన వాటిని నిర్మూలించడంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన కృషి వ్యవసాయ రంగంలో కూడా ఆహార, వ్యవసాయ సంస్థ శాస్త్రీయ వ్యవసాయానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని వివిధ దేశాలకూ అందించి అభివృద్ధికి తోడ్పడిన విధమూ, చెప్పుకోదగినవి. ఆదే విధంగా ప్రాథమిక విద్యా వ్యాప్తికోసం, భూసార పరిరక్షణ, ఈజిప్ట్, కంబోడియా, భారతదేశాలలోని ప్రాచీన చారిత్రక అవశేషాలను భద్రపరచడంలో, యునెస్కో సంస్థ విశిష్టమైన కృషిచేసింది. మాతా శిశు సంరక్షణా రంగంలో, శిశు ఆరోగ్య విషయంలో, యునిసెఫ్ సంస్థ ఘనమైన సేవచేసింది.

## 24.6 వైఫల్యాలు — కారణాలు

ఐ.రా.స. వైఫల్యాల్ని గూడా పేర్కొనాలి. నానాజాతి సమితి వలెనే, ఐ.రా.స. కూడా అగ్రరాజ్యాలతో కూడిన వ్యవహారాల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయలేక పోయింది. పాలస్తీనా సమస్య, బెర్లిన్ దిగ్బంధనం, కొరియ సమస్యల విషయంలో ఐ.రా.స. అసమర్థత స్పష్టంగా కనిపిస్తుంది. ఇటీవలి కాలంలో, అర్జంటీనా వంటి చిన్న దేశం కూడా, ఐ.రా.స. ఆదేశాన్ని ధిక్కరించి ఫాక్‌లాండ్ దీవుల నుండి ఉపసంహరించుకోడానికి తిరస్కరించింది (1982). భద్రతా మండలిలోని శాశ్వత సభ్యులకు గల వీటో హక్కు, ఐ.రా.స. చక్కగా పనిచేయుడానికి అవరోధంగా పరిణమించింది. అగ్రరాజ్యాలు వీటో హక్కును తమ తమ ప్రయోజనాల్ని సాధించడంలో పనికివచ్చే పరికరంగా ఉపయోగించుకుంటాయి. అంతర్జాతీయ వ్యవహారాల్లో, అత్యంత ప్రధాన విషయాలపై ఏకాభిప్రాయాన్ని సాధించడానికి, అగ్రరాజ్యాల మధ్యగల సిద్ధాంత సంబంధమైన వివాదాలు ఆటంకమౌతున్నాయి. ఆ సిద్ధాంత విభేదాలే వారి అనుచరులకు కూడా విస్తరిస్తున్నాయి. ఒకవైపు నిరాయుధీకరణను గురించి ఉద్ఘాటించడం జరుగుతున్నా, రెండోవైపు మారణాయుధ నిర్మాణంలో, సమీకరణలో దేశాలు పోటీపడటం కూడా జరుగుతోంది. ప్రస్తుతం యుద్ధ పరిధి అంతరిక్షం దాకా విస్తరించింది.

ఐ.రా.స. వైఫల్యానికి మరొక ముఖ్య దృష్టాంతం, వర్ణవివక్షత యింకా కొనసాగడం. అంతర్జాతీయ సంస్థగా ఐ.రా.స. ఎంత బలమైనదైనా జాత్యంహంకార ధోరణి గల దక్షిణాఫ్రికాను అది లొంగదీయలేక పోయిందని చెప్పాలి.

అయితే, యీ వైఫల్యాలు సంస్థలోని యే లోపాల్ని ఎత్తి చూపుతున్నాయో, ఆ లోపాల్ని సరిదిద్దడం జరగాలి. కొందరి అభిప్రాయంలో, చాలాకాలం క్రితంనాటి ఒక సందర్భంలో తయారైన నియమావళిని ప్రస్తుత కాలపరిస్థితులు, సమస్యల కనుగుణంగా మార్చటం అవసరం. వీటో హక్కును తొలగించాలన్న సూచన కూడా వుంది. ప్రపంచ శాంతి భద్రతల కోసం ఐ.రా.స.కి ఇతోధిక అధికారాల్ని యిచ్చి, అంతర్జాతీయ సంస్థగా అనుశాసించగలిగేటంత బలాన్ని ఆ సంస్థకు యివ్వడం వాంఛనీయం.

## II. మీ అవగాహనను పరీక్షించుకోండి.

1. భద్రతామండలి యొక్క ముఖ్యలక్ష్యాలెవ్వి.
2. ఐ.రా.స. శాశ్వత సభ్యులకు గల వీటో హక్కు, ఆ సమితి శక్తివంతంగా పనిచేయుటలో అడ్డంకులు కలుగిస్తుందని ఎందుచేత భావించబడుతుంది.

## 24.7 సంగ్రహంగా

1. 1941లో అట్లాంటిక్ చార్టర్, ఒప్పందం (అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్ బ్రిటిష్ ప్రధాని చర్చిల్ అంగీకరించుట వల్ల) డంబార్టన్ ఒక్స్ సమావేశం 1944 యాలా సమావేశం 1945, సాన్‌ఫ్రాంసిస్కో సమావేశం, 1945, ఐ.రా.స. ఆవిర్భావానికి మార్గం కల్పించాయి.
2. ఐ.రా.స. అక్టోబర్ 24, 1945లో ప్రపంచాన్ని యుద్ధభయం నుండి కాపాడి, మానవ సంక్షేమాన్ని అభివృద్ధి పరచడానికై ఏర్పాటు చేయబడింది.
3. సాధారణ సభ, భద్రతా మండలి, ఆర్థిక, సాంఘిక మండలి, అంతర్జాతీయ న్యాయస్థానం, ఈ సమితి యొక్క కొన్ని ప్రధానాంగాలు.
4. ఐ.రా.స. రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో అనేక విజయాలను సాధించింది. 1945 తర్వాత చెప్పుకోదగ్గ ప్రపంచయుద్ధమేది జరుగక పోవడం ఐ.రా.స. ప్రధాన విజయమనవచ్చు.
5. అయినప్పటికి ఐ.రా.స. అనేక అంతర్జాతీయ సంఘర్షణల నివారించలేకపోయింది. శాశ్వత సభ్యుల వీటో హక్కు, మరియు సంస్థాగత లోపాలు, ఐ.రా.స. వైఫల్యానికి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి.

## 24.8 మీ అవగాహనను పరీక్షించుకోండి

I. 1. ఐ.రా.స. చార్టర్.

2. భద్రతామండలి.

II. 1. అంతర్జాతీయ శాంతిభద్రతల సంరక్షించుట.

2. ధర్మకర్తృత్వ మండలి అధీన ప్రాంతంలోని ప్రజల, ఆర్థిక, రాజకీయ సాంఘిక పరిస్థితులనభివృద్ధి పరిచి, వారిని స్వయంపాలనకై కావలసిన అర్హతలు పొందేటట్లు చేయుట.

3. శాశ్వత సభ్యులు తమ వీటో హక్కును, స్వీయ ప్రయోజనాల పరిరక్షణకైఉపయోగించుట ద్వారా ఇది అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుటలో అడ్డంకు కలిగించేటట్లుగా ఏర్పడింది.



BRAOU

## 24.9 పరీక్ష – నమూనా ప్రశ్నలు

**I.** *ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.*

1. అట్లాంటిక్ ప్రకటన, డంబార్టన్ ఓక్స్ సమావేశం, ఐక్యరాజ్య సమితి స్థాపనకు సన్నాహక కృషివెలా చేశాయి?
2. ఐక్యరాజ్యసమితి ప్రధానాంగాలను, వాటి విధులను వర్ణించుము.
3. ఐక్యరాజ్యసమితి సాధించిన విజయాలెవ్వి?

**II.** *క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 10 పంక్తుల్లో జవాబు వ్రాయండి.*

1. ఐక్యరాజ్యసమితి లక్ష్యాలను తెలుపుము.
2. ఆర్థిక, సాంఘిక మండలి నిర్మాణాన్ని, విధులను గూర్చి వ్రాయండి.
3. ఐక్యరాజ్యసమితి వైఫల్యాలను పరిశీలింపుము.

## 24.10 ఉపయుక్త గ్రంథాలు


1. *David Thomson* : *Europe Since Napoleon.*
2. *John & Gwenneth Stoeks* : *Europe and the Modern world, 1870-1983.*
3. *James Joll* : *Europe Since 1870.*
4. *C.J.H. Hayes* : *Contemporary Europe Since 1870.*
5. *C.D. Hazen* : *Modern Europe upto 1945.*
6. *J. Robert Wegs* : *Europe Since 1945.*


— యమ్. నర్సింహారావు.

B R A O U

# పాఠం: 25 – యుద్ధానంతరం ఐరోపా 1945–1964 మధ్యకాలం

## విషయసూచిక


25.0 లక్ష్యాలు

25.1 పరిచయం

25.2 రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత పశ్చిమ మధ్య ఐరోపా

- 25.2.1 ఫ్రాన్స్
- 25.2.2 గ్రేట్ బ్రిటన్
- 25.2.3 నార్వే – డెన్మార్క్ – ఫిన్‌లాండ్
- 25.2.4 ఇటలీ
- 25.2.5 జర్మనీ

25.3 మార్షల్ ప్రణాళిక మరియు ఐరోపా ఆర్థికంగా కోలుకోవడం

25.4 ఐరోపా సమైక్యతకై యత్నాలు

- 25.4.1 ఐరోపా ఆర్థిక సహకారసంస్థ (O.E.E.C)
- 25.4.2 బెనెలక్స్ (బెల్జియం – నెదర్లాండ్స్ – లక్సెంబర్గ్)
- 25.4.3 ఐరోపా మండలి
- 25.4.4 ఐరోపా ఆర్థిక సంఘం (E.E.C)
- 25.4.5.1 లక్ష్యాలు
- 25.4.5.2 విధులు
- 25.4.5.3 ఐరోపా ఆర్థిక సంఘం సాధించిన విజయాలు
- 25.4.5.4 వైఫల్యాలు
- 25.4.6 ఐరోపా సమైక్యత ప్రభావవంతంగా చేయుటలో గల ఇబ్బందులు

25.5 సంగ్రహంగా

25.6 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

25.7 పరీక్ష – నమూనా

25.8 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 25.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. రెండవ ప్రపంచ యుద్ధానంతరం, ఐరోపా దేశాల యందలి రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వర్ణించాలి.
2. ఐరోపా సమైక్యతను ప్రోత్సహించుటకై పనిచేసిన ప్రభావాలను విశ్లేషించాలి.
3. ఐరోపా సమైక్యత యందలి వివిధ స్థాయిల్లో జరిగిన కృషి 1945–1964 వరకు వివరించాలి.

## 25.1 పరిచయం

ఈ పాఠంలో, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత, వివిధ ఐరోపా దేశాల్లో ప్రాదుర్భవించిన రాజకీయ పరిస్థితులను

చర్చించడం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం, జరిగిన ముఖ్య పరిణామాల్లో ఐరోపా సమైక్యత ప్రయత్నం ముఖ్యమైంది. ఐరోపా సమైక్యతకు తోడ్పడిన వివిధ పరిణామాలు, సమైక్యతా ప్రయత్నాలు కూడా చర్చించారు.

## 25.2 రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత పశ్చిమ, మధ్య ఐరోపా

రెండవ ప్రపంచ యుద్ధంలో తమ ఇష్టపూర్వకంగా కాని, అయిష్టంగాగాని, ఏ విధంగానైనా పాల్గొన్న పశ్చిమ, మధ్య ఐరోపియా రాజ్యాలు, యుద్ధానికి విషాదకరమైన పరిస్థితిలో పడ్డాయి. విభిన్న ఆర్థిక, రాజకీయ, పరిపాలనా పరమైన సమస్యలు వాటికెదురయ్యాయి. విదేశీయుల్ని పారద్రోలిన తర్వాత, ప్రజల పునరావాసం ఒక పెద్ద సమస్య అయింది. రైతులకు పనిముట్లు, యంత్రాలు, పశువులు, ఎరువులు చివరికి విత్తనాలు కూడా కరువయ్యాయి. కర్మాగారాలకు ముడిసరుకులు, బొగ్గు కరువయ్యాయి. ప్రజలకు ఆహార, ఇంధన వస్త్రాల కొరత ఏర్పడింది. రవాణా, విదేశీ వ్యాపారాలు దెబ్బతిని, స్తంభించి పోయాయి. సార్వత్రిక ద్రవ్యోల్బణం ఏర్పడింది. లభించిన వస్తువుల ధరలు కూడా చాలా పెరిపోయాయి.

ఈ ఆర్థిక అరాచక పరిస్థితులకు తోడు, సైన్యం నుండి తొలగించిన లక్షలాది సైనికుల, యుద్ధ ఖైదీల పునరావాసం, సమస్య అయి కూర్చుంది. పోలీస్, సివిల్ సర్వీస్‌లను పునర్వ్యవస్థీకరించడం ద్వారా, విదేశీ శక్తులతో చేతులు కలిపిన వారిని తొలగించవలసిన అవసరమూ, దేశంలో అంతరంగికంగా క్రమశిక్షణను నెలకొల్పవలసిన అవసరమూ ఏర్పడింది. 'ప్రవాసంలో ఉన్న ప్రభుత్వాలు' తిరిగి తమ సహజమైన అధికార స్థానాన్ని పొందడమూ, యుద్ధసమయంలో నిర్వహించడానికి వీలులేకపోయిన ఎన్నికలను ఇప్పుడు నిర్వహించడమూ, రాజకీయ రంగంలో ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి. అన్నిచోట్లా ఎన్నికల 'వామ'పక్షాల వైపు మొగ్గును చూపాయి.

యుద్ధానంతరం ఎన్నికల ఫలితంగా, ఖండంలోని అనేక ప్రజాస్వామ్య దేశాలలో, కమ్యూనిస్టులతో సహా అన్ని వామపక్షాలతో కూడిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. కాని, ప్రజాస్వామ్య పక్షాలకూ, కమ్యూనిస్టులకూ మధ్య నిజమైన సహకారం కష్టమైంది. దీనికి వారి లక్ష్యాలూ, పద్ధతులూ వేరుకావడమే కారణం. కమ్యూనిస్టులు క్రమసంస్కరణకు బదులు హింసాపూరితమైన విప్లవాన్ని, ఉదారవాద ప్రజాస్వామ్యానికి బదులు శ్రామిక వర్గ నియంతృత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. తమ కార్యకలాపాలకు, మాస్కో ఆజ్ఞలను తు.చ. తప్పకుండా అనుసరించారు. క్రమక్రమంగా కమ్యూనిస్టులు జాతీయ ప్రయోజనాలకు కాక, విదేశీ ప్రయోజనాలకే ఉపయోగపడుతున్నారన్న విషయం స్పష్టం కావటంతో, వాస్తవానికి ప్రభుత్వ నిర్వహణను అడ్డుకుంటున్నారని గుర్తించడంతో, వారిని పశ్చిమ ఐరోపాలోని మంత్రివర్గాల నుండి తొలగించడం జరిగింది. దీనితో, వారి ఓటింగ్ బలం కూడా తగ్గింది.

అయినా ముఖ్యంగా ఫ్రాన్స్, ఇటలీలలో కమ్యూనిస్టుల సంఖ్య అధికంగానే ఉంది. ఎల్లప్పుడూ సమస్యలను కలిగిస్తూనే ఉన్నారు. సమ్మెలూ, రాజకీయ ఆందోళనల ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాల క్రమనిర్వహణకూ, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకూ, ఎల్లవేళలా ప్రమాదంగానే పరిణమించారు. ప్రజాస్వామ్య పక్షాలకు కమ్యూనిస్టుల వ్యతిరేకత ఎక్కడ బలవత్తరంగా ఉందో, అక్కడ దానికి వ్యతిరేకోద్యమంగా, మితవాద, నిరంకుశ స్వభావం కలిగిన జాతీయోద్యమాలు తలెత్తాయి. ఇవి బాహాటంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం కాకపోయినా, ప్రజాస్వామ్య సోషలిస్టులకు, క్రిస్టియన్ డెమోక్రాట్లతో సహకారానికి వ్యతిరేకంగా ఉండి, రాజకీయాలలోనూ, ప్రభుత్వంలోనూ గొడవగా తయారయ్యాయి.



BRAOU

## 25.2.1 ఫ్రాన్స్

రెండవ ప్రపంచ యుద్ధాంతానికి ఫ్రాన్స్ చాలా బలహీనపడింది. యుద్ధానికి పూర్వం ఒక ప్రధాన శక్తిగా దానికి ఉన్న గుర్తింపు పోయింది. ఆర్థిక అరాచక పరిస్థితి ఏర్పడి, దాని ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. ప్రజలకు నిరుత్సాహం ఆవరించింది. అనైక్యత ఏర్పడింది. 4వ ఫ్రెంచి రిపబ్లిక్ రాజ్యాంగం 1946 అక్టోబర్ ఆమోదింపబడినా, సంకీర్ణ ప్రభుత్వాలు పాక్షిక ధోరణులతోనూ, వర్గ సంఘర్షణలతోనూ, చీలిపోయి ఉన్నాయి. బహు సంఖ్యాకమైన కమ్యూనిస్టు అనుచరుల తీవ్రవాదం 1946లో ఫ్రెంచి ప్రజల పునరైక్యత (Reunion of the French people R.P.F) అన్న పేరుతో జనరల్ డిగాల్ నిర్వహించిన జాతీయవాద ప్రత్యుద్యమం, క్రమబద్ధమైన ప్రజాస్వామిక ప్రగతిని కష్టసాధ్యం చేశాయి.

అయినా కేంద్రపక్షాలు ప్రభుత్వం మీద అధికారాన్ని నిలబెట్టుకోగలిగాయి. అమెరికా ఆర్థిక సహాయంతో, ఫ్రాన్స్ ఆర్థిక స్థితిని మెరుగుపర్చగలిగాయి. విద్యావంతుడూ, సమర్థుడూ అయిన విదేశాంగమంత్రి, రాబర్ట్ ష్యూమన్ కారణంగా, విదేశాలలో ఫ్రాన్స్ స్థాయి కూడా కొంత పెరిగింది. 1950లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో వామపక్షాల వైపునుండి మితవాద పక్షాలవైపు ప్రజల మొగ్గుచూపించడం, మరొక గుర్తించదగిన మార్పు. కమ్యూనిస్టులు, సోషలిస్టులు, నేషనల్ అసెంబ్లీలో స్థానాలను కోల్పోయారు. డిగాల్ ఆర్ పి ఎఫ్ గణనీయమైన లాభాలను సాధించింది. అయినా, కేంద్ర ప్రజాస్వామ్య పక్షాలు వారికి దగ్గరగా ఉన్న మితవాదులు, మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి తగినన్ని స్థానాలు సంపాదించగలిగారు.

## 25.2.2 గ్రేట్ బ్రిటన్

ఫ్రాన్స్‌లో కంటే తక్కువే అయినప్పటికీ, యుద్ధకాలంలో పట్టణాల విధ్వంసం, ప్రజాజీవనంలో అస్తవ్యస్తత, గ్రేట్ బ్రిటన్‌లలో కూడా విస్తృతంగానే జరిగింది. ఆర్థికంగా, రాజకీయంగా కూడా అతి బలహీనమైన శక్తిగా తయారైంది. 1954 జూలై ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన క్లెమెంట్ అట్లీ నాయకత్వంలోని లేబర్ ప్రభుత్వం, ఒక సోషలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. 1946—47 లలో చేసిన అనేక చట్టాల ద్వారా, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బొగ్గు గనులు, ఉక్కు పరిశ్రమలు, పౌర విమానయానం, రైల్వేలను ప్రభుత్వం జాతీయం చేసింది. వేతనాలు క్రమబద్ధం చేయబడ్డాయి. సోషల్ లెజిస్లేషన్ విస్తృతమైంది. అందరికీ అందుబాటులో ఉండే ఒక వైద్య విధానం అమలులోకి వచ్చింది.

కాని బ్రిటన్ తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఎన్నో కర్మాగారాలు యుద్ధంలో బాంబుల వల్ల నాశనం కావడమూ, మిగిలినవి తగిన విధంగా నిర్వహించడం గాని, ఆధునికీకరణం గాని జరగకపోవడమూ, బ్రిటిష్ పరిశ్రమలో ఉత్పత్తిని విపరీతంగా దెబ్బతీసింది. విదేశాలలోని తన పెట్టుబడులలో అధికభాగం యుద్ధానికే వ్యయమై పోయింది. పన్నుల అధికభారం యుద్ధానంతర సోషలైజేషన్ కార్యక్రమం వల్ల మరింత భరించరానిదైంది. అమెరికా నుండి కేవలం ఒక్క ఏడాది, 1946లో 3 3/4 మిలియన్ డాలర్ల అప్పు తీసుకున్నప్పటికీ, బ్రిటన్ అవసరమైన ఆహార పదార్థాలు, ముడిసరుకుల దిగుమతికి, పూర్తి సైకాన్ని చెల్లించలేకపోయింది. దీనివల్ల, బ్రిటిష్ ప్రజలు యుద్ధకాలం నాటి తీవ్ర రేషనింగ్ పద్ధతికే తరువాత కూడా గురయ్యారు. నౌకాదళం, సైన్యాల మీద అయ్యే ఖర్చును తగ్గించుకోవలసి వచ్చింది. బ్రిటిష్ సామ్రాజ్యంలోని అధిక భూభాగాలకు, దాదాపు స్వాతంత్ర్యాన్ని ఇవ్వవలసి వచ్చింది.

బ్రిటిష్ ప్రజలూ, మూడు ప్రధాన రాజకీయ పక్షాలూ — లేబర్, కన్సర్వేటివ్, లిబరల్ యుద్ధ కాలంలో చూపించిన దృఢ చిత్తాన్ని, సామర్థ్యాన్ని, యుద్ధానంతర సమస్యలను ఎదుర్కోవడంలో కూడా ప్రదర్శించారు.



BRAOU

"మార్షల్ పథకాన్ని" అనుసరించిన దేశాలు, అమెరికా సలహా మేరకు, "ఐరోపీయ ఆర్థిక సహకార సంస్థ" (Organization for European Economic Co-operation (OEEC) ను, తమకున్న వనరులను పరస్పర పంచుకోవడానికీ, తమకు లభిస్తున్న నిధులను కేటాయించుకోవడానికి, ఏర్పరచుకున్నాయి. 1948 ఏప్రియల్‌లో మొదటి విడతగా గ్రాంట్‌గా, అమెరికా ఐదున్నర బిలియన్ డాలర్లనిచ్చింది. తరువాతి సంవత్సరాలలో ఇంకా ఆర్థిక గ్రాంట్లు లభించాయి.

మార్షల్ పథకం ఉద్దేశించిన ప్రయోజనాలకు చక్కగా సాధించింది. కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించాలన్న అమెరికన్ విధానానికి చక్కగా తోడ్పడింది. ఇది అమెరికన్ ఆర్థిక ప్రయోజనాలకు కూడా ఉపయోగపడింది. 1952 నాటికి, అనేక బిలియన్ డాలర్ల విలువ చేసే అమెరికన్ యంత్ర పరికరాలు, ఎరువులు, రవాణా సాధనాలు మొదలగు సామాగ్రిని, సభ్య భావించారు. విశాలమైన ప్రాతిపదికపై ఐరోపా వ్యవస్థలను, సంఘాలను స్థాపించుకోవాలనీ, వాటివల్ల తాము వేటికై అని సాధించలేని లక్ష్యాలను, సామూహిక కృషితో సాధించగలమనే విశ్వాసంలో దీక్షగా వారు ప్రయత్నించారంటే, దాంట్లో ఆశ్చర్యమేమీ లేదు.

నాల్గవదిగా, రష్యా కమ్యూనిస్టు దేశాల నాయకురాలుగా, అమెరికా పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల నాయకురాలిగా అవతరించి, ఆపైన వాటి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగటం కూడా, పరస్పర సహకారానికీ, రక్షణకు పశ్చిమ ఐరోపా దేశాలు ఒక దగ్గరికి రావటానికి కారణమైంది. ఫ్రాన్స్, ఇటలీలలో కమ్యూనిస్టుల పలుకుబడి పెరగడంతో, ఈ రెండు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తే, అది కమ్యూనిస్ట్ రష్యా విస్తరణకు దోహదమవుతుందని ఐరోపా దేశాలు భయపడ్డాయి. మధ్య ఐరోపాపై రష్యా ఇనుప తెర దించటంతో, వాటికి మరింత భయం కలిగింది. ఐదవదిగా, అమెరికా, రష్యాలు ప్రపంచ శక్తులుగా ప్రాదుర్భవించటంతో, ఐరోపా పలుకుబడి సన్నగిల్లిపోయింది. ఐరోపా దేశాలు ఈ పరిస్థితిలో రాజీ కుదుర్చుకోలేకపోయాయి; సమాధానపడలేకపోయాయి; శతాబ్దాల తరబడిగా ఐరోపా ప్రపంచ రాజకీయాలకు కేంద్రంగా వుండటాన్ని విస్మరించలేకపోయాయి. ప్రపంచ రాజకీయాల్లో ఐరోపా ప్రాముఖ్యతను పునః ప్రతిష్ఠించాలనే కృత నిశ్చయానికొచ్చారు. ఐరోపా రాజనీతిజ్ఞులు. ఐరోపా బలమైన శక్తిగా రూపొందించినప్పుడే, ఇది సాధ్యమవుతుంది. అయితే, ఐరోపా బలమైన శక్తిగా రూపొందాలంటే, ఐరోపా దేశాలన్నీ సహకరిస్తేనే ఇది సాధ్యమవుతుంది.

చివరదిగా, సైనికపరమైన సమాలోచనలు కూడా, ఐరోపా రాజ్యాలు ఏదో విధంగా ఐక్య సంపాదించటానికై వాటిని ఉన్ముఖం చేశాయి. ఖండంలో రెండు కలహించుకునే అగ్ర రాజ్యాలు—అమెరికా; రష్యాలు ఉండటం, ఒకవేళ అవి యుద్ధానికి దిగితే, వాటి యుద్ధాల బరువును ఐరోపా దేశాలు భరించవలసి రావటం, దాని వల్ల ఐరోపా రాజ్యాలకు దుష్ఫలితాలు సంభవించటం — ఈ భావాలు మనసులో మెదలగానే, రాజ్య తంత్రజ్ఞులు ఐరోపా ఐక్యతే అలాంటి పరిస్థితినరికట్టుతుందని భావించారు. తాము తమ సంకుచిత జాతీయ ప్రయోజనాలను మర్చిపోయి, సామూహిక ప్రయోజనాలను, భద్రత దృష్ట్యా ఒకరితో నొకరు సహకరించుకోవటం, చాలా అవసరమని భావించారు.

ఒక్క విషయం గుర్తుంచుకోవాల్సి వుంటుంది, పశ్చిమ ఐరోపా రాజ్యాలు మాత్రమే ఐరోపా ఏకీకరణకు కృషి చేశాయి. రష్యా ఆధీనతలోని తూర్పు ఐరోపా రాజ్యాలు, దీంట్లో పాలుపంచుకోలేదు.

---

## I. మీ అవగాహన పరీక్షించుకోండి.

---

1. బెర్లిన్ గోడ ఏ సంవత్సరంలో నిర్మించారు?
2. మార్షల్ ప్రణాళిక ముఖ్య లక్ష్యాలేవి.

BRAOU

## 25.4 ఐరోపీయ సమైక్యతకై ప్రయత్నాలు

యుద్ధానంతర కాలంలో ఐరోపాలో ఆర్థిక రాజకీయ, సైనిక సమైక్యతను సాధించటానికి, ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. వీటిలో సాధించిన విజయం; పరిణమించిన ఫలితాలు, ఒక ప్రయత్నం నుండి ఇంకో ప్రయత్నానికి భిన్నంగా, వేరువేరుగా అవున్నాయి. ప్రయత్నాల సంక్షిప్త వివరణ క్రింద ఇవ్వబడింది.

### 25.4.2 ఐరోపా ఆర్థిక సహకార సంస్థ (Organisation for European Economic Co-operation – OEEC)

ఐరోపా ఆర్థిక సమైక్యతా రంగంలో, ఐరోపా ఆర్థిక సహకార సంస్థ స్థాపన ప్రముఖ ఘట్టం, యుద్ధం వల్ల నష్టపోయిన ఐరోపా రాజ్యాలకు మార్షల్ పథకం క్రింద, పెద్ద మొత్తాల్లో ఆర్థిక సహాయం ప్రారంభించిన అమెరికా, ద్విపక్ష ప్రాతిపదికపై కాక, ఖండ ప్రాతిపదికపై ఆర్థిక సహాయం చేయనుత్సహించింది. అందువల్ల, అమెరికా ఐరోపా ప్రభుత్వాలకు ఈ ప్రయోజనానికై ఒక సంస్థను ఏర్పాటు చేసుకోమని సలహా ఇచ్చింది. బ్రిటన్, ఫ్రాన్స్‌లు ఈ సలహాను అభినందించాయి; ఒక సంస్థ నేర్పాటు చేయటానికి నడుంకట్టాయి. 1947 తరువాత పారిస్ నగరంలో ఒక సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో స్పైన రాజ్యం తప్ప, పదహారు పశ్చిమ ఐరోపా దేశాలు పాల్గొన్నాయి. సోవియట్ యూనియన్ నాయకత్వంలోని తూర్పు ఐరోపా దేశాలు, ఇది రాజ్యాల జాతీయ సార్వభౌమత్వంలో జోక్యం చేసుకోవటానికి దారి తీస్తుందనే నెపంతో, ఈ సమావేశంలో పాల్గొన నిరాకరించాయి. చివరకు ఏప్రియల్ 16, 1948న పదహారు ఐరోపా రాజ్యాల విదేశాంగ మంత్రులు ఐరోపా ఆర్థిక సహకార ఒప్పందంపై సంతకాలు చేశారు. తరువాత, సభ్య రాజ్యాల సంఖ్య 18కి పెరిగింది. ఈ ఒప్పందం ప్రకారం, ప్రతి సభ్య ప్రభుత్వం క్రింది ఆదేశాలను పాటించాలి.

అ) దేశ వనరులను సక్రమంగా ఉపయోగించటం ద్వారా ఉత్పాదనాభివృద్ధిని, శక్త్యుత్సాహాలతో సాధించటం.

ఆ) పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవటం. సాధ్యమైనంత ఎక్కువగా వస్తువుల, సేవల పరస్పర మార్పిడి, ఆ విధంగా వీలైనంత వేగంగా ఆయా దేశాల మధ్య డబ్బు చెల్లింపుల, అనేక పక్ష విధానాన్ని సాధించటం. ఆ పైన ఒక దేశ, మరో దేశం మధ్య వ్యాపారం, డబ్బు చెల్లింపు మీద వున్న ఆంక్షల్ని సడలించి, సహకరించుకోవటం.

ఇ) 'సుంక సంఘాలు' లేక అలాంటి స్వేచ్ఛా వ్యాపార ప్రాంతాల ఏర్పాటు వీలవుతుందేమో పరిశీలించటం.

ఈ) వ్యాపార విస్తరణకై టారిఫ్‌ల లాంటి అడ్డంకులను తగ్గించటం.

ఉ) దేశాల కరెన్సీలోను, దేశంలోని ఆర్థిక స్థితిలోను స్థిరత్వాన్ని నిలుపుట. మార్పిడి రేట్లుగా బాగా వుండటం. మొత్తం మీద దేశ నాణె విధానంలో విశ్వాసాన్ని సాధించటం.

ఊ) దేశంలోని మానవ శక్తిని పూర్తిగా ప్రయోజనకరంగా ఉపయోగించటం.

ఐరోపా ఆర్థిక సహకార సంస్థలో ఒక మండలి, కార్యవర్గ సంఘం, సచివాలయం వున్నాయి. మండలిలో సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొనేవారు. మండలి అన్ని నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదించేది. ఆ నిర్ణయాలకు అన్ని సభ్య దేశాలు కట్టుబడి వుండాలి. అయితే, ఈ నిర్ణయాలను అమలుపర్చాల్సిన బాధ్యత, సభ్య దేశాలపై వున్నది. సభకు లోబడి పని చేసేది కార్యవర్గ సంఘం, మండలి ఆదేశాలు, సలహాల మేరకు ఇది పనిచేయాల్సి వుంటుంది. ఐరోపా ఆర్థిక సహకార సంస్థ నెలకొల్పిన అనేక బోర్డుల, కమిటీల, పరిశీలనా సంఘాల కార్యకలాపాలను అనుసంధించే బాధ్యత సచివాలయంది. సాధారణమైన, ప్రత్యేకమైన ఆర్థిక సమస్యలను పరిశీలించే సాంకేతిక సంఘాల, ఈ సంస్థలో ముఖ్య అంగాలయ్యాయి.



BRAOU

ఐరోపా ఆర్థిక సహకార సంస్థ ఏర్పాటయిన కాలంలో కొంతమంది, ఈ సంస్థ చివరకు ఐరోపా రాజకీయ ఐక్యతకు దారి తీస్తుందని పెద్ద ఆశలు పెట్టుకున్నారు. అయితే, ఈ ఆశలు అడియాసలయ్యాయి. సభ్య దేశాలు ఆర్థిక రంగాన్ని దాటి ముందుకు వెళ్ళటానికి ఇష్టపడలేదు. అంత ఐరోపా వ్యాపార విస్తరణకై దోహదకారులుగా ఋజువైన ఆంక్షలను తొలగించటానికి అంగీకరించాయి; పరస్పరం సహకరించుకున్నాయి. ఐరోపా చెల్లింపుల సంఘాన్ని (European Paymnts Union – EPU) స్థాపించి, అనేక పక్షపాత సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి ఆ దేశాలు ఐరోపాంతర్గత డబ్బు చెల్లింపులలో గొప్ప సౌకర్యాన్ని కలుగ చేసుకున్నాయి. ఐరోపా చెల్లింపుల సంఘం, రెండు విధాలుగా తన పాత్రను నిర్వహించింది. అది ఐరోపాంతర్గత డబ్బు చెల్లింపులను నడిచేసే క్లియరింగ్ హౌస్‌గాను, తన సభ్య దేశాల విదేశీ వ్యాపారానికి పెట్టుబడి పెట్టే వ్యవస్థగాను పనిచేసింది. అయితే, ఈ సంస్థలు—ఐరోపా ఆర్థిక సహకార సంస్థ, ఐరోపా చెల్లింపుల సంఘం—ఐరోపా ఆర్థిక ఏకీకరణమనే గమ్యాన్ని, దగ్గరగానైనా చేరలేదనేది నిశ్చయమైన విషయం.

## 24.4.3 బెనెలక్స్ (Benelux)

ఐరోపా ఏకీకరణలో మరో ముఖ్య ప్రయత్నం, 1948లో బెనెలక్స్ ఏర్పాటవటం. బెల్జియం (బె) నెదర్‌లాండ్స్ (నె) లగ్జెంబర్గ్ (లక్స్) దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక రకమైన సుంక సంఘమిది. దీని ప్రకారం, ఈ దేశాలు ఒకదానిపై మరొకటి, వస్తువుల మీద ఎలాంటి సుంకాన్ని విధించరాదని నిర్ణయించుకొన్నాయి. ఆపైన, బెనెలక్స్‌కు సంబంధించని దేశాల నుండి దిగుమతి చేసుకున్న వస్తువులపై, ఒకే విధమైన సుంకాలను విధించాలని నిర్ణయించుకున్నాయి. యుద్ధానంతరం కొద్ది కాలం, సహకార భావంలో స్ఫూర్తి కొంత వరకు లుప్తమైయింది. యుద్ధానంతరం మిగతా దేశాలతో పోలిస్తే, బీదదైన నెదర్లాండ్ దేశానికి బెల్జియం పూర్తిగా సహకారం అందించటానికి యిష్టపడలేదు. కాని, నెదర్లాండ్‌లో పారిశ్రామికీకరణ జరిగిన తరువాత, ఈ భేదభావం కొంతవరకు నశించింది; మూడు దేశాలు మళ్ళీ సహకరించుకోవటం ప్రారంభించాయి. పరస్పర అంగీకారానికి, సహకారానికి చిహ్నంగా ఆ దేశాలు ఫిబ్రవరి 5, 1954న, ఒక ఒప్పందం (Protocol) పై సంతకాలు చేశాయి. దాని ప్రకారం, తృతీయ పక్ష దేశాలతోటి వ్యాపారానికి, చెల్లింపుల విధానానికి ఒకే రకమైన పద్ధతిని ప్రవేశపెట్టాయి; తమ మూడు దేశాల మధ్య పెట్టుబడి స్వేచ్ఛగా కొనసాగేందుకు ఒప్పుకున్నాయి.

## 25.4.4 ఐరోపా మండలి (The Council of Europre)

ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, వైజ్ఞానిక, చట్ట, పరిపాలనా యంత్రాంగ పరమైన విషయాలలో ఐక్యత సాధించే వుద్దేశంతో, 1949లో ఈ సంస్థ ఏర్పాటయింది. బ్రిటన్ ఆకాంక్షించినట్లు, అంతర్ప్రభుత్వ వ్యవస్థగా నిర్పడింది. అయితే, ఫ్రాన్స్, బెల్జియంలు, ఇది దేశాలను శాశించే వ్యవస్థగా రూపొందాలని ఆశించాయి. చివరకు బ్రస్సెల్స్ సంధి రాజ్యాలు—(బెల్జియం, ఫ్రాన్స్, లగ్జెంబర్గ్, నెదర్‌లాండ్, బ్రిటన్), డెన్మార్క్, ఐర్‌లాండ్, ఇటలీ, నార్వే, స్వీడన్ మొత్తం పది దేశాలు. ఐరోపా మండలి చట్టంపై మే 5, 1949న సంతకం చేశాయి. అందరి సొత్తయిన ఆదర్శాలు, సిద్ధాంతాల పరిరక్షణకు, అవి రూపుదిద్దుకునేందుకూ, వాటిని సాధించేందుకు ఆర్థిక సాంఘిక పురోగతిని సాధించేందుకు, సభ్య దేశాల మధ్య ఘనమైన సఖ్యతను ఐక్యతను కూర్చటమే, మండలి లక్ష్యంగా ఒకటన ఆధికారణం పేర్కొన్నది. సామూహిక సమస్యలను చర్చించటం ద్వారా, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, వైజ్ఞానిక, చట్టపరమైన రంగాల్లో ప్రాథమిక స్వాతంత్ర్యాల విషయంలో, సామూహిక కార్యాచరణ, అంగీకారాల ద్వారా, మండలి యొక్క మిగతా అంగ సంస్థలు, లక్ష్య సిద్ధికై పాటుపడాలి. గమనించాల్సిన విషయం — మండలి చట్టమెక్కడా 'రాజకీయం' అన్న మాట నుపయోగించలేదు; మండలి రాజకీయ సంస్థగా వుండాలని వుద్దేశించినప్పటికీ, ఆపైన దేశ రక్షణకు సంబంధించిన విషయాలను, మండలి పరిధి నుండి ఉద్దేశ పూర్వకంగా తొలగించటం జరిగింది.

 మండలి రెండు తరువుల నిర్మాణం—అవి: మంత్రుల సంఘం, సంప్రదింపుల సభ. మంత్రుల సంఘంలో సభ్య —

BRAOU

దేశాల విదేశాంగ శాఖ మంత్రులుంటారు. అది అంతర్ప్రభుత్వ సహకారానికై నిర్దేశించిన అంగసంస్థ. అది మండలి కార్యవర్గ అంగ సంస్థ. దానికి నిర్ణయాలు తీసుకునే అధికారముంది. అంగీకారాలను కుదర్చడం ద్వారా, ప్రత్యేక విషయాల సందర్భంలో సామూహిక, హితకర విధానాలను, ప్రభుత్వాలు అవలంభించేటట్లు చేయటం ద్వారా, యూరోపులో ఐక్యత సాధించేందుకై ప్రయత్నించటమే, మంత్రుల సంఘపు ప్రధాన బాధ్యత. అది శిఫార్సులను కూడా చేయవచ్చును. సంప్రదింపుల సభ, మండలి యొక్క చర్చావేదిక. దీనిలో సభ్య దేశాల ప్రతినిధులుంటారు. పెద్ద దేశాలయిన ఫ్రాన్స్, జర్మనీ (Federal Republic of Germany), ఇటలీ, సంయుక్త రాజ్యం (బ్రిటన్)లకు 18 సభ్యులకు పంపే హక్కు వున్నది. మిగతా రాజ్యాలు 3 నుండి 10 దాకా ప్రతినిధులను పంపుతారు. దేశ శాసన సభలు ఈ ప్రతినిధులను ఎన్నుకుంటాయి. 'శాసన సభాయుత రాజనీతి' (Parliamentary Diplomacy) గా ప్రసిద్ధి గాంచిన ఒక పద్ధతికి, అంకురార్పణ చేసిన అంగంగా, ఈ లక్షణం ప్రాముఖ్యతను పొందింది. మండలి సామర్థ్య పరిధిలోని ఏ విషయాన్నయినా, ఈ సంప్రదింపుల సభ చర్చించవచ్చును. దీని అభిప్రాయానికై, మంత్రుల సంఘం ఏ విషయాన్నయినా దీనికి పంపవచ్చును. కూలంకషంగా చర్చించిన తరువాత, ఇది అవసరమైన శిఫార్సులను చేయవచ్చును. సంప్రదింపుల సభా నిర్ణయాలు, సాధారణంగా మంత్రుల సంఘానికి శిఫార్సులు చేసేవిగానే వుంటాయి.

యూరోపు మండలి పనిచేయటం ప్రారంభించిన తొలి దశలో, మంత్రుల సంఘానికి సంప్రదింపుల సభకు మధ్య సంఘర్షణ తలెత్తింది. కాని, మంత్రుల సంఘపు ఎజెండాను నియంత్రణ చేసే హక్కును సంప్రదింపుల సభకు కల్గించటం, రెండు అంగ సంస్థలు సామరస్య పూరిత వాతావరణంలో పనిచేసేందుకై రెండు అంగ సంస్థల ప్రతినిధులతో ఒక సంధాన అంగ సంస్థను ఏర్పాటు చేయటంలాంటి సవరణలు, మండలి చట్టంలో చేయటంతో, పరిస్థితి మెరుగయింది.

తన ప్రధాన లక్ష్యమైన పశ్చిమ యూరోపు రాజకీయ ఐక్యతను సాధించడంలో విఫలమైందని, యూరోపు మండలి ఇన్ని సంవత్సరాల కార్యకలాపాలు తెలుపుతాయి. ఇది రెండు కారణాల వలన జరిగింది. మొదటగా, మండలి సంస్థల అధికారాలు ఈ లక్ష్య సాధనకు సరిపోవు. అధికారం తక్కువ, లక్ష్యం పెద్దది శిఫార్సుల వంటి నిర్ణయాలను మంత్రుల సంఘం ఆమోదించినా, సభ్య ప్రభుత్వాలు ఈ నిర్ణయాలను కట్టుబడి వుండాలనేమీ లేదు. రెండవదిగా, సభలోని సభ్య ప్రభుత్వాలకు మండలిని రాజకీయ ఐక్యతకు సాధనగా వాడుదామనే గాఢమైన సామూహిక రాజకీయ వాంఛ శూన్యం. ఏదేమైనప్పటికీ, ఇన్ని లోపాలున్నా, యూరోపు మండలి కొన్ని విజయాలను సాధించిందని ఒప్పుకోక తప్పదు. వివిధ యూరోపు దేశాల శాసన సభ్యులు రాజకీయ, ఆర్థిక విషయాలను చర్చించగలిగే, ఏకైక సాధికార సభగా, ఇది ఎంతో కృషి చేసింది. యూరోపు ఆర్థిక సంఘం (European Economic Community) నుండి తొలగింపబడిన యూరోపు దేశాలకు, తమ అభిప్రాయ ప్రకటనకు వీలు కలిగించే సభగా, ఇది ఎంతో విలువైనది.

## 25.4.5 యూరోపు ఆర్థిక సంఘం (EEC–The European Economic Community) లేక ఉమ్మడి మార్కెట్ (The Common Market)

పశ్చిమ యూరోపు ఖండవాసులు సాధించిన ఐక్యతా సమగ్ర స్వరూపం, యూరోపు ఆర్థిక సంఘం, దీన్నే సామాన్యంగా ఉమ్మడి మార్కెట్ అనిపిలుస్తారు. ఇది పూర్వమూ, ఇప్పుడూ కూడా విభాగ లేక కార్యాచరణ పద్ధతిపై ఆధారపడి నడుస్తూ ఉన్నది. దాని ప్రధాన గమ్యం ఏకీకృత యూరోపు ఆర్థిక వ్యవస్థ. నిహిత గమ్యంలేక దీర్ఘకాలిక గమ్యం — రాజకీయ ఐక్యత, యూరోపు బొగ్గు, ఉక్కుసంఘ స్థాపన అయిన మూడు సంవత్సరాలకు, పశ్చిమజర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ దేశాలకు బెనెలక్స్ దేశాలు సాధారణ వ్యాపారం, పరిశ్రమలను కూడా కలుపుకొనేటట్లుగా అదే ఏర్పాట్లను వాటికి కూడా కలిగించాలని సూచన చేశాయి. జూన్ 1955లో ఈ దేశాల



BRAOU

విదేశాంగ మంత్రులు మెస్సీనాలో కలుసుకున్నారు. వారు ఉమ్మడి మార్కెట్ స్థాపనకై అంగీకరించి, రోమ్ నగరంలో 1957లో ఒప్పందంపై సంతకాలు చేశారు. ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమజర్మనీ, బెల్జియం, నెదర్లాండ్స్, లగ్జెంబర్గ్ ఆరు దేశాల శాసనసభలు ఈ అంగీకారం పట్ల తమ ఆమోదాన్ని తెలిపాయి. ఉమ్మడి మార్కెట్ జనవరి 1, 1958లో రూపం దాల్చింది. 1973లో దీర్ఘకాలిక చర్చలు, ఊగులాటల తరువాత, దీనికి ఇంకా మూడు ఐరోపా దేశాలు — ఇంగ్లాండ్, ఐర్లండ్, డెన్మార్క్‌లు కలుపబడ్డాయి. జనవరి 1, 1981న ఇంకో సభ్యదేశం — గ్రీస్ కూడా సాధికారంగా దీనిలో చేరింది. ఐదు సంవత్సరాల అంతర కాలంలో, ఇది సంఘంతో పూర్తి ఐక్యతను పొందుతుంది. శక్తివంతమైన ఆర్థిక సంబంధాలు టర్కీ, మొరాకో, అల్జీరియా, ట్యునీషియా, యుగోస్లావియాలతో ఏర్పడటం, తమను కూడా సభ్యులుగా చేర్చుకోమని అభ్యర్థన పంపిన పోర్చుగల్, స్పెయిన్ దేశాల అభ్యర్థనలు ఇంకా తీవ్రపరిశీలనలోనే ఉండటం గమనిస్తే, ఐరోపా, ఆర్థిక సంఘ జనాదరణ, ప్రయోజనం స్పష్టమవుతాయి.

### 25.4.5.1 లక్ష్యాలు

ఐరోపా ప్రజల మధ్య కనిష్ఠ ఐక్యతా పునాదుల స్థాపన దేశాల సాంఘిక, ఆర్థిక పురోగతిని సాధించడం ప్రజల జీవన కృషి పరిస్థితులను మెరుగుపర్చటం, ఆర్థిక కార్యక్రమాల అభివృద్ధి లాంటివి, ఈ సంఘ ప్రయోజనాలుగా రోమ్ ఒప్పందం పేర్కొన్నది. ఉమ్మడి మార్కెట్‌ను స్థాపించటం, సభ్యదేశాల ఆర్థిక విధానాలను పోగాపోగా మరింత దగ్గరకు తీసుకురావటం (2వ అధికరణం) లాంటి చర్యలతో, లక్ష్యాలను సాధించాల్సి ఉంటుంది. ఈ విధంగా రోమ్ ఒప్పందం సభ్యదేశాల సంపూర్ణ ఆర్థిక వ్యవస్థలను, బాహ్య ప్రపంచంలో వారి వ్యాపారంతోసహా నియతం చేయటానికై ఉద్దేశించబడింది. అందరికీ ఒక సామాన్య టారిఫ్‌తో సుంక సభను ఏర్పరచే ప్రశ్నేలేదు. ఉమ్మడి మార్కెట్ ఒక సమగ్ర ఆర్థిక సంఘం. సభ్యదేశాల సరిహద్దులగుండా జరిగే వ్యాపారం, ఆర్థిక విధానాలను, ఆచరణలను ఏకీకరణం చేయటమే, దీని ఉద్దేశం. వస్తువులను స్వే[illegible] మార్పిడి చేసుకోవటానికీ, వ్యక్తులు పెట్టుబడి స్వేచ్ఛగా ఒకచోట నుండి మరో చోటికి మారేందుకు, ఒక సాధారణ పరిస్థితుల ప్రాతిపదికపై స్వేచ్ఛగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు. ఒకేరకంగా పన్నులు విధించడానికి, ఒకే విధమైన సాంఘిక భద్రతా కల్పనకూ, ఒకే కరెన్సీ, క్రెడిట్ నియంత్రణ చేసేందుకై ఒక విధమైన బ్యాంక్ పద్ధతులకూ ఇది చివరకు అనుమతిస్తుంది. అమెరికాకు ఉన్నట్లుగా పెద్ద మార్కెట్‌ను సృజించటమే దీని లక్ష్యం.

---

### పనితీరు

---

సభ్యదేశాల మధ్య పోటీని తగ్గించేందుకై, పూర్తి సంఘ దేశాల కొరకు ప్రత్యేకించిన వస్తువులను, పదార్థాలను మాత్రమే. ప్రతిసభ్యదేశం ఉత్పత్తి చేయవలసి ఉంటుంది. ప్రతిసభ్య దేశం తనకు అనుకూలమైన వస్తువుల, పదార్థాల ఉత్పత్తిపై దృష్టిని కేంద్రీకరించటం వల్ల, అది అధికోత్పత్తి చేయగలుగుతుంది. ఫలితంగా, దానంతటదే ఉత్పత్తి ఖర్చు పడిపోయి, మేలురకమైన వస్తువులు తయారవుతాయి. ఐరోపా ఆర్థిక సంఘ స్థాపన వలన వచ్చిన తాత్కాలికమైన ఒడిదుడుకులను, సభ్యదేశాలు తట్టుకొని నిలబడేందుకై ఒక ఐరోపా పెట్టుబడి బ్యాంక్ ఏర్పడింది. దేశంలో బాగా వెనుకబడిన ప్రాంతాలను — ఉదాహరణగా దక్షిణ ఇటలీ లాంటి ప్రాంతాల అభివృద్ధి కోసం. ఈ బ్యాంక్ సభ్యదేశాలకు అప్పులిచ్చేది. రోమ్ ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలన్నీ ఈ బ్యాంక్‌కు కావలసిన పెట్టుబడిని సమకూర్చాయి. వచ్చిన మొత్తం సభ్యదేశాల చందా 1000 మిలియన్ డాలర్లు. పారిశ్రామిక విస్తరణ, లేక అలాంటి కార్యక్రమాలను చేపట్టేందుకై సభ్యదేశాలకు ఈ బ్యాంక్ సహాయపడింది. ఒక విషయం గు[illegible]చుకోవాలి. ఈ దశలో కూడా ఈ ఆరుదేశాలు బ్రిటన్‌ను తమలోకి లాక్కోవాలని చూశాయి. [illegible]న్ వారితో చేరనిరాకరించింది. కామన్‌వెల్త్ దేశాలతో తనకున్న

ప్రిఫరెన్షియల్ టారిఫ్ ఏర్పాట్లకు, వాటితో దీర్ఘకాలంగా సాగిన సంబంధాలకు, తన వ్యవసాయ పద్ధతు విధానాలకు, అమెరికా తోడి మైత్రికి భంగకరమవడం వల్ల, తాను వారితో చేరలేనని బ్రిటన్ చెప్పింది.

## ఐరోపా ఆర్థిక సంఘ విజయాలు

సంఘం సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయి. అవి గుర్తించదగినవి కూడా. అన్ని టారిఫ్‌లను రద్దుపరచి, ఒక సాధారణ బాహ్యటారిఫ్‌ను అమలు పర్చటం జరిగింది. అందువల్ల ఏ సభ్యదేశం వస్తువులను (సభ్యదేశాలుకాని) ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్నప్పటికీ ఒకేరకమైన టారిఫ్‌ను చెల్లిస్తుంది. ఒక సామూహిక వ్యావసాయిక విఫణి ఏర్పడింది. దీనితో, వ్యావసాయిక వస్తువులను అన్ని సభ్యదేశాల్లోకి స్వేచ్ఛగా పంపవచ్చు, సంఘ దేశాల్లో వేటిలోకయినా పోయే స్వేచ్ఛాగమనం, కార్మికులకు కలిగింది. సంఘ బాహ్యదేశాల కార్మికుల కంటే, సంఘ దేశాల కార్మికులకు ప్రథమ అవకాశాలు కలిగాయి. కనీసం మదుపు పెట్టడానికి సెక్యూరిటీలను కొనటానికి, అమ్మటానికి, సంఘంలోపల ఒక దేశం నుండి మరో దేశానికి పెట్టుబడుల నుండి స్వేచ్ఛగా తరలించటానికి, హామీ ఇవ్వబడింది. ఉద్యోగావకాశాలు, కార్మిక చట్టాలు, పని పరిస్థితులు వృత్తిశిక్షణ, సాంఘిక, ప్రమాదాల నుండి రక్షణ వైద్యసదుపాయం, సామూహిక చర్చల ద్వారా బేరం సాగించటం లాంటి రంగాలలో కొన్ని సాధారణ సాంఘిక విధానాలు అవలంబించడంలో, ఈ సంఘ అంగ సంస్థలు విజయాన్ని సాధించాయి. ప్రత్యేకంగా ఆసక్తి కలిగించేది సంఘం స్థాపించిన సాంఘిక విధి సంస్థ. ఒక ఉద్యోగం నుండి మరో ఉద్యోగానికి మారే కార్మికులకు తిరిగి స్థిరపడటానికి, వృత్తిపునర్ శిక్షణకు ఈ విధి నుండి సహాయం లభిస్తుంది.

పన్నుల రంగంలో వివక్షత లేక భేదపూర్ణమయిన అప్రత్యక్ష పన్నులను తొలగింపు ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. సంఘ దేశాల ఐక్యత, దృఢతరం చేయటానికి ప్రాంతాల మధ్య ఉన్న భేదాలను తగ్గించి చక్కని అభివృద్ధి సాధించడానికి ఒక ఐరోపా మదుపు బ్యాంక్ ఏర్పడింది. అప్పటి నుండి బిలియన్ డాలర్ల కంటే అధిక ధనాన్ని, వివిధ సభ్యదేశాలకు అందించటం జరిగింది. ముఖ్యంగా దక్షిణ ఇటలీ, ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లో కొన్ని ప్రాంతాలు, ఫ్రాన్స్ నైరుతి ప్రాంతాల లాంటి సంఘపు వెనుకబడిన ప్రాంతాలకు, ప్రత్యక్ష సహాయం అందించే ఉద్దేశంతో, 1973లో ఒక ప్రాంతీయ అభివృద్ధివి స్థాపించబడింది. ఆకాశాన్నంటే నూనెధరలు, విద్యుచ్ఛక్తి సమస్యలవల్ల ఏర్పడిన అనేకుక్లిష్టఆర్థిక పరిస్థితుల నుండి కాచుకుని, బయటపడగలిగింది సంఘం. అన్ని సభ్యదేశాల తరఫున వ్యాపార ఒప్పందాలపై సంతకాలు చేసే అధికారాన్ని కమీషన్‌కు ఇచ్చి, సంఘం వ్యాపార విధానాలను సక్రమంగా మార్గంలో పెట్టగలిగింది. ఇది ఒక ద్రవ్యపద్ధతిని ఐరోపా మొత్తానికి ప్రవేశపెట్టి, దాన్ని ఐరోపీయ కరెన్సీకి దారితీసేదిగా చేసే పరిస్థితిలో ఉన్నది. అన్నిటికంటే 50 మూడవ ప్రపంచ దేశాలతో మంచి వ్యాపార సంబంధాలను స్థిరపరచి, ఆ దేశాల్లో చాలా వాటికి అభివృద్ధి సహాయం చేస్తుంది. జాతీయ స్వలాభం తలెత్తే ఈ సంక్షోభ ప్రపంచంలో సంఘం సాధించిన ఈ విజయాలు కొద్దివి కావు; ఘనమైనవి.

## వైఫల్యాలు

తన సభ్యదేశాల పౌరుల విశ్వాసాన్ని, అనురాగాన్ని సంపాదించే ఒక రాజకీయ సంస్థగా, ఈ ఉమ్మడి మార్కెట్ రూపం దాల్చలేకపోయింది. అది అలా రూపాంతరం చెందగలదనేటటువంటి ఆశ కూడా కల్పించటంలేదు. ఆర్థికఐక్యతా యంత్రాంగంగా రూపొందించబడి, దాని స్థాపకులు ఆశించినట్లుగా, తన

BRAOU

పుట్టుకలోని ఆర్థిక హేతువులనెప్పుడూ అధిగమించలేదు. కోడిగుడ్లు, కోడిపిల్లల ధరలకు, రైతులకు రాయితీలను అందించడం, ఇతర ఆర్థిక సమస్యల పరిష్కారానికై ప్రయత్నించటం లాంటి పనులకు కట్టుబడి ఉండిపోయింది. ఇది రాజకీయంగా సాధించినదేమీ లేదు. ఎందుకై పుట్టిందో, అందుకే కృషిచేసింది. కాని, సంఘ సభ్యదేశాలు, ఇన్ని సంవత్సరాలుగా, గొప్పగా ఆర్థిక ఏకీకరణ సాధించిన తరుణంలోనైనా, నిజమైన సమాఖ్యను పూర్తిగా సాధించలేక పోయినా, ఒక రకమైన వ్యవస్థాపరమైన ఏర్పాటును చేసుకోవాలి. ఇది అంతర్ప్రభుత్వ ఏర్పాటుకంటే, గొప్పదయి ఉండాలి. సామూహిక రాజకీయ నిర్ణయం లేకపోయినట్లయితే, ద్వితీయ ప్రపంచ యుద్ధానంతర కాలంలో ప్రభవించి, పూర్తిగా మౌలికమైన రాజకీయ పరిశోధన, బలవత్తరమైన వినాశనకర శక్తుల దయపై ఆధారపడి ఉంటుంది. ఆరుమంది పన్నెందు (స్పెయిన్, పోర్చుగల్ లు దీనిలో చేరితే) వరకు పెరిగే సంఘం, ఆరు అధికార భాషలు ప్రయుక్తమవటంలోని ఆలస్యం ప్రజలు సమధికోత్సాహంతో పాల్గొనేందుకు బదులుగా, అధిక సంఖ్యలో పరిపాలకులు ఉండడం, 1970లలో వచ్చిన ఆర్థిక మాంద్యం, విదేశాంగ విధానంలోని క్లిష్టతలు ఇవన్నీ, ఆశయ సిద్ధిని పొందడంలో అడ్డంకులై, సమస్యలుగా నిలిచిపోయాయి.

ఆర్థిక ఐక్యతకు కూడా భంగాన్ని కలిగించే కొన్ని లోపాలు, వాణిజ్య కార్యకలాపాలలో కన్పించాయి. రాజకీయ ఆర్థిక పరమైన అన్నివిషయాలలో పెద్ద నిర్ణయాలను, మార్గదర్శక సూత్రాలను, ఐరోపా సభాగ్ర సమావేశం ఏర్పరుస్తుంది. వాటిని అమలుకై కమీషన్ వద్దకు పంపటం జరుగుతుంది. ఆ విధంగా దేశాధినాయకులు శక్తివంతమైన నిర్ణయాధికార సంస్థగా రూపొందించటం, దాంతో అంతర్ ప్రభుత్వ విధానం పెరిగిపోవడం, దాంతో కమీషన్‌కు, సంఘ విధానాలకు హాని కలిగించేటట్లు, సభ్యదేశాల స్థితి సుదృఢమవటం జరిగింది. పైగా ఒప్పందం ప్రకారం మొదటి ఆరు సభ్యదేశాలకు సమాన హోదా ఉన్నప్పటికీ, వాస్తవంలో ఫ్రాన్స్ ఆధిక్యత కలిగిన స్థానాన్ని సంపాదించుకోగలిగింది. సంస్థ నిర్ణయాలను ఆ దేశం ఎంతో ప్రభావితం చేయవలసి వచ్చింది. తన ఆధిక్యత కలిగిన హోదావలన, ఐరోపా ఆర్థిక సంఘంలోని తన సముద్రాంతర వలస స్థావరాల అవసరాలను తీర్చుకోగలిగింది. లాభాలను సంతరించుకోగలిగింది. పైగా, ఐరోపా తిరిగి భాగ్యవంతమవటంతో, అట్లాంటిక్ సంఘం పోటీపడే వ్యాపార కూటములుగా చీలిపోయింది. 1973కు ముందు, అమెరికా ఆదరణ ఉన్నప్పటికీ, ఇతర సభ్యులు స్పష్టంగా అంగీకరించినప్పటికీ, రెండుసార్లు ఫ్రాన్స్ ఇంగ్లాండ్‌ను వాణిజ్యవిపణిలో చేర్చుకొనటానికి ఒప్పుకోకపోవడం, అట్లాంటిక్ సంఘ చీలికను మరింత బహిర్గతం చేసింది. ఫలితంగా, ఆర్థిక స్వలాభాల ఘర్షణవల్ల, ఏ కొంచెమైనా ఉన్న రాజకీయపు అంగీకారాలు, ఇంకా తగ్గిపోతాయి. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, రాయ్. పి. మాక్రిడిస్ అన్నట్టుగా "ఐరోపా ఒక పెద్ద సంస్థగా ఏర్పడటానికి వీలుగాని చిన్న చిన్న ముక్కలుగా అవుతుంది. ఒంటరిగా బ్రతకలేని బలహీనత దానికి ప్రాప్తిస్తున్నది".

## 25.4.6 పటిష్ట ఐరోపా సమైక్యతా మార్గంలో ఇబ్బందులు

ఆధునిక చరిత్రలో శతాబ్దాల తరబడి సాగిన, ఐరోపా ఐక్యతా ప్రయత్నాలు, దీర్ఘమూ, దుర్గమమూ, వక్రమూ అయిన మార్గంలో పయనించాయి. అయినా గమ్యం చేరటం జరగలేదు. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం జరిగిన తీవ్ర ప్రయత్నాల వల్ల, ఐరోపాలో ఒక్క పశ్చిమ భాగం మాత్రమే ప్రయత్నాల్లో పాల్గొని, ఒక దగ్గరకు రావటం జరిగింది. ఈ దేశాలు కూడా, ఆర్థిక ఐక్యత, సహకారం కొరకు మాత్రమే కొంతవరకు ప్రయత్నించి, సాధించగలిగాయి. దేశాతిరిక్త అధికారాలతో, సమాఖ్య రూపం సాదంగలిగే రాజకీయ ఏకీకరణ, బట్టి భావనగానే వుండిపోయింది; వాస్తవంగా పరిణమించేందుకు ఇంకెంతో దూరముంది. పూర్తి ఏకీకరణ మార్గంలో వున్న అడ్డంకులు, ఆటంకాలు, కష్టాలను గూర్చి, క్రింద పరిశీలించుదాం.

మొదటగా, ఐరోపా రాజ్యాలు తమ సంకుచిత భావాన్నుండి బయటపడి, ఒకే దేశాతిరిక్త అధికారాలు కల సంస్థకు తమ సార్వభౌమత్వాన్ని అప్పగించలేకపోయాయి. ప్రతి దేశం తన స్వాతంత్ర్యాన్ని పరిత్యజించకుండా,



BRAOU

ఒక సంఘం ఏర్పడాలని కోరుకున్నది. కానీ, ఐరోపాలోని భిన్న దేశ ప్రజల మనస్తత్వంలో అలాంటి సంఘం పట్ల ఇష్టాన్ని కలిగించకుండా, ఐరోపా ఏకీకరణ, ఏ ఉద్యమం చేపట్టినా సఫలీకృతం కాజాలదు. దేశాతిరిక్త అధికారాలు కల సంస్థ భావన పట్ల, రాజ్య సార్వభౌమత్వాధికారం అప్పగించేందుకు పశ్చిమ ఐరోపాలోని నాయక దేశాలయిన బ్రిటన్, ఫ్రాన్స్ — రెండూ తీవ్రంగా ప్రతిఘటించాయి.

రెండవదిగా, వివిధ ఐరోపా రాజ్యాలలో బాధ్యతాయుతమైన పదవుల్లో వున్న నాయకులుగాని, ప్రజాభిప్రాయంగాని, ఐరోపా ఐక్యత వల్ల ఫలితాలను పూర్తిగా గ్రహించలేకపోయారు. సమాఖ్య తీరుతెన్నుల గూర్చి కొంత అభిప్రాయం కలిగిన జర్మనీని వదిలి వేస్తే,మిగతా అన్ని ఐరోపా దేశాలు సమాఖ్య ఎలా పని చేస్తుందోనన్న విషయంలో, పూర్తిగా అనభిజ్ఞులు ఫలితంగా, ఐరోపా సమాఖ్య భావన వారికి నచ్చలేదు కారణం — దీనివల్ల తమ జాతీయ సార్వభౌమత్వం లుప్తమవుతుందనే తీవ్ర భావనే.

మూడవదిగా, వివిధ ఐరోపా దేశాల్లోని బలవత్తరమయిన ఆర్థిక కూటములు కూడా, సమాఖ్య భావనను ప్రతిఘటించాయి. సామూహిక ఆర్థిక వ్యవస్థ సృజింపబడితే, అది తమ స్వభావాలను దెబ్బ తీస్తుందనీ, కొత్త వ్యాపార, వినిమయ పద్ధతుల నెన్నుకునే విధిలేని పరిస్థితి తమ కెదురవుతుందనీ వారు భయపడ్డారు. దానికి బదులుగా, [illegible] వచ్చింది. దీనివల్ల, వారు ఉన్న వ్యవస్థను శక్తివంతమైన దాన్నిగాచేయటానికి, రక్షక విధానాలకై పట్టుబట్టనన్ను. వివిధ ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానాలను అధిష్ఠించిన ఈ ఆర్థిక కూటములు, తమ తమ దేశ నాయకులతో ఘనిష్ఠ సంబంధాల నేర్పరచుకొనగలిగి, సమీప ఆర్థిక సహకార భావనను ఆ నాయకులు త్రోసిరాజనేటట్లు చేయుటంలో, అవి కృతకృత్యమయ్యాయి.

నాల్గవదిగా, ఐరోపా ఐక్యతా ఉద్యమంపట్ల బ్రిటన్ విరాసక్త భావం నత్తనడకనలె సాగిన ప్రగతికి ముఖ్య కారణం. ఐరోపాలో నేత, ఆర్థిక రంగాలలో బలవత్తరమూ సమీకృతమూ అయిన పాత్ర వహించిన బ్రిటన్, ఐరోపా ఏకీకరణ పట్ల ఉత్సాహాన్నీ, ఆసక్తినీ ప్రదర్శించకపోవటంతో, పథకం అపఫలమయింది.

చివరగా, ఐరోపాలో వివిధ దేశ ప్రజలలో సామరస్య భావాన్ని పెంపొందించేందుకు అవసరమై, అందరికీ అర్థమయ్యే భాష ఒకటి లేకపోవటంతో, అదో పెద్ద అడ్డంకి అయింది. ఈ భాషా సమస్య ఐరోపా ఐక్యతకు గొడ్డలి పెట్టయింది. పలు భాషల మాధ్యం, తొందరగా విషయాల నర్థం చేసుకోవటానికి, నిర్ణయాలు తీసుకోవటానికి, వీలు కలిగించలేదు.

ఈ కష్టాలు, మరికొన్ని కష్టాలు వచ్చినప్పటికీ, ఐరోపా ఏకీకరణకైన శోధన సమాప్తం కాలేదు. దాని అవసరం, ప్రయోజనం ఎవరి దృష్టి పథకం నుండి తప్పుకోలేదు. ఆర్థిక ఐక్యత నుండి, రాజకీయ ఐక్యత వైపునడవాల్సిన సమయం ఐరోపాకు వచ్చింద. ఎల్లప్పుడూ ఆశించతగిందీ, కృషిచేయ తగిందీ అయిన మహాత్వాకాంక్ష, ఆశ ఇది.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. ఐరోపా ఆర్థిక, సహకార సంస్థ ఆవిర్భావానికి తోడ్పడిన అంశాలను వివరించండి.
2. ఐరోపా మండలి యొక్క లక్ష్యాలెవ్వి.

## 25.5 సంగ్రహంగా

I. రాజకీయ అస్థిరత, ఆర్థిక సంక్షోభం, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అనేక ఐరోపా రాజ్యాల్లో ప్రభవి

యుండేది. ఫ్రాన్స్, ఇటలీ మరికొన్ని దేశాల్లో "మిశ్రమ పార్టీల ప్రభుత్వాలు" ఏర్పాటు చేయబడ్డాయి.

2. అమెరికా సెక్రెటరీ జార్జి మార్షల్ పేరిట పిలువబడే "మార్షల్ ప్రణాళిక" 1947లో రూపొందించబడింది. దీన్ని ఐరోపారాజ్యాలకు, ఆర్థికంగా కోలుకోవడానికి (కమ్యూనిజం), సామ్య వాదాన్ని నిలీనం చేసుకోవడానికి ఉద్దేశించడం జరిగింది.

3. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత పరిస్థితులు ఐరోపా సమైక్యతను సాధించుటకు ప్రోద్బలం కలిగించాయి.

4. ఆర్థిక, సహకార సంఘం, ఐరోపా మండలి, మరియు ఐరోపా ఆర్థిక సంఘం వంటి సంఘాలు, ఐరోపా సమైక్యతా సాధనకై, సంస్థాగత రూపంలో ప్రకటించిన, ప్రయత్నాలుగా చెప్పవచ్చు.

## 25.6 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు.

I. 1. 1961

2. మార్షల్ ప్రణాళిక ముఖ్య లక్ష్యం, అమెరికా ఆర్థిక సహాయాన్ని ఐరోపా దేశాలకు విస్తరించి అవి త్వరితగతిన యుద్ధ నష్టాం నుండి ఆర్థికంగా కోలుకోవటానికై తోడ్పడటం, మరియు కమ్యూనిజంను ప్రతిఘటించడం.

II. 1. బ్రిటన్, ఫ్రాన్స్ ప్రోద్బలంతో 1947లో ఐరోపా ఆర్థిక సహకార సంస్థ ఏర్పడింది. ఈ సంస్థను స్థాపించే, లక్ష్యం ఐరోపా రాజ్యాలకు ఈ సంస్థ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందింపచేయాలి.

2. ఐరోపా మండలి లక్ష్యం, ఐరోపా రాజ్యాల మధ్య, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, న్యాయ, పరిపాలన నిర్వహణ రంగాల్లో ఐక్యత సాధించటం.

## 25.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. *ఈ దిగువ ప్రశ్నలలో ప్రతి దానికి 30 పంక్తుల జవాబు వ్రాయండి.*

1. పశ్చిమ ఐరోపారాజ్యాల్లో, యుద్ధానంతరం, ఆర్థిక రంగంలో జరిగిన కోలుకోవడాన్ని క్లుప్తంగా వివరించండి.
2. యుద్ధానంతరపు ఇటలీ మరియూ జర్మనీలలో ఎలాంటి ఆర్థిక, రాజకీయ స్థితులు ప్రభావితమై ఉండేవి.
3. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా ఐక్యతా ఉద్యమం వృద్ధి పొందటానికి గల కారణాలను సమీక్షించండి.
4. ఐరోపా ఆర్థిక, సహకార సంఘం యొక్క, లక్ష్యాలు, నిర్మాణం మరియు దాని విధులను, క్లుప్తంగా వివరించండి.
5. ఐరోపా ఆర్థిక సంఘం సాధించిన విజయాలను, వైఫల్యాలను సమీక్షించండి.

II. *ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి 15 పంక్తుల జవాబులు రాయండి.*

1. మార్షల్ ప్రణాళిక అనగానేమి? అది ఐరోపా ఆర్థిక స్థితి కోలుకోవటానికి ఏ విధంగా తోడ్పడింది.
2. ఐరోపా ఆర్థిక సంఘం, నిర్మాణానికి దాని లక్ష్యాలను వివరించండి.
3. ఐరోపా సమైక్యత ప్రభావితంగా జరుగకుండా ఎదుర్కొనే అడ్డంకులెవ్వి.



BRAOU

## 25.8 ఉపయుక్త గ్రంథాలు

1. *C.J.H. Hayes* : *Contemporary Europe Since 1870.*
2. *David Thomson* : *Europe Since Nepoleon.*
3. *John and Gwenneth* : *Europe and the Modern World.*
4. *Roy C. Macridis* : *Modern Political Systems : Europe.*
5. *Kumar Sen* : *International Relations Since World War 1.*
6. *Palmer and Perkins* : *International Relations.*

— ఎస్. నర్సింహారావు.

BRAOU

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

# చరిత్ర

## బి.ఏ., తృతీయ సంవత్సర పాఠ్యప్రణాళిక

## కోర్స్-III:– ఆధునిక ఐరోపాచరిత్ర (1815–1964)


ఖండిక–1 : పరిచయం

భాగం–1 : ఫ్రెంచివిప్లవం – నెపోలియన్.

ఖండం–2 : ఫ్రెంచి విప్లవం తర్వాత ఐరోపా 1830, 1848 విప్లవాలు.

భాగం–2 : వియన్నా కాంగ్రెస్, ఐరోపారాజ్య కూటమి పవిత్ర కూటమి.

భాగం–3 : 1830, 1848 విప్లవాలు.

భాగం–4 : మూడవ నెపోలియన్–రెండవ రిపబ్లిక్–దేశీయ, విదేశీయ విధానాలు.

ఖండం–3 : ఇటలీ జర్మనీలలో జాతీయత.

భాగం–5 : ఇటలీ ఏకీకరణ.

భాగం–6 : జర్మనీ ఏకీకరణ.

భాగం–7 : జర్మన్ సామ్రాజ్య ఆంతరంగిక వైదేశిక విధానాలు (1871–1914).

ఖండం–4 : పారిశ్రామిక విప్లవం.

భాగం–8 : పారిశ్రామిక విప్లవం – కారణాలు – ఫలితాలు.

ఖండం–5 : ప్రాచ్య సమస్య.

భాగం–9 : సమీప ప్రాచ్యంలో పరిణామాలు, 1850 – 1878.

ఖండం–6 : బెర్లిన్ కాంగ్రెస్ అనంతర పరిణామాలు, 1878–1913.

భాగం–10 : ద్విరాజ్యమైత్రి, త్రిరాజ్యమై

భాగం–11 : బాల్కన్ యుద్ధాలు.

ఖండం–7 : సామ్రాజ్యవాదం.

భాగం–12 : సామ్రాజ్యవాద పోటీలు, ఆఫ్రికా కొరకు పెనుగులాట.

భాగం–13 : ఆసియాపై సామ్రాజ్యవాద ప్రభావం.

భాగం–14 : రష్యాలో పరిణామాలు, 1856–1914.

ఖండం–8 : 1914 – 1945 మధ్య ఐరోపా.

భాగం–15 : మొదటి ప్రపంచ యుద్ధ కారణాలు, ఫలితాలు.

భాగం–16 : బోల్షివిక్ విప్లవం, దాని ప్రాముఖ్యత

భాగం–17 : వర్సైల్స్ సంధి – ఒక నిర్ధారణ.

భాగం–18 : నానాజాతిసమితి – లక్ష్యాలు – విజయాలు – వైఫల్యాలు.

భాగం–19 : ఫ్రాన్స్ – భద్రతాన్వేషణ.

భాగం–20 : జర్మనీలో నాజీజం – అడాల్ఫ్ హిట్లర్.

భాగం–21 : ఇటలీలో ఫాసిజం యొక్క ఆవిర్భావం – బెనిటో ముసోలినీ.

భాగం–22 : రెండవ ప్రపంచయుద్ధానికి దారితీసిన సంఘటనలు, దాని ఫలితాలు.

భాగం–23 : స్టాలిన్ శకం.

ఖండం–9 : 1945 – 1964 మధ్య ఐరోపా

భాగం–24 : ఐక్యరాజ్యసమితి.

భాగం–25 : 1945 – 1964 మధ్య ఐరోపా.


BRAOU

# Dr. B.R. Ambedkar Open University

## UNDERGRADUATE COURSE – III YEAR

**SUBJECT : HISTORY**

## COURSE – III HISTORY OF MODERN EUROPE (1815-1964)

**ASSIGNMENT – 1**

***NOTE :***

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible, try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your own foolscape pages for writing the assignment
5. Leave sufficient margins for the comments of the evaluators
6. Completion of this assignment normally should not take more than 2 hours' time

---

**PART A**

BRAOU

I. Answer the following questions in about 30 lines each
క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. Critically estimate the work of the congress of vienna
వియన్నా కాంగ్రెస్ పనిని విమర్శనాత్మకంగా అంచనావేయుము.

2. Estimate the contribution of Mazzini to Italian unification.
ఇటలీ ఐక్యతకు మాజినీ సేవలను అంచనావేయుము.

3. Analyse the important effects of the Industrial Revelation
పారిశ్రామిక విప్లవపు ముఖ్య పరిణామాలను విశ్లేషింపుము.

**PART B**

II. Answer the following questions in about 15 lines each.
క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. Write about the 1848 Revelation.
1848 విప్లవం గురించి రాయుము.

2. What was Bismarck's policy of blood and iron?
బిస్మార్క్ 'blood and iron' విధానమును వివరింపుము.

3. Write about the young Turk movement.
'యువటర్క్' ఉద్యమం గురించి రాయుము.

# Dr. B.R. Ambedkar Open University

## UNDERGRADUATE COURSE – III Year

**SUBJECT ; HISTORY**

## COURSE III : HISTORY OF MODERN EUROPE (1815-1964)

**ASSIGNMENT - 2**

***NOTE:***

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible, try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your own foolscape pages for writing the assignment
5. Leave sufficient margins for the comments of the evaluators
6. Completion of this assignment normally should not take more than 2 hour's time.

---

**PART A**

**I. Answer the following in about 30 lines each.**
క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

BRAOU

1. **Describe the nature and effects of European imperialism in Asia and Africa.**
   ఆసియా, ఆఫ్రికా ఖండాలలో, ఐరోపా వారి సామ్రాజ్య తత్వ స్వభావము, పరిణామములను వివరింపుము.

2. **Explain the causes for the Ist world war**
   మొదటి ప్రపంచ యుద్ధానికి కారణాలు తెలుపుము.

3. **Estimate the nature and impact of the Russian Revolution.**
   రష్యా విప్లవ స్వభావ, ప్రభావాలను అంచనా వేయుము.

**PART B**

**II Answer the following in about 15 lines each.**
క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. **Write short notes on the Agadir incident.**
   అగాదిర్ సంఘటన గురించి క్లుప్తంగా రాయుము.

2. **Explain the significance of woodrow wilson's 14 points.**
   ఉడ్రోవిల్సన్ 14 సూత్రాల ప్రాముఖ్యతను వివరింపుము.

3. **What were the effects of the economic crisis of 1929.**
   1929 ఆర్థిక సంక్షోభ పరిణామాలు వివరింపుము.

# Dr. B.R. Ambedkar Open University

## UNDERGRADUATE COURSE — III Year

**SUBJECT : HISTORY**

## COURSE III : HISTORY OF MODERN EUROPE (1815-1964)

**ASSIGNMENT — 3**

***NOTE:***

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible, try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your own foolscape pages for writing the assignment
5. Leave sufficient margins for the comments of the evaluators
6. Completion of this assignment normally should not take more then 2 hour's time.

---

BRAOU

### PART A

I Answer the following questions in about 30 lines each.
క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. Explain the important results of the II world war.
రెండవ ప్రపంచయుద్ధం ముఖ్య ఫలితాలను వివరింపుము.

2. Estimate the achievements of Lenin.
లెనిన్ సాధించిన ఘనకార్యాలను అంచనా వేయుము.

3. Critically examine the achievements of the U N O
విమర్శనాత్మకంగా ఐక్యరాజ్యసమితి (U N O) సాధించిన విజయాలను అంచనా వేయుము.

### PART B

II. Answer the following questions in about 15 lines each.
క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. Write short notes on the Muncich pact.
మ్యూనిక్ ఒప్పందంగురించి క్లుప్తంగా రాయుము.

2. How was economic growth achieved in Russia after the Russian Revolution?
రష్యన్ విప్లవం తరువాత ఆదేశంలో ఆర్థికఅభివృద్ధి ఎలా సాధించారు.

3. What were the efforts made by the U N O. towards disarmament
నిరాయుధీకరణకు ఐక్యరాజ్యసమితి చేసిన కృషిని గురించి వివరింపుము.

BRAOU

# Dr. B.R. Ambedkar Open University

## B.A. THIRD YEAR (3 YEAR DEGREE COURSE) EXAMINATION

## MODEL QUESTION PAPER

## HISTORY

## COURSE III : HISTORY OF MODERN EUROPE (1815-1964)

**Time : 3 hours** **Max. Marks : 100**

### SECTION – A

**Answer any 4 of the following eight questions.**
క్రింది ఎనిమిదింటిలో ఏ నాలిగింటికైనా జవాబులు రాయండి

**Each question carries 15 marks.** **4 × 15 = 60**
ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

**Answer the following in about 30 lines.**
ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి

BRAOU

1. **Critically discuss the work of the Congress of Vienna.**
   వియన్నా కాంగ్రెస్ చేసిన పనిని విమర్శనాత్మకంగా చర్చింపుము

2. **Discuss the domestic and foreign policy of Napolean III**
   మూడవ నెపోలియన్, అంతరంగిక, విదేశీ విధానాలను చర్చింపుము

3. **Explain Bismarck's role in German Unification.**
   జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్రను వివరింపుము

4. **Explain the important effects of the Industrial Revolution.**
   పారిశ్రామిక విప్లవపు ముఖ్య పరిణామాలు వివరింపుము

5. **What is meant by the Eastern question? How did it lead to the I world war ?**
   ప్రాచ్యసమస్య అనగానేమి? అది మొదటి ప్రపంచయుద్ధానికి ఎలా దారితీసింది

6. **Analyse the results of the I world war**
   మొదటి ప్రపంచ యుద్ధం ఫలితాలను విశ్లేషింపుము

7. **Estimate the place of Hitler in world History.**
   ప్రపంచ చరిత్రలో హిట్లర్ స్థానాన్ని అంచనావేయుము

8. **Explain the circumstances leading to the II nd world war**
   రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసిన పరిస్థితులను వివరింపుము.

## SECTION – B

**Answer any Five of the following questions in about 15 lines each**

క్రింది వాటిలో ఏదేని ఐదు ప్రశ్నలకు, ఒక్కొక్క ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో జవాబురాయుము

9. Write short notes on the 1830 Revolution
1830 విప్లవం గురించి క్లుప్తంగా రాయుము

10. Give an account of the role of Garibaldi in Italian unificatian
ఇటలీ ఏకీకరణలో గారిబాల్డీ పాత్రను గురించి రాయుము

11. Explain the causes and results of the Balkan wars
బాల్కన్ యుద్ధాలకారణాలు, ఫలితాలు వివరింపుము

12. Explain how the alliances among nations were responsible for wars
రాజ్యాల మధ్య ఏర్పడిన ఒప్పందాలు. యుద్ధాలకు ఎలాకారణమైనాయో వివరింపుము

13. What is meant by neoimperialism Explain its features with examples
నవీనసామ్రాజ్యతత్వం అనగానేమి? దాని లక్షణాలను ఉదాహరణలతో వివరింపుము

14. How was Japan europearised?
జపాన్‌లో పాశ్చాత్య ప్రభావం ఎలా ఏర్పడింది

15. What were the important defects in the treaty of varscilles?
వర్సేల్స్ సంధిలోని ముఖ్యమయిన లోపాలేవి

16. How did Mustafha Kemal Pasha westernise Turky?
ముస్తఫా కమాల్ పాషా టర్కీలో పాశ్చాత్య సంస్కృతి ఎలా ప్రవేశపెట్టాడు

17. What is meant by Facism? How did Mussolini establish Fascism in Italy?
ఫాసిసం అనగానేమి? ఇటలీలో ముస్సోలినీ ఫాసిసం ఎలా నెలకొల్పాడు

18. Explain the significance of the Washington disarmament conference
వాషింగ్టన్ నిరాయుధీకరణ సమావేశపు ప్రాముఖ్యత వివరింపుము

BRAOU

# Dr. B.R. Ambedkar Open University

## B A THIRD YEAR (3 YEAR DEGREE COURSE) EXAMINATION

## MODEL QUESTION PAPER

## HISTORY

## COURSE IV: HISTORY OF MODERN CHINA AND JAPAN

Time: 3 hours — Max. Marks: 100

### SECTION - A

Answer any four of the following eight questions
క్రింది ఎనిమిదింటిలో ఏ నాలిగిందికైనా జవాబులు రాయండి

Each question carries 15 marks — 4 × 15 = 60
ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

Answers the following in about 30 lines
ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులతో జవాబులు రాయండి

1. Discuss the causes and results of the I Opium war
   మొదటి నల్లమందు యుద్ధం కారణాలు, ఫలితాలు చర్చించుము

2. Explain the causes for the failure of the teiping rebellion
   తైపింగ్ తిరుగుబాటు విఫలంకావటానికి కారణాలు తెలుపుము

3. What is meant by the open Door policy? What were its results
   'తలుపుతెరచివుంచు విధానం' అనగానేమి? ఆవిధానపు పరిణామాలను తెలుపుము

4. Discuss the nature and impact of the 1911 Revolution
   1911 విప్లవపు స్వభావం, ప్రభావం గురించి చర్చింపుము

5. Analyse the causes for the success of the communists over the Kuomintong in China
   చైనాలో కుమింటాంగ్ పార్టీపై కమ్యూనిస్టు పార్టీ విజయానికి కారణాలు విశ్లేషింపుము

6. Describe the political, economic and social conditions in Japan under the Tokugawa Shogunate
   తోకుగువా, షోగునేట్ కాలంలో జపాన్‌లోని రాజకీయ, ఆర్థిక సాంఘిక పరిస్థితులను వర్ణింపుము

7. Describe critically the 21 demands
   విమర్శనాత్మకంగా 21 కోరికలను వర్ణింపుము

8. What were the effects of the II world war on Japan?
   జపాన్‌పై రెండవ ప్రపంచయుద్ధం పరిణామాలను తెలుపుము

BRAOU

## SECTION - B

**Answer any five of the following questions in about 15 lines each**
ఈ క్రింది వాటిలో ఏదేని ఐదు ప్రశ్నలకు, ఒక్కొక్క ప్రశ్నకు
సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి

**Each question carries 8 marks** **5 X 8=40**
ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

9. **Writa briefly a bout taoism**
టావోఇజమ్ గురించి క్లుప్తంగా రాయుము

10 **Write about the Li Fournier conbencion**
లి ఫోర్నియర్ ఒప్పందం గురించి రాయుము

11. **What is the significance of the Hundred days reforms**
100రోజుల సంస్కరణల ప్రాముఖ్యత గురించి రాయుము

12. **Explain the three principles of Dr Sunyatsen**
సన్‌యట్‌సేన్ త్రి సిద్ధాంతాలను వివరింపుము.

13 **Write briefly about the May 4th zorement**
మే నాలుగు జోరెమెంట్ గురించి క్లుప్తంగా రాయుము

14. **Estimate briefly the achievement of Chiazg-Kee-Shek**
ఛియాంగ్‌కిషేక్ సాధించిన ఘనకార్యాలను క్లుప్తంగా వివరించండి

15. **What were the social divisions in pre-modern Japan**
ఆధునిక యుగానికి పూర్వం జపాన్‌లోని సాంఘిక విభజనలేమి?

16. **What were the achievements of Townshand Harries**
టౌన్‌షెండ్ హారిస్ సాధించిన ఘనకార్యాలేవి

17. **What was the significance of then Meji Restoration**
మేజీ పునరుద్ధరణ ప్రాముఖ్యతను తెల్పుము

18 **Write about the impact of the Russo Japaneese war on China**
చైనాపై, రష్యా జపాన్‌ల మధ్య జరిగిన యుద్ధ ప్రభావం గురించి రాయుము.

BRAOU